# తెలుగు

## కంటెంట్ & మెథడాలజీ



స్టడీ మెటీరియల్

# విషయసూచిక

## తెలుగు కంటెంట్ 3 - 207


1. పఠనావగాహన .......... 3 - 17
2. తెలుగు సాహిత్యం - కవులు, రచయితలు .......... 18 - 119
3. పదజాలం .......... 120 - 144
4. భాషాంశాలు .......... 145 - 207


## తెలుగు మెథడాలజీ 208 - 287


1. భాష, మాతృభాష, మాతృభాష బోధన లక్షణాలు - లక్ష్యాలు .......... 208 - 236
2. భాషా నైపుణ్యాలు- సాధించాల్సిన సామర్థ్యాలు - తరగతి గది అన్వయం .......... 237 - 248
3. బోధన పద్ధతులు .......... 249 - 263
4. ప్రణాళికా రచన, వనరుల వినియోగం .......... 264 - 270
5. బోధనాభ్యసన ఉపకరణాలు .......... 271 - 273
6. నిరంతర సమగ్ర మూల్యాంకనం .......... 274 - 287

# 1 పఠనావగాహన

## ఎ. గద్యపఠనావగాహన

**1.** *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

తాత్త్విక చింతనలో కొందరు కాలం గడుపుతుండగా మరికొందరు ప్రకృతిని నిశితంగా పరిశీలించడానికి పూను కొన్నారు. భారతీయ తాత్త్వికులు 5 మూల తత్త్వాలు నిర్ణయించారు. అవి భూమి, నిప్పు, నీరు, ఆకాశం, వాయువు, ఏవస్తువైనా పంచభూతాత్మకమే. పంచభూత్మాకమయిన సజీవ శరీరం నిర్జీవం కాగానే అది పంచ భూతాలుగా రూపాంతరం చెందుతుందనీ వారి వాదం. ఆధునిక విజ్ఞానం 92 మూలకాలను అంగీకరిస్తుంది విజ్ఞానావిర్భావానికి, విజ్ఞానాభ్యు దయానికి కూడా ప్రశ్నించే మనస్తత్వమే మూలాధారం. ప్రాచ్య, ప్రాశాత్య పరిశోధన విధానాలలో గల వ్యత్యాసం విజ్ఞాన ప్రగతికి దారి తీసింది. ప్రకృతికి మోకరిల్లి వినయంతో ఆరాధించడానికి బదులు ప్రకృతిలో వస్తుజాలం ఏ విధముగా నిర్మింపబడిందో తెలుసుకోవాలనే కుతూహలంతో శాస్త్రజ్ఞులు ప్రకృతి పరిశీలనకు పూనుకొన్నారు. భూతలం నుంచి పైకి ఎగురవేసిన ఏ వస్తువయినా– వాయువు తప్ప – క్రింద పడుట గమనిస్తే ఆ వస్తు పతనం ఏ నియమాన్ని అనుసరించి జరుగుతుందో గ్రహించడానికి ప్రయత్నించారు.

**ప్రశ్నలు :**

**1. భారతీయ తాత్వికులు ఎన్ని మూల తత్త్వాలు ఉన్నాయన్నారు అవి ఏవి ?**

1) 5, భూమి, నిప్పు, నీరు, ఆకాశం, వాయువు
2) 92
3) 1 మరియు 2
4) ఏదీకాదు

**2. ఈ విషయంలో ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఏమి చెబుతోంది ?**

1) అన్ని మూలకాలూ పంచభూతాల సమ్మేళనమే
2) 92 మూలకాలు
3) ప్రశ్నించే మనస్తత్వమే మూలాధారం
4) ఏవీకావు

**3. క్రింది వాటిలో ఈ అనుచ్ఛేదం చెప్పని విషయం ?**

1) ప్రకృతికి మోకరిల్లి వినయంతో ఆరాధించడానికి బదులు ప్రకృతిలో వస్తుజాలం ఏ విధముగా నిర్మించబడిందో తెలుసుకోవాలని
2) భూతలం నుంచి పైకి ఎగురవేసిన ఏ వస్తువయినా – వాయువు తప్ప – క్రింద పడుతుందని
3) ప్రాచ్య, పాశ్చాత్య పరిశోధన విధానాలలో గల వ్యత్యాసం విజ్ఞాన ప్రగతికి దారి తీసింది అని
4) విజ్ఞానావిర్భావానికి, విజ్ఞానాభ్యుదయానికి కూడా ప్రశ్నించే మనస్తత్వమే మూలాధారం

**4. శాస్త్రజ్ఞుల పరిశోధనలకు ప్రేరణ ఏమి ?**

1) శాస్త్రజ్ఞుల పరిశోధనలకు ప్రకృతిలోని వస్తుజాలం ఎలా నిర్మించబడిందో తెలుసుకోవాలనే కుతూహలమే ప్రేరణ
2) భూతలం నుంచి పైకి ఎగురవేసిన ఏ వస్తువయినా – వాయువు తప్ప – క్రింద పడటమే ప్రేరణ
3) విజ్ఞానావిర్భావానికి, విజ్ఞానాభ్యుదయానికి కూడా ప్రశ్నించే మనస్తత్వమే మూలాధారం అని చెప్పడమే ప్రేరణ
4) పై అన్నీ

**5. భారతీయ తాత్వికులు పరిశోధించి నిర్ణయించినది.**

1) ప్రకృతిని 2) ఆత్మను
3) పంచభూతాత్మకవస్తుతత్వాన్ని 4) 92 మూలకాలను

**జవాబులు**

1. **1** 2. **2** 3. **3** 4. **1** 5. **3**

**2.** *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

పరస్పర క్షేమము కొరకు సుఖప్రదమయిన జీవితము కొరకు సంఘమును పురోభివృద్ధి మార్గమున నడిపించునది నీతియన బడును. నీతిని పాటింపక జీవించుట అవినీతి యనబడును. అవినీతి ఈనాడు విశ్వరూపము ధరించియున్నది. అవినీతికి ముఖ్య కారణము స్వార్థము. ఈ స్వార్థము ధన సంపాదన అధికార సంపాదన, కీర్తి సంపాదనలపై ఆధారపడియుండును. 'ధనమూలమిదంజగత్' అని ప్రజలు భావించినందువలన రానురాను ధనసంపాదనకై అక్రమ మార్గము నవలంబించు చున్నారు. మానవ సమాజములో ఆస్తి హక్కు ప్రారంభమైననాడే మనిషిలో స్వార్థము, ధన వ్యామోహము పుట్టినవి. నీతి మార్గములో ధన సంపాదన సమంజసమే గాని స్వల్ప కాలములో అత్యధిక సంపద సమకూర్చుకోవాలని సంఘములో దాదాపు

ఎక్కువ మంది భావించినందువల్ల అవినీతి పెరిగి పోవుచున్నది. కల్తీ వ్యాపారములు, దొంగసరకు రవాణా, విద్యావ్యస్థలో ఉద్యోగముల విషయములలో ధనము నొసంగి పనులు చేయించుకొనుట, మొదలగువాని ద్వారా అత్యధిక సంపదను సమకూర్చుకొని వేలు వేలు లక్షలు, కోట్లరూపాయలు సంపాదించుచున్నారు. జీవితము నందు భోగముల ననుభవింప వలెనను ప్రగాఢవాంఛయే ఈ అవినీతికి కారణము.

ప్రశ్నలు :

**1. నీతి అనగా ఏమిటి ?**

1) పరస్పర పరస్పర క్షేమానికి సుఖప్రదమయిన జీవితానికి సంఘమును పురోభివృద్ధి మార్గమున నడిపించేది.
2) అవినీతిగా జీవించుటయే నీతి
3) కోట్లకు కోట్లు సంపాదించుటయే నీతి
4) భోగములనుభవించుటయే నీతి

**2. అవినీతికి ముఖ్య కారణమేమి ?**

1) స్వార్థము 2) ధనసంపాదన
3) కీర్తికాంక్ష 4) అధికార సంపాదన

**3. అవినీతి పెరగడానికి ముఖ్యకారణమేమి ?**

1) స్వార్థము ధన సంపాదన, అధికార సంపాదన, కీర్తి సంపాదన
2) జీవితము నందు భోగముల ననుభవించు వలెనను ప్రగాఢ వాంఛయే
3) స్వల్పకాలములో అత్యధిక సంపద సమకూర్చుకోవాలని సంఘములో దాదాపు ఎక్కువ మంది భావించినందువల్ల
4) పైవన్నీ

**4. అవినీతి అనగా నేమి ?**

1) స్వార్థము 2) నీతిని పాటింపక జీవించుట
3) కీర్తికాంక్ష 4) అక్రమ సంపాదన

**5. మనిషిలో స్వార్థము, ధన వ్యామోహము ఎప్పటి నుంచి పుట్టినవి?**

1) ధనమూలమిదం జగత్ అని భావించినప్పటి నుండి
2) భోగములనుభవించవలెననుకొన్నప్పటినుండి
3) ఆస్తిహక్కు లభించినప్పటినుండి
4) విజ్ఞానాభివృద్ధిజరగినప్పటినుండి

**జవాబులు**

1. **1** 2. **1** 3. **3** 4. **2** 5. **3**

**3. *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

అక్కడ సూట్సు అవసరము గనుకనూ, చలి దేశము గనుకనూ, పదిహేను రూపాయలు పెట్టినా గుడ్డ కొంచెము గాబుండటం చేత, కుట్టువాడు తన అవసరానికి కొంత మిగుల్చుకోవడం చేతనూ నాకు చాలీ చాలకుండా తయారైన స్లాకులు, సూట్లు రెండు. ఇంగ్లండు వెళితే మాత్రం మన వేషం ఎందుకు మానవలెనని సాధ్యమయినంతవరకూ స్వదేశీ పద్ధతి అవలంబిద్దామని తల గుడ్డగా ఉపయోగించడానికి 8 గజముల ఎర్రని జపాను సిల్కు, ఇంకా ధరించవలసినవి దుస్తులయినా తరువాత ఆలోచించవలసినది భోజనం కదా అనుకున్నాను. అందుకవసరమైనది ముందు మంచినీళ్లు త్రాగడానికి మరచెంబు, అక్కడికి వెళ్లిన తరువాత వాళ్ల చేత కూడు తినకుండా మనమే స్వయంపాకం చేసుకుంటే బాగుండును కదా అనుకున్నాను. తర్వాత క్రింద పడుకోవడానికి కష్టంగా ఉంటుందని నరసరావుపేట మడతమంచము, దానిమీద పక్కకి నేను మమూలుగా ఉపయోగించుకునే బొంత ఇంట్లో కుట్టినది కప్పుకోవడానికి నారింజపండు రంగు శాలువా చాలనుకున్నాడు.

ప్రశ్నలు :

**1. సూట్సు ఎందువలన అవసరమయ్యాయి ?**

1) చలిదేశం కాబట్టి
2) గుడ్డ బాగుండటం చేత
3) ఇంగ్లండులో తప్పనిసరి కావున
4) పై అన్నీ

**2. ఇంగ్లండులో ఏది మానుకోగూడదనుకున్నాడు ?**

1) సూట్ 2) వాళ్లచేతికూడు
3) తలగుడ్డ 4) స్వదేశీవేషం

**3. భోజనం ఎలా చెయ్యాలనుకున్నాడు ?**

1) సూట్‌ధరించి 2) వాళ్లచేతికూడు
3) స్వయంపాకం 4) మరచెంబుతో

**4. పక్కవేసుకోవడానికి ఏది తీసుకున్నాడు ?**

1) దుప్పటి 2) మడతమంచం
3) నారింజరంగు శాలువా 4) ఇంట్లోకుట్టిన బొంత

**5. 8 గజముల జపాను సిల్కు గుడ్డను గూర్చి ఎందుకు ఆలోచించడమైనది?**

1) వస్తువు నాణ్యత
2) ఇంగ్లాండు దేశపు సంప్రదాయవస్త్రధారణకై
3) స్వదేశీ పద్ధతినవలంభించుటకు
4) చాలీచాలని వస్త్రాలు సరిపడనందుకు

**జవాబులు**

1. **1** 2. **4** 3. **3** 4. **4** 5. **3**

**4. *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

దమయంతీ స్వయంవరమునకు వచ్చిన సురగరుడోరగ గంధర్వపతులతోడను, కుశశాల్మలిప్లక్ష జంబూ ద్వీపాధినాదులు తోడను విదర్భరాజు స్థానము కిటకిటలాడుచుండెను. దేవ

సంఘంబులు తమ్ము పరివేష్ఠించి స్తుతించుచుండ శివ కేశవులంబరమును నుండి స్వయంవరోత్సవమును వీక్షించు చుండిరి. ఇంద్రాగ్నియమవరుణులు కామరూపులగుంజేసి నలుసు రూపు దాల్చి నిజమైన నలుని ప్రక్కన కూర్చుండిరి. అచటి రాజుల నందరిని తన కుమార్తెకు పరిచయమొనర్చుటకు మానవ మాత్రులకు సాధ్యముకాదను దలంపుతో భీమ మహారాజు సర్వసతీ దేవిని ప్రార్థించి సాయము గోరెను. సరస్వతీ దేవి ప్రత్యక్షమై ఆయా రాజుల కులగోత్రంబులు వివరించి దమయంతికిచ్చెను.

పంచ నలులు గాంచి దమయంతి మనస్సు విభ్రాంత మయ్యెను. కొంత వడికి తెప్పరిల్లి అనిమేషత్వము ఘర్మాంబు కణములు లేనివారు ఇంద్రాదులనియు, మిగిలిన యైదవ వ్యక్తి తన ప్రియుడగు నలుడనియు గ్రహించెను.

**ప్రశ్నలు :**

**1. దమయంతీ స్వయంవరమున కెవరెవరు వచ్చిరి ?**

1) శివకేశవులు
2) రాజులు
3) కుశశాల్మలిప్లక్ష జంబూ ద్వీపాధినాథులు
4) ఎవరూకాదు

**2. శివకేశవులెచటినుండి స్వయంవరోత్సవమును చూచిరి ?**

1) శివ కేశవులు నలుని ప్రక్కన కూర్చుండిరి
2) శివ కేశవులంబరము నుండి స్వయంవరోత్సవమును
3) శివ కేశవులు వారి వారి స్థానాలనుండి
4) ఏదీకాదు

**3. దమయంతి నిజమైన నలుని యెట్లు గుర్తించెను ?**

1) అనిమేషత్వము ఘర్మాంబు కణములు లేనివారు ఇంద్రాదు లనియు, మిగిలిన యైదవ వ్యక్తి తన ప్రియుడగునలుడనియు గ్రహించెను.
2) విభ్రాంతితో నలుడని గ్రహించెను
3) స్వయంవరమున వరించి నలుడని గ్రహించెను
4) అన్నీ

**4. రాజులను దమయంతికెవరు పరిచయం చేసిరి ?**

1) సరస్వతీ దేవి　　2) శివకేశవులు
3) ఇంద్రాదులు　　4) సురగరుడోరగ గంధర్వులు

**5. దమయంతికి సరస్వతీదేవి ఎందుకు సహాయపడినది?**

1) భీముని ప్రార్థనపై　　2) దమయంతి ప్రార్థనపై
3) దేవతలప్రార్థనపై　　4) నలుని ప్రార్థనపై

**జవాబులు**

1. **3**　2. **2**　3. **1**　4. **1**　5. **1**

**5. క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.**

ఆర్య భాషలయిన సంస్కృత ప్రాకృతాలు ఉత్తర భారతదేశంలో విస్తృత ప్రచారంలో ఉండగా, దక్షిణ భారతదేశంలో ద్రావిడ భాషల వ్యాప్తి అవ్యాహతంగా ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఆర్యభాషల ప్రభావం తద్భాషా వ్యవహర్తలు దక్షిణా పథానికి క్రీస్తు పూర్వమే వచ్చి స్థిర నివాసమేర్పరచుకొన్న కారణంగా ద్రావిడ భాషలపై పడటంలో ఆశ్చర్యం లేదు. ఆంధ్రభాషకు పశ్చిమోత్తరంగా మరాఠీ భాష, ఉత్తరంగా ఒడియాభాష సన్నిహితంగా ఉన్నాయి. మరాఠీ భాషకు మూలమయిన మహారాష్ట్రీ ప్రాకృతంతోను ఒడియాభాషకు మూలమయిన మాగధీ ప్రాకృతంతోను ఆంధ్రభాషకు పూర్వకాలం నుంచి సంబంధాలున్నాయి. శాతవాహనుల కాలం నుండి ఆంధ్రులకు మహారాష్ట్రులకు సంబంధ బాంధవ్యాలున్నాయి. శాతవాహనుల కాలం (క్రీ॥పూ॥ 200–క్రీ॥శ॥ 200)లో ప్రాకృతాల ప్రభ ప్రకాశించింది. శాతవాహనుల కాలంలో కొద్దికాలం తర్వాత ఇక్ష్వాకుల విష్ణుకుండినుల కాలంలోను సంస్కృతభాష ఆదరింపబడినది.

**1. క్రీస్తు పూర్వం దక్షిణా పథానికి వచ్చినవారు.**

1) ఆర్యులు
2) మౌర్యులు
3) గుప్తులు
4) సంస్కృత ప్రాకృత వ్యవహర్తలు

**2. ఆంధ్రులతో సంబంధంలేనివారు.**

1) మహారాష్ట్రీయులు　　2) ఒడియావారు
3) తమిళులు　　4) మళయాళీలు

**3. వీరికాలంలో ప్రాకృత భాష ఆదరింపబడినది.**

1) ఇక్ష్వాకులు　　2) శాతవాహనులు
3) విష్ణు కుండినులు　　4) పల్లవులు

**4. క్రీ॥పూ॥ దక్షిణా పథంలో ప్రచారంలో గల భాషలు**

1) తెలుగు　　2) ద్రావిడం
3) సంస్కృతం　　4) ప్రాకృతం

**5. మాగధి భాష నుండి పుట్టిన భాష**

1) తెలుగు　2) ఒడియా　3) బెంగాలీ　4) కన్నడం

**6. ద్రావిడ భాషలపై ప్రభావం చూపించినదేమి.**

1) సంస్కృత ప్రాకృతాలు　　2) మరాఠీ, ఒరియాలు
3) తద్భవాలు, ప్రాకృతాలు　　4) తెలుగు కన్నడ రాజులు

**జవాబులు**

1. **4**　2. **2**　3. **2**
4. **2**　5. **2**　6. **1**

**6.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.***

వీరేశలింగం గారు తారా శశాంకం 'నీతిమాలిన కథ' అని గర్హించి ఉగ్రులయారు. దుర్నీతిని వర్ణించేటప్పుడే కవి తన అసమ్మతిని ఎక్కడా ప్రయోగించలేదన్నారు. నిజమేమిటంటే వేంకటకవి శశాంక విజయం కథని పాత్రలలో లీనమై నాటకఫక్కీని సంవాదములు చేయిస్తూ రాశాడు. మధ్యలో తాను వ్యాఖ్యానాలు చేయడు. చంద్రుడు తారకి చెప్పిన నీతులు కవివి కానట్టు, తార పలికిన సిద్ధాంతాలు మాత్రమే కవివైనట్టు వీరేశలింగంగారు విమర్శించారు.

**1.** **శశాంక విజయ రచయిత ఎవరు ?**
1) వీరేశలింగం　　2) శశాంకుడు
3) శేషం వేంకటకవి　　4) విజయుడు

**2.** **శశాంక విజయం ఎందువలన నీతిమాలిన కథ అయినది**
1) దుర్నీతిని ఖండిచక పోవుట
2) సంభోగశృంగార వర్ణన
3) బూతుకవిత్వం
4) గౌరతల్పిక వర్ణన

**3.** **శేషం వేంకట కవి రచన ఇటువంటిది.**
1) నాటక ఫక్కీ　　2) అలంకార భూయిష్ఠం
3) వర్ణనానైపుణ్యం　　4) ఉపదేశాత్మకం

**4.** **శశాంక విజయాన్ని విమర్శించినదెవరు**
1) నళినీకాంతరావు　　2) వీరేశలింగం
3) శేషం వేంకటకవి　　4) ఆరుద్ర

**5.** **పై అనుచ్ఛేదం ప్రకారం ఎవరి వ్యాఖ్యలు ఏకపక్షంగా ఉన్నాయి**
1) వీరేశలింగం　　2) నళినీకాంతారావు
3) ఆరుద్ర　　4) పింగళి లక్ష్మీకాంతం

**జవాబులు**

1. **3**　2. **1**　3. **1**　4. **2**　5. **1**

**7.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.***

భాస్కర రామాయణంలో కవులు 17 ఛందో భేదాలను మాత్రమే ప్రయోగించినా వృత్తౌచిత్యాన్ని పాటించినట్లు విమర్శకులు నిరూపించారు. రావణుని వధించిన తర్వాత రామాదులు అయోధ్యకు వచ్చినప్పుడు పౌరులు రామాదులను గురించి తమలో తాము చెప్పుకుంటూ వుంటారు. ఆ సందర్భంలో మత్త కోకిల, తరళం వృత్తాలను వాడటం సందర్భ శుద్ధితో కూడుకొని వుంది. శ్రీరామునికి రావణ వధలో తోడ్పడిన సుగ్రీవాదులవంటి వీరుల్ని తలచుకుంటున్న అయోధ్యా పౌరుల మాటలను పృథ్వీ వృత్తంలో హర్షోద్వేగాన్ని వ్యక్తం చేయడం భాస్కర రామాయణంలో కవుల ఔచిత్య రామణీయకమే.

**1.** **విమర్శకులు భాస్కర రామాయణంలో ఎన్ని రకాల ఛందస్సులున్నట్లు గుర్తించారు ?**
1) 17　　2) 170　　3) 117　　4) 7

**2.** **హర్షోద్వేగాన్ని వ్యక్తం చేయాలంటే ఈ వృత్తం ఉచితంగా ఉంటుంది.**
1) తరళం　　2) మత్తకోకిల
3) పృథ్వీ　　4) వసంత అలక

**3.** **మనోహ్లాదకరంగా కావ్యాన్ని రూపొందించాలంటే**
1) మేలును తలుచుకోవాలి　　2) గొప్పవారిని పొగడాలి
3) ఆనందంగా వ్రాయాలి　　4) ఛాందస ఔచిత్యం ఉండాలి

**4.** **ఈ గద్యానికి శీర్షికంగా ఇది సరిపోదు.**
1) భాస్కర రామాయణ పరిశీలనం
2) వృత్తౌచిత్యం 3) ఔచిత్య రామాయణం
4) గుసగుసల వర్ణనలో ఛందస్సు

**5.** **రావణుని వధించిన వాని గూర్చి వర్ణించు వారెవరు.**
1) శ్రీరాముడు　　2) సుగ్రీవాదులు
3) విమర్శకులు　　4) ప్రజలు

**జవాబులు**

1. **1**　2. **3**　3. **4**　4. **4**　5. **4**

**8.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.***

ఆ గోధర గురుండు తన వద్దనున్న కులాంగన వంక c బాఱcజూచిన నామె యేమి యనకుండుట cగాంచి తనలోన నంగీకారంబున నూరకుండెనని భావించుకొని యందులకు సమ్మతించి యీ ముహూర్తంబునకు సారంగధరుం దోడ్కొని రండని విప్రవరులన్ మఱి కొందరన్ బనిచి వీరులకు సెలవొసంగిన వారలకుదెంచి సారంగధరునకుందద్వృత్తాంతం బంతయు నెఱింగించి తోడ్కొని వచ్చునంతలో హితపురోహిత బాంధవతతులcబాలకులను రావించి యిందును గూర్చి ముందు జరుపవలసిన పనికి గోధరగురుండు నరయుచున్నంత సారంగధరుండువచ్చె

**1.** **ఈ గద్యమునందు గోధరగురుని వద్దకు వచ్చిన వారెవరు**
1) స్నేహితులు　　2) అల్లుడు
3) ఋషులు　　4) బ్రాహ్మణులు

**2.** **హోరులు సద్వృత్తాంతాన్ని ఎవరికి తెలియజేసిరి.**
1) మేనాదేవికి　　2) గోధర గురునికి
3) సారంగధరునకు　　4) హితులకు

**3.** **గద్యములో ఎవరికి ఎరింగించి తోడ్కొని వచ్చారు ?**
1) హితపురోహితులకు　　2) బంధు సంతతికి
3) సారంగధరునికి　　4) గోధరగురునికి

4. **మౌనం ద్వారా అంగీకారాన్ని తెలిపినదెవరు ?**
1) వధువు 2) బంధుస్త్రీలు 3) రాజస్త్రీలు 4) రాచకన్యలు

5. **గోధరగురుండు ఏమి చేయపూనుకున్నాడు ?**
1) అల్లుని ఆహ్వానించుటకు
2) బంధువులను ఆహ్వానించుటకు
3) పండితులనాహ్వానించుటకు
4) పెళ్ళిపనులు చేయుటకు

**జవాబులు**

1. **4** 2. **3** 3. **3** 4. **1** 5. **4**

9. ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.***

శాంతనవుని స్వచ్ఛందమరణము యుధిష్ఠిరుని మనస్సును కలచివేసినది ఉదకదానానంతరం గంగాతీరమును జేరిన ఆయన దుఃఖ పరవశుడై పడిపోవుచుండ భీముడు పట్టుకొనెను. శ్రీకృష్ణుడును సాంత్వవచనములను పలికెను. వ్యాసమహర్షియు సర్వధర్మములు వనియు శ్రద్ధలేని వానివలె సర్వమును మరిచినట్లున్నావు. నేను పాపకర్ముడనని తలంచుచున్నావు. ఆ పాపాముపోవుటకై యజ్ఞదానాదులను జేయుము అని పలికెను మహాత్మా ! అశ్వమేధము అవనీమండలమునంతను పవిత్రమొనర్చుటలో ఆవంతయూ సందియము లేదు. ఇంత మహాయుద్ధము జరిగిన తరువాత యాగదక్షిణకవసరమగు అర్థము నావద్ద లేదు. అట్లే యుద్ధమునందు తగిలిన గాయములు ఇంకనుమానని ఈ రాజపుత్రులను స్వయముగా నశింపజేసి యజ్ఞదక్షిణకై పన్నులనెట్లు సంపాదించగలను. దుర్యోధనుని వలన సర్వరాజనాశమే గాక కోశాగారమును వట్టిపోయినది సర్వవిధముల ఆలోచనా శూన్యుడనగు నాకు కర్తవ్యమును బోధింపుడు అని పార్థుడడిగెను.

1. **ప్రస్తుత మహాభారత సన్నివేశం ఎక్కడ జరిగింది.**
1) హస్తినాపురిలో 2) హృశీకేశంలో
3) గాంధారలో 4) గాంగసైకతములో

2. **ధర్మరాజును ఓదార్చిన వారిలో వీరు లేరు.**
1) భీముడు 2) వ్యాసుడు
3) భీష్ముడు 4) అర్జునుడు

3. **అశ్వమేధం చేయలేక పోవుటకు కారణమేమి**
1) భూమిపై రాజులులేరు
2) యుద్ధంలో అశ్వాలన్నీ దెబ్బతిన్నాయి
3) బంధుగనం మృతిపొంది
4) ధనాగారం రిక్తమయినది

4. **పాపముపోవుటకై యజ్ఞయాగాది కర్మలను చేయుము అని సూచించిన వారెవరు**
1) విదురుడు 2) భీముడు 3) వ్యాసుడు 4) శ్రీకృష్ణుడు

5. **యజ్ఞము వలన ఏమి సంభవిస్తుంది**
1) ధనాగారం రిక్తమౌతుంది
2) భూమి పవిత్రమౌతుంది
3) బ్రాహ్మణులు లాభపడతారు
4) రాజులందరూ శిక్షింపబడతారు

**జవాబులు**

1. **4** 2. **3** 3. **4** 4. **3** 5. **2**

10. ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

భగవదంశమైన ఈ జీవుడు దైవీసంపదను సంపాదించాలి, తప్ప ఆసురసంపదను కాదు. ఇది సర్వమానవజాతికి స్వామి ఇచ్చిన సర్వోత్తమ సందేశం. ఈనాడు ప్రతి మానవుడు తాను దైవత్వాన్ని పొందలేకపోయినా, తన మానవత్వాన్ని కూడా తను నిలుపుకోలేక దానవత్వదశకు దిగజారి పోతున్నాడు. ఇలాంటి దశలో ఏ గుణాలు తను సాధించగల్గితే దివ్యతను పొందగలడో, ఎలాంటి లక్షణాలు తనను ఆసురస్థితికి దిగజార్చగలవో విశద పరిచాడు స్వామి గీతలో. ఈ వివరణ గమనించినప్పుడు దుర్యోధనాదులతో ప్రోదిచేసికొని ఉన్నది ఆసురసంపదయేనని పాండవులలో దైవీ సంపద క్రమంగా ఆవిర్భవించిందని స్వామి గుర్తించినట్లు గమనించవచ్చు. ఈ లోకంలో అసురభావాలకు తావుండకూడదు. మానవత్వంలో నుండి వికసించిన దివ్యత్వానికి మార్గంచూపే ఉత్తమగుణాలనే మానవులు సాధించాలి. అవే దైవీ సంపద.

1. **మానవుని సంపాద్యముగా ఇది ఉండాలి.**
1) ప్రేమ 2) దానం
3) అసురగుణాలు 4) దైవీసంపద

2. **నేడు మానవుడు నిలుపుకోలేకపోతున్నదేది.**
1) దైవ సంపద 2) అసురీ సంపద
3) దైవత్వం 4) మానవత్వం

3. **మనిషిని సుస్థిర స్థాయికి తీసుకువెళ్ళే విషయాన్ని ఉపదేశించిన దెవరు?**
1) ఋషి 2) కవి 3) స్వామి 4) శ్రీకృష్ణుడు

4. **దైవీగుణాలెలా పుడతాయి.**
1) దైవం అనుగ్రహం ద్వారా 2) తపస్సుద్వారా
3) మానవత్వం ద్వారా 4) పుజాధికార్యాల ఫలంగా

5. **గద్యంలో ప్రయత్నంద్వారా దైవసంపదను పొందినవారెవరు.**
1) పాండవులు 2) కౌరవులు
3) గీతాచార్యుడు 4) దుర్యోధనాదుల స్వామి

**జవాబులు**

1. **4** 2. **4** 3. **4** 4. **3** 5. **1**

**11.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

'మేనమామ పోలిక – మేనత్త పోలిక' అన్నది ఓ తెలుగు పలుకుబడి. ఇది వేలు విడిచిన మేనమామలకూ వర్తిస్తుందని శ్రీశ్రీ, నారాయణబాబు ఆరుద్ర రుజువుచేసి చూపారు. ముందు వాళ్ళిద్దరూ మూడవ పెద్దమనిషికి వేలువిడిచిన మేనమామలట. వాళ్ళ ప్రత్యక్ష ప్రభావంవల్లనే ఆరుద్ర సాహిత్య రంగప్రవేశం చేసారు. రోణంకి అప్పలస్వామి, చాగంటి సోమయాజులు, సెట్టి ఈశ్వరరావు తదితరుల అంతేవాసిగా ఆరుద్ర సరికొత్త హద్దులకు విస్తరించారు. గురజాడ అడుగుజాడలలో నడవాలని యత్నించిన ఆరుద్రను ప్రభావితం చేసిన వారిలో అబ్బూరి–తాపీ–మల్లాది ముఖ్యులు. ప్రభావాల మాటెలాఉన్నా ఇరవయ్యో శతాబ్ది ఉత్తరార్థంలో తెలుగు కవితకు కొత్త పలుకుబడిని కూర్చినవాడు ఆరుద్ర. అందుకే బాపుగారు 'సంతకం అక్కర్లేని కవి ఆరుద్ర – అంత్యానుప్రాసలే అతనిముద్ర' అన్నారు. ఈ విషయంలో పఠాభి ప్రభావం చెప్పుకుని తీరాలి.

**1. గద్యం దీనితో ప్రారంభమయినది.**

1) సామెత 2) నుడికారం
3) సూక్తి 4) లోకాపవాదు

**2. గద్యంలోని మూడవ మనిషి ఎవరు?**

1) పఠాభి 2) చాగంటి సోమయాజులు
3) ఆరుద్ర 4) సెట్టి ఈశ్వరరావు

**3. అత్యానుప్రాసలతో కవిత్వానికి పెట్టింది పేరైనవారు**

1) శ్రీశ్రీ 2) నారాయణబాబు
3) గురజాడ 4) ఆరుద్ర

**4. సంతకం అక్కర్లేని కవి ఎవరు?**

1) ఆరుద్ర 2) పఠాభి 3) తాపీ 4) బాపు

**5. అబ్బూరి–తాపీ–మల్లాది వంటి వారి రచనలతో ప్రభావితమైన ఆరుద్ర ఎవరి మార్గంలో పయనింప ప్రయత్నించాడు.**

1) ఈశ్వరరావు 2) పఠాభి
3) గురజాడ 4) రోణంకి అప్పలస్వామి

**జవాబులు**

1. **2** 2. **3** 3. **4** 4. **1** 5. **3**

**12.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

భరతుడు నాయకుని నిర్వచనమునిట్లు చేసెను. వ్యసనియై గాని దుఃఖముపొందిగాని పిమ్మట ఎవడు అభ్యుదయమును పొందినవాడగునో అతడే ప్రధాన నాయకుడని తెలియవలెను. అనేకులకు ఒకేవిధముగా వ్యసన అభ్యుదయములు రెండును కలిగినప్పుడు ఎవని వ్యసనాభ్యుదయములు పరిపుష్టములై ఉండునో అతడే నాయకుడగును వ్యసనము కలవాడు వ్యసని. వ్యసనమనగా ఏది పురుషుని శ్రేయోమార్గము నుండి తొలగించుటకు సమర్థమో దానియందు చిత్తము సక్తమగుట ఏది కలదో అది. అనగా నిదియట్టిదని తెలిసియు దాని యందలి ప్రవృత్తిని బోధించుకొనలేని తనమునకు వ్యసనమని పేరు. ధర్మరాజు వ్యసని. బలవద్వ్యసనాభిభూతుడని ధర్మరాజు నుద్దేశించి నన్నయ గారు చెప్పిరి.

**1. నాయకునికి వ్యసనముకానీ దుఃఖముగాని ఆదిలో ఉండవలెనని నిర్వచించినది.**

1) నన్నయ 2) భరతుడు 3) వ్యాసుడు 4) ధర్మరాజు

**2. కేవల వ్యసని నాయకస్థానయోగ్యుడు.**

1) సత్యము 2) అసత్యము
3) ఉభయము 4) ఉభయమూ కాదు

**3. పురుషుని శ్రేయోమార్గం నుండి తొలగింప సమర్థమైనది.**

1) భోగము 2) కోరిక
3) త్యాగము 4) వ్యసనము

**4. గద్యంలో కన్పించు అభ్యుదయమును పొందిన వ్యసని పేరు.**

1) భరతుడు 2) రాముడు
3) ధర్మరాజు 4) కృష్ణుడు

**5. గద్యంలో కన్పించు నాయకలక్షణం గల వ్యక్తి**

1) భరతుడు 2) నన్నయ
3) దుర్యోధనుడు 4) ధర్మరాజు

**జవాబులు**

1. **2** 2. **2** 3. **4** 4. **3** 5. **4**

**13.** ***క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.***

మా నాన్నగారు నన్ను తట్టవర్తి శేషమ్మగారి పూటకూళ్ళ యింట బ్రవేశపెట్టిరి. నాకు రోజుకు మూడు పూటలు భోజనము పెట్టుటకు మూడు రూపాయలు నెలకు పుచ్చుకొనుటకామె సమ్మతించెను. నాకే గాదు, నాయీడువారి కందరకునట్లే. నార్మల్ స్కూలులోను, పై తరగతులలోను జదువు విద్యార్థులకు నామె నెలకు మూడు రూపాయలకే, దినమునకు రెండు సారులు భోజనము పెట్టుచుండెను. అంతచౌక భోజనము పెట్టుచున్నదన్న నీనాటి వారు నమ్మకపోవచ్చును. ఆనాడు రూపాయకు నారు కుంచముల బియ్యమునిచ్చెడివారు. నేయి వీశె మూడు పావులాలు. అన్ని వస్తువులు మిక్కిలి చౌక.

**1. ప్రస్తుత గద్యం ఏ పురుషలో ఉన్నది.**

1) ప్రథమ పురుష 2) మధ్యమ పురుష
3) ఉత్తమ పురుష 4) అధమ పురుష

**2. తటవర్తి శేషమ్మ**

1) పూటకూళ్ళమ్మ 2) రచయిత తల్లి
3) రచయిత చుట్టం 4) రచయిత తల్లి

**3. రోజుకు రెండుసారులు భోజనం పెట్టుటకు నెలకెంత కర్చవుతుంది.**

1) రెండు రూపాయలు  2) మూడు రూపాయలు
3) ముప్పై రూపాయలు  4) ఇరవై రూపాయలు

**4. పూర్వపు రోజులకంటే ప్రస్తుతం రోజులు**

1) చౌకయినవి  2) ఖరీదయినవి
3) విలువైనవి  4) చులకనైనవి

**5. 'కుంచము, వీసము' అనునవి**

1) కొలమానాలు  2) వస్తువులు
3) కేజీలు  4) విలువైనవి

**జవాబులు**

1. **3**  2. **1**  3. **2**  4. **2**  5. **1**

**14.** *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దన 16వ శతాబ్దంలో మనుచరిత్ర కావ్యాన్ని వెలువరించాడు. దానికి ఆయన పెట్టినపేరు స్వారోచిష మనుసంభవం. కాని ఆ స్వారోచిషుని గురించి ఆయన చిట్టచివరి పద్యంలో మాత్రమే చెప్పి కావ్యమంతా అతని తండ్రి తాతల చరిత్రను వివరించాడు. ఇంతకూ స్వారోచిషుడు మనువు. మనువు అంటే మానవుల ప్రవర్తనను తీర్చి దిద్దేవాడు. మానవ లోకానికి ఉత్తమ ధర్మాలను నియమించేవాడు. అటువంటి శక్తి స్వారోచిషునికి కలగటానికి కారణం అతని పూర్వీకుల సంస్కారం, ప్రవర, గంధర్వ, స్వరోచి లక్షణాలు స్వారోచిషుని జీవసంపుటిలో పరిణతమై వికసించటం వల్లనే అతడు మనువు కాగలిగాడని పెద్దన తాత్పర్యం. అందుచే ఆయన స్వారోచిషుని కథ చెప్పకుండా ఆయన పూర్వీకుల కథనే చెప్పాడు. ఒక మనిషి గొప్పవాడు కావటానికి అతని పూర్వీకులే అన్న పరమసత్యాన్ని చాటటమే మనుచరిత్ర కావ్యంలోని ధ్వని, కాబట్టి మన పూర్వులపట్ల, తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండుటం మన మంచికే అన్న విషయం మనమంతా గుర్తించాలి. **(TET-2014 Paper-I)**

**1. 'మనుసంభవం'లోని మనువు**

1) ప్రవరుడు  2) స్వారోచిషుడు
3) గంధర్వుడు  4) స్వరోచి

**2. 'మనువు' అంటే**

1) మానవులను సృష్టించేవాడు
2) మానవులను దండించేవాడు
3) మానవుల ప్రవర్తనను తీర్చిదిద్దేవాడు
4) మానవులను ప్రేమించేవాడు

**3. 'మనుచరిత్ర' కావ్య కర్త**

1) మనువు  2) స్వరోచి
3) స్వారోచిషుడు  4) అల్లసాని పెద్దన

**4. స్వారోచిషునికి శక్తి సామర్థ్యాలు కలగడానికి కారణం**

1) పూర్వీకుల సంస్కారం  2) దైవకృప
3) స్వీయ పరిశ్రమ  4) అధికారం

**5. మానవులకు ఉత్తమ ధర్మాలను నియమించేవాడు.**

1. దైవం  2. మానవుడు
3. మనువు  4. రాజు

**6. 'స్వారోచిషుడు' – అను పదానికి మూలపదం.**

1) స్వరూపుడు  2) రోచిషుడు
3) స్వారోచి  4) స్వరోచి

**జవాబులు**

1. **2**  2. **3**  3. **4**
4. **1**  5. **3**  6. **4**

**15.** సంస్కృత పదం ''ఉపాసన'' వాస్తవిక జ్ఞానం అన్న అర్థాన్నిస్తుంది. తైత్తిరీయోపనిషత్తును పరిచయం చేస్తూ శంకరాచార్యుల వారు ఉపనిషత్ శబ్దానికిదే అర్థం వివరించారు.

మనిషి జ్ఞానంకోసం బాహ్యవస్తువుల మీద ఆధారపడుతారు. అంతర్మథనం ద్వారా వాటి నుంచి సత్యాన్ని గ్రహిస్తాడు. జన రంజకమైన ఈ ధ్యానవిధానాన్ని 'ఉపాసన'గా వ్యవహరిస్తారు. ధ్యానంలో వివిధ గుర్తులు ఉపయోగిస్తారు. వాటిని అంతిమ వాస్తవాన్ని తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు. వస్తువుల ఉనికి, మూలం గురించే మనిషి ధ్యానిస్తాడు. శూన్యంలోంచి సృష్టి జరిగిందని ఉపనిషత్తులు వివరిస్తున్నాయి. "ఉనికి" ముందు, ఇప్పుడు, తరువాత ఉంటుంది. శాస్త్ర విజ్ఞానంలోని 'పరిణామ సిద్ధాంతాన్ని' బలపరిచే ఉపనిషత్తుల "క్షీణత" సిద్ధాంతం కూడా అన్ని వస్తువులూ "ఉనికి" ప్రక్షేపకాలే అని, అన్నీ మూలానికి లేదా అసలు స్థితికి చేరుకోవాలనీ, అలా అదృశ్యమై జడ స్థితికి చేరుకొన్నట్టుగా అంతకుముందు ఉన్నట్టుగా ముందు ఉండేట్టుగా ఉంటుందని భావించాలి. ***[TET 2012 (Paper-I)]***

**1. తైత్తిరీయోపనిషత్తును పరిచయం చేస్తూ శంకరాచార్యులు ఉపనిషత్ శబ్దానికి వివరించిన అర్థం**

1) అవాస్తవిక జ్ఞానం  2) వాస్తవిక జ్ఞానం
3) ఆధ్యాత్మిక జ్ఞానం  4) ప్రాపంచిక జ్ఞానం

**2. జ్ఞానంకోసం బాహ్య వస్తువుల మీద ఆధారపడే మనిషి దీనిద్వారా వాటినుంచి సత్యం గ్రహిస్తాడు.**

1) అంతర్మథనం  2) జననం
3) ఉపాసన  4) బాహ్యచింతన

**3. ధ్యానంలో వివిధ గుర్తులు ఉపయోగించడం ద్వారా తెలుసుకొనేది.**

1) వర్తమాన వాస్తవం 2) అధి వాస్తవం
3) భవిష్యత్ వాస్తవం 4) అంతిమ వాస్తవం

**4. ఉపనిషత్తుల వివరణ ప్రకారం సృష్టి ఇందులోంచి జరిగింది.**

1) విశ్వం 2) అంతరాళం
3) శూన్యం 4) పదార్థం

**5. శాస్త్ర విజ్ఞానంలోని 'పరిణామ సిద్ధాంతాన్ని బలపరిచే ఉపనిషత్తుల సిద్ధాంతం'**

1) క్షీణత సిద్ధాంతం 2) జడ సిద్ధాంతం
3) అభల సిద్ధాంతం 4) చల సిద్ధాంతం

**జవాబులు**

1.**2** 2.**1** 3.**4** 4.**3** 5.**1**

**16.** మరో ప్రపంచం మరో ప్రపంచం అని కలలు కంటూ కవిత చెప్పాడొక మహాకవి. అతను ఊహించిన మరోప్రపంచంలో అందరికీ పుష్కలంగా తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట ఉండడానికో చిన్న ఇల్లు ఇలా ఉంటే ఇది రామరాజ్యం, ప్రజారాజ్యం. ఇవి మనిషి కోరే కనీసపు సౌకర్యాలు.

అందరూ వీటికోసమే పరితపించేది. కాని ఇంతటితో మనసు తృప్తి పడుతుందా ? ఏమో ! అన్నీ ఉన్నా అసంతృప్తి మనిషి స్వభావం. మనసు ఏవో ఊహలతో తనకో నరకం సృష్టించుకొని అవతలి వాళ్లకొక (1. ........ సృష్టిస్తూ ఉంటుంది. అన్నీ ఉన్నా స్వర్గసీమ ఎప్పుడూ అందుబాటులోనే ఉన్నట్లుండి ఎప్పుడూ అల్లంత దూరంలోనే ఉంటుంది.

మనిషికి జంతువుకి ఉన్న తేడా మనసు, ఊహించేశక్తి, ఆలోచించేశక్తి. మరి ఇది వరమో ! శాపమో ! ప్రతి వ్యక్తిది ఒక ప్రత్యేకమైన రంగు కళ్లద్దం. ఇంక ప్రపంచమంతా అతనికి ఆరంగులోనే కనిపిస్తుంది. ఒక్కొక్కరిది ఒక్కొక్క రంగు. నువ్వు చూసేది పచ్చరంగు కాదుసుమా, ఇది నిజానికి నీలం రంగు అని ఎంత చెప్పినా అతనికి అర్థం కాదు. అతనికి కనిపించేది (2...... మాత్రమే. మనకు కనిపించేది నీలం రంగు మాత్రమే. ఇది మన పూర్వజన్మ సంస్కారమో, మన కర్మఫలమో ఏదో ! ఈ రంగులు సృష్టించేది మనస్సు. ఇది ఒక రకమైన బరువు, మనకూ మన చుట్టూ ఉన్న వాళ్లకూ.

ఈ మనసు నరకాన్నీ సృష్టించగలదు. స్వర్గాన్నీ సృష్టించ గలదు. నిర్మలంగా ఉన్న నీటిలో నీడలు సృష్టించగలదు. ఇది మన ఆధీనంలో ఉన్నట్లే ఉంటుంది. నిజానికి మనమీద అధికారం చెలాయిస్తూ ఉంటుంది. అందుకే కాబోలు అన్నారు మహనీయులు "మన యేవ మను ష్యాణాం (3........... బంధ మోక్షణాత్" అని.

**1. ఈ గద్యంలోని మొదటి ఖాళీలో సరయిన మాట**

1) స్వర్గం 2) నరకం
3) భూమి 4) నాకం

**2. ఈ గద్యంలోని రెండవ ఖాళీలోని సరైన మాట**

1. ఎర్రరంగు 2. నీలంరంగు
3. పచ్చరంగు 4. నల్లరంగు

**3. ఈ గద్యంలోని మూడవ ఖాళీలో సరైన మాట**

1) కారణం 2) ప్రయోజనం
3) విమోచనం 4) కార్యం

**4. ఈ గద్యంలో సూచన ప్రాయంగా ప్రసక్తమైన మహాకవి**

1) నన్నయ 2) శ్రీశ్రీ
3) కృష్ణశాస్త్రి 4) ఆరుద్ర

**5. మనస్సు సృష్టించగలిగినవి.**

1) నిర్మలంగా ఉన్న నీటిలో కల్లోలాలు
2) నిర్మలంగా ఉన్న నీటిలో అలలు
3) కల్లోలంగా ఉన్న నీటిలో నీడలు
4) నిర్మలంగా ఉన్న నీటిలో నీడలు

**జవాబులు**

1.**2** 2.**3** 3.**4** 4.**2** 5.**4**

**17.** కొందరు ఆత్మాశ్రయ కవిత్వమును భావకవిత్వము అనియు, పరాశ్రయ కవిత్వమును వస్తు కవిత్వమనియు చెప్పుదురు. ఇందులో వస్తు కవిత్వమనునది ఆఖ్యానరూపముగా గాని, సంవాద రూపముగా గాని ఉండును. ఈ రూపభేదమును బట్టియె శ్రవ్య దృశ్య కావ్య వివరణ మేర్పడినది. మరి భావకవిత్వమును దానిని మన ప్రాచీనులు మధుర కవిత్వమని పేర్కొని, సాహిత్యమును స్థూలముగా మధుర శ్రవ్య, దృశ్య, కావ్య విశేషములుగా వర్గీకరించిరి. ఈ వర్గీకరణము సాక్షాత్తు పాశ్చాత్యుల వర్గీకరణముతో యథాతథముగా సంప్రదించు చున్నది. కాని ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనమును మన పూర్వులు చేయలేదు. ఆ వివరణములను, ఆ నిర్వచనములను తార్కిక పరీక్షకు నిలువజాలవనెడి తలంపుతో వారాజోలికి పోరైరిబోలు. ఆత్మాశ్రయ కవిత్వముగా లేదా భావకవిత్వముగా మనము చెప్పుకొనెడి రచనలన్నియు వస్తు రహితమైన కవితా మాధుర్యము గలవి యగుట సాముదాయకముగా మధుర కవిత్వ శబ్దమునే ఆజాతి కంతకును వ్యపదేశముగా నిర్దేశించిరి. ప్రథమ భావకవిత్వమునకు పాశ్చాత్య లక్షణానుసారము గీతి ప్రధానము. ఈ ధర్మము నెరిగియె మన ప్రాచీనులు మధుర కవిత్వమున గేయమునకు మొదటి స్థానమిచ్చిరి.

**(TET - 2014 - Paper - II)**

**1. అభ్యాస రూపమున ఉండు కవిత్వము**

1) వచన కవిత్వము 2) భావ కవిత్వము

3) యక్షగానం 4) వస్తు కవిత్వం

**2. 'ఆత్మాశ్రయ కవిత్వము'ను ఇలా కూడా చెప్తారు.**

1) భావ కవిత్వము

2) వస్తు కవిత్వం

3) ఆత్మను గురించిన కవిత్వము

4) స్వీయ చరిత్ర

**3. ప్రథమ భావకవిత్వమునకు ప్రధానమైన పాశ్చాత్య లక్షణము.**

1) ఛందస్సు 2) భాష

3) గీతి 4) శృతి

**4. భావ కవిత్వమును మన ప్రాచీనులు ఇలా పేర్కొన్నారు.**

1) లలిత కవిత్వం 2) మధుర కవిత్వం

3) శ్రవ్య కవిత్వం 4) చిత్ర కవిత్వం

**5. భావకవిత్వము, ఆత్మాశ్రయ కవిత్వములోని రచనలన్నియు**

1) అలంకార సహితమైన కవితా మాధుర్యము గలవి

2) అలంకార రహితమైన కవితా మాధుర్యము గలవి

3) వస్తు సహితమైన కవితా మాధుర్యము గలవి

4) వస్తు రహితమైన కవితా మాధుర్యము గలవి

**6. మన పూర్వులు**

1) ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేసారు

2) ఆత్మాశ్రయ వస్త్వాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేయలేదు)

3) ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేయలేదు)

4) ఆత్మాశ్రయ వస్త్వాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేసారు)

**జవాబులు**

1.4 2.**1** 3.**3** 4.**2** 5.**4** 6.**3**

## బి. పద్యపఠనావగాహన

**1.** *క్రింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

ధరణి నృసింహ భూవరు ప్రతాపమహాతపమబ్జజాండక
ర్పరములు నిండి తీవ్రగతిఁబర్వనఖర్వసగర్వవైరిభూ
వరులు వడంక సాగుదురవార్యనవ వ్యజనాతపత్రవై
ఖరులు దొలంగఁజేయుదురు కన్నులఁజీఁకటి కప్పు చుండగన్

**1. పద్యమునందు ప్రతాపవంతుడెవడు**

1) భూవరుడు 2) నృసింహుడు

3) సగర్వవైరి 4) భూవరుల అధిపుడు

**2. 'ప్రతాపమహాతపంబు' అనుచోట అలంకారమేమి.**

1) ఉపమా 2) ఉత్ప్రేక్ష

3) రూపకం 4) అర్థాంతరన్యాసము

**3. భూవరుని శౌర్యము ఎక్కడెక్కడకు వ్యాపించింది.**

1) భూమిపైనంతా

2) ఆకాశవీధిలో

3) పద్మాల చెఱువు వరకు

4) బ్రహ్మాండపు చిప్పలనిండే వరకు

**4. వ్యజనాతపత్రాలను వదిలివైచినదెవరు?**

1) భూవరులు 2) వైరిభూవరులు

3) నృసింహుడు 4) ప్రతాపుడు

**5. ఎండకళ్ళలో పడడం వల్ల దృష్టికోల్పోయిన వారెవరు?**

1) నృసింహుడు 2) భూవరులు

3) ప్రతాపుడు 4) వైరిభూవరులు

**జవాబులు**

1. **2** 2. **3** 3. **4** 4. **2** 5. **4**

**2.** *క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.*

**నీతిలేనివాని నిరసించు జగమెల్ల**
**నీతిశాలికెపుడ నెగడులేదు**
**నీతిశాలినెపుడు నీతియే కాపాడు**
**కుజను బారినుండి కప్పుస్వామి**

ప్రశ్నలు :

**1. జగము ఎవరిని నిరసించును ?**

1) నీతిలేనివానిని 2) కుజనుని

3) ఇద్దరినీ 4) ఎవరినీ కాదు

**2. నీతి ఎవరిని కాపాడును ?**

1) కుజనుని 2) నీతిశాలిని

3) సుజనుని 4) అవినీతిపరుని

**3. నీతి ఎవరిబారినుండి కాపాడును ?**

1) మిత్రలక్షణం 2) స్నేహం

3) కుజనుబారినుండి 4) కృతఘ్నత

**4. ఈ పద్యమునకు తగిన శీర్షిక ఏది ?**

1) నీతి 2) దయ

3) కృతజ్ఞత 4) కృతఘ్నత

**5.** ఈ పద్యమే ఛందస్సులో వ్రాయబడినది.

1) తేటగీతి 2) ఆటవెలది 3) మద్యాక్కర 4) కందం

**జవాబులు**

1. **1** 2. **2** 3. **3** 4. **1** 5. **2**

**3.** క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.

**కందుకమువోలె సుజనుడు**
**క్రిందంబడి మగుడ మీదికిన్నెగయుజుమీ**
**మందుడు మృత్పిండమువలె**
**క్రిందింబడి యడగియుండు గృపణత్వమునన్**

ప్రశ్నలు :

**1.** కందుకముతో సమానుడెవడు ?

1) అవినీతిపరుడు 2) నీతిగలవాడు
3) సజ్జనుడు 4) దుర్జనుడు

**2.** మృత్పిండము ఎవరు ?

1) మందుడు 2) సుజనుడు
3) ఆశావాది 4) ఎవరూకాదు

**3.** సుజనుడేమిచేయును ?

1) క్రిందిపడినా పైకి లేచును 2) పైకిలేచి కింద పడను
3) 1 మరియు 2 4) ఏదీకాదు

**4.** మందుండు అణిగియుండుటకు కారణమేమి ?

1) కృపణత్వము 2) గర్వము
3) అల్పత్వము 4) అధికత

**5.** ప్రస్తుత పద్యంలో ఉపమానోపమేయాలకు గల సమాన ధర్మం.

1) కందుకము 2) వలె
3) మీదికిన్నెగయుట 4) మృత్పిండము

**జవాబులు**

1. **3** 2. **1** 3. **1** 4. **1** 5. **3**

**4.** క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.

**అఘమువలన మరల్చు హితార్థకలితు**
**జేయు గోప్యంబు దాచు, బోషించు గుణము**
**విడువడాపన్ను, లేవడి వేళ నిచ్చు**
**మిత్రుడీ లక్షణంబులమెలగుచుండు**

ప్రశ్నలు :

**1.** మిత్రుడు దేనినుండి మరల్చును ?

1) అఘము 2) పుణ్యము
3) నీతి 4) అవినీతి

**2.** మిత్రుడు పోషించేది ఏది ?

1) చెడ్డగుణము 2) మంచిగుణము
3) పాపము 4) పుణ్యము

**3.** మిత్రుడు ఎట్టివారిని విడువడు ?

1) ఆపదలో ఉన్న స్నేహితుని
2) సంపదతో ఉన్న స్నేహితుని
3) కృతజ్ఞుని
4) కృతఘ్నుని

**4.** ఈ పద్యమునకు తగిన శీర్షిక ఏది ?

1) మిత్రలక్షణం 2) స్నేహం
3) కృతజ్ఞత 4) కృతఘ్నుత

**5.** సన్మిత్రుడు దేనిని దాచిపెడతాడు?

1) పాపమును 2) గుణమును
3) సంపదను 4) రహస్యాన్ని

**జవాబులు**

1. **1** 2. **2** 3. **1** 4. **1** 5. **4**

**5.** క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.

**నీళ్లలోని చేప నెరిమాంసమాశకు**
**గాలమందు చిక్కి కూలినట్లు**
**ఆశపుట్టి మనుజుడారీతి చెడిపోవు**
**విశ్వదాభిరామ వినురవేమ**

ప్రశ్నలు :

**1.** చేప దేనికి ఆశపడును ?

1) మాంసము 2) అన్నము
3) నీరు 4) నాచు

**2.** చేప దేనికి చిక్కును ?

1) వలకు 2) గాలానికి 3) జాలరికి 4) పెద్దచేప

**3.** చేప ఏమగును ?

1) ఎగురును 2) సొమ్మసిల్లును
3) తప్పిపోవును 4) మరణించును

**4.** చేపతో పోల్చబడినది ఎవరు ?

1) ఆశగల మానవుడు 2) ఆశలేని మానవుడు
3) 1 మరియు 2 4) ఏదీకాదు

**5.** వేమన ప్రకారం మనుజుడు చెడిపోవుటకు ప్రధాన కారణం?

1) వ్యసనాలు 2) ఆశలు 3) పద్ధతులు 4) చిక్కులు

**జవాబులు**

1. **1** 2. **2** 3. **4** 4. **1** 5. **2**

**6.** క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.

**రాజు చేత కత్తి రక్తంబు వర్షించు**
**సుకవి చేతి కలము సుధను గురియు**
**ఆతడేలగలుగు యావత్ప్రపంచంబు**
**నీతడేల గలుగు నిహము పరము.**

ప్రశ్నలు :

**1. రక్తం వర్షించేది ఏది ?**

1) రాజుచేతి కత్తి 2) సుకవి చేతి కలము

3) 1 మరియు 2 4) ఏదీ కాదు

**2. సుకవి చేతి కలము ఏమి చేయును ?**

1) రక్తము కురియు 2) సుధ కురియు

3) నీరు కురియు 4) పాలు కురియు

**3. రాజు దేనిని పాలించగలడు ?**

1) యావత్ప్రపంచమును 2) ఇహలోకమును

3) పరలోకమును 4) అన్నింటినీ

**4. కవి ఏమి చేయగలడు ?**

1) యావత్ప్రపంచమును ఏలగలడు

2) ఇహలోకమును ఏలగలడు

3) పరలోకమును ఏలగలడు

4) 2 మరియు 3

**5. క్రింది వాటిలో సప్తమీతత్పురుష సమాసమునకుదాహరణ.**

1) యావత్ ప్రపంచంబు 2) రాజుచేయి

3) చేతికలము 4) ఇహముపరము

**జవాబులు**

1. **1** 2. **2** 3. **1** 4. **1** 5. **3**

**7.** *క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.*

**అప్పుడాసుధీరధరాధి నాథుండైన**
**తంద్రిభావుకముహూర్తంబునందు**
**శ్రుతిహితంబుగ బురోహితునితో నక్షరా**
**భ్యాసంబు జేయించి స్వాశ్రితులకు**
**నభిమతార్థములిడి నవ్వారి నెవరుచే**
**భవ్యసంతోషియై బడికి బంపి**
**యచటిపంతులు నేర్పునట్టివిద్యలకన్న**
**మిన్నగా నేర్పింపజిన్ని పట్టి**
**కొఱకునై క్రన్ననన్నయకోవిదుడన**
**వెలయుచుండిన గురునిరావించి మ్రొక్కి**
**ఉన్నతాసనమిడినన్ గూర్చున్న గాంచి**
**అతివిధేయతగా నిట్లులనుచుపలికె**

**1. తనపట్టికి శ్రుతిహితముగనక్షరాభ్యాసమును గావించినదెవరు?**

1) రాజు 2) పురోహితుడు

3) పంతులు 4) నయకోవిదుడు

**2. రాజు తననాశ్రయించిన వారికేమి చేసాడు.**

1) తనవెంటతిప్పుకున్నాడు 2) చదువుచెప్పించాడు

3) సంతోషాన్నిచ్చాడు 4) కోరినదిచ్చాడు

**3. పండితులెచ్చట విద్యను బోధించెను**

1) ఇంటివద్ద 2) పాఠశాలలో

3) గుడిలో 4) తోటలో

**4. నయకోవిదుడైన గురువెక్కడ విద్యను బోధించెను**

1) ఇంటివద్ద 2) పాఠశాలలో

3) గుడిలో 4) తోటలో

**5. రాజు ఎవరి వద్ద అతివినయముగా ఉన్నాడు.**

1) పురోహితుడు 2) పట్టి

3) పండితులు 4) నయకోవిదుడు

**జవాబులు**

1. **1** 2. **4** 3. **2** 4. **1** 5. **4**

**8.** *క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానాలిమ్ము.*

**వీతమర్యాదులై గురుపాతకంబు**
**సలిపిసహియించి చూచిన సుశరమనుజ**
**పశులమిమ్మెల్లనేఁగృష్ణ పార్థభీమ**
**యుక్తముగ భూతబలి యిత్తు రక్తమునను**

**1. పద్యమునందు మర్యాదను వదిలి వేసినదెవరని తెలుస్తున్నది.**

1) అశ్వత్థామ 2) దృష్టద్యుమ్నుడు

3) భీముడు, అర్జునుడు 4) దుర్యోధనుడు

**2. గురుపాతకమును శిష్యులు ఎవరుచేస్తుండగా చూసారు.**

1) అశ్వత్థామ 2) భీముడు

3) దృష్టద్యుమ్నుడు 4) అర్జునుడు

**3. 'భూతబలి' సమాసమేమి**

1) ప్రథమాతత్పురుష 2) ద్వితీయాతత్పురుష

3) తృతీయాతత్పురుష 4) చతుర్థీతత్పురుష

**4. "మనుజపశులు" అలంకారమేమి**

1) రూపకం 2) ఉపమా

3) వృత్యానుప్రాస 4) ఛేకానుప్రాస

**5. ఈ పద్యమునందలి గురువు ఎవరు**

1) కృపాచార్యుడు 2) అశ్వత్థామ

3) ద్రోణాచార్యుడు 4) భీష్ముడు

**జవాబులు**

1. **3** 2. **3** 3. **4** 4. **1** 5. **3**

**9.** *క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

**ఇదినపుంసకంబుగద! యంచుఁబ్రియురాలి**
**ప్రాంతమునకు మనసుఁబంపియుంటి**
**నదిరమించుచుండెనటనె హా! పాణిని**
**పలుకునమ్మి గోఁత బడితిఁజెడితి**

1. ప్రియురాలి వద్దకు పంపబడినదేది.
   1) సఖి   2) నపుంసకుడు
   3) పాణిని   4) మనసు
2. ఇచ్చట దేనిని చూచి నాయకుడు నపుంసకమని భ్రమపడ్డాడు.
   1) ప్రియురాలు   2) ప్రాంతం
   3) మనసు   4) పాణిని
3. పాణిని చెప్పిన విషయమేమి?
   1) స్త్రీ నపుంసకము   2) ప్రియురాలు నపుంసకము
   3) మనసు నపుంసకము   4) కోతపడుటను
4. పద్యంలో మోసపోయినదెవరు
   1) ప్రియురాలు   2) పాణిని
   3) నాయకుడు   4) మనసు
5. పద్యంలో ఉన్న ఆవేగమనే సంచారి భావాన్ని సూచిస్తున్న అనర్థ విషయమేది?
   1) మనసురమించుట   2) మనసునపుంసకము
   3) పాణిని పలుకు   4) కోతపడుట

**జవాబులు**

1. **4**   2. **3**   3. **3**   4. **3**   5. **1**

**10.** *క్రింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

**ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందు దాల్మియున్**
**భూపసభాంతరాళమునఁబుష్కల వాక్చతురత్వ మాజిబా**
**హాపటుశక్తియున్ యశమునం దనురక్తియు విద్యయందు వాం**
**ఛాపరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్**

1. సంపదలచేత తులతూగు సజ్జనునికి ఇది సహజ గుణము.
   1) అనుభవించడం   2) దాచిపెట్టడం
   3) దానంచేయడం   4) ఉపయోగించడం
2. సజ్జనులకు దీనియందు కోరిక నిరంతరము పెరుగుతూ ఉంటుంది.
   1) త్యాగం   2) దానం
   3) విద్య   4) వాక్చాతుర్యం
3. పుష్కల వాక్చాతుర్యం వలన ఎక్కడ ప్రయోజనం కలుగుతుంది.
   1) పండితుల మధ్య   2) పెద్దల మధ్య
   3) రాజసభలలో   4) విద్యాలయాలలో
4. సజ్జనులు ఇష్టపడు విషయమేమిటి?
   1) సాహసాన్ని ప్రదర్శించడం
   2) విద్యాదానం
   3) ప్రకృతిని ప్రేమించడం
   4) కీర్తి పొందడం
5. సజ్జనులకు ప్రకృతి సిద్ధగుణం కానిది?
   1) ధైర్యం   2) వాక్చాతుర్యం
   3) వాచాలత్వం   4) దానం

**జవాబులు**

1. **3**   2. **3**   3. **3**   4. **4**   5. **3**

**11.** *క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులిమ్ము.*

**కొడుకు చనుగ్రోలుచున్నంత దడవు దల్లి**
**యడుగు దిరుగక కదలక యన్యచిత్త**
**గాకపైఁగ సోఁకినఁగదలకుండె**
**నెమ్మిఁబాషాణ ధేనువు నిలిపినట్లు**

1. ఈ పద్యంలో తల్లి ఎవరు?
   1) ధేనువు   2) స్త్రీ
   3) పావురం   4) పాషాణధేనువు
2. కొడుకు పాలు త్రాగేటప్పుడు తల్లి ఏమి చేస్తుంది?
   1) అటుఇటు కదులుతుంది
   2) తనమరణాన్ని గూర్చి ఆలోచిస్తుంది
   3) ఈగలను తోకతో తోలుతున్నది
   4) కదలకుండా ఉంది
3. పద్యంలోని అలంకారమేది?
   1) ఉపమాలంకారం   2) అర్థాంతరన్యాసాలంకారం
   3) రూపకాలంకారం   4) ఉత్ప్రేక్షాలంకారం
4. పద్యంలో ప్రయోగింపబడిన వ్యతిరేకక్త్వార్థక పదమును గుర్తించుము.
   1) సోకిన   2) తిరుగక
   3) నెమ్మి   4) అన్యచిత్తగాక
5. 'తడవు' పదమునకు పద్యంలో స్వీకరింపవలసిన అర్థమేది?
   1) ఆలస్యం   2) కాలవ్యవధి
   3) వేగం   4) సందర్భం

**జవాబులు**

1. **1**   2. **4**   3. **1**   4. **2**   5. **2**

**12.** **కేదారాది సమస్త తీర్థములు కోర్మింజూడ బోనేటికిన్**
**కాదా ముంగిలి వారణాసి, కడుపే కైలాస శైలంబు, నీ**
**పాద ధ్యానము సంభవించునపుడే భావింపజ్ఞాన ల**
**క్ష్మీ దారిద్ర్యులు గారె లోకులకటా శ్రీకాళహస్తీశ్వరా !**

***[TET -2011 (P–II)]***

1. అంగణము, ప్రాంగణము, మొగవాళము అను పర్యాయ పదాలు గల పదం
   1) ముంగిలి   2) తీర్థము   3) కాళము   4) ప్రాకారము

2. 'శ్రీకాళహస్తి' అనగా

1) సంపద, నాగము, హస్తము

2) సాలెపురుగు, పాము, ఏనుగు

3) లక్ష్మి, పాము, చేయి

4) సరస్వతి, ఏనుగు, నాగము

3. 'కడుపు' అను పదానికి కవి పోలిక చెప్పినది

1) వారణాసి 2) శ్రీకాళహస్తి

3) కైలాసశైలము 4) అజ్ఞానలక్ష్మి

4. ఈ పద్యం రాసినది

1) శ్రీనాథుడు 2) నన్నెచోడుడు

3) పాల్కురికి సోమనాథుడు 4) ధూర్జటి

5. కోర్కెలు తీరడానికి పోనవసరం లేదని కవి భావించినది)

1) కేదారాది తీర్థములు 2) కాశీ ప్రయాగలు

3) వారణాసి 4) కైలాస శైలము

6. లోకులు అజ్ఞాన లక్ష్మీ దారిద్ర్యులయ్యే సందర్భం

1) శ్రీకాళహస్తికి వెళ్ళినపుడు

2) కేదారాన్ని దర్శించినపుడు

3) కైలాసాన్ని చేరినపుడు

4) శివపాద ధ్యానం చేసినపుడు

**జవాబులు**

1.**1** 2.**2** 3.**3** 4.**4** 5.**1** 6.**4**

13. నిర్గత ప్రాణు రాధేయు నిజకరములఁ
గరుణ పెంపున నంటుట కారణముగఁ
బావన స్నానమొనరింపఁ బోవునట్టు
లపరజలనిధిలోనికి నరిగె నినుఁడు *[TET-2012 (P–I)]*

1. ఈ పద్యార్థాన్ని బట్టి మరణించినవాడు

1. అభిమన్యుడు 2. ద్రోణుడు

3. భీష్ముడు 4. కర్ణుడు

2. కవి వర్ణనను బట్టి సముద్రంలోకి వెళ్లినది

1. చంద్రుడు 2. సూర్యుడు 3. తారలు 4. వేగుచుక్క

3. ఈ పద్యంలోని అలంకారం

1. రూపకం 2. ఉత్ప్రేక్ష 3. అతిశయోక్తి 4. ఉపమ

4. ఈ పద్యంలోని ఛందస్సు

1. తేటగీతి 2. కందం 3. ఆటవెలది 4. ద్విపద

5. 'స్నానమొనరింప' సంధి రూపం

1. స్నాన + మొనరింప 2. స్నానమొన + రింప

3. స్నానము + ఉనరింప 4. స్నానము + ఒనరింప

**జవాబులు**

1.**4** 2.**2** 3.**4** 4.**1** 5.**4**

14. నెట్టిన యిట్టియల్క మది నిల్పితి రక్కస తాల్మిఁజిచ్చోడిం
గట్టినయట్లు పెద్దయును గాలము దీనికి నాఱు టెన్నడుం
బుట్టదు దుష్టనిగ్రహము పూని జగంబులు గాచునట్టితోఁ
బుట్టువు తీవ్ర తేజమునఁ బొల్చిన భర్తలు గల్గ నచ్యుతా !

*[TET-2012 (P–II)]*

1. పద్య తాత్పర్యాన్ని బట్టి ఈ మాటలు పల్కినవారు

1) సుభద్ర 2) ద్రౌపది 3) సత్యభామ 4) రుక్మిణి

2. ఈ పద్యంలో సంబోధింపబడిన వ్యక్తి

1) అర్జునుడు 2) ధర్మరాజు

3) భీముడు 4) శ్రీకృష్ణుడు

3. ఈ పద్యంలో 'తాల్మి' అన్న మాటకు అర్థం

1) సహనం 2) సమయం

3) సంతనం 4) సంపద

4. ఈ పద్యంలోని ఛందస్సు

1) చంపకమాల 2) శార్దూలం

3) మత్తేభం 4) ఉత్పలమాల

5. ఈ పద్యంలోని అలంకారం

1) ఉత్ప్రేక్ష 2) ఉపమ 3) రూపకం 4) దృష్టాంతం

**జవాబులు**

1.**2** 2.**4** 3.**1** 4.**4** 5.**1**

15. ఆనతి యిచ్చెనా యది శిలాక్షరమెవ్వనినేని మెచ్చెనా
వాని గృతార్థుచేయు పగవాడయినన్ శరణంబు జొచ్చెనా
యా నరు నేరమెంచక తనంతటి వానినొనర్చు నిచ్చెనా
యేనుగు పాడి యీడు గలదే రఘునాథ నృప మౌళికిన్.

*[TET-2012 (P–II)]*

1. ఈ పద్యం రచించిన కవి

1) రఘునాథ రాయలు

2) విజయ రాఘవ రాయలు

3) చేమకూర వేంకట కవి

4) సముఖం వేంకట కృష్ణప్ప నాయకుడు

2. రఘునాథ రాయలు కృతార్థుని చేసే వ్యక్తి

1) పగవాడు 2) యాచకుడు

3) మెచ్చినవాడు 4) నేరం చేసినవాడు

3. రఘునాథ రాయల ఆజ్ఞ ఇటువంటిది

1) నీటిపై రాత 2) లోహాక్షరం

3) కాగితం మీది రాత 4) రాతిపై రాసిన రాత

4. 'ఏనుగు పాడి' అన్న జాతీయానికి అర్థం

1) ఎంతో ఎక్కువ 2) చాలా తక్కువ

3) ఏనుగు న్యాయం 4) అంతంతమాత్రం

**5. ఈ పద్యం వృత్తం**

1) చంపకమాల 2) ఉత్పలమాల

3) మత్తేభం 4) శార్దూలం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.**3** | 2.**3** | 3.**4** | 4.**1** | 5.**2** |

**16. హరియపుడు పారిజాతా**
**హరణోద్యోగమున నందనారామముని**
**ర్భరగతిఁ జొచ్చె విహగవర**
**పరివృఢుపయి నెక్కి సత్యభామయుఁదానున్**

**(TET - 2014 - Paper - I)**

**1. ఈ పద్యంలో 'హరి' – అను పదానికి పర్యాయపదం**

1) కోతి 2) విష్ణువు

3) శివుడు 4) సింహం

**2. 'విహగవర' – అను పదానికి అర్థం)**

1) పక్షులలో శ్రేష్ఠుడు 2) పెళ్ళి కొమరుడు

3) ఆవరణం 4) ఆకాశం

**3. 'హరణోద్యోగము' – అను పదమును విడదీయగా**

1) హరణోద + యుగము 2) హరణ + ఓద్యోగము

3) హరణ + ఉద్యోగము 4) హరణోద్య + యుగము

**4. 'సత్యభామయుఁదానున్' అనుదానిలో 'తానున్' అన్న పదం సూచించేది)**

1) రుక్మిణిని 2) కృష్ణుడిని 3) విష్ణువును 4) ఇంద్రుడిని

**5. 'పారిజాతాపహరణము' – అను ప్రబంధాన్ని రచించిన కవి)**

1) తిక్కన సోమయాజి 2) నంది ఎల్లయ్య

3) పోతన 4) నంది తిమ్మన

**6. 'హరణము' – అను పదానికి పర్యాయ పదం**

1) దొంగలించుట 2) యుద్ధము

3) లేడి 4) దాచుకొనుట

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.**2** | 2.**1** | 3.**3** | 4.**2** | 5.**4** | 6.**1** |

**17. తనయుడుఁగాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్య చం**
**దనవనమందుఁ గంటకయుతక్షితిజాతము భంగిఁ బుట్టి నాఁ**
**డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సెయుచుండు దం**
**డనమునగాఁని శిక్షలకు దాయఁడు పట్టుడు కొట్టుడుద్ధతిన్**

**(TET - 2014)**

**1. 'తనయుడు' – పదానికి అర్థం.**

1) శరీరం 2) కుమారుడు

3) తృప్తి 4) తండ్రి

**2. 'దైత్య వందనవనమందుఁ గంటకయుత క్షితిజాతము భంగి' – ఈ వాక్యములోని అలంకారము...**

1) ఉపమ 2) రూపకం

3) అతిశయోక్తి 4) ఉత్ప్రేక్ష

**3. 'కులాంతకుడు' – పదములోని సంధి ....**

1) గుణ సంధి 2) అకార సంధి

3) సవర్ణ దీర్ఘ సంధి 4) ఉత్వ సంధి

**4. ఈ పద్య పాద గణాలు ....**

1. సభరనమయవ 2. మసజసతతగ

3. భరనభభరవ 4. నజభజజజర

**5. ఈ పద్యంలో 'దానవభర్త' అను పదం ఎవరిని సూచిస్తుంది.**

1. రావణాసురుడిని 2. మహిషాసురుడిని

3. హిరణ్యకశిపుడిని 4. ప్రహ్లాదుడిని

**6. 'రాక్షస కులాంతకుడు' .....**

1. బ్రహ్మ 2. విష్ణువు

3. రావణ బ్రహ్మ 4. హిరణ్యకశిపుడు

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.**2** | 2.**1** | 3.**3** | 4.**4** | 5.**3** | 6.**2** |

**18. సరిబేసైరిపుడేల భాస్కరులు భాషానాథపుత్రావసుం**
**ధర నందొక్కడు మంత్రియయ్యె వినుకొండన్ రామయామాత్యభా**
**స్కరుడోఔనయితే సహస్ర కరశాఖ ల్లేననే ఉన్నవే**
**తిరమైదానము చేయుచో రివుల హేతిన్ ప్రేయుచో వ్రాయుచో**

**1. సరిసంఖ్యలో ఉన్న భాస్కరులు బేసి సంఖ్యకు మారదానికి కారణం.**

1. ఒక భాస్కరుడు భూమిపై మంత్రి అయ్యాడు.
2. రామాయా మాత్యుడు ఆకాశంలో మరొక భాస్కరు డయ్యాడు
3. ఒక భాస్కరుడు భూమిపై రామాయామాత్యుడుగా జన్మించాడు
4. పన్నెండుగురు భాస్కరులు పదముగ్గురయ్యారు.

**2. రామయామాత్య భాస్కరుడు భాస్కరుడు కాదన్న అనుమానానికి కారణం.**

1. దుర్నిరీక్ష్యంగా ప్రకాశించడం లేదు
2. వేయి తలలు లేవు
3. వేయి కళ్లు లేవు
4. వేయి చేతుల్లేవు

**3. 'రిపుల హేతిన్ వ్రేయుచో' అన్న వాక్యంలో హేతి అన్న మాటకు అర్థం.**

1. గద 2. ఖడ్గం

3. బాలం 4. పశువు

**4.** **ఈ పద్య వృత్తం**

1. శార్దూలం 2. చంపకమాల
3. మత్తేభం 4. ఉత్పలమాల

**5.** **ఈ పద్యంలో యతిమైత్రి ఈ అక్షరాలకు**

1. స – షా, ంధ, – ండ, స్క – ఖ, తి – తి
2. స – భా, ధ – కొ, స్క – శా, తి – హే
3. స – స్క ద –య్యే, స్క – ప్ర, తి – రి
4. స – భ, ధ – య, స్క – హ, తి – చో

**జవాబులు**

1.**1** 2.**4** 3.**2** 4.**3** 5.**1**

**19.** **అనగ నవగ రాగ మతిశయిల్లుచు నుండు**
**తినగ తినగ వేము తీయనుండు**
**సాధనమున పనులు సమకూరు ధరలోన**
**విశ్వదాభిరామ వినురవేమ.**

**1.** **పాడగా పాడగా ఏది అతిశయిల్లుతుంది?**

1. చదువు 2. రాగం
3. కంఠపీడ 4. శ్రమ

**2.** **తినగా తినగా వేపాకు ఎలా ఉంటుంది ?**

1. కారం 2. పులుపు
3. తీయగా 4. తేమ

**3.** **సాధనమున ఏమి సమకూరుతాయి?**

1. హితములు 2. పనులు
3. అనిర్వచనీయములు 4. అసాధారణములు

**4.** **'పనులు' దాని ఏకవచన రూపం**

1. పని 2. పనె 3. పన్నె 4. పన్ని

**5.** **'విశ్వదాభిరామ' ఏ సంధి?**

1. గుణసంధి 2. యణాదేశసంధి
3. సవర్ణదీర్ఘసంధి 4. అకారసంధి

**జవాబులు**

1.**2** 2.**3** 3.**2** 4.**1** 5.**3**

**20.** **ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల?**
**భాండశుద్ధిలేని పాకమేల?**
**చిత్తశుద్ధిలేని శివపూజలేలరా?**
**విశ్వదాభిరామ ! వినురవేమ !**

**1.** **ఆచారానికి కావలసినది ఏది?**

1. గృహశుద్ధి 2. ఆత్మశుద్ధి
3. దేహశుద్ధి 4. భాండశుద్ధి

**2.** **భాండశుద్ధి దేనికి అవసరం?**

1. ఇంటికి 2. వంటకు 3. దేహమునకు 4. పనికి

**3.** **శివపూజలు ఎలా చేయవలయును ?**

1. ఆత్మశుద్ధితో 2. చిత్తశుద్ధితో
3. భాండశుద్ధితో 4. దేహశుద్ధితో

**4.** **'శివపూజ' ఇది ఏ సమాసం?**

1. ప్రథమా తత్పురుష 2. షష్ఠీ తత్పురుష
3. సప్తమీ తత్పురుష 4. పంచమీ తత్పురుష

**5.** **ఈ పద్యం ఏ శతకం లోనిది?**

1. కుమార 2. దాశరథీ 3. సుమతి 4. వేమన

**జవాబులు**

1.**2** 2.**2** 3.**2** 4.**2** 5.**4**

❑❑❑

# 2 తెలుగు సాహిత్యం - కవులు, రచయితలు

## నన్నయ యుగం (క్రీ.శ. 11వ శతాబ్దం)

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 1. నన్నయ భట్టు | 11వ శతాబ్దం<br>క్రీ॥శ॥ 1023-1063 | ఆదికవి<br>వాగనుశాసనుడు<br>శబ్దశాసనుడు | ఆంధ్ర మహాభారతం - ఆది, సభా, అరణ్య పర్వం 4వ ఆశ్వాసం, 142వ పద్యం వరకు, ఆంధ్రశబ్దచింతామణి, ఇంద్రవిజయం, చాముండికా విలాసం | మహాభారతాన్ని రాజరాజ నరేంద్రునికి అంకితమిచ్చాడు.<br>నన్నయ కవితాగుణాలు - అక్షర రమ్యత, ప్రసన్న కథాకవితార్థ యుక్తి, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం. |
| 2. నారాయణ భట్టు | క్రీ॥శ॥ 11వ శతాబ్దం | కవీభవజ్రాంకుడు | | నన్నయకు భారత రచనలో సహాయమందించాడు. |
| 3. పావులూరి మల్లన | క్రీ॥శ॥ 11వ శతాబ్దం | సరస సాహిత్య లక్షణ విచక్షుడు | సారసంగ్రహ గణితం, భద్రాద్రి రామశతకం | తొలి తెలుగు గణిత శాస్త్ర గ్రంథకర్త |
| 4. మల్లియరేచన | క్రీ॥శ॥ 11వ శతాబ్దం | శ్రావకాభరణుడు | కవిజనాశ్రయం | తొలి తెలుగు ఛందోగ్రంథం |
| 5. అధర్వణాచార్యులు | క్రీ॥శ॥ 11వ శతాబ్దం | - | వికృతి వివేకము, త్రిలింగ శబ్ద శాసనం అధర్వణ భారతం. | నన్నయ తరవాత భారతపూరణ చేపట్టాడు. కానీ ఆ గ్రంథం అలభ్యం. |
| **శివకవి యుగం (క్రీ.శ. 12వ శతాబ్దం)** | | | | |
| 1. నన్నెచోడుడు | క్రీ॥శ॥ 12వ శతాబ్దం | కవిరాజశిఖామణి<br>టెంకణాదిత్య<br>వివేక బ్రహ్మ | కుమారసంభవం, కళావిలాసం | జానతెలుగును ప్రవేశపెట్టాడు. అష్టాదశ వర్ణనలు చేయబడిన తొలి కావ్యం - కుమార సంభవం |
| 2. మల్లికార్జున పండితుడు | క్రీ॥శ॥1155 - 1230 | - | శివతత్వసారం శ్రీగిరి మల్లికార్జున శతకం | తెలుగు శతక ప్రక్రియకు ఆద్యుడు. లింగోద్భవ గద్యము, బసవగీతాల వంటి పెక్కు సంస్కృత గ్రంథాలు రచించెను. |
| 3. పాల్కురికి సోమనాథుడు | క్రీ॥శ॥ 1160-1240 | శతకవాఙ్మయబ్రహ్మ | అనుభవసారం, చతుర్వేదసారం చెన్నమల్లు సీసాలు, వృషాధిప శతకం, బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర, మల్లమదేవి పురాణం మొ॥ | తొలి ద్విపద కావ్యం, తొలి నిర్వచన కావ్యం తొలి దేశిపురాణం, తొలి శతకం, తొలి ఉదాహరణ కావ్యం రచించినవాడు. |
| 4. యథావాక్కుల అన్నమయ్య | క్రీ॥శ॥ 1240-1300 | - | సర్వేశ్వర శతకం, లీలానంద సర్వేశ్వర శతకం | - |
| 5. మొదటి ప్రతాపరుద్రుడు | క్రీ॥శ॥1140-1196 | - | నీతిసారం | కాకతీయ సామ్రాజ్యాధిపతి |
| 6. చక్రపాణి రంగన | క్రీ॥శ॥ 12వ శతాబ్దం | - | నయన, నమశ్శివాయ రగడలు శ్రీగిరినాథ విక్రమం, శరభలీల | వైష్ణవుడై యుండి శైవకావ్యాలు రచించెను |

## తిక్కన యుగం (క్రీ.శ. 13వ శతాబ్దం)

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 1. కొట్టరపు తిక్కన | క్రీ॥శ॥ 1210–1290 | కవిబ్రహ్మ, ఉభయ కవి మిత్రుడు (TET - 2012) | మహాభారతం, విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు 15 పర్వాలు కృష్ణశతకం, విజయసేనం, కవి సార్వభౌమ ఛందస్సు, నిర్వచనోత్తర రామాయణం | మహాభారతం హరిహరనాథునికి అంకితం నిర్వచనోత్తర రామాయణం మనుమసిద్ధికి అంకితం. తిక్కన కవితారీతులు – నాటకీయత, రసాభ్యుచిత బంధం. |
| 2. మూలఘటిక కేతన | క్రీ॥శ॥ 1200–1275 | అభినవ దండి | దశకుమార చరిత్ర, ఆంధ్ర భాషాభూషణం, విజ్ఞానేశ్వరీయం | తొలి తెలుగుకథా కావ్యం – దశకుమార చరిత్ర, తొలి తెలుగులోని తెలుగు వ్యాకరణం – ఆంధ్ర భాషాభూషణం తొలి తెలుగు ధర్మ శాస్త్ర గ్రంథం – విజ్ఞానేశ్వరీయం |
| 3. మారన | క్రీ॥శ॥ 1280–1360 | – | మార్కండేయ పురాణం | తొలి తెలుగు మహాపురాణమైన మార్కండేయ పురాణం నాగయ గన్నడికి అంకితం. |
| 4. శివదేవయ్య | క్రీ॥శ॥ 1260–1310 | ఆంధ్రకవితా పితామహుడు | సోమదేవ రాజీయం, శివదేవ ధీమణి | ఆంధ్ర కవితా పితామహుడను బిరుదు గల వారిలో మొదటివాడు. |
| 5. గోన బుద్ధారెడ్డి | క్రీ॥శ॥ 1300 | కవి కల్పతరువు కవిలోక భోజుడు | రంగనాథ రామాయణము | తొలి తెలుగు రామాయణం, రంగనాథ రామాయణం, తండ్రి విఠల రంగనాథుని పేర రచించబడినది. |
| 6. కృష్ణమాచార్యులు | క్రీ॥శ॥ 13వ శతాబ్దం | – | సింహగిరి, నరహరి వచనాలు, ద్రవిడ వేదం | తెలుగులో తొలివచన కావ్యాలు, సింహగిరి నరహరి వచనాలు |
| 7. మంచెన | క్రీ॥శ॥ 13వ శతాబ్దం | – | కేయూర బాహుచరిత్ర | రాజశేఖరుని సంస్కృత నాటకాన్ని కావ్యంగా రచించెను. తెలుగు కావ్యంగా రచించబడ్డ సంస్కృత నాటకాల్లో మొదటిది. |
| 8. బద్దెన | క్రీ॥శ॥ 1260 | – | నీతిశాస్త్ర ముక్తావళి, సుమతీ శతకం | – |
| 9. కమలనాభామాత్యుడు | క్రీ॥శ॥ 1350 | – | పద్మపురాణ సంగ్రహము | శ్రీనాథ మహాకవి తాత |
| 10. అప్పన మంత్రి | క్రీ॥శ॥ 13వ శతాబ్దం | – | చారుచర్య, బృందార సంభవము | సంస్కృత భోజచారుచర్యకు అనువాదం |
| **ఎర్రనయుగం (క్రీ.శ. 14వ శతాబ్దం)** | | | | |
| 1. చదలవాడ ఎర్రన | క్రీ॥శ॥ 1280–1370 | శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు | భారత అరణ్యపర్వశేషం, హరివంశం, నృసింహ పురాణం, నీలకంఠేశ్వర శతకం, నృసింహ శతకం | తొలి క్షేత్రమాహాత్మ్య కావ్యం – నృసింహపురాణం, ఎర్రన కవితాగుణం – శబ్ద వైచిత్రి. భారతంలో 1595 గద్య పద్యాలు రచించాడు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 2. నాచన సోమన | క్రీ॥శ॥ 1300-1380 | నవీన గుణసనాథుడు, సంవిధాన చక్రవర్తి, సాహిత్య రసపోషకుడు | ఉత్తరహరివంశం, హరవిలాసం, వసంత విలాసం, ఆదిపురాణం | బుక్కరాయల ఆస్థాన కవి అని పెంచుకల దిన్నె శాసనం తెలుపుతుంది. |
| 3. రావిపాటి త్రిపురాంతకుడు | క్రీ॥శ॥ 1380 - 1440 | - | త్రిపురాంత కోదాహరణం, మదన విజయం, అంబికా శతకం, ప్రేమాభిరామం (సంస్కృతం) | ప్రేమాభిరామాన్ని శ్రీనాథుడు క్రీడాభి రామంగా తెలుగులోనికి అనువదించాడు. |
| 4. శరభాంకుడు | క్రీ॥శ॥ 14వ శతాబ్దం | - | శరభాంకలింగ శతకం | రెండవ ప్రతాపరుద్రుని సమకాలీనుడు. |
| 5. వెన్నెలకంటి జన్నమంత్రి | క్రీ॥శ॥ 1372 | - | దేవకీనందన శతకం | - |
| 6. శ్రీగిరి కవి | క్రీ॥శ॥ 14వ శతాబ్దం | - | నవనాథ చరిత్రము, శ్రీరంగ మాహాత్మ్యము, శ్రీగిరి శతకం | వైష్ణవ భక్తుడు. |
| 7. వేములవాడ భీమకవి | క్రీ॥శ॥ 14వ శతాబ్దం | - | కవిజనాశ్రయం, రాఘవపాండవీయం, నృసింహపురాణం, శతకంధర రామాయణం, హరవిలాసం (అన్నీ అలభ్యములు) | నన్నయ సమకాలీనుడని జనశ్రుతి. |
| **శ్రీనాథ యుగము (క్రీ.శ. 15వ శతాబ్దం)** | | | | |
| 1. శ్రీనాథుడు | క్రీ॥శ॥ 1360 - 1440 | కవిసార్వభౌముడు | మరుత్తరాట్చరిత్ర, శాతవాహన సప్తశతి, పండితారాధ్య చరిత్ర, శృంగార నైషధం, హరవిలాసం, భీమేశ్వర పురాణం, కాశీఖండం, శివరాత్రి మాహాత్మ్యం, పల్నాటి వీరచరిత్ర, క్రీడాభిరామం. | మరిత్తరాట్చరిత్రను మామిడి వేమనకు, పండితారాధ్య చరిత్రను మామిడి ప్రగ్గదయ్యకు, శృంగార నైషధాన్ని మామిడి సింగనకు, హరవిలాసాన్ని అవచి తిప్పయ శెట్టికి, భీమేశ్వర పురాణాన్ని బెండపూడి అన్నయ్యకు, కాశీఖండాన్ని వీరభద్రారెడ్డికి, శివరాత్రి మాహాత్మ్యాన్ని ముమ్మడి శాంతయ్యకు, పల్నాటి వీరచరిత్రను చెన్నకేశవస్వామికి అంకితం ఇచ్చాడు. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యామంత్రి |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 2. పిల్లలమర్రి పినవీరభద్రుడు | క్రీ॥శ॥ 1480 | – | శృంగార శాకుంతలం, జైమినీ భారతం | వాణి నారాణి అని అన్నాడు. సాళువ నరసింగరాయల ఆస్థాన కవి. |
| 3. అనంతామాత్యుడు | క్రీ॥శ॥ 15వ శతాబ్దం | భవ్యభారతి | ఛందోదర్పణం, భోజరాజీయం, రసాభరణము | భోజరాజీయాన్ని అహోబిల నృసింహస్వామికి, ఛందోదర్పణం, రసాభరణాలను శ్రీకృష్ణునికి అంకితమిచ్చాడు. |
| 4. పెదకోమటి వేమారెడ్డి | క్రీ॥శ॥ 15వ శతాబ్దం పాలనాకాలం – 1402 – 1420 | సర్వజ్ఞ చక్రవర్తి | సప్తశతీసారటీక, సాహిత్య చింతామణి, సంగీత చింతామణి, విప్రనారాయణ చరిత్ర (భాణము) | రెడ్డి రాజులలో ఒకడు. ఇతని ఆస్థాన కవులు నృసింహ కవి, వామన భట్టభాణుడు, శ్రీనాథుడు. |
| 5. మడికి సింగన | క్రీ॥శ॥ 1420-1500 | – | పద్మపురాణోత్తర ఖండం, ద్విపద భాగవతం దశమస్కంధం, వశిష్ట రామాయణం, సకలనీతి సమ్మతం. | భాగవతం, పద్మపురాణాలు వెలిగందల కంధయకు, వశిష్ట రామాయణాన్ని అహోబిల నరసింహ స్వామికి అంకితం. |
| 6. దూబగుంట నారాయణ కవి | క్రీ॥శ॥ 1480 | – | పంచతంత్రం | ఉదయగిరి ప్రభువు బసవరాజుకు అంకితం |
| 7. దగ్గుపల్లి దుగ్గన | క్రీ॥శ॥ 1465 | – | కాంచీమాహాత్మ్యం, నాచికేతోపాఖ్యానం | నాచికేతోపాఖ్యానం గంగయామాత్యునికి అంకితం, కాంచీమాహాత్మ్యం చందలూరి దేవయామాత్యునికి అంకితం. |
| 8. నంది మల్లయ్య – ఘంట సింగన్న | క్రీ॥శ॥ 1450 – 1520 | – మలయ మారుతకవి – సింగన, రాచమల్లు కవులు. | ప్రబోధ చంద్రోదయం, వరాహ పురాణం, శృంగార షష్ఠకం. | వరాహ పురాణం తుళువ నరసనాయకునికి, ప్రబోధ చంద్రోదయం, చందలూరి గంగయ్యకు అంకితం |
| 9. బమ్మెర పోతన | క్రీ॥శ॥ 1420 – 1480 | సహజపండితుడు | ఆంధ్ర మహాభాగవతం, వీరభద్ర విజయం, నారాయణ శతకం, భోగినీ దండకం. | భాగవతం శ్రీరామునికి అంకితం. |
| 10. గౌరన | క్రీ॥శ॥ 1380 – 1450 | ప్రతివాద గజపంచానన, చతుర సాహిత్యలక్షణ విచక్షణ | నవనాథ చరిత్ర, హరిశ్చంద్రో పాఖ్యానం, లక్షణ దీపిక | శ్రీశైల మల్లికార్జుని పేర కావ్యాలు రచించెను. |
| 11. కొరవి గోపరాజు | క్రీ॥శ॥ 15వ శతాబ్దం | – | సింహాసన ద్వాత్రింశిక | హరిహరనాథునికి అంకితం |
| 12. విన్నకోట పెద్దన | క్రీ॥శ॥ 1402-1470 | – | కావ్యాలంకార చూడామణి. | పెద్దిరాజు అలంకారమని మరోపేరు. కృతిభర్త విశ్వేశ్వర భూపతి. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 13. తాళ్ళపాక అన్నమాచార్యులు | క్రీ॥శ॥ 1408 - 1500 | పదకవితాపితామహుడు | వేంకటాచల మాహాత్మ్యం, శృంగార ఆధ్యాత్మిక కీర్తనలు, ద్విపద రామాయణం, వేంకటేశ్వర శతకం | 32వేల సంకీర్తనల్లో 12వేలు మాత్రమే దొరుకుతున్నాయి. |
| 14. తాళ్ళపాక తిమ్మక్క | క్రీ॥శ॥ 15వ శతాబ్దం | - | సుభద్రా కళ్యాణం | తొలి తెలుగు కవయిత్రి. |
| 15. తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు | క్రీ॥శ॥ 1493-1553 | వేదాంతాచార్య కవితార్కిక కేసరి, రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య | వేంకటేశ్వర శతకం, వేంకటేశ్వర వచనం, చక్రవాక మంజరి, శృంగార ఆధ్యాత్మిక సంకీర్తనలు | అన్నమయ్య, అక్కమాంబల కొడుకు. |
| 16. తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు | క్రీ॥శ॥ 1495 - 1553 | అష్టభాషాకవి చక్రవర్తి. | సంకీర్తన లక్షణము, అష్టభాషా దండకం, శృంగార సంకీర్తనలు | అన్నమయ్య మనుమడు |
| 17. తాళ్ళపాక చిన్నన్న | క్రీ॥శ॥ 1498 - 1561 | - | అష్టమహిషీ కళ్యాణం, పరమయోగి విలాసం, ఉషాపరిణయం, అన్నమాచార్య చరిత్రము. | రచనలన్నీ ద్విపదలే 'చిన్నన్న ద్విపద కెఱగు' |
| **ప్రబంధ యుగం (క్రీ.శ. 16వ శతాబ్దం)** | | | | |
| 1. శ్రీకృష్ణదేవరాయలు | క్రీ॥శ॥ 1474 | సాహితీ సమరాంగణ సార్వభౌముడు,(TET - 2012) ఆంధ్ర భోజుడు, యవన రాజ్య స్థాపనాచార్యుడు, మూరురాయరగండడు. | ఆముక్తమాల్యద, సకల కథాసార సంగ్రహం, రసమంజరి, జ్ఞాన చింతామణి, సత్యవధూప్రీణనం, మదాలస చరిత్ర, జాంబవతీ కళ్యాణం. | అష్టదిగ్గజ కవులను పోషించాడు. |
| 2. అల్లసాని పెద్దన | క్రీ॥శ॥ 1470-1540 | ఆంధ్రకవితా పితామహుడు | మనుచరిత్ర, హరికథాసారం, రామస్తవరాజం, అద్వైత సిద్ధాంతం. | మనుచరిత్రకు స్వారోచిషమనుసంభవమని పేరు. పెద్దన అష్టదిగ్గజాల్లో ఒకడు. గండపెండేరాన్ని శ్రీకృష్ణ దేవరాయల నుండి పొందాడు. "అల్లసాని వాని అల్లిక జిగిబిగి". |
| 3. నంది తిమ్మన | 16వ శతాబ్దం | సకల విద్యా వివేక చతురుడు. | పారిజాతాపహరణము, వాణీవిలాసము. | "ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు" తిరుమలదేవికి అరణపు కవి. |
| 4. పింగళి సూరన | 16వ శతాబ్దం | - | రాఘవ పాండవీయం, కళాపూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమ్నం, గిరిజా కళ్యాణం, గరుడ పురాణం. | రాఘవ పాండవీయం, రామాయణ భారతార్థాల ద్వ్యర్థికావ్యం, కళాపూర్ణోదయం పద్యరూపంలోని నవలగా పేరు పొందినది. |
| 5. రామరాజ భూషణుడు | క్రీ॥శ॥ 1510 - 1585 | సంగీత రహస్య కళానిధి, శ్లేష కవితా చక్రవర్తి, శతలేఖినీ పద్యసంధాన ధౌరేయుడు | వసుచరిత్ర, కావ్యాలంకార సంగ్రహం, హరిశ్చంద్ర నలోపాఖ్యానం. | వసుచరిత్ర శ్లేష కావ్యం తిరుమలరాయలకు అంకితం, హరిశ్చంద్ర నలోపాఖ్యానం, ద్వ్యర్థికావ్యం శ్రీరామునకు అంకితం. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 6. ధూర్జటి | క్రీ॥శ॥ 1500 - 1530 | - | శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం, శ్రీకాళహస్తీశ్వర శతకం. | రాయల ఆస్థానంలోని ఏకైక శైవకవి. కవితాశైలి - అతులిత మాధురీ మహిమ |
| 7. మాదయగారి మల్లన | క్రీ॥శ॥ 16వ శతాబ్దం | - | రాజశేఖర చరిత్రము | నాదెండ్ల అప్పన్నకు అంకితం. |
| 8. అయ్యలరాజు రామభద్రుడు | క్రీ॥శ॥ 1510 - 1580 | - | రామాభ్యుదయం, సకల కథాసారం | రామాభ్యుదయం గొబ్బూరి నరసరాజుకు, సకల కథాసారం శ్రీకృష్ణదేవరాయలకు అంకితం. |
| 9. తెనాలి రామకృష్ణుడు | క్రీ॥శ॥ 1485 - 1575 | కుమార భారతి, వికట కవి | ఉద్భటారాధ్య చరిత్రము, పాండురంగ మాహాత్మ్యము, ఘటికాచల మాహాత్మ్యము కందర్పకేతు విలాసం, హరిలీలా విలాసం. | ఉద్భటారాధ్య చరిత్ర ఊరదేచమంత్రికి, పాండురంగ మహాత్మ్యం వీరూరి వేదాద్రికి ఘటికాచల మాహాత్మ్యం, ఖండాజీకి అంకితమిచ్చాడు. |
| 10. సంకుశాల నృసింహకవి | క్రీ॥శ॥ 1539 | - | మాంధాతృ చరిత్రము | మాంధాతృ చరిత్రకు కవికర్ణరసాయనమని పేరు |
| 11. వెలగపూడి వెంగయామాత్యుడు | క్రీ॥శ॥ 1530 | - | శ్రీకృష్ణ కర్ణామృతం | వెంగయకు బిల్వమంగళుడని పేరు. |
| 12. కాసె సర్వప్ప | క్రీ॥శ॥ 16వ శతాబ్దం | - | సిద్ధేశ్వర చరిత్రము | సిద్ధేశ్వర చరిత్రను ప్రతాపచరిత్రము, కాకతీయ రాజవంశావళి అని వ్యవహరిస్తారు. ఇది వచనము, ద్విపదల మిశ్రకావ్యం |
| 13. అందుగుల వెంకయ్య | క్రీ॥శ॥ 1630 | - | నరపతి విజయము | కోదండ రామరాజుకు అంకితం. |
| 14. కుమార ధూర్జటి (వేంకటాచార్యుడు) | క్రీ॥శ॥ 1650 | - | కృష్ణరాయ విజయము సావిత్రీ చరిత్రము, ఇందుమతీ వివాహము. | ధూర్జటి మహాకవి మనుమడు. |
| 15. కందుకూరి రుద్రకవి | క్రీ॥శ॥ 1480 - 1560 | - | సుగ్రీవ విజయము, నిరంకుశోపాఖ్యానము, జనార్దనాష్టకం. | సుగ్రీవ విజయాన్ని జనార్దనాష్టకాన్ని కందుకూరి జనార్దన దేవునికి, నిరంకుశో ప్యాఖ్యానాన్ని సోమేశ్వర స్వామికి అంకితమిచ్చాడు. |
| 16. సారంగు తమ్మయ్య | క్రీ॥శ॥ 16వ శతాబ్దం | - | వైజయంతీ విలాసం | శ్రీరామచంద్రునికి అంకితం |
| 17. చదలవాడ మల్లన | క్రీ॥శ॥ 1580 | - | విప్రనారాయణ చరిత్ర, రుక్మాంగద చరిత్ర | తిరుమల రాజుకు విప్రనారాయణునికి అంకితం. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| **దక్షిణాంధ్ర యుగము (1600-1776)** | | | | |
| 1. రఘునాథ నాయకుడు | క్రీ॥శ॥ 1560 – 1638 | అభినవాంధ్ర భోజుడు, అపరశ్రీకృష్ణ దేవరాయలు | జానకీపరిణయం, రుక్మిణీ కృష్ణ విలాసం, పారిజాతాపహరణం, రామాయణం, వాల్మీకి చరిత్ర, నలచరిత్ర, గజేంద్ర మోక్షం, అచ్యుతాభ్యుదయం. | రచనలన్నీ శ్రీరామునికి అంకితం, సభామందిరం – ఇందిరామందిరం ఆస్థాన కవులు – చేమకూర వేంకటకవి, కృష్ణాధ్వరి, రామభద్రాంబ, మధురవాణి మొ॥ |
| 2. చేమకూర వేంకటకవి | 17వ శతాబ్దం | – | విజయ విలాసం, సారంగధర చరిత్ర | రఘునాథ నాయకునికి అంకితం |
| 3. రామభద్రాంబ | 17వ శతాబ్దం | – | రఘునాథ నాయకాభ్యుదయం (సంస్కృత కావ్యం) | – |
| 4. కృష్ణాధ్వరి | 17వ శతాబ్దం | – | రఘునాథ భూపాలీయము, నైషధ పారిజాతము, కళ్యాణ కౌముది, తాళ చింతామణి | – |
| 5. విజయరాఘవ నాయకుడు | 17వ శతాబ్దం | మన్నారుదాసుడు | కాళీయ మర్దనం, కృష్ణవిలాసం, విప్రనారాయణ చరిత్ర, ప్రహ్లాద చరిత్ర, రఘునాథ నాయకాభ్యుదయం, మోహినీ విలాసం, పాదుకా సహస్రం | విజయ రాఘవ నాయకుని కొడుకు సభ – శారదా ధ్వజం ఆస్థాన కవులు – వేంకటపతి, రంగాజమ్మ కామరసు, సోమయాజి, కృష్ణాజీ. |
| 6. పసుపులేటి రంగాజమ్మ | 17వ శతాబ్దం | – | మన్నారుదాస విలాసం, ఉషాపరిణయం | విజయ రాఘవ నాయకుని భోగపత్ని, ఆస్థాన కవయిత్రి. |
| 7. కాకమాని మూర్తికవి | 17వ శతాబ్దం | – | రాజవాహన విజయం, పాంచాలీ పరిణయం | రాజవాహన విజయం వేంకటేశ్వర స్వామికి అంకితం. |
| 8. శేషము వేంకటపతి | 17వ శతాబ్దం | – | శశాంక విజయము. | శశాంక విజయము వంగల శీనయ్యకు అంకితం. |
| 9. విజయరంగ చొక్కనాథుడు | 17వ శతాబ్దం | – | మాఘమాహాత్మ్యం, శ్రీరంగ మాహాత్మ్యం. | మధుర నాయకరాజు. |
| 10. సముఖము వేంకట కృష్ణప్ప నాయకుడు. | 17వ శతాబ్దం | – | అహల్యా సంక్రందనము, రాధికా సాంత్వనము, జైమిని భారతం. | రాధికాసాంత్వనం నిషిద్ధ శృంగారం వర్ణించబడిన కావ్యం. |
| 11. ఆడిదము సూరకవి | 17వ శతాబ్దం | – | కవి జనరంజనము, కవి సంశయ విచ్ఛేదము, ఆంధ్ర చంద్రాలోకము, ఆంధ్ర నామశేషము. | తిట్టు కవిగా పేరొందాడు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 12. ఎలకూచి బాలసరస్వతి (వేంకట కృష్ణయ్య) | క్రీ॥శ॥ 1600 | బాలసరస్వతి | బాలసరస్వతీయం, యాదవ రాఘవ పాండవీయం, చంద్రికా పరిణయం, వామన పురాణం, భాషా వివరణము, భమరగీత ప్రబంధం, ఆంధ్రశబ్ద చింతామణి వ్యాఖ్య, మల్ల భూపాలీయం | సుభాషిత రత్నావళిని అనువదించిన వారిలో ఒకడు. |
| 13. కవి చౌడప్ప | క్రీ॥శ॥ 17వ శతాబ్ది | - | చౌడప్ప శతకం | నీతులు బూతులు లోకఖ్యాతులురా అంటూ అధిక్షేప శతకం వ్రాసెను. |
| 14. చెంగల్వకాళ కవి | క్రీ॥శ॥ 17వ శతాబ్ది | - | రాజగోపాల విలాసం | విజయ రాఘవ నాయకునికి అంకితం. |
| 15. పాలవేకరి కదిరీపతి | క్రీ॥శ॥ 1660 | - | శుకసప్తతి | మైసూరు ఆస్థాన కవి. చిలుక చెప్పిన 70 కథలు గల కావ్యం. |
| 16. క్షేత్రయ్య (వరదయ్య) | క్రీ॥శ॥ 1600-1680 | పదకవితా చక్రవర్తి | 4500 పదాలు (400 లభ్యములు) | మొవ్వ గోపాలునిపై పదాలు చెప్పాడు. |
| 17. వేమన (పైడిపాటి పుల్లారెడ్డి) | 17వ శతాబ్దం | ప్రజాకవి, లోకకవి, యోగి | వేమన శతకం | సుమారు 3000 పై చిలుకు పద్యాలు లభ్యమవుతున్నాయి సి.పి.బ్రౌన్ ఆంగ్లంలోకి అనువదించాడు. |
| 18. కంచర్ల గోపన్న | క్రీ॥శ॥ 1620 - 1680 | భక్త రామదాసు | దాశరథీశతకం, కీర్తనలు | అబుల్ హసన్ తానీషా వద్ద మంత్రి. |
| **క్షీణ యుగం (1775 - 1875)** | | | | |
| 1. కంకటి పాపరాజు | క్రీ॥శ॥ 1750 - 1800 | - | విష్ణు మాయా విలాసం (యక్షగానం) ఉత్తర రామాయణం (మహాకావ్యం) | మదన గోపాల స్వామికి అంకితం. |
| 2. పుష్పగిరి తిమ్మన | క్రీ॥శ॥ 18వ శతాబ్దం | కవిమిత్ర | సమీర కుమార విజయము, సుభాషిత త్రిశతి | సమీరకుమార విజయానికి హనుమత్ పురాణమని పేరు. |
| 3. కూచిమంచి తిమ్మకవి | క్రీ॥శ॥ 1700 - 1756 | ఆధునిక కవి సార్వభౌముడు, అభినవ వాగను శాసనుడు | నీలాసుందరీ పరిణయం, అచ్చ తెలుగు రామాయణం, రాజశేఖర విలాసం, రసికజన మనోభిరామము, కుక్కుటేశ్వర శతకం. | పిఠాపురం ఆస్థాన కవి. |
| 4. కనుపర్తి అబ్బయామాత్యుడు | క్రీ॥శ॥ 18వ శతాబ్దం | - | కవిరాజ మనోరంజనము, అనిరుద్ధ చరిత్ర. | ప్రౌఢకవిగా పేరు పొందాడు. |
| 5. దిట్టకవి నారాయణ కవి. | క్రీ॥శ॥ 1790 | - | రంగరాయ చరిత్ర | మత్రాజు రామరాయనికి అంకితం. బొబ్బిలి యుద్ధ వర్ణన గల కావ్యం. |
| 6. కాసుల పురుషోత్తమ కవి (పుల్లమరాజు) | క్రీ॥శ॥ 1791 | - | ఆంధ్ర నాయక శతకం, హంసల దీవి, వేణుగోపాల శతకం, మానస బోధ శతకం, భక్త కల్పద్రుమ శతకం | వ్యాజస్తుతి, అర్థాంతరన్యాసాలంకారాలు, అంత్యప్రాసలపై మక్కువ. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| **ఆధునిక యుగం (క్రీ॥శ॥ 1875 నుండి)** | | | | |
| 1. సి.పి. బ్రౌన్ | క్రీ॥శ॥ 1798 - 1884 | - | తెలుగు - ఇంగ్లీషు, ఇంగ్లీషు - తెలుగు నిఘంటువులు, ఆంధ్ర గీర్వాణ ఛందము, రాజుల యుద్ధాలు, తాతాచారి కథలు, తెలుగు వ్యాకరణము, మిశ్ర భాషా నిఘంటువు. | The Versus of Vemana అను పేర వేమన పద్యాలను ఆంగ్లంలోనికి అనువదించాడు. |
| 2. పరవస్తు చిన్నయసూరి | క్రీ॥శ॥ 1809-1862 | సూరి | పద్యాంధ్ర వ్యాకరణం, ఆంధ్ర శబ్దాను శాసనం. శబ్ద లక్షణ సంగ్రహం, బాలవ్యాకరణం, నీతి చంద్రిక, ఆంధ్ర ధాతుమాల, అక్షర గుచ్ఛము, విభక్తి బోధిని, సూత్రాంధ్ర వ్యాకరణము, నీతి సంగ్రహము. | సుజన రంజని పత్రికను నడిపాడు. బాలవ్యాకరణం, నీతిచంద్రికలను, అర్బత్‌నాట్ దొరకు అంకితమిచ్చాడు. ఇవి లక్షణ లక్ష్య గ్రంథములు. |
| 3. బహుజనపల్లి సీతారామాచార్యులు | క్రీ॥శ॥ 1827 - 1891 | - | శబ్ద రత్నాకరం, ప్రౌఢ వ్యాకరణం, వైకృత దీపిక, ఉపాధ్యాయ బోధిని. | ప్రౌఢ వ్యాకరణమునకు త్రిలింగ లక్షణ శేషము అను పేరు గలదు. ఇది బాల వ్యాకరణానికి పూరకము. |
| 4. కొక్కొండ వేంకటరత్నం పంతులు | క్రీ॥శ॥ 19వ శతాబ్దం | ఆంధ్ర జాన్సన్, మహామహోపాధ్యాయ | విగ్రహతంత్రము, మహాశ్వేత (నవల) ప్రిన్స్ ఆఫ్ వేల్స్ హిందుస్థాన దర్శనము. | ఆంధ్ర భాషా సంజీవిని పత్రికను నడిపెను. |
| 5. కందుకూరి వీరేశలింగం | క్రీ॥శ॥ 1848 - 1919 | గద్య తిక్కన, రావు బాహద్దూరు, దక్షిణ దేశ విద్యాసాగరుడు, నవయుగ వైతాళికుడు, ఆంధ్ర సంఘ సంస్కరణోద్యమ పితామహుడు | రాజశేఖర చరిత్ర (నవల), సత్యరాజా పూర్వ దేశ యాత్రలు, పెద్దయ్యగారి పెళ్ళి, ప్లీడరు నాటకం, ఆంధ్ర కవుల చరిత్ర, మార్కండేయ గోపాల శతకాలు మొ॥ | వివేక వర్ధిని, హాస్యసంజీవని, పత్రికలను, హితకారిణీ, ప్రార్థనా, వితంతు వివాహ సమాజాలను స్థాపించాడు. తొలినవల, తొలి ఆత్మకథ వ్రాసినవాడు. తొలి వితంతు పునర్వివాహం జరిపించాడు. బాలికా పాఠశాలలను స్థాపించినవాడు. |
| 6. వేదం వేంకటరాయ శాస్త్రి | క్రీ॥శ॥ 1853 - 1929 | కళాప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ | ప్రతాపరుద్రీయం, ఉషాపరిణయం, నాగానందం, అలంకార సారసంగ్రహం, సాహిత్య దర్పణం, ప్రసన్న రాఘవ నాటక విమర్శ, నైషధ సర్వంకష వ్యాఖ్య. | పేరిగాడు పాత్ర ద్వారా తెలుగులో పాత్రోచిత భాష ప్రయోగించబడిన తొలినాటకం - ప్రతాప రుద్రీయము. 'జ్యోతిష్మతి' ముద్రణాలయ స్థాపకుడు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 7. గురజాడ అప్పారావు | క్రీ॥శ॥ 1862 - 1915 | మహాకవి, ఆధునిక యుగకర్త, నవయుగ వైతాళికుడు, కవిశేఖర | కన్యాశుల్కం (నాటకం), వ్యాసచంద్రిక డీసెంట్ పత్రం, దిద్దుబాటు (కథానిక) కొండుభట్టీయం, బిల్హణీయం ముత్యాలసరాలు. | ముత్యాలసరాలు అను ఛందస్సును సృష్టించాడు. శతాబ్యుత్సవాలను జరుపున్న నాటకం కన్యాశుల్కం. తొలి తెలుగు కథానిక - దిద్దుబాటు. |
| 8. గిడుగు రామమూర్తి పంతులు. | క్రీ॥శ॥ 1863-1940 | అభినవ వాగనుశాసనుడు వ్యావహారిక భాషోద్యమ పితామహుడు. | బాలకవి శరణ్యము, ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజం, మెమొరాండం, ఆన్ మోడ్రన్ తెలుగు, ఎమాన్యువల్ ఆఫ్ సవర లాంగ్వేజ్ | వీరి జన్మదినం ఆగష్టు 29ను తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటాము. |
| 9. ఆదిభట్ల నారాయణ దాసు. | క్రీ॥శ॥ 1864 - 1945 | హరికథా పితామహుడు | రామ, శివ, ముకుంద, మృత్యుంజయ శతకాలు, జగజ్జ్యోతి వేల్పు మాట, బాటసారి అను కావ్యాలు, ఋక్సంహిత సంగీత కృతి, నా యెఱుక స్వీయ చరిత్ర. | వేల్పు మాట భగవద్గీతకు అనువాదం. |
| 10. పానుగంటి లక్ష్మీనరసింహారావు | క్రీ॥శ॥ 1865 - 1940 | ఆంధ్రా ఎడిసన్, ఆంధ్రా షేక్స్పియర్, అభినవ కాళిదాసు | సాక్షివ్యాసాలు, సారంగధర, ప్రచండ చాణక్యము, విప్రనారాయణ, కంఠాభరణము మొ॥ | సాక్షి వ్యాసాలు ఆంధ్ర పత్రికలో ప్రచురించబడ్డాయి. ఇందుగల 5 పాత్రల్లో ముఖ్యమైనది జంఘాల శాస్త్రి పాత్ర. |
| 11. మానవల్లి రామకృష్ణ కవి | క్రీ॥శ॥ 1866 - 1957 | - | భరతకోశం, మృగావతి, వసంత విలాసం, కళింగసేనం, సకల నీతి సమ్మతం | క్రీడాభిరామము, నీతి శాస్త్ర ముక్తావళి రఘునాథ రామాయణము మొ॥ కావ్యాలను పరిష్కరించాడు. |
| 12. చిలకమర్తి లక్ష్మీ నరసింహం | క్రీ॥శ॥ 1867 - 1946 | ఆంధ్ర మిల్టన్, ఆంధ్ర స్కాట్, కళాప్రపూర్ణ | అహల్యాభాయి, సౌందర్య తిలక, కర్పూర మంజరి, గణపతి, గయోపాఖ్యానం, కీచక వధ, నవ్వుల గని, వినోదం, బదిర చతుష్టయం మొ॥ | అంధుడైన కవి, రామచంద్ర విజయం నవల చింతామణి పత్రిక బహుమతిని పొందినది. మనోరమ, దేశమాత పత్రికలు నడిపాడు. |
| 13. కొమర్రాజు వేంకట లక్ష్మణ రావు. | క్రీ॥శ॥ 1877-1923 | - | ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం, హైందవ చక్రవర్తులు లక్ష్మణరాయ వ్యాసావళి, హిందూ మహమ్మదీయ యుగం. | విజ్ఞాన చంద్రికా గ్రంథమాల, పరిషత్తులను స్థాపించాడు. శివతత్వసారం, మోరోపంతు మరాఠీ గ్రంథాన్ని పరిష్కరించాడు. |
| 14. తిరుపతి వేంకట కవులు (దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి.) | క్రీ॥శ॥ 1871 - 1919<br>క్రీ॥శ॥ 1870 - 1950 | అద్యతనాంధ్ర కవితా-పితామహులు | పాండవోద్యోగము, పాండవ విజయము, పాండవాశ్వమేథము, బుద్ధ చరిత్రము, శ్రవణానందము, కామేశ్వరీ, ఆరోగ్య కామేశ్వరీ శతకాలు, గీరతము. | అవధానాల ద్వారా పద్యానికి పట్టంగట్టిన ఆధునికులు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 15. వేంకట పార్వతీశ్వర కవులు. (బాలాంత్రపు వేంకటరావు, ఓలేటి పార్వతీశం) | క్రీ॥శ॥ 1880-1972<br>క్రీ॥శ॥ 1882-1955 | - | ప్రమదావనం, ఏకాంత సేవ, మాతృమందిరం, శ్యామల భావ సంకీర్తనము. | నవ్య కవిత్వ యుగకర్తలని పిలువబడ్డారు. |
| 16. కట్టమంచి రామ లింగారెడ్డి. | క్రీ॥శ॥ 1880-1951 | ఆధునికాంధ్ర విమర్శ పితామహుడు | ముసలమ్మ మరణం, కవిత్వతత్వ విచారము, నవయామిని, అర్థశాస్త్రం | ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనలో మూలస్తంభం. తొలి ఉపకులపతి. |
| 17. అడవి బాపిరాజు | క్రీ॥శ॥ 1885-1952 | - | నారాయణరావు, హిమబిందు, తుఫాను, గోన గన్నారెడ్డి, తొలికరి, శశికళ. | ఊహా ప్రేయసి - శశికళ, వరద గోదావరి, మహానంది బసవన్న మొ॥ గీతాలు ప్రసిద్ధమైనవి. చిత్రకారునిగా ప్రసిద్ధుడు. |
| 18. తాపీ ధర్మారావు | క్రీ॥శ॥ 1887 - 1973 | ఆంధ్ర విశారద | పాతపాళీ - కొత్త పాళీ, దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు సాహితీ మొర్మరాలు. | విజయ విలాస హృదయోల్లాస వ్యాఖ్యకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు. జనవాణి, కాగడా, ప్రజాతంత్ర పత్రికలు నడిపాడు. |
| 19. త్రిపురనేని రామస్వామి చౌదరి. | క్రీ॥శ॥ 1887 - 1943 | కవిరాజు | సూతపురాణం, భగవద్గీత, గోపాలరాయ, కుప్పుస్వామి, ధూర్త మానవ శతకాలు, కురుక్షేత్ర సంగ్రామం, ఖూనీ శంబూక వధ, రాణా ప్రతాప్. | హేతవాద కవి, "వీరగంథము తెచ్చినాము" గేయ రచయిత. |
| 20. వేటూరి ప్రభాకర శాస్త్రి | క్రీ॥శ॥ 1888 - 1950 | - | తెలుగు మెఱుగులు, మీగడ తఱకలు మూన్నాళ్ళ ముచ్చట, అలవాటు ప్రతిమ, మధ్యమ వ్యాయోగము, చాటు పద్య మణి మంజరి. | అన్నమాచార్య చరిత్రను రచించాడు. అనేక కీర్తనలను సంశోధించి, పరిష్కరించాడు. |
| 21. తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి | క్రీ॥శ॥ 1882 - 1977 | - | హృదయేశ్వరి, పద్మావతీ, చరణ చారణ చక్రవర్తి, కావ్యావళి, దీక్షిత దుహిత, ఆవేదన మొ॥ | సాహితీ అను పత్రికను నడిపెను. |
| 22. రాయప్రోలు సుబ్బారావు. | క్రీ॥శ॥ 1892 - 1984 | కోకిల స్వామి<br>అభినవ కవికుల గురువు<br>భావకవితా పితామహుడు. | రమ్యాలోకం, మాధురీ దర్శనం, లలిత, అనుమతి, భజగోవిందం, సౌందర్యలహరి, తృణకంకణం, కష్టకమల, స్నేహలత, ఆంధ్రావళి, జడకుచ్చులు, కన్నె పాటలు, తెలుగు తోట మొ॥ | తొలి భావ కవిత్వ రచన - లలిత<br>లలితకు మూలం - హెర్మిట్<br>అనుమతి కావ్యానికి మూలం - టెన్నిసన్ వ్రాసిన డోరా. ఏ దేశమేగినా, శ్రీలు పొంగిన మొ॥ గేయాల రచయిత. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 23. రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ | క్రీ॥శ॥ 1893 - 1979 | సంగీత కళానిధి | వేమన, సారస్వతా లోకం, రాయలనాటి రసికత, తారాదేవి, మీరాబాయి, శమీపూజ, గాథాసప్తశతి. | శతాధిక గ్రంథ పరిష్కర్త, ప్రాకృతం నుండి గాథాసప్తశతిని అనువదించాడు. అన్నమయ్య కృతులకు సంగీత కల్పన చేసెను. |
| 24. కందుర్తి ఆంజనేయులు | క్రీ॥శ॥ 1892 - 1982 | వచన కవితా పితామహుడు | నయాగరా, ఆశ, తెలంగాణా, నగరంలో వాన, బతుకు బాట (ఆత్మకథ), సౌప్తికం, రసధుని మొ॥ | ఫ్రీవర్స్ ఫ్రంట్, నవ్యకళాపరిషత్తులను స్థాపించాడు. తొలివచన కవితల సంకలనం, నయాగరా. |
| 25. గరిమెళ్ళ సత్యనారాయణ | క్రీ॥శ॥ 1893 - 1952 | - | సాంఘిక నవల, నూతన సాహిత్య విజృంభణం, పల్లెటూళ్ళలో | స్వాతంత్ర్యోద్యమ తొలి ప్రజాకవి. గీత రచయిత |
| 26. గుడిపాటి వేంకట చలం. | క్రీ॥శ॥ 1894- 1979 | - | సత్యం శివం సుందరం, శావలిని, చిత్రాంగి, పురూరవ, సావిత్రి (నాటిక) విడాకులు, జానకి వేదన, వెలయాలి అబద్ధాలు, ఓ పూవు పూసింది, హంపీ కన్యలు (కథానిక) ***(TET - 2012)*** మైదానం అరుణ, వివాహం, శశిరేఖ, అమీనా, దైవమిచ్చిన భార్య. | మ్యూజింగ్స్ ప్రక్రియను ప్రవేశపెట్టాడు. |
| 27. బసవరాజు అప్పారావు. | క్రీ॥శ॥ 1894 - 1933 | - | సెలయేటి గానం, కోకిల ప్రేమతత్త్వం బసవరాజు అప్పారావు గీతాలు. | కులపాలికా ప్రణయం గల కవిత్వానికి ప్రేరణ భార్య - రాజ్యలక్ష్మమ్మ (సౌదామిని) |
| 28. దువ్వూరి రామిరెడ్డి | క్రీ॥శ॥1895 - 1947 | కవికోకిల, కర్షకకవి | నలజారమ్మ, వనకుమారి, కృషీవలుడు, జలదాంగన ఫలితకేశం, కవి - రవి, భగ్న హృదయం, పరిశిష్టము, పానశాల, పుష్పబాణ విలాసం, గులిస్తాను, గులాబితోట, మాతృశతకం, మిత్రార్థ శతకం, కర్షక విలాసం, కాంగ్రెస్ వాలా కుంభరాణా మొ॥ | ఉమర్ ఖయూమ్ రుబాయీలను అనువదించాడు. గ్రామీణ పల్లీయ జీవనాన్ని వర్ణించాడు. |
| 29. విశ్వనాథ సత్యనారాయణ | క్రీ॥శ॥ 1895–1976 | కవి సమ్రాట్, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ | రామాయణ కల్పవృక్షం, వేయిపడగలు, ఏకవీర, బద్ధన్న సేనాని, వీరమల్లుడు, నర్తనశాల, అనార్కలి, వేనరాజు, మాస్వామి శతకం, కావ్యానందం ఏకవీర, కిన్నెరసాని నీడలు మొ॥ | జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి తెలుగుకవి. (రామాయణ కల్ప వృక్షానికి) విశ్వనాథ మధ్యాక్కరలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. వరలక్ష్మీ త్రిశతి అను స్మృతి కావ్యం (ఎలిజి) వ్రాసెను. |
| 30. నండూరి వేంకట సుబ్బారావు. | క్రీ॥శ॥ 1895 - 1957 | - | ఎంకి పాటలు | ఎంకి, నాయుడు బావల ప్రణయాన్ని వర్ణించిన పాటలు. తొలి ముద్రణ - 35 పాటలు, మలిముద్రణ - 43 పాటలు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 31. గుఱ్ఱం జాషువా | క్రీ॥శ॥ 1895 - 1971 | కవి కోకిల, కవితా విశారద, కవిదిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి మధుర శ్రీనాథ, విశ్వకవి సమ్రాట్ | గబ్బిలం, కాందిశీకుడు, నేతాజి, బాపూజీ, ఫిరదౌసి, ముంతాజ్ మహల్, క్రీస్తు చరిత్ర, సత్యహరిశ్చంద్ర, రుక్మిణీ కళ్యాణం, ధ్రువ విజయం, కుశలవోపాఖ్యానం చిన్నా నాయకుడు. | 'నాకథ' పద్యాత్మక స్వీయచరిత్ర క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణతో సత్కరించింది. |
| 32. సురవరం ప్రతాపరెడ్డి | క్రీ॥శ॥ 1896 - 1953 | - | రామాయణ విశేషణములు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు శుద్ధాంత కాంత, ప్రతాపరెడ్డి కథలు, భక్త తుకారం, మొగలాయి కథలు, చంపకీ భ్రమర విషాదము. | గోలకొండ, ప్రజావాణి పత్రికలను నిర్వహించాడు. గోలకొండ కవుల సంచికను వెలువరించాడు. |
| 33. అబ్బూరి రామకృష్ణా రావు. | క్రీ॥శ॥ 1896 | - | జలాంజలి, మల్లికాంబ, ఊహాగానం, సన్నుతులు, నదీ సుందరి, ఎర్ర గన్నేరు, కాపుపాట, తిక్కన మాతృభూమి. | భావ కవిత్వం వ్రాసెను. ఊహాగానం - పూర్వ ప్రేమను రచించి ప్రచురించాడు. |
| 34. దేవులపల్లి కృష్ణశాస్త్రి | క్రీ॥శ॥ 1897-1980 | ఆంధ్రాషెల్లీ ఆంధ్రాకీట్స్ | సంస్కర్త, కృష్ణ పక్షం, ఊర్వశి, ప్రవాసం పల్లకి, మహతి, పద్యావళి, శర్మిష్ఠ, మత్త కోకిల, ఏకాంత సేవ, అప్పుడు పుట్టి ఉంటే, పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వం పుష్పలావికలు మొ॥. | భావకవిత్వ ప్రతినిధి. బ్రహ్మ సమాజంచే ప్రభావితుడయ్యెను. |
| 35. వేదుల సత్యనారాయణ శాస్త్రి | క్రీ॥శ॥ 19వ శతాబ్దం | గౌతమీ కోకిల | దీపావళి, ముక్తఝరీ | వృత్త పద్యములకు ప్రతీతి. |
| 36. నాయని సుబ్బారావు | క్రీ॥శ॥ 1899 | - | సౌభద్రుని ప్రణయ యాత్ర మాతృగీతం, విషాద మాతృగీతం, విషాద మోహనం మొ॥ | ప్రియురాలు వత్సల, భావకవి. |
| 37. తుమ్మల సీతారామ మూర్తి చౌదరి | క్రీ॥శ॥ 1901 - 1990 | అభినవ తిక్కన, తెలుగు లెంక, మహాత్ముని ఆస్థాన కవి. | మహాత్మ కథ, ఆత్మార్పణం, రాష్ట్రగానం, ధర్మ జ్యోతి, పరిగ పంట, ఉదయగానము, గాంధీ తారావళి, రామలింగేశ్వర శతకం రామశతకం మొ॥ | గాంధీగారి చరిత్రను 'ఆత్మకథ' గా వ్రాసెను. |
| 38. పురిపండా అప్పలస్వామి | క్రీ॥శ॥ 1904 | - | పులిపంజా, అనల పతాకం, భారతదేశం మాదేశం, పద్మనాభం మొ॥ | అభ్యుదయ కవి. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 39. శిష్లా ఉమామహేశ్వరరావు | క్రీ॥శ॥ 1906-1965 | - | నవమి చిలుక, విష్ణు ధనువు. | వచన కవితకు ఆద్యుడు. |
| 40. నార్ల వేంకటేశ్వర రావు | క్రీ॥శ॥ 1908 - 1984 | - | జాబాలి, కొత్తగడ్డ సీత జోస్యం, నరకంలో హరిశ్చంద్రుడు, నార్ల వారి మాట శతకం, మూడు దశాబ్దాలు, మాటమంతీ, పిచ్చాపాటి. | పత్రికా సంపాదకునిగా ప్రసిద్ధుడు. హేతువాది. |
| 41. కొడవటిగంటి కుటుంబరావు. | క్రీ॥శ॥ 1909 - 1980 | - | చదువు, అరుణోదయం, వారసత్వం, ఎండమావులు, బ్రతుకు భయం, ప్రేమించిన మనిషి, పాప ఫలం, నిలువనీరు మొ॥ | ఆధునిక వచన రచనకు పట్టుకొమ్మ. తెలుగులో గల్పికలను రాశాడు. |
| 42. త్రిపురనేని గోపీచంద్ | క్రీ॥శ॥ 1910 | - | ధర్మవడ్డీ, మమకారం, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా, అసమర్థుని జీవయాత్ర, పోస్టు చేయని ఉత్తరాలు, మాకూ ఉన్నాయి స్వగతాలు. | 'స్కెచ్' అనే కథన ప్రక్రియలో మాకూ ఉన్నాయి. స్వగతాలను రచించాడు. రామస్వామి చౌదరి తనయుడు. |
| 43. శ్రీ శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు | క్రీ॥శ॥ 1910 - 83 | మహాకవి | మహాప్రస్థానం, ప్రభవ, సుప్తాస్థికలు ఖడ్గసృష్టి, చరమరాత్రి, మరోప్రస్థానం, అనంతం (ఆత్మకథ), సిప్రాలి, చైనాయానం మొ॥ | అభ్యుదయ, విప్లవ, అధివాస్తవిక మొ॥ ఆధునిక కవిత్వోద్యమాల్లో పాల్గొన్నాడు. |
| 44. బోయి భీమన్న | క్రీ॥శ॥ 1911 | మహాకవి / కళాప్రపూర్ణ పద్మశ్రీ, పద్మభూషణ్ | పాలేరు, కూలిరాజు, గుడిసెలు కాలిపోతున్నాయి. మధుబాల, రాఖీలు మొ॥ | గుడిసెలు కాలిపోతున్నాయికి సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 'సులేఖా నికేతన్' స్థాపకుడు |
| 45. వానమామలై వరదా చార్యులు. | క్రీ॥శ॥ 1912 - 1984 | అభినవ పోతన, అభినవ కాళిదాసు, మధుర కవి, కవి చక్రవర్తి. | పోతన చరిత్రము, మణిమాల, సూక్తి వైజయంతి, జయధ్వజం భోగినీలాస్యం, రైతుబిడ్డ. | బెనారస్ విశ్వవిద్యాలయంచే విద్యావాచస్పతి అవార్డు. |
| 46. జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణ శ్రీ) | క్రీ॥శ॥ 1912 | కవితాకళానిధి కవికులాలంకార | ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, సాంధ్యశ్రీ, తెలుగు బాల శతకం, పద్మావతీ శ్రీనివాసం, ముద్దుబాలశిక్ష, పాకీపిల్ల. | ఉదయశ్రీకి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. |
| 47. జరుక్ శాస్త్రి (జలసూత్రం రుక్మిణీ నాథ శాస్త్రి) | క్రీ॥శ॥ 1914-1968 | - | ఆశ్వాసాంతం, ఆసుపత్రి, కోకిల. | కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ మొ॥ ప్రసిద్ధ కవులకు పేరడీలు వ్రాసెను. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 48. చాగంటి సోమయాజులు | క్రీ॥శ॥ 1915-1994 | ఆంధ్ర చెకోవ్ | పరబ్రహ్మం, కుక్కుటేశ్వరం, కుంకుడాకు, వాయులీనం, చుక్క, చాసో. కథలు మొ॥ | అభ్యుదయ భావాలు గల కథారచయిత. |
| 49. పుట్టపర్తి నారాయణాచార్యులు | క్రీ॥శ॥ 1914- 1990 | సరస్వతీ పుత్రుడు, పద్మశ్రీ | షాజీ, పెనుగొండ లక్ష్మి, అగ్నివీణ, సాక్షాత్కారం, శివతాండవం, పండరి భాగవతం, జనప్రియ రామాయణం మేఘదూతం, లీవ్స్ ఇన్ ది విండ్ | శివతాండవం సంగీత సాహిత్యాల సమ్మేళనం. 8 భాషల్లో కవిత్వం చెప్పగల దిట్ట. |
| 50. విద్వాన్ విశ్వం | క్రీ॥శ॥ 1915 | - | విరికన్నె, రాతలు - గీతలు పెన్నేటిపాట మొ॥ | గొప్పకవి, పాత్రికేయుడు, రాయలసీమ కన్నీటిగాథ- పెన్నేటి పాట. |
| 51. పఠాభి (తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి) | క్రీ॥శ॥ 1919 | - | ఫిడేలు రాగాల డజన్, పఠాభి పన్‌చాంగం కయిత - నాదయిత | అహంభావ కవి. |
| 52. దేవరకొండ బాలగంగాధర తిలక్ | క్రీ॥శ॥ 1921-1966 | - | అమృతం కురిసిన రాత్రి, గోరువంకలు, తిలక్ కథలు. | వచన కవిత్వం ద్వారా సౌందర్య సృష్టి చేసినవాడు. |
| 53. ఆరుద్ర (భాగవతుల సదాశివ శంకరశాస్త్రి) | క్రీ॥శ॥ 1925 - 1998 | - | త్వమేవాహం, సినీవాలీ, కూనలమ్మ పదాలు, శుద్ధమధ్యాక్కరలు, సమగ్రాంధ్ర సాహిత్యం, రాదారి బంగాళా | 13 సంపుటాలుగా సమగ్రాంధ్ర సాహిత్యం వెలువడింది. |
| 54. గుంటూరు శేషేంద్ర శర్మ | క్రీ॥శ॥ 1927 | కవితాశిల్పి | విహల్వ, షోడశి, సాహిత్య కౌముది, శేషజ్యోత్స్న, నాదేశం - నా ప్రజలు, కవిసేన మేనిఫెస్టో మొ॥ | శేష జ్యోత్స్న భావ కవితా సంపుటి. |
| 55. దాశరథి కృష్ణమాచార్యులు | క్రీ॥శ॥1927 - 1987 | అభ్యుదయ కవితా చక్రవర్తి, కవిసింహ | అగ్నిధార, రుద్రవీణ, మహోంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంతో సమరం మొ॥ | నా తెలంగాణా కోటిరతనాల వీణ అన్నాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థానకవి. |
| 56. రావూరి భరద్వాజ | క్రీ॥శ॥ 1927 - 1914 | - | విమల, రాగిణి, చిత్రగ్రహం, మాయాజలతారు, జీవన సమరం | పాకుడు రాళ్ళకు జ్ఞానపీఠ అవార్డు పొందాడు. |
| 57. మధురాంతకం రాజారాం. | క్రీ॥శ॥ 1930 - 1999 | - | కమ్మె తెమ్మెర వక్రగతులు, రేపటి ప్రపంచం, కూనలమ్మ కోన, పాంథశాల మొ॥ | చిత్తూరు మాండలికంలో కథలు వ్రాసెను. బుచ్చిబాబు, రామశాస్త్రి అవార్డులు, కేంద్ర, రాష్ట్ర అకాడమీ అవార్డులు. |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 58. సత్యవోలు సుందరకవి | 20 వ శతాబ్దం | - | రాజశేఖర శతకం | 'శ్రీకర రాజశేఖరా' మకుటం గల భక్తిరస ప్రధానమైన శతకం |
| 59. కాకుత్సం శేషప్ప కవి | 18 వ శతాబ్దం | - | నరసింహ శతకం, ధర్మపురి రామాయణం, నరహరి శతకం, నృకేసరి శతకం | నరసింహ శతకం - ద్విపాదమకుటం గల సీస పద్యాల రచన |
| 60. పక్కి అప్పల నరసయ్య | 17 వ శతాబ్దం | - | కుమార శతకం, కుమారీ శతకం | - |
| 61. కుసుపర్తి వరలక్ష్మమ్మ | 1896 - 1978 | కవితా ప్రవీణ | శారద లేఖలు, మా ఊరు, పెన్షన్ పుచ్చుకున్న నాటి రాత్రి కథ ఎట్లా ఉండాలి, ఉన్నవ దంపతులు<br>నాటికలు - లేడీస్ క్లబ్, రాణి మల్లమ్మ<br>ద్విపదకావ్యం - ద్రౌపది వస్త్ర సంరక్షణం<br>పద్య కావ్యం - సత్యా ద్రౌపది సంవాదం, నాదుమాట<br>గేయాలు - నమో ఆంధ్రమాత, గాంధీదండకం | గృహలక్ష్మి స్వర్ణకంకణాన్ని పొందిన తొలి మహిళ,<br>స్త్రీ హితైషిణి మండలిని స్థాపించినది.<br>కలంపేరు - లీలావతి |
| 62. సావిత్రి | | | బందిపోట్లు, గృహిణి, సావిత్రి (రచనల సంకలనం) | బందిపోట్లు స్త్రీవాద సాహిత్య మానిపెస్టోగా పేరు పొందినది. |
| 63. పిలకా గణపతి శాస్త్రి | 1911 - 1983 | - | ప్రాచీన గాథాలహరి, విశాల సత్రాలు, హేమపాత్ర, కాశ్మీర పట్టమహిషి, గృహిణి, విభ్రాంతామరకము, రత్నాపహారము<br>అనువాదాలు - భారతం, హరివంశం, దేవీ భాగవతం, గృహ దహనం | |
| 64. గడియారం వేంకట శేషశాస్త్రి | 1901-1981 | కవితావతంస, కవిసింహ<br>అవధాన పంచానన | శ్రీ శివభారతం, మురారి, పుష్ప భాణ విలాసం, రఘునాథీయము, మల్లికామారుతము, శ్రీనాథ కవితా సామ్రాజ్యము, వాస్తుజంత్రి | దుర్భాక రాజశేఖర శతావధానితో కలిసి కావ్య నాటకాలు రచించారు |
| 65. శ్రీపతి భాస్కరకవి | 17వ శతాబ్దం | - | చిత్త శతకం | శైవ పండితత్రయంలో ఒకడు |
| 66. తరిగొండ వెంగమాంబ | 18వ శతాబ్దం | - | తరిగొండ నృసింహ శతకం, శివనాటకం, నారసింహ విలాసకథ (యక్షగానం), రాజయోగామృతం (ద్విపద కావ్యం), వేంకటాచల మాహాత్మ్యం, అష్టాంగ యోగసారం వాశిష్టరామాయణం (పద్యకావ్యాలు) | - |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 67. వడ్డాది సుబ్బరాయకవి (వసురాయ కవి) | 20వ శతాబ్దం | – | భక్త చింతామణి శతకం, వేణీ సంహారం (నాటకం), ప్రబోధ చంద్రోదయం (నాటకం) నందనందన శతకం | – |
| 68. ఉత్పల సత్యనారాయణ | 1928–2007 | – | రసధ్వని, ఈ జంట నగరాలు – హేమంత శిశిరాలు, గజేంద్ర మోక్షం, భ్రమరగీతం, శ్రీకృష్ణ చంద్రోదయం, ఉత్పలమాల శతకం, క్షీర సాగర మథనం, గంగావతరణం | – |
| 69. గుమ్మన్నగారి లక్ష్మీ నరసింహశర్మ | 1934–2011 | అవధాన శశాంక, ఆశుకవి శేఖర | కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వరస్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం, విశ్వనాథేశ్వర శతకం | – |
| 70. అందె వేంకటరాజం | 1933–2006 | కవి శిరోమణి, మణి మంజూష, అవధాన చతురానన, అవధాన యువ కేసరి | నవోదయం, కళాతపస్విని, మణి మంజూష, భారతరాణి, భువన విజయం, మానసవీణ, మాధవవర్మ, నింబగిరి, నరసింహ శతకం | – |
| 71. నంబి శ్రీధరరావు | 1934–2000 | కవిరాజు | శ్రీ మన్నింబాచల మాహాత్మ్యం, శ్రీ మన్నింబగిరి నరసింహ శతకం, శ్రీ లొంక రామేశ్వర శతకం, శారదా గణితం | – |
| 72. పి.వి. నరసింహారావు | 1921–2004 | – | లోపలి మనిషి (ఆత్మకథ), అబలా జీవితం సహస్రఫణ్, కాకతీయ పత్రిక సంపాదకత్వం | భారత ప్రధాని, 17 భాషలు మాట్లాడగలవారు |
| 73. అలిశెట్టి ప్రభాకర్ | 1954–1993 | – | ఎన్నికల ఎండమావి, చురకలు, రక్తరేఖ ఎర్ర పావురాలు, మంటలు–జెండాలు, సంక్షోభ గీతం, సిటీలైఫ్ (ఆంధ్రజ్యోతిలో మినీ కవితల శీర్షిక) | మినీ కవితలు రాయడంలో ప్రసిద్ధులు |
| 74. ఓల్గా (పోపూరి లలిత కుమారి) | | – | స్వేచ్ఛ, ఆకాశంలో సగం, మానవి సహజ (నవలలు), కళ్ళు, ముక్కు పుడక, సీత జడ, ఆర్తి, పెళ్ళి, గోడలు (కథలు) | 'స్వేచ్ఛ' నవలిక చతుర ఉత్తమ నవలగా ఎంపికైనది |

| కవి పేరు | కాలం | బిరుదులు | రచనలు | విశేషాలు |
|---|---|---|---|---|
| 75. పులికంటి కృష్ణారెడ్డి | 1931-2007 | | గూడు కోసం గువ్వలు, నాలుగు రాళ్ళ మండపం | 150 కథలు, 100 బుఱ్ఱ కథలు "రాయల సీమ ప్రజా జీవనాన్ని కళ్ళకు కదుతున్నాయి. |
| 76. ఆరుద్ర (భాగవతుల సదాశివశంకరశాస్త్రి) | 1925-1998 | | సమగ్రాంధ్ర సాహిత్యం, గాయాలు-గేయాలు చదరంగం, వేమన వేదం, కూనలమ్మ పదాలు, వ్యాసపీఠం, శుద్ధ మధ్యాక్కరలు, త్వమేవాహం, ఖడ్గతిక్కన, స్త్రీ పురాణం, సినీవాచ | అభ్యుదయ కవి, సినీ గేయ రచయిత |
| 77. ఆతుకూరి మొల్ల | 16వ శతాబ్దం | | రామాయణము | తెలుగులో తొలి సంక్షిప్త రామాయణం |
| 78. మధురాంతకం రాజారాం | 1930-99 | | ధర్మదీక్ష (నాటకం), వర్షించిన మేఘం, ప్రాణదాత, కమ్మ తెమ్మెర, వక్రగతులు, మధురాంతకం రాజారాం కథలు (4 సంపుటాలు) | చిన్ని ప్రపంచం - సిరివాడ రష్యన్ భాషలోనికి అనువాదం అయ్యింది |



# నూతన పాఠ్యపుస్తకాల్లోని కవులు - రచయితలు

## స్వాతంత్ర్యపు జెండా




| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి** |
| కాలం | : | 1897 -1980 |
| జన్మస్థలం | : | తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం దగ్గర చంద్రంపాలెం అనే గ్రామం |
| రచనలు | : | కృష్ణపక్షం, ఊర్వశి, సాహిత్య వ్యాసాలు, సినీగేయాలు |
| బిరుదు | : | కళాప్రపూర్ణ, పద్మభూషణ్ |

## జారిన గుండె



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **మధురాంతకం రాజారాం** |
| కాలం | : | 1930-1999 |
| జన్మస్థలం | : | చిత్తూరుజిల్లాలోని మొగరాల గ్రామం |
| రచనలు | : | కమ్మ తెమ్మెర, వక్రగతులు - ఇతర కథలు, రేపటి ప్రపంచం, త్రిశంకుడి స్వర్గం, జీవితానికో నిర్వచనం, కూనలమ్మ కోన. వీరి రచనలు రష్యన్, తమిళ, కన్నడ, ఆంగ్ల, హిందీ భాషల్లోకి అనువాదమయ్యాయి. |
| పురస్కారాలు | : | బుచ్చిబాబు అవార్డు, రామశాస్త్రి అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం వారి ప్రతిభాపురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్. |


## మణిపూసలు



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **తిక్కన సోమయాజి** |
| కాలం | : | 13వ శతాబ్దం |
| రచనలు | : | నిర్వచనోత్తర రామాయణం, ఆంధ్రమహాభారతం (విరాట పర్వం నుంచి స్వర్గారోహణ పర్వం వరకు 15 పర్వాలు తెనిగించాడు.) |
| బిరుదు | : | కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు |



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **బద్దెన** |
| కాలం | : | 13వ శతాబ్దం |
| రచనలు | : | సుమతి శతకం |



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **వేమన** |
| కాలం | : | 17వ శతాబ్దం |
| రచనలు | : | వేమన పద్యాలు |

## మ్రోగిన గంటలు (గేయకథ)



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి** |
| కలం పేరు | : | కరుణశ్రీ |
| కాలం | : | 1912 -1992 |
| జన్మస్థలం | : | గుంటూరు జిల్లాలోని కొమ్మూరు గ్రామం |
| రచనలు | : | ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ, ఉమర్ ఖయ్యామ్, తెలుగుబాల శతకం మొదలైనవి. |

## ఓ కూనలమ్మా !



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **భాగవతుల సదాశివశంకరశాస్త్రి** |
| **కలం పేరు** | : | ఆరుద్ర |
| **కాలం** | : | 1925 - 1998 |
| **జన్మస్థలం** | : | విశాఖపట్టణం |
| **రచనలు** | : | త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పజ్యాలు, శుద్ధమధ్యాక్కరలు, గాయాలు - గేయాలు, సమగ్రాంధ్ర సాహిత్యం మొ॥నవి. |
| **పురస్కారాలు** | : | 1985లో ఆంధ్రవిశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' (గౌరవ 'డాక్టరేట్') పట్టాను వీరికి ప్రదానం చేసింది. |

## కుసుమోపదేశము



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **డా॥ వానమామలై వరదాచార్యులు** |
| **కాలం** | : | 1912 - 1984 |
| **జన్మస్థలం** | : | మడికొండ, వరంగల్ జిల్లా |
| **రచనలు** | : | పోతన చరిత్రము, మణిమాల, సూక్తి వైజయంతి, జయధ్వజం భోగినీలాస్యం, వ్యాసవాణి, కూలిపోయే కొమ్మ, రైతుబిడ్డ (బుర్రకథల సంపుటి) మొదలగునవి |
| **బిరుదులు** | : | అభినవ పోతన, అభినవ కాళిదాసు, మధురకవి, కవిచక్రవర్తి. |
| పురస్కారాలు | : | ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి పురస్కారం, వారణాసి వారి విద్యావాచస్పతి (డి. లిట్) గౌరవ డాక్టరేట్ ప్రదానం. |

## మధువనం



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **ఆతుకూరి మొల్ల** |
| **కాలం** | : | 1440 - 1530 |
| **జన్మస్థలం** | : | నెల్లూరు జిల్లా గోపవరం అనే గ్రామం. |
| **రచన** | : | రామాయణం, దీనికే మొల్ల రామాయణం అని పేరు. |

## శ్రీలు పొంగిన జీవగడ్డ



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **రాయప్రోలు సుబ్బారావుగారు.** |
| **కాలం** | : | 1892-1984 |
| **జన్మస్థలం** | : | గార్లపాడు, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా. |
| **ప్రతిభ** | : | రాయప్రోలువారు నవ్యకవిత్వ ఉద్యమానికి నాంది పలికి, కనీసం రెండు తరాల యువకులకు, స్ఫూర్తిని ఇచ్చిన ఆచార్యులు. |
| **రచనలు** | : | 1) లలిత, తృణకంకణం, అనుమతి, కష్టకమల, స్నేహలతాదేవి, స్వప్నకుమార మొదలయిన వీరి రచనలు, భావకవిత్వంలో ప్రసిద్ధి పొందిన కావ్యాలు.<br>2) ఆంధ్రావని, జడకుచ్చులు, వనమాల - అనే ప్రసిద్ధమైన ఖండకావ్యాలు వీరు రచించారు.<br>3) 'రమ్యాలోకం', మాధురీ దర్శనం - అన్నవి పద్య రూపంలోని లక్షణ గ్రంథాలు. |
| **భావకవి** | : | రాయప్రోలువారు గొప్ప 'భావకవి' |
| **ప్రతిపాదన** | : | వీరు అమలిన శృంగార సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. |

## అతిథి మర్యాద



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **ఉషశ్రీ** (పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు) |
| **కాలం** | : | 1928-1990 |
| **జన్మస్థలం** | : | ఆలమూరు, తూర్పు గోదావరి జిల్లా |
| **రచనలు** | : | రామాయణ, భారత, భాగవతాలను వచనంలో రాశారు. ప్రవచనం చేశారు. |

## మేలిమి ముత్యాలు

| కవి | కాలం | రచన |
|---|---|---|
| 1. గువ్వల చెన్నడు | 16వ శతాబ్ది | గువ్వల చెన్న శతకం |
| 2. పక్కి అప్పల నర్సయ్య | 16వ శతాబ్ది | కుమార శతకం |
| 3. నార్ల చిరంజీవి | 20వ శతాబ్ది | తెలుగుపూలు శతకం |
| 4. అజ్ఞాత కవి | - | - |
| 5. వేమన | 17వ శతాబ్ది | వేమన శతకం |
| 6. నార్ల వెంకటేశ్వరరావు | 20వ శతాబ్ది | నార్లవారి మాట |
| 7. ఏనుగు లక్ష్మణకవి | 17వ శతాబ్ది | సుభాషిత రత్నావళి |
| 8. శేషప్పకవి | 18వ శతాబ్ది | నరసింహ శతకం |

## శిల్పి



| | | |
|---|---|---|
| **పాఠం** | : | శిల్పి |
| **కవి** | : | **గుఱ్ఱం జాషువ** |
| **కాలం** | : | 1895-1971 |
| **మరణం** | : | జులై 24, 1971. (24-07-1971) |
| **జన్మస్థలం** | : | గుంటూరు జిల్లా వినుకొండ. |
| **రచనలు** | : | 1) పిరదౌసి, గబ్బిలము, ముంతాజ్ మహల్, నేతాజీ, బాపూజీ, కాందిశీకుడు, స్వప్నకథ, ఖండకావ్యాలు 7 భాగాలు ; మొదలైన పద్యకావ్యాలు. 2) రుక్మిణీ కళ్యాణం, తెరచాటు, మీరాబాయి వంటి నాటకాలు |
| **బహుమతులు** | : | వీరు రాసిన 'క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. |
| **బిరుదులు** | : | కవికోకిల, పద్మభూషణ్, కళాప్రపూర్ణ, నవయుగ కవిచక్రవర్తి. |
| **సత్కారాలు** | : | 1) ఆంధ్ర విశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదును ఇచ్చింది.<br>2) భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదుతో సత్కరించింది.<br>3) గజారోహణం<br>4) గండపెండేరం<br>5) కనకాభిషేకం వంటి సత్కారాలు పొందారు. |

## నిజం నిజం



| | | |
|---|---|---|
| **రచయిత** | : | **మునిమాణిక్యం నరసింహారావు** |
| **కాలం** | : | 1898-1972 |
| **మరణం** | : | 1972వ సంవత్సరం |
| **జన్మస్థలం** | : | సంగం జాగర్లమూడి (గ్రామం) తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా |
| **రచనలు** | : | 1) కాంతం కథలు 2) కాంతం కైఫీయత్ |

| | | |
|---|---|---|
| | | 3) కాంతం కాపురం 4) మేరీ కహానీ – మొదలైన 24 పుస్తకాలు రచించారు. |
| | | 5) దాంపత్యోపనిషత్తు |
| | | 6) వినోద వ్యాసములు – మొదలైన వ్యాస సంపుటాలు రచించారు. |
| | | 7) మన హాస్యం అనే హాస్యాన్ని గూర్చిన సిద్ధాంత గ్రంథము వ్రాశారు. |
| **హాస్యరస సృష్టికర్త** | : | వీరు దాంపత్య జీవితాన్ని ఆహ్లాదకరంగా, చమత్కార భరితంగా, చిత్రించిన గొప్ప రచయిత, తెలుగు కథా సాహిత్యంలో వీరు సృష్టించిన 'కాంతం' పాత్ర జీవవంతమైనది. |
| **రచనాశైలి** | : | చమత్కారమును పుట్టించే సులభశైలి, ఆకర్షణీయమైన కథా శీర్షికలు, మునిమాణిక్యం గారి రచనలకు వన్నె తెచ్చాయి. |
| **ఉద్యోగం** | : | వీరు ఉపాధ్యాయులుగా, ఆకాశవాణిలో విద్యావిషయ ప్రసారాలకు సహాయ ప్రయోక్తగా పనిచేశారు. |
| **వీరి కథలోని ప్రధానాంశాలు** | : | 1) సజీవమైన వాడుక భాష 2) అచ్చమైన తెనుగు నుడికారం |

## ప్రకటన (పరారీ అయిన వ్యక్తి కోసం)




| | | |
|---|---|---|
| **కవి** | : | **దేవరకొండ బాలగంగాధర్ తిలక్** |
| **దేని నుండి గ్రహింపబడింది** | : | తిలక్ రచించిన 'అమృతం కురిసిన రాత్రి' అనే కవితా సంపుటి నుండి గ్రహించబడింది. |
| **రచయిత కాలం** | : | 1921 –1966 |
| **జన్మస్థానం** | : | 'మండపాక' గ్రామం, తణుకు తాలూకా, ప॥గో॥ జిల్లా |
| **రచనలు** | : | 1) అమృతం కురిసిన రాత్రి, గోరువంకలు (కవితా సంపుటాలు) |
| | | 2) తిలక్ కథలు |
| **పురస్కారాలు** | : | 'అమృతం కురిసిన రాత్రి' కవితా గ్రంథానికి 1971లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది. |

## ఆలోచనం




| | | |
|---|---|---|
| **కవి** | : | దాశరథి కృష్ణమాచార్యులు |
| **పాఠం దేని నుండి గ్రహించబడింది** | : | ఈ పాఠ్యభాగం 'ఆలోచనం' దాశరథి రచించిన 'అగ్నిధార' కవితాసంపుటి నుండి గ్రహించబడింది |
| **రచయిత కలం పేరు** | : | దాశరథి |
| **జన్మస్థలం** | : | చిన్న గూడూరు, వరంగల్ జిల్లా |
| **కాలం** | : | 1925 – 1987 |
| **రచనలు** | : | అగ్నిధార, పునర్నవం, రుద్రవీణ, అమృతాభిషేకం, మహోంద్రోదయం, ఆలోచనాలోచనాలు, గాలిబ్ గీతాలు. |
| **బిరుదులు** | : | కవిసింహం, అభ్యుదయ కవితా చక్రవర్తి |
| **సాహిత్యసేవ** | : | సినిమా గీతాలు, నాటికలు, వ్యాసాలు, పీఠికలు రాశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్థాన కవిగా సేవలు అందించారు. |
| **సామాజిక సేవ** | : | వీరు హైదరాబాదు రాష్ట్ర విమోచన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. |
| **పురస్కారాలు** | : | 1) దాశరథి గారి 'కవితా పుష్పకం' రచనకు, 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి బహుమతి లభించింది. |
| | | 2) వీరి 'తిమిరంతో సమరం' అన్న కవితా సంపుటికి, 1974లో కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి వచ్చింది. |
| | | 3) వీరికి ఆంధ్రవిశ్వవిద్యాలయం 'కళాప్రపూర్ణ' బిరుదునూ, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 'డి.లిట్' బిరుదును ఇచ్చాయి. |
| | | 4) 1977 నుండి 1983 వరకు వీరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవిగా ఉన్నారు. |

## బాల్య క్రీడలు



| | | |
|---|---|---|
| **కవి పేరు** | : | **బమ్మెర పోతన** |
| **కాలం** | : | 15వ శతాబ్దం |
| **జన్మస్థలం** | : | బమ్మెర గ్రామం, వరంగల్ జిల్లా |
| **దేని నుండి గ్రహింపబడింది** | : | ఆంధ్రమహా 'భాగవతం' దశమస్కంధం నుండి గ్రహింపబడింది. |
| **రచనలు** | : | 1) భోగినీ దండకం, 2) ఆంధ్రమహా భాగవతం, 3) వీరభద్ర విజయం (తొలి రచన) |
| **బిరుదు** | : | సహజ పండితుడు |

## అమ్మకోసం



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **నన్నయభట్టు** |
| **పాఠం దేని నుండి గ్రహించబడింది** | : | ఆంధ్రమహాభారతం ఆదిపర్వములోని 'ద్వితీయాశ్వాసం' నుండి గ్రహించబడినది. |
| **నన్నయగారి బిరుదులు** | : | 1) ఆదికవి, 2) వాగనుశాసనుడు |
| **మార్గదర్శకుడు** | : | నన్నయ, ఇతర తెలుగు కవులకు మార్గదర్శకుడు |
| **కాలం** | : | 11వ శతాబ్దము |
| **ఎవరి ఆస్థానకవి** | : | ఈయన రాజమహేంద్రవరం రాజధానిగా ఆంధ్రదేశాన్ని పాలించిన, తూర్పు చాళుక్యరాజు రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో కవి. |
| **కవిత్రయ కవి** | : | సంస్కృతంలో వేదవ్యాసుడు రచించిన మహాభారతాన్ని తెనిగించిన ముగ్గురు కవులనూ 'కవిత్రయము' అంటారు. వారిలో 'నన్నయ' మొదటివాడు. |
| **వ్యాకరణ రచన** | : | నన్నయ, 'ఆంధ్రశబ్దచింతామణి' అనే తెలుగు వ్యాకరణ గ్రంథం కూడా రచించాడు. |
| **భారత రచన** | : | నన్నయ, ఆంధ్ర మహాభారతంలోని ఆదిపర్వము, సభాపర్వము, అరణ్యపర్వము 4వ ఆశ్వాసంలోని 142వ పద్యం వరకు ఆంధ్రీకరించాడు. |
| **ఇతర రచనలు** | : | 1) చాముండికా విలాసము, 2) ఇంద్రవిజయము |
| **నన్నయ కవితలో లక్షణాలు** | : | 1) అక్షరరమ్యత, 2) ప్రసన్నకథా కలితార్థయుక్తి, 3) నానారుచిరార్థ సూక్తినిధిత్వం |

## నీతి పరిమళాలు

**శతక కవుల పరిచయం**

| **కవుల పేర్లు** | **కాలం** | **శతకం** |
|---|---|---|
| మారద వెంకయ్య | 17వ శతాబ్ది | భాస్కర శతకం |
| **మూలం :** భర్తృహరి | 7వ శతాబ్ది | సుభాషిత త్రిశతి |
| **అనువాదం :** ఏనుగు లక్ష్మణకవి – తెలుగులో | 18వ శతాబ్ది | సుభాషిత రత్నావళి |
| కంచర్ల గోపన్న (రామదాసు) | 17వ శతాబ్ది | దాశరథీ శతకం |
| **మూలం :** నీలకంఠ దీక్షితులు | 17వ శతాబ్ది | సభారంజన శతకం |
| **అనువాదం :** ఏలూరిపాటి అనంతరామయ్య | 20వ శతాబ్ది | |
| ధూర్జటి | 16వ శతాబ్ది | శ్రీకాళహస్తీశ్వర శతకం |
| తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు | 16వ శతాబ్ది | వేంకటేశ శతకం |
| కొండూరు వీర రాఘవాచార్యులు | 20వ శతాబ్ది | మిత్ర సాహస్రి |

## ప్రతిజ్ఞ



రచయిత పేరు : **శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ)**

జన్మస్థలం : విశాఖపట్టణం

జననం : 1910 – 1983

ఈ గేయం దేనిలోనిది : శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానం' అనే గేయకావ్యంలోనిది.

రచనలు : ఈయన తన 18వ ఏటనే 'ప్రభవ' అనే భావకవితా సంపుటిని వెలువరించారు.

మహాకవిగా : ఈయన రచించిన అభ్యుదయ కవితాసంపుటి 'మహాప్రస్థానం'తో మహాకవి అయ్యారు.

విప్లవకవిగా : ఖడ్గసృష్టి, మరోప్రస్థానం గీతాలు రాశారు.

ఇతర రచనలు : 1) మూడు యాభైలు (వ్యంగ్య కవితలు), 2) కార్టూను కవితలు
3) 1 + 1 = 1 లేక డిసెంబరు 31, 1999 పేరిట రేడియో నాటికలు.

చైతన్య స్రవంతి పద్ధతి : 'చరమరాత్రి' కథల ద్వారా, చైతన్య స్రవంతి పద్ధతిని తెలుగు రచనలో ప్రవేశపెట్టారు.

యుగకర్త : ఈయన 'మానవుడే నా సందేశం – మనుష్యుడే నా సంగీతం' అని చాటిన యుగకర్త


కవితా రచన : కష్టజీవికి కాపుదలగా, కవిత్వం రాసిన కవి. శ్రీశ్రీ సృజనకూ, ప్రతిభకూ, తాత్విక మార్గాన్వేషణకూ పేరు పొందినవాడు. నూతన పదప్రయోగాలకు 'మార్గదర్శకుడు'.

కవితా వస్తువులు : కర్షకులు, కార్మికులు, పీడితులు, పేదలు అనుభవించే కష్టసుఖాలే, శ్రీశ్రీ కవితా వస్తువులు.

## అజంతా చిత్రాలు

రచయిత పేరు : **నార్ల వెంకటేశ్వరరావు**

జననం, జన్మస్థలం : నార్ల వారు, 1908 డిశంబరు ఒకటవ తేదీన (1-12-1908)న కృష్ణాజిల్లా 'కవుతరం' అనే గ్రామంలో జన్మించారు.



కాలం : 1908–1984

రచనలు : 1. రష్యన్ కథలు (అనువాద రచన)
2. నరకంలో హరిశ్చంద్రుడు (నాటకం)
3. నార్ల వారి మాట (పద్యకావ్యం) మొదలయిన గ్రంథాలు రాశారు.

పత్రికా సంపాదకుడు : ఈయన ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికలకు చాలాకాలం సంపాదకుడిగా పనిచేశారు.

మేధావి : ఈయన పత్రికా సంపాదకుడు, కవి, విమర్శకుడు. నిరంతరం, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మేధావి.

రచనా శైలి : నార్లవారి రచన, సరళమైన శబ్దాలతో సొగసైన భావాలతో సుందరశైలిలో సాగుతుంది.

## హరిశ్చంద్రుడు

రచయిత పేరు : **గౌరన**

నివాసస్థలం : నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతం

దేని నుండి గ్రహించబడింది : గౌరన కవి రచించిన 'హరిశ్చంద్రోపాఖ్యానం' అనే ద్విపద కావ్యం నుండి గ్రహించబడింది.

కవి కాలము : 15వ శతాబ్దానికి చెందినవాడు.

రచనలు : 1) హరిశ్చంద్రోపాఖ్యానం 2) నవనాథ చరిత్ర
3) సంస్కృతంలో 'లక్షణ దీపిక' రచించారు.

బిరుదు : సరస సాహిత్య విచక్షణుడు.

రచనాశైలి : మనోహరమైనది. సామెతలు, జాతీయాలతో కవిత్వం అలరారుతుంది. ఈయన కవిత్వంలో అచ్చతెలుగు పలుకుబళ్ళు రసగుళికల్లా జాలువారుతాయి. పదప్రయోగాలలో నైపుణ్యం అడుగడుగునా కనబడుతుంది.

## ప్రకృతి ఒడిలో.........



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **కొడవటిగంటి కుటుంబరావుగారు** |
| దేని నుండి గ్రహింపబడింది | : | రచయిత రాసిన 'తాత్త్విక వ్యాసాల నుండి' |
| రచయిత జననం | : | అక్టోబరు 28, 1909 (28.10.1909) |
| కాలం | : | 1909–1980 |
| రచనలు | : | 1) జీవితం, చదువు అనే నవలలు<br>2) అద్దె కొంప, షావుకారు సుబ్బయ్య మొదలైన కథానికలు<br>3) సినిమా వ్యాసాలు<br>4) సైన్సు వ్యాసాలు, సంస్కృతి వ్యాసాలు, తాత్త్విక వ్యాసాలు మొ॥నవి. |

## జీవన భాష్యం



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **ఆచార్య సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సి.నా.రె)** |
| దేని నుండి గ్రహించబడింది | : | నారాయణరెడ్డి గారి సమగ్ర సాహిత్యం ఆరవ సంపుటిలోని తెలుగు గజళ్ళు నుండి |
| జన్మస్థలం | : | 1931లో కరీంనగర్ జిల్లా హనుమాజీపేట గ్రామంలో వీరు జన్మించారు. |
| రచయిత కాలం | : | 1931 – 2017 (జూన్ 12) |
| ప్రతిభ | : | వీరు ప్రముఖ ఆధునిక కవి. మంచి వక్త, పరిశోధకులు, బహుభాషావేత్త, ప్రయోగశీలి, ప్రసిద్ధ సినీ గేయ రచయిత. |
| రచనలు | : | 1) నాగార్జున సాగరం, 2) కర్పూర వసంతరాయలు,<br>3) మధ్యతరగతి మందహాసం, 4) నవమి పువ్వు,<br>5) విశ్వంభర. ప్రపంచ పదులు మొదలయిన 40కి పైగా కావ్యాలు రచించారు. అద్భుతమైన సినిమా పాటలు రాశారు. |
| పరిశోధన సిద్ధాంత గ్రంథం | : | ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు – ప్రయోగములు అన్న వీరి సిద్ధాంత గ్రంథము ఎన్నో ముద్రణలు పొందింది. |
| జ్ఞానపీఠ అవార్డు | : | వీరి 'విశ్వంభర' కావ్యానికి జాతీయస్థాయిలో అత్యున్నత సాహితీ పురస్కారం జ్ఞానపీఠ అవార్డు లభించింది. |
| బిరుదు | : | భారత ప్రభుత్వం వీరిని పద్మభూషణ్ బిరుదుతో గౌరవించింది. |
| ఉద్యోగం | : | 'కులపతిగా' తెలుగు విశ్వవిద్యాలయానికీ, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి పనిచేశారు. ఉస్మానియాలో తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేశారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఉన్నారు. |

## సంస్కరణ



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **శ్రీ నండూరి రామమోహనరావు** |
| జననం | : | వీరు కృష్ణాజిల్లా 'విస్సన్నపేట'లో జన్మించారు |
| జీవిత కాలం | : | 1927 – 2011 |
| ప్రసిద్ధి | : | రామమోహనరావుగారు తెలుగు పాత్రికేయులలో సుప్రసిద్ధులు |
| సంపాదకులు | : | వీరు జ్యోతి, ఆంధ్రజ్యోతి, బాలజ్యోతి, వనితాజ్యోతి మొదలైన పత్రికలలో సంపాదకులుగా పనిచేశారు. |
| రచనలు | : | 1) విశ్వరూపం 2) నరావతారం 3) విశ్వదర్శనం అన్నవి వీరి ప్రముఖ రచనలు |
| సంకలనాలు | : | నండూరి వారి సంపాదకీయ వ్యాసాలు, 'అనుపల్లవి', 'చిరంజీవులు', 'నండూరి రామమోహనరావు వ్యాఖ్యావళి' అనే పేరిట సంకలనాలుగా వచ్చాయి. |
| అనువాదాలు | : | వీరు పిల్లల కోసం కొన్ని ఇంగ్లీషు నవలలను తెలుగులో రాశారు. అవి 'చిలక చెప్పిన రహస్యం', 'మయూర కన్య'. |
| పిల్లల గేయాలు | : | 'హరివిల్లు' పేరిట పిల్లల గేయాలు రాశారు. |
| డాక్టరేట్ పట్టం, అవార్డులు | : | తెలుగు విశ్వవిద్యాలయం వీరికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరిని 'ఉత్తమ పాత్రికేయుడు' అవార్డుతో సత్కరించింది. |

## సందేశం




| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **సురగాలి తిమోతి జ్ఞానానందకవి** |
| **జన్మస్థలం** | : | విజయనగరం జిల్లా బొబ్బిలి తాలూకా పెదపెంకి గ్రామంలో జన్మించారు. |
| **జీవిత కాలం** | : | 1922 – 2011 |
| **ఉద్యోగం** | : | కాకినాడ మెక్లారిన్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితునిగా పనిచేశారు. |
| **ప్రతిభ** | : | ప్రాథమిక విద్యను నేర్చుకుంటున్నప్పుడే ఆశువుగా సీసపద్యాలు చెబుతూ 'దీనబంధు' శతకాన్ని రాశారు. |
| **రచనలు** | : | 1) ఆమ్రపాలి 2) పాంచజన్యం 3) క్రీస్తుశతకం 4) నా జీవితగాథ |
| **అవార్డు** | : | ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డును 1975లో పొందారు. |
| **పురస్కారం** | : | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'ఉత్తమ ఉపాధ్యాయ' పురస్కారం ఇచ్చింది. |
| **పద్మశ్రీ బిరుదు** | : | భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' తో సత్కరించింది. |
| **రచనాశైలి** | : | సరళమైన శైలితో సామాజిక చైతన్యాన్ని అందించిన కవి. |

## శాంతికాంక్ష




| | | |
|---|---|---|
| **కవిత్రయం** | : | మహాభారతాన్ని తెలుగులో ముగ్గురు కవులు రచించారు. నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగడ అనే ఈ ముగ్గురు కవులనూ **'కవిత్రయము'** అని పిలుస్తారు. |
| **తిక్కన** | : | కవిత్రయంలో తిక్కన రెండవవాడు. తిక్కన 13వ శతాబ్దానికి చెందిన మహాకవి. ఈయన నెల్లూరును పాలించిన 'మనుమసిద్ధి' అనే మహారాజుకు మంత్రిగా, ఆస్థానకవిగా ఉండేవారు. |
| **తిక్కన రచనలు** | : | తిక్కన మహాకవి మొట్టమొదట 'నిర్వచనోత్తర రామాయణాన్ని' రచించి, తన ప్రభువు మనుమసిద్ధికి అంకితం ఇచ్చాడు. తిక్కనగారి రెండో గ్రంథం 'మహాభారతం'. నన్నయగారు రాయగా మిగిలిన విరాటపర్వము నుండి స్వర్గారోహణపర్వం వరకు 15 పర్వాలు రచించి హరిహరనాథునికి అంకితం ఇచ్చాడు. సంస్కృతంలో వేదవ్యాసుడు రచించిన భారతాన్ని తిక్కన తెనిగించాడు. |
| **తిక్కన రచనా విధానం** | : | తిక్కన తన రచనలో తీర్చిదిద్దిన పాత్రలు సజీవంగా కన్పిస్తాయి. ఈయనది 'నాటకీయశైలి'. ఔచిత్యవంతంగా రసపోషణ చేయగలగడాన్ని 'రసాభ్యుచితబంధం' అంటారు. తిక్కన ఈ విధమైన రచనాపద్ధతిలో సిద్ధహస్తుడు. |
| **బిరుదులు** | : | సంస్కృతాంధ్రాలలో కవిత్వం రాయగలిగిన ప్రతిభాశాలి కాబట్టి 'ఉభయకవి మిత్రుడు' అనీ, కేతనాది వంటి కవులకు ప్రేరణ కలిగించి మార్గదర్శకులుగా నిలిచినందున 'కవి బ్రహ్మ' అనీ తిక్కనగారు బిరుదులు పొందారు. |
| **కాలం** | : | 13వ శతాబ్దం |

## స్వభాష



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు.** |
| కాలం | : | 1865-1940 |
| జన్మస్థలం | : | రాజమండ్రి వద్ద సీతానగరం |
| తల్లిదండ్రులు | : | తల్లి రత్నమాంబ, తండ్రి వేంకటరమణయ్య |
| విద్యాభ్యాసం | : | రాజమండ్రిలోనే ఉన్నత విద్య వరకూ విద్యాభ్యాసం సాగింది. |
| ఉద్యోగం | : | 'ఆనెగొంది' సంస్థానంలో దివానుగా కొంతకాలం పనిచేసి, తరువాత పిఠాపురం సంస్థానంలో 'ఆస్థానకవి'గా స్థిరపడ్డారు. |
| రచనలు | : | సారంగధర, ప్రచండ చాణక్యము, విప్రనారాయణ, కంఠాభరణం, పూర్ణిమ, సరస్వతి, సరోజిని, సాక్షి మొదలగునవి వీరి ప్రసిద్ధ రచనలు. |
| రచనాశైలి | : | వీరి శైలి అద్భుతమైన గ్రాంథిక భాషా ప్రవాహంతో, సున్నితమైన వ్యంగ్యంతో, చురుక్కుమనే హాస్యంతో అలరారుతుంది. |
| రచయిత ప్రతిభ | : | సమకాలీన సమస్యలపై తీవ్రంగా స్పందించి, సంఘసంస్కరణకు నడుంకట్టి, తన రచనల ద్వారా ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించిన పానుగంటివారు, చిరస్మరణీయులు. వీరి రచనలు ఈనాటి పరిస్థితులకు కూడా అద్దం పడుతున్నాయి. |

## శివతాండవం



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు గారు.** |
| కాలం | : | 1914 - 1990 మధ్యకాలం. |
| స్వస్థలం | : | అనంతపురం జిల్లా 'చియ్యేడు' గ్రామం |
| పాండిత్యం | : | వీరు 14 భాషల్లో ప్రవీణులు. వీరు 8 భాషల్లో కవిత్వం చెప్పగల దిట్ట. సంగీత, నాట్య శాస్త్రములలో సంపూర్ణ పాండిత్యం కలవారు. |
| బిరుదు | : | సరస్వతీపుత్ర. |
| రచనలు | : | 1) శివతాండవం 2) మేఘదూతం 3) షాజీ 4) కావ్యమాల 5) జనప్రియ రామాయణం 6) పండరీ భాగవతం. 7) సాక్షాత్కారం మొదలైన పెక్కు రచనలు |
| వీరి ఆంగ్ల రచన | : | 'లీవ్స్ ఇన్ ది విండ్' అనే ఆంగ్ల కావ్యం. |
| ప్రతిభ | : | వీరి 'శివతాండవం' సంగీత సాహిత్య నాట్య సంకేతాల సమ్మేళనం. వీరి రచనలో దేశభక్తి, సాంస్కృతిక విలువలు, జాతీయ భావాలు, మానవీయ విలువలు తొణికిసలాడుతాయి. |

## ప్రేరణ



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | **దాక్టర్ అబ్దుల్ ఫకీర్ జైనుల్ అబిదీన్ అబ్దుల్ కలామ్ (భారత రాష్ట్రపతిగా పనిచేశారు)** |
| కాలం | : | 1931- 2015 |
| జన్మస్థలం | : | తమిళనాడులోని రామేశ్వరం దగ్గర ఉన్న 'ధనుష్కోటి'. |
| కృషి | : | సామాన్య కుటుంబంలో పుట్టిన ఈయన పట్టుదల, క్రమశిక్షణ, జ్ఞాన జిజ్ఞాసతో ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా తన సేవలను భారత జాతికి అందించారు. |
| రచనలు | : | "ఒక విజేత ఆత్మకథ" (ఇగ్నైటెడ్ మైండ్స్ ది వింగ్స్ ఆఫ్ ఫైర్ - యాన్ ఆటోబయోగ్రఫీ") వంటి రచనలు చేశారు. |
| బిరుదు | : | శాస్త్ర రంగంలో విశేష కృషి చేసినందుకు 'పద్మభూషణ్', 'పద్మవిభూషణ్'తో పాటు మనదేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' తో ఈయనను భారత ప్రభుత్వం సత్కరించింది. దేశవిదేశాలలోని విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌లతో ఈయనను గౌరవించాయి. |

## పద్యరత్నాలు

| శతకం | రచించిన కవి | కాలం | మకుటం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|
| 1) రాజశేఖర శతకం | సత్యవోలు సుందరకవి | 20వ శతాబ్దం | 'శ్రీకర రాజశేఖరా' ! | భక్తిభావం ఉట్టిపడేటట్టు సులభశైలిలో శతకాన్ని రచించాడు |
| 2) సర్వేశ్వర శతకం | యథావాక్కుల అన్నమయ్య | 12వ శతాబ్దం | 'సర్వేశ్వరా' ! | ఈయన శివకవి. భక్తిభావ బంధురమైన కవిత్వం చెప్పడంలో దిట్ట |
| 3) శ్రీభర్గ శతకం | కూచిమంచి తిమ్మకవి | 17వ శతాబ్దం | 'భర్గా ! పార్వతీ వల్లభా!' | 'నీలాసుందరీ పరిణయం' అనే ప్రబంధాన్ని కూడా ఈయన రచించాడు. |
| 4) నరసింహ శతకం | కాకుత్సం శేషప్ప కవి | 18వ శతాబ్దం | 'భూషణ వికాస శ్రీధర్మపుర నివాస ! దుష్టసంహార నరసింహ ! దురితదూర ! | ఇది గోదావరీ తీరంలో కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి గ్రామంలో వెలసిన నరసింహస్వామిని ప్రస్తుతిస్తూ రాసిన శతకం |
| 5) నారాయణ శతకం | బమ్మెర పోతన | 15వ శతాబ్దం | 'నారాయణ'! | భక్త కవి. మనస్సుకు ఆహ్లాదకరమైన, అందమైన పద్యాలు చెప్పిన సహజ పండితుడు. ఆంధ్ర మహాభాగవత కర్త |
| 6) దాశరథి | కంచర్ల గోపన్న | 17వ శతాబ్దం | 'దాశరథీ' ! కరుణాపయోనిధీ' ! | ఈయనకు 'రామదాసు' అనే పేరు ఉంది. |
| 7) శ్రీకాళహస్తీశ్వర శతకం | ధూర్జటి | 16వ శతాబ్దం | 'శ్రీకాళహస్వీశ్వరా' ! | 'శ్రీకాళహస్తి మహాత్మ్యం' అనే కావ్యం రచించారు. |
| 8) కుమార పక్కి శతకం | అప్పల నర్సయ్య | 16వ శతాబ్దం | 'కుమారా' ! | కుమార శతకం కంద పద్యాలలో రాయబడింది. |
| 9) సుమతీ శతకం | బద్దెన | 13వ శతాబ్దం | 'సుమతీ' ! | సుమతీ శతకం ఆంధ్రప్రదేశంలో బాగా ప్రసిద్ధి పొందింది. ఇది కంద పద్యాలలో రాయబడింది. |

## ప్రబోధం



**రచయిత పేరు** : **కనుపర్తి వరలక్ష్మమ్మ**

**కాలం** : 1896-1978

**భర్త ప్రోత్సాహంతో రచనలు** : ఈమె భర్త కనుపర్తి హనుమంతరావు గారు. ఈమె భర్త ప్రోత్సాహంతో సుమారు 50 కథలు, రెండు నవలలు రచించారు.

**రచనా లక్ష్యము** : ధర్మము నా జీవము, నీటి నా మతము, సతీశ్రేయము నా లక్ష్యం అని ప్రకటించి కలముపట్టి రచనలు చేసిన 'విదుషీమణి' కనుపర్తి వరలక్ష్మమ్మ

**ఈమె రచనలు**

**అచ్చయిన పత్రికలు** : భారతి, గృహలక్ష్మి, అనసూయ, వినోదవాణి, ఆనందవాణి మొదలయిన పత్రికలలో ఈమె రచనలు చేశారు.

**శారద లేఖలు** : 'గృహలక్ష్మి' పత్రికలో సుమారు 6 సంవత్సరాలపాటు 'శారద లేఖలు' ప్రచురింపబడ్డాయి.

**లీలావతి (కలంపేరు)** : ఈమె 'లీలావతి' అనే కలం పేరుతో, ఆంధ్రపత్రికలో 'మా చెట్టునీడ ముచ్చట్లు' శీర్షికతో రచనలు చేశారు.


**దండకం, పాటలు రచన** : ఈమె 'గాంధీ దండకం' రచించారు. దేశభక్తినీ, దైవభక్తినీ ప్రబోధిస్తూ అనేక పాటలూ పద్యాలూ, నాటికలూ రచించారు.

| | | |
|---|---|---|
| **పురస్కారాలు** | : | 1930లో గృహలక్ష్మి స్వర్ణపతకం, 1934లో స్వర్ణకంకణం అందుకున్నారు. 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని అందించింది. |
| **బిరుదు** | : | గుడివాడలో జరిగిన సప్తతి (70) మహోత్సవ సన్మాన సభలో 'కవితా ప్రవీణ' బిరుదును పొందారు. |
| **తామ్రపత్ర బహుమతి** | : | 1975లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల స్వర్ణ ఫలకం, తామ్రపత్ర బహుమతిని అందుకున్నారు. |

## ఆడినమాట

| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **అనంతామాత్యుడు** |
| **కాలం** | : | 15వ శతాబ్దం |
| **నివాసం** | : | కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళక్షేత్రం సమీపములోని 'పెనుమకూరు' |
| **ఇతర రచనలు** | : | 1) భోజరాజీయం<br>2) ఛందోదర్పణం<br>3) రసాభరణం |
| **విశేషం** | : | 1) భోజరాజీయం కథాకావ్యం<br>2) ఛందోదర్పణం ఛందో గ్రంథం<br>3) రసాభరణం అనేది అలంకార గ్రంథము |

## చూడడమనే కళ



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **జిడ్డు కృష్ణమూర్తి** |
| **రచయిత జననం** | : | మే 12, 1895 |
| **జన్మస్థలం** | : | ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా 'మదనపల్లె' |
| **రచనలు** | : | కృష్ణమూర్తిగారు ఆంగ్లభాషలో 1) ధ్యానం 2) స్వేచ్ఛ 3) నీవే ప్రపంచం 4) గరుడయానం మొదలయిన రచనలు చేశారు. |
| **ప్రతిభ** | : | కృష్ణమూర్తి గారు ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త. |
| **రచనల సారాంశం** | : | మనిషి తనకు తానుగా భయం, కట్టుబాట్లు, అధికారం, మూఢ విశ్వాసాల నుండి విముక్తి చెందాలని వీరు బోధించారు. అసలైన విప్లవం రావలసినది హృదయపు లోతులలో. మనిషిలో సమూలమైన పరివర్తన కలగకపోతే ఈ యుద్ధాలు, ఈ హింసాకాండ, ఈ విధ్వంసం ఇట్లాగే కొనసాగుతూ ఉంటాయి. తనను తాను పూర్తిగా అవగాహన చేసుకుంటూ హృదయంతో స్పందిస్తూ జీవించటంలోనే పరివర్తన సాధ్యమౌతుంది అని తన రచనలు ద్వారా, ప్రవర్తన ద్వారా నిరూపించారు. |

## బతుకు పుస్తకం

| | | |
|---|---|---|
| **రచయిత్రి** | : | **సావిత్రి** |
| **కాలం** | : | 1949-1991 |
| **విద్యాభ్యాసం** | : | ఈమె చదువు, డిగ్రీ మొదటి సంవత్సరంలో అర్ధాంతరంగా ముగిసిపోయింది. |
| **రచనా వ్యాసంగం** | : | ఈమె సాహిత్య పఠనాభిలాషను కొనసాగించి, అనేక కవితలు, కథలు, వ్యాసాలు, సమీక్షలు రాసి, స్త్రీవాద సాహిత్యంలో తనదైన స్థానాన్ని సంపాదించుకుంది. |
| **సావిత్రి సంకలనం** | : | ఈమె మరణించిన తరువాత, ఈమె రచనలన్నీ 'అరణ్యకృష్ణ' సంపాదకత్వంలో 'సావిత్రి' పేరుతో వెలువడ్డాయి. |
| **ఈమె ప్రసిద్ధ కవిత** | : | సావిత్రి గారి 'బందిపోట్లు' కవిత ప్రసిద్ధమయ్యింది. |
| **రచయిత్రి ప్రత్యేకత** | : | ప్రగతిశీల దృక్పథం, రాజీలేని పోరాట మనస్తత్వం, పదునైన భావావేశం ఈ రచయిత్రి ప్రత్యేకత. |

## భూమి పుత్రుడు



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | దువ్వూరి రామిరెడ్డి |
| కాలం | : | 1895-1947 |
| రచించిన వాక్యాలు | : | వీరు నలజారమ్మ, వనకుమారి, కృషీవలుడు, జలదాంగన, యువక స్వప్నము, కడపటి వీడ్కోలు, పానశాల అనే కావ్యాలనూ ; నక్షత్రశాల, నైవేద్యము, భగ్నహృదయము, పరిశిష్టము, ప్రథమ కవిత్వము అనే ఖండకావ్యాలనూ రచించారు. |
| పాండిత్యం | : | దువ్వూరి రామిరెడ్డిగారు సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచి, లాటిన్, జర్మన్, బెంగాలీ, పర్షియన్, ఉర్దూ, తమిళ భాషలలో పండితులు. |
| బిరుదు | : | కవికోకిల |
| రచనాశైలి | : | వీరి రచనాశైలి సరళ సుందరంగా ఉంటుంది. పాత కొత్తల, తూర్పు పడమరల కలయికతో అందాన్ని సంతరించుకుంది. విశ్వశాంతి, దేశభక్తి, మానవతావాదం, అభ్యుదయం వీరి రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తూ, మనకు మేలుకొలుపు పాడుతూ ఉంటాయి. |

## ధర్మదీక్ష

| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | పిలకా గణపతిశాస్త్రి |
| జననం | : | 24-2-1911 |
| జన్మస్థలం | : | తూర్పుగోదావరి జిల్లాలోని 'కట్టుంగ' గ్రామం. |
| విద్యాభ్యాసం | : | విజయనగరంలో 'సాహిత్య విద్యా ప్రవీణ, ఉభయ భాషా ప్రవీణ' పూర్తి చేశారు. |
| రచనలు | : | 'రత్నాపహారం' ఈయన తొలి రచన. 1) మణిదీపిక 2) ప్రాచీన గాథాలహరి 3) విశాలనేత్రాలు 4) కాశ్మీర పట్టమహిషి 5) నాగమల్లిక 6) అందని చందమామ మొ॥నవి వీరి ఇతర రచనలు. |
| అనువాద రచనలు | : | వీరు సంస్కృతం, బెంగాలీ భాషల నుంచి అనేక అనువాదాలు చేశారు. |
| శైలి | : | సరళమైన అలంకారిక శైలిలో వీరి రచన సాగింది. |

## మాతృభావన



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | డా॥ గడియారం వేంకటశేషశాస్త్రిగారు |
| జన్మస్థలం | : | నెమళ్ళదిన్నె గ్రామం, జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లా |
| జీవన కాలం | : | క్రీ.శ. 1894 - 1980 |
| తల్లిదండ్రులు | : | తండ్రి రామయ్య, తల్లి నరసమాంబ |
| ఉద్యోగం | : | కడపజిల్లా, ప్రొద్దుటూరు మునిసిపల్ హైస్కూల్ తెలుగు పండితులుగా పనిచేశారు. |
| జంటకవులు | : | గడియారం వారు 'శతావధానులు'. వీరు మరొక శతావధానియైన దుర్భాక రాజశేఖర శతావధాని గారితో కలసి, కొన్ని కావ్య నాటకాలు రచించారు. |
| గడియారం వారి ప్రసిద్ధకావ్యం | : | గడియారం వారి పేరు చెప్పగానే 'శ్రీ శివభారతం' గుర్తుకు వస్తుంది. శ్రీశివభారతం, బానిసత్వాన్ని నిరసించి, స్వాతంత్ర్య కాంక్షను రగుల్కొల్పిన మహాకావ్యం. |
| గడియారం వారి ఇతర రచనలు | : | మురారి, పుష్పబాణ విలాసము, రఘునాథీయము, మల్లికామారుతము మొదలైన కావ్యాలు, శ్రీనాథ కవితా సామ్రాజ్యము అనే (విమర్శ) |
| బిరుదులు | : | 'కవితావతంస', 'కవిసింహ', 'అవధాన పంచానన' అనే బిరుదులు అందుకున్నారు. |

## జానపదుని బాబు



| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | డా॥ బోయి భీమన్న |
| జననం | : | తూ॥గో॥ జిల్లా మామిడికుదురు గ్రామంలోని పేద దళిత కుటుంబంలో |
| జీవిత కాలం | : | 1911 – 2005 |
| ఎవరి ప్రభావంతో రచన | : | మహాత్మాగాంధీ, డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధనల ప్రభావంతో, అస్పృశ్యతను రూపుమాపాలని భీమన్నగారు కలం పట్టారు. |
| ఉద్యోగం | : | వీరు కొంతకాలం జర్నలిస్టుగా పనిచేశారు. 1940 – 45 మధ్యకాలంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో 'క్విట్ ఇండియా ఉద్యమం'లో పాల్గొన్నారు. |
| రచనలు | : | ఈయన 11వ ఏట నుండే రచనలు చేశారు. గుడిసెలు కాలిపోతున్నాయి', పాలేరు (నాటిక), జానపదుని జాబులు (లేఖలు), పిల్లీశతకం, ఉశారులు, ధర్మంకోసం పోరాటం, రాగవైశాఖి మొదలయిన 70 రచనలను చేశారు. |

## వెన్నెల

| | | |
|---|---|---|
| రచయిత పేరు | : | ఎఱ్ఱన (ఎఱ్ఱాప్రెగ్గడ) |
| పాఠం దేని నుండి గ్రహింపబడింది | : | ఎఱ్ఱన రచించిన 'నృసింహపురాణం' లోని తృతీయాశ్వాసం నుండి గ్రహింపబడింది. |
| కవి తల్లిదండ్రులు | : | ఎఱ్ఱన తల్లి 'పోతమాంబిక', తండ్రి సూరనార్యుడు |
| కవికాలం | : | 14వ శతాబ్దం (ప్రథమార్థం) |
| కవి రచనలు | : | 1) భారతంలో అరణ్యపర్వశేషం, 2) హరివంశం, 3) నృసింహపురాణం, 4) రామాయణం మొ॥నవి. (ప్రస్తుతం రామాయణం లభించడం లేదు.) |
| 'ఎఱ్ఱన' ఎవరి ఆస్థానకవి | : | ఎఱ్ఱన ప్రోలయ వేమారెడ్డి కొలువులో ఆస్థానకవి. ప్రోలయ వేమారెడ్డి, అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన కొండవీటి రెడ్డి రాజ్య స్థాపకుడు. |
| ఎఱ్ఱన గురువు | : | శంకర స్వామి. |
| ఎఱ్ఱన గ్రంథాలు – అంకితం | : | 1) భారతం – రాజరాజ నరేంద్రునికి అంకితం<br>2) హరివంశం, రామాయణం – (ప్రోలయ వేమారెడ్డికి అంకితం)<br>3) నృసింహపురాణం – (అహోబిల నృసింహస్వామికి అంకితం) |
| ఎఱ్ఱాప్రెగ్గడ బిరుదులు | : | 1) ప్రబంధ పరమేశ్వరుడు, 2) శంభుదాసుడు |
| 'ప్రబంధ పరమేశ్వరుడు' అనిపించుకోడానికి కారణం | : | ఎఱ్ఱన రచనలలో వర్ణనలు అధికం. నృసింహపురాణంలో 'అష్టాదశ వర్ణనలు' ఉన్నాయి. తరువాతి కాలంలో వర్ణనాత్మక కావ్యాలు రావడానికి ఎఱ్ఱన వర్ణనలే కారణం. అందువల్లనే ఎఱ్ఱనను 'ప్రబంధ పరమేశ్వరుడు' అని సాహితీలోకం గౌరవించింది. |
| 'శంభుదాసుడు' అనే బిరుదు రావడానికి కారణం | : | ఎఱ్ఱనకు గల శివభక్తిని అనుసరించి, 'శంభుదాసుడు' అని బిరుదు వచ్చింది. |

## ధన్యుడు



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **పరవస్తు చిన్నయసూరి** |
| **కాలం** | : | 1809–1862 |
| **మరణం** | : | 1862వ సంవత్సరము |
| **జన్మస్థలం** | : | తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లాలోని పెరంబుదూరులో జన్మించాడు. |
| **తల్లిదండ్రులు** | : | **తల్లి 'శ్రీనివాసాంబ'.** తండ్రి 'వేంకటరంగ రామానుజాచార్యులు' |
| **నేర్చిన భాషలు** | : | తెలుగు, తమిళం, సంస్కృతం, ఆంగ్ల భాషలలో ఈయన పండితుడు. |
| **బిరుదు** | : | సూరి – సూరి అనగా పండితుడు |
| **రచించిన గ్రంథాలు** | : | అక్షరగుచ్ఛము, ఆంధ్ర కాదంబరి, పద్యాంధ్ర వ్యాకరణం, బాలవ్యాకరణం, నీతి చంద్రిక సూత్రాంధ్ర వ్యాకరణము, శబ్దలక్షణ సంగ్రహము మొ॥నవి. |
| **ఉద్యోగం** | : | మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో తెలుగు పండితుడిగా పనిచేశారు. |
| **రచనాశైలి** | : | చిన్నయసూరి రచనాశైలి, పాఠకుడిని ఆకట్టుకొనేలా ప్రాచీన కావ్యభాషలో ఉంటుంది. |
| **వ్యాకరణ రచన** | : | సూరి రచించిన 'బాలవ్యాకరణం' ఈనాటికీ తెలుగుభాషకు ప్రామాణిక గ్రంథము. ఈయన రాసిన నీతిచంద్రిక, బాలవ్యాకరణములు – లక్ష్య లక్షణ గ్రంథములుగా ప్రసిద్ధి పొందాయి. |
| **పంచతంత్రాలు** | : | 1) మిత్రలాభం 2) మిత్రభేదం 3) సంధి – విగ్రహములు 4) లబ్ధనాశం 5) అసంప్రేక్ష్యకారిత్వం. |

## శతక మధురిమ

**కవయిత్రి - కవుల పరిచయం**



| | | |
|---|---|---|
| **1. రచయిత పేరు** | : | **ఏనుగు లక్ష్మణకవి** |
| **రచించిన శతకం** | : | సుభాషిత రత్నావళి |
| **అనువాద శతకం** | : | ఇది సంస్కృతము నుండి తెలుగులోకి అనువదింపబడిన శతకము. భర్తృహరి మహాకవి సంస్కృత భాషలో 'సుభాషిత త్రిశతి' అనే పేరున మూడు శతకాలు రచించాడు. వాటినే ఏనుగు లక్ష్మణకవి 'సుభాషిత రత్నావళి' అనే పేరున తెనిగించాడు. |
| **కాలము** | : | క్రీ.శ. 1720 – 1780 మధ్యకాలము. |
| **నివాసము** | : | ఈయన తూర్పు గోదావరి జిల్లా 'పెద్దాడ' గ్రామంలో నివసించారు. |
| **ఇతర గ్రంథాలు** | : | 1) రామేశ్వర మాహాత్మ్యం, 2) విశ్వామిత్ర చరిత్ర, 3) గంగా మాహాత్మ్యం, 4) రామావిలాసం, అనేవి వీరి ప్రసిద్ధ రచనలు. |
| **2. కవయిత్రి పేరు** | : | **తరిగొండ వెంగమాంబ** |
| **రచించిన శతకం** | : | తరిగొండ నృసింహ శతకం |
| **కాలం** | : | ఈమె 18వ శతాబ్దానికి చెందిన కవయిత్రి |
| **జన్మస్థలం** | : | చిత్తూరు జిల్లా 'తరిగొండ' గ్రామము. |
| **భక్తి జీవనం** | : | ఈమె బాల్యము నుండి భగవద్భక్తురాలు. |
| **రచనలు** | : | ఈమె తరిగొండ నృసింహ శతకం, శివనాటకం, నారసింహ విలాసకథ' అనే యక్షగానాలు, రాజయోగామృతం అనే ద్విపద కావ్యం, శ్రీ వేంకటాచల మాహాత్మ్యం, అష్టాంగ యోగసారం, వాశిష్ఠ రామాయణం అనే పద్యకావ్యాలు రచించి ప్రసిద్ధి పొందింది. |

| | | |
|---|---|---|
| **3) కవి పేరు** | : | **వడ్డాది సుబ్బారాయ కవి** (వసురాయకవి) |
| **రచించిన శతకం** | : | భక్తచింతామణి శతకం |
| **కాలం** | : | 20వ శతాబ్దం |
| **ప్రసిద్ధి** | : | వీరు వసురాయకవిగా ప్రసిద్ధులు |
| **ఉద్యోగం** | : | రాజమహేంద్రవరంలోని ఫస్టుగ్రేడ్ కళాశాలలో, ఆంధ్రోపన్యాసకులుగా పనిచేశారు. |
| **భక్తచింతామణి శతకం** | : | వీరు 'హిందూ జన సంస్కారిణి' అనే పత్రికలో మొదట 'భక్త చింతామణి' పేర 80 పద్యాలు వ్రాశారు. తరువాత దాన్ని భక్తచింతామణి శతకంగా వీరు పూర్తిచేశారు. |
| **రచనలు** | : | వీరి 'వేణి సంహారము' నాటకానువాదము చాలా ప్రసిద్ధి పొందింది. 'ప్రబోధ చంద్రోదయం' అనే మరో నాటకం, 'నందనందన శతకం', 'భగవత్కీర్తనలు' – అనేవి వీరి ఇతర రచనలు. |
| **4) కవి పేరు** | : | **శ్రీ మారన వెంకయ్య** ఈయనను 'మారద వెంకయ్య' అని, 'మారవి' అని కూడా కొందరు అంటారు. |
| **రచించిన శతకం** | : | 'భాస్కర శతకము' |
| **కాలము** | : | క్రీ.శ. 1550 – 1600 మధ్య కాలంలో ఇతడు జీవించి ఉంటాడని విమర్శకుల అభిప్రాయం. |
| **భాస్కర శతకం విశిష్టత** | : | సుమతీ శతకం, వేమన శతకముల తరువాత, మంచి ప్రచారంలో ఉన్న నీతి శతకాలలో ఈ 'భాస్కర శతకం' మొదటిది. ఇందులో పద్యాలు అకారాది క్రమంలో ఉన్నాయి. దృష్టాంత అలంకారం ప్రయోగించడం వల్ల భావపుష్టికి సాయపడుతుంది. దృష్టాంత పూర్వక నీతిబోధ, హృదయంపై చెరగని గాఢముద్ర వేస్తుంది. 'భాస్కర శతకము' తెలుగులో వెలసిన మొదటి దృష్టాంత శతకము. |
| **5) కవిపేరు** | : | **కంచర్ల గోపన్న** |
| **రచించిన శతకం** | : | దాశరథీ శతకం. ఇది 'దాశరథీ కరుణాపయోనిధీ' అనే మకుటంతో రచింపబడింది.  |
| **కాలములు** | : | 17వ శతాబ్దానికి చెందిన కవి. |
| **కంచర్ల గోపన్న విశిష్టత** | : | ఈయనకు 'రామదాసు' అనే పేరు ఉంది. ఈయన భద్రాచలంలో శ్రీరామునికి దేవాలయాన్ని పునరుద్ధరణ చేయించాడు. సీతారామలక్ష్మణులకూ, హనుమంతునికి ఆభరణాలు చేయించాడు. ఈయనకు తానీషా గోలకొండ కోటలో బంధించాడు. ఈయన శ్రీరామునిపై అనేక కీర్తనలు వ్రాశాడు. అవే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి పొందాయి. ఈయన శ్రీరామ భక్తాగ్రగణ్యుడు. |
| **6) కవి పేరు** | : | **ధూర్జటి** |
| **రచించిన శతకం** | : | 'శ్రీకాళహస్తీశ్వర శతకం'. ఇది 'శ్రీకాళహస్తీశ్వరా'! అనే మకుటంతో వ్రాయబడింది. |
| **కాలము** | : | క్రీ.శ. 16వ శతాబ్దము వాడు. ధూర్జటి మహాకవి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజకవులలో ఒకడిగా ఉండి, అనేక సత్కారాలు పొందాడు. |
| **ఇతర గ్రంథము** | : | ఈయన 'కాళహస్తి మాహాత్మ్యము' అనే కావ్యాన్ని ప్రబంధ శైలిలో వ్రాశాడు. ఈయన శుద్ధశైవుడు. పరమ శివభక్తుడు. అపార మహిమగల కవి. రాజులనూ, రాజసేవనూ నిరసించాడు. |
| **7) కవిపేరు** | : | **బద్దెన** |
| **శతకం పేరు** | : | సుమతీ శతకము. 'సుమతీ' అనే మకుటంతో ఈ శతకం వ్రాయబడింది. |
| **కాలము** | : | 13వ శతాబ్దము |
| **సుమతీ శతక విశిష్టత** | : | సుమతీ శతక రచనా విధానం లలితంగా ఉంటుంది. ఈ శతకం లలితమైన శబ్దాలతో, హృదయంగమైన శైలితో సరళంగా ఉంటుంది. భావాలు సులభంగా పఠితల మనస్సులకు హత్తుకొనేటట్లు ఈ శతకం ఉంటుంది. తరువాతి కాలంలో కందములలో వ్రాయబద్ద శతకాలకు ఈ సుమతీ 'శతకం' ఆదర్శంగా నిలిచింది. ఆనాటి సమకాలీన ప్రజల జీవిత విధానాన్ని, వారి మనస్తత్వాన్ని బద్దెన బోధించిన నీతులు అద్దముల వలె ప్రతిఫలిస్తున్నాయి. |

## మా ప్రయత్నం

| | | |
|---|---|---|
| **1) ఓల్గా** | : | ఈమె ప్రముఖ స్త్రీవాద రచయిత్రి. ఈమె తన కథలు, కవితలు, నవలలతో తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ఉద్యమానికి ఉత్తేజాన్ని అందించింది. ఈమె ఎన్నో పుస్తకాలకు సంపాదకత్వం వహించింది. అనేక పురస్కారాలను, అవార్డులను ఈమె పొందారు. |
| **2) వసంత కన్నబిరాన్** | : | ఈమె 1930లో హైదరాబాద్‌లో జన్మించింది. ఈమె ఇంగ్లీషు అధ్యాపకురాలుగా పనిచేశారు. మానవ హక్కుల కోసం, స్త్రీ సమానత్వం కోసం ఈమె కృషి చేస్తున్నారు. ఈమె నేషనల్ అలయెన్స్ ఆఫ్ ఉమెన్, ఇండియన్ నేషనల్ సోషల్ యాక్షన్ ఫోరంలో పని చేస్తున్నారు. |
| **3) కల్పన కన్నబిరాన్** | : | ఈమె ప్రముఖ న్యాయవాది కె.జి. కన్నబిరాన్, రచయిత్రి వసంత కన్నబిరాన్‌ల కుమార్తె. ఈమె 'సెంటర్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్ (హైదరాబాద్) సంచాలకులుగా పనిచేస్తున్నారు. సామాజిక న్యాయం, సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'జెండర్ స్టడీస్'. 'క్రిమినల్ లా' లో విస్తృత అధ్యయనమూ, పరిశోధనలూ చేసి విలువైన గ్రంథాలు రాశారు. |

## సముద్ర లంఘనం

| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **అయ్యలరాజు రామభద్రుడు** |
| **కాలం** | : | రామభద్రుడు 16వ శతాబ్దివాడు. |
| **దేని నుండి గ్రహింపబడినది** | : | 'రామాభ్యుదయం' ఆరవ ఆశ్వాసం నుండి |
| **ఏ ప్రాంతము వాడు** | : | కడపజిల్లా ఒంటిమిట్ట ప్రాంతంవాడు. |
| **ఎవరికి అంకితం** | : | అయ్యలరాజు రామభద్రకవి, తన రామాభ్యుదయ కావ్యాన్ని అళియ రామరాయల మేనల్లుడైన గొబ్బూరి నరసరాజుకు అంకితం ఇచ్చాడు. |
| **అష్టదిగ్గజకవి** | : | రామభద్రుడు శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకడు. |
| **ఇతర రచనలు** | : | ఈ కవి మరొక రచన, 'సకల కథాసార సంగ్రహం'. |
| **రామాభ్యుదయ కావ్య విశిష్టత** | : | రామాభ్యుదయ కావ్యం, ప్రబంధరీతిలో ఎనిమిది అశ్వాసాల కావ్యం. ప్రతి పద్యంలో కల్పనా చాతుర్యం కనిపిస్తుంది. ఈ కావ్యంలో శ్రీరాముడి చరిత్ర ఉంది. రామాయణంలో 'ఉత్తర కాండ'ను మాత్రం ఈ కవి వ్రాయలేదు. |
| **బిరుదులు** | : | ఈ కవికి 'చతురసాహిత్య లక్షణ చక్రవర్తి' 'ప్రతివాదిమదగజపంచానన' అనే బిరుదులు ఉన్నాయి. |
| **కవితా సామర్థ్యం** | : | రామభద్రుని కవితా సామర్థ్యం అంతా చమత్కారంతో కూడినదని, ఆయన వర్ణనల ద్వారా వెల్లడి అవుతుంది. |

## మాణిక్యవీణ



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **విద్వాన్ విశ్వం** |
| **జననం** | : | అనంతపురం జిల్లా 'తరిమెల' గ్రామంలో జన్మించారు. |
| **కాలం** | : | 1915-1987 |
| **కవి పరిచయం** | : | ఇంత మంచి పెన్నతల్లి, ఎందుకిట్లు మారెనో ?<br>ఇంతమంది కన్నతల్లి ఎందుకెండి పోయెనో ?<br>అని ఆవేదనతో 'పెన్నేటి పాట' ను రచించిన మానవీయ కవి ఇతడు. ఈయన సాహితీవేత్త, రాజకీయ నాయకుడు, పత్రికా సంపాదకుడు. |
| **కవి పూర్తిపేరు** | : | మీసరగండ విశ్వరూపాచారి |
| **తల్లిదండ్రులు** | : | తల్లి లక్ష్మమ్మ, తండ్రి రామయ్య |
| **రచయిత పనిచేసిన పత్రికలు** | : | సంస్కృతాంధ్రాంగ్లభాషా పండితులయిన విశ్వంగారు, మీజాన్, ప్రజాశక్తి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. |
| **సాహిత్యసేవ** | : | అనేక సంస్కృత గ్రంథాల్ని తెలుగులోనికి అనువదించారు. అందులో భట్టబాణుడు రచించిన కాదంబరి గద్యకావ్యం కూడా ఒకటి. |

## గోరంత దీపాలు



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **శ్రీ పులికంటి కృష్ణారెడ్డి** |
| **జన్మస్థలం** | : | ఈయన చిత్తూరు జిల్లా 'వెదురుకుప్పం' మండలం 'జక్కదన్న గ్రామంలో జన్మించారు. |
| **కాలం** | : | 1931-2007 |
| **తల్లిదండ్రులు** | : | తండ్రి గోవిందరెడ్డి, తల్లి పాపమ్మ |
| **రెడ్డిగారి ప్రతిభ** | : | ఈయన రాయలసీమ కథానికా రచయిత నటుడు, జానపద కళాకారుడు, కవి, నాటక రచయిత, బుర్ర కథకుడు. |
| **నటజీవితం ప్రారంభం** | : | పునర్జమ్మ నాటకంలో వృద్ధుని పాత్రతో |
| **కథా రచయితగా** | : | వీరు నటునిగా ప్రశంసలు అందుకుంటూ, కథా సాహిత్యం రచించారు. వీరి మొదటి కథ 'గూడులేని గువ్వలు'. 150 కథలు రచించి, 14 కథలకు బహుమతులు పొందారు. |
| **బుర్రకథలు** | : | బుర్రకథకునిగా 'కుటుంబ సంక్షేమం', 'వాతావరణ కాలుష్యం', 'పొదుపు' వంటి అంశాలపై నూరు బుర్రకథలు రాసి, ప్రదర్శించారు. |
| **పురస్కారాలు** | : | 2001లో తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, 2003లో గోపీచంద్ అవార్డు, 2005లో నేదురుమల్లి జనార్ధన రెడ్డి పురస్కారం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. |
| **పులికంటి సాహితీ సత్కృతి** | : | 2000వ సంవత్సరంలో ఈయన ప్రారంభించిన 'పులికంటి సాహితీ సత్కృతి' సుమారు 18 మంది నిష్ణాతులను సత్కరించింది. |
| **నాలుగ్గాళ్ళ మండపం శీర్షిక** | : | ఆంధ్రప్రభ దినపత్రికలో 67 వారాలపాటు ధారావాహికంగా ఈయన నిర్వహించిన 'నాలుగ్గాళ్ళ మండపం' శీర్షిక, పూర్తిగా రాయలసీమ మాండలికంలో సాగి, గ్రామీణ రైతుల జీవితాన్ని ప్రతిబింబించింది. |

## భిక్ష



| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **శ్రీనాథుడు** |
| **ఏ గ్రంథం నుండి గ్రహింపబడింది** | : | 'కాశీఖండం' కావ్యంలోని సప్తమాశ్వాసం నుండి |
| **కాలం** | : | 1380 – 1470 (15వ శతాబ్దం) |
| **ఎవరి ఆస్థానకవి** | : | రాజమహేంద్రవరం రెడ్డిరాజుల కొలువులో ఆస్థానకవి |
| **తల్లిదండ్రులు** | : | శ్రీనాథుడు 'మారయ – భీమాంబ'ల ముద్దుబిడ్డడు. |
| **బిరుదు** | : | కవి సార్వభౌమ |
| **ప్రతిభా పాండిత్యం** | : | ఆంధ్ర కవులలో కవిత్రయం తరువాత అంతటి ప్రతిభావంతుడైన కవి. ఈయన పెదకోమటి వేమారెడ్డి కొలువులో 'విద్యాధికారి'గా ఉండేవాడు. |
| **డిండిముని కంచుఢక్క పగులగొట్టడం** | : | ప్రౌఢదేవరాయల ఆస్థానంలో 'డిండిముడు' అనే గొప్ప పండితునితో వాదించి, ఆయనను ఓడించి, అతడి కంచుఢక్కను పగులగొట్టించాడు. |
| **శ్రీనాథుని రచనలు** | : | 1) మరుత్తరాట్చరిత్ర, 2) శాలివాహన సప్తశతి, 3) పండితారాధ్య చరిత్ర, 4) కాశీఖండం, 5) శృంగార నైషధం, 6) హరవిలాసం, 7) ధనంజయ విజయం 8) క్రీడాభిరామం, 9) శివరాత్రి మాహాత్మ్యం, 10) పల్నాటి వీరచరిత్ర 11) నందనందన చరిత్ర అనేవి శ్రీనాథుడి రచనలు. |

| | | |
|---|---|---|
| **శ్రీనాథుని చాటువులు** | : | శ్రీనాథుడి చమత్కారానికీ, లోకానుశీలతకూ, రసికతకూ, ఆయన జీవన విధానానికి అద్దం పట్టే చాటువులు చాలా ఉన్నాయి. |
| **కవితా లక్షణాలు** | : | ఉద్దండలీల, ఉభయవాక్ప్రౌఢి, రసాభ్యుచిత బంధం, సూక్తి వైచిత్రి |
| **శ్రీనాథుని సీస పద్యాలు** | : | శ్రీనాథుని సీస పద్యరచనా వైభవం, ఈయన కవితా వైశిష్ట్యానికి నిదర్శనం. ఈయన సీసపద్యాలు, మార్గదర్శకాలై గొప్ప అనుభూతిని కల్గిస్తాయి. |
| **మహాప్రస్థానం** | : | శ్రీనాథుడు అవసాన దశలో రాజాశ్రయం లేక వ్యవసాయం చేశాడు. పన్నులు చెల్లింపలేక, శిక్షలు అనుభవించాడు. అయినా ఆయనలో బేలతనం లేదు.<br>"దివిజ కవివరు గుండియల్ దిగ్గురనగ<br>నరుగుచున్నాడు శ్రీనాథుడమరపురికి" అని చెప్పాడు<br>దేవతల మహాకవికి గుండె ఝల్లుమనేటట్లు శ్రీనాథుడు స్వర్గానికి వెడుతున్నాడని పై పద్యం భావం. |
| **శివభక్తుడు** | : | శివభక్తుడు ఆత్మస్థైర్యం కలవాడు, లోకజ్ఞుడు. తెలుగు మహాకవులలో ఉన్నత పీఠం అలంకరించాడు. |

## చిత్రగ్రీవం


DHAN GOPAL MUKHERJEE

| | | |
|---|---|---|
| **రచయిత పేరు** | : | **ధనగోపాల్ ముఖర్జీ (మూలం)**<br>దాసరి అమరేంద్ర (అనువాద రచయిత) |
| **దేనినుండి గ్రహింపబడింది** | : | 'చిత్రగ్రీవం - ఓ పావురం కథ' అనే పుస్తకం నుండి |
| **'న్యూ బెరీ మెడల్'** | : | 1928లో అమెరికన్ లైబ్రరీ అసోసియేషన్‌వారు 'న్యూ బెరీ మెడల్' బహుమతిని, 'ధనగోపాల్ ముఖర్జీ'కి ఇచ్చారు. |
| **న్యూ బెరీ మెడల్ బహుమతిని ఎవరికి ఇస్తారు ?** | : | అమెరికాలో బాలసాహిత్యంలో విశేషకృషి చేసినవారికి ఈ బహుమతిని ఇస్తారు. |
| **ధనగోపాల్ ముఖర్జీ విశిష్టత** | : | ఈయన 'న్యూ బెరీ మెడల్' బహుమతిని గెల్చుకున్న ఏకైక భారతీయ రచయిత. |
| **కాలం** | : | 1890-1936 |
| **విద్యాభ్యాసం** | : | ముఖర్జీ 19వ ఏటనే అమెరికా వెళ్ళి, 'కాలిఫోర్నియా', 'స్టాన్‌ఫోర్డ్' విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. |
| **ముఖ్య వ్యాపకాలు** | : | రచనలు చేయడం, ఉపన్యాసాలు ఇవ్వడం. |
| **రచనలు** | : | జంతువులకు సంబంధించి తొమ్మిది రచనలు చేశారు. |
| **ప్రాచుర్యం పొందిన రచనలు** | : | 1) 1922లో రాసిన 'కరి ది ఎలిఫెంట్', 2) 1928లో రాసిన 'గోండ్ ది హంటర్', 3) 1924లో రాసిన 'హరిశా ది జంగిల్ ల్యాడ్' చాలా ప్రసిద్ధములు. |

# పాత్రలు - నేపథ్యం - ఇతివృత్తాలు - విశేషాలు

- ☞ ఆధునిక పంచ మహాకావ్యాలలో గడియారం వేంకటశేష శాస్త్రి రచన - **శివ భారతం.**
- ☞ 'శివ భారతం' అనే కావ్యంలో నాయకుడు - **ఛత్రపతి శివాజీ**
- ☞ శివాజీ ఏ సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు - **మరాఠా సామ్రాజ్యాన్ని**
- ☞ శివాజీ తల్లిదండ్రులు - **శహోజీ, జిజియాబాయి**
- ☞ శివాజీ చేసిన యుద్ధాలు - **ప్రతాప్ ఘడ్ యుద్ధం, పవన్ ఖండ్ యుద్ధం, కోల్హాపూర్ యుద్ధం మొ။**
- ☞ 'శివభారతం' ప్రబంధం ఏ విధమైన కావ్యం - **చారిత్రక కావ్యం**
- ☞ శివభారతంలో అంగిరసం - **వీరరసం**
- ☞ శివభారతంలోని ఆశ్వాసాలు - **8, పద్యాలు - 2500**
- ☞ శివభారతంలోని ఇతి వృత్తాలు - **ఇందులు కజీ - జిజియా సంభాషణ, శివాజీ రాజ్య - శిక్షణ, రామదాస స్వామి దర్శనం, దాదాజీ చరమదశ, శివాజీ పాదుషా కొలువుగేగుట, తానాజీ ప్రతిజ్ఞ మొ။**
- ☞ కళ్యాణి దుర్గాన్ని జయించడంలో శివాజీకి తోడ్పడిన సేనాని - **అబ్బాజీ సోన్‌దేవుడు**
- ☞ పరస్త్రీలు తల్లులతో సమానమని శివాజీ ఎవరికి హితువు చెప్పాడు - **అబ్బాజీ సోన్‌దేవ్**
- ☞ శాతవాహనుల తొలి రాజధాని - **అమరావతి**
- ☞ ఆంధ్రుల నూతన రాజధాని అమరావతి ప్రత్యేకత - **చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యం గలది.**
- ☞ ప్రపంచ శిల్ప సంపదలో అమరావతి శిల్పాలు అత్యున్నత శ్రేణిలోనివని తెల్పిన వాడు - **ఫెర్గూసన్**
- ☞ అమరావతి ప్రస్తావన గల ఇండికా గ్రంథ రచయిత - **మెగస్తనీసు**
- ☞ అమరావతిని వైభవోపేత రాజధానికి తిరిగి నిర్మించినవాడు - **రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు**
- ☞ పాడుపడిన అమరావతి బౌద్ధ స్థూపాన్ని గుర్తించిన వాడు - **కల్నల్ మెకంజీ**
- ☞ అమరావతి శిల్పకళ పేరుతో ప్రసిద్ధమైన శిల్పకళ ఏ ప్రాంతానికి చెందినది - **దక్షిణ భారతదేశం (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)**
- ☞ అమరావతిలో కాలచక్రమండలాన్ని ఆవిష్కరించినవాడు - **గౌతమబుద్ధుడు**
- ☞ అశోకుని కాలంలో నిర్మితమైన అమరావతి స్థూపాన్ని పునరుద్ధరించినవాడు - **ఆచార్య నాగార్జునుడు**
- ☞ గ్రామంలోని ప్రతి ఇల్లూ విద్యా గంధాలతో గుబాళిస్తే, అభివృద్ధి చెందితేనే దేశం సుసంపన్నంగా ఉంటుందని చెప్పింది - **మహాత్మాగాంధీ**
- ☞ పల్లెటూరి లేఖలు అనే బోయ బోయి భీమన్న రచనల్లో ఇతివృత్తం- **గ్రామీణ పేదలు, దళిత జీవితాలు**
- ☞ బోయి భీమయ్య పల్లెటూరి లేఖలను ఏ పత్రికలో ప్రచురించారు - **జనవాణి**
- ☞ జానపదుని జాబులు అనే బోయి భీమన్న రచనలను ప్రచురించినది - **ప్రజామిత్ర**
- ☞ జానపదమని లేఖలో జానపదుడైన యువకుడు ఎవరి వద్ద కౌలు చేస్తున్నాడు - **కోటయ్య**
- ☞ గ్రామోద్ధరణ ఇతివృత్తంగా గల బోయ భీమన్న రచన - **జానపదుని జాబు**
- ☞ జానపదుడు చదువుకొన సాగించకపోవడానికి కారణం - **డబ్బులేకపోవడం**
- ☞ వర్ణనకు ఆధ్యుడైన ఎర్రన ప్రబంధపరమేశ్వరుడనిపించుకున్న కావ్యం - **నృసింహపురాణం**
- ☞ ఎర్రన నృసింహపురాణమునకు మూలం - **బ్రహ్మాండపురాణం**
- ☞ నృసింహ పురాణాన్ని కావ్యరూపంలో రచించినవాడు - **ఎర్రన**
- ☞ జయవిజయులనే వైకుంఠ ద్వార పాలకులను శపించినది - **సనకసనందనులు**
- ☞ కృతయుగంలో విజయుడు ఎలా జన్మించాడు - **హిరణ్యకశిపునిగి**

☞ హిరణ్యకశిపుని భార్య – **లీలావతి**

☞ హిరణ్యకశిపుని కొడుకు – **ప్రహ్లాదుడు**

☞ ప్రహ్లాదునికి విష్ణుభక్తిని ఉపదేశించినవాడు – **నారదుడు**

☞ నృసింహ పురాణంలో ఆశ్వాసాలు – **5**

☞ పోతన భాగవతంలోని ప్రహ్లాద చరిత్రకు ఆదర్శమైనది – **ఎర్రన నృసింహ పురాణం**

☞ స్వర్గాన్ని జయించి హిరణ్య కశిపుడు చంద్రోదయ వేళలో ఎక్కడ విహరిస్తున్నాడు – **నందనోద్యానంలో**

☞ గ్రాంథిక భాషకు ప్రామాణి వ్యాకరణమైన బాల వ్యాకరణాన్ని రచించిన చిన్నయసూరికి సూరి బిరుదునిచ్చినది – **అర్బట్‌నాట్ దొర**

☞ వీణాకర్ణుడు చూడాకర్ణుని కతను ఎవరు ఎవరితో చెప్తున్నారు – **హిరణ్యకం – మంథరకంతో**

☞ చూడాకర్ణుని కథను చెప్పడానికి ఉద్దేశమేమి – **దానశీలత కలిగి ఉండాలి, లోభత్వం పనికిరాదు**

☞ నీతిచంద్రిక అనే గ్రాంథిక కథా కావ్యంలో పాత్రలు – **పశుపక్ష్యాదులు**

☞ మిత్రలాభంలో ప్రధాన పాత్రలు – **మంథరకం, లఘుపతనకం, హిరణ్యకం**

☞ హిరణ్యకం కూడబెట్టిన ఆస్తిని కొల్ల గొట్టిన దెవరు – **చూడాకర్ణుడు**

☞ చూడాకర్ణుని వృత్తి – **భిక్షాటన**

☞ నీతిచంద్రికకు ఆదర్శమయిన గ్రంథం – **పంచతంత్రం**

☞ భద్రుడనే రాక్షసుడు పర్వతంగా మారిన ప్రదేశం – **భద్రాచలం**

☞ రాముని భక్తుడై రామదాసుగా కీర్తింపబడ్డవాడు – **కంచర్ల గోపన్న**

☞ శ్రీ కాళహస్తీశ్వర శతకమకుటంలో గల జీవులు – **సాలెపురుగు, పాము, ఏనుగు**

☞ మంచి స్నేహితుని కలిగి ఉండాలని, సజ్జన సాంగత్య విశిష్టతను తెలుపు పాఠ్యాంశం – **ధన్యుడు**

☞ శతకములను పాఠ్యాంశాలుగా ఉంచడానికి కారణం – **నైతిక విలువలు పెంచడానికి**

☞ మా ప్రయత్నం అనే ముందుమాట ఏ గ్రంథానిది – **మహిళా వరణం**

☞ అభ్యుదయ కావ్యం వ్రాసిన అష్టదిగ్గజకవి – **అయ్యలరాజు రామభద్రుడు**

☞ కల్పనా చాతుర్య విశిష్టమైన రామాభ్యుదయం అనే ఎనిమిది ఆశ్వాసాల కావ్యానికి మూలం – **రామాయణం**

☞ రాముడు సీతాన్వేషణలో భాగంగా ఏ రాజుతో స్నేహం చేసాడు – **సుగ్రీవుడు**

☞ సుగ్రీవుడు ఏ రాజ్యానికి రాజు – **కిష్కింధ**

☞ సుగ్రీవుని మంత్రి – **హనుమంతుడు**

☞ హనుమంతుడు, అంగదుడు, జాంబవంతుడు మొ॥ సీతాన్వేషణకు ఏ దిక్కుకు వెళ్ళారు – **దక్షిణ దిక్కుకు**

☞ హనుమంతుడు మహేంద్రగిరిపై నుండి లంఘించి ఏ పర్వతంపై ఆగాడు – **త్రికూట పర్వతంపై**

☞ సముద్ర లంఘనం పాఠంలోని ఇతివృత్తం – **హనుమంతుడు సముద్రాన్ని దాటుట (వర్ణన)**

☞ మాణిక్య వీణ అనే వచన కవిత వీరిది – **విద్వాన్ విశ్వం**

☞ విద్వాన్ విశ్వం నిర్వహించిన 'మాణిక్య వీణ' శీర్షిక ఏ పత్రికలో ప్రచురింపబడేది – **ఆంధ్రప్రభ**

☞ 'మాణిక్యవీణ' వచన కవిత నేపథ్యం – **మానవ పరిణామంలోని సౌందర్యాన్ని కృషిని, సాధనను వర్ణించడం**

☞ అనాథను చేరదీసి చదివించడం, చదివించిన వారిపై కృతజ్ఞతాభావం కలిగి ఉండటం ఇతివృత్తంగా గల పులికంటి కృష్ణారెడ్డి కథ – **గోరంత దీపాలు**

☞ గోరంత దీపాలు కథలో ఇతివృత్తం ఏమి మానవ సంబంధాలు, సమాజ సేవ, గోరంత దీపాలు కథలోని పాత్రలు – **వృద్ధుడు, అనాథ అయిన దొరైరాజ్**

☞ దొరైరాజ్ అనే కుర్రాడు జీవనోపాధికి చేస్తున్న పని – **రైలు పెట్టె తుడిచి అడుక్కోవడం**

☞ విద్యానగరం అనునది – **అనాథ శరణాలయం మరియు విద్యాలయం**

☞ కవి సార్వభౌముడైన శ్రీనాథుడు చేసిన అయ పిండం వంటి రచన – **కాశీఖండం**

☞ బ్రహ్మజ్ఞాన సంపన్నుడైన వేద వ్యాసుని కెంతమంది శిష్యులు – **వేయి మంది**

☞ వేదవ్యాస మహర్షి ఓర్పును పరీక్షించ దలచినదెవరు – **విశ్వేశ్వరుడు**

☞ కాశీఖండం ఏ పురాణాంతర్భాగం – **స్కాంద పురాణం**

☞ కాశీ ఖండాన్ని ఎవరు ఎవరికి చెప్పారు – **సూతుడు శౌనకాది మునులకు**

☞ కాశీ ఖండంలోని వృత్తాంతాలు – **అగస్త్యుడు వింధ్య గర్వమణచడం, శివశర్మోపాఖ్యానం, వాపికాకుండికానదీమాహాత్మ్యం, లింగ ప్రాదుర్భావం, దివోదాసుకథ, వ్యాసుడు కాశీ నుండి నిష్క్రమించుట**

☞ అగస్త్యునికి కాశీ మహాత్మ్యాన్ని వివరించినవాడు – **కుమార స్వామి**

☞ ఉన్నయూరు కన్న తల్లి ఒక్క రూపన్న రీతి అని హితువు పలికిన పాత్ర – **పార్వతీదేవి**

☞ వ్యాసుడు కాశీని విడిచిపెట్టు వృత్తాంతంలోని ఇతివృత్తం – **మానవ స్వభావం**

☞ ధనగోపాల్ ముఖర్జీ పిల్లల కోసం రచించిన చిత్రగ్రీవం అనే పుస్తకంలోని ఇతివృత్తం – **శాస్త్రీయ పరిశీలన**

☞ చిత్రగ్రీవం కథకు ఉద్దేశమేమి – **పావురాల జీవనానికి సంబంధించిన సూక్ష్మ వివరాలు తెల్పడం**

☞ శాంతికాంక్ష అనే పాఠమునకు ఇతివృత్తం – **శాంతి స్థాపన**

☞ పాండవులు అరణ్య వాసం చేయడానికి కారనం – **కౌరవుల చేతిలో జూదమాడి ఓడిపోవడం**

☞ పాండవులు – **ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు**

☞ పాండురాజు భార్యలు – **కుంతి, మాద్రి**

☞ కౌరవ సోదరులెంతమంది – **నూర్గురు సోదరులు, ఒక సోదరి**

☞ దృతరాష్ట్రుని భార్య – **గాంధారి**

☞ ఒక సంవత్సరం అజ్ఞాత వాసాన్ని పాండవులెవరి కొలువులో పూర్తి చేసారు – **విరాట రాజు కొలువులో**

☞ పాండవులు రాజ్యాన్ని తిరిగి ఇవ్వవలసినదిగా కౌరవుల వద్దకు రాయబారాన్ని ఎవరితో పంపారు – **దృపదరాజు పురోహితునితో**

☞ సంజయుని రాయబారిగా ఎవరి ఎవరి వద్దకు పంపాడు – **పాండవులు కౌరవుల వద్దకు**

☞ పాండవులు రాజ్యభాగమివ్వమని రాయభారాన్నికి ఎవరిని పంపారు – **శ్రీకృష్ణుని**

☞ ధర్మరాజు శాంతికాముకుడై తన వారి కోసం అడిగిన కనీస రాజ్యభాగం – **ఐదూళ్ళు**

☞ సాక్షి వ్యాసాల్లో భాష గొప్పదనాన్ని గూర్చి ఉపన్యసించినది – **జంఝూల శాస్త్రి**

☞ స్వభాష అనే వ్యాసంలో సభకు అధ్యక్షుడెవరు – **పేరున్న వకీలు**

☞ సాక్షి వ్యాసాలను మొదట ప్రచురించినవాడు – **సువర్ణ లేఖ పత్రికలో ద్రోణంరాజు వేంకటరమణారావు**

☞ సాక్షి సంఘం సభ్యులు – **జంఝూల శాస్త్రి, కాలాచార్యుడు, వీగీదాసుడు, బొర్రయ్య శెట్టి**

☞ సాక్షి సంఘ సభ్యుల్లో బుల్‌డాగ్ లాంటివాడు – **కాలాచార్యుడు**

☞ ఆసేతు హిమాచలము కాలినడకన తిరిగిన సాక్షిసంఘం సభ్యుడు – **జంఘాల శాస్త్రి**

☞ సాక్షి సంఘ సభ్యుల్లో కవి ఎవరు – **వాణీదాసుడు**

☞ వాణిజ్య రహస్యము లెరిగిన సాక్షి సంఘంలోని కోమటి – **బొర్రయ్య శెట్టి**

☞ సాక్షి సంఘంలో ఆత్మ జ్ఞానము లేని ఆరామ ద్రావిడుడు – **సాక్షి**

☞ సాక్షి సంఘంలో బొర్రయ్య శెట్టి తరువాత సభ్యురాలిగా చేరినది – **సి. బాలనాగమ్మ**

☞ ఉభయ భ్రష్టులని జంఝూల శాస్త్రి ఎవరిని తులనాడాడు – **పరాయిభాషలనభ్యసించిన వారిని**

☞ స్వామీ వివేకానంద అసలు పేరు – **నరేంద్రనాథ్ దత్తా**

- స్వామీ వివేకానంద తల్లిదండ్రులు **– విశ్వనాథ్ దత్తా, భువనేశ్వర దేవి**
- రామకృష్ణ పరమహంస ప్రియశిష్యుడు **– వివేకానంద**
- 'తమరు భగవంతుణ్ణి చూశారా ?' అని రామకృష్ణ పరమ హంసను ప్రశ్నించినది **– స్వామి వివేకానంద**
- చికాగోలో జరిగిన విశ్వమత సభలో అందరినీ సమ్మోహపరిచిన ప్రసంగం ఎవరిది **– స్వామీవివేకానంద**
- వివేకానందునికి సాయపడిన మహిళ **– సాన్‌బోర్న్**
- వివేకానందునికి సిఫారసు లేఖనిచ్చిన హార్వార్డు ప్రొఫెసరు **– జె.హెచ్. రైట్**
- నరేన్‌కు వివేకానంద అనే నామాన్ని ఇచ్చింది **– ఖేత్రీ మహారాజు**
- ప్రకృతి విలాసాల్లో శివతాండవాన్ని దర్శించినవాడు **– పుట్టపర్తి నారాయణాచార్యులు**
- సత్వరజస్తమో గుణాలకు ప్రతీకలైన వర్ణాలు **– తెలుపు – ఎరుపు – నలుపు**
- శివతాండవాన్ని ఇప్పటికీ ఎక్కడ ప్రదర్శిస్తున్నారు **– చిదంబరం**
- శివతాండవంలోని భేదాలు **– ఆనందతాండవం, ఊర్ధ్వ తాండవం**
- శివతాండవం ఉద్ధతశైలిలో నడువగా లాస్యం **– లలితంగా నడుస్తుంది**
- డా॥ ఎ.పి. జె. అబ్దుల్ కలాం పూర్తిపేరు **– అవుల్ ఫకీర్ జైనుఉద్దీన్ కలాం**
- అబ్దుల్ కలాంకు హైస్కూల్ ప్రేరణ కలిగించిన గురువు **– ఇయదురై సొలొమోన్**
- అబ్దుల కలాం చదువు ఆర్థిక సహాయం చేసిన కలాం సోదరి **– జొహారా**
- యం.ఐ.టిలో కలాం గుర్తుంచుకున్న తీపి జ్ఞాపకం **– ప్రొ॥ స్పాండర్‌తో గ్రూప్ ఫోటో దిగడం**
- త్యాగనిరతి ద్వారా ఆనందించే గుణాన్ని ఉపాధ్యాయులెవరి వద్ద నేర్చుకున్నారు **– కంచిపరమాచార్యుల వద్ద**
- సావిత్రిబాయి భర్త **– జ్యోతిబాపూలే**
- జ్యోతిబా ఏ కులానికి చెందినవాడు **– కాయస్థ కులానికి**
- భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు **– సావిత్రిబాయి**
- జ్యోతిబాను చంపడానికి వచ్చి ఆయన శిష్యులుగా మారినవారు **– దోండిరామ్, నామ్‌దేవ్**
- హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఉదారవాది ఎవరు **– బూర్గుల రామకృష్ణారావు**
- నిరాడంబరంగా, మతాతీత స్థితిలో జీవించిన హైదరాబాదు ముఖ్యమంత్రి **– బూర్గుల రామకృష్ణారావు**
- భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహునిగా పేర్గాంచినవాడు **– పి.వి. నరసింహారావు**
- రాజకీయాలలో పి.వి. నరసింహారావుకు స్ఫూర్తి **– బూర్గుల**
- కనుపర్తి వరలక్ష్మమ్మ రచించిన ప్రబోధం పాఠంలో ఇతివృత్తం **– స్త్రీ చైతన్యం**
- వరలక్ష్మమ్మ గృహలక్ష్మి పత్రికలో వ్రాసిన లేఖలు **– శారదలేఖలు**
- శారద పేరుతో వరలక్ష్మమ్మ లేఖలనెవరికి వ్రాసేది **– కల్పలతకు**
- నారీ రత్నము అనదగిన స్త్రీమూర్తి అని పేర్కొనబడినది **– కనుపర్తి వరలక్ష్మమ్మ**
- స్త్రీలు ప్రేమకు స్తానము కావున సర్వజనుల పట్ల ప్రేమను కనపరచాలని ప్రబోధించినది **– సరోజినీదేవి**
- మాట మీద నిలబడే స్వభావం గల ఆవు కథ గల కావ్యం **– భోజరాజీయం**
- ఆవు పులి కథలో త్రికరణ శుద్ధిగా ఆడినమాటపై నిలబడేది **– ఆవు**
- ఆవు పులి కథలో ఉదారస్వభావం గల పాత్ర **– పులి**
- ఆవు పులి కథలో ధర్మశాస్త్రం తెలిసిన దెవరికి **– ఆవుకు, పులికి**
- క్రూరమైన ఆవు స్వభావాన్ని సైతం మార్చగలిగిన సత్యసంధత గలది **– ఆవు**
- ప్రతి పనిలోనూ నైపుణ్యాన్ని ప్రదర్శించాలి, స్పందించే గుణం కలిగి ఉండాలని ప్రవచించినది **– జిడ్డు కృష్ణమూర్తి**

☞ గిడుగు రామమూర్తి గారి ఇల్లాలు – **అన్నపూర్ణమ్మ**

☞ గిడుగు వారి కుమారుడు – **గిడుగు వేంకటసీతాపతి**

☞ భాషా శాస్త్రవేత్త, మానవతావాది, శాసన పరిష్కర్త, సవర భాషానిఘంటు నిర్మాత – **గిడుగు రామమూర్తి**

☞ గిడుగు సహోద్యాయి, స్నేహితుడు అయిన నవయుగ వైతాళికుడు – **గురజాడ అప్పారావు**

☞ గిడుగు 'తెలుగు' పత్రికను స్థాపించడానికి నేపథ్యం – **వ్యావహారిక భాషోద్యమం**

☞ బ్రతుకు పుస్తకం గ్రంథ రచయిత – **ఉప్పల లక్ష్మణరావు**

☞ కరుణ గల విజ్ఞానిగా గుర్తింపబడినవాడు – **ఉప్పల లక్ష్మణరావు**

☞ బతుకు పుస్తకంలో దుందుడుకు స్వభావం గల పాత్ర – **మెల్లి**

☞ శిశువు ముందు శిరస్సు వంచే నిరహంకారి – **ఉప్పల లక్ష్మణరావు తాత**

☞ బతుకు పుస్తకంలో సునిశిత దృష్టిగల పాత్ర – **లక్ష్మణ రావు తల్లి**

☞ బతుకు పుస్తకంలో సదాశయం, సహృదయాత, మూర్తీభవించిన పాత్ర – **ఉప్పల లక్ష్మణరావు**

☞ స్త్రీ వాద రచయిత్రిగా విశేషఖ్యాతి నార్జించిన సావిత్రి రచించిన గ్రంథం – **సావిత్రి**

☞ గ్రామీణ జీవితాన్ని, రైతుల శ్రమను, స్వభావాన్ని వర్ణించు దువ్వూరి రచన – **కృషీవలుడు**

☞ రైతు గూర్చి తెలియ చేయడం నేపథ్యంగా గల పాటం– **భూమి పుత్రుడు**

☞ పాలనాదండం కంటే హలం గొప్పదని ప్రతిపాదించిన కర్షకకవి – **దువ్వూరి**

☞ ఆళవిగ్రామంలోని నంద గోపాలుడు కర్తవ్యంగా భావించే పని – **పశుపోషణ**

☞ తప్పిపోయిన ఆవుకు గుర్తు చేసుకొని కనీసం నీళ్ళు కూడా త్రాగలేనంత హృదయ మార్దవం గలవాడు – **నందగోపాలుడు**

☞ నందగోపాలుని చూసి అసూయపడ్డ దెవరు – **శ్రమణకులు**

☞ నిర్మలమైన స్వభావం గల పాత్ర – **నందగోపాలుడు**

☞ ధర్మదీక్ష పాఠమునకు నేపథ్యం – **జీవకారుణ్యం, కర్తవ్య పాలన**

☞ స్వాతంత్ర్యపు జెండా పాఠానికి నేపథ్యం – **స్వాతంత్ర్యపు గొప్పదనాన్ని ప్రచారం చేయడం**

☞ జారిన గుండె కథానికలో తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధ గలవారు – **కొడుకులు కూతురు**

☞ దిక్కు లేని వారిగా వృద్ధులను వదిలి వెళ్ళి పో కూడదనే నేపథ్యంతో జారిన గుండె కథ వ్రాసినది – **మధురాంతకం రాజారాం**

☞ జారిన గుండె పాఠంలో చిరునామా కూడా తెలియని, అమాయకుడైన పాత్ర – **ముసలి తండ్రి**

☞ విక్రమార్కుని ఔదార్యం, దానగుణం, సాహసం వల్ల ఉపకారం పొందినవారు – **వృద్ధ దంపతులు, బ్రహ్మరాక్షసుడు, సిద్ధులు, రాజు**

☞ త్యాగపాఠంలో పండితుడు బ్రహ్మ రాక్షసుడై పోవడానికి కారణం – **అహంకారం**

☞ మిత్రలాభం అనే నీతి చంద్రిక భాగంలోని పాత్రలు – **మంధరకం, లఘుపతనకం, హిరణ్యకం, చిత్రాంగుడు**

☞ మ్రోగిన గంటలు గేయ కథా రచయిత – **కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి**

☞ మ్రోగిన గంటలు పాఠంలో మానవత్వ గల పాత్రలు – **ఇద్దరు బాలలు**

☞ వరదాచార్యుల మణిమాల నుండి గ్రహించిన కుశుమోపదేశం నేపథ్యం – **పరోపకార బుద్ధితో జీవించడం**

☞ సుగ్రీవుని వనం పేరు – **మధువనం**

☞ తెల్లదొరలను గజగజలాడించి దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిన మొదటి తెలుగు వాడు – **ఉయ్యాలవాడ నరసింహారెడ్డి**

☞ పుల్లరికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణార్పణ చేసిన వీరుడు – **కన్నెగంటి హనుమంతు**

☞ తుంగభద్రా తీరాన్ని పాలించిన దిగంత కీర్తినార్జించిన తెలుగు రాజులు – **విజయనగర రాజులు**

☞ కాకతీయుల కదన పాండితి ఎటువంటిది – **లోకమంతకు కాకపెట్టింది**

☞ శ్రీకృష్ణ కుచేలురు ఎవరి వద్ద విద్యనభ్యసించారు – **సాందీపునివద్ద**

- గొప్ప దాతగా ఉదుత ఎవరిని గూర్చి ప్రస్తావించింది – **సక్తుప్రస్తుడు**
- అతిథిమర్యాద పాఠానికి నేపథ్యం – **ధర్మరాజు అశ్వమేధ యాగం చేయడం**
- శిల్పి – కళ గొప్పదనాన్ని తెలిపే జాషువా రచన – **శిల్పి**
- కూచిపూడి నాట్యకళకు మూలపురుషుడు – **సిద్ధేంద్ర యోగి**
- శ్రీకృష్ణ బాల్య క్రీడలను వర్ణించిన బాల్య క్రీడలు పాఠంలోని ఇతివృత్తం – **గ్రామీణ క్రీడలు, వర్ణన**
- సురలోకాధిపతి ఎవరు – **ఇంద్రుడు**
- బ్రహ్మ మానసపుత్రుడైన కశ్యప ప్రజాతి భార్యలు – **వినత కద్రువ**
- కద్రువ కెంతమంది కుమారులు – **వేయిమంది**
- వినత కుమారులు – **అనూరుడు, గరుత్మంతుడు**
- సూర్యుని రథ సారథిగా వెళ్ళినవాడు – **అనూరుడు**
- వినత దాస్యాన్ని పోగొట్టగలవాడు గరుత్మంతుడని వినతకు చెప్పినదెవరు – **అనూరుడు**
- వినత దాస్యానికి కారణమేమి – **ఉచ్చైశ్రవసంతోక తెల్లగా ఉందని కద్రువతో పందెం వేసి ఓడిపోవడం**
- సర్పయాగం చేసేదెవరు – **జనమేజయుడు**
- అమృతాన్ని రక్షిస్తున్నదెవరు – **కాపలావారు, భయంకరమైన రెండు సర్పాలు**
- గరుత్మంతుడు తన తల్లి దాస్య పోవడానికి ఏమి చేసాడు – **అమృతం తెచ్చి కాద్రవేయులకిచ్చాడు**
- కుటుంబ విలువలను తెలియడం ఇతివృత్తంగా గల వ్యాసం – **ఇల్లు – ఆనందాల హరివిల్లు**
- హద్దులు హద్దుల అనే హాస్యనాటికలోని పాత్రలు – **అత్త, మామ, బావమరిది, కొత్త అల్లుడు**
- తనకు ఎటువంటి ఫలం లేకపోయినా లోకహితాన్ని కోరి కష్టపడేవారు – **ఆదిశేషుడు / గుణవంతుడు**
- సామాజిక చైతన్యం కలిగించు ప్రతిజ్ఞ అనే పాఠాన్ని రచించినది – **శ్రీశ్రీ**
- శ్రీశ్రీ కవిత్వం ఎవరి కోసం రాస్తారని ప్రతిజ్ఞ చేసాడు – **కార్మికులు, కర్షకులు**
- గులాబీ అత్తరు కథలో ముఖ్యమయిన పాత్రలు – **షుకురల్లీఖాను, ఠాణేదారు, దివాను**
- గులాబీ అత్తరులో కళాహృదయం లేని కఠినుడు – **దివాన్‌జీ**
- గులాబీ అత్తరు కథ జరిగిన స్థలం – **పెద్దాపురం**
- పౌరాణిక చక్రవర్తులెంతమంది – **6**
- మధుపర్కాలు కథలో ప్రముఖ పాత్రలు – **పుట్టన్న, సీతమ్మ, పాపయ్య, పాపయ్య కొత్త అల్లుడు**
- 1929 శారదాచట్టం ఎవరి పేరు మీద చేయబడింది – **హర్‌బిలాస్ సర్దా**

## విశేషాంశాలు

- **యవనులు :** యదువు తమ్ముడైన తుర్వసుని వంశంలోని వారు యవనులు. గ్రీకు లేదా అరబ్ దేశీయులను ఇలా పిలవడం ఆధునికంగా మొదలైంది.
- **ఏకాంకిక :** ఒకే అంకం ఉన్న నాటకం. ఇంగ్లీషులో దీన్ని One Act Play అంటారు. ప్రదర్శన యోగ్యంగా ఉండే ఆ నాటకం. నిడివి పావుగంట నుంచి ముప్పావుగంట వరకు ఉండవచ్చు. సాధారణంగా ఒకే సంఘటన, రెండు మూడు పాత్రలు ఉంటాయి. కథా వస్తువు ఏదైనా కావచ్చు. సుఖాంతం, దుఃఖాంతం, అధిక్షేపం, వ్యంగ్యం ఏదైనా ఉండవచ్చు.
- **అనసూయ :** అనసూయ మహాపతివ్రత, అత్రిమహాముని భార్య. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఈమె పాతివ్రత్యాన్ని పరీక్షించదలిచారు. ఒకనాడు వారు బ్రాహ్మణ రూపంలో ఆమె ఆశ్రమానికి వెళ్ళి, తమకు ఆకలగుచున్నదని అన్నంపెట్టమని అడిగారు.

వారు ముగ్గురు స్నానం చేసి పీటల మీద కూర్చున్నారు. తినబోయే ముందు తమకొక వ్రతమున్నదని, ఆనాడు తమకు వడ్డించే వనిత దిగంబరిగా (వస్త్రములు లేకుండ) ఉండవలెనని షరతు పెట్టారు. అనసూయ వెంటనే వారి మీద మంత్రజాలాన్ని చల్లి శిశువులుగా మార్చింది. దిగంబరియై వడ్డించి తర్వాత వస్త్రాలను ధరించి వారిని మామూలు రూపులుగా చేసింది. వారి భోజనాంతరము మరల శిశువులను చేసి తన వద్ద నుంచుకొన్నది. తమ భర్తలను వెదుకుతూ వచ్చిన సరస్వతి, లక్ష్మి, ఉమాదేవులకు వారి భర్తలను అప్పగించింది. త్రిమూర్తులు ఆమె పాతివ్రత్యానికి మెచ్చి ఏదైనా వరం కోరుకొమ్మనగా, అపుడామె వారిని తన కుమారులుగా జన్మించమని కోరింది. త్రిమూర్తులు వారి అంశమున పుత్రులుగా పుడతామని వరమిచ్చారు. ఈ విధంగా చంద్రుడు, దత్తాత్రేయుడు, దుర్వాసుడు ఈమె గర్భమున జన్మించారు.

రామాయణంలో సీతారామలక్ష్మణులు ఈ అత్రి అనసూయల ఆశ్రయాన్ని సందర్శించారు. అనసూయ సీతకు సతీధర్మాలను బోధించి, వాడని పూలను, సర్వమంగళమైన చీరను ఇచ్చింది.

- ఆధునిక సాహిత్యంలో సంప్రదాయ కవిత్వాన్ని, నూతన ప్రక్రియలనూ సమర్థంగా నిర్వహించిన డా॥ బోయి భీమన్న గొప్ప సాహితీవేత్త. హరిజనాభ్యుదయాన్ని, ఉన్నతినీ మనసారా కోరుకొని, ఆ మార్గంలో సఫలీకృతుడయ్యాడు. గ్రామీణ జీవనాన్ని అనుభవించిన భీమన్న పేదల జీవితాల్లోని సాధక బాధకాలను తన రచనల్లో కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.
- ప్రక్రియ రీత్యా '**జానపదుని జాబు**' ఒక లేఖ. లేఖలు కేవలం సమాచార వినిమయానికే పరిమితం గాక రాజకీయ, చారిత్రక, సాహిత్యాంశాలను ప్రతిఫలింప జేయడం మనకు తెలుసు. ఆధునిక సాంకేతిక విప్లవం ధాటికి లేఖా ప్రక్రియ కకావికలమై పోయినా వాటి సాహితీ విలువలు అన్ని కాలాల్లోను అనుసరణీయం, ప్రేరణాదాయకమైనవి. లేఖ మన స్నేహితుడు, ఆత్మీయుడు, కళ్ళ ఎదుట నిలుచొని మనతో మాట్లాడుతున్నంత చక్కని అనుభూతిని కలిగించేట్లుగా ఉండాలి. మన శ్రేయోభిలాషి మనకోసం ఎన్నో మంచి విషయాలు చెబుతున్నట్లుండాలి. మనసులో ఏ మాలిన్యం లేకుండా స్వచ్ఛంగా తన భావాలను ప్రకటించాలి. లేఖలు కలకాలం భద్రంగా దాచుకొని కావాలనుకున్నప్పుడల్లా చూసుకొని సేద దీరడానికి ఉపకరించేటట్లుగా ఉండాలి.
- **కరకట్టు :** కరెక్ట్ అనే ఆంగ్ల పదాన్ని కొందరు గ్రామీణులు ఇలా పలుకుతారు.
- **దమ్మిడీ :** స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా పదేళ్ల దాకా రూపాయికి పదహారు అణాల పద్ధతిలోనే భారతీయ ద్రవ్య విధానం ఉండేది. అర్థ రూపాయికి 8 అణాలు, పావలాకు 4 అణాలు. రెండు పరకలు లేదా 4 కాసులు ఒక అణా. అణాలో 12వ వంతు ఒక దమ్మిడీ. 2 అణాలు ఒక బేడ.
- **అంతర్వేది వెళ్ళగానే :** అంతర్వేదిలోని లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం మాఘశుద్ధ ఏకాదశి నాడు జరుగుతుంది. అంతర్వేది వెళ్ళగానే అంటే మాఘశుద్ధ ఏకాదశి వెళ్ళగానే అని అర్థం.
- **సూత్రధారుడు :** ఇతడు నట బృందానికి నాయకుడు. కవి గురించి, నాయకుడి గురించి, కథా వస్తువు గురించి వివరిస్తాడు. నాటకం ప్రారంభంలో నాంది ప్రస్తావనలు చేసి నిష్క్రమిస్తాడు. నాటక ప్రయోగము, అనుష్ఠానపు బాధ్యత అనే సూత్రమును (దారమును) ధరించేవాడు కాబట్టి సూత్రధారుడయ్యాడు.
- సూత్రము అంటే దారము, సూత్రధారి అంటే దారాన్ని పట్టుకొని ఆడించేవాడు. మేళ నాయకుడు. ఆటాడించేవాడు. నడిపించేవాడు. పూర్వం తోలుబొమ్మలాట లాడించేటప్పుడు దారంతో బొమ్మల కదలికలను నియంత్రించే వ్యక్తి ఉండేవాడు. అతనే సూత్రధారుడు. అతని ప్రతిభను బట్టే తోలుబొమ్మలాట రక్తి కడుతుండేది. క్రమేణా తెరవెనుక ఉండి, నేపథ్యంలో ఉండి వ్యవహారాన్ని నడిపించే వ్యక్తికి సూత్రధారి అనే పేరు స్థిరపడింది.
- **చంద్రకాంత శిల :** ఇది వెన్నెలలో కరిగే స్వభావం ఉన్న రాయి. దీనిని చంద్రకాంతమణి అని కూడా అంటారు. చాలా పవిత్రమైందిగా భావిస్తారు.
- **చకోరపక్షి :** వెన్నెలను ఆస్వాదించే పక్షి. చకోరపక్షి ఫాసియానిడే కుటుంబానికి చెందిన పక్షి. ఇది పాకిస్తాన్ దేశపు జాతీయ పక్షి. ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలలో ఇవి విరివిగా ఉన్నాయి. భూమిమీద గూళ్ళు కట్టుకొని నివసిస్తాయి. వీటి ఆహారం గింజలు. ఇది సుదూర ప్రాంతాలకు వలస వెళ్ళలేవు.

☞ **హితోపదేశం :** 12వ శతాబ్ధంలో సంస్కృతంలో వెలువడిన గద్య పద్యాత్మక (చంపూ) రచన ఇది. రచయిత నారాయణ పండితుడు, ధవళచంద్రుడనే రాజు ఆస్థాన కవి. చిన్న పిల్లలు బాధ్యతాయుతమయిన పౌరులుగా ఎదగడానికి ఈ రచన చేశానని రచయిత చెప్పుకున్నాడు. క్రీ.పూ. మూడవ శతాబ్దానికి చెందిన పంచతంత్ర రచనలోని అనేకాంశాలు ఇందులోనూ కనిపిస్తాయి.

☞ **లోభం :** అరిషడ్వర్గాలలో ఒకటి. లోభం అంటే పిసినారితనం. సంపాదించిన ధనాన్ని తాను అనుభవించకుండా ఇతరులను అనుభవించనీయకుండా దాచిపెట్టడం. ధనార్జనే ధ్యేయంగా లోభి బ్రతుకుతుంటాడు. దీనికోసం ఎటువంటి చెడు పనులు చేయడానికైనా వెనుకాడడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అరిషడ్వర్గాలు.

☞ **సంసార విష వృక్షస్య ........ :** మానవ జన్మకు పరమ లక్ష్యం మోక్షప్రాప్తి అని పూర్వులు భావించారు. ఎంతో దుర్లభమైన మానవ జన్మని సార్థకం చేసుకోవాలి. కానీ చాలా మంది ఇహలోక బంధాలలో కూరుకొనిపోతూ ఉంటారు. దీన్ని వివరించే శ్లోకం ఇది –

*సంసార విష వృక్షస్య ద్వే ఫలే హ్యామృతోపమే ।*

*కావ్యామృత రసాస్వాదః సంగతిః సజ్జనైస్సహ ॥*

☞ **మంత్రాలకు చింతకాయలు రాలడం :** మంత్రాలకు చింతకాయలు రాలతాయని పూర్వం ఒకడు జనులను మోసం చేశాడు. ఇక్కడ మోసపుచ్చిన వాడికన్నా మోసపోయిన వారినే నిందించాలి. మంత్రశక్తి గొప్పదే. శబ్దానికున్న శక్తి అపారమైనదే. ఈ రోజుల్లోనూ రాగాలతో రోగాలు నయం చేసే వాళ్ళు కనిపిస్తూనే ఉన్నారు. కానీ అటువంటి మహత్తర శక్తి కలిగిన మంత్రాలతో చింతకాయలు రాలుస్తానని మోసపుచ్చేవారిని నమ్మకూడదు. చింతకాయలు రాల్చడానికి మంత్రాలను ఉపయోగించాల్సిన పని లేదు. కపట స్వాములను దృష్టిలో పెట్టుకొని ఈ సామెత వచ్చి ఉంటుంది.

☞ **పుట్టకురుపు :** క్యాన్సర్ వ్రణం.

☞ **కలమ ధాన్యం :** మేలిరకం బియ్యం. కలమము అన్నా ఇదే అర్థం.

☞ **మహాప్రస్థానం :** ప్రస్తానం అంటే ప్రయాణం, తరలి పోవడం. మహాప్రస్థానం అంటే దీర్ఘ ప్రయాణం. మహాభారతంలో మహాప్రస్తాన పర్వం ఉంది. మహాప్రస్థానం అంటే శరీర పతనం అయ్యే వరకూ యోగ సిద్ధితో సాగించే నిరంతర గమనం అనే అర్థం కూడా ఉంది. కానీ ఈ సందర్భంలో మానవ జాతి అనాదిగా చేస్తున్న, కొనసాగిస్తున్న ప్రయాణమే మహాప్రస్థానం.

☞ **జ్ఞానం :** మోక్షసంబంధ బుద్ధి

☞ **విజ్ఞానం :** శాస్త్రసంబంధ బుద్ధి

☞ **తుంబుర :** ఇది ఒక తంత్రీ వాయిద్యం. సొరకాయ బుర్రతో కూడా దీన్ని తయారు చేస్తారు. ఒకటి లేదా రెండు తంత్రులు ఉండవచ్చు. తత్త్వాలు పాడేవాళ్లు ఎక్కువగా వాడుతారు. దీన్ని వాడటానికి పక్క వాయిద్యాలతో పనిలేదు. తాళాలున్నా సరిపోతుంది. కర్రతో చేసిన తంబురను బుర్రకథకులు, ఒగ్గుకథకులు ఉపయోగిస్తారు. దీన్ని పక్క వాయిద్యాలతోనే ఉపయోగిస్తారు. దీనికి పక్క వాయిద్యంగా గుమ్మెత ఉంటుంది.

☞ **తోలుబొమ్మలు :** స్వతంత్ర వ్యక్తిత్వం లేకుండా ఒకరి చెప్పుచేతల్లో బతికేవారిని తోలుబొమ్మలు అని వ్యవహరిస్తారు. జానపద కళారూపమైన తోలుబొమ్మలాట ఈ పదబంధ సృష్టికి మూలం. తోలుబొమ్మలాటలో తోలుబొమ్మలను తయారు చేసి దీప కాంతిలో వాటి నీడలు పడేలా చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. సూత్రధారుడు తోలు బొమ్మలను దారంతో ఆడిస్తుంటాడు.

☞ **గిజిగాడి గూడు :** గిజిగాడు అనేది ఒక పక్షి. ఆంగ్లంలో దీన్ని Weavers Bird అంటారు. ఇవి ఒకరకం పిచ్చుకలు. వీటి గూడు నిర్మాణ సామర్థ్యం అత్యద్భుతం. తాటి నార, పీచు, గడ్డి మొదలయిన వాటితో గూడు అల్లుతుంది. వీటి గూళ్ళు తలక్రిందులుగా చేసిన కిరసనాయిలు దీపం చిమ్నీలులాగా ఉంటాయి. చిక్కుముళ్ళుగా, చిందరవందరగా ఉండే దాన్ని 'గిజిగాడి గూడు' అనడం పరిపాటి.

☞ **కొడిగట్టిన దీపం :** ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న దీపం. ఆముదము, కిరోసిన్ మొదలగు వాటితో వెలిగించే దీపాలు కొంతసేపటికి కొడిగడతాయి. అంటే ఒత్తి చివర నల్లటి మసి పేరుకొని పోతుంది. ఇది దీపం వెలగడానికి అవరోధాన్ని కలిగిస్తుంది. చమురు అయిపోయిన సందర్భాల్లో కూడా ఇలా జరుగుతుంది. కొడిగట్టిన దీపాలు అంటే జీవితం చివరి దశలో ఉన్నవారు అని అర్థం చెప్పుకోవచ్చు.

☞ **విదురుడు :** అంబిక పరిచారికకు, వ్యాసునికి పుట్టినవాడు. మాండవ్యుని శాపం వల్ల యముడే విదురుడిగా పుడతాడు. పాండవుల పట్ల కౌరవులు చేసే దురాగతాలు తెలిసి కూడ మౌనంగా ఉండే వాడు. పాండవులను లక్క ఇంటి నుండి రక్షిస్తాడు. మాయా ద్యూతానికి అంగీకరించడు. కాని, ధృతరాష్ట్రాదులు వినకపోవడంతో వెళ్లి పాండవులను తీసుకువస్తాడు. ద్రౌపదిని సభకు తీసుకొని రావడాన్ని తిరస్కరిస్తాడు. యుద్ధ సమయంలో తీర్థయాత్రలకు వెళ్తాడు. తపస్సు చేసియమధర్మరాజులో లీనమౌతాడు.

☞ **పాండురాజు :** అంబాలికా వ్యాసులు కొడుకు, పాండవుల తండ్రి, కుంతి, మాద్రీల భర్త. వేటకు వెళ్ళి మృగాల రూపంలో ఉన్న కిందముడనే మునిని, అతని పత్నిని చంపుతాడు. ముని మరణిస్తూ 'నీ భార్యను తాకితే చనిపోతావని శాపమిస్తాడు. ఇతడు అరణ్యంలోనే తపస్సు చేసుకుంటూ ఉంటాడు. సంతానాన్ని పొందమని కుంతిని ఆజ్ఞాపిస్తాడు. ఆమె పాండవులలో ధర్మరాజు, భీముడు, అర్జునులకు జన్మనిస్తుంది. మాద్రికి కూడా అశ&ఇవనీ దేవతలవల్ల నకుల సహదేవులు పుడతారు. ఒకసారి మాద్రిని తాకడం వల్ల పాండురాజు మరణిస్తాడు.

☞ **సుయోధనుడు :** దుర్యోధనుడి అసలు పేరు. గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు. కలి అంశతో పుడతాడు. భీముడిని తిప్పలు పెడతాడు. కర్ణుడికి అంగరాజ్యాన్నిస్తాడు. పాండవులను లక్క ఇంటిలో చంపాలని ప్రయత్నిస్తాడు. రాజసూయానికి వెళ్ళి మయసభలో భంగపడతాడు. మాయా ద్యూతంతో ధర్మరాజు నోడించి పాండవులను అరణ్యానికి పంపిస్తాడు. కురుక్షేత్ర యుద్ధంలో భీముని చేతిలో మరణిస్తాడు. ఇతడు దురంహంకారి, దురభిమాని, ఈర్ష్యాసూయలకు నిలయుడు.

☞ **తాండవం :** ఒక ఉద్ధత నృత్య రీతి. పురుషులు చేస్తారు. పాద తాడనం తీవ్రంగా ఒండటం దీని లక్షణాలలో ఒకటి. కృష్ణుడు కాళీయుడి పడగల మీదా, శివుడు ప్రళయ కాలంలోనూ చేసిన నృత్యాన్ని ఈ పేరుతోనే పిలుస్తారు. ఆనంద తాండవ .... ఇత్యాది భేదాలు కూడా ఉన్నాయి.

☞ **బోడితలకు, మోకాలికి ముడిపెట్టడం :** సంబంధం లేని విషయాల మధ్య సమన్వయం కుదర్చాలని ప్రయత్నించడం.

☞ **చిటికెల పందిళ్ళు :** అరచేతిలో స్వర్గం చూపించడం. ఆచరణకు దూరంగా ఉంటూ మాటల్లో గొప్పగా ఉండటం. పందిళ్ళు వేయాలంటే గుంజలు, తాళ్ళు, మొదలైనవి కావాలి. అలా కాకుండా చిటికెలో పందిరి వేస్తామని కొందరు గొప్పలు చెబుతుంటారు. వాళ్ళను బట్టి ఏర్పడిందే ఈ జాతీయం.

☞ **గోధూళివేళ :** సాయం సమయం, ఆవులు పొలాల్లో గడ్డిమేసి ఇంటికి తిరిగి వచ్చే సమయం. ఆ సమయం గోవుల గిట్టల నుండి ధూళి ఎగిసి శోభావహంగా ఉంటుంది.

☞ **తీర్థప్రజ :** జాతరకు, ఉత్సవాలకు ఒక చోట గుమికూడిన ప్రజా సముదాయం.

☞ **గౌతమబుద్ధుడు, తథాగతుడు, గౌతమ దేవుడు :** క్రీ.పూ. 573 – 493 బౌద్ధ ధర్మ ప్రతిపాదకుడు. మాయా, శుద్ధోధనుని కుమారుడు, శాక్యముని, సిద్ధార్థుడు అనే ప్రసిద్ధ నామాంతరాలున్నాయి. యశోధరను వివాహమాడాడు. రాహులుడనే కుమారుడు కలిగినాడు. 'దుఃఖమయమయిన సాంసారిక జీవితం మీద విరక్తి చెంది సన్యాసం స్వీకరించాడు. సాంప్రదాయక బోధనలలో శరీర శోషణ విధానాలతో తృప్తి చెందక స్వయంగా సంపూర్ణ జ్ఞానం పొంది బుద్ధత్వమందాడు. దుఃఖం, అనిత్య, అనాత్మ భావాలను బుద్ధుని ప్రవచన సారాంశాలుగా పరిగణిస్తున్నారు. ప్రాపంచిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వటం, కార్యకారణాత్మకంగా సమస్యలను పరిశీలించడం, దేవుని ప్రస్తావించకపోవడం బుద్ధుని విశేషం, అతని బోధనల ద్వారా బౌద్ధ ధర్మము అభివృద్ధి చెందింది.

# ప్రక్రియలు - లక్షణాలు - వివరణలు

## 1. ఇతిహాసం

☞ ఇతిహాసానికి వ్యుత్పత్తి – ఇతి + హా + ఆస. ఈ విధంగా జరిగింది అని దీని అర్థం.

**నిర్వచనాలు :**

1. దేవాసురాస్సంయత్తా ఆసన్ – **విద్యారణ్యుడు**
2. ఇతిహాసం పురావృత్తం – **అమరసింహుడు**
3. శాస్త్రరూప కావ్యచ్ఛాయాన్వయి ఇతిహాసమ్ – **ఆనందవర్ధనుడు**
4. పురాణమితి వృత్తమాఖ్యాయి కోదాహరణం ధర్మ శాస్త్రమర్థ శాస్త్రంచ ఇతిహాసమ్ – **కౌటిల్యుడు**

**తెలుగులో నిర్వచనాలు :**

1. పూర్వచరిత్ర నిబంధనా ప్రాయమైననూ ఉజ్జ్వల ఉపదేశాత్మకమైన కథ ఇతిహాసమ్ – **జి.వి. సుబ్రహ్మణ్యం**
2. ధర్మార్థకామ మోక్షముల ఉపదేశముతో కూడి కథాయుక్తమైన పూర్వవృత్తం ఇతిహాసమ్ – **దివాకర్ల వేంకటావధాని**
3. ఒక కాలమున ఒక రాజవంశమునకు ఒక జాతికి సంబంధించిన చారిత్రిక అంశం గలది ఇతిహాసమ్ – **పింగళి లక్ష్మీకాంతం.**

**ఇతిహాసమ్ :**

1. తొల్లిటికథలే ఇతిహాసాలు
2. ఇతిహాసాలు గ్రంథస్థం కాకముందు ఆశురూపంలో ఉండేవి.
3. ఇతిహాసాలలో కథాకథనానికి ప్రాధాన్యం అధికం.
4. రామాయణ భారత గ్రంథాలు ఇతిహాసాలుగా ఉండేవి.

☞ సంస్కృతంలో తొలి ఇతిహాసం – **రామాయణం.**

☞ తెలుగులో తొలి ఇతిహాసం – **భారతం.**

☞ సంస్కృత భారతం – **శాస్త్రేతిహాసం.**

☞ తెలుగు భారతం – **కావ్యేతి హాసం**

☞ ఇతిహాసంలో పరిక్రియ, పురాకల్పము అనే భేదాలున్నాయి.

☞ పరిక్రియ – ఒకే కథానాయకుడు ఉంటాడు. **ఉదా :** రామాయణంలో రాముడు

☞ పురాకల్పము – బహు నాయకులుంటారు. **ఉదా :** భారతం

☞ ఇతిహాసంలో పురాణ లక్షణాలు, జానపద లక్షణాలు, దేవతలు, అద్భుత శక్తులు పాత్రలుగా కనిపిస్తాయి.

☞ ఇతిహాసాన్ని ఆంగ్లంలో ఎపిక్ అంటారు.

**రామాయణ విశేషాలు :**

☞ రామాయణం సూర్య వంశరాజుల చరిత్ర.

☞ రామాయణాన్ని సంస్కృతంలో వాల్మీకి రాశాడు.

☞ వాల్మీకి రామాయణంలో శ్లోకాల సంఖ్య – **24,000**

- ☞ రామాయణంలో కాండలు – బాల, అయోధ్య, అరణ్య, కిష్కింద, సుందర యుద్ధ, ఉత్తర కాండలు.
- ☞ భారతంలో రామాయణ కథ ఏ పర్వంలో ఉంది – **అరణ్యపర్వం.**
- ☞ తమిళంలో రామాయణాన్ని వ్రాసినవాడు – **కంబన్**
- ☞ సంస్కృతంలో ఆది కావ్యంగా పేరొందిన గ్రంథం – **రామాయణం**
- ☞ ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి చెందిన రామాయణం – **తులసీదాసుని రామచరిత్ర మానస్.**
- ☞ సంస్కృతంలో ఆది కావ్యం – **రామాయణం.**
- ☞ తొలి తెలుగు రామాయణం – **రంగనాథ రామాయణం.**
- ☞ తొలి తెలుగు ద్విపద రామాయణం – **రంగనాథ రామాయణం.** ***(PGT - 2012)***
- ☞ రంగనాథ రామాయణం కర్త – **గోన బుద్ధారెడ్డి.**
- ☞ తొలి తెలుగు చంపూ రామాయణం – **భాస్కర రామాయణం.**
- ☞ తొలి తెలుగు సంక్షిప్త రామాయణం – **మొల్ల రామాయణం.**
- ☞ తొలి తెలుగు సంగ్రహ రామాయణం – **మొల్ల రామాయణం.**
- ☞ అచ్చ తెనుగు రామాయణం – **కూచిమంచి తిమ్మకవి.**
- ☞ జ్ఞానపీఠ్ అవార్డు పొందిన రామాయణం – **శ్రీమద్రామాయణ కల్పవృక్షం.**
- ☞ శ్రీమద్రామాయణ కల్పవృక్షమ్ రచయిత – **విశ్వనాథ సత్యనారాయణ.**
- ☞ ఉత్తర రామాయణం – **కంకంటి పాపరాజు.**
- ☞ చంపూ భారతం, చంపూ రామాయణం రాసింది – **అల్లం రాజు రంగసాయి.**

**భారత విశేషాలు :**

- ☞ సంస్కృతంలో భారతం రాసింది – **వ్యాసుడు**
- ☞ వ్యాసుడు భారతానికి పెట్టిన పేరు – **జయం**
- ☞ మహాభారతంలోని విభాగాలు – **పర్వాలు**
- ☞ మహాభారతంలోని పర్వాల సంఖ్య – **18**
- ☞ వ్యాస భారతంలో అంతఃపర్వాలతో కలిపి పర్వాలు – **100**
- ☞ సంస్కృత భారతం వ్యాసుడు చెబుతుండగా వినాయకుడు ఘంటం ఆపకుండా రాశాడు.
- ☞ మహాభారత కథను వైశంపాయనుడు జనమేజయునకు వినిపించాడు.
- ☞ వ్యాసుడు భారతం రచించినపుడు శ్లోకములు – **8,800.**
- ☞ వైశంపాయనుడు జనమేజయునికి చెప్పినప్పుడు భారతంలోని శ్లోకములు – **24,000.**
- ☞ సూతుడు శౌనకాదిమునులకు చెప్పిన భారత శ్లోకములు – **1,25,000**
- ☞ పంచమవేదంగా కీర్తించబడినది – **మహాభారతం**
- ☞ భారతం వింటే బహుయాగంబుల ఫలంబు పరమార్థమగున్ అని భావించినవాడు – **రాజరాజ నరేంద్రుడు**
- ☞ విమల సద్గుణ శోభితులైన పాండవోత్తముల చరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెమ్మెయిన్ అని రాజరాజు ఎవరితో అన్నాడు – **నన్నయతో**
- ☞ నన్నయ భారతావతారికలో తన వివరాలు తెలిపే పద్యం ప్రథమ పురుషలో రాశాడు.
- ☞ నన్నయ భారతావతారికలో భారతవైశిష్ట్యాన్ని తెలిపే ధర్మతత్త్వజ్ఞులు పద్యాన్ని ఈ చంధస్సులో రాశాడు – **సీసం.**
- ☞ నన్నయ భారత కృత్యారంభ శ్లోకం – **శ్రీవాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు.**

- నన్నయ భారతానికి శ్రోత రాజరాజ – **నరేంద్రుడు.**
- నన్నయ కవితాలక్షణాలు చెప్పుకున్న అవతారికా పద్యం – **సారమతిం కవీంద్రులు ప్రసన్న కథాకవితార్థయుక్తి.**
- ప్రసన్న కథాకవితార్థయుక్తి కావ్యానికి అంతఃస్వరూపం.
- అక్షర రమ్యతకు ప్రధానమైనది – **శబ్ద సౌష్ఠవము.**
- నన్నయ భారతాన్ని కథా కథన శైలిలో రాశాడు.
- తెలుగులో భారతానికి పరిశిష్ట గ్రంథం– **హరివంశం.**
- హరివంశానికి మూలం – **సంస్కృత హరివంశ పురాణం.**
- హరివంశ పురాణ సహితమైన భారతంలో శ్లోకాలు – **లక్ష.**
- తిక్కన 15 పర్వాల భారతాన్ని వ్రాయుటకు ముందు చేసిన యాగం – **సోమయాగం**
- భగవద్గీత భారతంలో భీష్మపర్వంలో ఉంది.
- కీచకవధ గల పర్వం – **విరాటపర్వం.**
- ఉత్తరగోగ్రహణం గల పర్వం – **విరాటపర్వం.**

**మహాభారతం ఇతర భాషల్లో :**

- మహాభారతం దక్షిణాది భాషల్లో మొదట తమిళంలోనికి అనువదింపబడింది.
- తమిళంలో వ్యాస భారతాన్ని అనువదించినవాడు – **పెరిందేవనార్ 7వ శతాబ్దం**
- కన్నడంలో పంపకవి విక్రమార్జున విజయం అనే పేరు అనువదించాడు.
- కన్నడంలో రన్న కవి అనువదించిన భారతం పేరు **గదాయుద్ధం.**
- గదా యుద్ధానికి మరోపేరు – **సాహస భీమ విజయం.**

## ప్రశ్నాపత్రం

**1. సంస్కృతంలో ఆది కావ్యం......**
1. భారతం 2. భాగవతం
3. రామాయణం 4. ఋగ్వేదం

**2. సూర్యవంశరాజుల చరిత్రగల గ్రంథం ......**
1. భారతం 2. భాగవతం
3. మనుచరిత్ర 4. రామాయణం

**3. 'దేవాసురాస్సంయత్తా ఆసన్' అని ఇతిహాసాన్ని నిర్వచించినది.**
1. విద్యారణ్యుడు 2. అమరసింహుడు
3. ఆనందవర్ధనుడు 4. కౌటిల్యుడు

**4. తెలుగులో తొలి ఇతిహాసం ........**
1. రామాయణం 2. భారతం
3. అగ్ని పురాణం 4. నిరుక్తం

**5. గోన బుద్ధభూపతి రంగనాథ రామాయణాన్ని ఇతని పేర రచించారు. (TET - 2012)**
1. విఠల ధరణీపతి 2. గోన గన్న భూపతి
3. గోన కాచ భూపతి 4. గోన కాట భూపతి

**6. పరిక్రియలో ఎంతమంది నాయకులు ఉంటారు.**
1. ఇద్దరు 2. ముగ్గురు 3. ఎందరైనా 4. ఒక్కరే

**7. గ్రంథ గ్రంథులన్నట్లు చెప్పబడు గ్రంథం.**
1. రామాయణం 2. భాగవతం
3. వ్యాసభారతం 4. గదాయుద్ధం

**8. జ్ఞానపీఠ అవార్డు పొందిన రామాయణం .........**
1. రంగనాథ రామాయణం 2. రామాయణ కల్పవృక్షం
3. మొల్లరామాయణం 4. భాస్కర రామాయణం

**9. 'ఆతత సకల పురాతన భక్త గీతార్థ సమితియే మాతృకకాగ' పాల్కురికి సోమనాథుడు చేసిన రచన (SA - 2012)**
1. బసవ పురాణం 2. వృషాధిప శతకం
3. పండితారాధ్య చరిత్ర 4. చెన్నమల్లు సీసాలు.

**జవాబులు**

1. 3 2. 4 3. 1 4. 2 5. 1 6. 4 7. 3 8. 2 9. 1

# 2. పురాణం

☞ భారతీయ ధార్మిక సాంఘిక రాజకీయ దార్శనిక జీవనానికి విజ్ఞాన కోశాలు – **పురాణాలు.**

☞ హైందవ సంస్కృతీ కల్పతరువుకు పురాణాలు – **పత్రపుష్పాలు.**

☞ ప్రాచీన కథ అనే అర్థంలో పురాణ శబ్దం ఏ వేదంలో కనిపిస్తుంది – **అథర్వణ వేదం.**

☞ ప్రాచీన కథలను వర్ణించే గ్రంథాలుగా పురాణాలు ఎందులో పేర్కొనబడ్డాయి – **శతపథ బ్రాహ్మణం, ఉపనిషత్తు.**

☞ ధర్మార్థకామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను మిత్రునివలే తెలియజేయునవి – **పురాణాలు.**

**నిర్వచనాలు :**

1. "పురాభవమితి పురాణమ్" ప్రాచీన కాలంలో పుట్టినవి – **శబ్ద కల్పద్రుమం.**
2. "పురాపూర్వస్మిన్ భూతమితి పురాణమ్" ప్రాచీన విషయాలను తమ యందు పొందుపరుచుకొనునవి – **అమరకోశం.**
3. "పురాణీయతే ఇతి పురాణమ్" – **నిరుక్తం, వాచస్పత్యం.**
4. పురాపినవమ్ పురాణమ్ – **భవిష్యపురాణమ్.**
5. పురానవమ్ భవతి పురాణమ్ – **నిరుక్తం (యాస్కుడు)**
6. 'పురాణమ్ పంచలక్షణమ్' అన్నది – **అమరసింహుడు.**
7. పురా అనక్తి ఇతి పురాణమ్ – **బ్రహ్మాండ పురాణమ్.**

☞ **పురాణ పంచలక్షణాలు :** **(DSC - 2012)**

1. సర్గః – **సృష్టిజ్ఞానం**
2. ప్రతిసర్గః – **ప్రళయము లేదా పునఃసృష్టి అనగా బ్రహ్మాదులచే సృష్టి.**
3. వంశః – **ఋషులు, దేవదానవులు, వంశకర్తల చరిత్ర**
4. మన్వంతరాణి – **విభిన్న మనువుల కాలగణన పాలన (మనువులు 14 మంది ప్రస్తుత మనువు వైవశ్వతుడు.)**
5. వంశాను చరితమ్ – **సూర్య, చంద్ర వంశజుల చరిత్ర.**

☞ ప్రతిసర్గనకు మరోపేరు – **విసర్గము.**

☞ వేదాల హృదయాలు ఆవిష్కరించేవి – **పురాణాలు.**

☞ మహాపురాణమ్ దశలక్షణ సమన్వితమ్ – **భాగవతం.**

**దశ లక్షణాలు :** 1. సర్గః, 2. ప్రతిసర్గ, 3. వంశః, 4. మన్వంతరాణి, 5. వంశానుచరితమ్, 6. వృత్తి, 7. రక్ష, 8. సంస్థా, 9. హేతువు, 10. అపాశ్రయం.

☞ సంస్కృతంలో మొత్తం పురాణాలు – **18.**

☞ ఉపపురాణాలు – 18, ఔపపురాణాలు – 18.

☞ పురాణ సంహితలో మొత్తం శ్లోకాలు – **4 లక్షలు.**

☞ సంస్కృతంలో అతిపెద్ద పురాణం – **స్కాందపురాణం**

☞ అష్టాదశ పురాణాలు రాసినవాడు – **కృష్ణద్వైపాయనుడు.**

☞ కృష్ణద్వైపాయనునికి గల మరొకపేరు – **వేదవ్యాసుడు.**

**అష్టాదశ పురాణాలు :** 1. అగ్ని, 2. కూర్మ, 3. గరుడ, 4. నారద, 5. పద్మ, 6. భవిష్య, 7. బ్రహ్మ, 8. బ్రహ్మవైవర్త, 9. బ్రహ్మాండ, 10. భాగవత, 11. మత్స్య, 12. మార్కండేయ, 13. లింగ, 14. వరాహ, 15. వామన, 16. వాయు, 17. విష్ణు, 18. స్కాంద.

☞ వేదాలు – **అపౌరుషేయాలు.**

☞ పురాణాలు – **ఋషిపోక్తాలు.**

☞ వేదాలు – **ప్రభు సమ్మితాలు.**

☞ పురాణాలు – **మిత్ర సమ్మితాలు.**

☞ కావ్యములు - **కాంతాసమ్మితాలు.**

☞ వైదిక సంప్రదాయానికి భిన్నమైన పురాణాలు - **జైన పురాణాలు.**

☞ తీర్థంకరుల జన్మ విశేషాలు మహిమలు తెలిపేవి - **జైన పురాణాలు.**

☞ జైన పురాణాలకుండవలసిన పంచ కళ్యాణాలు - సురలోకావతరణోత్సవం, జన్మాభిషేకోత్సవం, పరినిష్క్రాంతి మహోత్సవం, కైవల్యబోధోత్సవం, పరినిర్వాణ మహోత్సవం

☞ బౌద్ధంలో పురాణాల వంటివి - **జాతక కథలు.**

**మార్కండేయ పురాణము :**

తెలుగులో ప్రథమాంధ్ర మహాపురాణం - **మార్కండేయ పురాణం. (J.L.-2011)**

రెండవ ప్రతాపరుద్రుని సేనాని నాగయగన్ననికి అంకితమైన పురాణం - **మార్కండేయ పురాణం. (PGT-2012)**

అష్టాదశ పురాణాల్లో 7వది - **మార్కండేయ పురాణం. (L.P.-2012)**

మార్కండేయ పురాణం కర్త - **మారన.**

☞ చారిత్రక అంశాలు బాహుళ్యంగా గల పురాణాలు - **బ్రహ్మాండ, వాయు పురాణాలు.**

☞ విష్ణు అవతార నామాలననుకరించి పెట్టబడిన పేర్లుగల పురాణాలు - **మత్స్య, కూర్మ, వరాహ, వామన.**

☞ ప్రబంధ ఫక్కిలో ఉక్తి వైచిత్రితో రచింపబడిన నృసింహ పురాణ కర్త - **ఎర్రన**

☞ విష్ణుపురాణం అనువదించినవాడు - **వెన్నెలకంటి సూరన.**

☞ ఆంధ్రభవిష్య పురాణ కర్త - **మల్లాది సూర్యనారాయణ శాస్త్రి.**

☞ శివపురాణాన్ని ఆంధ్రీకరించినది - **ముదిగొండ నాగ వీరయ్య.**

☞ బ్రహ్మాండ పురాణం అనువదించినవారు - **జనమంచి శేషాద్రిశర్మ.**

☞ వామన పురాణం అనువదించినవారు - **ఎలకూచి బాలసరస్వతి.**

☞ తెలుగులో దేవీభాగతం అనువదించినవారు - **తిరుపతి వేంకటకవులు, దాసు శ్రీరాములు, బేతవోలు రామబ్రహ్మం.**

☞ శాంతిపురాణం అనే జైన పురాణాన్ని కన్నడంలో రచించిన కవి - **పొన్నకవి.**

☞ అజితపురాణం అనే జైన పురాణాన్ని కన్నడంలో రాసినవాడు - **రన్నకవి.**

☞ కన్నడలో ఆదిపురాణాన్ని వ్రాసినవాడు - **పంపకవి.**

☞ పద్మపురాణాన్ని ఆంధ్రీకరించినది - **మడికి సింగన.**

☞ సంస్కృత భాగవతంలో ఎన్ని శ్లోకాలున్నాయి - **18,000**

☞ ఆంధ్ర భాగవత కర్త - **పోతన**

☞ భాగవతంలోని స్కంధాలు - **12.**

☞ ప్రబంధ యుగంలో వెలసిన పురాణం - **మత్స్య పురాణం.**

☞ వరాహపురాణం అనువదించిన జంటకవులు - **నందిమల్లయ, ఘంటసింగన.**

☞ ఆంధ్రపురాణం రచయిత - **మధునాపంతుల సత్యనారాయణ.**

☞ గర్గ భాగవతం అనువదించినది - **చివుకుల అప్పయ్య.**

☞ భాగవత పురాణం అనువదించిన ఆధునిక కవి ఎవరు ? - **శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి.**

☞ బసవపురాణ రచయిత - **పాల్కురికి సోమన**

☞ సూతపురాణాన్ని వ్రాసింది - **త్రిపురనేని రామస్వామి చౌదరి.**

☞ 18 పురాణాలకు వచనానువాదం వ్రాసి ఆంధ్ర వ్యాసునిగా పేరు గాంచినది - **యేలూరుపాటి అనంతరామయ్య**

## ప్రశ్నాపత్రం

**1. సంస్కృతం నుండి తెలుగులోనికి అనువదించబడిన మొదటి పురాణం ?**

1. మార్కండేయ పురాణం 2. బసవ పురాణం
3. వరాహ పురాణం 4. మత్స్య పురాణం

**2. పురాణం పంచలక్షణాలు ఏవి ?**

1. సర్గ, ప్రతిసర్గ, వంశం, మాన్వంతరం, వంశానుచరితం
2. సర్గ, వృత్తి, రక్ష, సంస్థలు, వంశము
3. మన్వంతరాణి, వృత్తి, వంశః, అపాశ్రయం, ఉపాశ్రయం
4. హేతువు, రక్ష, వంశః, సర్గః, ప్రతిసర్గ

**3. తీర్థకరుల జన్మవిశేషాలు మహిమలు తెలిపేవి ?**

1. జైనపురాణాలు 2. బౌద్ధపురాణాలు
3. జాతకకథలు 4. వాయుపురాణం

**4. గరుడ పురాణాన్ని అనువదించినవాడు.**

1. పింగళి లక్ష్మీకాంతం 2. పింగళి సూరన
4. ఘంట సింగన 4. శ్రీనాథుడు

**5. ప్రబంధ రీతిగల పురాణం.**

1. మార్కండేయ పురాణం 2. స్కాంధ పురాణం
3. నృసింహ పురాణం 4. భాగవతం

**6. ధర్మార్థకామ మోక్షాలను ఏమంటారు.**

1. పురుషార్థాలు 2. అరిషద్వార్గాలు
3. దుర్గుణాలు 4. పురుష సంబందార్థాలు

**7. తొలి తెలుగు దేశిపురాణం ....**

1. విష్ణు పురాణం 2. గరుడ పురాణం
3. బసవ పురాణం 4. లింగ పురాణం.

**8. పురాణంలో కథలన్నీ ప్రతీకాత్మకాలే అన్నది ......**

1. జిడ్డు కృష్ణమూర్తి
2. ఇరివెంటి కృష్ణమూర్తి
3. పింగళి లక్ష్మీకాంతం
4. కందుకూరి వీరేశలింగం

**9. అష్టాదశ పురాణాలలో జైమినికి మార్కండేయుడు చెప్పినది.**

1. వాయు పురాణం 2. విష్ణు పురాణం
3. గరుడ పురాణం 4. మార్కండేయ పురాణం.

**10. బ్రహ్మాండ పురాణాన్ని అనువదించినది.**

1. జనమంచి శేషాద్రి శర్మ
2. మల్లాది సుబ్రహ్మణ్యం శాస్త్రి
3. కట్టమంచి రామలింగారెడ్డి
4. బేతవోలు రామబ్రహ్మం

**11. పురాణ సాహిత్యంపై పరిశోధన చేసినవారు.**

1. కట్టమంచి రామలింగా రెడ్డి
2. వేటూరి ప్రభాకర శాస్త్రి
3. మల్లంపల్లి సోమశేఖర శర్మ
4. జి.వి.సుబ్రహ్మణ్యం

**12. శివపురాణం ఆంధ్రీకరించినవాడు.**

1. ముదిగొండ నాగవీరయ్య 2. మల్లాది సూర్యనారాయణ
3. తిరుపతి వేంకటకవులు
4. సర్వదేవుడు

**జవాబులు**

1. 1 2. 1 3. 1 4. 2 5. 3 6. 1 7. 3 8. 2 9. 4 10. 1
11. 4 12. 1

# 3. ప్రబంధం

- ప్రకృష్టమైన బంధం కలిగిన రచన – **ప్రబంధం.**
- సంస్కృతంలో ప్రబంధ శబ్దం – **కావ్యసామాన్యవాచి**
- కావ్యాన్ని ముక్తకం, ప్రబంధం అని వర్గీకరించినవాడు – **రాజశేఖరుడు.**
- రాజశేఖరుని అలంకార శాస్త్ర గ్రంథమైన కావ్యమీమాంస ప్రకారం ప్రబంధం – **నిబద్ధ కావ్యం.**
- నన్నెచోడుడు తన కుమారసంభవాన్ని ఏమని పేర్కొన్నాడు – **ప్రబంధం.**
- తిక్కన తన 15 భారత పర్వాలను ఏమని పేర్కొన్నాడు – **ప్రబంధ మండలి.**
- ప్రబంధ కవులకు మార్గదర్శి – **ఎఱ్ఱన.**
- ప్రబంధ పరమేశ్వరుడు బిరుదుగల వాడు – **ఎఱ్ఱన.**
- ఎఱ్ఱనకు ప్రబంధ పరమేశ్వరుడు అన్న బిరుదు వచ్చుటకు కారణమైన రచన – **భారతారణ్య పర్వశేషం.**
- ఎఱ్ఱనకు ప్రబంధ పరమేశ్వరుడు అన్న బిరుదు సార్థకమైనది అని చెప్పుటకు చెప్పుకోదగ్గ కావ్యం – **నృసింహ పురాణం.**
- రాయలకాలాన్ని ఏమని పిలుస్తారు – **ప్రబంధయుగం.**
- తొలి తెలుగు సమగ్ర ప్రబంధ – **మనుచరిత్ర.**
- కట్టమంచి రామలింగారెడ్డి గారిచే పొగడబడిన ప్రబంధం – **కళాపూర్ణోదయం.**
- శ్రీనాథుని శైవ ప్రబంధం – **హరవిలాసం**
- ప్రబంధయుగం – **క్రీ॥శ॥ 16వ శతాబ్దం.**

**ప్రబంధ లక్షణాలు :**

- పురాణ ఇతిహాసాల నుండి కథను గ్రహించాలి.
- ఒకే నాయకుడు ఉండాలి.
- వస్త్వైక్యం ఉండాలి.
- అష్టాదశ వర్ణనలు కలిగి ఉండాలి.
- ఆలంకారికమైన శైలి ఉండాలి.
- సజీవ పాత్ర చిత్రణ ఉండాలి.
- స్వతంత్ర రచనలా భాసిల్లాలి.
- శృంగార రసం ప్రధానమై ఉండాలి.

- ☞ దండి చెప్పిన అష్టాదశ వర్ణనలతో తెలుగులో కావ్యం చెప్పిన వాడు – **నన్నెచోడుడు**
- ☞ అష్టదిగ్గజాలు ఎవరి ఆస్థానకవులు – **శ్రీకృష్ణదేవరాయలు.**
- ☞ అష్టదిగ్గజకవులు – **అల్లసాని పెద్దన – మనుచరిత్ర, నందితిమ్మన – పారిజాతాపహరణం, మాదయగారి మల్లన – రాజశేఖర చరిత్ర, అయ్యలరాజు రామభద్రుడు – రామాభ్యుదయం, తెనాలి రామకృష్ణుడు – పాండురంగా మహాత్మ్యం, రామరాజభూషణుడు – వసుచరిత్ర, పింగళి సూరన – కళాపూర్ణోదయం, చేమకూర వేంకటకవి – విజయవిలాసం.**

**అష్టాదశ వర్ణనలు :**

| | |
|---|---|
| 1. ఉద్యానవనం | 2. జలక్రీడ |
| 3. సూర్యోదయం | 4. చంద్రోదయం |
| 5. నగరం | 6. మంత్రం |
| 7. దౌత్యం | 8. యుద్ధము |
| 9. సముద్రము | 10. మధుపానం |
| 11. ఋతువులు | 12. పర్వతం |
| 13. విరహం | 14. ప్రయాణం |
| 15. కుమారోదయం | 16. నాయకాభ్యుదయం |
| 17. రతి | 18. వివాహం. |

- ☞ శ్రీకృష్ణదేవరాయలు రచించిన ప్రబంధం – **ఆముక్తమాల్యద.**
- ☞ ఆముక్తమాల్యదకు గల మరొక పేరు – **విష్ణుచిత్తీయం.**
- ☞ ఆముక్తమాల్యదలో రాయలు స్థాపించదలచుకొన్న మతం – **విశిష్టాద్వైతం.**
- ☞ ఆముక్తమాల్యద కృతిపతి – **తిరుపతి వేంకటేశ్వరుడు.**
- ☞ ఆశ్వాసాంత గద్యాలు లేని ప్రబంధం – **ఆముక్తమాల్యద.**
- ☞ ఆముక్తమాల్యద అంటే – **ధరించి విడిచిన పూలమాలను యిచ్చునది.**
- ☞ ఆముక్తమాల్యదలోని ఆశ్వాసాలు – **7.**
- ☞ ఆముక్తమాల్యదలోని పద్య, గద్యాల సంఖ్య – **878.**
- ☞ తెలుగు పంచకావ్యాలలో ఒక కావ్యంగా గుర్తింపబడిన శ్రీకృష్ణదేవరాయల కావ్యం – **ఆముక్తమాల్యద.**
- ☞ ఆముక్తమాల్యదలో నాయికానాయకులు – **గోదాదేవి, శ్రీరంగనాథుడు.**
- ☞ ఆముక్తమాల్యదకు మూలం – **దివ్యసూరిచరిత్ర.**
- ☞ గోదాదేవికి గల మరొక పేరు – **చూడికుడుత్తనాచ్చియార్.**
- ☞ ఆముక్తమాల్యద అనేది ఏ తమిళ పదానికి సంస్కృతీకరణ – **చూడికొడుత్తాళ్.**
- ☞ ఆముక్తమాల్యదలో ప్రధానరసం – **శృంగారం.**
- ☞ ఆముక్తమాల్యద ఎవరి కోరికపై శ్రీకృష్ణదేవరాయలు రచించారు – **శ్రీకాకుళ ఆంధ్ర మహా విష్ణువు.**
- ☞ ఆముక్తమాల్యదలోని ఉపాఖ్యానాలు – **ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానము, యామునాచార్య చరిత్ర, మాలదాసరి కథ, యామునాచార్యోపదేశము.**
- ☞ ఋతువర్ణనను మనోహరంగా సహజసిద్ధంగా వర్ణించిన రాజు – **శ్రీకృష్ణదేవరాయలు**
- ☞ కుపంటిలో తామర, గుమ్మడికాయంత ముత్తెము, ఇంటిలోనే దురుముల్లు, జక్కులబోనంబులు అను జాతీయములు గల ప్రబంధము – **ఆముక్తమాల్యద.**
- ☞ మారన మార్కండేయ పురాణం నుండి కథను తీసుకొని రాయబడిన కావ్యం – **మనుచరిత్ర.**
- ☞ గండపెండేరం తొడిగి ఆంధ్ర కవితాపితామహుడని శ్రీకృష్ణదేవరాయలచే కొనియాడబడినవాడు – **అల్లసాని పెద్దన.**
- ☞ మనుచరిత్రకు గల మరొక పేరు – **స్వారోచిషమనుసంభవం.**
- ☞ మనుచరిత్రను అంకితం పొందినవారు – **శ్రీకృష్ణదేవరాయలు.**
- ☞ శ్రీకృష్ణదేవరాయలు అంకితం తీసుకున్న ప్రథమకావ్యం – **మనుచరిత్ర.**
- ☞ మనుచరిత్రలో ఎన్ని ఆశ్వాసాలున్నాయి – **6**
- ☞ మనుచరిత్రలో ఎన్ని పద్యగద్యాలున్నాయి – **668.**
- ☞ మనుచరిత్రలో ప్రధానరసం – **ధర్మవీరం.**
- ☞ మనుచరిత్రలో లోపించిన ప్రధాన లక్షణం – **ఏకనాయకాశ్రమం.**
- ☞ తెలుగు పంచకావ్యాలలో పెద్దన కృతి – **మనుచరిత్ర.**
- ☞ అల్లసాని వాని అల్లిక జిగిబిగి అని ప్రతిపాదించినది – **కాకమాని మూర్తికవి**
- ☞ మనుచరిత్రలో పాత్రలు – **ప్రవరుడు, వరూధిని, ఇందీవరాక్షుడు, స్వరోచి, మనోరమ, కళావతి, బ్రహ్మమిత్రుడు, విభావసి.**
- ☞ ఇందేవరాక్షుని కూతురు పేరు – **మనోరమ.**

☞ స్వారోచిషమనువు ఎవరి కుమారుడు – **స్వరోచి, వనదేవత.**

☞ పారిజాతాపహరణం రచించిన నందితిమ్మన శ్రీకృష్ణదేవరాయల కొలువుకు వచ్చుటకు కారణం – **రాయలభార్య తిరుమలదేవి.**

☞ 5 ఆశ్వాసాల పారిజాతాపహరణంలోని కథ ఎచ్చట నుండి గ్రహింపబడినది – **సంస్కృత హరివంశం.**

☞ పారిజాతాపహరణంలో నాయికా నాయకులు – **శ్రీకృష్ణుడు, సత్యభామ.**

☞ పారిజాతాపహరణం ప్రత్యేకత – **నాటకీయత గల కావ్యం.**

☞ పారిజాతాపహరణం ప్రబంధనం వల్ల తిమ్మన ఏ కవిత్వంలో నేర్పరని తెలుస్తున్నది – **చిత్ర, గర్భ.**

☞ పారిజాతాపహరణం అంకితం తీసుకొన్నది – **శ్రీకృష్ణదేవరాయలు.**

☞ పారిజాతాపహరణం నాటకంలా ఉన్న ప్రబంధం అన్నది – **నాగయ్య.**

☞ పారిజాతాపహరణం నాయికను ఆశ్రయించిన కావ్యం అన్నది – **పింగళి లక్ష్మీకాంతం.**

☞ మాదయగారి మల్లన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఉన్నట్లు తెలియజేయు గ్రంథం – **రాయవాచకం.**

☞ మాదయగారి మల్లన రచించిన రాజశేఖర చరిత్రమును ఎవరికి అంకితమిచ్చెను – **నాదెండ్ల అప్పామాత్యునికి**

☞ రాజశేఖర చరిత్రలో నాయికానాయకులు – **హేమధన్వుని కుమారుడు రాజశేఖరుడు, సింధు రాజకుమార్తె కాంతిమతి**

☞ రాజశేఖర చరిత్రలో రాయబారం నడిపినది – **కాళికాదేవి ఇచ్చిన చిలుక.**

☞ శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యమును రచించినవాడు – **ధూర్జటి.**

☞ శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యము అంకితం పుచ్చుకున్నవాడు – **పరమశివుడు.**

☞ శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యంలో ఎన్ని ఆశ్వాసాలున్నాయి – **4**

☞ శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యానికి మూలం ఏది – **సంస్కృత షడధ్యాయి, స్కాందపురాణము**

☞ ధూర్జటి పలుకలకు ఏల కల్గెనో యతులిత మాధురీమహిమ అన్నది – **శ్రీకృష్ణదేవరాయలు.**

☞ సాలెపురుగు, సర్పం, ఏనుగు కథలు గల కావ్యం – **శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం.**

☞ నత్కీరుని వృత్తాంతం గల కావ్యం – **శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం.**

☞ శివుడు నత్కీరుని ఏ వ్యాధికి గురి కమ్మని శపించాడు – **కుష్ఠువ్యాధి.**

☞ శ్రీకాళహస్వీశ్వర మాహాత్మ్యంలో ప్రధానరసం – **శాంతరసం.**

☞ ఆశ్వాసాంతంలో పంచచామరాలు ప్రయోగం గల కావ్యం – **శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం.**

☞ తెనాలి రామకృష్ణుని రచనలు – **పాండురంగ మాహాత్మ్యం, ఉద్భటారాధ్య చరిత్ర, ఘటికాచల మహాత్మ్యం.**

☞ శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యంలో లోకోక్తులు – **ఓడగట్టిన దూలంబై, హస్తిమశకాంతరము, ఆడబోవుతీర్థమెదురైనరీతి.**

☞ శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యంలోని అన్యదేశాలు – **బాలామాలపుమాటలు, గగ్గులకాడ, మణ్ణాసపెణ్ణాస ఫౌజి.**

☞ రామకృష్ణుడు రామలింగని పేర రచించిన శైవప్రబంధం – **ఉద్భటారాధ్య చరిత్ర.**

☞ పాండురంగ మాహాత్మ్యంలోని ఆశ్వాసాలు– **5.**

☞ పాండురంగ మాహాత్మ్యంలో పద్యగద్యాల సంఖ్య – **1302.**

☞ పాండురంగ మాహాత్మ్యంలో మొత్తం కథలు – **9.**

☞ పాండురంగ మాహాత్మ్యం అంకితం తీసుకున్నది – **విరూరివేదాద్రి మంత్రి.**

☞ పాండురంగ మాహాత్మ్యమునకు మూలం – **స్కంధపురాణం.**

☞ పాండురంగ మాహాత్మ్యంలోని పేరులేని ప్రముఖ పాత్ర – **నిగమ శర్మ అక్క.**

☞ పాండురంగ విభుని పదగుంభనంబు – అని తెనాలిని కీర్తించినవాడు – **కాకమాని మూర్తికవి.**

☞ రామరాజ భూషణుని రచనలు – **వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానం, కావ్యాలంకార సంగ్రహం.**

☞ వసుచరిత్రలో నాయికానాయకులు – **వసురాజు, గిరిక.**

☞ వసుచరిత్రలో ప్రధాన రసం – **శృంగారరసం.**

☞ ఆంధ్రపంచకావ్యాల్లో ఒకటైన భట్టు మూర్తి రచన – **వసుచరిత్ర.**

- ☞ వసుచరిత్రకు మూలం – **భారతంలో ఉపరిచర వసువృత్తాంతం.**
- ☞ వసుచరిత్ర ప్రత్యేకత – **శ్లేష, సంగీత సాహిత్యాల కలయిక.**
- ☞ గిరిక తల్లిదండ్రులు – **శుక్తిమతి, కోలాహలుడు.**
- ☞ గిరిక చెలికత్తె – **మంజువాణి.**
- ☞ వసుచరిత్రను సంస్కృతంలోకి అనువదించినవాడు – **కాళహస్తికవి.**
- ☞ వసుచరిత్రలో ఎన్ని ఆశ్వాసాలున్నాయి – **6.**
- ☞ వసుచరిత్ర ఎవరికి అంకితమీయబడినది – **తిరుమల రాయలు.**
- ☞ కావ్యాలంకార సంగ్రహమునకు ఆదర్శం – **విద్యానాథుని ప్రతాపరుద్రీయం.**
- ☞ పింగళి సూరన కల్పిత రచన – **కళాపూర్ణోదయం.**
- ☞ కళాపూర్ణోదయంలోని ఆశ్వాసాలు – **8**
- ☞ కళాపూర్ణోదయంలోని పద్యగద్యాలు – **1844.**
- ☞ కళాపూర్ణోదయం కృతిభర్త – **నంద్యాల కృష్ణంరాజు.**
- ☞ కళాపూర్ణోదయంలోని నాయిక – **కలభాషిణి.**
- ☞ కళాపూర్ణోదయంలోని నాయకుడు – **మణికంధరుడు.**
- ☞ కట్టమంచి రామలింగారెడ్డి అభిమానించిన కవులు – **భట్టుమూర్తి, పింగళి సూరన.**
- ☞ సరస్వతీ చతుర్ముఖుల కలహంగల కావ్యం – **కళాపూర్ణోదయం.**
- ☞ కళాపూర్ణోదయంలో జాతీయాలు – **కయ్యమునకుంకాల్‌చాచు, ఇల్లలికిన పండువగెను, కొట్టినపిండి, చెవిటికి పట్టినట్టి సంకునుబోలెన్, భావజుడు వెళ్ళిపోయిన పాడుమేడ పదిగి.**
- ☞ రాఘవ పాండవీయం రచయిత – **పింగళి సూరన.**
- ☞ రాఘవ పాండవీయంలోని ఆశ్వాసాలు – **4.**
- ☞ మూడు జన్మల వృత్తాంతాన్ని కార్యకారణ పద్ధతిలో పింగళి సూరన రచించిన ప్రబంధం – **కళాపూర్ణోదయం.**
- ☞ సత్యరంభా, నలకూబరుడు, సుగాత్రీ, శాలీనుడు, కలభాషిణి, మణికంధరుడు, నారదుడు మొ॥ పాత్రలుగల కావ్యం – **కళాపూర్ణోదయం.**
- ☞ ప్రభావతీ ప్రద్యుమ్నుల మధ్య రాయబారం నెరపినది – **శుచిముఖియను చిలుక.**
- ☞ తండ్రికి అంకితమిచ్చిన సూరన కావ్యం – **ప్రభావతీ ప్రద్యుమ్నం (5 ఆశ్వాసాలు)**
- ☞ రాఘవ పాండవీయంలో పద్యగద్యాలు – **599.**
- ☞ రాఘవ పాండవీయంలోని ఇతివృత్తం – **రామాయణ, భారత కథలు.**
- ☞ తెలుగులో ద్వ్యర్థి కావ్యరచన ఏ కావ్యంతో ప్రారంభమైంది ? **రాఘవ పాండవీయం.**
- ☞ రాఘవ పాండవీయం అంకితం పొందినవారు – **ఆకువీటి పెద తిమ్మరాజు**
- ☞ తొలి తెలుగు ద్వ్యర్థి కవి – **పింగళి సూరన.**
- ☞ రామాభ్యుదయం రచయిత– **అయ్యలరాజు రామభద్రుడు.**
- ☞ రామాభ్యుదయం ఎవరికి అంకితం ఇవ్వబడింది – **గొబ్బూరిన రసరాజుకు**
- ☞ రామాభ్యుదయంలో ఆశ్వాసాలు – **8**
- ☞ రామాభ్యుదయంలో పద్యగద్యాలు – **1850**
- ☞ కృష్ణరాయ విజయము అనే పద్య కావ్య రచయిత – **కుమార ధూర్జటి.**
- ☞ సిద్దేశ్వర చరిత్ర ద్విపదలు రాసినవాడు – **కాసె సర్వప్ప.**
- ☞ 'సుగ్రీవ విజయం' అనే యక్షగానం రచించినవాడు – **కందుకూరి రుద్రకవి.**
- ☞ సుగ్రీవ విజయం ఎవరికి అంకితం చేయబడింది – **కందుకూరిలో గల జనార్ధనస్వామి.**
- ☞ రాజశేఖర చరిత్రను రచించినవాడు – **మాదయగారి మల్లన.**

- ☞ రాజశేఖర చరిత్రలో ఆశ్వాసాలు – **3.**
- ☞ రాజశేఖర చరిత్రలో పద్యగద్యాలు – **516.**
- ☞ అచ్చతెనుగు కావ్య ప్రక్రియకు ఆద్యుడు – **పొన్నెకంటి తెలగన.**
- ☞ కవికర్ణ రసాయనము రచించినవాడు – **సంకుసాల నృసింహకవి.**
- ☞ కవికర్ణ రసాయనము ఎవరికి అంకితం ఇవ్వబడింది – **శ్రీరంగేశ్వరునికి.**
- ☞ 6 ఆశ్వాసాల కవికర్ణ రసాయనమునందు నాయికానాయకులు – **మాంధాతృచక్రవర్తి, విమలాంగి.**
- ☞ కవికర్ణ రసాయనములోని పద్యగద్యాల సంఖ్య – **1200.**
- ☞ కవికర్ణ రసాయనమునకు గల మరొక పేరు – **మాంధాంతృ చరిత్రము.**
- ☞ తారక బ్రహ్మరాజీయము, లంకా విజయము అను ప్రబంధాలను రచించినవారు – **పిండిప్రోలు లక్ష్మణ కవి.**
- ☞ హరిశ్చంద్రనలోపాఖ్యానం రచించినవాడు – **రామరాజ భూషణుడు.**
- ☞ తపతీ సంవరణోపాఖ్యానం రచించినవాడు – **అద్దంకి గంగాధరుడు.**
- ☞ తపతీ సంవరణోపాఖ్యానం కృతి భర్త – **గోల్కొండ నవాబు ఇబ్రహీం కుతుబ్‌షా.**
- ☞ సుగ్రీవ విజయం అనే యక్షగానాన్ని రచించినవాడు – **కందుకూరి రుద్రకవి.**
- ☞ నిరంకుశోపాఖ్యానం రచించినవాడు – **కందుకూరి రుద్రకవి.**
- ☞ విప్రనారాయణ చరిత్ర రచించినవాడు – **చదలవాడ మల్లన.**
- ☞ రాయవాచకం రచించినవాడు – **విశ్వనాథనాయకుని స్థానాపతి.**
- ☞ శకుంతలా పరిణయము రచించినవాడు – **రేవణూరి వేంకటాచార్యుడు.**
- ☞ కావ్యాలంకార సంగ్రహము అనే లక్షణ గ్రంథాన్ని రాసినవాడు – **రామరాజ భూషణుడు.**
- ☞ 3 ఆశ్వాసాల ఘటికాచల మాహాత్మ్యంలో పద్యగద్యాల సంఖ్య – **475.**
- ☞ మొట్టమొదటి అచ్చ తెనుగు కావ్యం – **యయాతి చరిత్ర.**
- ☞ యయాతి చరిత్రను రచించినవాడు – **పొన్నగంటి తెలగన.**
- ☞ యయాతి చరిత్ర కృతి భర్త – **అమీర్‌ఖాన్.**
- ☞ హరిశ్చంద్రనలోపాఖ్యానము ఏ విధమైన కావ్యం – **ద్వ్యర్థి కావ్యం.**
- ☞ పరమయోగి విలాసము రచించినవాడు – **సిద్ధిరాజు తిమ్మరాజు.**
- ☞ వైజయంతీ విలాసము రచయిత – **సారంగు తమ్మయ్య.**
- ☞ మొల్ల తన రామాయణాన్ని ఎవరికంకితమిచ్చింది – **శ్రీరామునికి**
- ☞ మొల్లకు కవిత్వాన్ని నేర్పిన గురువు – **శ్రీకంఠమల్లేశుడు.**
- ☞ మొల్ల ప్రతాపరుద్రుని ఆస్థాన కవయిత్రి అని చెప్పినవాడు – **కొసె సర్వప్ప**
- ☞ సంస్కృతమున గల లీలాశుకుని శ్రీకృష్ణకర్ణామృతాన్ని తెలుగులోనికి అనువదించినది – **వెలగపూడి వెంగయామాత్యుడు**
- ☞ అరవీటి వంశము వారి విక్రమ వైభవమును వర్ణించిన కావ్యం – **రామరాజీయము**
- ☞ కుమార ధూర్జటి అను నామాంతరము గలవాడు – **వేంకటార్యుడు**
- ☞ వేంకటార్యుడు కృష్ణరాయ విజయాన్ని ఎవరికి అంకితమిచ్చాడు – **శ్రీరామునికి**
- ☞ కృష్ణరాయ విజయంలో కృష్ణదేవరాయల విజయాలను రచించినవాడు – **వేంకటార్యుడు**
- ☞ హరిభట్టు వరాహపురాణంలోని విష్ణుధర్మోత్తర ఖండాన్ని ఎన్ని ఆశ్వాసాలుగా అనువదించాడు – **5**
- ☞ మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్రలో వర్ణించబడిన చక్రవర్తులు – **నలుగురు.**

**వచన ప్రబంధాలు :**

- ☞ తెలుగులో తొలి వచన కావ్యమైన సింహగిరి నరహరి వచనములను రచించినది – **కృష్ణమాచార్యుడు**
- ☞ 12వ శతాబ్దానికి చెందిన కృష్ణమాచార్యునికి రచనలో ఆదర్శమైనవాడు – **విశిష్టాద్వైత మత స్థాపకుడైన రామానుజాచార్యులు**

- ☞ శ్రీవేంకటేశ్వర వచనము అను వైరాగ్య వచన మాలికలను రచించినది – **తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు**
- ☞ వైష్ణవ మత గద్యరచనకు మార్గదర్శి రామానుజాచార్యుడు కాగా శైవ వచన రచనకు ఆదర్శమైనవాడు – **బసవేశ్వరుడు**
- ☞ ఆంధ్రవచన వాఙ్మయమును ఆదరించిన వారు – **మధుర, మైసూరు పాలకులు.**
- ☞ తెలుగులో తొలి చారిత్రిక వచన ప్రబంధం ప్రతాపచరితాన్ని రచించినది – **ఏకామ్రనాథుడు**
- ☞ మధుర విశ్వనాథనాయకుని స్థానాపతి రచించిన రాయవాచకంలోని విషయం – **కర్ణాటక రాజు దినచర్య**
- ☞ కాసె సర్వప్ప రచించిన సిద్దేశ్వర చరిత్రలో వచనంతో పాటు కనిపించే ప్రక్రియ – **ద్విపద**
- ☞ మాఘమాహాత్మ్యం, శ్రీరంగ మహాత్మ్యములను రచించిన మధుర నాయకరాజు – **విజయరంగ చొక్కనాథుడు**
- ☞ ధేను మహాత్మ్యాన్ని వచన రూపంలో రచించిన కామేశ్వర కవి ఎవరి ఆస్థానంలోని వాడు – **ముద్దళగిరి.**
- ☞ నంజరాజు వ్రాసిన వచనం – **హాలాస్యమాహాత్మ్యం, కాళీమహిమాదర్పణం**
- ☞ సారంగధర చరిత్ర, జైమిని భారతాన్ని వచన కావ్యంగా వ్రాసి సముఖం వేంకటకృష్ణప్ప ఎవరికి అంకితమిచ్చెను – **విజయరంగ చొక్కనాథుడు**
- ☞ తొలి తెలుగు వచన పురాణం – **తుపాకుల అనంత భూపతి వ్రాసిన విష్ణుపురాణం.**
- ☞ ఆంధ్రవచన వాఙ్మయమనే పరిశోధన గ్రంథ రచయిత – **ఎం. కులశేఖరరావు.**
- ☞ తొలి తెలుగు వచన రామాయణం వ్రాసింది – **శ్యామారాయకవి.**
- ☞ తొలి తెలుగు వచన భారతాన్ని రచించినది – **కుళువె వీరరాజు**

## అచ్చతెలుగు ప్రబంధాలు :

- ☞ అచ్చ తెలుగు ప్రబంధాన్ని తొలిసారిగా వ్రాసినవాడు – **పొన్నెగంటి తెలగన**
- ☞ తెలగన కృతి యయాతి చరిత్రను ఎవరికి అంకితమిచ్చాడు – **అమీర్‌ఖాన్‌కు**
- ☞ చిలువ పడగరా తేని కత, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకళ్యాణాలను రచించినది – **మరింగంటి సింగరాచార్యులు**
- ☞ నీలా సుందరీ పరిణయమనే అచ్చతెలుగు కావ్యాన్ని రచించినది – **కూచిమంచి తిమ్మన**
- ☞ శుద్ధాంధ్ర రామాయణ రచయిత – **ఆడిదం బాలభాస్కర కవి.**
- ☞ శుద్ధాంధ్ర భారత సంగ్రహం, రామాయణ సంగ్రహం, నిరోష్ఠ్య, నిర్వచన నైషధం, రసికజన మనోరంజనమను కావ్యాలను రచించినది – **కందుకూరి వీరేశలింగం.**
- ☞ సత్య విజయమను అచ్చతెలుగు కావ్యరచయిత – **అయ్యనకోట పార్థసారథి శెట్టి.**

## చిత్ర ప్రబంధాలు :

- ☞ పింగళి సూరన రచించిన రాఘవ పాండవీయం ప్రత్యేకత – **ద్వ్యర్థికావ్యం.**
- ☞ సూరనకు పూర్వం రాఘవ పాండవీయమను అలభ్య ద్వ్యర్థికావ్యాన్ని రచించినది – **వేములవాడ భీమకవి.**
- ☞ భట్టుమూర్తి వ్రాసిన ద్వ్యర్థి ప్రబంధం – **హరిశ్చంద్ర నలోపాఖ్యానం**
- ☞ చిత్రకవి సింగరాచార్యులు వ్రాసిన రెండర్థాల కావ్యం – **రాఘవ వాసుదేవీయం**
- ☞ రఘునాథ నాయకుని ఆస్థాన కవి కృష్ణాధ్వరి రచించిన కావ్యం – **నైషధ పారిజాతం**
- ☞ రావణ దమ్మీయమను కావ్యాన్ని రచించినది – **పిండిప్రోలు లక్ష్మణ కవి**
- ☞ ఎలకూచి బాలసరస్వతి వ్రాసిన త్ర్యర్థి కావ్యం – **రాఘవయాదవ పాండవీయం**
- ☞ రాఘవ యాదవ పాండవీయం అనే కావ్యాన్ని రచించిన మరొకకవి – **వీరరాఘవుడు**
- ☞ నలయాదవ రాఘవ పాండవీయమను నాలుగర్థాలనిచ్చు కావ్యాన్ని రచించినది – **గుసుగుటూరి వేంకటకృష్ణ కవి**

## ప్రశ్నాపత్రం

**1. మనుచరిత్రను అంకితం తీసుకున్నది ...**
1. శ్రీకృష్ణదేవరాయలు 2. తిరుపతి వేంకటేశ్వరుడు
3. శటగోపయలు 4. అల్లసాని పెద్దన.

**2. తిరుమల దేవి అరణపుకవి .....**
1. పెద్దన 2. రామరాజ భూషణుడు
3. తెనాలి 4. నంది తిమ్మన

**3. పారిజాతాపహరణంలో ఆశ్వాసాలు .......**
1. 3 2. 5 3. 4 4. 6

**4. విష్ణుచిత్తుని ద్రవిడనామం .........**
1. పెరియాళ్వారు 2. ఆండాళ్
3. చూడికొడుత్తార్ 4. గదాధరుడు

**5. రాధామాధవీయం కర్త ..........**
1. కందుకూరి రుద్రకవి 2. సారంగ తమ్మయ్య
3. భట్టుమూర్తి 4. చింతలపూడి ఎల్లనార్యుడు

**6. రంగరాయ చరిత్ర కర్త ........**
1. మద్దుపళని 2. రంగాజమ్మ
3. దిట్టకవి నారాయణ కవి 4. సంకుసాల నృసింహం

**7. శ్రీకాళహస్తి మహాత్మ్యంలో ప్రధాన రసం ........**
1. శృంగారం 2. భక్తి
3. శాంతం 4. రౌద్రం

**8. రాఘవ పాండవీయం ఏ విధమైన కావ్యం ..........**
1. ద్వ్యర్థి 2. త్ర్యర్థి 3. ద్విపద 4. శృంగార

**9. గిరిక, వసురాజు నాయికానాయకులుగా గల ప్రబంధం ....**
1. మనుచరిత్ర 2. వసుచరిత్ర
3. ప్రభావతీ ప్రద్యుమ్నం 4. గిరికా సంవాదం

**10. ప్రభావతీ ప్రద్యుమ్నంలో శుచిముఖి ఎవరు ?**
1. నెమలి 2. ఆడుహంస
3. చెలి 4. నర్తకి

**11. పారిజాతాపహరణం కృతి భర్త ..........**
1. తిమ్మన 2. శ్రీకృష్ణదేవరాయలు
3. పరమశివుడు 4. తిరుమలదేవి

**12. యయాతి చరిత్ర కృతికర్త ?**
1. అమీర్‌ఖాన్
2. పొన్నగంటి తెలగన
3. కనుపర్తి అబ్బయామాత్యుడు
4. అద్దంకి గంగాధరుడు

**13. విజయ విలాసం రచించినవాడు ........**
1. చేమకూర వేంకట కవి 2. తాపీ ధర్మారావు
3. మాదయగారి మల్లన 4. పింగళి సూరన

**14. నత్కీరుని కథగల కావ్యం .........**
1. పారిజాతాపహరణం 2. మనుచరిత్ర
3. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం 4. విజయవిలాసం

**15. రామాభ్యుదయం కృతిభర్త .......**
1. గొబ్బూరి నరసరాజు 2. శ్రీకృష్ణదేవరాయలు
3. అయ్యలరాజు రామభద్రుడు 4. శ్రీరామచంద్రుడు

### జవాబులు

1\. 1 2. 4 3. 2 4. 1 5. 4 6. 3 7. 3 8. 3 9. 2 10. 2
11\. 2 12. 2 13. 1 14. 3 15. 1

# 4. శతకం

**శతకం - కొన్నివిశేషాలు :**

ఆంధ్ర వాఙ్మయంలో శతకానికి విశిష్ట స్థానమున్నది. వంగూరు సుబ్బారావు తెలుగులో 500 శతకాలున్నట్లు తెల్పారు. పూర్వం కవులు కావ్యరచనకు ముందు భగవదనుగ్రహం కోసం శతకాలు వ్రాసేవారు.

సంస్కృతమున శతకం, ద్విశతి, త్రిశతి, పంచశతి, సప్తశతి సహస్రం వరకూ పద్యాలున్న గ్రంథాలున్నాయి. శంకరాచార్యుని శివానందలహరిలో శతక లక్షణాలున్నాయి. హాలుని గాథా సప్తశతి ఏడు శతకముల సమాహారం అనవచ్చు.

నన్నయ మహాభారత ఆదిపర్వంలో ఉదంకుడు నాగరాజును స్తుతించు సందర్భంలో 'మాకు ప్రసన్నుడయ్యెడిన్' అను మకుటంతో నాలుగు పద్యాలున్నాయి.

నన్నెచోడుని కుమారసంభవంలో 'దారిద్ర్యవిద్రావణా' అను మకుటంతో కొన్ని పద్యాలున్నాయి.

శైవాచార్యుడైన మల్లికార్జున పండితారాధ్యుడు 'అజా! రుద్రా! శివా!' అనే మకుటంతో నాలుగొందల ఎనభైతొమ్మిది పద్యాలు వ్రాసి శివతత్వ సారమని పేరుపెట్టాడు. ఈయన శ్రీగిరి మల్లికార్జున శతకం వ్రాసాడని అంటారు. కానీ అలభ్యము.

ప్రస్తుతం లభిస్తున్న శతకాలలో పాల్కురికి సోమనాథుని వృషాధిపశతకమే సర్వలక్షణ లక్షితమైన తొలి శతకం.

దివాకర్ల వేంకటావధాని శతకములను నీతి, భక్తి, వ్యాజస్తుతి, వేదాంత శతకములని నాలుగు విధాలుగా విభజించారు.

**శతక లక్షణాలు :**

1. సంఖ్యానియమం
2. మకుటనియమం
3. ఛందోనియమం
4. రసనియమం
5. ఆత్మాశ్రయ కవితాధర్మం
6. ముక్తకలక్షణం
7. వస్తువులో ఐక్యత ఉండదు
8. అష్టాదశవర్ణనలు ఉండవు.

☞ శతకం అనే పదానికి మూల ధాతువు - **శత్.**

☞ అనిబద్ధ కావ్యామునకుదాహరణ - **శతకం**

☞ శతకంలో ఎన్ని పద్యాలుంటాయి ? - **100, 108, 116.**

☞ శతక ప్రక్రియ సంస్కృతం నుండి తెలుగులోనికి వచ్చిందని సిద్ధాంతీకరించినది. - **కె.గోపాల కృష్ణారావు.**

☞ సంస్కృత ప్రాకృత శతకములలోని లక్షణాలే తెలుగు శతకాలలో కూడా రూపుదిద్దుకున్నాయి అన్నది - **కె.గోపాల కృష్ణారావు.**

☞ శతకాలు దేనికి ప్రాధాన్యం ఇస్తాయి - **భావానికి.**

☞ భక్తి శతకాల్లో ఎన్ని పద్యాలుంటాయి - **108**

☞ గాథాసప్తశతిలో పద్యాలు ఎన్ని - **700.**

☞ మూకపంచశతిలో పద్యాలెన్ని - **500**

☞ సుభాషిత త్రిశతిలో పద్యాలు - **300**

☞ తెలుగుదేశంలో శతకం ఎప్పుడు జన్మించింది - **12వ శతాబ్దంలో**

☞ తెలుగుశతక ప్రక్రియకు ఆద్యుడు - **మల్లికార్జున పండితారాధ్యుడు.**

☞ వృషాధిప శతకంతో శతక వాఙ్మయానికి శ్రీకారం చుట్టినవాడు - **పాల్కురికి సోమనాథుడు.**

☞ మల్లికార్జున పండితుడు ఎన్ని కందపద్యాలతో శివతత్త్వసారం రచించాడు. - **489**

☞ తెలుగులో సంఖ్యానియమంతో మకుట నియమాలతో వెలసిన మొదటి శతకం - **వృషాధిప శతకం**

☞ నన్నయ భారతంలో శతకప్రక్రియకు మూలకందంగా చెప్పబడు పద్యాల మకుటం - **మాకు ప్రసన్నుడయ్యెడున్.**

☞ దారిద్ర్యవిద్రావణ మకుటంతో గల పద్యాలు గల గ్రంథం - **కుమార సంభవము.**

☞ శతక కవిత్రయం - **పండితారధ్యుడు, పాల్కురికి సోమన, యథావాక్కుల అన్నమయ్య.**

**భక్తి శతకాలు - రచయితలు :**

☞ శివతత్త్వసారము రచయిత - **మల్లికార్జున పండితుడు**

☞ వృషాధిప శతకం - **పాల్కురికి సోమనాథుడు.**

☞ సర్వేశ్వర శతకం - **యథావాక్కుల అన్నమయ్య**

☞ శ్రీకాళహస్తీశ్వర శతకం - **ధూర్జటి**

☞ కుక్కుటేశ్వర శతకం భర్గ శతకం - **కూచిమంచి తిమ్మకవి.**

☞ భక్త మందార శతకం - **కూచిమంచి జగ్గకవి.**

☞ విశ్వనాథ శతకం - **అమలాపురం సన్యాసకవి.**

☞ నారాయణ శతకం - **పోతన.**

☞ పార్థసారథి శతకం - **తాడేపల్లి పానకాలరాయుడు.**

☞ రఘునాథ శతకం - **పుష్పగిరి తిమ్మన.**

☞ వరాహనారసింహ శతకం - **మాండపాక పార్వతీశ్వర శాస్త్రి**

☞ సరస్వతీ శతకం - **వెండిగంటం గురునాథ కవి.**

☞ శాంకరీ శతకం - **తిరుపతి వేంకటకవులు.**

☞ ముకుంద శతకం - **ధూపాటి తిరుమలాచార్యులు**

☞ రాజరాజేశ్వరీ శతకం - **గుండా ముక్తలింగ కవి.**

☞ కరిచర్మాంబర శతకం - **దివ్వెల చిన్నారావు.**

☞ మహిషాసురమర్ధిని శతకం - **దిట్టకవి రామచంద్రకవి**

☞ దేవకీనందన శతకం - **వెన్నెలకంటి జన్నమంత్రి**


☞ ఉమాచెన్న మల్లేశ్వర శతకం - **నడిమింటి సర్వమంగళేశ్వర శాస్త్రి.**

☞ దాశరథీ శతకం - **కంచెర్ల గోపన్న.**

☞ హంసలదీవి వేణుగోపాల శతకం, మానసబోధ శతకం, భక్త కల్పద్రుమ శతకము - **కాసుల పురుషోత్తమ కవి.**

☞ సూర్యనారాయణ శతకం - **ఆదిభట్ల నారాయణ దాసు.**




**తిరుపతి వేంకటకవులు**

**వ్యాజస్తుతి శతకాలు :**

- సింహాద్రి నారసింహశతకం – **గోకుల పాటి కూర్మనాథకవి**
- ఆంధ్రనాయక శతకం – **కాసుల పురుషోత్తమకవి**
- భద్రగిరి శతకం – **భిల్లా పేరయ్య.**
- రామలింగేశ, సుబ్రహ్మణ్య, నృసింహశతకాలు – **ముట్టుపల్లి.**

**నీతిశతకాలు :**

- సుమతీశతకం – **బద్దెన**
- వేంకటేశ్వర శతకం – **తాళ్ళపాక పెదతిరుమాలాచార్యుడు**
- భాస్కర శతకం – **మారద వెంకయ్య**
- మిత్రార్థ శతంక – **దువ్వూరి రామిరెడ్డి**
- కుమార శతకం, కుమారీ శతకం – **పక్కి అప్పల నరసయ్య**
- కుమారీ శతకం – **సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి.**
- శరభాంకలింగ శతకం – **శరభాంకుడు**
- కుప్పుస్వామి శతకం – **త్రిపురనేని రామస్వామి చౌదరి**
- నీలకంఠ శతకం – **అమలాపురం సన్యాస కవి**
- కాళికాంబ సప్తశతి – **పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి.**
- సుభాషిత రత్నావళి – **ఏనుగు లక్ష్మణ కవి**

**వేదాంత శతకాలు :**

- మానసబోధ, చిత్తబోధ శతకాలు – **తాడేపల్లి పాలకాల రాయకవి**
- హంస శతకం – **మీసాల వెంకన్న**
- రామరామ శతకం – **తోట నరసింహం**
- వట్టిమాయా శతకం – **గంగుల నారాయణ రెడ్డి**
- శివముకుంద, సంపంగిమన్న శతకాలు – **పరమానందయతి.**

**హాస్య శతకాలు :**

- చీపురుపుల్ల శతకం – **సామినేని వేంకటాద్రి కవి**
- విసనకర్ర శతకం – **హరిబ్రహ్మేశ్వర కవులు**

**శృంగార శతకాలు :**

- శ్రీవేంకటేశ్వర శతకం – **తాళ్ళపాక అన్నమయ్య**
- శృంగార వృత్తాల పద్య శతకం – **తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు**
- సుందరీమణి శతకం – **గోగులపాటి కూర్మనాథకవి.**
- కీరవాణి శతకం – **గంగాధరకవి.**
- శ్రీరంగేశ శతకం – **ముదుంబై నరసింహాచార్యులు.**

  శృంగార శతకం – **మల్లాది శివరాం**

**అధిక్షేప శతకాలు :**

- కవిచౌడప్ప శతకం – **కవిచౌడప్ప.**
- నార్లవారి మాట శతకం – **నార్ల వేంకటేశ్వరరావు.**
- సిరిసిరిమువ్వ శతకం – **శ్రీరంగం శ్రీనివాసరావు.**
- రామలింగేశ శతకం – **అడిదం సూరకవి.**
- సమదర్శనం – **సి. నారాయణరెడ్డి.**
- పిల్లిశతకం – **బోయి భీమన్న.**
- దాశరథి శతకం – **దాశరథి కృష్ణమాచార్యులు**

**కథాత్మక శతకాలు :**

- హరిహరేశ్వర శతకం – **మాడపాక పార్వతీశ్వర శాస్త్రి.**
- భీమేశ్వర శతకం – **కొక్కొండ వేంకటరత్నం పంతులు.**
- ఆరోగ్యకామేశ్వరీ శతకం – **చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి.**
- మృత్యుంజయ శతకం – **చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి.**
- టెంకాయ చిప్ప శతకం – **వావికొలను సుబ్బారావు.**

**ప్రకీర్ణక శతకాలు :**

- వేమన శతకం – **వేమన పైడిపాల పుల్లారెడ్డి**
- శరభాంకలింగ శతకం – **శరభాంకుడు**
- సర్వలోకేశ్వర శతకం – **శేషాద్రి రమణకవులు.**
- కృష్ణశతకం – **తిక్కన.**
- కృపాంభోనిధి శతకం – **చిలకమర్తి లక్ష్మీనరసింహం.**
- మార్కండేయ శతకం, గోపాల శతకం, – **కందుకూరి వీరేశలింగం.**
- విశ్వనాథ మధ్యాక్కరలు, వరలక్ష్మి త్రిశతి, – **విశ్వనాథ సత్యనారాయణ.**
- లోకమాన్య తిలక్ శతకం, మహాత్మాగాంధీ శతకం – **దోమ వెంకట స్వామి గుప్తా.**
- 'శతకవాఙ్మయ సర్వస్వం' అన్న పరిశోధన గ్రంథకర్త – **వేదం వేంకటకృష్ణశర్మ.**
- శతక కవుల చరిత్ర పరిశోధనా గ్రంథకర్త – **వంగూరి సుబ్బారావు.**
- ఆంధ్ర శతక సాహిత్య వికాసము గ్రంథకర్త – **కె.గోపాల కృష్ణారావు.**
- భర్తృహరి సుభాషిత త్రిశతిని ఆంధ్రీకరించినవారు – **1. ఏనుగు లక్ష్మణకవి, 2. ఎలకూచి బాలసరస్వతి, 3. పుష్పగిరి తిమ్మన**
- ఆంధ్రనామ శతకం రచయిత – **అడిదం సూరకవి.**
- సాంబ నిఘంటువు – **సాంబమూర్తి.**
- వేంకటేశాంధ్రము – **గణపవరపు వేంకటకవి.**
- భారత శతకం – **గిడుగు సీతాపతి**
- నానార్థ శతకం – **దుర్గామల్లికార్జునుడు.**
- 'రేఫఱకారములు – **తాళ్ళపాక పెదతిరుమలాచార్యుడు.**
- ఆంధ్రనలంద శతకం – **నిడదవోలు వేంకటరావు.**
- తెలుగుబాల శతకం – **కరుణశ్రీ**
- భారతాంబిక శతకం – **గరికపాటి మల్లావధాని**
- 'లలిత సుగుణజాల తెలుగుబాల' అన్న మకుటంతో శతకం రాసినవాడు – **కరుణశ్రీ**
- భాస్కర శతకాలలో గల ప్రధానమైన అలంకారం – **దృష్టాంతం.**
- సంబోధన మకుట శతకాలకుదాహరణ – **వేమన, సుమతి, దాశరథి, శ్రీకాళహస్తీశ్వర.**
- ఏకపాద మకుటంగల శతకాలు – **లలిత సుగుణజాల తెలుగుబాల, విశ్వదాభిరామ వినురవేమ మొ॥**
- మహిష, సూర్య, భల్లట శతకాలు ఏభాష నుండి తెలుగులోనికి అనువదింపబడ్డాయి – **సంస్కృతం**
- తమిళంలోనికి అనువదింపబడ్డ తెలుగు శతకం – **వేమన**
- బీహారీ సత్‌సయీని విరివానగా తెలుగులోనికి అనువదించినది – **చల్లా లక్ష్మీనారాయణ శాస్త్రి**
- సంస్కృత ప్రహేళికా శతకాన్ని భావలీలగా అనువదించినది – **మిన్నకంటి రఘునాధ శర్మ.**
- అభినవ వేమన శతకమను పేరడీ రచన చేసినవాడు – **బేతవోలు రామబ్రహ్మం.**

## ప్రశ్నాపత్రం

**1. రఘురామ శతకకర్త ...**

1. ధూపాటి తిరుమలాచార్యులు
2. తాడేపల్లి పానకాల రాయకవి
3. అల్లంరాజు రంగసాయి
4. దిట్టకవి రామచంద్రకవి

**2. కుక్కుటేశ్వర శతకం కర్త .....**

1. కూచిమంచి తిమ్మకవి 2. అమలాపురం సన్యాసకవి
3. ఎలకూచి బాలసరస్వతి 4. వంగూరి సుబ్బారావు

**3. వేమన శతకంలో గల ఛందస్సు అలంకారం ...**

1. ఆటవెలది, ఉత్ప్రేక్ష 2. ఉత్పలమాల, రూపకం
3. తేటగీతి, దీపకం 4. ఆటవెలది, దృష్టాంతం

**4. 'లలిత సుగుణజాల తెలుగుబాల' అన్న మకుటం ఏ మకుటం**

1. ద్విపాద మకుటం 2. సంబోధనా మకుటం
3. అర్థసార మకుటం 4. ఏకపాద మకుటం

**5. అధిక్షేపశతకానికి ఉదా : .....**

1. నారాయణ శతకం 2. వేమన శతకం
3. సుమతీ శతకం 4. గువ్వల చెన్న శతకం

**6. భక్తమందార శతకం రచయిత .......**

1. కూచిమంచి తిమ్మకవి 2. కూచిమంచి జగ్గకవి
3. త్రిపురనేని రామస్వామి. 4. గంగాధర కవి.

**7. సుమతీశతకంలో గల ఛందం ......**

1. ఆటవెలది 2. తేటగీతి
3. కందం 4. పంచచామరం

**8. నారాయణ శతకం రచనాకాలం ...**

1. 14వ శతాబ్దం 2. 15వ శతాబ్దం
3. 17వ శతాబ్దం 4. 12వ శతాబ్దం

**9. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారి శతకం .....**

1. భీమేశ్వర శతకం 2. కృష్ణశతకం
3. కృపాంభోనిధి శతకం 4. మృత్యుంజయ శతకం

**10. శతక కవుల చరిత్ర అనే పరిశోధనా గ్రంథం ఎవరిది ?**

1. వేదం వేంకటశర్మ
2. వంగూరి సుబ్బారావు
3. కొక్కొండ వేంకటరత్నం గారు
4. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

**11. సిరిసిరిమువ్వ శతకం ......**

1. సినారె 2. శ్రీశ్రీ
3. ఆరుద్ర 4. అజంతా

**12. సుమతీ శతక కర్త .........**

1. బద్దెన 2. శరభాంకుడు
3. గోపన్న 4. తాళ్ళపాక అన్నమయ్య

**13. శరభాంక లింగ శతక కర్త......**

1. శరభాంకుడు 2. సుందరయ్య
3. కందుకూరి 4. దాసు శ్రీరాములు

**14. ఆంధ్రనాయక శతక కర్త .....**

1. గోగులపాటి కూర్మనాథకవి
2. కాసుల పురుషోత్తమకవి
3. పుట్టపర్తి నారాయణాచార్యులు
4. నన్నెచోడుడు

**15. శ్రీవేంకటేశ్వర శతకం కర్త .....**

1. తాళ్ళపాక అన్నమయ్య 2. భల్లాపేరయ్య
3. వెన్నెలకంటి జొన్నయ్య 4. వెండిగంటం గురునాథం

**16. భర్తృహరి సుభాషిత త్రిశతిని ఆంధ్రీకరించినవారు ........**

1. ఏనుగు లక్ష్మణకవి
2. మల్లెనాథ సూరి
3. పుష్పగిరి తిమ్మన
4. ఎలకుంచి భాలసరస్వతి

**17. ఆంధ్రనామ శతకం రచయిత .....**

1. దుర్గా మల్లికార్జునుదు
2. నిడదవోలు వేంకటరావు
3. ఆదిభట్ల నారాయణ దాసు
4. అడిదం సూరకవి

**18. రేఫఱకారములు ఎవరివి ?**

1. తాళ్ళపాక తిమ్మక్క
2. తాళ్ళపాక చినతిరుమలాచార్యుడు
3. తాళ్ళపాక పెదతిరుమలాచార్యుడు
4. తాళ్ళపాక అన్నమయ్య

### జవాబులు


| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 4 | 4. 4 | 5. 4 | 6. 2 | 7. 3 | 8. 2 | 9. 4 | 10. 2 |
| 11. 2 | 12. 1 | 13.1 | 14. 2 | 15. 1 | 16. 2 | 17.4 | 18. 3 | | |

# 5. కథ - కథానిక

- సంస్కృతంలో ఇతివృత్తమును బట్టి 'కథా', 'ఆఖ్యాయికా', 'ఖండకథా', 'పరికథా', అని గద్య ప్రబంధ భేదములున్నవని చెప్పినది – **జీవానంత విద్యాసారభట్టాచార్యులు కావ్యాదర్శ వ్యాఖ్యాత.**
- 'కథ'కు ఆఖ్యాయిక' కు భేదం చెప్పినవాడు – దండి.
- కల్పిత వృత్తాంతము కలది కథ అనియు, సత్యవృత్తాంతము కలది ఆఖ్యాయిక అని "శివతత్వరత్నాకర కారుడు' చెప్పాడు. అని చెప్పినది – **సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి.**
- ధర్మకామాదులలో ఒకదానినవలంభించి విచిత్ర ప్రకారములతో అనంతముగా వర్ణింపబడినది 'ఉపకథ' అన్నది – **ధ్వన్యాలోకములో ఆనందవర్ధనుడు**
- ఉచ్ఛ్వాసాది విభాగాలతో మధ్య మధ్య ఇతరుల పద్యములున్న బృహత్కథ వంటి గద్య ప్రబంధాన్ని ఏమంటారు – ఆఖ్యాయిక.
- భయానకం సుఖతరం గర్భేచ కరుణోరసః.
  అద్భుతోన్తే సుక్లుప్తార్థనోదాత్తాసా కథానికా – **అగ్నిపురాణం.**
- కథ, కథానిక అనే పదాలు నేడు – **పర్యాయపదాలు.**
- 'Short story' ని మనవారు ఏమని పిలిచేవారు – **చిన్నకథ.**
- 'Short story' ని చిన్నకథ అనకుండా కథానిక అనే పదాన్ని సూచించినది ఎవరు – **ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి** 1936 ప్రతిభపత్రిక వ్యాసంలో
- కథానిక లక్షణములు మన ప్రాచీన సాహిత్యంలో ఎక్కడ కనిపిస్తాయి. – **విక్రమార్క చరిత్ర, హితోపదేశము, దశకుమార చరిత్ర.**
- విక్రమార్క చరిత్ర, హితోపదేశము, దశకుమార చరిత్రలను దిద్ది తీర్చిన చక్కని కథానికలగునని అభిప్రాయబడిన వారు – **ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి.**
- ఆధునిక కాలంలో కథానిక దాదాపు ఒకే కాలంలో ఏయే దేశాలలో పుట్టింది – **జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, రష్యా.**
- కథానిక రచన మొదట ఏ దేశంలో ప్రారంభమైంది – **అమెరికా**
- ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రథమ గద్య పద్యాత్మకమైన కథారచన – **కేతన వ్రాసిన దశకుమార చరిత్ర.**
- **కథా లక్షణాలు :** కథకు – సంక్షిప్తత, ఏకాంశవ్యగ్రత, నిర్భరత, స్వయం సమగ్రత, సంవాద చాతుర్యం, ప్రతిపాద్య ప్రవణత, ప్రభావాన్విత మొ॥ వాటిని లక్షణాలుగా చెప్పవచ్చు.
- కథకు, నవల లేదా పెద్ద కథ, కథానిక, మినీకథ, గల్పిక, స్కెచ్, పేజీకథ, కాలం కథ, కార్డు కథ మొ॥ భేదాలు కనిపిస్తాయి. రేడియో కథ, సినిమా కథ, క్రైం కథ, అభ్యుదయ కథ, విప్లవ కథ, స్త్రీవాద కథ, దళితవాద కథ మొ॥ విభాగాలు ఏర్పడ్డాయి. చిన్న కథను కథానిక అని, ఒక్క సన్నివేశంలోనే వివరించే రచనను గల్పిక అని వ్యవహరిస్తున్నారు.
- రసవత్తరమైన ఒకే ఘట్టాన్ని జటిలమైన అనుభూతిని హృదయం మీద ముద్రించే సాహిత్యం చిన్నకథ అని శ్రీపాద అభిప్రాయపడ్డాడు.

**ప్రాచీన కథా సాహిత్యం :**

- అనంతామాత్యుడు – భోజరాజీయం.
- జక్కన – విక్రమార్క చరిత్ర.
- వెన్నెలకంటి అన్నయ్య – షోడశకుమార చరిత్ర.
- కొఠివి గోపరాజు – సింహాసన ద్వాత్రింశిక
- పాలవేకరి కదరీపతి – శుకసప్తతి
- దూబగుంట నారాయణ – హంసవింశతి
- తురగా వెంకటరాజు – మర్యాద రామన్నచరిత్ర.
- మదిర సుబ్బన్న దీక్షితులు – కాశీమజిలీ కథలు



**నిర్వచనాలు - పాశ్చాత్యులు :**

- కథంటే కథన రూపంలో చెప్పబడే చిన్న నాటకం – **హెన్రీ థామస్.**
- ఆద్యంతాలు లేనిదే అసలైన కథానిక – **చెకోవ్.**

☞ ఒకే ఒక సంఘటనాన్ని వాస్తవమైనదైనా అభూత కల్పనతో కూడుకొన్నదైనా చిత్రిస్తూ ఒకేసారి కూర్చొని చదువగలిగే ఒక సాహిత్య ప్రక్రియ చిన్నకథ – **ఎడ్గార్ ఎలెన్‌పో.**

☞ రచయిత తనకు నచ్చిన కథాలక్షణాల్ని మాత్రమే యిరికించి చిన్న కథల్ని నిర్వచిస్తున్నాడు. అంతేకాని ఏ విధంగా రాసినా పాఠకుల్ని ఆకర్షిస్తే ఆ విధానం మంచిదని మనం గుర్తించాలి – **సోమర్‌సెట్‌మామ్.**

## మనవారు :

☞ కథకి గొప్పతనం పట్టాలంటే కథ చిత్రించే జీవితం భూమి నుంచి పైకి లేవాలి – **చలం.**

☞ కథను ఏ రూపంలో రాసినా కథ ద్వారా పాఠకులకు ఒక సంస్కారాన్ని ఒక కొత్త దృష్టిని కలిగించడం ముఖ్యం – **గోపీచంద్.**

☞ సహజం అనిపించే అసహజం కథ – **మల్లాది రామకృష్ణశాస్త్రి.**

☞ కథ అనేది మనకి జీవితంతో, జీవితరహస్యంతో జీవిత వైచిత్రితో కొంత కొత్త పరిచయం చెయ్యగలగాలి. కథ చెప్పే విధానమే కథకి అందాన్ని, బలాన్ని ఇస్తుంది – **దేవరకొండ బాలగంగాధర తిలక్.**

☞ కథ అనేది మొదట్లో కుతూహలాన్ని చివర ఆలోచనల్నీ కలిగించాలి మధ్యలో చెప్పేది రక్తికట్టిస్తూ చెప్పుకు పోవాలి – **ఆరుద్ర.**

☞ కథానికను గురించి సమగ్రంగా నిర్దేశించి లక్షణ నిర్దేశం చేసినవాడు – **బ్రాండర్ మాథ్యూస్.**

☞ కథానిక లక్షణాలు – మౌలికత, ఏకత, క్లుప్తత, శైలీరమ్యత, క్రియాశీలత, రూపం, వస్తువు, వీలుంటే కల్పన – **బ్రాండర్ మాథ్యూస్.**

☞ ఎడ్గార్ ఎలెన్‌పో దృష్టిలో కథానిక – **క్లుప్తత, ఏకైక ప్రభావాన్వితి.**

☞ అగ్నిపురాణ కర్త దృష్టిలో కథాస్వరూపం – **క్లుప్తత, అనుదాత్తత, కథాదిలో భయానకరసం, కథాగర్భంలో కరుణరసం, కథాంతంలో అద్భుతరసం.**

☞ తెలుగు సాహిత్యాన్ని నాలుగు యుగాలుగా వర్గీకరించినవారు – **పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి.**

1. 1910 – 1940 – తొలిదశ
2. 1940 – 1952 – మహోన్నత దశ
3. 1952 – 1965 – ఉజ్జ్వలదశ
4. 1965 – 1992 – మిశ్రమదశ.

## కథాసాహిత్య పరిశోధకులు - విమర్శ గ్రంథాలు :

| | | |
|---|---|---|
| 1. పోరంకి దక్షిణామూర్తి | – | కథానిక స్వరూప స్వభావాలు |
| 2. వల్లంపాటి వెంకట సుబ్బయ్య | – | కథాశిల్పం |
| 3. సి.హెచ్. శారద | – | తెలుగు కథానిక – అవతరణ వికాసాలు |
| 4. వేదగిరి రాంబాబు | – | కథనరంగం |
| 5. సి. విజయలక్ష్మి | – | తెలుగులో కథా సాహిత్యం |

## కథానిక - అవశ్యజ్ఞేయాంశాలు :

☞ **తొలి కథానికగా పేరుపొందినవి –**
1. బండారు అచ్చమాంబ రచించిన స్త్రీ విద్య (1902)
2. ఆచంట వేంకట పాంఖ్యాన శర్మ రచించిన లలిత (1906)
3. గురజాడ అప్పారావు వ్రాసిన దిద్దుబాటు (1910)
4. మాడపాటి హనుమంతరావు వ్రాసిన మల్లికాగుచ్ఛం (1911)

☞ కథానికా లక్షణాలు పరిపూర్ణంగా గల తొలిరచనగా ప్రసిద్ధి చెందినది – **దిద్దుబాటు**

☞ దిద్దుబాట కథానికలో పాత్రలు – **కమలిని, గోపాలరావు, రాముడు.**

☞ సాంఖ్యాయన శర్మ లలిత కథానికలో లలిత ఎవరు – **రాజకుమారుల ఇండ్లలో పనిమనిషి**

☞ ఆధునికత, శిల్పం, వస్తుబలం లేకపోవుటచే 'లలిత' తొలి కథానిక కాదని నిరూపించినవాడు – **పురిపండా అప్పలస్వామి.**

☞ తొలి దశలో కథలను ప్రచురించిన పత్రికలు – **ఆంధ్రభారతి, త్రిలింగ, సువర్ణలేఖ.**

☞ చిలకమర్తి లక్ష్మీనరసింహం వ్రాసిన కథా సంపుటి – **రాజస్థాన కథావళి.**

☞ పానుగంటి లక్ష్మీనరసింహారావు వ్రాసిన కథలు – **దొంగ టెలిగ్రాం, విచిత్ర సమావేశం.**

☞ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి కథలలో ముఖ్యపాత్రలు –

**కన్యాకాలేయత్నాద్వరితా – రంగనాయకి**
**కీలెరిగిన వాత – కృష్ణవేణి**
**కొత్తచూపు – అన్నపూర్ణ**
**ఇల్లుపట్టిన వెదవాడపడుచు – బుచ్చమ్మ**

☞ గురజాడ వారి మతము – విమతము కథానికలోని ముఖ్యపాత్ర **– నారాయణ భట్టు**

☞ మెటిల్డా కథలో పులి, ముసలిపులి పేర్లు గల గురజాడ పాత్ర **– మెటిల్డా భర్త**

☞ Stooping to Raise అనే గురజాడ ఆంగ్ల కథానికను సంస్కర హృదయంగా ఆంధ్రీకరించినవాడు **– కొత్తపల్లి సూర్యారావు.**

☞ అంతర్జాతీయ కథల పోటీలో ద్వితీయ స్థానం సంపాదించటంలో తెలుగులోకి అనూదితమైన కథ **– పాలగుమ్మి పద్మరాజు వ్రాసిన గాలివాన.**

☞ ఉత్తరాంధ్ర యాసలో కథానికలు వ్రాసినవారు **– చాగంటి సోమయాజులు, కాశీపట్నం రామారావు, రాచకొండ విశ్వనాథ శాస్త్రి.**

☞ రాయలసీమ యాసలో కథానికలు వ్రాసినవారు **– మధురాంతకం రాజారాం.**

☞ కథకచక్రవర్తి బిరుదాంకితుడు **– చింతా దీక్షితులు.**

**ముఖ్య కథకులు - కథానికలు :**

| | | |
|---|---|---|
| వేదం వేంకటరాయశాస్త్రి | – | భేతాళ పంచవింశతి, కథా సరిత్సాగరం, భోజకాళిదాస కథలు. |
| రావిపాటి గురుమూర్తి | – | విక్రమార్కుని కథలు |
| మదిర సుబ్బన్న దీక్షితులు | – | కాశీమజిలీ కథలు |
| పానుగంటి లక్ష్మీనరసింహం | – | కథావల్లరి, సువర్ణలేఖ కథావళి |
| మల్లాది రామకృష్ణ శాస్త్రి | – | రామునిపున్నమి, సర్వమంగళ, అల్లోనేరెళ్ళు, దుమువులు, చైత్రరథం. |
| శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి | – | గులాబీ అత్తరు, వడ్లగింజలు, కలుపు మొక్కలు, కీలెరిగిన వాత, మార్గదర్శి, ఇరువుర మొక్కచోటికే పోదము, పూలదండ (సంపుటి), ఇలాంటితవ్వాయివస్తే, అరికాళ్ళ క్రింద మంటలు, ఇల్లు పట్టిన వెదవాడపడుచు. |
| వేలూరి శివరామ శాస్త్రి | – | కథాష్టకము, కథాసప్తకము, డిప్రెషన్ చెంబు, ఓబయ్య కథలు |
| చింతా దీక్షితులు | – | ఏకాదశి, గాలిపాటు, గోదారి నవ్వింది, చెంచురాణి దాసరిపాట, పెద్దమేడ |
| విశ్వనాథ సత్యనారాయణ | – | మాక్లీదుర్గంలో కుక్క, ముగ్గురు బిచ్చగాళ్ళు |
| గుడిపాటి వేంకటచలం | – | మాకర్మమిట్లాకాలింది, ఓపువ్వుపూసింది, సినిమాజ్వరం, హంపికన్యలు |
| మధురాంతకం రాజారాం | – | కమ్మ తెమ్మెర, వక్రగతులు, కుంపటిలో కుసుమం, కాటుక కన్నీరు, గ్రూప్ ఫోటో |
| మొక్కపాటి నరసింహశాస్త్రి | – | విన్నవి కన్నవి, ప్రతిబింబాలు, గత్యంతరం, లక్ష్మి, చిత్తరువు, శిల్పద్వయం. |
| మునిమాణిక్యం నరసింహారావు | – | కాంతం కథలు |
| రాచకొండ విశ్వనాథశాస్త్రి | – | ఆరుసారాకథలు, జరీఅంచు, తెల్ల చీర, బాకీకథలు, కలకంఠి, కార్నర్‌సీటు, ఋక్కులు, ఆరుచిత్రాలు |
| పాలగుమ్మి పద్మరాజు | – | గాలివాన, వాసనలేని పూలు, పడవ ప్రయాణం, ఎదురుచూస్తున్న ముహూర్తం. |
| బుచ్చిబాబు | – | అడవి కాచిన వెన్నెల, కలలో కార్చిన కన్నీరు, మేడమెట్లు, నన్ను గురించి కథ వ్రాయవూ. |
| త్రిపురనేని గోపీచంద్ | – | ధర్మవడ్డీ, మమకారం, తండ్రులు – కొడుకులు |
| చాగంటి సోమయాజులు | – | బొందుమల్లెలు, ఎంపు, వాయులీనం, కుక్కుటేశ్వరం, దుమ్ములగొండి, కుంకుడాకు, పరబ్రహ్మం. |

| | | |
|---|---|---|
| కాశీపట్నం రామారావు | – | యజ్ఞం, భయం, రాగమయి, జీవనధార, ఆర్తి చావు, నోరూమ్, శ్వేతరాత్రులు, శాంత |
| అడవి బాపిరాజు | – | తిరుపతి కొండమెట్లు, రాగమాలిక, తరంగిణి, అంజలి, భోగీరలోయ, గుడ్డి పిల్ల, బండరాళ్ళు |
| కొడవటిగంటి కుటుంబరావు | – | లేచిపోయిన మనిషి, సుడిగుండాలు, ఆడజన్మ, గంధర్వలోకయాత్ర, గ్రహాంతర యాత్ర |
| దేవరకొండ బాలగంగాధర తిలక్ | – | తిలక్ కథలు, ఊరిచివరి ఇల్లు, ఫలితకేశం, సుందరీ సుబ్బారావు, ఆశాకిరణం, లిబియా ఎడారిలో, నల్లజర్ల రోడ్డు. |
| పురాణం సుబ్రహ్మణ్య శర్మ | – | నీలి, సంసారం, ఉప్పుబస్తాలు, భోజనం |
| సురవరం ప్రతాపరెడ్డి | – | మొగలాయి కథలు |
| కేతు విశ్వనాథరెడ్డి | – | నమ్ముకున్ననేల, పీర్లచావడి, సింహాసనం, గడ్డి ఇచ్ఛాగ్ని, పులిగీతం, కూలినబురుజు, జప్తు. |
| శ్రీరంగం శ్రీనివాసరావు | – | చరమరాత్రి, అశ్వమేధం |
| శంకరమంచి సత్యం | – | అమరావతి కథలు, కార్తీక దీపాలు |
| మాదవపెద్ది గోఖలే | – | బల్లకట్టు పాపయ్య, మూగజీవాలు |
| కొలకలూరి ఇనాక్ | – | ఊరబావి, తలలేనోడు, అపెండిసైటిస్ |
| ఎండ్లూరి సుధాకర్ | – | అంటరాని వాళ్ళ కథలు |
| నగ్నముని | – | విలోమ కథలు |
| బండి నారాయణ స్వామి | – | సావుకూడు |
| బోయ జంగయ్య | – | ఎచ్చరిక, దున్న |
| కరుణకుమార | – | కయ్య – కాలువ, టార్చిలైటు, బిళ్ళల మొలతాడు, రిక్షావాలా, కొత్త చెప్పులు, సన్నజీవాలు. |
| శిష్ట్లా ఉమామహేశ్వరరావు | – | సిపాయి కథలు |
| కనుపర్తి వరలక్ష్మమ్మ | – | ప్రేమలత, లక్కభరిణి, కనకవల్లి, మూడు తీర్మానాలు, దీర్ఘసుమంగళీభవ |
| భానుమతి రామకృష్ణ | – | అత్తగారి కథలు |
| అబ్బూరి ఛాయాదేవి | – | పరాచిక లేఖ, సుఖాంతం, బోన్ సాయి కథలు |
| ఇల్లిందుల సరస్వతీ దేవి | – | తులసీదళాలు, స్వర్ణకమలాలు, స్నేహబంధం, మనిషి వేట, గంగారాం. |
| ఆచంట శారదాదేవి | – | మరీచిక, పగడాలు, ఒక్కనాటి అతిథి |
| తురగా జానకీరాణి | – | ఎర్రగులాబీలు, మనసులో బొమ్మ, క్షణంలో పెరిగిన గోపాలం |
| నాయని కృష్ణకుమారి | – | కవిగారి భార్య, చిలుక తల్లి పుట్టింది |
| పి. యశోదారెడ్డి | – | మావూరి ముచ్చట్లు |
| మాలతీ చందూరు | – | డాబాయిల్లు, శానమ్మ, మర్రిచెట్టు |
| కుప్పిలి పద్మ | – | మసిగుడ్డ |
| ఓల్గా | – | రాజకీయ కథలు, ప్రయోగాల కథలు |
| తెన్నేటి హేమలత | – | మదరిండియా |
| వాసిరెడ్డి సీతాదేవి | – | అభినవ దుష్యంతుడు |
| పి. సత్యవతి | – | తూకం బ్రతుకు, నవభుజంగాలు, ఇల్లలకగానే |

## ప్రశ్నాపత్రం

**1. శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రి రచించిన 'రాజరాజు' విష భుజంగము, వడ్ల గింజలు వరుసగా ఈ ప్రక్రియకు చెందినవి. (TET - 2012)**

1. నవల, నాటకం, కథ 2. కథ, నవల, నాటకం
3. నాటకం, నవల, కథ 4. నాటకం, కథ, నవల

**2. బానిసల కథ ......**

1. కరుణకుమార 2. కేశవరెడ్డి
3. ఎండ్లూరి సుధాకర్ 4. కుప్పిలి పద్మ

**3. గాలివానను ఇంగ్లీషులో రాసింది .......**

1. టేకుమల్ల కామేశ్వరరావు 2. పాలగుమ్మి పద్మరాజు
3. కాశీపట్నం రామారావు 4. దివ్వెల చిన్నారావు.

**4. అమరావతి కథలు ......**

1. మల్లాది రామకృష్ణ 2. గురజాడ
3. శ్రీశ్రీ 4. సత్యం శంకర మంచి

**5. కాటుక కంటినీరు కుంపటిలో కుసుమం .......**

1. ముళ్ళపూడి 2. రావిశాస్త్రి 3. మధురాంతకం 4. విశ్వనాథ

**6. గురజాడ అప్పారావు కన్యాశుల్కం, దిద్దుబాటు ఈ ప్రక్రియకు చెందిన రచనలు. (TET - 2012)**

1. కావ్యం, నాటకం 2. కథానిక, నవల
3. నవల, నాటకం 4. నాటకం, కథానిక

**7. ఊరుమ్మడి బతుకు, బాకీ బతుకు.....**

1. హేమలత 2. అల్లం రాజయ్య
3. కాలువ మల్లయ్య 4. చక్రవేణు

**8. 'తాతగారు' పాత్ర సృష్టికర్త .......**

1. చాగంటి సోమయాజులు 2. కొడవటిగంటి
3. ముళ్ళపూడి 4. మల్లాది రామకృష్ణశాస్త్రి

**9. పరబ్రహ్మం, కుక్కుటేశ్వరం కథలు ...**

1. చా.సో 2. కా.రా 3. కొకు 4. గో.రా

**10. కాంతం కథలు ఎవరివి .......**

1. కాంచనపల్లి కనకాంబ 2. అడవి బాపిరాజు
3. ముని మాణిక్యం 4. కరుణకుమార

### జవాబులు

1. 3 2. 2 3. 2 4. 4 5. 3 6. 4 7. 3 8. 4 9. 1 10. 3

# 6. గల్పిక

- తెలుగులో గల్పిక ప్రక్రియకు ఆద్యుడు – **కొడవటిగంటి కుటుంబరావు**
- కొడవటిగంటి కుటుంబరావు రాసిన గల్పికలను ప్రచురించిన పత్రిక – **'యువ పత్రిక'.**
- గల్పిక రచనలు చేసిన భావకవి – **అడవి బాపిరాజు.**
- 1940 ప్రాంతంలో తెలుగులో వచ్చిన విశిష్ట సాహిత్య ప్రక్రియ – **గల్పిక**
- **గల్పిక లక్షణాలు :**
  1. గల్పికలో విమర్శ ప్రధానం.
  2. పరిణామంలో కథానిక కంటే చిన్నది.
  3. సంఘటనకు ప్రాధాన్యం అధికం.
  4. వస్తువులో ఏకాంశవ్యగ్రత.
  5. అనుభూతి చిత్రణకంటే అనుభవ ప్రకటనకు భావదృష్టికి ప్రాధాన్యం.
  6. వ్యక్తిని గానీ, వ్యవస్థను గానీ విమర్శించడం గల్పికలో సర్వసాధారణం.

**నిర్వచనాలు :**

- మానవ జీవితంలోని ఒడిదుడుకుల్ని చిత్రించేది కథానిక అయితే ఒక వ్యక్తిని గానీ, ఒక వ్యవస్థను గానీ అవహేళన చేసేది గల్పిక.
- ఒక వ్యక్తి అనుభవంలోని ఒక దశకానీ, ఒక సంస్థ పరిణామక్రమంలోని ఒక విశేషము కానీ గల్పికలో ప్రధాన వస్తువు.

**గల్పిక విశేషాలు :**

- కథానిక సార్వజనీనకమైనది. గల్పిక వైయక్తికమైనది.
- గల్పికకు కుటుంబరావు గారు పెట్టినపేరు – **అల్పిక**
- విమర్శ, హేళన, వ్యంగ్యం అధిక్షేపం గల్పిక ద్వారా సాధించారు.
- హిందీలో గల్పికను **'గల్ప'** అంటారు.
- హిందీలో గల్ప అంటే కథానిక.
- సంస్కృతంలో కల్పిక అంటే కల్పించేదని అర్థం.

**గల్పికలు - రచయితలు :**

1. బూటుకాళ్ళు, గూడువిడిచిన గోరువంక – **అక్కిరాజు రమాపతిరావు**
2. అంజలి, శశికళ – **అడవి బాపిరాజు.**
3. మబ్బుల బట్టలు, జాతకము, ఎవరు మంచివారు – **చింతా దీక్షితులు.**
4. చెంగల్వ, వనమాలి, రంగవల్లి – **మల్లాది రామకృష్ణశాస్త్రి.**
5. పిలక – **మొక్కపాటి నరసింహశాస్త్రి.**
6. బాకీకథలు – **రావిశాస్త్రి.**
7. తేగ, బిస్కత్తులు, స్మశానం – **దివ్వెల చిన్నారావు.**
8. కీర్తి కాముడు, పందికొక్కులు, మాయాపురం, దెయ్యం, అంపకాలు, సర్వరోగ నివారిణి, ఎన్నికల ప్రచారం – **కొడవటిగంటి కుటుంబరావు.**

# 7. స్వీయచరిత్ర (ఆత్మకథ)


- తెలుగులో స్వీయచరిత్రకు ఆద్యుడు – **కందుకూరి వీరేశలింగం.**
- స్వీయచరిత్ర అనేపదం తొలి సారిగా ప్రయోగించింది – **కవి జీవితములు గ్రంథంలో గురజాడ శ్రీరామమూర్తి**
- 'బిల్వేశ్వరీయం' గ్రంథ రచనలో భాగంగా తన ఆత్మకథను రచించినది – **కొక్కొండ వేంకటరత్నం (1893)**
- వివిధ రంగాల్లో ప్రసిద్ధి గాంచిన వారు తమ జీవితానుభవాలు మరికొందరికి ఆదర్శం కాగల వనే భావనతో స్వీయచరిత్ర రచనకు పూనుకుంటారు.
- The writing of one's own history, the story of one's life written by himself అని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ తెలియజేస్తుంది.
- జ్ఞాపకాలు, డైరీలు ఆత్మాశ్రయములైనప్పటికీ స్వీయచరిత్ర కంటే భిన్నమైనవి. స్వరూపాన్ని బట్టి స్వీయచరిత్ర రెండు రకాలు. 1. స్వీయాత్మక రచనలు, 2. స్వీయ చరిత్రలు.
- భారతదేశంలో తొలిసారిగా స్వీయచరిత్ర వ్రాసినది రాజా రాంమోహన్ రాయ్ కాగా, ఆంధ్రప్రదేశంలో వెన్నెలకంటి సుబ్బారావు తొలి స్వీయ చరిత్ర రచన చేసాడు.
- తెలుగులో స్వీయచరిత్ర వ్రాసిన మొదటివారు కందుకూరి వీరేశలింగం.
- రాయసం వేంకటశివుడు, వల్లూరు సత్యనారాయణ, చిలకమర్తి తొలితరం స్వీయచరిత్ర రచయితలు.
- **స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి స్వీయ రచనలు :**
  కొండా వెంకట శివుడు, వల్లూరు సత్యనారాయణ, చిలకమర్తి తొలితరం స్వీయచరిత్ర రచయితలు. కొండా వెంకటప్పయ్యగారి స్వీయచరిత్ర, అయ్యదేవర కాళేశ్వరరావుగారి నా జీవితం – నవ్యాంధ్రం, దర్శి చెంచయ్యగారి నేను – నాదేశం, గొట్టిపాటి బ్రహ్మయ్యగారి నా జీవితనౌక, పెద్దిబొట్ల వీరయ్యగారి స్వీయచరిత్ర.
- ప్రసిద్ధమైన వ్యక్తుల ఆత్మకథలు తెలుగులోనికి విరివిగా అనూదితమౌతున్నాయి.
- మహాత్మాగాంధీ గుజరాతీ భాషలో రచించిన ఆత్మకథ తెలుగులో సత్యశోధన పేరుతో అనువదించబడినది.
- పి.వి.నరసింహారావు ఆంగ్లంలో వ్రాసిన 'ఇన్‌సైడర్ అనే ఆత్మకథ తెలుగులో ఏ పేరుతో ప్రచురించబడినది – **లోపలి మనిషి**

**తెలుగులో పద్యరూపంలో రచించబడ్డ స్వీయచరిత్రలు :**

| | | |
|---|---|---|
| తుమ్మల సీతారామమూర్తి | - | నా కథలు |
| గుఱ్ఱం జాషువా | - | నా కథ |
| తిరుపతి వేంకటకవులు | - | జాతకచర్య |
| సర్వారాయుడు | - | స్వీయ చరిత్ర |
| కొక్కొండ వేంకటరత్నం | - | బిల్వేశ్వరం |


**రాజకీయ నాయకుల స్వీయచరిత్రలలో ప్రముఖమైనవి :**


| | | |
|---|---|---|
| దర్శి చెంచయ్య | - | నేను - నాదేశం |
| అయ్యదేవర కాళేశ్వరరావు | - | నా జీవితం - నవ్యాంధ్రం |
| మాడపాటి హనుమంతరావు | - | తెలంగాణాలో ఆంధ్రోద్యమం |
| డా॥కె.ఎన్. కేసరి | - | నా చిన్ననాటి ముచ్చట్లు |
| టంగుటూరి ప్రకాశం పంతులు | - | నా జీవితయాత్ర |
| రావి నారాయణ | - | వీర తెలంగాణా, నా అనుభవాలు. |




**ప్రసిద్ధమైన కవులు, రచయితలు, ఆత్మకథలు :**

| | | |
|---|---|---|
| వేటూరి ప్రభాకర శాస్త్రి | - | ప్రజ్ఞా ప్రభాకరము |
| ఆదిభట్ల నారాయణదాసు | - | నా యెఱుక |
| తాపీ ధర్మారావు | - | రాలు - రప్పలు |
| ఉప్పల లక్ష్మణరావు | - | బ్రతుకు పుస్తకం |
| విశ్వనాథ సత్యనారాయణ | - | ఆత్మకథ |
| దాశరథి రంగాచార్యులు | - | జీవనయానం |
| బుచ్చిబాబు | - | నా అంతరంగ కథనం |
| శ్రీరంగం శ్రీనివాసరావు | - | అనంతం |
| తిరుమల రామచంద్ర | - | హంపి నుండి హరప్పాదాకా |
| బోయి భీమన్న | - | పాలేరు నుండి పద్మశ్రీ వరకు |
| భానుమతి | - | నాలో నేను |
| దాశరథి కృష్ణమాచార్యులు | - | యాత్రాస్మృతి |
| బసవరాజు రాజ్యలక్ష్మి | - | అప్పారావు - నేను |
| ఆచంట జానకీరాం | - | నా స్మృతిపథం |
| కందుకూరి వీరేశలింగం | - | స్వీయ చరిత్ర (1906) |
| చిలకమర్తి లక్ష్మీనరసింహం | - | స్వీయచరిత్రము |
| గడియారం రామకృష్ణ శర్మ | - | శతపత్రం |
| దాసరి లక్ష్మణ కవి | - | నా జీవితయాత్ర |
| దేవులపల్లి రామానుజరావు | - | యాభై సంవత్సరాల జ్ఞాపకాలు |
| శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి | - | అనుభవాలు - జ్ఞాపకాలు |
| గొర్రెపాటి వెంకటసుబ్బయ్య | - | నా జీవిత నౌక. |
| గిడుగు సీతాపతి | - | సంక్షిప్త స్వీయచరిత్ర |
| సంగెం లక్ష్మీబాయి | - | జైలులో నా అనుభవాలు |
| రావి నారాయణరావు | - | వీర తెలంగాణ నా అనుభవాలు |
| చలం | - | ఆత్మకథ |



## ప్రశ్నాపత్రం

1. **'అప్పారావు - నేను' రాసినవారు**
   1. దేవులపల్లి రామానుజరావు  2. గుఱ్ఱం జాషువా
   3. బసవరాజు రాజ్యలక్ష్మమ్మ  4. దర్శి చెంచయ్య
2. **అనుభవాలు - జ్ఞాపకాలు ఎవరివి ?**
   1. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి.  2. శ్రీశ్రీ
   3. దాశరథి  4. దేవులపల్లి
3. **హంపి నుండి హరప్పాదాకా - స్వీయచరిత్ర ఎవరిది ?**
   1. బుచ్చిబాబు  2. శ్రీశ్రీ
   3 విశ్వనాథ  4. తిరుమల రామచంద్ర

**జవాబులు**

1. 3  2. 1  3. 4

# 8. జీవిత చరిత్ర

☞ జగత్తులో మహాపురుషుల విశిష్టతను అందరికీ తెలియజేయడంకోసం రాసిన కథే - **జీవితచరిత్ర.**

☞ చారిత్రక రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక కళారంగాలలో ప్రముఖపాత్ర నిర్వహించిన వ్యక్తుల జీవితాలు తెలిపేవి - **జీవితచరిత్రలు**

**లక్షణాలు :**

☞ జీవిత చరిత్రలో కల్పనలు ఉండరాదు.

☞ వాస్తవాలను యథాతథంగా రాయాలి.

☞ జీవితంలో జరిగే వాస్తవాలు ఇతరులకు ప్రేరణ కలిగించేలా ఉండాలి.

☞ జీవిత చరిత్ర ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలిగి ఉండాలి.

**నిర్వచనం :**

☞ ఒక మహాపురుషుని జీవిత మహత్త్వాలోకం చేత కలిగిన అబ్బుర పాటు ప్రేరణ కాగా, ఆ మహత్వ విశిష్టతను లోకులకు తెలుపుటకై వ్రాయబడిన కథయే జీవిత చరిత్ర - **పింగళి లక్ష్మీకాంతం.**

☞ జీవితచరిత్ర అనే పదానికి సమానమైన ఆంగ్లపదం - **బయోగ్రఫీ**

☞ తెలుగులో ఎక్కువ జీవిత చరిత్రలను రచించిన వాడు - **గొర్రెపాటి వెంకటసుబ్బయ్య**

☞ బయోగ్రఫీ అనే పదాన్ని మొదట వాడింది - **డ్రైడెన్ (1683.)**

☞ తెలుగు సాహిత్యంలో జీవిత చరిత్రకు ఆద్యుడు - **కందుకూరి**

| | **రచయితలు** | | **జీవిత చరిత్రలు** |
|---|---|---|---|
| 1. | కందుకూరి వీరేశలింగం | - | విక్టోరియా మహారాణి, జీసస్, ఆంధ్రకవుల చరిత్ర |
| 2. | గొర్రెపాటి వెంకటసుబ్బయ్య | - | సరోజిని నాయుడు, వల్లభబాయి పటేల్, టంగుటూరి ప్రకాశం పంతులు, కట్టమంచి రామలింగారెడ్డి, చలం, కాశీనాథుని నాగేశ్వరరావు. |
| 3. | నిడదవోలు వేంకటరావు | - | పరవస్తు చిన్నయసూరి |
| 4. | రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ | - | వేమన |
| 5. | ఉండేల మాలకొండారెడ్డి | - | నేతాజీ జీవిత చరిత్ర |
| 6. | బులుసు వేంకటేశ్వర్లు | - | వివేకానందస్వామి, రామతీర్థస్వామి |
| 7. | గుంటూరు శేషేంద్రశర్మ | - | కవిసేన మానిఫెస్టో |
| 8. | చిలుకూరి వీరభద్రరావు | - | తిక్కన |
| 9. | తోలేటి వేంకటసుబ్బారావు | - | కందుకూరి వీరేశలింగం |
| 10. | ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ | - | తెలుగు కవయిత్రులు |

| | రచయితలు | | జీవిత చరిత్రలు |
|---|---|---|---|
| 11. | వంగూరు సుబ్బారావు | – | ఆంధ్ర వాఙ్మయచరిత్ర, శతకకవుల చరిత్ర |
| 12. | ముదిగంటి జగ్గన్న శాస్త్రి | – | జవహర్‌లాల్ నెహ్రూ చరిత్ర, వినాయక సావార్కర్ జీవిత చరిత్ర |
| 13. | చిరంతనానంద స్వామి | – | వివేకానందుడు, రామకృష్ణ పరమహంస |
| 14. | వేటూరి ప్రభాకర శాస్త్రి | – | శృంగార శ్రీనాథము |
| 15. | కొత్తపల్లి వీరభద్రరావు | – | సి.పి.బ్రౌన్ |
| 16. | దూర్భాక రాజశేఖర శతావధాని | – | రాణా ప్రతాపసింహ చరిత్ర |
| 17. | కరుణశ్రీ | – | బుద్ధుని చరిత్ర పద్యరూపం |
| 18. | ఆంధ్ర శేషగిరిరావు | – | ఆంధ్ర కవయిత్రులు |
| 19. | చాగంటి శేషయ్య | – | ఆంధ్రకవి తరంగణి |
| 20. | గురజాడ శ్రీరామమూర్తి | – | కవి జీవితములు |
| 21. | ఆంధ్రభాషాభివృద్ధి సంఘం | – | రామమోహనరాయలు, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ |
| 22. | విజ్ఞానచంద్రికా గ్రంథ మండలి | – | అశోకుని చరిత్ర, శివాజీ చరిత్ర, చంద్రగుప్తుని చరిత్ర |
| 23. | గుంటూరు లక్ష్మీకాంతం | – | నాయన చరిత్ర, కార్యకంఠ గణపతి మహాముని జీవిత చరిత్రము |
| 24. | తుమ్మల సీతారామమూర్తి చౌదరి | – | ఆత్మకథ (1920 గాంధీజీ జీవిత చరిత్ర ఆధారంగా) |
| 25. | తిరుపతి వేంకటకవులు | – | బుద్ధ చరిత్ర (కావ్యం) |
| 26. | గుఱ్ఱం జాషువా | – | క్రీస్తుచరిత్ర, నేతాజీ, బాపూజీ |

## ప్రశ్నాపత్రం

**1. కీర్తికాముడు గల్పిక రచయిత ......**
1. అడవి బాపిరాజు 2. కొడవగంటి కుటుంబరావు
3. దివ్వెల చిన్నారావు 4. చింతా దీక్షితులు

**2. మబ్బుల బట్టలు ఎవరివి ?**
1. మల్లాది 2. కొడవటిగంటి
3. చింతా దీక్షితులు 4. రావిశాస్త్రి

**3. 'అనంతం' ఎవరి స్వీయ రచన ?**
1. శ్రీశ్రీ 2. కందుకూరి 3. సినారె 4. కట్టమంచి

**4. వేమన జీవిత చరిత్ర**
1. బులుసు వెంకటేశ్వర్లు 2. గొర్రెపాటి వెంకట సుబ్బయ్య
3. గురజాడ శ్రీరామమూర్తి 4. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ

**5. 'తెలుగు కవయిత్రులు' ఎవరి రచన ?**
1. కందుకూరి వీరేశలింగం 2. ఊటూకూరి లక్ష్మీకాంతమ్మ
3. ఆంధ్ర శేషగిరిరావు 4. జయప్రభ

**6. యాత్రాస్మృతి ఎవరి రచన ?**
1. దాశరథి కృష్ణమాచార్యులు 2. టంగుటూరి ప్రకాశం
3. బుచ్చిబాబు 4. వేటూరి ప్రభాకరశాస్త్రి

**7. బయోగ్రఫీ అనే పదాన్ని మొదటివాడినవారు.**
1. పింగళి లక్ష్మీకాంతం 2. డ్రైడెన్
3. వాట్సన్ 4. సి.పి.బ్రౌన్

**8. 'ఆంధ్ర కవి తరంగణి' ఎవరిది ?**
1. ఉండేలమాల కొండారెడ్డి
2. బులుసు వేంకటేశ్వర్లు
3. గుంటూరు శేషేంద్ర శర్మ
4. చాగంటి శేషయ్య

**9. వాస్తవాలను యథాతథంగా రాయాలి ? ఎందులో**
1. గల్పిక 2. కథ
3. స్వీయచరిత్ర 4. జీవితచరిత్ర

**10. నా జీవిత నౌక ఎవరిది ?**
1. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య
2. దర్శి చెంచయ్య
3. తిరుమల రామచంద్ర
4. రావి నారాయణ

### జవాబులు

1. 2 2. 3 3. 1 4. 4 5. 2 6. 1 7. 2 8. 4 9. 4 10. 1

# 9. సంపాదకీయం

☞ గ్రంథ సంపాదకులు, పత్రికాసంపాదకులు, సంపద్యమాన విషయమును గూర్చి, సమకాలీన సామాజిక, రాజకీయ విషయములను గూర్చి పూర్వాపరపరామర్శ సహితంగా పాఠకులకు వివరించుటను సంపాదకీయం అనవచ్చు.

☞ తెలుగులో సంపాదకీయాలు వ్రాసే పద్ధతిని ప్రారంభించినది కొక్కొండ వేంకట రత్నం పంతులుగారు. ఈయన ఆంధ్రభాషా సంజీవని (1871)లో సంపాదకీయ రచనతో పాటు అనేక ఆంగ్ల పదలకు పారిభాషిక తెలగు పదాలను ప్రవేశ పెట్టాడు.

☞ గురజాడ శ్రీరామమూర్తి 'ప్రబంధ కల్పవల్లి' రాయసం వేంకటశివుడు 'జనాభా' కొచ్చెర్ల కోట రామకృష్ణారావు 'సరస్వతి' అయ్యంకి వేంకట రమణయ్య, ముట్నూరి కృష్ణారావులు 'ఆంధ్ర భారతి పత్రిక' శ్రీపాద 'వజ్రాయుధం ప్రబుద్ధాంధ్ర జయంతి రామయ్య పంతులు 'ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక' తల్లావజ్ఝల శివశంకర శాస్త్రి 'సాహితి', సి.వి. రాజమన్నారు 'కళ' విశ్వనాథ సత్యనారాయణ, బాపిరాజుల 'జయంతి', వావిళ్ళవారి 'త్రిలింగ' కాశీనాథుని నాగేశ్వరరావు 'భారతి', పప్పు రామాచార్యుల 'సాధన', ముద్దు కృష్ణ 'జ్వాల', సురవరం 'గోల్కొండ', దేవుల పల్లి 'శోభ' మొ॥ పత్రికలు సాహిత్య వికాసానికి పాటుపడ్డాయి.

**లక్షణాలు :**

1. తక్కువ మాటల్లో పాఠకులను ఆకట్టుకొని ఆలోచింపచేయగలగాలి.
2. విషయం స్పష్టంగా, సూటిగా ఉత్కంఠ కలిగించే ఎత్తుగడగా చెప్పాలి.
3. చెప్పదలచుకొన్న విషయాన్ని ప్రస్తావించిన తర్వాత వివరాల్లోకి వెళ్ళాలి.
4. అనుకూల విషయాలు ప్రస్తావించి, ప్రతికూల విషయాలు విడిచిపెట్టరాదు.
5. వ్యంగ్యం, హాస్యం కూడా ప్రస్తావించవచ్చు.
6. కచ్చితమైన వాస్తవాలు తెలుసుకోవాలి.
7. విషయాన్ని బట్టి శైలి ఉండాలి.

**విశేషాలు - రచనలు :**

☞ గోల్కొండ పత్రికా సంపాదకులు – **సురవరం ప్రతాపరెడ్డి.**

☞ మూడు దశాబ్దాల పేరిట సంపాదకీయ వ్యాసాలు సంకలనం చేసినవారు – **నార్ల వేంకటేశ్వరరావు.**

☞ ఆంధ్రభాషా సంజీవిని ఎవరి సంపాదకత్వంలో వచ్చింది – **కొక్కొండ వేంకటరత్నం పంతులు.**

☞ 'తెలుగు' పత్రికలో సంపాదకీయ వ్యాసాలు రాసినవారు – **కొక్కొండ వేంకటరత్నం పంతులు.**

☞ కొండెగాడు, జనవాణి పత్రికల్లో సంపాదకీయాలు వ్రాసినవారు – **తాపీ ధర్మారావు**

☞ విద్వాన్ విశ్వం వ్రాసిన ప్రసిద్ధ సంపాదకీయం – **రైలు తప్పిన పట్టాలు**

☞ కృష్ణపత్రికలో ముట్నూరి కృష్ణారావు వ్రాసిన సంపాదకీయాల గ్రంథ సంకలనం పేరు – **సమీక్ష**

# 10. వార్తావ్యాఖ్య

☞ ఆధునిక కాలంలో సమాచార విప్లవం ద్వారా పత్రికలు, ప్రచుర ప్రాచుర్యాన్ని పొందాయి. రచయితలు, విశేషజ్ఞులు, సామాజిక శాస్త్రవేత్తలు, మొదలైనవారు సామాజికాభ్యుదయం కోసం ముఖ్యమైన వార్తలను విశ్లేషిస్తూ వార్తా వ్యాఖ్యలు వ్రాస్తారు. ఆకాశవాణిలో, పత్రికల్లో వార్తా వ్యాఖ్యలు చేయబడుతున్నాయి.

**విశేషాలు :**

☞ వార్తావ్యాఖ్యలు ఆయా కాలాలకు సంబంధించినవి.

☞ వార్తావ్యాఖ్యలు విశేషజ్ఞులు, అనుభవజ్ఞులైన విలేఖరులు, సామాజిక శాస్త్రవేత్తలు చేస్తారు.

☞ వార్తాపత్రికలు, రేడియోలు మొ॥ ప్రసార సాధనాల ద్వారా వార్తా వ్యాఖ్యలు చేయబడతాయి.

☞ పత్రికల్లో వార్తకు విశేషముంటే కవులు వెంటనే స్పందిస్తారు. వాటిపై వ్యాఖ్యలు రాస్తారు.

☞ సమకాలీన విషయాలే గాక వివిధ ప్రత్యేకాంశాలు విశ్లేషణాత్మక వ్యాసాలుగా వ్రాయబడుటను వార్తా వ్యాఖ్య అనవచ్చును.

**నిర్వచనం :**

- ప్రపంచంలోనూ, దేశంలోనూ నిత్యం జరుగుతున్న సమకాలీన సంఘటనలపై పత్రికలు వార్తల రూపంలో వ్యాఖ్యలు చేస్తుంటాయి.

**ముఖ్యమైనవి :**

- చేకూరి రామారావు గారు నిర్వహించిన కాలమ్ – **చేరాతలు**
- జి.వి.సుబ్రహ్మణ్యం గారు నిర్వహించిన కాలమ్ – **జి.వి.యస్. కాలమ్.**
- గోవిందుని రామశాస్త్రి – **వినాయకుడి వీణ**
- ఆంధ్రభూమి పత్రికలో వీక్ పాయింట్ సాక్షి పేరుతో వార్తా వ్యాఖ్యలు వ్రాయునది – **వీరాజీ**
- జి.వి. సుబ్రహ్మణ్యం (జివియస్ కాలమ్), విద్వాన్ విశ్వం (మాణిక్యవీణ), గోరా శాస్త్రి (వినాయకుడి వీణ), పురాణం సీత (ఇల్లాలి ముచ్చట్లు), రావూరి సత్యనారాయణ (ఆషామాషీ), వీరాజీ (వీక్ పాయింట్), వాకాటి పాండురంగారావు (మిత్రవాక్యం, దర్పణం), హితశ్రీ (ముత్యాలపందిరి), మన్నవ గిరిధరరావు (అప్రస్తుత ప్రసంగం) మొ॥ వారు పత్రికల్లో శీర్షికలు నిర్వహించుట ద్వారా వార్తా వ్యాఖ్యలు రచించారు.

# 11. లేఖ

- సమాచార విప్లవం ద్వారా ప్రస్తుతం ఏవార్తైనా క్షణాల్లో విశ్వవ్యాప్తమౌతుంది. ఈ సమాచారం వ్యక్తిగతము, సామాజికము అని రెండు రకాలు. వ్యక్తిగత సమాచారమును పరోక్షంలో ఉన్నవారికి లేఖలు, దూరవాణి, చలవాణి, ఈమెయిల్ మొ॥ సాధనముల ద్వారా చేరవేయవచ్చు. సామాజిక సమాచారం వార్తా పత్రికలు, రేడియో, టి.వి. అంతర్జాలం మొ॥ సాధనముల ద్వారా అనేకులకు ఏకకాలంలో అందుతుంది.
- వ్యక్తిగత సమాచారమును పరోక్షంలోని వారికి తెలియజేయుటలో లేఖలు చాలా ముఖ్యమైనవి, ప్రాచీనమైనవి. భాషకు లిపి అమరిన తరువాత ఈ లేఖలను సమాచార సాధనాన్ని ఉపయోగించుట విప్లవ రూపాన్ని సంతరించుకుందని చెప్పవచ్చు. ప్రపంచంలో మొట్టమొదటి లేఖ మెసపటోమియాలో సెమిటిక్ భాషలో వ్రాయబడినదని అంటారు.
- పూర్వం లేఖలను పంపుటకు మనుష్యులనే గాక పావురాలనూ వాడటం కద్దు. సమాచారాన్ని పంపుటను ఇతివృత్తంగా తీసుకొని కాళిదాసు, వేదాంతదేశికులు మొ॥ వారు మేఘసందేశం, హంస సందేశం మొ॥ సందేశ కావ్యాలను రచించారు. శ్రీనాథుని శృంగారనైషధంలో హంస సందేశాన్ని తీసుకు వెళుతుంది.
- లేఖలలో వ్యక్తిగత విషయాలు చర్చించటంతో పాటు సమకాలీన సామాజిక, ఆర్థిక పరిస్థితులు తేటతెల్లం చేయబడతాయి. కొన్ని లేఖలు సాహిత్య సుగంధాలను వెదజల్లుతుంటాయి. మరికొన్ని సామాజిక బాధ్యతలను, కర్తవ్యాలను సూచిస్తూ ఉంటాయి. లేఖా రచయిత, గ్రహీతల స్తోమత, వ్యుత్పత్తిని బట్టి లేఖలలోని విషయం ఆధారపడి ఉంటుంది.
- సాహిత్యపరంగా లేఖల ప్రాధాన్యతను మొదట గుర్తించిన వానిగా సి.పి.బ్రౌను దొరను పేర్కొనవచ్చు. బ్రౌను కొన్ని వేల లేఖలను సేకరించాడు. వాటిలో కొన్నింటిని బంగోరె ప్రచురించాడు. ఆనాటి భాషా స్వరూపాన్ని, సాంఘిక పరిస్థితులను ఈ లేఖలు స్పష్టపరుస్తారు.
- లేఖా సాహిత్య విభాగంలో వివేకానందుని లేఖలు, శరత్‌బాబు లేఖలు, నెహ్రూ లేఖలు ప్రాచుర్యాన్ని పొందాయి. వీరేశలింగం లేఖలు నాటి సామాజిక పరిస్థితులను మిత్రుల వ్యక్తిత్వాలను తెలుపుతాయి. గురజాడ ఆదిభట్ల నారాయణదాసు మొ॥ సాహిత్య మిత్రులకు వ్రాసిన లేఖలు, ఆసక్తికరంగా ఉంటాయి.
- కట్టమంచి, దువ్వూరి రామిరెడ్డి, చలం మొ॥ వారి లేఖా రచన వారి వ్యక్తిత్వాన్ని రచనల పూర్వాపరాలను తెలుసుకొనుటకు సహాయపడుతుంది.
- చలం ఉత్తరాలు, ప్రేమలేఖలు బాగా ప్రాచుర్యాన్ని పొందాయి. శ్రీశ్రీ లేఖలు ఆనాటి సాహిత్యరంగ స్థితులను వెల్లడిస్తున్నాయి. డా॥ సంజీవదేవ లేఖలు విజ్ఞానభాండాల లాంటివని మలయశ్రీవంటివారి అభిప్రాయం.
- అనుభవానంద స్వామి, లక్ష్మణయతీంద్రుల వంటి వారి లేఖలు ఆధ్యాత్మిక విషయాలను జీవితతత్వాలను వెల్లడిస్తాయి. కనుపర్తి వరలక్ష్మమ్మ కల్పలత అను కల్పిత స్నేహితురాలికి శారద పేరుతో అనేక లేఖలను సాహిత్య ప్రక్రియగా స్వీకరించి రచించింది. ఈ లేఖలు 22 సం॥పాటు గృహలక్ష్మి పత్రికలో ప్రచురింపబడ్డాయి. వంగూరి సుబ్బారావు వసంత లేఖలు లేఖా సాహిత్యంలో పేరెన్నిక గలిగినవి.

- ప్రపంచంలో తొలి లేఖ ఎక్కడ లభ్యమైంది. – **క్రీ॥పూ॥ మెసపటోమియా**
- ప్రపంచంలో తొలి లేఖ ఏ లిపిలో రాయబడింది – **సెమిటిక్ లిపి.**
- తెలుగులో లేఖల ప్రాధాన్యం గుర్తించినవాడు – **సి.పి.బ్రౌన్.**

☞ బ్రౌన్ సేకరించిన లేఖల్ని ప్రచురించినవాడు – **బండి గోపాలరెడ్డి.**
☞ గురజాడ అప్పారావు గారి లేఖల్ని సంకలనం చేసింది – **అవసరాల సూర్యారావు.**
☞ వసంత లేఖలు రాసింది – **వంగూరి సుబ్బారావు.**
☞ శారద లేఖలకు ఆదర్శం – **వసంత లేఖలు.**
☞ శారద లేఖలు రాసింది – **కనుపర్తి వరలక్ష్మమ్మ.**
☞ శారద లేఖలు ఎప్పుడు ప్రచురితమయ్యాయి – **1930-34**
☞ శారద లేఖలు ఏ పత్రికలో వచ్చాయి – **గృహలక్ష్మి.**
☞ ప్రేమ లేఖలు రాసింది – **గుడిపాటి వేంకటచలం.**
☞ సాహిత్యానికి మచ్చుతునకలు అని ఏ లేఖల్ని అంటారు – **గుడిపాటి ప్రేమలేఖల్ని**
☞ నా ఒంటికి, నరాలకి శాంతి కావాలి అన్నది – **చలం.**
☞ శరత్‌బాబు బెంగాలీ లేఖల్ని అనువదించినవారు – **పురాణం రాఘవశాస్త్రి.**
☞ నెహ్రూ ఇందిరా ప్రియదర్శినుల మధ్య సాగిన లేఖాయణం తెలుగులో అనువదించినవారు – **కాటూరి వేంకటేశ్వరరావు.**
☞ కందుకూరి వీరేశలింగం డైరీలు – లేఖలు అనే సంకలనం ప్రచురించినవారు – **అక్కిరాజు రమాపతిరావు.**
☞ శారద లేఖల్లో లేఖలు ఎవరు రాసినట్లు ఉన్నాయి – **శారద**
☞ శారద లేఖలు ఎవరికి రాసింది – **కల్పలత**
☞ ప్రాచీన కాలంలో లేఖలు ఎవరి ద్వారా పంపేవారు – **పక్షుల ద్వారా**
☞ లెటర్ రైటింగ్ మధుర కవిత అన్నది – **గిడుగు రామమూర్తి.**
☞ వేదం వారి నైషధ వాఖ్యానాన్ని ప్రశంసిస్తూ లేఖ రాసింది – **గురజాడ అప్పారావు.**
☞ గిడుగు వ్యవహార భాషా ఉద్యమానికి ప్రేరణ కలిగిస్తూ లేఖలు రాసింది – **వేటూరి ప్రభాకర శాస్త్రి.**
☞ గిడుగు లేఖలు పుస్తక రూపంలో వచ్చాయి. అందులో ఎన్ని లేఖలు ఉన్నాయి – **24.**

## ప్రశ్నాపత్రం

**1. వినాయకుడి వీణ ఎవరిది ?**
1. చేకూరి రామారావు 2. గోవిందుని రామశాస్త్రి
3. చిలకమర్తి 4. భమిడిపాటి కామేశ్వరరావు

**2. లెటర్ రైటింగ్ మధుర కవిత అన్నది ?**
1. పురాణం రాఘవశాస్త్రి 2. చలం
3. గిడుగు సీతాపతి 4. గిడుగు రామ్మూర్తి

**3. 'చేరాతలు' ఎవరివి ?**
1. జి.వి.సుబ్రహ్మణ్యం 2. గోరాశాస్త్రి
3. చేకూరి రామారావు 4. కనుపర్తి వరలక్ష్మమ్మ.

**4. 'నా ఒంటికి నరాలకి శాంతికావాలి' అన్నది ....**
1. చలం 2. గురజాడ
3. శ్రీశ్రీ 4. నెహ్రూ

**5. వేదం వారికి గురజాడ లేఖ ఏ విషయంలో రాశారు.....**
1. ఆర్థిక సమస్య 2. వ్యాఖ్యాన ప్రశంస
3. భాషాదోషాలు 4. వ్యాకరణ సమస్య వివరణ

**6. 'కందుకూరి వీరేశలింగం డైరీలు – లేఖలు' అనే సంకలనం ప్రచురించినవారు.**
1. అక్కిరాజు ఉమాకాన్తం 2. దివాకర్ల వేంకటవధాని
3. చేకూరి రామారావు 4. అక్కిరాజు రమాపతిరావు

**7. వ్యంగ్య హాస్యంతో కూడుకొన్నది........**
1. గల్పిక 2. కథానిక
3. ప్రహసనం 4. లేఖ

**8. నవ్వులగని, గయ్యాల గంగమ్మ ప్రహసనాలు ఎవరివి ?**
1. చిలకమర్తి 2. కందుకూరి
3. పానుగంటి 4. భమిడిపాటి

**9. కంఠాభరణం, విధిలేక వైద్యుడు ఎవరివి ?**
1. కందుకూరి 2. పానుగంటి
3. చిలకమర్తి 4. గురజాడ

**10. గోల్కొండ పత్రికా సంపాదకులు....**
1. కొక్కొండ వేంకటరత్నం 2. చాగంటి శేషయ్య
3. సురవరం ప్రతాపరెడ్డి 4. గోరా శాస్త్రి.

## జవాబులు

1. 2 2. 4 3. 3 4. 1 5. 2 6. 4 7. 3 8. 1 9. 2 10. 3

# 12. వ్యాసం

- ☞ వ్యాసాన్ని ఆంగ్లంలో ఏమంటారు - **ESSAY.**
- ☞ 'ESSAY' అనే మాటకు అర్థం - **ప్రయత్నం, కృషి, పరిశీలన.**
- ☞ తెలుగులో వ్యాసం అన్న పదానికి అర్థం - **విభాగం, విస్తరించు.**
- ☞ ప్రపంచంలో మొదటిసారిగా వ్యాసప్రక్రియకు నాంది పలికినవాడు - **మాంటేన్.**
- ☞ మాంటేన్ తాను రాసిన వచనరచనకు ఫ్రెంచిభాషలో పెట్టిన పేరు - ఎస్సై.
- ☞ ఎస్సై అనే పదం ఎందుండి రూపొందింది - **ఎక్సాజియమ్.**
- ☞ ఎక్సాజియమ్ అనేపదం ఏ భాషాపదం - **లాటిన్.**
- ☞ ఎస్సై పదం ఎస్సేగా ఎవరితో స్థిరపడింది - **బేకన్.**
- ☞ బేకన్ రాసిన గ్రంథం - **My Self.**
- ☞ సంస్కృతంలో వ్యాసం అంటే - **విస్తారం, విగ్రహం.**

**విశేషాంశాలు :**

- ☞ తెలుగులో వ్యాసానికి మూల పురుషుడు - **సామినేని ముద్దు నరసింహం.**
- ☞ సామినేని వ్యాసానికి పెట్టిన పేరు - **ప్రమేయం.**
- ☞ సామినేని రాసిన వ్యాససంపుటి - **హితసూచిని.**
- ☞ వ్యాసములకు సంగ్రహములు అన్నది - **పరవస్తు వేంకటరంగాచార్యులు.**
- ☞ వ్యాసానికి కందుకూరి పెట్టిన పేరు - **ఉపన్యాసం.**
- ☞ ఆధునిక వ్యాస రచనకు శ్రీకారం చుట్టింది - **కందుకూరి వీరేశలింగం.**
- ☞ మొదట తెలుగు వ్యాసాన్ని ప్రచురించిన పత్రిక - **తత్త్వ బోధిని.**
- ☞ తొలి తెలుగు వ్యాస రచయిత్రి - **పోతం జానకమ్మ.**
- ☞ వ్యాసాన్ని వచన కావ్యం అన్నది - **నోరి నరసింహశాస్త్రి.**
- ☞ సామినేని తన వ్యాసాలను ముద్రించిన పత్రిక - **హితవాది.**
- ☞ వ్యాసాన్ని హిందీలో ఏమంటారు - **నిబంధ్, ప్రబంధ్, లలిత్ ప్రబంధ్.**

**వ్యాసం నిర్వచనాలు :**

- ☞ కవికి గీటురాయి గద్యం అయితే గద్యానికి గీటురాయి వ్యాసం - **శ్రీరామచంద్ర శుక్లా.**
- ☞ వ్యాసమంటే విషయ విశ్లేషణ - **కామేశ్వరరావు.**
- ☞ ఏదేని ఒక అంశంపై విరివిగా రాయడం వ్యాసం - **బహుజనపల్లి సీతారామాచార్యులు.**

**వ్యాసం - లక్షణాలు :**

- ☞ వ్యాసం స్పష్టంగా సంగ్రహంగా ఉండాలి.
- ☞ వ్యాసానికి ఆకర్షణీయమైన శీర్షికలు ఉండాలి.
- ☞ విషయం స్పష్టంగా, సూటిగా ఉండాలి.
- ☞ ప్రణాళికాబద్ధమైన విషయ విశ్లేషణ, సముచిత భాగాలుగా ఉండాలి.

**ముఖ్యాంశాలు :**

- ☞ తెలుగులో మొదటి వ్యాసం ఎప్పుడు వచ్చింది - **1860.**
- ☞ 1875 సం॥లో జియ్యరుసూరి ప్రచురించిన వ్యాసాలు - **స్త్రీ కళాకల్లోలిని, స్త్రీ విద్యామణి.**
- ☞ తెలుగులో మొట్టమొదటి పి.హెచ్.డి. గ్రంథం - **ఆంధ్రభాషా చరిత్రము.**

☞ ఆంధ్రభాషా చరిత్రము పేర మొదటి పి.హెచ్.డి. గ్రంథం సమర్పించినవారు – **చిలుకూరి నారాయణరావు.**
☞ తెలుగులో మొట్టమొదటి D.lit పొందినది – **కొర్లపాటి శ్రీరామమూర్తి.**
☞ మొదటి డి.లిట్ గ్రంథంపేరు – **ఈశ్వరార్చన కళాశీలుడు.**
☞ వ్యాసచంద్రికను గురజాడ అప్పారావు ఎప్పుడు రాశారు – **1910**
☞ సామినేని హితసూచినిలో ఎన్ని ప్రమేయాలున్నాయి – **8.**
1. విద్యా ప్రమేయం 2. వైద్య ప్రమేయం, 3. సువర్ణ ప్రమేయం, 4. మనుష్యేతర జంతుసంజ్ఞా ప్రమేయం, 5. రక్షఃప్రభృతి ప్రమేయం, 6. పరోక్ష జ్ఞాన ప్రమేయం, 7. మంత్ర ప్రమేయం, 8. వివాహ ప్రమేయం.
☞ పరవస్తు రంగాచార్యులు రాసిన సంగ్రహములు ఎన్ని – **10.**
1. అలంకార సంగ్రహము, 2. ఆర్షమత సంగ్రహము, 3. శ్రుతి సంగ్రహము, 4. వేద సంగ్రహము, 5. వివాహ సంగ్రహము, 6. గుణ సంగ్రహము, 7. అవతార సంగ్రహము, 8. కర్మ సంగ్రహము , 9. కళా సంగ్రహము, 10. రహస్య సంగ్రహము.
☞ జియ్యరుసూరి స్త్రీ విద్యామణి పేరుతో ప్రచురించిన వ్యాసాలు – **69.**
☞ నవలలపై వ్యాసాలు రాసినవారు – **మాలతీ చందూర్.**
☞ పరిశీలన – పరిశోధన వ్యాస సంపుటిని రాసినవారు – **నాయని కృష్ణకుమారి.**
☞ సారస్వత వ్యాసములు రాసింది – **కోరాడ రామకృష్ణయ్య.**

| వ్యాసకర్తలు | | వ్యాసములు |
|---|---|---|
| ☞ నార్ల వేంకటేశ్వరరావు | – | మాటామంతి, కొత్తపాత, కదంబం, పిచ్చాపాటి. |
| ☞ పింగళి లక్ష్మీకాంతం | – | గౌతమవ్యాసాలు |
| ☞ పుట్టపర్తి నారాయణాచార్యులు | – | తెలుగుతీరులు (వ్యాససంపుటి 1964) |
| ☞ నండూరి రామమోహన్‌రావు | – | ఆశ – నిరాశ, పల్లవి – అనుపల్లవి. |
| ☞ జి.వి. సుబ్రహ్మణ్యం | – | సారస్వత సౌరభము, (1970 వ్యాససంపుటి) సమీక్షా వ్యాసాలు. |
| ☞ నాయని కృష్ణకుమారి | – | పరిశోధన – పరిశీలన |
| ☞ యస్వీ రామారావు | – | అన్వీక్షణము – సమవీక్షణము |
| ☞ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి | – | ఉపన్యాసపయోనిధి, ఉపన్యాసమంజరీ విమర్శనం |
| ☞ విశ్వనాథ సత్యనారాయణ | – | శాకుంతల వ్యాసములు |
| ☞ కాటూరి వేంకటేశ్వరరావు | – | సాహిత్య దర్శనం |
| ☞ సి.నారాయణరెడ్డి | – | వ్యాసవాహిని |
| ☞ యస్వీ జోగారావు | – | సప్తతంతువు |
| ☞ చేకూరి రామారావు | – | తెలుగులో వెలుగులు |
| ☞ విద్వాన్‌విశ్వం | – | మాణిక్య వీణ (పత్రికల్లో వ్యాసాలు) |
| ☞ పురాణం సీత | – | ఇల్లాలి ముచ్చట్లు |
| ☞ కట్టమంచి రామలింగారెడ్డి | – | వ్యాసమంజరి, పంచమి |
| ☞ తాపీ ధర్మారావు | – | సాహిత్య మొర్మరాలు |
| ☞ తిరుమల రామచంద్ర | – | నుడి – నానుడి |
| ☞ శ్రీశ్రీ | – | వారం వారం |
| ☞ కోరాడ రామకృష్ణయ్య | – | సారస్వత వ్యాసములు |
| ☞ యస్వీ జోగారావు | – | సప్తతంతువు |
| ☞ పింగళి లక్ష్మీకాంతం | – | గౌతమీ వ్యాసాలు |
| ☞ ఖండవల్లి లక్ష్మీరంజనం | – | లక్ష్మీరంజన వ్యాసావళి |
| ☞ దేవులపల్లి రామానుజరావు | – | సారస్వత నవనీతం |
| ☞ బండ్రాలు కమ్మయ్య | – | వ్యాసావళి |
| ☞ వేటూరి ప్రభాకర శాస్త్రి | – | మీగడతరకలు, తెలుగు మెరుగులు, సింహావలోకనం (సంపుటలు) |

- ☞ తెలుగు వ్యాసరచనకు వ్యాప్తిని చేకూర్చిన పత్రికలు ఏవి – **తత్త్వబోధిని, ఆంధ్రా భాషా సంజీవిని, వివేకవర్ధిని, సతీహిత బోధిని, చింతామణి, సువర్ణలేఖ, కృష్ణాపత్రిక, ఆంధ్రభాషా సంజీవని, ఆంధ్రపత్రిక**.
- ☞ సాక్షి వ్యాసాలకు మూలమైన వ్యాసాలు – **స్పెక్టేటర్**.
- ☞ ఎడిసిన్ దొర రాసిన వ్యాసాలు – **స్పెక్టేటర్**.
- ☞ వదరుబోతు వ్యాసాలకు మూలము – **టాట్లరు**.
- ☞ స్టీలు రాసిన వ్యాసాలు – **టాట్లరు**.
- ☞ పప్పు రామానుజాచార్యులు తెలుగులోనికి అనువదించి రాసిన వ్యాసాలు – **వదరుబోతు**.
- ☞ కొమర్రాజు వేంకటలక్ష్మణరావు వ్యాసాలు – **లక్ష్మణరాయ వ్యాసావళి**
- ☞ నేలటూరి వేంకట రమణయ్య – **చరిత్ర రచన**.
- ☞ కొడాలి లక్ష్మీనారాయణ – **భారతీయ సంస్కృతి**
- ☞ కల్లూరి చంద్రమౌళి – **భారతీయ ప్రతిభ**.
- ☞ గిడుగు సీతాపతి రాసిన వ్యాసాలు – **1. నన్నయ్యభట్టు సీసపద్యభేదం, 2. అఖండవడి వ్యాసం, 3. ఛందోరహస్య దర్పణం**.
- ☞ మొక్కపాటి నరసింహశాస్త్రి – **బాతాఖానీ**.
- ☞ కొమర్రాజు లక్ష్మణరావుగారి వైజ్ఞానిక వ్యాసం – **నక్షత్రజని**

## ప్రశ్నాపత్రం

**1. మల్లంపల్లి సోమశేఖరశర్మ గారి వ్యాసాలు ?**

1. చారిత్రక వ్యాసాలు 2. సాహిత్య దృక్పథాలు
3. వ్యాస సంగ్రహం 4. వ్యాసావళి

**2. వీరేశలింగం గారి వ్యాసం అనే పదానికి బదులు ప్రయోగించిన పదం ?** ***(PGT-2012)***

1. ప్రసంగం 2. ప్రమేయము 3. ప్రవాసనము 4. ఉపన్యాసము

**3. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారి వ్యాససంపుటులు** ***(SA-2012)***

1. గౌతమీ వ్యాసములు, సాహిత్య దర్శనము
2. సారస్వత నీరాజనము, వ్యాస వాహిని
3. వ్యాస మంజరి, పంచమి
4. నాటకోపన్యాసములు, సారస్వత లోకము

**4. ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల తెలుగులో రచింపబడిన తొలి వ్యాస సంపుటి "హితసూచని"లో వ్యాసానికి బదులుగా వాడిన పదం ?**

1. వచన ప్రబంధం 2. ప్రమేయము
3. గద్య ప్రబంధం 4. సంగ్రహములు

### జవాబులు

1. 1 2. 4 3. 4 4. 2

# 13. విమర్శ

- ☞ విమర్శను ఆంగ్లంలో క్రిటిసిజం అంటారు. ఇది గ్రీకు నుండి స్వీకరింపబడిన పదం.
- ☞ సాహిత్య వస్తుతత్వ పరిశీలనను సాహిత్య విమర్శ అనవచ్చునని ఇది ఆధునిక కాలంలో ఆంగ్ల భాషా ప్రభావం వల్ల తెలుగులో అవతరించిన నూతన ప్రక్రియ అని యస్.వి. రామారావుగారి అభిప్రాయం.
- ☞ కావలి రామస్వామి, సి.పి. బ్రౌన్ మొ॥వారు సూత్రధారులుగా అవతరించిన విమర్శ ప్రస్థానం కందుకూరి విగ్రహతంత్ర విమర్శనము (1876) తో మొదలైనది.
- ☞ విమర్శకాగ్రేసర కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి (మనువసుప్రకాశిక) వేదం వేంకటరాయ శాస్త్రి (శారదాకాంచిదిక విమర్శలు) తొలితరం విమర్శకుల్లో ముఖ్యులు.
- ☞ ఆధునిక సాహిత్య విమర్శ కట్టమంచి రామలింగారెడ్డి కవిత్వతత్వ విచారంతో ప్రారంభమైనదనవచ్చు.
- ☞ విశ్వనాథ సత్యనారాయణ 'అల్లసాని వాని అల్లిక జిగిబిగి, ఒకడు, నాచన సోమన, నన్నయ గారి ప్రసన్న కథా కలితార్థయుక్తి మొ॥ విమర్శలు విశ్వనాథ సాహిత్యోపన్యాసములుగా ప్రచురించబడ్డాయి.
- ☞ సారస్వతా లోకము, నాటకోపన్యాసాలు, అనే గ్రంథాల్లో రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ విమర్శలు రచించాడు.

- స్వతంత్ర ప్రక్రియ కానిది సృజనకు అవకాశం లేనిది – **విమర్శ.**
- విమర్శ అనే పదంలో వి – **ఉపసర్గ, మృశ్ – ధాతువు**
- విమర్శ అంటే – **పరిశీలించుట, పరీక్షించుట, ఆలోచించడం, సమీక్ష, పర్యాలోచనం, మీమాంస, వివేచనం.**
- విమర్శను ఆంగ్లంలో క్రిటిసిజం అంటారు.
- క్రిటిసిజమ్ ఏ భాషాపదం – **గ్రీకు భాషాపదం.**

**నిర్వచనాలు :**

- కప్పి ఉంచితే కవిత్వం – విప్పి చెప్పితే విమర్శ – **సినారె.**
- హృదయంలాంటిది కవిత్వం – మెదడు లాంటిది విజ్ఞానం – సంస్కారం లాంటిది విమర్శ – **జి.వి. సుబ్రహ్మణ్యం.**
- సాహిత్యాన్ని సాకల్యంగా పరిశీలించి రాగద్వేషాలకు అతీతంగా సాహిత్యంలోని అర్థాలను, సొగసులను, లోపాలను, ఎత్తి చూపడమే విమర్శ – **దాశరథి రంగాచార్య.**
- కవియందు విమర్శనాశక్తి ఉన్నట్టుగానే విమర్శకుని యందును కవితాశక్తి అంతర్గతమై యుండును – **ఎస్.వి. రామారావు.**
- విమర్శ అనగా 1) లౌకిక పరిభాషలో – సదసద్వివేకము, 2) ఆధ్యాత్మిక పరిభాషలో – ఆత్మానాత్మవివేకం, 3) కావ్య పరిభాషలో – కావ్యగత గుణదోష విచారము.

**విశేష విషయాలు :**

- విగ్రహతంత్ర విమర్శనం ప్రత్యేకత – **తొలి తెలుగు విమర్శ గ్రంథం.**
- తొలి తెలుగు విమర్శకుడు – **కందుకూరి వీరేశలింగం**
- తొలి తెలుగు నవలా విమర్శకుడైన – కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి రచించిన విమర్శగ్రంథం – **వివేకచంద్రికా విమర్శనం.**
- విమర్శకాగ్రేసర అన్న బిరుదు పొందినవాడు – **కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి.**
- ఆధునిక విమర్శ ఎవరితో ప్రారంభమైనది అనవచ్చు – **కట్టమంచి రామలింగారెడ్డి.**
- కట్టమంచి రామలింగారెడ్డి గారి అద్భుత సాహిత్య విమర్శ – **కవిత్వతత్త్వ విచారం (1914)**
- మనస్తత్వ విమర్శకులుగా ప్రసిద్ధి పొందిన విదేశీయులు – **ఫ్రాయిడ్, యూంగ్**
- కవిపై దేశకాల సంఘప్రభావాన్ని వివరింప ప్రయత్నించే విమర్శ ఏది ? – **సాంఘిక విమర్శ.**
- సాంఘిక విమర్శకు ప్రథమాచార్యుడెవరు – **టైనీ.**
- కాలం, సంఘం పరిసరాలు అనే వాటి ఫలమే వాఙ్మయము అన్నదెవరు ? – **టైనీ.**
- సామూహిక అవ్యక్త చేతన సిద్ధాంత స్థాపకుడెవరు – **యూంగ్.**
- బ్రహ్మసృష్టికి వ్యాఖ్యానం కవిసృష్టి అయితే కవి సృష్టికి వ్యాఖ్యానం – **విమర్శ.**
- అర్వాచీనంగా ప్రచారంలోకి వచ్చిన విమర్శ – **మార్క్సిస్టు విమర్శ.**
- మార్క్సిస్టు విమర్శకు ప్రాణ సదృశమైన వాదం ఏది? – **గతితార్కిక భౌతికవాదం.**
- ప్రాచీన కాలంలో విమర్శ అంటే – **అర్థవివరణ, వ్యాఖ్యానం.**
- ప్రాచ్య విమర్శ దేనికి ప్రాధాన్యత ఇస్తుంది. – **కావ్యాంతః స్వరూపానికి.**
- కావ్య అంతః స్వరూపం ఏది – **రసం, భావాదులు.**
- కావ్య బాహ్య స్వరూపమేది ? – **శబ్ద, ఛందోలంకారములు.**
- విమర్శలో ప్రాచీనమైన విమర్శ – **ఆలంకారిక విమర్శ.**
- తెలుగులో విజ్ఞాన సర్వస్వానికి శ్రీకారం చుట్టింది – **కొమఱ్ఱాజు లక్ష్మణరావు.**
- నేటికాలపు కవిత్వం అనే విమర్శనాత్మక గ్రంథకర్త – **అక్కిరాజు ఉమాకాన్తం**
- 'సారమతి నన్నయ్య' గ్రంథకర్త – **ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి**
- ఆంధ్ర ప్రసన్నరాఘవము నాటక విమర్శనం – **వేదం వేంకటరాయశాస్త్రి.**
- మనుచరిత్ర హృదయావిష్కరణము అనే గ్రంథకర్త – **జనమంచి శేషాద్రిశర్మ.**
- ఆంధ్ర ధ్వన్యాలోకం కర్త – **వేదాల తిరువేంగళాచార్యుడు.**

- ☞ వేమనపై విమర్శనాత్మక గ్రంథం రాసింది – **రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ.**
- ☞ గౌతమీ వ్యాసములు గ్రంథ రచయిత – **పింగళి లక్ష్మీకాంతం.**
- ☞ రసగంగాధరం ఆంధ్రీకరించినది – **జమ్మలమడక మాధవరాయ శర్మ.**
- ☞ రామాయణ విష వృక్షం అనే విమర్శన గ్రంథం – **రంగనాయకమ్మ.**
- ☞ రామాయణ విషవృక్ష ఖండన – **తెన్నేటి హేమలత**
- ☞ రామాయణ కల్పవృక్ష ఖండన – **కొత్త సత్యనారాయణ చౌదరి.**
- ☞ ఆముక్తమాల్యదకు సంజీవని వ్యాఖ్య రాసింది – **వేదం వేంకటరాయశాస్త్రి.**
- ☞ శృంగారనైషధానికి సర్వంకష వ్యాఖ్య రచించినది – **వేదం వేంకటరాయశాస్త్రి.**
- ☞ మహాభారత విమర్శకు నాంది పలికింది – **పనప్పాకం అనంతాచార్యులు.**
- ☞ పోతనపై విమర్శనాత్మక గ్రంథం రాసింది – **నిడదవోలు వెంకటరావు.**
- ☞ ప్రథమాంధ్ర పురాణం పరిశోధన చేసింది – **జి.వి. సుబ్రహ్మణ్యం.**
- ☞ తెలుగులో బాలసాహిత్యంపై పరిశోధన చేసినవారు – **వెలగా వెంకటప్పయ్య.**
- ☞ తెలుగులో పొడుపు కథలపై పరిశోధన చేసినవారు – **కసిరెడ్డి వెంకటరెడ్డి.**
- ☞ బాల వ్యాకరణానికి రమణీయం పేరుతో వ్యాఖ్య రచించింది – **దువ్వూరి వేంకటరమణ శాస్త్రి.**
- ☞ సూర్యారాయాంధ్ర నిఘంటువుపై విమర్శ రాసింది – **గిడుగు రామ్మూర్తి.**
- ☞ హరికథా వాఙ్మయంపై పరిశోధన చేసినది – **తూమాటి దొణప్ప.**
- ☞ ఆంధ్రసాహిత్య విమర్శ ఆంగ్ల ప్రభావం గ్రంథకర్త – **జి.వి. సుబ్రహ్మణ్యం.**
- ☞ ఆంధ్ర నవలా పరిణామం గ్రంథకర్త – **బి. కుటుంబరావు.**
- ☞ నవ్యాంధ్ర సాహిత్య వీథులు ఎవరివి – **కురుగంటి సీతారామయ్య.**
- ☞ ఆంధ్రనాటక రంగ చరిత్ర – **మిక్కిలినేని రాధాకృష్ణ.**
- ☞ సంచలనమ్ విమర్శనా వ్యాసాల రచయిత – **ఇంద్రగంటి శ్రీకాంత శర్మ.**
- ☞ తెలుగు కవితావికాసం గ్రంథ రచయిత – **కడియాల రామమోహన్.**
- ☞ 'గురజాడ కవి కాదు' అన్న గ్రంథ రచయిత – **పొట్లపల్లి సీతారామారావు.**
- ☞ శ్రీనాథ కవితా సమీక్ష విమర్శ గ్రంథ రచయిత – **చిలుకూరి పాపయ్యశాస్త్రి.**
- ☞ ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ సంప్రదాయరీతి గ్రంథకర్త – **సంపత్కుమార**
- ☞ 'తెలుగు వెలుగు చలం' అన్నది – **పురాణం సుబ్రహ్మణ్యశర్మ.**
- ☞ గురజాడ అప్పారావుపై మహోదయం అన్న గ్రంథాన్ని రాసింది – **కె.వి. రమణారెడ్డి.**
- ☞ ఆంధ్రమహాభారతం, ధ్వని దర్శనము గ్రంథకర్త – **శలాక రఘునాథశర్మ.**
- ☞ జానపద సాహిత్య విమర్శకు మార్గదర్శకుడు – **హరి ఆదిశేషు.**
- ☞ కవిత్వతత్త్వ విచారమును ఖండించి విమర్శ చేసినది – **కాళూరి వ్యాసమూర్తి.**
- ☞ ఆంధ్రకవి తరంగిణి రచయిత – **చాగంటి శేషయ్య.**
- ☞ వైతాళికులు సంకలన కర్త – **ముద్దుకృష్ణ.**
- ☞ పాతిక సంవత్సరాల తెలుగు కవిత్వము అనే వ్యాసకర్త – **దేవులపల్లి వేంకటకృష్ణ శాస్త్రి**
- ☞ 'సాహిత్య శిల్ప సమీక్ష' విమర్శనా గ్రంథ రచయిత – **పింగళి లక్ష్మీకాంతం.**
- ☞ నన్నయ్య గారి భట్టారకుడు అన్న విమర్శ గ్రంథ రచయిత – **పుదుప్పాకం సుబ్రహ్మణ్యం అయ్యర్.**
- ☞ 'నన్నయ ప్రసన్న కథాకవితార్థయుక్తి' గ్రంథ రచయిత – **విశ్వనాథ.**
- ☞ సాహిత్య సోపానాలు గ్రంథకర్త – **దివాకర్ల వేంకటావధాని.**
- ☞ ఆధునికాంధ్ర కవితాసమీక్ష గ్రంథ రచయిత – **కె.వి. ఆర్. నరసింహం.**
- ☞ ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచించింది – **సురవరం ప్రతాపరెడ్డి.**
- ☞ సాహిత్య సమాలోచనము గ్రంథకర్త – **పిల్లలమర్రి వేంకట హనుమంతరావు.**
- ☞ మనువసు ప్రకాశిక గ్రంథ రచయిత – **కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి.**

- సాహిత్యదర్శనం గ్రంథ రచయిత – **కె.వి.ఆర్. నరసింహం.**
- 'ఆంధ్ర కవయిత్రులు' గ్రంథ రచయిత – **ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ.**
- మన లిపి పుట్టు పూర్వోత్తరాలు, సాహితీసుగతుని స్వగతం గ్రంథ రచయిత – **తిరుమల రామచంద్ర**
- విమర్శాదర్శం గ్రంథ రచయిత – **బుఝ్ఝా శేషగిరిరావు.**
- వ్యాస భారతం, నన్నయ్య పరిష్కారమును రాసింది – **జొన్నలగడ్డ మృత్యుంజయరావు.**
- విమర్శాదర్శ విమర్శాదర్శనము గ్రంథ రచయిత – **పానుగంటి లక్ష్మీనరసింహం.**
- 'అల్లసాని వాని అల్లిక జిగిబిగి' అను విమర్శ చేసినవాడు – **విశ్వనాథ సత్యనారాయణ.**
- సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర గ్రంథకర్త – **ఆరుద్ర.**
- శాసనభాషా పరిణామం – **బూదరాజు రాధాకృష్ణ.**
- వచన పద్యం, లక్షణచర్చ, గ్రంథ రచయితలు – **చేకూరి రామారావు, సంపత్కుమారాచార్య.**
- తెలుగు సాహిత్య సమీక్ష గ్రంథ కర్త – **జి.నాగయ్య**
- ప్రాఙ్నన్నయ యుగంపై పరిశోధనా గ్రంథ రచయిత – **దివాకర్ల వేంకటవధాని, పింగళి లక్ష్మీకాంతం, ఖండవల్లి లక్ష్మీరంజనం.**
- తెలుగులో తిట్టుకవిత్వంపై గ్రంథం రాసినవారు – **రావూరి దొరస్వామి శర్మ.**
- 'నిరుక్తము' గ్రంథ రచయిత – **యాస్కుడు**
- సంస్కృతంలో తొలి నిఘంటువు రాసినవాడు – **యాస్కుడు**
- సంస్కృతంలో తొలి వ్యుత్పత్తి పదకోసం – **నిరుక్తము.**
- ఆరు యుగాల ఆంధ్రకవిత గ్రంథకర్త – **ఇంద్రగంటి హనుమచ్ఛర్మ.**
- తిక్కన భారతంపై తిక్కన కావ్య శిల్పం అన్న విమర్శ గ్రంథం రాసింది – **కేతవరపు రామకోటిశాస్త్రి.**
- కవిత్రయ కవులపై కవిత్రయ కవితా విమర్శనం రాసింది – **గుఝ్జం వేంకట సుబ్బారావు.**
- విమర్శ మౌళిక లక్షణాలు గ్రంథ రచయిత – **ముదిగొండ వీరభద్రయ్య.**
- విద్యార్థి కల్పతరువు రాసింది – **ముసునూరి వెంకటశాస్త్రి, కోట్ర శ్యామల కామశాస్త్రి.**
- మీగడ తరకలు తెలుగు మెఱుగులు అను విమర్శా గ్రంథకర్త – **వేటూరి ప్రభాకరశాస్త్రి.**
- 'ఇదే కల్పవృక్షం' రచయిత – **వడలి మందేశ్వరరావు.**
- సంస్కృతంలో చంద్రాలోకం – **జయదేవుడు.**
- ఆంధ్ర చంద్రాలోకం గ్రంథకర్త – **అడిదం సూరకవి.**
- 'చలం స్మశాన సాహిత్యం' విమర్శ గ్రంథకర్త – **నిమ్మగడ్డ వేంకటేశ్వరరావు.**
- 'ఆంధ్ర విదుషీమణులు' గ్రంథ రచయిత – **ఆంధ్ర శేషగిరిరావు.**
- తెలుగు వెర్బల్ బేసిస్ గ్రంథకర్త – **భద్రిరాజు కృష్ణమూర్తి.**
- తెలుగు సాహిత్య విమర్శ అవతరణ వికాసములు – **యస్వీ రామారావు.**
- ద్విపద వాఙ్మయము అనే పరిశోధనా గ్రంథ రచయిత – **జి. నాగయ్య.**
- ఆంధ్ర వ్యాకరణ వికాసము – **అమరేశం రాజేశ్వరశర్మ.**
- వేమనపై సిద్ధాంత వ్యాసం రాసినవారు – **నక్క గోపి.**
- తెలుగులో కవి సమయాలు పరిశోధనా గ్రంథకర్త – **ఇరివెంటి కృష్ణమూర్తి.**
- జాతీయోద్యమ కవిత్వం – **మద్దూరి సుబ్బారెడ్డి.**
- సాహిత్య కౌముది స్వర్ణహంస గ్రంథాల రచయిత – **గుంటూరు శేషేంద్ర శర్మ.**
- బ్రౌన్ జాబులు, తెలుగు జర్నలిజం గ్రంథ రచయిత – **బండి గోపాలరెడ్డి.**
- పాణిని రచించిన సంస్కృత వ్యాకరణం – **అష్టాధ్యాయి.**
- అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు గ్రంథ సంపాదకులు – **పేర్వారం జగన్నాథం.**
- తెలుగు సాహిత్యంపై ఇంగ్లీషు ప్రభావం – **కొత్తపల్లి వీరభద్రరావు.**
- తెలుగులో పేరడీ కవిత్వంపై పరిశోధన చేసినవారు – **వెలిదండి నిత్యానందరావు.**
- తెలుగులో కవితా విప్లవాల స్వరూపం – **వేల్చూరి నారాయణరావు.**

- తెలుగు భాషలో ఛందోరీతులు – **రావూరి దొరస్వామి శర్మ.**
- అవధాన విద్యపై గ్రంథాన్ని ప్రచురించినవారు – **సి.వి. సుబ్బన్న.**
- చలం సాహిత్యంలో స్త్రీలు విమర్శనా వ్యాసం రాసింది – **దివ్వెల చిన్నారావు.**
- తెలుగు కథానిక స్వరూప స్వభావాలు – **పోరంకి దక్షిణామూర్తి.**
- తెలుగులో వీరగాథా కవిత్వం గ్రంథకర్త – **తంగిరాల వేంకట సుబ్బారావు.**
- ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు – **ప్రయోగములు – సినారె.**
- మహాభారతం విమర్శకు నాంది – **వనప్పాకం అనంతాచార్యులు.**
- సారస్వత వివేచనం గ్రంథకర్త – **రాచమల్లు రామచంద్రారెడ్డి.**
- సాహిత్య విమర్శకు తొలిరోజుల్లో వేదికగా నిలిచిన పత్రిక – **వివేకవర్ధిని.**
- భారతీయ విమర్శ వ్యాఖ్యాతలందరికీ ఆదర్శప్రాయుడు – **మల్లినాథ సూరి.**
- రాఘవ పాండవీయం కావ్యానికి వ్యాఖ్య రాసింది. – **ముద్దరాజు పెదరామన.**
- ఆధునిక విమర్శ పితామహుడు – **కట్టమంచి రామలింగారెడ్డి.**
- అప్పుడే పుట్టి వుంటే విమర్శావ్యాసం – **దేవులపల్లి కృష్ణశాస్త్రి.**

## ప్రశ్నాపత్రం

**1. విజయ విలాసానికి "హృదయోల్లాస" వ్యాఖ్య రాసినది ?**

1. చేరా  2. తాతాజీ
3. జి.వి.యస్  4. బంగోరె

**2. "అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు" సంపాదకులు**

1. పేర్వారం జగన్నాథం
2. కొత్తపల్లి వీరభద్రరావు
3. తాపీ ధర్మారావు
4. శ్రీకాంత్ శర్మ

**3. విశిష్ఠ దృక్పథానికి మార్గదర్శకంగా కట్టమంచి రామలింగారెడ్డి రచించిన సాహిత్య విమర్శా గ్రంథం.** ***(SA2012)***

1. కవిత్వతత్వ విచారము
2. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం
3. అలంకార తత్వము
4. కవిత్వతత్వ విచారము

**4. "సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు" గ్రంథకర్త ?**

1. వేదుల సుబ్రహ్మణ్యం  2. జి.వి. సుబ్రహ్మణ్యం
3. జి.వి. కృష్ణారావు  4. నాళం కృష్ణారావు

### జవాబులు

1. 2  2. 1  3. 4  4. 2

# 14. గేయకవిత్వం

- ఆధునిక తెలుగు సాహిత్యంలో గేయప్రస్థాన ప్రవర్తకుడు గురజాడ అప్పారావు. ఇతడు ముత్యాలసరాల ఛందస్సులో అనేక గేయకావ్యాలు రచించాడు.
- గేయం లయాత్మకంగా ఉండి ఆలపించేటందుకు వీలుగా ఉంటుంది. ఇది పల్లవి చరణాలతో కూడి ఉంటుంది.
- గేయరూపంలో సాగే శ్రీశ్రీ రచనలు – **బాటసారి, భిక్షవర్షీయసి**
- పుట్టపర్తి నారాయణాచార్యుల గేయ కావ్యాలు – **శివతాండవం, మేఘదూతం**
- నాగార్జున సాగరం, కర్పూర వసంతరాయలు అనే గేయకావ్యాలెవరివి – **సి.నారాయణ రెడ్డి**
- నాగభైరవ రచించిన గేయ కావ్యం – **రంగాజమ్మ**
- రాఖీలనే గేయ కావ్య రచయిత – **బోయి భీమన్న**
- వానమామలై వరదాచార్యుల గేయ కావ్యం – **విప్రలబ్ధ**

☞ డా॥ ముకురాల రామారెడ్డి రచించిన గేయం – **హృదయ శైలి**
☞ మంజీరనాదులు అనే గేయ కావ్యమెవరిది – **వేముగంటి నరసింహాచార్యులు**
☞ విప్లవ ఢంకా అనే విప్లవ గేయాల సంకలనమెవరిది – **ఆచార్య కె.రుక్నుద్దీన్**
☞ చెరబండరాజు రచించిన గేయసంపుటి జన్మహక్కులో కులభేదాలను నిరసిస్తూ వ్రాసిన గేయం – **ఏకులం?**
☞ 'శ్రీలు పొంగిన జీవగడ్డ' అనే దేశ భక్తి గేయ రచయిత – **రాయప్రోలు సుబ్బారావు**
☞ సంపన్నుడువై కృష్ణమాచార్యులు రచించిన వీర గేయగాథ – **మెదక్ జిల్లాంతర్గత అందవోలు శౌర్య వీర్య రెడ్డి త్రయం**
☞ మంజీరనదిని ప్రశంసిస్తూ వేముగంటి నరసింహాచార్య రచించిన గేయకావ్యం – **మంజీర నాదాలు**

# 15. నాటిక

☞ ఒకే అంకంలో ఇమిడిపోయే సంభాషణాత్మకమైన, ప్రదర్శన యోగ్యమైన సాహిత్య ప్రక్రియ.
☞ నాటకం కంటే చిన్నది నాటిక.
నాటిక కంటే చిన్నది ఏకాంకిక
☞ తక్కువ వ్యవధిలో ప్రదర్శించి ఏదో ఒక ప్రయోజనాన్ని నెరవేర్చే ధ్యేయం కలిగి ఉండటం దీని లక్షణం.
☞ నాటికలకు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి పెట్టిన పేరు – **రూపిక**
☞ తొలిసారిగా ఏకాంకికలను ప్రచురించిన పత్రికలు – **కళ, జ్వాల**
☞ తొలి తెలుగు నాటిక – **గ్రామకచేరి** (శృంగారకవి సర్వారాయుడు)
☞ రేడియోలో ప్రసారమైన తొలి రూపకం (నాటిక) **అనార్కల** (సామినేమి ముద్దుకృష్ణ)
☞ **ఏకాంకిక – నాటిక భేదాలు :**

| నాటిక | ఏకాంకిక |
|---|---|
| 1. ఆంగ్లంలో 'Play' | 1. ఆంగ్లంలో Act Play |
| 2. 2–5 రంగాలుంటాయి. | 2. ఒకే రంగం |
| 3. నిడిది – 1 గం॥ | 3. 20 – 45 ని॥ నిడివి |
| 4. ఏక వస్తువు – ఏక నాయకుడు | 4. ఏక వస్తువు – ఏక నాయకుడు |
| 5. రంగ విభాగం ఉంటుంది | 5. స్థల కాలైక్యం ఉంటుంది. |
| 6. విభిన్న స్థలాలు, కాలాలకు చెందిన కథ | 6. సంక్షిప్తత ప్రధాన లక్ష్యం |

**నాటికలు - భేదాలు :**

☞ ప్రదర్శనాను గుణంగా నాటికలు రెండు విధాలు.
1. దృశ్య నాటికలు
2. శ్రవ్య నాటికలు (రేడియో నాటికలు)
☞ పి.వి రాజమన్నార్ **తప్పెవరిది** ప్రసిద్ధమైన నాటిక.
☞ పాలగుమ్మి పద్మరాజు నాటిక – **ఖూనీ**
☞ బోయి బీమన్న నాటికల సంపుటి – **చిత్రకళా ప్రదర్శనం**
☞ నార్ల వేంకటేశ్వరరావు నాటికల సంపుటి – **కొత్తగడ్డ**
☞ ముద్దుకృష్ణ – **అశోకం, టీకప్పులో తుఫాను, అనార్కలి.**
☞ దేవులపల్లి కృష్ణశాస్త్రి నాటికల సంపుటి – **శర్మిష్ఠ**
☞ కనుపర్తి వరలక్ష్మమ్మ నాటికలు – **లేడీస్ క్లబ్, రాణీ మల్లమ్మ**
☞ చలం నాటికలు – **భానుమతి, సావిత్రి, సీతాగ్ని ప్రవేశం.**

# 16. ద్విపద కావ్యం

- 'ద్విపద' దేశి కవితా ప్రక్రియ. రెండు పాదాల చొప్పున మాత్రాగణాలలో సాగే రచన కావ్యమాసాంతం ద్విపద ఛందస్సులో ఉంటే ద్విపద కావ్యం అవుతుంది. ద్విపదకావ్యకర్తల్లో ప్రథముడు – పాల్కురికి సోమనాథుడు.
- ప్రతిపాదం 3 ఇంద్రగణాలు, 1 సూర్యగణం కలిగిన జాతిపద్యం ద్విపద. ప్రాసనియమ లేని ద్విపదను మంజరీ ద్విపద అందురు.
- పాల్కురికి సోమనాథుడు రచించిన ద్విపద కావ్యాలు – బసవపురాణం, పండితారాధ్య చరిత్ర.
- తొలి వైష్ణవ ద్విపద కావ్యం – రంగనాథ రామాయణం
- ప్రేమాభిరామమనే ద్విపద కావ్యాన్ని రచించినది – మరింగంటి సింగరాచార్యులు
- శ్రీనాథుని ద్విపద కావ్యం – పల్నాటి వీరచరిత్ర.
- దినములో వెయ్యి ద్విపదలు చెప్తానని చెప్పుకున్నవాడు – తాళ్ళపాక చిన్నన్న
- రంగనాథ రామాయణం – గోనబుద్ధారెడ్డి
- భాగవత దశమ స్కంధం – మడికి సింగన
- బాల భాగవతం – దోనేరు కోనేరు కవి
- భాగవతంలో కొన్ని స్కంధాలు – టేకుముళ్ళ రంగశాయి.

# 17. గజల్

- గజల్ ఉర్దూ సాహిత్యం నుండి తెలుగులోనికి స్వీకరింపబడిన ప్రక్రియ. గజాల్‌కు సరసభావన, చమత్కార కేలన, ఇంపు కుదింపు జీవగుణాలు.
- గజల్ లోని పల్లవిని మత్లా అని, చివరి చరణాన్ని మక్తా అని, కవినామముద్రను తఖల్లస్ అని అంటారు. పల్లవి చివర ఉన్నపదం, ప్రతిచరణం చివర అంత్య ప్రాసను రూపొందిస్తుంది.
- తెలుగులో గజళ్ళకు శ్రీకారం చుట్టింది. దాశరథి కృష్ణమాచార్యులు.
- గాలిబ్ గీతాలనే గజళ్ళను తెలుగులోనికి అనువదించినవాడు – **దాశరథి కృష్ణమాచార్యులు**
- గజల్‌ను ప్రియురాలితో సల్లాపమని నిర్వచంచినవాడు – **సి. నారాయణ రెడ్డి**
- సి. నారాయణ రెడ్డి రచించిన గజళ్ళ సంకలనం – **తెలుగు గజళ్ళు.**
- గజలంటే మనది కాదనే గజిబిజి నీకెందుకు ? అంటూ గజళ్ళను పాడి వ్యాప్తిలోనికి తెచ్చినవాడు – **సి. నారాయణ రెడ్డి**

# 18. ఖండకావ్యం

- భావకవిత్వ ప్రభావం వల్ల తెలుగులో ఖండకావ్యం ఆవిర్భవించింది.
- ఖండకావ్య ప్రక్రియ 20వ శతాబ్దంలో ఆంగ్లం నుండి తెలుగులోకి ప్రవేశించింది.
- నవ్య కవిత్వంలో ఖండకావ్యము ప్రథమగన్యమైనదని డా॥ సి.నా.రె. గారి అభిప్రాయం.

**నిర్వచనాలు :**

- "ఖండకావ్యం భవేత్కావ్యరసైక దేశానుచరిత" – సాహిత్య దర్పణం – విశ్వనాథుడు (14వ శతాబ్దం)
  **ఉదా :** మేఘ సందేశం (కాళిదాసు)
- "ఉదాత్తమైన మహాకావ్యం కంటే ఈ ఖండ కావ్యం తక్షణ హృదయ స్పృక్కు. కవి హృదయ జ్వలనములో వెలువడిన రసభావ సంగీతమునకిది తారాస్థాయి" – ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.
- "స్వయం సంపూర్ణమై పూర్వాపరానికాంక్షయై, పరిసమాప్తార్థకమై, రస పర్యవసాయి కాగలగిన కావ్యైకదేశము ఖండకావ్యం – సంపత్ రాఘవాచార్య.

**తెలుగులో ఖండకావ్యం :**

- తెలుగులో తొలి ఖండ కావ్యం 1904 లో "కల్పలత" పత్రికలో ప్రచురించబడిన "బొందుమల్లె"
- తెలుగులో ఖండకావ్య ప్రక్రియకు ఆద్యుడు – గురజాడ (పూర్ణమ్మ)
- ఖండకావ్య ప్రక్రియను పరిపుష్టం చేసిన కవి – రాయప్రోలు – తృణకంకణం ద్వారా
- కేవలం ఖండకావ్య రచన ద్వారా పేరు పొందిన కవులు – జాషువా, వేదుల

  **జాషువా ఖండకావ్యాలు :** 1) గిజిగాడు 2) సాలీడు 3) చీమ 4) శిశువు 5) స్మశాన వాటిక 6) పిరదౌసి 7) గబ్బిలం 8) శిల్పి 9) కర్ణుడు
- పాకి పిల్లపై ఖండకావ్యం రాసింది – కరుణశ్రీ (జంధ్యాల పాపయ్యశాస్త్రి)
- దేశభక్తిని ప్రబోధించే ఖండకావ్యాలు రచించిన కవి – విశ్వనాథ
- ఆంగ్ల సాహిత్యంలో 'సానెట్' లక్షణాల ప్రభావం గల తెలుగు ప్రక్రియ – ఖండకావ్యం

  **గురజాడ ఖండకావ్యావాలు :** 1) పూర్ణమ్మ, 2) కన్యక, 3) లవణ రాజు కల, 4) దేశభక్తి

  **రాయప్రోలు సుబ్బారావు :** 1) తృణకంకణం, 2) కష్టకములు, 3) స్నేహలతాదేవి, 4) ఆంధ్రావళి, 5) జడకుచ్చులు.

  **దేవులపల్లి కృష్ణశాస్త్రి :** 1) ఊర్వశి 2) అన్వేషణ 3) స్వేచ్ఛాగానం

  **విశ్వనాథవారి ఖండకావ్య సంపుటి :** ఆంధ్రప్రశస్తి

# 19. వచన కవిత

- ఛందోనియమం లేని స్వేచ్ఛా కవిత్వం వచన కవిత.
- ఇది భావం ప్రధానంగా కవితాత్మక పంక్తుల్లో సాగుతుంది.
- వచన కవితలు 'వస్తువు, అభివ్యక్తి, శిల్పం' ఆధారంగా ప్రతిభావంతమైనవి గుర్తించబడతాయి.
- పద్యకవిత్వానికి వ్యతిరేకంగా అభ్యుదయ వాదులు తెలుగులో ప్రవేశ పెట్టినది వచన కవిత్వం.
- ఆంగ్లంలో ఫ్రీవర్స్‌గా పిలువబడే వచన కవిత ఆధునిక కాలంలో బాగా ప్రసిద్ధమైనది.
- వచన కవిత్వం ప్రజాస్వామ్య యుగ కతా వాహికగా గుర్తింపబడినది.
- దాశరథి వచన కవితను విద్యుత్ ఛందస్సుగా గుర్తించారు.
- వచన కవితను వచన గేయం, వచన గీతం పేర్లతో వ్యవహరించిన వారు – **శ్రీశ్రీ, కుందుర్తి**
- వచన కవితను వచన పద్యంగా పేర్కొన్న వారు – **కె.వి. ఆర్. కోవెల సుప్రసన్నాచార్య**
- వచన కవితకు ఆపేరు పెట్టినట్లు చెప్పుకున్నవాడు – **అంపిరాల విశ్వం**
- ఆవంత్స సోమసుందర్ వచన కవితను ముక్తఛందమని పేర్కొన్నాడు.
- పెండ్యాల వరవరరావు స్వచ్ఛంద కవితగా వచన కవితను వ్యవహరించాడు.
- వచన కవిత్వాన్ని ప్రచారం చేసిన పత్రిక – **జ్వాల**
- వచన కవిత్యోద్యమానికి ఆధ్యునిగా పేరొపొందింది – **కుందుర్తి ఆంజనేయులు**
- వచన కవితకు మహాకావ్యస్థాయి తెచ్చిన గ్రంథం – **సి.నారాయణరెడ్డి – విశ్వంభర**
- 'నా ఉద్యమం ఒక మహా యుద్ధానికి నాంది' అన్న వచన కవిత్వపు కవి – **కుందర్తి**
- ఆరుద్ర అభిప్రాయం ప్రకారం తెలుగులో తొలి వచన కవిత – **ముద్దు కృష్ణతురాయి.**
- ప్రపంచీకరణ నేపథ్యంలో 'నిద్రలేవలి' కవిత వ్రాసినవాడు – **నందిని సిద్ధారెడ్డి**
- 'అటజనికాంచె' అనే వచన కవితారచయిత – **ఎండ్లూరి సుధాకర్**
- కాళోజీ నారాయణ రావు రచించిన వచన కవితా సంపుటలు – **నా గొడవ**
- 'తెలంగాణ' అనే వచన కవిత రచించినది – **కుందుర్తి**
- అన్ని లక్షణాలను కలిగిన సంపూర్ణ వచన కావ్యంగా సినారె అభిప్రాయపడినది – **కుందుర్తి తెలంగాణ**
- వచన కవిత్వంలో దాశరథి రచించిన మణిదీపాల వంటి కావ్యాలు – **లేబొరేటరీ, బాల్యం.**
- సి. నారాయణ రెడ్డి పేర్కొన వచన కవిత్వ లక్షణాలు – **నిరాడంబరత, తూగు, లయ, అంత్య ప్రాస**
- పొట్లపల్లి రామారావు రచించిన చీమలబారు అనే వచన కవిత గల సంపుటి – **ఆత్మవేదన.**
- అమ్మ జ్ఞాపకాలు వచన కవితను రచించిన టి. కృష్ణమూర్తి యాదవ్ తొలి రెండవ కవితా సంపుటులు **1. తొక్కుడుబండ, 2. శబ్దం**

# 20. యాత్రా చరిత్ర

- యాత్రవలన తమకు కలిగిన అనుభవాలను వివరిస్తూ రాసేదే యాత్రా చరిత్ర. దేశవిదేశాల్లో నెలకొన్న నాటి రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులను కూడా ఇవి వివరిస్తాయి.
- ఏనుగుల వీరాస్వామయ్య వ్రాసిన కాశీయాత్రా చరిత్ర తెలుగులో వెలువడిన తొలి యాత్రా చరిత్ర.
- కోలాశేషాచల కవి నీలగిరి యాత్రలు అనే యాత్రా రచనలో దక్షిణ దేశ వర్ణన చేసాడు.
- వెన్నెలకంటి సుబ్బారావు 'ఎ లైఫ్ జర్నీ ఆఫ్ సుబ్బారావు' అను ఆంగ్లంలోని యాత్రానుభవాన్ని తెలుగులో అనువదించినవాడు – అక్కిరాజు రమాపతిరావు.
- చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి యాత్రారచన – **కాశీయాత్ర**
- నా ఉత్తర దేశయాత్ర పేరుతో ఉత్తర భారతదేశాన్ని వర్ణించినవాడు – **కె.వి. సుబ్బయ్య.**
- కాశ్మీరాన్ని వర్ణిస్తూ నాయని కృష్ణకుమారి వ్రాసిన యాత్రారచన – **కాశ్మీర దీపకళిక**
- కాశీ యాత్రాచరిత్రల్లో కొన్ని ముఖ్యమైనవి – **పరబ్రహ్మశాస్త్రి వ్రాసిన కాశీయాత్ర, ఆదిభట్ల నారాయణదాసు వ్రాసిన కాశీ శతకం, పాతూరివ్రాసిన నాయాత్ర, రామసుబ్బారాయుడు వ్రాసిన కాశీయాత్ర కమలాదేవి రచించిన కాశీయాత్ర**
- బ్రహ్మ మానస సరోవర యాత్ర పేర కాశ్మీర యాత్రను రచించినవాడు – **పి.వి. మనోహర్.**
- దాశరథి రచించిన యాత్రాచరిత్ర – **అమెరికా సందర్శనం.**
- ముద్దు రామకృష్ణయ్య అనే విద్యావేత్త రచించిన యాత్రా చరిత్ర – **నా ప్రథమ విదేశీ యాత్ర**
- సి. నారాయణ రెడ్డి కలం నుండి జాలు వారిన యాత్రా చరిత్రలు – **1. పాశ్చాత్య దేశాల్లో 50 రోజులు, 2. సోవియట్ రష్యాలో కొన్ని రోజులు, 3. సోవియట్ యూనియన్‌లో మరోసారి**
- సి.నా.రె., దాశరథులు సంయుక్తంగా రచించిన యాత్రాచరిత్ర – **ప్రపంచ తెలుగు మహాసభలకు పూర్వరంగ యాత్ర**
- 'నవభారతి' అనే పేరుతో భారతదేశ యాత్రా విశేషాలు రచించినది – **మాలతీ చందూర్**
- హంపీ విహార యాత్రను రచించినది – **ముమ్మనేని లక్ష్మీనారాయణ.**
- నా భారతదేశ యాత్ర అను యాత్రారచన చేసినవాడు – **కాళోజీ.**
- నైలునదీయాత్ర, అద్భుతచైనా అనే యాత్రారచనలను రచించినది – **ముదిగంటి సుజాతారెడ్డి**
- అమెరికాలో తెలుగు యాత్ర, నేను చూసిన మారిషస్ అనే రచనలు ఎవరివి – **ఆచార్య ఎన్. గోపి**

# 21. పీఠిక

- ఒక పుస్తకం ఆశయాన్ని అంతస్సారాన్ని, తాత్వికతను, రచయిత దృక్పథాన్ని ప్రచురుణ కర్త వ్యయ ప్రయాసలను తెలియజేసేది పీఠిక.
- గ్రంథ రచయిత లేదా మరొక విమర్శకుడు గ్రంథనేపథ్యాన్ని లక్ష్యాలను విశ్లేషణాత్మకంగా వ్రాసే పరిచయ వాక్యాలను పీఠికగా పేర్కొంటారు.
- పీఠికకు భూమిక ప్రస్తావన, తొలిపలుకు, మున్నుది, ఆముఖం మొ॥ పేర్లున్నాయి.
- ఆంధ్రదీపికకు వ్రాయబడిన పీఠిక తొలి తెలుగు పీఠికగా పేరు పొందింది.

**ప్రముఖ గ్రంథాలు – పీఠికా రచయితలు :**

| గ్రంథం | | పీఠిక రచయిత |
|---|---|---|
| బసవ పురాణం | – | కాశీనాథుని నాగేశ్వరరావు |
| రంగనాథ రామాయణం, వదరుబోతు | – | రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ |
| కళాపూర్ణోదయం | – | కట్టమంచి రామలింగారెడ్డి |
| క్రీడాభిరామం, సుగ్రీవ విజయం | – | వేటూరి ప్రభాకరశాస్త్రి |
| మనుచరిత్ర | – | వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, శేషాద్రి–రమణకవులు |
| మహాప్రస్థానం | – | చలం |
| కొయ్యగుర్రం | – | చేకూరి రామారావు |
| ముత్యాలసరాలు, ఫిడేలురాగాలు, దజన్, త్వమేవాహం, తూర్పుగాలి | – | శ్రీశ్రీ |
| చేతనావర్తనం | – | సుప్రసన్న, సంపత్కుమార |

☞ **విలక్షణమైన పేర్లు గల పీఠికలు :**

| | | |
|---|---|---|
| మహాప్రస్థానానికి | – | యోగ్యతాపత్రం |
| గుడిసెలు కాలిపోతున్నాయ్ | – | దండోరా |
| తిమిరంతో సమరం | – | కాంతిక వాటం |
| పిల్లీశతకం | – | సుమతీ – పిల్లీ |

## 22. బుఱ్ఱ కథ

☞ జానపద కళారూపాల్లో బుఱ్ఱకథ ప్రసిద్ధమైనది. ఇందులో ఒక కథకుడు ఇద్దరు వంతలు ఉంటారు.

☞ గేయవచనాత్మకమైన బుఱ్ఱకథను కథకుడు తంబుర వంటి వాద్యాన్ని చేతరుమాలును ధరించి చెప్పగా వంతలు డక్కులను వాయిస్తూ వంతపాడతారు.

☞ విచిత్రమైన తాళంతో హావభావ ప్రకటనలతో శ్రోతలకు ఆనందోత్సాహాలను కలిగిస్తారు.

☞ 'నాజరు'ను బుఱ్ఱకథా పితామహునిగా కీర్తిస్తారు.

## 23. కరపత్రం

☞ ఒక వ్యక్తి లేదా సంస్థ ప్రజలకు అందించాలనుకునే సమాచారాన్ని వీలైనంత సంక్షిప్తంగా తయారు చేసి పంచే వాటిని కరపత్రాలు అంటారు.

☞ ముద్రణ యంత్రం అందుబాటులోనికి వచ్చాక ప్రచారానికి కరపత్రాలను విరివిగా ఉపయోగిస్తున్నారు.

☞ ఆంగ్లంలో 'పాంప్లెట్'గా వ్యవహరింపబడే ఈ కరపత్రం 1, 2 పేజీలకు మించి ఉండదు.

☞ సాధారణంగా వీటిని తాత్కాలిక ప్రయోజనాన్ని ఆశించి, లేదా ప్రజల్లో మార్పును, అవగాహనను ఆశించి తయారు చేస్తారు.

## 24. పుస్తక పరిచయం

☞ కొత్త పుస్తకాలను లేదా తమకభిమాన పుస్తకాలను పరిచయం చేస్తూ వ్రాసే వ్యాసాలను పుస్తక పరిచయ వ్యాసం అనవచ్చు.

☞ రచయిత ఉద్దేశాలు, రచించిన విధానములను పఠితకు సులభంగా అందించి గ్రంథ పఠనాభిలాషను పెంపొందింపచేయడం పుస్తక పరిచయం లక్ష్యాలు.

☞ కేవలం పరిచయమాత్రమునకే పరిమితం కాకుండా విమర్శనాత్మక వ్యాఖ్యలు చేయడం స్థాలీపులాక న్యాయం ప్రకారం కొన్ని సంఘటనలను ప్రస్తుతించడం పుస్తక పరిచయాల్లో కనిపిస్తాయి.

☞ సమీక్ష, బుక్‌షెల్ఫ్ మొ॥ శీర్షికలతో పత్రికలలో సంక్షిప్త పుస్తక పరిచయాలు ప్రచురితమౌతున్నాయి.

☞ పీఠిక గ్రంథానికి మున్నుడి కాగా, పుస్తక పరిచయం ప్రతికల్లో ప్రచురించబడు వ్యాసం.

# తెలుగు సంస్కృతి

## లలితకళలు

- మనుష్యులతోపాటు పశుపక్ష్యాదులు కూడా ఆస్వాదిస్తాయని పేరుపొందిన కళ-సంగీతం **శాస్త్రీయమని, లలితమని** రెండువిధాలు. భారతదేశంలో శాస్త్రీయ సంగీతం ప్రధానంగా రెండు రకాలు. అవి

  1. హిందుస్థానీ సంగీతం, 2. కర్ణాటక సంగీతం
- భరతుడు నాట్యశాస్త్రంలో 7 శద్ధ స్వరాలతోపాటు 22 శ్రుతులుంటాయని పేర్కొన్నాడు.
- నేటి రాగాలకు భరతుని ధ్రువాధ్యాయంలోని దరువులే మూలం.
- తాళ్ళపాక అన్నమాచార్యులు తెలుగులో **పదకవితా మహునిగా** పేరు పొందాడు.
- సంగీత మునిత్రయం – **త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, స్వామీశాస్త్రి**
- కర్ణాటక సంగీత పితామహుడు – **పురందరదాసు**
- వేణుగోపాల పదములు వ్రాసిన క్షేత్రయ్య అసలు పేరు – **వరదయ్య**
- కూచిపూడి నాట్యాన్ని సంస్కరించిన సిద్ధేంద్ర యోగి గురువు – **నారాయణ తీర్థులు**
- నారాయణ తీర్థుల కీర్తనల పేరు – **తరంగాలు**.
- పంచ రత్నకృతులు చేసినవాడు – **త్యాగరాజ స్వామి**
- కర్ణాటక సంగీతంలో ప్రధానాంశాలు – **శ్రుతి, స్వరం, రాగం, జనకరాగాలు, జన్యరాగాలు, తాళం**

  **ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు :** మంగళంపల్లి బాలమురళీకృష్ణ, గోవిందాచార్యులు, వీణ శేషన్న, వీణ సుబ్బన్న, ఓగిరాల వీరరాఘవ శర్మ మొ॥

### ❖ నాట్యం :

- నాట్యం సమాహార కళ
- భారతదేశంలో ప్రాచీన నాట్య సాంప్రదాయం – **భరతనాట్యం**
- **భరతముని** నాట్యశాస్త్ర ఆధారంగా **భరతనాట్యం** రూపొందినది.
- ఆంధ్రదేశంలో ప్రసిద్ధమైన నృత్యం – **కూచిపూడి**
- ఆంగికాభినయంతో వివిధ భావాలను పలికిస్తూ సామాజికుల హృదయాల్లో రసోత్పత్తి కలిగించే కళ – **నాట్యం**

### ❖ కూచిపూడి నృత్యం :

**చరిత్ర మార్పు :**

- 3000 ఏళ్ళ క్రితం భరతముని ఈ నాట్యానికి సంబంధించిన వివిధ అంశాలని వివరించాడు. వీటిలో దక్షిణ భారతానికి చెందిన దక్షిణాత్యం కూచిపూడికి పూర్వ విధానమని తెలుస్తున్నది.
- ఈ నాట్య ప్రదర్శనలు వైష్ణవారాధనకే అంకితమగుట వలన దీనిని ఈ రూపాన్ని **భాగవత మేళ నాటకం** అంటారు.
- సాంప్రదాయం ప్రకారం, పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు. అందుకే వీరిని **కూచిపూడి భాగవతులు** అంటారు.
- 15 వ శతాబ్దంలో సిద్ధేంద్ర యోగి, కూచిపూడి నాట్యంలో ఆడవారు నాట్యం చేయడానికి అనుగుణంగా, కొన్ని మార్పులు చేసాడు
- వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, తాడేపల్లి పేరయ్య, భాగవతుల విస్సయ్య వంటి కూచిపూడి నృత్య కళాకారులు దీనిని విస్తరించి, సంస్కరించారు. ఇది భరతుని 'నాట్య శాస్త్రాన్ని' అనుసరిస్తుంది.

☞ 1500 నాటికే కూచిపూడి భాగవతులు దక్షిణ భారతదేశంలో సుప్రఖ్యాతులైనట్టు మాచుపల్లి కైఫీయతులో ప్రస్తావించిన కొన్ని విషయాల వల్ల తెలుస్తోంది.

☞ 1506-09 విజయనగర చక్రవర్తిగా పరిపాలించిన వీరనరసింహరాయలు ఎదుట కూచిపూడి భాగవతులు ప్రదర్శన చేస్తూ, సంబెట గురవరాజు అనే సామంతుడు తన పాలనలోని స్త్రీల పట్ల ధనసంపాదన కోసం చేస్తున్న అసభ్యమైన ఘోరాలు ప్రదర్శనలిచ్చారని, దానిలోని వాస్తవాన్ని పరిశీలించి రాయలు సామంతుణ్ణి ఓడించి పట్టి మరణశిక్ష విధించి వధించారని కైఫీయత్తు తెలుపుతోంది.

**ప్రదర్శన - విధానం :**

☞ కూచిపూడి నృత్యప్రదర్శన గణేశ స్తుతి, సరస్వతీ స్తుతి, లక్ష్మీస్తుతి, పరాశక్తి స్తోత్రాలతో మొదలవుతుంది.

☞ ఒక్కొక్క పాత్ర వేదికను అలంకరించి ధారువుతో స్వీయపరిచయం చేసుకొంటారు.

☞ ఇందులో మృదంగం, వయొలిన్, వేణువు మరియు తంబూరా వంటి వాద్యపరికరాలను ఉపయోగిస్తారు.

☞ చురుగ్గా లయబద్ధంగా కదిలే పాదాలు, శిల్పసదృశమైన దేహభంగిమలు, హస్తాలు, కళ్ళతో చేసే కదలికలు, ముఖంలో చూపించే భావాలు, ముఖాభినయంతో కూచిపూడి నృత్య కళాకారులు సాత్త్వికాభినయం, భావాభినయం చేస్తారు.

**కూచిపూడి - శైలి :**

☞ కూచిపూడి భరత నాట్యానికి దగ్గరగా ఉంటుంది.

☞ ఒకే పాత్ర గల నృత్యాల గాత్రాలలో జాతిస్వరం మరియు తిల్లానాలు ఉంటాయి.

☞ కూచిపూడి వారి నాట్య ప్రదర్శనములను కలాపములని, భాగవత నాటకములని రెండు రకములుగా విభజింపవచ్చును.

☞ వీనిలో కలాపములు మూడు: **1) సత్యభామా కలాపము, 2) గొల్ల (భామా) కలాపము, 3) చోడిగాని కలాపము.**

☞ భామాకలాపములోని విశేషమేమనగా; కథ గాని కథ యొకటి ఉండును.

☞ పేరునకు మాత్రము వీనిలో భామవేషము వేసెడి పాత్రయొక్కటే ప్రధానము.

☞ సూత్రధారుడు లేదా విదూషకుడో అట్టివారే నాట్యము నడిపింతురు.

☞ పదాభినయమునందలి ప్రధాన కళాభాగము.

☞ కూచిపూడి వారిది లాస్యకళ.

☞ సత్యభామాకలాపమున దశావిధలాస్యాంగములతో 9 ప్రదర్శించబడును.

☞ గొల్లభామాకలాపము భాణిక అను ఒక ఉపరూపకము.

☞ ఇందు మూడు ప్రధాన భాగములుగా కలవు.

☞ గొల్లభామ తెర బయలుదేరి రంగమున గొల్లకులమువారిని గురుంచి ఉపన్యసించి తన చుట్టును ఉన్న పౌరాణిక గాథలు అల్లుకొని పదాభినయనము చేయుట మొదటిభాగము.

☞ సుంకరి కొండాయ ప్రవేశము, గొల్లభామతోడి వాదులాట రెండవభాగము.

☞ గొల్లభామ అత్త రంగమున ప్రవేశించి సుంకరి కొండాయను తరుముగొట్టుట మూడవభాగము.

☞ ఈ కలాపమున గొడవర్తి జగన్నాధము తెన్నేటి వేంకటదాసు చేవూరి ఎరకయ్యదాసు సరస్వతుల సుబ్బయ్య అను వారి చాలా కృషిచేసిరి.

☞ ఒక ఇత్తడి పళ్ళెంపై పాదాల నుంచి, రెండు చేతుల్లోనూ వెలిగించిన దీపాలని ఉంచి, శిరసు పై నీరు నింపిన ఒక పాత్రనుంచి నాట్యం చేయడాన్ని తరంగం అంటారు.

☞ **కొందరు ప్రముఖ కూచిపూడి నర్తకులు :**

★ వెంపటి చినసత్యం
★ భరణి శంకర్
★ నాట్యాచార్య షేక్ ఖలీల్ గారు (గుంటూరు)
★ అనురాగ్ దేబ్ (కలకత్తా)
★ దేవాశిష్ ప్రధాన్ (కలకత్తా)
★ యామినీ కృష్ణమూర్తి
★ స్వప్నసుందరి
★ రాధారెడ్డి, రాజారెడ్డి
★ మంజు భార్గవి
★ వెంపటి రవి



### ❖ శిల్పం :

- శిల్పం అంటే చెక్కిన లేక పోతపోసిన ప్రతిమ
- రాతి యుగంలో లిపి బొమ్మలను చెక్కటం ద్వారా ఆరంభమైంది.
- శిల్పాలను చెక్కేవారిని **శిల్పి** లేదా **స్తపతి** అంటారు.
- శిల్పకళకు అనేక శాస్త్రముల అభినివేశం అవసరం
- భారతీయ సంప్రదాయంలో శిల్పముల ప్రస్తావన వైదిక కాలంలోనే ప్రారంభమైంది.
- శిల్పం, వాస్తుశాస్త్రం ఒక కోవకు చెందినవే.
- మానసారము శిల్పశాస్త్రమును సమగ్రంగా తెలిపే శాస్త్రం.
- మహా శిల్పాలను సృష్టించిన శిల్పులెవరో తెలుసుకోవడం కష్టం. కట్టించిన – చెక్కించిన రాజుల పేరునే అవి ప్రసిద్ధమవుతాయి.
- అమర శిల్పి జక్కన్న బేలూరు చెన్నకేశవాలయాన్ని చెక్కించినట్లు తెలుస్తుంది.

### ❖ చిత్రలేఖనం :

- చిత్రలేఖనం ఊహకి రూపాన్ని మరియు సహజత్వానికి ప్రతిబింబాన్ని కల్పిస్తాయి.
- చిత్రాలను గీసేవారిని, వాటికి రంగులద్దే వారినే చిత్రకారులంటారు.
- చిత్రకారుని భావతీవ్రత అతను వేసే రంగులలో ప్రతిబింబిస్తుంది.
- చిత్రకళలో రేఖాచిత్రాలు, వ్యంగ్య చిత్రాలు, నీటి వర్ణ చిత్రాలు, తైలవర్ణ చిత్రాలుగా నేడు విలసిల్లుతున్నాయి.
- సమస్త చిత్రాన్ని ఒకే కళాఖండంలో ప్రదర్శించడాన్ని **పనోరమా చిత్రం** అంటారు.
- ఆంధ్ర రాష్ట్రంలో ప్రసిద్ధ చిత్రాకారులు – వడ్డాది పాపయ్య, సత్తిరాజు శంకరనారాయణ (బాపూ) గంధం లక్ష్మణ్, బాలి, కరుణాకర్ దామెర్ల రామారావు, పరసారు, అడవిబాపి రాజు మొ॥

### ❖ కవిత్వం :

- క్రాంతదర్శి అయిన కవి చేసే తనప్రతిభా వుత్పత్తులతో చేసే అపూర్వమయిన కళ – **కవిత్వం**
- కవిత్వ మొక తీరని దాహం – **శ్రీశ్రీ**
- వడగాల్పు నా జీవితం, వెన్నెల నాకవిత్వం – **జాషువా**
- దృశ్యకావ్యం, శ్రావ్యకావ్యం, ధ్వనికావ్యం గుణీభూతకావ్యం, చిత్రకావ్యం, పద్యకావ్యం, గద్యకావ్యాల చంపూకావ్యం మొ॥

## ఆంధ్రుల జానపదకళలు

**జానపద కళారూపాలు :**

- జానపద కళల్లో సాధారణంగా నృత్యం, సంగీతం, సాహిత్యం కలగలిసి ఉంటాయి.
- నృత్యస్థితి నాటక స్థితిక కంటే ప్రాచీనమైనది.

**ప్రాచీన తెలుగు సాహిత్యంలో జానపద కళారూపాలు :**

- తెలుగువారి తొలి కళారూపం – **కొరవంజి**
- గొరవలను గురించి **పాల్కురికి సోమనాథుడు** పేర్కొన్నాడు.
- పల్నాటి వీర చరిత్ర **'గంగిరెద్దుల ఆట'**ను వర్ణించింది.
- పల్నాటి వీరచరిత్ర, పాల్కురికి రచనల్లో **'రుంజులు'** రుంజ వాయిద్యాన్ని వాయించేవారని చెప్పబడింది.
- బవనీలు జమిడికను వాయించేవారని క్రీడాభిరామంలో చెప్పబడింది.
- సింహాసన ద్వాత్రింశికలో మాంత్రికత్వం, జలస్తంభనం, బహురూప ప్రదర్శనం మొ॥ వాటిని గురించి ఉంది.

## ❖ తోలుబొమ్మలాట :



- తోలుబొమ్మలాట అతి ప్రాచీన కళల్లో ఒకటి.
- కొండగుహల్లో కొవ్వు దీపాలు వెలుగులో రాతి గోడల మీద నీడలు పడేలా చేసి కథలు అల్లినపుడు ఈ కళ పుట్టింది.
- "తొంబయి ఆమడలైనా పోయి తోలుబొమ్మలాట చూడాలి" అన్న నానుడిని బట్టి తోలుబొమ్మలాట ప్రాధాన్యత తెలుస్తుంది.
- ఈ కళ భారతదేశం నుండి ఇతర దేశాలకు కూడా వ్యాపించింది.
- తోలు బొమ్మలాటలో తెరకట్టి, తెరవెనుక దీపాలు వెలిగించి బొమ్మలతో చక్కగా నాట్యం చేయిస్తారు.
- బృందంలో భర్త రాముడు పాత్రకు వాచకం చెబితే, భార్య సీత పాత్రకు వాచకం చెప్పి వంతపాడుతుంది.
- మిగతా కుటుంబ సభ్యులు మిగిలిన పాత్రలకు అనుగుణంగా పాడుతూ వాచకం చెబుతూ ఉంటారు.
- తోలు బొమ్మలను మేక చర్మాలతో గాని, జింక, దుప్పి చర్మాలతో గాని తయారు చేస్తారు.
- అందుకే తోలు బొమ్మలాటలను **చర్మ నాటకం** అని కూడా పిలుస్తారు.
- మధ్యలో అమర్చిన వెదురుబద్ద ఆధారంగా తోలు బొమ్మలను ఆడిస్తారు.
- హార్మోనియం, తాళాలు, మద్దెలను, వాయించే వ్యక్తులు వంత పాడుతుంటారు.
- మధ్యమధ్యలో వచ్చే కేతిగాడు, జుట్టు పోలిగాడు, బంగారక్క మొదలైన హాస్య పాత్రలు కడుపుబ్బ నవ్విస్తాయి.
- పురాణ, ఇతిహాసాలకు సంబంధించిన కథలను తోలు బొమ్మలాటలుగా ప్రదర్శిస్తారు.

## ❖ వీధి భాగవతం :

- పురాణ గాథలను నాట్య రూపంగా ప్రదర్శించే వారిని **భాగవతులు** అంటారు.
- భాగవతులు అంటే భగవంతునికి సంబంధించిన కథలను ప్రదర్శించేవారని అర్థం.
- మన రాష్ట్రంలో ఈ భాగవతాన్ని ప్రదర్శించేవారిలో వివిధ కులాలకు చెందిన వారుండటం విశేషం.
- వీరిలో ఎర్రగొల్లలు, కూచిపూడి భాగవతులు, జంగాలు, చిందు భాగవతులు, యానాదులు, దాసరులు ముఖ్యులు.
- కూచిపూడి భాగవతం, చిందు భాగవతం, గంటె భాగవతం, ఎరుకుల భాగవతం, శివ భాగవతం, చెంచు భాగవతం, తూర్పు భాగవతం మొదలైనవి ప్రసిద్ధి చెందిన వీధి భాగవత కళారూపాలు.
- తూర్పు భాగవతం తూర్పు ప్రాంతమైన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో నేటికీ సజీవంగా ఉంది.
- పైడితల్లి, ముత్యాలమ్మ, నూకాలమ్మ పండుగలలో దీనిని ప్రదర్శిస్తూ వుంటాయి.
- ఉత్తరాంధ్ర మాండలికంలో తూర్పు భాగవతం వినసొంపుగా ఉంటుంది.
- వరద ఆదినారాయణ, బొంతాల కోటి జగన్నాథం, దూడల శంకరయ్య, మీగడ దాలయ్య, కాలుగంటి వెంకటస్వామి మొదలైన ఈ కళలో సుప్రసిద్ధులు.

## ❖ తప్పెటగుళ్ళు :



- ఉత్తరాంధ్రలో ఎక్కువగా కనిపించే జానపదకళ **తప్పెటగుళ్ళు**.
- ఈ ప్రదర్శన సమయంలో రంగుల బనియన్లు ధరించి, కాళ్ళకు గజ్జెలు కట్టుకొని, రంగు నిక్కర్లు వేసుకుంటారు.
- రేకుతో గుండ్రంగా తయారు చేసిన తప్పెట గుండ్లను గుండెకు కట్టుకుంటారు. రెండు చేతులతో ఉధృతంగా వాయిస్తారు.

☞ వలయాకారంగా తిరుగుతూ, లయబద్ధంగా 20 మంది వరకూ కళాకారులు ఉంటారు. నాయకుని అనుసరిస్తూ, వలయాకారంగా తిరుగుతూ వీరు చేసే నృత్యం అద్భుతంగా ఉంటుంది.

☞ పతాక స్థాయికి చేరిన తర్వాత వీరు చేసే విన్యాసాలు ఆకట్టుకుంటాయి.

☞ రామాయణ, భారత, భాగవత పురాణాలలో గల గాథల్ని గేయాలుగా అల్లుకుంటారు.

☞ వీరిది మౌఖిక సాహిత్యం. మాండలిక యాసలతో వీరు పాడే పాటలు, జానపద గీతాలు చాలా బాగుంటాయి.

## ❖ బుర్రకథ :



☞ బుర్రలతో చెప్పే కథను **బుర్రకథ** అంటారు.

☞ ప్రధాన కథకుడు తంబుర వాయిస్తూ, పాడుతూ అడుగులేస్తాడు.

☞ వంతలిద్దరూ గుమ్మెట వాయిస్తూ **తందానా తాన తందాన** అంటూ వంత పడతారు.

☞ వంతలలో ఒకరు కథావివరం చెబుతుంటే మరొకరు హాస్యం చెబుతూ రక్తి కట్టిస్తారు.

☞ ఆధునిక బుర్రకథకు ఆద్యుడు బుర్రకథా పితామహుడు **షేక్ నాజర్** తెలుగు వారి కీర్తిని ప్రపంచం నలుదిశలా వ్యాపింపజేశాడు.

## ❖ హరికథ :



☞ ఆంధ్ర దేశంలో ప్రజాదరణ పొందిన జానపద కళారూపం **హరికథ.**

☞ దీనిలో ఒకే వ్యక్తి అన్ని పాత్రలలోనూ రసవత్తరంగా నటిస్తాడు.

☞ చేతిలో చిడతలు – కాళ్ళకు గజ్జెలు – పట్టు పీతాంబరాలు – మెడలో దండ – నుదుట బొట్టు – ఇది హరి కథకుని వేషం.

☞ కథకుడు నోటితో వాచకం చెబుతూ, మృదు మధురమైన గానం పాడుతూ ముఖంలో సాత్వికం, కాలితో నృత్యం, చేతులతో అంగికం ఏక కాలంలో ప్రదర్శిస్తూ అభినయిస్తాడు.

☞ మునిపల్లె సుబ్రహ్మణ్యం కవి రచించి **ఆధ్యాత్మిక రామాయణం** తొలి హరికథ.

☞ హరికథా పితామహుడు **ఆదిభట్ల నారాయణ దాసు** హరికథకు ప్రపంచ ప్రఖ్యాతిని తీసుకువచ్చారు.

## ❖ కోలాటం :



☞ ఇది భజన సంప్రదాయానికి చెందిన జానపద కళారూపం.

☞ కోల అనగా **కర్ర** అని అర్థం.

☞ కర్రలతో ఆడుతూ చేసే భజన కోలాటం.

☞ ఇది ఒక బృంద నృత్యం.

☞ కళాకారులు చేతిలో కోలాటం కర్రలు పట్టుకుని నిల్చుంటారు. వారి మధ్యలో జట్టు నాయకుడు ఈలవేస్తూ ఏ పదానికి ఏ నాట్యం చేయాలో, ఏ దరువుకు ఎలా స్పందించాలో చెబుతూ ప్రదర్శన నడిపిస్తాడు.

☞ ఒకరికొకరు కర్రలు తాకిస్తూ శృతి తప్పకుండా వాయిస్తారు.

## ❖ బుడబుక్కలు :



☞ తెలతెలవారుతుండగా వీధుల్లో తిరుగుతూ క్షుద్రశక్తులను పారద్రోలే బుడబుక్కల వారి గురించి తెలుగు ప్రజలందరికీ తెలుసు.

☞ వీరు సంచార జాతులకు చెందినవారు. జోస్యం చెప్పడం, తాయెత్తులు కట్టడం వీరి వృత్తి. సాధారణ దినాల్లో భిక్షాటన చేస్తారు.



### ❖ జంగాలు :

- తెలుగు గేయ సాహిత్యంలో పద్యాలను, కీర్తనలను యక్షగాన పద్ధతిలో వీరు గానం చేసిన వీరజంగం కథలు ప్రసిద్ధి పొందాయి.
- ప్రాచీనకాలం నుంచి జానపద సాహిత్యం వీరి వలన ఊపిరి పోసుకుంది.
- వీరు ప్రముఖంగా శైవగాథల్నే వీరావేశంగా చెబుతారు.

### ❖ బుడగ జంగాలు :

- నంది ఉన్న గంటను వాయిస్తూ శివుడిని గూర్చిన జానపద గేయాలను పాడుతూ విభూతిని పంచుతూ భిక్షాటన చేస్తారు.
- వీరు శివభక్తులు. వీరిని జంగమ దేవరలు అని పిలుస్తారు.

### ❖ బాలసతులవారు :

- తెల్లవారుజామున గంట మ్రోగిస్తూ శంఖనాదంతో శివునిపై గీతాలు పాడుతూ గ్రామ ప్రజలను మేల్కొల్పుతారు.
- ఇలా వీరు ప్రతి గ్రామంలోనూ యాచిస్తూ జీవనం సాగిస్తారు.

### ❖ చెక్క భజన :

- గ్రామాల్లో తీరికవేళల్లో ప్రదర్శించే కళ.
- చెక్కలతో తాళంవేస్తూ, గజ్జెల కాళ్ళతో నృత్యంచేస్తూ దేవుని ప్రమిదని పట్టుకొని పాటలు పాడతారు.

### ❖ రంగం (గద్దె) :

- జాతరల్లో వేల్పుల స్త్రీలు గద్దెను ఎక్కి భవిష్యత్‌ను చెబుతారు. దేవుని మనుషులుగా వీరికి పేరు.
- జాతరల్లో గణాచారులతో కలసి చిందేసి దేవాలయం వద్ద వున్న గద్దెను ఎక్కి గ్రామానికి జరగబోయే శుభాలు, అరిష్టాల గురించి భవిష్యత్‌ను చెబుతారు.

### ❖ వీధి భాగోతం :

- పురాణ ఇతిహాసాల నుండి చిన్నకథను తీసుకొని ఆ సన్నివేశం తగ్గట్టుగా వేషధారణ ధరించి దానికనుగుణంగా నాటక రూపంలో చూపడాన్ని భాగవతి అంటారు.
- 'ఆరె' తెగవారు ఆరె భాషలో వీధి భాగవతాన్ని చెబుతారు.

### ❖ యానాది భాగవతం :

- యానాదులు చెప్పేది యానాది భాగవతం.
- చెంచులక్ష్మీ కథనే వీరు అత్యంత రమ్యంగా చెబుతారు. దీనిని **గరుడాచల భాగవతం**గా పిలుస్తారు. వీరు నృత్యం చేస్తూ కథాగానం చేస్తారు.



### ❖ సాతాను వైష్ణవులు :

- విష్ణువును గూర్చి పాటలు పాడుతూ యాచిస్తారు.

### ❖ గంగిరెద్దులాట :

- పూజ గొల్ల కులానికి చెందిన కళాకారులు నిర్వహించే ప్రదర్శన గంగిరెద్దులాట.
- ఒక వ్యక్తి గంట వాయిస్తూ గంగిరెద్దును ఆడిస్తుంటారు. మరో ఇద్దరు వ్యక్తులు సన్నాయి, డోలు వాయిస్తూ సహకరిస్తుంటారు.

### ❖ సాధనా శూరులు :

☞ పద్మశాలీలను యాచిస్తూ వారి అనుమతితో ప్రతి గ్రామంలోనూ ఇంద్రజాల ప్రదర్శన చేసే వారిని **సాధనా శూరులని** వ్యవహరిస్తారు.

### ❖ దొమ్మరాట :

☞ దొమ్మరివారు గ్రామాల కూడళ్ళలో ప్రదర్శించే కళ. సోమన పండితారాధ్యచరిత్రలో ప్రస్తావించిన కళ.

☞ డోలు వాయిస్తుండగా వెదురుగడలకు కట్టిన తాళ్ళపై నడుస్తారు.

☞ బండలను చాతీపై ఉంచుకొని బద్దలు చేయడం, ఇనుప చువ్వలను వంచడం, శరీరాన్ని వివిధ భంగిమల్లో వంచడం వంటి సర్కస్ తరహా ప్రదర్శన చేస్తారు.

### ❖ రంజు కళాకారులు :

☞ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన ఆశ్రిత కులాలైన రంజు, పనస, సమయాలు చేసే ప్రదర్శన అద్భుతంగా ఉంటుంది.

☞ వీరు రంజు అనే వాయిద్యాన్ని వాయిస్తూ వీరబ్రహ్మం కథ, విశ్వకర్మ పురాణం చెబుతారు.

### ❖ మందెచ్చు కళాకారులు :

☞ యాదవ కులానికి చెందినవారు మందెచ్చు కళాకారులు.

☞ వీరు ఒల్లమాదేవి జానపద కథను గానం చేస్తారు.

☞ ప్రధాన కథకుడు ఒక చేతితో కత్తి, మరో చేతితో చిరుతలు పట్టుకుని కథాగానం చేస్తాడు.

☞ మరో ఇద్దరు ఒకరు కత్తి, మరొకరు కర్ర పట్టుకుని కథకునికి వంత పాడతారు.

### ❖ బండారు కళాకారులు :

☞ పెరిక కులానికి చెందిన ఆశ్రిత కులాలవారు పెరికజాతి పురాణం
కథ చెబుతారు. ఈ ప్రదర్శనలో వాద్య సహకారం లేకుండానే కథాగానం సాగుతుంది.

☞ ప్రధాన కథకుడు పాడుతూ కథ చెబుతుంటే మరో ఇద్దరు ఊ కొడుతూ సహకారం అందిస్తారు.

### ❖ వీరముష్టివారు :

☞ వీరు కోమట్లను, జంగాలను యాచించి బ్రతికేవారు.

☞ కోమట్ల ఇలవేల్పయిన **శ్రీ కన్యకాపరమేశ్వరి** గురించిన పాటలు పాడడం చేత కోమట్లు వీరిని ఎక్కువగా ఆదరిస్తారు.

☞ వీరే కాకుండా సాతానులు, బలసంతువారు, జోగులవారు, బుడబుక్కలవారు, భిక్షకులంతా వివిధ జానపద ప్రక్రియలను తరతరాల నుంచి కాపాడుకుంటూ వస్తున్నారు.

### ❖ డోలి కళాకారులు :

☞ గిరిజనులైన కోయ తెగ పుట్టుక, వంశమూల పురుషుల చరిత్రను చెప్పేవారు డోలి కళాకారులు.

☞ వీరిని **ఇరిటోళ్ళు, నాగస్తంభం** వారని కూడా పిలుస్తారు.

☞ కోయలకు వీరు ఆశ్రితులు. వీరు కోయల్లో మూడో గట్టుకు చెందిన మూల పురుషుడు **పేరం బోయరాజు** కథను చెబుతారు. **డోలు** వీరి ప్రధాన వాయిద్యం.

### ❖ పెద్దమ్మలోళ్ళు :

☞ సంచారజాతికి చెందిన మహిళా కళాకారులే పెద్దమ్మలోళ్ళు.

☞ వీరు ఇద్దరు, ముగ్గురు కలిసి ప్రదర్శన నిర్వహిస్తారు. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ఒక చేతిలో ఉంచుతారు. మరో కళాకారిణి డోలును గీరుతూ శబ్దం చేస్తుంది.

☞ వీరితో పాటు మరో కళాకారుడు వీరతాటిని పట్టుకుని విసురుతూ ఉంటాడు.

- విగ్రహాన్ని తలపై పెట్టుకున్న స్త్రీ లయబద్ధంగా డోలు శబ్దానికి అడుగులు వేస్తుంది.
- నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన విప్లవయోధుడు పండుగ శాయన్న వీరగాథను వీరు గానం చేస్తూ ప్రదర్శన నిర్వహిస్తారు.

### ❖ జోగాట :

- హరిజనుల్లో ఒక తెగ అయిన జోగులు దీనిని ఆడతారు.
- వీరు సంతోష సమయాల్లో, వేడుకలు ఉత్సవాలప్పుడే కాక తమ జాతివారెవరైనా మరణించినప్పుడు కూడా డప్పులు వాయిస్తూ నృత్యం చేస్తారు.
- నృత్యం చేసేటప్పుడు పిండోత్పత్తి క్రమాన్ని వర్ణింపచేస్తారు.

### ❖ ఢాడీల ప్రదర్శన :

- సంచార జాతులైన బంజారాలనే **లంబాడీలని, సుగాలీలని** అంటారు.
- వీరు బంజారాల మూలపురుషుల జీవిత చరిత్రలు గానం చేస్తూ సంచారం చేసి యాచిస్తూ జీవనం సాగిస్తారు.
- వీరు ఆయా తండాలకు వెళ్ళి అక్కడి కుల పెద్దలను కలసి ప్రదర్శన నిర్వహిస్తారు.
- వీరిని **భట్టు, భట్**లని కూడా పిలుస్తారు. వీరిది బృందగాన రూపం.

### ❖ ఉరుముల నృత్యం :

- ఉరుము (డప్పు) అనే వాద్యం కొడుతూ గంగమ్మ దేవతలకు మేలుకొలుపు పాటలు పాడతారు.
- వీరి వాద్యంతో పూజారికి పూనకం తెప్పిస్తారు.
- గంగమ్మ, కాటమయ్య, బొమ్మయ్య, వీర నారాయణస్వామి గుళ్ళ వద్ద నృత్యం చేస్తారు.
- వీరి వంశంలో ఒక్కరు తప్పకుండా ఉరుమును వాయించడం నేర్చుకోవాలి.

### ❖ గొరవయ్యల నృత్యం :

- కురుబ వంశస్థులు ఈ నృత్యాన్ని చేస్తారు.
- ఇది వీర శైవ మతానికి చెందిన కళారూపం.
- వీరి వంశంలో ప్రతి కుటుంబంలో ఒకరు గొరవయ్యలాగా అలంకరించుకొని అయిదు ఇళ్ళు అడుక్కోవాలి. ఇది వంశపారంపర్యంగా వస్తున్న ఆచారం.

### ❖ దింసా నృత్యం :

- అరకులోయలో గిరిజనులు ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ నృత్యం గ్రామీణ ప్రజల మధ్య సఖ్యత, సుహృద్భావాన్ని పెంపొందిస్తుంది.
- ఈ నృత్యంలో తుండి, మోరి, కిరిడి, తుడుము, డప్పు మొదలైన వాయిద్యాలను వాయిస్తారు.

### ❖ రేల నృత్యం :

- రేలాటని అంటారు. కోయ తెగలో మహిళలు ఈ నృత్యం చేస్తారు.
- ఇది గిరిజనుల సంప్రదాయ నృత్యం. పురుషులు, స్త్రీలు కలిసి ఆడతారు.
- ఈ నృత్యంలో రేల పాట కీలకమైనది. లయకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.



# వేడుకలు

- ☞ తెలుగు ప్రాంతంలో పండుగలు ఋతువులు, కాలాన్ని బట్టి చేసుకుంటారు.
- ☞ వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం కావున ఇక్కడ పండుగలు కూడా వ్యవసాయ నిబంధమైనవే ఎక్కువ.
- ☞ వ్యవసాయ సంబంధమైన పండుగల్లో – **సంక్రాంతి, ఏరువాక పూర్ణిమ, భీష్మేకాదశి** మొ॥ ముఖ్యమైనవి.
- ☞ పండుగలు ప్రజల ఆచార్య వ్యవహారాలు, సంప్రదాయాలు నిలిచి దండకానికి తోడ్పడుతున్నాయి.
- ☞ సాంప్రదాయక ఆటలు, వస్త్రధారణ, అలంకరణలు, ఆహార విహారాలు పండుగలప్పుడు పాటించబడతాయి.
- ☞ ఆంధ్రరాష్ట్రంలో నిర్వహించుకొను పండుగల్లో మతసంబంధమైనవి – **శ్రీరామనవమి వినాయకచవితి, దసరా, దీపావళి** మొ॥
- ☞ క్రైస్తవులు, ముస్లింలు జరుపుకొను మతసంబంధమైన పుస్తకాలు – **క్రిస్టమస్, రంజాన్, మొహరం** మొ॥

### ❖ సంక్రాంతి :




- ☞ దీనిని పెద్ద పండుగగా పిలుస్తారు.
- ☞ భోగి, సంక్రాంతి, కనుమ పేర్లతో ఈ పండుగ మూడు రోజుల పాటు జరుగుతుంది.
- ☞ ఈ పండుగ కాలంలో హరిదాసులు హరికథా గానం చేస్తూ వీధుల్లో తిరుగుతారు.
- ☞ పిల్లలు గాలి పటాలెగరవేస్తారు.
- ☞ యువత కోడి పందాలు, కబడ్డీ పందాలలో పాల్గొంటారు.
- ☞ రైతులు ఎడ్లపందాల్లో, కోళ్ళ పందాలలో పాల్గొనడానికి ఉవ్విళ్ళూరుతుంటారు.
- ☞ స్త్రీలు నెలముందు నుంచే వాకిళ్ళలో రంగవల్లులు అలంకరిస్తారు.
- ☞ గొబ్బెమ్మలు పెట్టి పూజిస్తారు. నోములు చేసుకుంటారు.



### ❖ అట్లతద్ది :

- ☞ శివుని భర్తగా పొందాలని పార్వతీదేవి చేసిన వ్రతం – అట్లతద్ది
- ☞ ఈ వ్రతాన్ని నారదుడు పార్వతికి చెప్పాడు
- ☞ ఈ పండుగప్పుడు ఉయ్యాలలు కట్టి ఆడపిల్లలు ఆడుకుంటారు.
- ☞ గోరింటాకు పెట్టుకొని మంచి భర్త రావాలని కోరుకుంటారు.
- ☞ 11 రకాల పండ్లు తినడం, 11 మార్లు ఊయల లాగడం, 11 మార్లు తాంబూలం వేసుకుంటారు.

### ❖ వినాయకచవితి :



- ☞ భాద్రపద శుద్ధ చవితిని **వినాయక చవితి** అని వ్యవహరిస్తారు.
- ☞ మట్టితో వినాయకుణ్ణి చేసి 21 ఆకులతో పూజిస్తారు.
- ☞ మరాఠీల ప్రభావంతో వినాయక చవితిని సామాజిక ఉత్సవంగా జరుపుకుంటున్నారు.
- ☞ అనంత చతుర్దశి రోజు నిమజ్జనం చేస్తారు.

## ❖ కృష్ణాష్టమి :



☞ విష్ణుమూర్తి అవతారమైన **శ్రీకృష్ణుని** జన్మదినమును **శ్రావణ బహుళ అష్టమి** రోజున జరుపుకుంటారు.

☞ కృష్ణుని పూజించుట, పిల్లలకు గోపిక కృష్ణుల వేషాలు ధరింపచేయుట చేస్తారు.

☞ కోలాటమాడటం, ఉట్లుకొట్టడం, భజనలు, పాటలతో ఆనందంగా పండుగను ఆచరిస్తారు.

☞ ఊయలలు కట్టి కృష్ణుని ఊపుతూ పాటలు పాడతారు. వెన్న, పెరుగు, మీగడ, బెల్లం, నైవేద్యంగా సమర్పిస్తారు.

## ❖ ఉగాది :




Yugadi

☞ చైత్రశుద్ధ పాడ్యమిన తెలుగువారు సంవత్సరాదిగా ఉగాది పండుగను చేసుకుంటారు.

☞ షడ్రుచులతో ఉగాది పచ్చడిని చేసి అందరికీ పంచుతారు.

☞ పండుగ నాటి సాయంత్రం దేవాలయాల వద్ద పంచాంగ శ్రవణం చేస్తారు.

## ❖ శ్రీరామనవమి :




☞ శ్రీరాముని జన్మదినం కారణంగా చైత్రశుద్ధ నవమి నాడు జరుగుతుంది.

☞ కాని ఈ రోజున సీతారాముల కళ్యాణం కూడా భద్రాచలంలో జరుగుతుంది.

☞ భద్రాచలంలో ఆరుబయట పందిళ్ళు వేసి శ్రీరామనవమి చేస్తారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళ్యాణం నిర్వహిస్తుంది.

☞ కుతుబ్‌షాహిల కాలం నుండి ప్రభుత్వం సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను భద్రాచలం పంపడం ఆనవాయితీ.

☞ పూర్వం ఉగాది శ్రీరామనవమి పండుగల మధ్య **వసంతోత్సవం** నిర్వహించేవారు.

## ❖ గురుపౌర్ణమి :



☞ వ్యాసుని జన్మదినం సందర్భంగా **గురుపౌర్ణమి** లేదా **వ్యాసపూర్ణిమ** నిర్వహిస్తారు.

☞ ఆషాడ శుద్ధపూర్ణిమనాడు పెద్దలను, ఉపాధ్యాయులను పూజించే ఆచారముంది.

☞ బౌద్ధులు కూడా ఈ పండుగను ఆచరిస్తారు.

☞ షిర్డి సాయిబాబా దేవాలయాల్లో ఈ పండుగను జరుపుతారు.

## ❖ పీర్ల పండుగ (మొహరం) :



☞ మొహరం అరబ్బీల మొదటి నెల.

☞ మొహరం నెల యొక్క పదవరోజు **'అషురా' దినం**.

☞ మహ్మద్ ప్రవక్త మనుమలు **ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్‌లు**. వీరు హజ్రత్ ఆలీ కుమారులు.

☞ హజ్రత్ ఆలీ వారసుడుగా ఇమామ్ హసన్‌ను ఎన్నుకున్నారు. సిరియా గవర్నర్ అధికార దాహం వలన ఇమాం హసన్ విషప్రయోగం ద్వారా చనిపోయాడు.

☞ తర్వాత మావియా, ఇమామ్ హుస్సేన్‌ల మధ్య కర్బాలా అనే చోట జరిగిన పోరాటంలో నమాజ్ చేసుకుంటున్న ఇమామ్ హుస్సేన్‌ను చంపేశారు.

☞ ఈ సంఘటన మొహరం నెలలోని 10వ రోజు (అషురా) జరిగింది.

☞ ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్‌లకు నివాళులు అర్పిస్తూ జరుపుకునేదే మొహరం.

☞ మొహరం నెలను **షహీద్** (అమరుల) నెలగా వర్ణిస్తారు.

☞ ఈ నెలను పండుగ వలె కాకుండా వర్ధంతిలా, విషాదంగా జరుపుకుంటారు.

### ❖ దసరా :



☞ ఆశ్వయుజ మాసం ప్రారంభంలో దసరా ఉత్సవాలు మొదలవుతాయి.

☞ తొమ్మిదిరోజులు దుర్గాదేవిని వివిధ అలంకారాల్లో పూజిస్తారు. పదవరోజు ఆశ్వయుజ బహుళ దశమినాడు **విజయదశమి** లేదా **దసరా** అని అంటారు.

☞ దసరా పండుగల్లో పిల్లలు పెద్దలు ఊరి చివర ఉన్న జమ్మిచెట్టును పూజించి ఆకులను తెచ్చి పంచి పెడతారు.

☞ కృష్ణానదిలో తెప్పోత్సవం కూడా నిర్వహిస్తారు.

☞ రాముడు రావణునిపై యుద్ధం ఆరంభించిన రోజుగా, పాండవులు యుద్ధం ఆరంభించిన రోజుగా భావించి ఆయుధ పూజ చేస్తారు.

### ❖ దీపావళి :




☞ ఆశ్వయుజ బహుళ అమావాస్య నాడు జరుపుకునే పండుగ.

☞ దీనిని కొందరు కార్తీక శుద్ధ పాడ్యమినాడు కూడా జరుపుతారు.

☞ తెలంగాణాలో దీనిని **దివ్వెల పండుగ/దీపాల పండుగ** అని అంటారు.

☞ దీపావళి ముందు రోజును **నరక చతుర్దశి** అని అంటారు.

☞ సత్యభామా సమేతుడైన కృష్ణుడు నరకాసురుని సంహరించి ప్రజలకు ఆనందం కలిగించినదానికి ప్రతీకగా ప్రజలు ఇళ్ళను దీపాలతో అలంకరిస్తారు.

☞ లక్ష్మీపూజను జరుపుకొని, తీపి పదార్థాలు పంచుకుంటారు.

### ❖ శివరాత్రి :



☞ శివపార్వతుల కళ్యాణమును, లింగోద్భవాన్ని పురస్కరించుకొని ఈ పండుగను ఆచరిస్తారు.

☞ భక్తులు పగలు ఉపవాసంతో ఉండి రాత్రి జాగరణ చేస్తూ శివాలయాలకు వెళ్ళి మొక్కుతారు.

☞ పూర్వం వీరశైవులు చేసే సాహసకృత్యాలు అరుదుగా అక్కడక్కడా కనిపిస్తాయి.

☞ ప్రభలు కట్టి ఊరేగించడం కూడా ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆచారం.

☞ వేములవాడ, కీసరగుట్ట, ఏడుపాయల వద్ద గల శివాలయాలతోపాటు ఊరూరా ఉన్న శివాలయాలు కూడా గొప్పగా అలంకరించబడతాయి.

# జాతరలు - తిరునాళ్ళు

## ❖ పైడితల్లి సిరిమానోత్సవం :

☞ ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు - పైడిమాంబ లేదా పైడితల్లి అమ్మవారి దేవాలయం ఉన్న ప్రదేశం - **మూడు లాంతర్ల కూడలి.**

☞ పైడిమాంబ సిరిమానోత్సవం ఎప్పుడు ప్రారంభమైనది - **1758.**

☞ ఉత్సవాన్ని నిర్వహించు తిథులు - **విజయదశమి తరువాతి మంగళవారం.**

☞ ప్రస్తుతం పైడిమాంబ దేవాలయంలో పూజారి - **బంటుపల్లి బైరాగి నాయుడు.**

☞ చారిత్రాత్మకంగా పైడితల్లి ఎవరు - **విజయరామరాజు చెల్లెలు**

**సిరిమాను రథం ఊరేగింపు :**



☞ రథానికి పెద్దకొయ్య (సిరిమాను)ను కట్టి దానికి చివర ఒక పీఠాన్ని తగిలిస్తారు.

☞ పూజారి కుర్చీలో కూర్చొని గుడికి ప్రదక్షిణం చేయడం ఉత్సవంలో ప్రధానభాగం.

☞ సిరిమాను 33 మూరలు ఉంటుంది.

☞ ఊరేగింపులో 8 ప్రధానాంశాలుంటాయి.

☞ సిరిమానుకు ముందు బెస్తవారి వల, పాలధార, తెల్లఏనుగు, అంజలిరథం జరుగుతుంటాయి.

☞ భక్తులు పైడితల్లికి ప్రతిగా ఊరేగుతున్న పూజారిపై అరటిపండ్లు విసురుతారు.

☞ సిరిమానోత్సవంలో సిరిమానుకు ముందు జాలర్లు వలను పట్టుకొని శోభాయాత్రలో పాల్గొంటారు.

☞ ఈటెలతో జాలర్లను అనుసరించువారినేమంటారు ? - **పాలధార.**

☞ ఏనుగు ఆకృతిలోని రథం, దానిపై ఏడుగురు స్త్రీ వేషధారులు ఒక పురుషుడు ఉంటారు.

☞ అంజలిరథంపై స్త్రీ వేషధారులు సిరిమానుకు అంజలి ఘటిస్తూ సాగుతారు.

## ❖ తిరుపతమ్మ తిరునాళ్ళు :

☞ కృష్ణాజిల్లా కలిదిండి మండలంలోని పెనుగంచిప్రోలులో లక్ష్మీతిరుపతమ్మ తిరునాళ్ళు జరుపుతారు.

☞ ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి నుండి 5 రోజులు జరుపుతారు.



☞ మొదటి రోజు - ఆలయంలో అఖండ జ్యోతి స్థాపన

రెండవ రోజు - రథంలో గ్రామోత్సవం

మూడవ రోజు - అభిషేకం, కుంకుమార్చన

నాల్గవ రోజు - తిరుపతమ్మ గోపయ్య స్వామి విగ్రహాలను విద్యుత్ ప్రభలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణం చేయించుట.

ఐదవ రోజు - అనిగండ్లపాడులోని కొల్లా శ్రీనివాసరావు ఇంటినుండి సారె తెస్తారు. దాని వెంట వందల బండ్లు పెనుగంచిప్రోలు చేరతాయి.

### ❖ గంగ జాతర :

☞ చిత్తూరు, తిరుపతులలో గంగజాతర వైభవంగా జరుగుతుంది. ఎండా కాలంలో సుమారు 15 రోజులపాటు అనగా జాతరకు ముందు వారం తరువాత వారం పండుగ చేసుకుంటారు. రైతులు కూలీలకు ధాన్యాన్ని నజరానాలు చేస్తారు.

☞ కూలీలు చిత్రవిచిత్ర వేషాలు వేసి రైతులను మెప్పిస్తారు. పులివేషం ఈ జాతరలో ప్రత్యేకమైనది. ఉరిచాకలే గుడిలో పూజారి. ఇతను వేపమండలతో చిన్న పందిరి వేస్తాడు.

☞ పురుషులు స్త్రీ వేషాలు కట్టి గంగమ్మకు దర్శించుకుంటారు. శ్రీకాళహస్తిలో **ఏడుగంగల జాతర** పేరుతో జాతర నిర్వహిస్తారు.

### ❖ ఏలూరు గంగమ్మ జాతర :

☞ ఏలూరులోని గంగమ్మ ఆది మహాలక్ష్మి, పోతురాజు బాబుల జాతర ప్రత్యేకమైనది.

☞ 12 ఏళ్ళకు ఒకసారి నిర్వహించే ఈ జాతరను మూడు నెలలపాటు నిర్వహిస్తారు.

☞ ఊరివాళ్ళ చుట్టాలు, బంధువులు రావడం, పెట్టుపోతలు వైభవంగా ఉంటాయి.

### ❖ రొట్టెల పండుగ :

☞ నెల్లూరు చెరువు బారా షాహీద్ దర్గా వద్ద మొహర్రం పర్వదినాల్లో 4 రోజులపాటు ఈ పండుగను చేస్తారు.

☞ 1930 నుండి ఈ పండుగ జరుగుతున్నట్లు ఆధారాలున్నాయి.

☞ భక్తులు ఏదైనా మొక్కుకుని అది నెరవేరితే మరుసటి సంవత్సరం అదే కోరిక గలవారికి రొట్టెను దానం చేస్తారు.

☞ మిగిలిన వాటిని చెరువులో వదిలేస్తారు.

☞ మతసామరస్యానికి ప్రతీక అయిన ఈ పండుగను ఆర్కోటు నవాబు ప్రారంభించాడు.

# ఆటలు / పాటలు/ గేయాలు

☞ తెలుగువారి వినోదాలు, క్రీడల పరిశీలన వలన తెలుగుప్రజల స్వభావసిద్ధమైన సౌందర్యరక్తి స్పష్టమౌతుంది.

☞ తెలుగుప్రాంతంలో ఆర్థిక పరిస్థితి, వయస్సు, విజ్ఞానమును అనుసరించి ప్రజలు ఆడే ఆట పాటల్లోని కొన్ని భేదాలు :

1. విశ్రాంతి సమయంలో ఆటవిడుపుకోసం ఉద్దేశించినవి.
2. పండుగలు పబ్బాలలో సర్వజనులు సమానంగా పాల్గొనే వినోదాలు.
3. పెండిండ్లు, శుభకార్యాల్లో నిర్వహించే వేడుకలు, క్రీడలు.
4. శ్రీమంతులు మాత్రమే ఆడే క్రీడలు.
5. సార్వజనీనమైన క్రీడలు.



☞ తెలుగు ప్రజల వినోదాల్లో మొదట పేర్కొనవలసినది **– పాట**

☞ పొలములో కలుపుదీసే పడుచులు, పశువుల కాపట్ల, సంపన్నుల ఇండ్లలో తీరికగా ఉన్న స్త్రీలు, బాలికలకు అందుబాటులో ఉన్న వినోదం **– పాట**

☞ తెలుగు ప్రాంతంలో పూర్వకాలంలో ఉన్న పాటలు **– జాజర పాటలు**

☞ తెలుగు ప్రాంతంలో సేద్యం చేస్తూ కూలీలు పాడుకునే పాటలు **– తుమ్మెదపదాలు, పర్వతపదాలు, శంకరపదాలు, నివాళి పదాలు**

☞ ఈ నాటికీ రైతు యువకులు జాజరపాటలు పాడుకుంటున్న ప్రాంతం **– వరంగల్ జిల్లా మానుకోట తాలూకా**

☞ స్త్రీలు ప్రత్యేకంగా పాడుకునే పాటలు **– పెళ్ళిపాటలు, అప్పగింత పాటలు, మంగళ హారుతులు, జోలపాటలు మొదలైనవవి**

☞ స్త్రీ పురుషులు పాడుతూ ఆడుకునే ఆటలకు ఉదాహరణ **– కోలాటం**

☞ మనసుకు ఉల్లాసం కలిగించే వేడుకలు **– ఆటలు**

☞ తెలుగువారికి ప్రత్యేకమైన ఆట **– తోలు బొమ్మలాట**

- తోలుబొమ్మ లాటల్లో ఉండే ఇతివృత్తం **– రామాయణం, భారతం**
- యక్షగానాలనే వీధినాటకాలను ఆడేవారు **– జక్కులు**
- భాగవతంలోని శ్రీకృష్ణలీలలను ఆడేవారు **– భాగోతులు**
- తెలుగు ప్రాంత పల్లెలను రంజిపచేస్తున్న వినోదాలు **– తోలుబొమ్మలాటలు, యక్షగానాలు, భాగోతులు**
- వారానికొకసారి భజనలు చేసి వినోదించుటకు స్థాపించబడునవి **– భజనలు, ఆరుబయట ఆడుకునే ఆటలు**

**ఆరుబయట ఆడుకునే ఆటలు :**

- **రంగులరాట్నం :** పెద్దరాట్నానికి వేలాడే తొట్టెలలో కూర్చొని, ఆ రాట్నంలో గిర్రున తిరుగుతూ ఆనందించే ఆట. సంతల్లో కనిపించే ఈ ఆటలను పెద్ద నగరంలో ప్రతి సంవత్సరం జరిగే ప్రదర్శన (ఎగ్జిబిషన్) ఆవరణలో చూడవచ్చు.
- **గిల్లిదండ :** అతిపురాతనమైన క్రీడా విశేషం. మహాభారతంలో కౌరవులు పాండవులు ఆడినట్లు వర్ణించబడినది. తెలంగాణపు పల్లెటూళ్ళలో దీనిని చిఱ్ఱగోనె అని అంటారు. ఈ ఆటలను ఒక చిన్న కర్రముక్కను పెద్దకర్రతో కొడుతూ ఆడతారు. ఈ ఆటను స్వదేశీ క్రికెటు అని మెచ్చుకోవడం కలదు.



- **కోడెపందెములు :** సంక్రాంతి సందర్భంలో తెలుగు దేశంలో పల్లెప్రజలు ఉత్సాహంగా ఆడే ఆట. శ్రీనాథుని పల్నాటివీర చరిత్ర కావ్యంలో కోడిపందాలు ప్రధాన భూమికను పోషించాయి.
- **బొంగరాలాట :** పిల్లలు నేర్పుతో బొంగరాలు తిప్పడం ఆసక్తిదాయకమైన ఆట. మగపిల్లలాడుకునే ఈ ఆటను గూర్చి శ్రీనాథుని పల్నాటి వీర చరిత్రలో వర్ణించడమైనది.

**ఇండ్లలో ఆడే ఆటలు :**

- **చదరంగం :** కాలక్షేపం కోసం ఇళ్ళలో కూర్చుని ఆడుకునే ఆటలో ముఖ్యమైది చదరంగం. ఈ ఆట భారతదేశంలోనే పుట్టిందని చెప్తారు. కాలక్షేపంతో పాటు బుద్ధి వైశద్యం కోసం ఆడతారు. గజ, తురగ, శకట, పదాతి దళాలనే చతురంగములతో ఆడే ఆట కావున చదరంగమనే పేరు వచ్చినది.
- **పులిజూదం :** పులిజూదంలో 3 రకాలైన ఆటలు ఉన్నాయి. 3 పులులు, 16 మేకలతో ఆడతారు. చిన్న రాళ్ళనో, చింతగింజలనో పులులుగా మేకలుగా తీసుకొని ఆడతారు.
- **దాడి :** ఇద్దరు ఆటగాళ్ళు వరుసగా కాయలు పెడుతూ జరుపుతూ ఆడే ఆట. ఎదుటివారి కాయలను కదలన్వికుండా తన కాయల్లో మూడు మూడు కలిపి గెలుపొందుతారు.
- **పాచికలాట :** అక్ష క్రీడ అనే నామాంతరమున్న ఈ ఆట అతిప్రాచీన కాలం నుండి ఉన్న ప్రజలవినోదం. రుక్మిణీ కృష్ణులు ఆడినట్లు ఉత్తరా హరివంశంలో మనోహరంగా వర్ణించబడినది.
- **పచ్చీసు :** రంగు గుడ్డపై అందంగా కుట్టించి, దాని మీద పూసలతో ఇండ్లను ఏర్పాటుచేసి గవ్వలను వేస్తూ ఆడతారు. స్త్రీలు ఆసక్తిగా ఆడే ఈ ఆట గ్రామీణ సంస్కృతి శోభను ప్రతిబింబిస్తుంది.
- **ఉయ్యాలలూగుట :** బాలబాలికలు, పెద్దలూ మక్కువ చూపే క్రీడ. అట్లతద్ది వంటి పండుగలప్పుడు సమాజికులందరూ కలిసి ఉయ్యాలలు కట్టి ఊగుతారు. ఆరుబయట అందరూ ఊగే ఉయ్యాలలే గాక ఏదో ఒక విధమైన ఉయ్యాలలను అనేక గృహాలలో చూడవచ్చు.

**యుద్ధ విద్యలకు సంబంధించిన క్రీడలు :**

- **గుర్రపుస్వారీ :** గ్రామాల్లో గుర్రపుస్వారీ బాగా అభిమానించిన క్రీడ. ఈ మధ్య ఇతర క్రీడల వలె దీని ప్రాచుర్యం కూడా సన్నగిల్లి పోతుంది.



- **మల్లయుద్ధాలు, కుస్తీలు :** జమీందార్లు, రాజులు, తమ ఆస్థానంలో ప్రవీణులైన మల్ల యోధులను పోషించేవారు. దసరాపండుగ వంటి సందర్భాల్లో మల్లయుద్ధాలను ప్రజల సమక్షంలో నిర్వహించి బహుమతులిచ్చే ఆచారమున్నది.
- **కత్తిసాము :** జమీందార్ల వద్ద సైనిక పటాలంలో పనిచేసేవారు, కత్తిసాములో ఆరితేరినవారు పల్లెల్లో దర్శనమిస్తారు. దసరా పండుగప్పుడు కత్తిసాములో ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తారు.
- **కట్టెసాము :** పల్లెటూర్లోని ప్రతి రైతు విధిగా కర్రను ధరిస్తాడు. వ్యవసాయపు పనుల్లో ఉపకరణంగానే గాక విషపు పురుగుల నుండి రక్షణకు ఉపయోగపడుతుంది. కర్రసాములో ప్రావీణ్యాన్ని పొందినవారు మనపల్లెల్లో కొల్లలుగా కనిపిస్తారు.

## బాలికల ఆటలు

- ☞ **చెమ్మచెక్క ఆట :** ఇది బాలికలు ప్రత్యేకంగా అభిమానించే ఆట. ఇద్దరు ముగ్గురు బాలికలు పాటలు పాడుతూ చేతులు కలుపుతూ ఆడతారు.
- ☞ **అచ్చనగండ్లు :** క్రచ్చకాయలను లేదా గులకరాళ్ళను ఎగురవేస్తూ ఇద్దరూ బాలికలు ఆడుకునే ఆట. అరచేతులతో ఐదు క్రచ్చకాయలను ఒద్దికగా పట్టుకుంటూ ఒక్కొక్క కాయను ఎగురవేస్తు, మిగిలిన వాటిని క్రింద ఉంచుతూ మరలా మొత్తంగా పట్టుకుంటారు.
- ☞ **ఓమన గుంటలు :** బాలికలు, యువతులు ఉత్సాహంగా ఈ ఆటను ఆడతారు ఒక కట్టె దిమ్మెలో పద్నాలుగు గుంటలు చెక్కించి వాటిలో చింతగింజలు ఉంచి వాటిని జరుపుతూ ఆడతారు.
- ☞ **గుజ్జనగూళ్ళు :** మట్టి లేదా ఇసుకలతో గూళ్ళు కట్టుకుంటూ ఆడుకునే ఈ ఆటకూడా బాలికలకు ప్రత్యేకమైనది. రుక్మిణీదేవి చిన్నప్పుడు ఈ ఆటను ఆడినట్లు భాగవతంలో పోతన వర్ణించాడు.
- ☞ **బొమ్మరిండ్లు :** బొమ్మరిండ్లలో కూర్చొని బాలికలు గురుగులతో రకరకాల వంటలు వండి వడ్డించుకున్నట్లుగా వినోదించే ఆట.
- ☞ **గీరన గింజలు :** బాలికలు ఆడుకొని ఆనందించే క్రీడా విశేషము. ముగ్గులు కాలాన్ని బట్టి సందర్భాన్ని బట్టి యువతులు ముగ్గులుపెట్టి ఆనందిస్తారు.
- ☞ **ముగ్గులు :** స్త్రీల కళాభిరుచికి, సౌందర్య రక్తికి మేలి ఉదాహరణలు.

## వినోదాలే వృత్తిగా గలవారు ఆడి చూపే ఆటలు

- ☞ **గంగిరెద్దులాట :** గంగిరెద్దులు అలంకరించి నాదస్వరం, మద్దెలలను వాయిస్తూ ఎద్దులను ఆడిస్తారు. ఇంటింటికీ తిరుగుతూ ఆ ఇంటివారిని పొగుడుతూ, దీవిస్తూ గంగిరెద్దులను ఆడిస్తూ వినోదాన్ని కలుగజేస్తాడు.
- ☞ **పగటి వేషగాళ్ళు :** బహురూపులుగా పిలువబడే పగటివేషగాళ్ళు రకరకాల వేషాలతో ప్రజలను వినోదింపచేస్తారు.
- ☞ **గారడి విద్య :** విప్రవినోదులు సాధనాశూరులు ఇంద్రజాలం చేసి జీవనం చేస్తారు. అద్భుతాలను ప్రేక్షకుల కళ్ళెదుట ఆవిష్కరించి ఆకట్టుకుంటారు.
- ☞ **తోలుబొమ్మలాట :** సమస్త జనులను ఆకర్షించేది. తెలుగువారి ప్రత్యేకత. సన్ననిబట్టనుతెరగా కట్టి ఆ తెరవెనుక పెద్ద దివిటీలు వెలిగింతురు. తెరవెనుక తోలుబొమ్మల కాళ్ళకూ, చేతులకూ దారాలు గట్టి బొమ్మలను నిలబెట్టి దారాలను లాగుతూ దివిటీల వెలుగులో వానిని ఆడింతురు. ఈ తోలుబొమ్మలాటలు రామాయణ, భారతకథలకు సంబంధించినవి. గ్రామీణులను ఎక్కువ ఆకర్షించు కళా రూపము.
- ☞ **యక్షగానాలు :** యక్షగానాలనే వీధి నాటకాలు. ఈ నాటకాలు ఆడేవారిని జక్కులు అని పిలుస్తుంటారు.

  భాగవతములోని కృష్ణలీలలు మొ॥ వానిని ఆడేవారిని భాగోతులని అంటారు. ఎన్నో సంవత్సరాల నుంచి మన పల్లెటూళ్ళ ప్రజలను రంజింపజేస్తున్న వినోదాలు, వేడుకలు, యక్షగానాలు, తోలుబొమ్మలాటలు, భాగోతాలు.

## పాటలు

- ☞ భావం, భాష, ఛందస్సులలో దేశీ లక్షణాలు కలిగియుండి, సంగీతానుగుణమై, సామాన్య ప్రజల నాలుకలపై నాట్యమాడే కవిత్వం – **మధురకవిత్వం**
- ☞ పద్యకవిత కంటే ప్రాచీనమైనది పదకవిత్వం, పదకవిత్వంలో ప్రాచీనమైనది – **పాట**
- ☞ పదములు, తుమ్మెదపదములు, ప్రభాతపదములు, ఆనందపదములు అనే భేదాలను ప్రస్తుతించినవాడు – **పాల్కురికి సోమన**

## గేయం/పాట - శాస్త్రీయం

- ☞ గీతాలలో ఉండు విభాగము – **పల్లవి, అనుపల్లివి, చరణం**
- ☞ భక్తిరసాత్మకమైన సంకీర్తనలు లేదా కృతులలో భేదాలు – **1. ఆధ్యాత్మిక కీర్తనలు**<br>**2. శృంగార కీర్తనలు**
- ☞ శృంగార రస ప్రధానమైన పాటలు – **పదములు, దరువులు, జావళీలు మొ॥**
- ☞ దరువు అనే గీత భేదాన్ని ఎక్కడ వాడతారు– **యక్షగానాలు, హరికథలు.**
- ☞ సరళ వ్యావహారికంలో సాగే శృంగార రసాత్మకమైన తేలికపాట – జావళీ రాజాదులను పలుకరించే గీతం – **హెచ్చరిక.**
- ☞ త్రిపుట, జంపె మొ॥ రేకులలో సగం పరిమితిగల గేయరీతి – **అర్ధ చంద్రిక.**
- ☞ సగం పద్యంగాను, సగం దరువుగాను ఉండే గేయం – **అర్ధపద్యం.**

- ☞ తిరితిల్లానా అనే అన్యదేశీయ గేయం నుండి పుట్టినది – **తిల్లానా**
- ☞ పదకవితా పితామహుడు – **అన్నమయ్య**
- ☞ పద సంగీత కవితా పితామహుడు – **క్షేత్రయ్య**
- ☞ కర్ణాటక సంగీత పితామహుడు – **పురందరదాసు**
- ☞ **కృష్ణమాచార్యుని సంకీర్తనలు** ఆంధ్రభాషలో తొలి గేయ రచనలు.
- ☞ ఆడిన మాటెల్ల అమృతకావ్యముగ, పాడిన పాటెల్ల పరమగానముగా రచనలు చేసినది – **తాళ్ళపాక అన్నమాచార్యులు**
- ☞ తెలుగులో తొలిసారిగా వాడుకభాషలో, జానపద బాణీలో సంకీర్తనలు రచించినది – **అన్నమయ్య**
- ☞ దరువులు, ఏలలు, దవళములు, అర్ధచంద్రికలు మొ॥ దేశీ ఛందోరచనలకు తెలుగులో వెలిసిన లక్షణ గ్రంథం – **సంకీర్తన లక్షణము**.
- ☞ మువ్వ గోపాలునిపై పదాలు వ్రాసిన వాగ్గేయకారుడు – **క్షేత్రయ్య**
- ☞ నారాయణ తీర్థులు వ్రాసిన గీతాలు – **తరంగాలు**.
- ☞ సారంగపాణి పదములలో ఏ భక్తి కనిపిస్తుంది – **కృష్ణభక్తి**
- ☞ కంచర్లగోపన్న కీర్తనల్లో కనిపించుభక్తి – **రామభక్తి**
- ☞ రామాయణాన్ని 800 కృతుల్లో వ్రాసిన వాగ్గేయకారుడు– **త్యాగరాజు**
- ☞ అధ్యాత్మరామాయణ కీర్తనలు వ్రాసినవాడు – **మునిపల్లె సుబ్రహ్మణ్యకవి.**
- ☞ తూము నరసింహదాసు కీర్తనలను ఎవరిపై వ్రాసాడు – **శ్రీరాముడు**.



## గేయం/పాట - జానపదం :

- ☞ బ్రౌన్ సేకరించిన కథా గేయాలు – **పల్నాటి వీరచరిత్ర, బొబ్బిలి కథ, కాటమరాజు కథ, కుమార రాముని కథ, కామమ్మకథ**
- ☞ ఆంధ్రపదములు – పాటలు అనే వ్యాసరచయిత – **టేకుమళ్ళ అచ్యుతరావు**.
- ☞ 'జానపద వాఙ్మయ పరిచయం' గ్రంథ రచయిత – **శ్రీహరి ఆది శేషువు**.
- ☞ సంకలనాలుగా అచ్చయిన కొన్ని స్త్రీల పాటలు –
  కళ్యాణ పాటలు, వేడుకపాటలు, పెండ్లి పాటలు, పూజపాటలు, రామయణపు పాటలు, పౌరాణిక పాటలు, జాజర పాటలు, తలుపు దగ్గర పాటలు.
- ☞ తూమాటి దోణప్ప జానపద గీతాలను గూర్చి వ్రాసిన వ్యాస సంపుటి – **జానపద కళా సంపద**
- ☞ జానపద కళా సంపద గ్రంథంలోని పాటలు – కలుపు పాటలు, రాయలసీమ పల్లె పాటలు, మొహరం గీతికలు, విసురురాతి పాటలు, జట్టిజాము పాటలు.
- ☞ టేకుమళ్ళ కామేశ్వరరావు సంప్రదాయ విజ్ఞానంలో ప్రకటించిన పాటలు – **జోలపాటలు, ఆటపాటలు, పణతి పాటలు మొ॥**.
- ☞ తెలుగువారి పాటల్లో కనిపించే విషయాలు మతపరమైన ఉద్యమాలు, వీరకృత్యాలు, మహాపురుషుల గాథలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, విశ్వాసాలు వినోద సాధనాలు, సౌందర్యం, సంపద, విషాద వృత్తాంతాలు మొదలైనవి.
- ☞ పాట శక్తి, జీవన స్ఫూర్తిని ఎక్కడి నుండి పరిగ్రహిస్తుంది – ప్రజల జీవన స్రవంతి నుంచి
- ☞ తెలుగువారి దైనందిన జీవితంలో కవితా సౌరభాన్ని గుభాళింపచేయునది **– పాట.**

  పొలములో కలుపుతీసే పదుచులు, ఎద్దులను గాసే బాలకులు, సంపన్నులు ఇండ్లలో కావలసినంత తీరిక ఉన్నస్త్రీలు, బాలికలు – పూర్వకాలంలో తుమ్మెదపదాలు, పర్వతపదాలు, శంకపదాలు, నివాళి పదాలు పాడేవారు.

1. **జాజర పాటలు :** సేద్యముచేస్తూ కూలీలు పాడేపాటలు. వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో రైతు యువకులు మక్కువతో పాడుతారు.
2. **పెండ్లిపాటలు :** కూతురిని అత్తమామలకు అప్పగించే సందర్భంలో పాడే అప్పగింతపాటలు మంగళహారతులు.
3. **మేలుకొలుపు పాటలు :** తెల్లవారకముందే లేచి పాడే పాటలు మేలుకొలుపు పాటలు.
4. **జోలపాటలు :** పసిపిల్లలను ఉయ్యాలలో నిద్ర బుచ్చుటకొరకు పాడేపాటలు జోలపాటలు.

1. **అప్పగింత పాట :** "పోయి రాగదమ్మ జానకీ, మా తల్లీ సీత పోయిరాగదమ్మ జానకీ"
2. **జోలపాటలు :** జో అచ్యుతానంద జోజోముకుందా/రారా పరమానంద రామగోవిందా తొలుత బ్రహ్మాండంబు తొట్టి గావించీ నాలుగు వేదాలు ....

**3. మంగళహారతులు :** రామచంద్రా ! నీకు కర్పూర హారతిస్తిని, గైకొను పాముమీదనే పవ్వళించిన స్వాములందర్నీ మరువరిక".
**4. బతకమ్మ పాటలు :** తీరైన పువ్వులనూకోల్ – ఏరీతెచ్చామ్‌కోల్
రంగులపూలన్నీకోల్ – రండి పోదాము కోల్
**5. చిన్నపిల్లలు ఆడుకునేటపుడు పాటలు :** కాళ్ళ గజ్జా – కంకాళయ్య వేగుచుక్క – వెలగామొగ్గ – కాళ్ళూ తీసి – కడగాపెట్టు

- జానపదులు పాడుకునే పౌరాణిక గేయాల్లో అధిక సంఖ్యలో ఉండునవి **– రామయణ , భారత పాటలు.**
- రామయణపు పాటలకు ఉదాహరణ – శాంతి కళ్యాణం, పుత్రకామేష్టి, శ్రీరాముల ఉగ్గుపాట, రాఘవ కళ్యాణం, రాముల వారి అలుక, సుగ్రీవ విజయం, అంగద రాయభారం, లక్ష్మణ దేవర మూర్ఛ, లంకాయాగం, శ్రీరామపట్టాభిషేకం ఊర్మిళాదేవి నిద్ర **మొదలైనవి.**
- సీతాదేవిని గూర్చిన పాటల్లో ముఖ్యమైనవి. **సీత పుట్టుక, సీతాకళ్యాణం, సీతనత్తవారింటికంపుట, సీతసమర్త, సీత శుభగోష్టి, సీతగడియ, సీత వామనగుంటలు, సీతమ్మవారి అలుక, సీత అగ్నిప్రవేశం, సీత చెర** మొదలైనవి.
- భారతానికి సంబంధించిన పాటలు **– ధర్మరాజు జూదం**
- వీరత్వాన్ని దేశభక్తిని ఉద్బోధించి, ఉద్దీపింప చేసే పాటలు **– వీరగీతాలు లేదా చారిత్రక గీతాలు**
- తెలంగాణలో బహుళ ప్రచారంలో ఉన్న చారిత్రకపాటలు **– మియాసాబ్‌కథ, సోమనాద్రికథ, రామేశ్వరరావు కథ, రాణి శంకరమ్మకథ, సలైవెంకట్రెడ్డికథ, సదాశివరెడ్డికథ, పర్వతాల మల్లారెడ్డికథ, సర్వాయిపాపని కథ, బిల్లూరి కొండల్రాయుని కత, కుమారరాముని కథ**
- తెలుగు ప్రాంతమంతటా ప్రాచుర్యంలో ఉన్న వీరగీతాలు **– పల్నాటి వీరుల కథలు, కాటమరాజు కథ, దేశింగురాజుల కథ, బొబ్బిలికథ, పెద్దాపురం కోడిపందాల కథ, అల్లూరిసీతారామకథ**
- హైదరాబాదు విమోచనోద్యమంలో అసువులు బాసిన వీరులను గూర్చి పాడే పాటలు ఏ విభాగానికి చెందుతాయి. **– చారిత్రక గేయాలు**
- భక్తి ప్రధానంగా ప్రజా బాహుళ్యం పాడుకునే పాటలు **– పారమార్థిక గీతాలు**
- పారమార్థిక గీతాలు పాడుకుంటూ జీవనం సాగించేవారు **– జంగంవారు, హరిదాసులు.**
- ప్రసిద్ధమైన పారమార్థిక గీతాలు. **– భద్రాచలరామదాసు కీర్తనలు, తూమునరసింహ దాసు కీర్తనలు, పరాంకుశదాసు, ప్రకాశదాసు, వేంకటదాసు కీర్తనలు**
- పారమార్థిక పాటల్లో అంతర్భాగమయ్యేవి **– పదములు, దరువులు, మేలుకొలుపులు, భూపాళములు, లాలిపాటలు, మంగళహారతులు, స్తోత్రములు, తారావళులు, నామావళులు**
- తెలంగాణ ప్రాంతంలో స్త్రీలు పాడుకునే పారమార్థిక గేయాలు **– బతుకమ్మపాట, బొడ్డెమ్మపాట, నోముల పాటలు**
- వరలక్ష్మీ పాట, శ్రావణ శుక్రవారపు పాట, తులసిపాట, లక్ష్మవత్తుల పాట, కామేశ్వరీ పాటలను పాడుకునేవారు **– స్త్రీలు**
- స్త్రీలు పాడుకునే పాటలు **– లాలిపాటలు, పెళ్ళిపాటలు, బారసాల పాటలు మొదలైనవి**
- పిల్లలను సీతగా, రుక్మిణిగా, గౌరిగా, కృష్ణునిగా, రామునిగా భావించి వారికి ఉపచారాలు చేస్తూ, నిద్రపుచ్చుతూ పాడే పాటలు **– లాలిపాటలు, జోలపాటలు**
- పెండ్లికి సంబంధించిన ఆచారాలు, సంప్రదాయాలు, లాంఛనాలు, పరిహాసాలను వర్ణిస్తూ ఉద్భవించిన గేయాలు **– పెండ్లిపాటలు**
- ప్రసిద్ధమైన పెండ్లి పాటలు **– కట్నముల పాటలు, నలుగు పాటలు, అలక పాటలు, తలుపు దగ్గర పాటలు, బంతుల పాటలు, వధూవరుల పాటలు అవిరేగి పాటలు, ఉయ్యాల వారి పాటలు, అప్పగింత పాటలు**
- తెలుగువారి సాంస్కృతిక జీవనాన్ని ఆవిష్కరించే స్త్రీల పాటలు **– సీతసమర్త, సీత గడియ, సీతమ్మవారి వసంతం, సీతా వామనగుంటలు సుభద్రసారె, రుక్మిణీదేవి సీమంతం, కౌసల్య బారసాల** మొదలైనవి.
- స్త్రీ పురుషులు కాయకష్టం చేస్తున్నప్పుడు శ్రమకలుగకుండా ఉండేందుకు, అలసట చెందకుండా ఉండేందుకు పాడుకునే పాటలు **– శ్రామిక గేయాలు**
- అర్థానికి ప్రాధాన్యత లేకుండా పెద్దల ధ్వనులను అనుకరిస్తూ పిల్లలు పాడుకునే పాటలు **– పిల్లల పాటలు.**
- పిల్లలు ఆటపాటల్లో పాడుకునే పాటలు **– చెమ్మచెక్క, బిత్తి, కోతికొమ్మచ్చి గుడుగుడుగుంజం, బుజబుజరేకులు, గొబ్బిళ్ళు, చిట్టిచిట్టి చిర్ర**
- కరుణరస ప్రధానమైన పాటలు **– ఎరుకల నాంచారమ్మ కథ, రాములమ్మ కథ, సరోజనమ్మ పాట, మూసీ పొంగే పాట మొదలైనవి**

# 3 పదజాలం

## సామెతలు

1. సూటిగా చెప్పదలచుకున్న విషయ వివరణకు సహాయకారి సామెత.
2. విషయం మనస్సుకు బాగా హత్తుకుని పోయేటట్లు పోలికతోనో, దృష్టాంతంతోనో, చెవికి ఇంపుగా చెప్పబడేది సామెత.
3. సంప్రదాయం, వినప్రియత్వం, అనుభవ వివేకం గల సూక్తులే సామెతలు.
4. సామెతలకు ఇతర భాషల్లోని పేర్లు.

| | | |
|---|---|---|
| 1. ఇంగ్లీషు | – | Proverb |
| 2. సంస్కృతం | – | లోకోక్తి |
| 3. తమిళం | – | పళమొళి |
| 4. కన్నడం | – | గాది |
| 5. అరబ్బీ | – | మతాల్ |

5. **నిర్వచనంలు :** సామెతలు సంస్కృతికి ప్రతిరూపాలు. అనుభవాల పేర్ల ద్వారా ప్రపంచ జ్ఞానాన్ని గడించి సంస్కృతి అనే లతపూచిన పూవులే సామెతలు. సంఘానికి, సంస్కృతికి, సామెతలకి విడదీయరాని సంబంధం ఉంది. – ఆర్.వి.యస్. సుందరం.
6. సామాన్యంగా సామెతల్లో ఒక వాక్యమే ఉంటుంది. రెండు మూడు వాక్యాలు గల సామెతలు తెలుగులో కొద్ది మాత్రమే వున్నాయి. అంత్యానుప్రాస, యతి వంటివి సామెతల్లో చూడవచ్చు.
7. శిష్ట సాహిత్యం నుంచి పుట్టినది – గత కాలము మేలు, వచ్చు కాలము కంటెన్.
8. జానపద గేయాలు కథల నుంచి పుట్టినవి – పేదవాని కోపము, పెదవుల తీట దాసుని తప్పు దండంతో సరి.
9. నీతిని ప్రకటించునవి – బాలవాక్కు బ్రహ్మవాక్కు పరుల సొమ్ము పాపిష్టి సొమ్ము.
10. ప్రశ్నార్థకాలు – అందరూ అందలమెక్కితే మోసేదెవరు ? తాయెత్తుకే పిల్లలు పుడితే తానెందుకు ?
11. పురాదేతిహాసాల నుండి పుట్టినవి – రామాయణంలో పిడకల వేట.
12. సామాజిక పరిస్థితులను వివరించేవి – కాశీకి పోయిన వాడు కాటికి పోయినవాడు ఒక్కటే.
13. మానవ స్వభావాన్ని చిత్రించేవి – బావా అని చూడబోతే రావాని కొంగుపట్టుకున్నాట్ట.
14. వృత్తికి సంబంధించినవి – చదువుకున్న వాని కంటే చాకలి మేలు
15. కులానికి సంబంధించినవి – తెల్లకోమటిని, నల్ల బ్రాహ్మణ్ణి నమ్మకూడదు.
16. వాతావరణానికి సంబంధించినవి – కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు.

అంగటిలో అన్నీ ఉన్నాయి అల్లుని నోట్లో శని.
అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు.
అందని పండ్లకు అర్రులు చాచినట్లు
అందరికీ నేను లోకువ నాకు నంబి లోకువ
అందరిదీ ఒకదారి ఉలిపి కట్టెదొర దారి
అందితే సిగ అందకపోతే కాళ్ళు
అంధునకు అద్దం చూపినట్లు
అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తే వాడొకడు
అగడ్తలో పిల్లికి అదే వైకుంఠం
అగ్గిమీద గుగ్గిలం అయినట్టు
అగ్నికి వాయువు తోడయినట్లు
అగ్నిలో మిడత పడినట్లు
అగ్నిహోత్రములో ఆజ్యం పోసినట్లు
అడవిలో కాచిన వెన్నెల ముదిమిన చేసిన పెళ్ళి
అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు
అడిగేవాడికి చెప్పేవాడు లోకువ
అడ్డాలనాటి బిడ్డ గాని గడ్డాల బిడ్డ గాదు
అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న
అతి రహస్యం బట్టబయలు
అదిగో అంటే ఆరు నెలలు
అదిగో తోక అంటే ఇదిగో పులి
అద్దం అబద్దం ఆడుతుందా
అద్దెకు వచ్చిన గుర్రం అగడ్త దాటుతుందా?
అద్దం మీద ఆవగింజ
అనుమానం పెనుభూతం
అనుభవము ఒకరిది ఆర్భాటం మరొకరిది.
అన్నపు చొరవే గాని అక్షరం చొరవ లేదు
అన్నీ సాగితే రోగమంత భోగము లేదు
అప్పు చేసి పప్పు కూడు
అప్పులేనివాడే అధిక సంపన్నుడు
అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి
అయిన వారికి ఆకుల్లోనూ, కాని వారికి కంచాల్లోను
అయిపోయిన పెళ్ళికి మేళాలెందుకు
అయ్యవారిని చేయబోతే కోతయ్యింది
అరఘడియ భోగం ఆర్నెల్ల రోగం
అరచేతిలో వైకుంఠం చూపినట్లు

అవ్వ కావలెను, బువ్వ కావలెను
అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లు
ఆకలి ఆకాశమంత నోరు సూది బెజ్జమంత
ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు
ఆకాశానికి నిచ్చెన వేయుట
ఆడే కాలు, పాడే నోరు ఊరకుండదు
ఆలులేదు, చూలు లేదు కొడుకు పేరు సోమలింగం
ఆడబోయిన తీర్థమెదురైనట్లు
ఆడలేనమ్మ మద్దెల ఓడు అన్నదట
ఆత్రగానికి బుద్ధి మట్టు.
ఆదిలోనే హంసపాదు
ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ
ఆయాసం ఒకరిది, అనుభవం మరొకరిది
ఆరు నెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు.
ఆశకు అంతులేదు.
అంగట్లో అరువు, తలమీద బరువు
అంగిట బెల్లము, ఆత్మలో విషం
అంచుడాబే గాని కోకడాబు లేదు
అ ఆ లు రావు. అగ్రతాంబూలం కావాలి.
అందని ద్రాక్షపళ్ళు పుల్లన అన్నట్లు
ఆశ సిగ్గెరుగదు, నిద్ర సుఖమెరుగదు
ఇంట గెలిచి రచ్చ గెలువు
ఇంటికన్నా గుడి పదిలం
ఇంటి కల ఇల్లాలే చెబుతుంది
ఇంటి చక్కదనం ఇల్లాలే చెబుతుంది
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు
ఇంటి పిల్లికి పొరుగు పిల్లి తోడు
ఇంటి పేరు కస్తూరి, ఇంటిలో గబ్బిలాల కంపు
ఇంటిలో ఈగల మోత, బయట పల్లకీల మోత
ఇంటిలో తిని, ఇంటివాసాలు లెక్కపెట్టినట్లు
ఇంత బ్రతుకు బ్రతికి ఇంటెనుక చచ్చినట్లు
ఇంట్లో పులి, వీధిలో పిల్లి
ఇల్లలకగానే పండుగ అవుతుందా!
ఇచ్చేవాణ్ణి చూస్తే చచ్చిన వాడు లేచాడు
ఇల్లు ఇరకటం, ఆలు మర్కటం
ఇల్లు కట్టి చూడు, పెళ్ళి చేసి చూడు
ఇసుక తక్కెడ పేడ తక్కెడ
ఈతకాయతో తాటికాయ
ఈనగాచి నక్కలపాలు చేసినట్లు
ఉట్టి కట్టుకు ఊరేగుతారా!
ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కుద్దా
ఉడతకేలరా ఊళ్ళో పెత్తనం
ఉడత ఊపులకు కాయలు రాలునా
ఉన్నమాటంటే ఉలుకెక్కువ
ఉపకారానికి పోతే అపకారం ఎదురైనట్టు
ఊరు పొమ్మంటుంది, కాడి రమ్మంటుంది
ఊరికే వస్తే మావాడు మరొకడున్నాడు
ఊరంతా చుట్టాలు, ఉట్టి కట్ట తావులేదు
ఉలి దెబ్బ తిన్న శిలే శిల్పం అవుతుంది
ఎంచబోతే మంచమంతా కంతలే
ఎంచినా ఎరువేది అంటే యజమాని పాదమే
ఎంతవారలైనా కాంతదాసులే
ఎక్కడైనా బావగాని, వంగతోటకాడ మాత్రం కాదు
ఎండకాచిన చోటే వెన్నెల కాచేది
ఎక్కిరించబోయి వెల్లికిలా పడ్డాడంట
ఎలుకలకు పిల్లి సాక్ష్యం చెప్పినట్లు
ఎనుబోతు మీద వాన కురిసినట్టు
ఎవరి గోతిలో వారే పడతారు
ఏటి ఈతకు లంక మేతకు సరి
ఎగదీస్తే బ్రహ్మ హత్య , దిగదీస్తే గో హత్య
ఎద్దును అడిగినా గంత కట్టేది
ఎరను చూపి చేపను లాగినట్లు
ఎవరిబిడ్డరా ఎక్కెక్కి ఏడుస్తుంది
ఎవరికి వారే యమునా తీరే
ఎవరి వెర్రి వారికి ఆనందం
ఏ ఎండకాగొడుగు, ఏ గాలికి ఆ చాప.
ఏకు అయివచ్చి మేకు అయిన తీరు
ఏకులు పెడితే బుట్ట చినుగుతుందా!
ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకుతుంది
ఏ పుట్టలో ఏపాముందో!
ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసినట్టు
ఏట్లో వేసిన ఎంచి పారవేయాలి
ఏటి ఆవలి ముత్యాలు తాటికాయలంత అన్నట్లు
ఏ పాట తప్పినా సాపాటు తప్పదు
ఏనుగు మీద దోమ వాలినట్లు
ఐశ్వర్యానికి అంతం లేదన్నట్లు
ఒక వరలో రెండు కత్తులు ఇమడవు కదా!
ఒక చెయ్యి తట్టితే చప్పుడు అవుతుందా!
ఒకే దెబ్బకు రెండు పిట్టలు
ఒంటికి ఓర్చలేనమ్మ రెంటికి ఓర్చునా
ఒక కలగంటే తెల్లవారుతుందా?
ఒక దెబ్బకు రెండు పిట్టలు
ఓడలు బండ్లు అగును, బండ్లు ఓడలు అగును.
కంచు మోగునట్లు, కనకంబు మ్రోగునా
కడుపు నిండిన వానికి గారెలే చేదు
కత్తి పోటు తప్పినా కలం పోటు తప్పదు
కననిది బిడ్డగాదు, కట్టనిది చీరకాదు
కలిగిన వానికి అందరూ చుట్టాలే
కామెర్ల రోగికి లోకమంతా పచ్చనే
కాలే కడుపుకు మండే గంజి
కంచం అమ్మి మట్టెలు కొన్నట్టు
కంచే చేను మేస్తే ఏలాగు!
కందకు లేని దురద కత్తిపీట కెందుకు?
కక్కు వచ్చినా కళ్యాణ గడియ వచ్చినా ఆగవు
కట్టె వంకరను పొయ్యి తీరుస్తుంది
కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.
కత్తి మీద సాము
కన్ను ఉండగా పాప తీయుట
కయ్యానికయినా వియ్యానికయినా సమవుజ్జీ ఉండాలి
కలిమిలేములు కావడి కుండలు
కాకరచెట్టుకు పానకం పోసినట్టు
కాకి బిడ్డ కాకికి ముద్దు గదా!
కాకి ముక్కుకు దొండపండు
కాకి గూటిలో కోయిల పిల్ల వలె
కాగల కార్యం గంధర్వులే తీర్చుట
కాచే చెట్టుకే రాళ్ళ దెబ్బలు
కార్యం అయ్యేదాకా గాడిద కాళ్ళైనా పట్టాలి.
కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి.
కాలు జారినా తీసుకోగలం నోరు జారితే తీసుకోలేం.
కాశీకి పోయినా కర్మ తప్పదు
కాశీకి వెళ్ళి గాడిద గుడ్డును తీసుకువచ్చినట్టు
కాసుంటే మార్గం ఉంటుంది.
కీలెరిగి వాత పెట్టినట్టు
కుక్క కాటుకు చెప్పుదెబ్బ
కుక్క తోక పట్టుకొని గోదారీదినట్టు.
కూటికి పేదయితే గుణానికి పేదా?
కూర ఎంతైనా కూడు కాదు.
కూసేగాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్లు.
కొండంత తెలివి కంటె గోరంత కలిమి మేలు!
కొండ నాలుకకి మందువేస్తే ఉన్న నాలుక ఊడింది.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు
కొండవీటి చేంతాడంత
కొంపలంటుకున్న తరువాత నుయ్యి తవ్వుట.
కొట్టి కోలాహలం చేసినట్టు
కొత్త అప్పుకుపోతే పాత అప్పు బయటపడ్డట్టు
కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు

కొన్నది వంకాయ కొసరింది గుమ్మడికాయ
కొరివితో తల గోక్కున్నట్టు.
కొత్తొక వింత, పాతొక రోత
కొనగా తీరనిది కొసరగా తీరునా!
కోడి గుడ్డుకు ఈకలు లాగినట్టు
కోడి నలుపైనా గుడ్డు తెలుపే
కోడిగుడ్డు పగలకొట్ట గుండ్రాయి కావలెనా?
కోతికి అద్దం చూపినట్లు
కోటి విద్యలు కూటి కొరకే
కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డునాకినట్టు
కోతికి కొబ్బరికాయ దొరికినట్టు
కోతి పుండు బ్రహ్మరాక్షసి.
క్షేత్ర మెరిగి విత్తనం, పాత్ర యెరిగి దానం.
గతిలేనమ్మకు గంజియే పానకం.
గంతకు తగిన బొంత.
గతిలేనమ్మకు మతిలేని మొగుడు.
గాజుల బేరం బువ్వకు సరి.
గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు
గాడిద పుండుకు చూడిద మందు
గాలిలో మేడలు కట్టినట్లు
గుఱ్ఱానికి గుగ్గిళ్ళు తిననేర్పవలెనా
గొఱ్ఱె ఏడిస్తే తోడేలుకు విచారమా
గుండ్రాయిదాస్తే పెళ్ళి ఆగిపోతుందా!
గుడినీ గుడిలో లింగాన్నీ మింగేశాడు.
గుడ్డి కన్నా మెల్ల మేలు.
గుడ్డి ఎద్దు చేనులో పడ్డట్టు.
గుడ్డు వచ్చి పిల్లిను వెక్కిరించినట్టు
గురువుకే పంగనామాలు పెట్టినట్టు.
గుర్రం గుడ్డిదైనా దాణా తప్పదు.
గోచీకి పెద్దది అంగవస్త్రానికి చిన్నది
గోటితో పొయ్యేది గొడ్డలి దాక వచ్చింది
గోడలకు చెవులుంటాయి
గోరంత దీపం కొండంత వెలుగు
గోరు చుట్టు మీద రోకటి పోటు
చంద్రునికో నూలుపోగు
చందమామను చూచి కుక్కలు మొరిగినట్లు
చక్కనమ్మ చిక్కినా అందమే!
చచ్చిన వాని కళ్ళు చారెడు
చచ్చిన వాని పెళ్ళికి వచ్చిందే కట్నం
చదవేస్తే ఉన్న మతి పోయినట్టు
చాపకింద నీరులాగా!
చింత చచ్చినా పులుపు చావదు.

చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీద.
చీకటి కొన్నాళ్ళు, వెన్నెల కొన్నాళ్ళు.
చెవిటి వానివద్ద శంఖం ఊదినట్టు.
చెట్టు ముందా విత్తు ముందా అన్నట్టు
చక్కెర పందిట్లో, తేనెవాన కురిసినట్లు.
చేతిలోది లేత చేలోది ముదరు.
చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ.
జుట్టున్నమ్మ కొప్పెంతైనా పెడుతుంది.
జోగీ యోగీ రాచుకుంటే బూడిద రాలుతుంది.
డబ్బులేని వాడే ముందు పడవక్కేది!
తడిగుడ్డతో గొంతు కోయుట.
తనదాకవస్తేగాని తలనొప్పి బాధ తెలీదు!
తన దీపమని ముద్దు పెట్టుకొన్నట్టు.
తన్నితే బూరెల గంపలో పడ్డట్టు.
తన్నుమాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం.
తల తాకట్టు పెట్టుట.
తలపాగా చుట్టడం రాక తల వంకరన్నట్టు.
తలప్రాణం తోకకు వచ్చుట.
తలుపులేని ఇంట్లో కుక్క దూరినట్లు.
తన బలము కన్నా స్థాన బలము మిన్న
తల్లి పుట్టిల్లు మేనమామ దగ్గర పొగిడినట్టు
తల్లి గూనిదైతే పిల్ల గూనిదౌనా!
తాచెడ్డ కోతి వనమెల్ల చెరచినట్లు.
తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరవు.
తాడిచెట్టు కింద పాలు తాగినట్టు
తాడిని తన్నువాడిని తలదన్నే వాడుంటాడు.
తాతకు దగ్గులు నేర్పదగునా!
తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు.
తాను వలచింది రంభ, తా మునిగింది గంగ.
తానొకటి తలస్తే దైవమొకటి తలచును.
తినబోతూ రుచి అడగనేల!
తిండికి ముందు తగువుకు వెనుక.
తిలా పాపం తలో పిడికెడు.
తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.
తుపాకి కడుపున ఫిరంగి పుట్టినట్లు
తెడ్డు వుండగా చెయ్యి కాల్చుకున్నట్లు.
త్రాడు చాలదని బావి పూడ్చుకున్నట్లు
తులసి వనంలో గంజాయి మొక్క
తెగించిన వానికి తెడ్డే లింగం.
దంచినమ్మకు బొక్కిందే దక్కుడు
దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షు.
దీపముండగనే ఇల్లు చక్కబెట్టుకోవలె.
దున్నపోతు ఈనిందంటే దూడను కట్టమన్నట్టు

దురాశ దుఃఖానికి చేటు.
దూరపు కొండలు నునుపు
దొంగకు తేలుకుట్టినట్టు
దొంగకు దొంగబుద్ధి, దొరకు దొర బుద్ధి
దొంగ చేతికి తాళం ఇచ్చినట్టు.
దాసుడి తప్పుదు దండంతో సరి.
దీపం పేరు చెబితే చీకటి పోతుందా.
దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలే.
నారు పోసినవాడే నీరు పోస్తాడు.
నిండుకుండ తొణకదు.
నిజమాడితే నిష్ఠూరం.
నిప్పు ముట్టనిదే చెయ్యి కాలదు.
నిప్పు లేనిదే పొగరాదు.
నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు.
నుదుట రాసి నోట పలికించుట.
నోరు మంచిదయితే ఊరు మంచిదే అగును.
పట్టుచీర ఎరువిచ్చి పీట పట్టుకు తిరిగినట్టు.
పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరి.
పాలుపోసి పెంచినా పాముకు విషం పోదు.
చావుకూ పెళ్ళికీ ఒకటే మంత్రమన్నట్లు.
చేపపిల్లకు ఈత నేర్పవలెనా.
చేసేవి శివపూజలు చెప్పేవి అబద్ధాలు.
జానెడు ఇంట్లో మూరెడు కర్ర.
జింక కన్నీరు వేటగానికి ముద్దా!
జిల్లేడు చెట్టుకు పారిజాతాలు పూయునా.
జీతం లేకుండా తోడేలు మేకలు కాస్తానన్నదట
పిండి కొద్దీ రొట్టె.
పిచ్చి కుదిరింది తలకి రోకటి చుట్టమన్నట్టు.
పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమా!
పిట్ట కొంచెం కూత ఘనం.
పిడుక్కీ బియ్యానికీ ఒకే మంత్రం.
పల్ల కాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ.
పిల్లికి ఎలుక సాక్ష్యం చెప్పుట.
పిల్లికి చెలగాటం ఎలుకకి ప్రాణ సంకటం.
పుండుమీద కారం జల్లినట్టు.
పులిని చూచి నక్క వాతపెట్టుకొనుట.
పుల్లయ్య వేమవరం వెళ్ళినట్టు
పువ్వు పుట్టగనే పరిమళిస్తుంది.
పూలమ్మిన చోటనే పుల్లలమ్మవలసి రావడం
పూలవాసన నారకు పట్టినట్టు
పెదవి దాటితే పెన్న దాటినట్టు.
పెనంలోంచి పొయ్యిలో పడ్డట్టు
పెరుగుట విరుగుట కొరకే

పేదవాని కోపం పెదవికి చేటు
పేనుకు పెత్తనం ఇస్తే తలంతా తెగ గొరిగిందట!
బతికి ఉంటే బలుసాకు తిని బతకవచ్చు.
బూడిదలో పోసిన పన్నీరు.
బోడితలకు మోకాలుకు ముడి
భక్తిలేని పూజ పత్రిచేటు
మంచమున్నంతవరకు కాళ్ళు చాచుకో!
మంచి వానికి మాటే మందు
మంత్రాలకు చింతకాయలు రాలుతాయా!
మగ్గం చేసిన తప్పు సాలె తీర్చాలి
మనసుంటే మార్గం ఉంటుంది.
మనిషి కాటుకి మందులేదు.
నడమంత్రపు సిరి నరాల మీద పుండు.
నరుని కంట నల్లరాయి పగులును.
నవ్విన నాపచేనే పండుతుంది.
నా చేతి మాత్ర వైకుంఠయాత్ర
నిండిన కడుపు నీతి ఎరుగదు.

నిప్పు ముట్టనిదే చేయి కాలదు.
నెత్తిన నోరుంటే పెత్తనం సాగుతుంది.
నోరు కల్లల పుట్ట పేరు హరిశ్చంద్రుడు.
పంట చేను విడిచి పరిగ ఏరినట్టు
పండాకుని చూచి పసరాకు నవ్వినట్టు.
పండిత పుత్ర పరమ శుంఠ
పంది బలిసినా నందితో సమానమా
పైసలు ఇచ్చి పాపం కొనుక్కొన్నట్టు.
పాలు త్రాగి రొమ్ము గుద్దినట్టు.
ముంజేతి కంకణానికి అద్దం దేనికి?
ముందుకు పోతే నుయ్యి, వెనక్కు పోతే గొయ్యి.
ముక్కు పిండి వసూలు చేయటం.
మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు.
మెరిసేదంతా బంగారం కాదు!
మొక్కై వంగనిది మ్రానై వంగునా!
మొరుగుతున్న కుక్క కరవదు కదా!
మోసేవానికే తెలుసు బరువు.

రాజు కొట్టగా మొగసాలకు మొఱపెట్టుట.
రాయి గుద్దనేల, చేయి నొవ్వనేల
రెక్కాడితే గాని డొక్కాడదు.
రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు
డోలు వచ్చి మద్దెలతో మొరపెట్టినట్టు!
రౌతు కొద్ది గుఱ్ఱం
లంకమేత గోదారీత
లావుమీద ఒంపు తెలియదు
వడ్లగింజలో బియ్యపు గింజ
విరిగే దానికంటే వంగేదే మేలు
విసన్న చెప్పిందే వేదం!
శంఖంలో పోస్తేనే గాని తీర్థం కాదు!
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు
సముఖాన రాయభారమేల?
సిరిరా మోకాలొడ్డినట్టు.
సొమ్మొకడిది సోకొకడిది
స్థానబలిమి గాని తన బలిమి కాదు.

## అభ్యాసము

**1. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి' అన్నది**
1) జాతీయం 2) సామెత ***(TET-2012)***
3) పలుకుబడి 4) పదబంధం

**2. 'కరి మ్రింగిన వెలగపండు' ఈ సామెతలో 'కరి' అంటే ?**
1) చేయి 2) మొసలి ***(TET-2011)***
3) ఏనుగు 4) చీడపురుగు

**3. సంస్కృత భాషలోని ఈ పదం నుండి 'సామెత' పుట్టింది.**
1) నమత 2) గమత 3) సమత 4) ప్రహిత

**4. సామెతలను సంస్కృత భాషలో ఏమంటారు?**
1) ప్రమేళిక 2) ప్రహసనం 3) నాశిక 4) లోకోక్తి

**5. కోతికి ....... కాయ ఇచ్చినట్టు**
1) జామ 2) కొబ్బరి 3) దోస 4) దానిమ్మ

**6. రాజుల సొమ్ము ....... పాలు.**
1) నీళ్ల 2) నేతి 3) రాళ్ళ 4) సేవకుల

**7. చేతులు కాలిన తరువాత ....... పట్టుకున్నట్లు**
1) చిగుళ్ళు 2) పూలు 3) నీళ్ళు 4) ఆకులు

**8. పిట్టకొంచెం ....... ఘనం**
1) బండి 2) కూత 3) తోక 4) ఈక

**9. రౌతు కొద్దీ గుర్రం ....... కొద్దీ రెట్టె**
1) నీటి 2) వెన్న 3) పిండి 4) గంజి

**10. నిజం దేవుదెరుగు ....... పల్లమెరుగు**
1) పాలు 2) వాయువు 3) నీరు 4) తేనె

**11. కలసి ఉంటే కలదు సుఖం. ఇది ఏవాక్యం?**
1) జాతీయం 2) సామెత 3) నాగుడి 4) పొడుపు కథ

**12. పోరు నష్టం ....... లాభం**
1) పాలు 2) పంట 3) పని 4) పొందు

**13. అడుసు తొక్కనేల ....... కడుగనేల**
1) కాలు 2) కడుపు 3) చేయి 4) ఏదీకాదు

**14. అత్తసొమ్ము ....... దానం చేసినట్లు**
1) బావ 2) కొడుకు 3) అల్లుడు 4) మామ

**15. అంగట్లో అన్నీ ఉన్నా ....... నోట్లో శని.**
1) అల్లుడి 2) చెల్లెలి 3) మామ 4) బావమరిది

**16. వానరాకడ ....... పోకడ తెలియదు**
1) త్యాగం 2) ప్రాణం 3) బండి 4) దానం

**17. గోరంత ....... కొండంత వెలుగు**
1) ఇల్లు 2) దీపం 3) ప్రమిద 4) స్తంభం

**18. గుర్రం ....... దాణా తప్పదు**
1) మూగదైనా 2) కుంటదైనా 3) చెవిటిదైనా 4) గుడ్డిదైనా

## జవాబులు

1\. 2 2. 4 3. 3 4. 4 5. 2 6. 3 7. 4 8. 2 9. 2 10. 3
11\. 2 12. 4 13. 1 14. 3 15. 1 16. 2 17. 2 18. 4

# జాతీయాలు

1. **ఆరునూరగు :** అసాధ్యమైనదైనా సాధ్యమౌతుందేమో గాని ప్రస్తుత విషయం జరుగదు అనే అర్థంలో ఈ జాతీయాన్ని వాడుతారు.
2. **మూణ్ణాళ్ళ ముచ్చట :** శాశ్వతమనుకొన్నది మధ్యలోనే నశించడం. అనగా తాత్కాలికానందం మాత్రమే కలిగిస్తుందన్న సందర్భంలో దీన్ని వాడుతారు.
3. **రసాభాసం :** చక్కగా ఆనందం పొందుచున్న సమయంలో ఆటంకం కలిగిందని చెప్పవలసి వచ్చినప్పుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
4. **ఎవరికి వారే యమునా తీరే :** ఒక పనిని గూర్చి కొంతకాలం కలసివుండి, ఆ పని పూర్తి అయిన తరువాత ఎవరి పాటికి వారు విడిపోయారు అని చెప్పాల్సి వచ్చినప్పుడు ఈ జాతీయాన్ని వాడతారు.
5. **కాలికి బుద్ధిచెప్పు :** సమయం కలసిరానప్పుడు అక్కడనుండి పారిపోయాడని చెప్పవలసి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
6. **అందెవేసిన చేయి :** ఒక పనిలో నైపుణ్యాన్ని సాధించి గౌరవాన్ని పొందాడు అని చెప్పాల్సివచ్చినపుడు దీన్ని వాడతారు.
7. **సలాం కొట్టుట :** నమస్కరించుట అనే అర్థంలోను, వీడ్కోలు చెప్పుట అనే అర్థంలోను ఈ జాతీయాన్ని వాడుతారు.
8. **భగీరథ ప్రయత్నం :** భగీరథుని వలె తన ప్రయత్నంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఓర్పుతో, నేర్పుతో వాటిని తొలగించుకొని అనుకున్నది సాధించటం అనే అర్థంలో దీని వాడుతారు.
9. **కంకణం కట్టుకొను :** ఏదైనా ఒక పనిని సాధించడానికి తగిన దీక్ష పూనాడు అని చెప్పవలసి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతారు.
10. **అయోమయం :** ఏమి చేయాలో తోచనిస్థితిని గూర్చి చెప్పాల్సివచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.
11. **పగటి కలలు :** అసంభవమైన వాటిని గూర్చి ఊహిస్తూ కాలక్షేపం చేయడాన్ని గూర్చి చెప్పేటప్పుడు దీన్ని వాడుతారు.
12. **వీధిపాలు చేయు :** తానుతినక, ఇతరులకు పెట్టక వ్యర్థంగా పోగొట్టారని చెప్పవలసివచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.
13. **చేజారిపోవు :** ఏదైనా తన చేతిలోనుండి పరిస్థితి మించిపోయిన విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
14. **నిమ్మకునీరెత్తినట్లు :** ఎన్ని మాట్లాడుతున్నా ఆ మాటలకు తగిన ప్రతిస్పందన లేకుండా అన్నీ విని ఊరుకున్న వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
15. **అపురూపం :** మిక్కిలి గారాబంగా చూడబడే వస్తువును లేదా వ్యక్తిని గూర్చి తెలియచెప్పే సందర్భంలో దీన్ని వాడుతారు.
16. **తలదన్ను :** ఒకరిని మించినవారు మరొకరు అని చెప్పవలసి వచ్చిన సందర్భంలో దీని వాడుతారు.
17. **పెనవేసుకొను :** ఇద్దరు వ్యక్తుల మధ్య లేదా రెండు వస్తువుల మధ్యగల అవినాభావసంబంధాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.
18. **ఆటపట్టించు :** వేళాకోళం చేసే సందర్భంలోను, సరదాగా మాట్లాడుకునే సందర్భంలో దీన్ని వాడుతారు.
19. **మనసులో ముల్లు :** ఎంత దుఃఖించినా పోని బాధను గురించి తెలియజెప్పే సందర్భంలో దీన్ని వాడుతారు.
20. **తండోపతండాలు :** లెక్కించడానికి వీలులేనంతగా వచ్చిన జనాన్ని గూర్చి తెలియజేయు సందర్భంలో దీనిని వాడుతారు.
21. **తామరతంపర :** ఎక్కువ అభివృద్ధి జరుగు అనే అర్థంలో దీన్ని వాడుతారు.
22. **తోకతొక్కిన తాచు :** తను ఇష్టంలేని విషయం జరిగిందని విన్నప్పుడు గాని, తనకు నష్టం కలిగిందన్న విషయం విన్నప్పుడు గాని ఒక్కసారిగా కోపంలో ఎదుటివారిపై విజృంభించడాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
23. **గొడ్డలి పెట్టు :** శరవేగంతో అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పని ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిన సందర్భంలోను, ఆటంకాలు వచ్చిన సందర్భంలోను దీన్ని వాడుతారు.
24. **కుంభకోణం :** ఒక కార్యక్రమంలో జరిగిన మోసాన్ని, లంచగొండితనాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
25. **ఆపద్ధర్మం :** ఏదైనా ఒక చేయరాని పనిని చేయవలసి వచ్చినపుడు తప్పనిసరిగా ఆ పని చేయవలసిన సందర్భాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.
26. **సవతి తల్లి ప్రేమ :** తీవ్రమైన పక్షపాత బుద్ధిని ప్రదర్శించే సందర్భాన్ని తెలియజేసేటప్పుడు దీన్ని వాడుతారు.
27. **దున్నపోతుమీద వానపడు :** ఎవరు ఎన్ని చెప్పినా, ఎంత సముదాయించినా, మంకు పట్టు వీడని వాని గురించి చెప్పు సందర్భంలో దీన్ని వాడుతారు.
28. **నాలుక కరచుకొను :** పొరపాటుగా మాట్లాడి, తరువాత దాన్ని తప్పుగా గ్రహించి పశ్చాత్తాపడుతున్న సందర్భంలో దీన్ని వాడుతారు.

**29. విచ్చలవిడి :** మితిమీరిన స్వేచ్ఛతో సంచరించే విధానాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**30. దయ్యాలు వేదాలు వల్లెవేయడం :** నిత్యం అకృత్యాలు, అన్యాయాలు, హింసలు చేస్తూ బయటకు మంచిమాటలు, ధర్మోపదేశాలు చేసే వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**31. అరాచకత్వం :** ఏదైనా ఒక ప్రాంతంలో తీవ్రంగా శాంతిభద్రతలు క్షీణించాయని చెప్పాల్సి వచ్చిన సందర్భంలో దీన్ని వాడుతారు.

**32. గుండెను రాయి చేసుకోవడం :** భరించలేని బాధ కల్గినపుడు ధైర్యాన్ని, పొందిన సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**33. కుందబద్దలు కొట్టినట్లు :** ఏ విషయాన్ని అయినా మొహమాటం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

**34. సొమ్ము ఒకరిది – సోకు ఒకరిది :** కష్టపడి సంపాదించే సంపాదన ఒకరిదై దాన్ని అనుభవించేది మరొకద్దై ఉండే సందర్భాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**35. తలబొప్పికట్టు :** ఒక విషయాన్ని ఒక వ్యక్తికి అనేకసార్లు చెప్పాల్సి వచ్చిన సందర్భంలో అతడు పొందే విసుగును తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**36. మసిపూసి మారేడు కాయజేయు :** ఒక సందర్భంలో జరిగిన సంఘటనను అవసరాన్ని బట్టి పూర్తిగా మార్పుచేసి చెప్పిన సందర్భంలో దీన్ని వాడుతారు.

**37. కాలుమీద కాలేసుకొని కూర్చోడం :** ఒకవ్యక్తి నిశ్చింతగా, దర్జాగా జీవితంలో సుఖాలను అనుభవిస్తున్నాడన్న విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**38. గుండెల్లో బాకుదింపు :** అనుకోకుండా నష్టం కలిగించే వార్త విన్న సందర్భంలో దీన్ని వాడుతారు.

**39. అస్తవ్యస్తం :** ఒక విషయం ఉండాల్సిన విధంగా ఉండక పద్ధతి తప్పిందన్న విషయాన్ని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**40. చిటపటలాడు :** కోపంతో ఉన్నాడని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

## అభ్యాసము

**1. 'అడుగులకు మడుగులొత్తడం' అన్న జాతీయానికి అర్థం** ***(TET-2012)***
1) మిక్కిలి గౌరవించడం 2) అవమానించడం
3) కాళ్ళు కడగడం 4) తిరగబడడం

**2. 'ఆకాశపురాణం' అనే జాతీయానికి అర్థం** ***(TET-2012)***
1) అష్టాదశ పురాణాలలో ఒకటి
2) అష్టాదశ ఉపపురాణాలలో ఒకటి
3) అర్థంపర్థంలేని ఊకదంపుడు ప్రసంగం
4) ఆకాశాన్ని గురించి చెప్పే గ్రంథం

**3. శశవిషాణం అనే జాతీయానికి అర్థం** ***(TET-2012)***
1) చంద్రుని మీద పాషాణం 2) కుందేటి కొమ్ము
3) చంద్రునిలోని మచ్చ 4) చంద్రుని వెన్నెల

**4. భయపడి పారిపోయే సందర్భమును తెలియజేయు సందర్భంతో ప్రయోగించే జాతీయం.**
1) తలలో నాలుక 2) కళ్ళు నెత్తికెక్కు
3) కాలికి బుద్ధి చెప్పు 4) కలలోని వార్త

**5. ఒకరి యొక్క నైపుణ్యాన్ని, సమర్థతను గూర్చి తెలియజేయాల్సిన సందర్భంలో వాడే జాతీయం**
1) ప్రతభంగం 2) ఆరితేరు 3) అందాలభరణి 4) వాతపడు

**6. చక్కని రూపం కలది లేదా సౌందర్యవతి అని చెప్పాల్సిన సందర్భంలో వాడే జాతీయం.**
1) బంగారు బొమ్మ 2) అత్తూరు బెత్తంగా
3) వెన్ను చూపుట 4) గాలిమేడలు

**7. మిక్కిలి అణుకువగా ఉండటాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం.**
1) కాలికి బుద్ధి చెప్పు 2) తలలో నాలుక
3) కలలో వార్త 4) కత్తి మీద సాము

**8. ఆదరించిన వానికే ద్రోహం చేశాడని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం.**
1) మాపస్థ మండూకం 2) కాలికి బుద్ధి చెప్పు
3) వెన్నుపోటు పొడుచు 4) గాలి మేడలు

**9. అన్ని విధాలుగా అపాయకరమైందని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం.**
1) కత్తిమీద సాము 2) కంకణం కట్టుకొను
3) కుందేటి కొమ్ము 4) గాలిమేడలు

**10. మిక్కిలి పొగరుబోతుతనాన్ని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం.**
1) వేలెత్తి చూపు 2) కళ్ళునెత్తికెక్కు
3) కాలికి బుద్ధి చెప్పు 4) కుందేటి కొమ్ము

**11. బాహ్య ప్రపంచం తెలియని వానిని గూర్చి తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం.**
1) గాలిమేడలు 2) కళ్ళు నెత్తికెక్కు
3) కూపస్థ మండూకం 4) కాలికి బుద్ధిచెప్పు

**12. అతిశయించు లేదా మించిపోవు అనే విషయాన్ని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం.**

1) అయోమయం 2) తలదన్ను
3) చేజారిపోవు 4) భగీరథ ప్రయత్నం

**13. ఎవరి దారి వారిదే, ఎవరి ఆలోచన వారిదే అనే సందర్భంలో ఉపయోగించే జాతీయం.**

1) ఆపద్ధర్మం 2) ఎవరికి వాడే యమునా తీరే
3) చేజారిపోవు 4) భగీరథ ప్రయత్నం

**14. తాత్కాలికానందం లేదా తక్కువ కాలపు ఆనందం అని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం.**

1) సలాం కొట్టు 2) మూణ్ణాళ్ళ ముచ్చట
3) లక్షోపలక్షలు 4) ఆరునూరైనా

**15. విలువైన దాన్ని నిరుపయోగం చేసిన సందర్భంలో ఉపయోగించే జాతీయం.**

1) ఆపాదమస్తకం 2) తామరతంపర
3) వీధిపాలుచేయు 4) ఆకాశ కుసుమం

**16. ఏదైనా ఒక సన్నివేశం ఉచితంగా కాక గందరగోళంగా ఉన్నదని తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం**

1) రసాభాసం 2) సలాంకొట్టు
3) ఆపద్ధర్మం 4) అయోమయం

**17. లెక్కలేనన్ని అని చెప్పాల్సి వచ్చిన సందర్భంలో ప్రయోగించే జాతీయం**

1) సలాంకొట్టు 2) తామరతంపర
3) లక్షోపలక్షలు 4) అట్టుడికినట్టు

**18. ఒకరిని గురించి ఆక్షేపించడాన్ని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం.**

1) అయోమయం 2) ఆటపట్టు
3) వేలెత్తిచూపు 4) పొగబెట్టు

**19. దీక్ష వహించు లేదా ప్రతినబూను అనే అర్థాన్ని తెలియజేయు సందర్భంలో వాడే జాతీయం.**

1) కుందేటి కొమ్ము 2) పాలుతాగు
3) ప్రియభాషలు 4) కంకణం కట్టుకొను

**20. నివాసమైనది, లేదా నివాస స్థలమైనది అనే అర్థంలో ఉపయోగించే జాతీయం.**

1) ఆటపట్టు 2) ఆకాశ కుసుమం
3) తలదన్ను 4) ఉడుంపట్టు

**21. స్వేచ్ఛగా సంచరించు అనే అర్థం తెలియజేయు సందర్భంలో వచ్చే జాతీయం.**

1) ప్రాధేయపడు 2) అడ్డదారిపట్టు
3) పొంగిపొర్లు 4) విచ్చలవిడి

**22. వినటానికి మిక్కిలి ఇంపైన మాటలు అనే అర్థంలో ఉపయోగించే జాతీయం.**

1) పుంఖానుపుంఖాలు 2) ప్రాధేయపడు
3) ప్రియభాషలు 4) వలలువెయ్యడం

**23. ఏదైనా ఒక పనిలో అవినీతి, అక్రమాలు జరగాలని తెలియజేయు సందర్భంలో ప్రయోగించే జాతీయం.**

1) కుంభకోణం 2) అవిరామం
3) విచ్చలవిడి 4) గొడ్డలిపెట్టు

**24. నిరంతరం చదివే వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో ఉపయోగించే జాతీయం.**

1) అవిరామం 2) పుస్తకాల పురుగు
3) ఆటపట్టు 4) అరణ్యరోదన

**25. ఏది ఏమైనా పట్టించుకోకుండా ఉండే నిశ్చల మనోభావాన్ని గురించి తెలియజేయు సందర్భంలో జాతీయం.**

1) నిమ్మక నీరెత్తినట్లు 2) కుందేటికొమ్ము
3) వెన్నుపోటు పొడుచు 4) కత్తిమీద సాము

**26. 'వేళాకోళం చేయు' అను అర్థంలో ప్రయోగించబడు జాతీయం.**

1. అరాచకం 2. ఆటపట్టించు
3. మనసులో ముల్లు 4. ఆనందపడు

**27. 'ఎక్కువ అభివృద్ధి' అను అర్థంలో ప్రయోగించబడు జాతీయం.**

1. తామరతంపర 2. విచ్చలవిడి
3. అస్తవ్యస్తం 4. తలదన్ను

**28. 'అందె వేసిన చేయి' అనగా**

1. పెద్దచేయి 2. కడియాలు గల చేయి
3. నైపుణ్యం కలిగిఉండుట 4. అపురూపంగా చూచుకొను

**29. 'సలాంకొట్టు' అను జాతీయం ఈ అర్థంలో ప్రయోగింప బడును.**

1. నమస్కరించు 2. వీడ్కోలు చెప్పు
3. స్వస్తిచెప్పు 4. పైవన్నీ

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 2 | 4. 3 | 5. 2 | 6. 1 | 7. 2 | 8. 3 | 9. 1 | 10. 2 |
| 11. 3 | 12. 2 | 13. 2 | 14. 2 | 15. 3 | 16. 1 | 17. 3 | 18. 3 | 19. 4 | 20. 1 |
| 21. 4 | 22. 3 | 23. 1 | 24. 2 | 25. 1 | 26. 2 | 27. 1 | 28. 3 | 29. 4 | |

# పొడుపు కథలు

మెదడుకు మేత వేసేవి, ఆలోచనలను ప్రేరేపించేవి, తెలివితేటలకు సానపెట్టేవి, పదును పెట్టేవి, చమత్కారాన్ని, ఆహ్లాదాన్ని కలిగించేవాటిని పొడుపు కథలు అంటారు.

పొడుపు కథలు మానవుని చిత్తవృత్తిని, బుద్ధి వికాసాన్ని, అభివ్యక్తి శక్తిని ప్రతిబింబిస్తాయి.

"పొడుచుట, విప్పుటలో ఆనందాన్ని వెల్లివిరియించునవి పొడుపు కథలు'' పొడుచునట్లుగా ప్రశ్నించేది పొడుపు కథ'' అని పొడుపుకథను నిర్వచించవచ్చు.

పొడుపుకథల్లో ఏకవాక్యాత్మకం, వచనాత్మకం, గేయాత్మకం, పద్యాత్మకం అనే భేదాలున్నాయి.

**పద్యాత్మక పొడుపుకథకు ఉదాహరణ :**

వంగతోట నుండ వరిమళ్ళలోనుండ
జొన్న చేల నుండు చోద్యముగను
తలుపుమూల నుండు తలపైన నుండును
దీని భావమేమి తెలిసికొనుడు.

**గేయాత్మక పొడుపుకథకు ఉదాహరణలు :**

1. **పదకల్పన :** ఖాళీలను నూతన పదాలతో పూరించుట
   వంకర టింకర శో ....... (శొంఠి)
   వాని తమ్ముడు అ ......... (అల్లం)
   నల్ల గుడ్లు మి ......... (మిరియం)
   నాలుగు కాళ్ళమే ......... (మేక)
2. **గొలుసు పొడుపు కథలు :**
   దిబదిబలాడేవి రెండు, దిబ్బెక్కి చూచేవి రెండు
   ఆలకించేవి రెండు, ఆదుకొనేవి రెండు.
   **సమాధానం :** రెండు – కాళ్ళు, కళ్ళు, చెవులు, చేతులు
3. సుదీర్ఘ వర్ణనలతో కూడినది
   నూతిలో పాము, నున్నని పాము
   పొదల పొదల పాము, పొట్టి పొడుగు పాము
   చార చారల పాము, చక్కని పాము
   వాడవాడల పాము, వాలైన పాము
   పామును పట్టి కూరచేస్తే
   పంటికిందకే రాదు **(పొట్లకాయ)**

**వచనాత్మక పొడుపు కథలకు ఉదాహరణ :**

ఆకాశంలో ఉంటుంది కాని మేఘం కాదు
తోకతో ఉంటుంది కాని ఎద్దు కాదు
అటు ఇటు ఎగురుతుంది కానీ పక్షి కాదు
పట్టుదప్పితే చాలు – పరుగు లేస్తుంది **(గాలిపటం)**

**ఏకవాక్యోత్మక పొడుపుకథలకు ఉదాహరణ :**

చిటారు కొమ్మన మిటాయి పొట్లం **(తేనెపట్టు)**
తోకలేని పిట్ట తొంబై ఆమడలు పోతుంది **(ఉత్తరం)**

* అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికొచ్చింది తైతక్క లాడింది. **(చల్లకవ్వం)**
* అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటి కొచ్చింది, మహాలక్ష్మిలాగుంది. **(గడప)**
* అమ్మకడుపున పడ్డాను, అంతా సుఖాన ఉన్నాను, నీచే దెబ్బలు తిన్నాను, నిలువున ఎండిపోయాను, నిప్పుల గుండం తొక్కాను, గుప్పెడు బూడిద అయినాను. **(పిడక)**
* అగ్గి అగ్గీ ఛాయ, అమ్మ కుంకుమ ఛాయ, బొగ్గు బొగ్గు ఛాయ, పోలిఛాయ కందిపప్పు ఛాయ కాలనేమి ఛాయ, కడసారి తాతయ్య కణితి ఛాయ **(గురిగింజ)**
* అడవిలో పుట్టాను మేదరింట్లో మెలిగాను వంటినిండ గాయాలు కడుపునిండ రాగాలు **(మురళి)**
* అడవిలో అక్కమ్మ ఆసుబోసింది **(సాలీడు)**
* అడవిలో అక్కమ్మ గిన్నె బోర్లించుకుంది **(పుట్టగొడుగు)**
* అడవిలో అక్కమ్మ తల విరబోసుకుంది **(ఈతగెల)**
* అన్ని దేశాలకు ఇద్దరే రాజులు **(సూర్యుడు, చంద్రుడు)**
* అడుగులు ఉన్నా కాళ్ళు లేనిది **(గజం బద్ద)**
* అందమైన అప్పన్న, మూతిలాగి నాకన్నా **(మామిడిపండు)**
* అందరాని వస్త్రంపై అన్నీ వడియాలే **(నక్షత్రాలు)**
* అంగుళం ఆకు, అడుగన్నర కాయ **(ములక్కాయ)**
* అంగుళం గదిలో అరవై మంది నివాసం **(అగ్గిపెట్టె)**
* అమ్మ పడుకున్నది, బిడ్డ పారాడుతుంది **(విసురురాయి)**
* అరిచేతి పట్నాన అరవై రంధ్రాలు **(జల్లెడ)**
* అల్లుడొచ్చాడు, చొక్కా విప్పాడు, నూతిలో దూకాడు **(అరటిపండు)**
* ఆకాశాన అంగవస్త్రాలు ఆరవేశారు **(అరటి ఆకులు)**
* ఆకాశాన అరవై ఆరు కొడవళ్ళు **(చింతకాయలు)**
* ఆడవారికి లేనిది, మగవాడికి ఉన్నది ఏమిటి **(మీసం)**
* ఆ మనిషికి రెండే కాళ్ళు, ఏడు చేతులు **(నిచ్చెన)**
* అడుగు వేసే కొలది తోక తరుగుతుంది **(సూదీ–దారం)**
* ఇంటిలో మొగ్గ, బయట పూవు **(గొడుగు)**
* ఇళ్ళు లేని పట్నాలు, నీళ్ళు లేని సముద్రాలు **(దేశపటం)**
* ఈ ఇంటికి ఆ ఇంటికి మధ్యన ఒకటే దూలం **(ముక్కు)**
* ఊరంతా తిరిగి మూలన కూర్చుంటవి **(చెప్పులు)**
* ఎందరు ఎక్కినా విరగని మంచం **(అరుగు)**
* ఎండిన బావిలో పిల్లలు గంతులేస్తారు **(పేలాలు)**
* ఎక్కలేని మానుకు దిక్కులేని కాపు **(మిరపచెట్టు)**
* ఎద్దు పడుకొనుంటే, మోకు పారాడుతుంది **(గుమ్మడికాయ)**
* ఎముక లేని పులి ఏటికి ఎదురుపోయె **(జలగ)**
* ఎముక లేని పాము పంటపొలాలు ప్రియుడు **(వానపాము)**
* ఎర్రని కోటలో తెల్లని భటులు **(పళ్ళు)**
* ఎర్రని పండు తినలేము, కొరకలేము **(నిప్పు)**
* ఏటిలో కర్రముక్క ఎదురెదుతుంది **(పడవ)**

* ఏడాకుల మఱ్రిచెట్టు ఎక్కరాదు, దిగరాదు **(జొన్నకఱ్ఱ)**
* ఏడు కొండల అవతల ఎఱ్రెద్దు పరుగుతీస్తాడు **(సూర్యుడు)**
* ఏ రాయి వద్దన్నా, ఆ రాయి కావాలి **(ఉప్పురాయి)**
* ఒక అగ్గిపెట్టెలో ఇద్దరు పోలీసులు **(వేరుశనగ కాయ)**
* ఒక అరలో ముగ్గురు దొరసానులు **(ఆముదపు గింజ)**
* కారు గాని కారు – పరుగులో మహాజోరు **(పుకారు)**
* కాళ్ళు చేతులు ఉన్నా నడవలేనిది **(కుర్చీ)**
* కాళ్ళులేనోడు కాశీదాకా పోయాడు **(పాము)**
* కుయ్యడు మెయ్యడు కడివెడు పాలిస్తుంది **(తాడిచెట్టు)**
* కోడిగుడ్డంత బంగారం ఏనుగు కూడా ఎత్తలేదు **(అగ్గి)**
* కోస్తే తెగదు, కొడితే పగలదు **(నీడ)**
* గట్టు కాలంగ – బట్టలు ఎండవేస్తారు **(రొట్టెలు)**
* గట్టమీద పోరడు, ముట్టంగానే ఏడుస్తాడు **(డప్పు)**
* ఒక వైపు తింటూ, ఒక వైపు ఇడుస్తాడు **(తిరగలి)**
* ఒక స్తంభానికి నలుగురు దొంగలు **(లవంగం)**
* ఒక్కటి పట్టుకుంటే రెండు ఊగులాడతాయి **(తక్కెట)**
* దానిపై చేయివేస్తే కరవందే వదలదు **(నిప్పు)**
* ఒళ్ళంతా ముళ్ళు, కడుపంతా చేదు **(కాకరకాయ)**
* కందులూరి కామాక్షి కాటుక పెట్టుకుంది **(గురువింద గింజ)**
* కడుపు నిండా నల్లరాళ్ళు, తెల్లటి పేగులు **(సీతాఫలం)**
* పరుపు మీద పరుపెక్కింది **(విసురు రాయి)**
* కథల కామిరెడ్డికి వీపున మోకాళ్ళు **(మిడత)**
* కళ్ళుండి చూడలేదు, కాళ్ళుండి నడవలేదు **(నవ్వారు మంచం)**
* కంపలో కోడి కదలకుండా గుడ్డు పెట్టింది **(పుట్టగొడుగు)**
* కడవల నీరు – కదలని పాము – పడగతో ఆడు **(దీపం)**
* కానరాని అడవిలో కఱ్రావు మేస్తుంది **(పేను)**
* కొనరాని విత్తనం, ఘనమైన వృక్షం **(మఱ్రిచెట్టు)**
* కాళ్ళున్నా పాదాలు లేనిది **(కుర్చీ)**
* కన్ను ఉన్నా తల లేనిది **(సూది)**
* చారల చారల పాపడికి మెత్తని దూది కుచ్చు **(ఉడుత)**
* చారెడు కుండలో మానెడు పగడాలు **(దానిమ్మ)**
* చిప్పెడు నీళ్లలో చిలకమ్మ జలకాలాడు **(కజ్జికాయ)**
* చిటారు కొమ్మన అరవై ఆరు కొడవళ్ళు **(చింతకాయలు)**
* చిట్టిపొట్టి చిన్నదానింటికి చిన్న కన్నమైన లేదు **(గుడ్డు)**
* చిట్టడవిలో చిన్నది షికారు చేస్తుంది **(పేను)**
* చిట్టచివరి కొమ్మలలో చిలక గుడ్లుపెట్టింది **(నేరేడుపండు)**
* చిన్నపిల్లవానికి కుచ్చుల కుళాయి **(ఉల్లిపువ్వు)**
* చీపురికట్టతో సింగారించుకొంటుంది **(ముంగిలి)**
* చుట్టింటి లోపలికి దారేలేదు **(కోడిగ్రుడ్డు)**
* చుట్టమై చూడవస్తే, దయ్యమై పట్టుకున్నాడు **(అద్దం)**
* చూపులేని కన్ను సుందరమైన కన్ను, తోటలేని కన్ను తోక కన్ను, కన్ను గాని కన్ను కాలకంఠుని కన్ను **(నెమలి)**
* చూస్తే ఒకటి, చేస్తే రెండూ, తలకూ, తోకకూ ఒకటే టోపి చెప్పండీ, ఇది చెప్పండీ **(కలం)**
* జీడివారి కోడలు సిరిగల వారికి ఆడపడుచు వయసులో కులికే వయ్యారి వైశాఖమాసంలో వస్తుంది. **(మామిడిపండు)**
* చెక్కని స్తంభం – చేతి కందదూ, చెయ్యని కుండా పొయ్యని నీళ్ళూ, చెయ్యని సున్నం – తియ్యని బెల్లం **(కొబ్బరి)**
* గది నిండా రత్నాలు, గదికి తాళం **(దానిమ్మపండు)**
* గుప్పెడంత గువ్వ దాని కడుపునిండా రాళ్ళు **(జాంకాయ)**
* గరిక పోచలపై గాడిదలు నాట్యమాడేను **(పేను)**
* గాలి జీవనం, కళ్ళ మధ్య పావనం **(ముక్కు)**
* గాలి గండమేగాని దానికి నీటి గండం లేదు **(చేప)**
* గింత పిట్ట, గిన్నెడు గుడ్లు పెడుతుంది **(రూపాయి)**
* గుండు మీద గుండు ఎంత పెట్టినా నిలవదు **(కోడిగుడ్డు)**
* గుడిసె కాలుతుంటే గుడ్డలు ఆరవేస్తారు **(దోసె)**
* గుప్పెడు గువ్వకు బారెడు తోక **(కలువపువ్వు)**
* గుప్పెడు శనగల్లో ఒకటే రాయి **(చందమామ)**
* గూటిలో గువ్వ గుంజినా రాదు **(నాలుక)**
* చకచక పోయేవి రెండు, గట్టెక్కి చూసేవి రెండు, అందిపుచ్చుకునేవి రెండు, ఆలకించేవి రెండు **(కాళ్ళు, కళ్ళు, చేతులు, చెవులు)**
* చక్కటి ముల్లు కండెకు మున్నూరు దొంగలు **(సజ్జకంకి)**
* చక్కని మానుకు కొమ్మలే లేవు **(గడ్డపార)**
* చక్కనమ్మా చిక్కినా అందమే **(సబ్బు)**
* చక్కని చిన్నవాడికి పచ్చని గొడుగు **(తాడిచెట్టు)**
* చచ్చిన ముసలమ్మకు కడుపొచ్చింది **(బస్తా)**
* చీకటింట్లో జడల దయ్యం వేలాడుతుంది **(ఉట్టి)**
* చూస్తే గజిబిజి, తింటే కరకర **(జంతిక)**
* చూచేవి చెప్పలేవు చెప్పేది చూడలేదు **(కళ్ళు, నోరు)**
* చెట్టుకు పుట్టని కాయ కరకరలాడే కాయ **(కజ్జికాయ)**
* చెరువు నిండే, పాము మండే **(దీపం)**
* చెప్పి రానిది, చెప్పి పోనిది **(వర్షం, ప్రాణం)**
* చేతికి దొరకనిది, ముక్కుకు దొరుకుతుంది **(వాసన)**
* చేత్తో పారేసి, నోటితో ఏరుకుంటారు **(అక్షరాలు)**
* చేనులో చెక్కుతాడు, చూరులో ఇరుక్కుంటాడు **(పార)**
* జల్లెడు పూవుల్లో జగన్నాధుడు **(చంద్రుడు)**
* జానెడు గుంటలో మానెడు పగడాలు **(నిప్పుల కుంపటి)**
* జీవం ఉంది, రూపం ఉంది కాని కదలలేదు **(గుడ్డు)**
* జోడు గుఱ్రాల మీద ఒక్కడే రాజు **(పావుకోళ్ళు)**
* డొంకలో ఇంపయిన మెలికల పాము **(దారి)**
* తట్టెడు పేగులు, నాలుగు కాళ్ళు **(మంచం)**
* తడిస్తే గుప్పెడు, ఎండితే గెట్టెడు **(దూది)**
* తన శరీరాన్ని తానే తింటుంది **(కొవ్వొత్తి)**
* తలకాయ కిందకు, కాళ్ళు మీదకు **(గబ్బిలం)**
* తలకాయ గూట్లో దాచేవాడు **(తాబేలు)**
* తల ఉన్నా కళ్ళు లేనిది **(గుండుసూది)**
* తెల్లని పొలములో నల్లని విత్తనాలు, చేతితో చల్లడం, నోటితో ఏరుకోవడం **(పుస్తకం)**
* తలుపుచాటున ముగ్గురు దొంగలు **(రోకళ్ళు)**
* తలుపుల సందున మెరుపుల గిన్నె **(దీపం)**
* తప్పని గుంట, కురవని నీరు **(నోరు, లాలాజలం)**
* తాతతో తిరిగొచ్చి మూల నిల్చుంటాడు **(కఱ్ఱ)**

* తేరు నడుస్తుంటే పూలు రాలతాయి (**తిరగలి**)
* దాని పొట్టలో తెల్లని చొక్కలు తొడిగిన నల్ల దొరలు (**సీతాఫలం**)
* దాని మొదలు చెరకు మొదలు, దాని ఆకు తామరాకు, దాని పూత మేడి పూత, దాని కాత గజ్జికాత (**ఆముదపు చెట్టు**)
* తెల్లని పోలీసుకు నల్లని టోపి (**అగ్గిపుల్ల**)
* తొడిమలేని పండు, ఆకులేని పంట (**విబూది పండు**)
* తోలు తియ్యన్న, గుండు మింగన్న (**అరటి పండు**)
* దమ్మిడి గుర్రం - దమ్ములేపింది (**సాంబ్రాణి**)
* దుగ్గాణి గుర్రం దుమ్ములేపే (**బీడి**)
* దేహమెల్ల కన్నులు దేవేంద్రుడ్ని గాను నరుడు తోడులేక నడువలేను నేను ప్రాణిని కాను పట్టి ప్రాణుల చంపుతా మరి నేనెవరిని తెలుసుకోండి (**వల**)
* దోసెడు ఇంట్లో దొర కూర్చుంటాడు (**దీపం వత్తి**)
* నడవలేని బర్రె నాలుగుశేర్ల పాలు ఇస్తుంది (**తాటిచెట్టు**)
* నడచిపోయే నల్లరాతికి నాలుగు కాళ్ళు (**గెదె**)
* నల్లగుండు కింద నలుగురు దొంగలు (**గెదె పొదుగు**)
* నల్లటి నాంచారికి నాలుగు చెప్పులు, నెత్తిన గుండు (**లవంగం**)
* నల్లని చెరువులో ఎర్రని తామర (**దీపం**)
* నల్లని రాతికింద ఇద్దరు దొంగలు (**మేక పొదుగు**)
* నాలుగు కర్రల మధ్య నల్లరాయి (**పలక**)
* నిటారుగా నిలుచుని పాలిచ్చేది (**తాటి చెట్టు**)
* నిద్రలేని వయ్యారి - కులుకుతూ పారే వయ్యారి (**నది**)
* నీడొక్కలో నాకాళ్ళు నాట్యమాడుతున్నాయి (**మగ్గం**)
* నున్నని స్తంభం దాన్ని ఎక్కలేరు దిగలేరు (**సూది**)
* నూనె మూకుడు నూటొక్క చిల్లు (**జల్లెడ**)
* నూరుగురు అన్నదమ్ములకు ఒకటే మొలతాడు (**చీపురు**)
* నూరు చిలుకలకు ఒకటే ముక్కు (**ద్రాక్షగుత్తి**)
* నేలపై కూలవేస్తారు గాని లేవలేరు (**ముగ్గు**)
* పత్రాలు ఉన్నా కొమ్మలు లేనిది (**పుస్తకం**)
* పచ్చని చెట్టుకింద ఎర్రటి చిలుక (**మిరపపండు**)
* పచ్చనిమేడ, తెల్లని గదులు, నల్లని దొరలు (**సీతాఫలం**)
* పచ్చికలో పిచ్చుక, పట్టుకుంటే గిచ్చిపెట్టు (**మొగలిపూవు**)
* పచ్చని పాముకు తెల్లని చారలు (**పొట్లకాయ**)
* పచ్చని బావికి రత్నాల ముగ్గులు (**విస్తరాకు**)
* పచ్చని పెట్టెలో విచ్చుకో నుందీ, విచ్చుకోకపోతేనూ గుచ్చు కుంటుంది. (**మొగలిపువ్వు**)
* పళ్ళు ఉన్నా నోరు లేనిది (**రంపం**)
* ప్రయాణమైతే పమిట పట్టుకుపోతాడు (**దారి**)
* ప్రాణం మాత్రం లేదు, మాట్లాడుతుంది (**రేడియో**)
* పిట్ట గుప్పెడు - తోక బారెడు (**కలువపూవు**)
* పిడికెడంత పిండిని పదిమంది కూడా తినలేరు (**సున్నం**)
* పిల్ల చిన్నదైనా కట్టిన చీర లెక్కువ (**ఉల్లిపాయ**)
* పువ్వు పుల్లగుండు, గుండు నల్లగుండు (**చింతకాయ**)
* పుట్టెడు శనగలలో ఒకటే రాయి (**చందమామ**)
* పూతలేని మాను దిక్కులేని కాయలుకాచు (**మేడిచెట్టు**)
* పొదుగాటి మానుకు మోపెడు తీగలు (**వెంట్రుకలు**)
* బంగారు చెంబులో వెండి గచ్చకాయ (**పనస గింజ**)
* బట్టలు విప్పి బావిలో దూకుతుంది (**అరటిపండు**)
* బ్రతికి వుండి గోతిలో కూర్చునేవాడు (**సాలెవాడు**)
* బంగారు చెరువులో వెండి ముంత (**వడ్లగింజ**)
* బండమీద కొట్టి వెండిని బయటకు తీస్తారు (**టెంకాయ**)
* బక్కవానికి బారెడు చొక్కా (**టేగ**)
* బాటకు బంధం, నల్లపూసల అందం (**చీమలబారు**)
* బారెడు పనికి శరీరమంత రుద్రాక్షలే (**గోగుచెట్టు**)
* బోడోని గుడిసెలో బొచ్చోడు దాగున్నాడు (**కోడిపిల్ల**)
* భూమాతకు దేవుడు పట్టిన గొడుగు (**ఆకాశం**)
* భూమాతకు ముద్దుబిడ్డ, ఆకాశపు జున్నుగడ్డ, రాత్రివేళ రాజరికం, - పగలయితే పేదరికం (**చంద్రుడు**)
* భూమిలో పెరిగింది బుడ్డిచెంబు (**కంద**)
* మచ్చల మచ్చల ఆవును తోలేవారే లేరు పట్టేవారు లేరు (**పులి**)
* మద్ది మానుకు మోపుడు తీగలు (**తలవెంట్రుకలు**)
* మా మామ కొడుక్కి తలలేదు, కాళ్ళులేవు (**చొక్కా**)
* మారుతట్టు మల్లప్ప నా ముడ్డి గిల్లప్ప? (**గోరుచిక్కుడుకాయ**)
* ముక్కుమీది కెక్కు ముందర చెవులు నొక్కు టక్కు నిక్కుల సొక్కు జారిందంటే పుటుక్కు (**కళ్ళజోడు**)
* ముఖం మీద సూర్యుడుదయించాడు (**బొట్టు**)
* ముఖం ఉన్నా మెడ లేనిది (**నది**)
* ముద్దుల గుమ్మకు మోపెడు తీగలు (**జడ**)
* ముందు ముద్దులు - వెనుక పిసుకుళ్ళు (**మామిడిపండు**)
* ముగ్గురు దొరలకు ఒకటే టోపి (**తాటికాయ**)
* ముడ్డిలేని కోడి గుడ్డు పెట్టింది (**నత్త**)
* ములుకోల కర్రకు మున్నూరు ముత్యాలు (**సజ్జకంకి**)
* మూడుకాళ్ళ రాయుడు, ముంతంత దేవుడు (**కొబ్బరికాయ**)
* మూత తెరిస్తే ముత్యాల సరాలు (**పళ్ళు**)
* మూతలేని భరణిలో మున్నూరు రత్నాలు (**దానిమ్మ పండు**)
* మూటవిప్పితే ముక్కు పట్టుకుంది (**ఇంగువ**)
* మేకల్ని తోలేసి తాడికల్లు పాలు పిండుతారు (**తేనెపట్టు**)
* మొగుణ్ణి కొట్టి మొగసాల తిరుగుతుంది (**తిరగలి**)
* మొగము లేనిది బొట్టు పెట్టుకొంది (**గడప**)
* మోకాలి లోతులో మొండోడు పొర్లాడు (**మజ్జిగకవ్వం**)
* రసరసాలు తినే రారాజుకు పేగులే లేవు (**రుబ్బురోలు**)
* రాత్రి పక్కలోకి - ఉదయం కుప్పలోకి (**మల్లెపూలు**)
* రూక లెంచలేము, చాప చుట్టలేము (**నక్షత్రాలు**)
* రూపాయి వెడల్పు, జగము లోతు (**జంతికెల గొట్టం**)
* వంకలెన్ని వున్నా పరుగులు తీసేది (**నది**)
* ప్రాణం లేని వెయ్యికళ్ళ జంతువు వేటాడబోయింది (**వల**)
* వేయి కళ్ళుగల దేవేంద్రుడికి చూపేలేదు (**మంచం**)
* శాఖలు ఉన్నా ఆకులు లేనిది (**సంస్థ**)
* సుట్ల సుట్ల బావికాడా, సుందరమ్మ తోటకాడా ఆకుపుట్టె, పోకపుట్టె, కొడుకును కొట్టేసి కోడలు ముండ మోసె (**అరటి చెట్టు**)

## అభ్యాసము

1. 'అడవిలో అక్కమ్మ ఆసుబోసింది' పొడుపు కథను విప్పగా
   1. చిలకడ దుంప　2. సాలీడు
   3. కవ్వం　4. చీపురు
2. చుట్టమై చూడవస్తే, దయ్యమై పట్టుకుంది.
   1. నత్త　2. కుంకుమ
   3. గుడ్డు　4. అద్దం
3. 'తెల్లని పొలంలో నల్లని విత్తనాలు చేతితో చల్లటం, నోటితో ఏరటం' పొడుపుకథను విప్పితే
   1. వరిపంట　2. కుక్కగతుకుట
   3. పుస్తకం　4. తిరగలి
4. "అంగట్లో కొంటారు. ముందర పెట్టుకొని ఏడుస్తారు" ఏమిటది.
   1. ఉల్లిపాయ　2. దోసకాయ
   3. వంకాయ　4. ముల్లంగి
5. 'సవితమంత్రసాని, జలరాశియే తల్లి
   పాకశాసనుండు, పరమగురుడు
   నరులన్నాల్కలెక్కి నర్తించి మెప్పించు'
   ఈ పొడుపు కథకు అర్థం. *(TET-2012)*
   1. ఉప్పు　2. వెన్న　3. సరస్వతి　4. ఎండ
6. పోషణలో ఉంది దూషణలో లేదు మమతలో ఉంది మమకారంలో లేదు మనలో ఉంది మాటలో లేదు. ఈ పొడుపు కథలోని కవి. *(TET-2011)*
   1. మంచన　2. పోతన　3. సోమన　4. కేతన

**జవాబులు**

1. 2　2. 4　3. 3　4. 1　5. 1　6. 2

# భాషా వ్యావహారిక రూపాలు

## గ్రాంథిక భాష

- గ్రాంథిక భాషకు మరోపేరు – **కావ్యభాష.**
- శుద్ధగ్రాంథిక భాషకు వ్యాకరణంగా చెప్పబడే బాలవ్యాకరణానికి లక్ష్యగ్రంథం – **నీతి చంద్రిక.**
- తెలుగు భాషలో గ్రాంథిక భాష, వ్యవహార భాష అను భేదాలు ఎప్పుడు చోటు చేసుకున్నాయి – **20వ శతాబ్దం.**
- వ్యావహారిక పదజాలం ఉదాత్త విషయాలను తెలుపడానికి పనికిరాదని చెప్పినవారు – **గ్రాంథిక భాషావాదులు.**
- గ్రామ్యదేశ్య నిరసన సభ ఎవరి అధ్యక్షతన జరిగింది ? – **కందుకూరి వీరేశలింగం.**
- గ్రామ్య గ్రాంథిక వివాదుల విశ్వాసాలతో పరిషత్తువారు తయారు చేసిన వినతి పత్రాన్ని గవర్నరుకు సమర్పించినవారు – **బయ్యా నరసింహేశ్వర శర్మ.**
- వ్యవహార వాదుల్ని అవహేళన చేస్తూ పానుగంటివారు రాసిన గ్రంథం. – **గ్రామ్యవాదుల భాషావాదం.**
- శిష్టవ్యవహారం గ్రామ్యం కాదన్నది. – **వజ్ఝలచిన సీతారామస్వామి.**
- వర్తమానవ్యావహారికాంధ్ర భాషా ప్రవర్తన సమాజము స్థాపించి అధ్యక్షులైనవారు. – **కందుకూరి వీరేశలింగం.**
- లాక్షణికుల ప్రభావం తగ్గడానికి గల కారణాలలో ఒకటి. – **యక్షగానాలు.**
- యక్షగానాలు ఏ కాలంలో విలసిల్లాయి. – **నాయకరాజులు.**
- నాటక రచనలో గ్రామ్యపదాలు వాడరాదని వాదించినవారు. – **వద్దాది సుబ్బారాయుడు, ధర్మవరం కృష్ణమాచార్యులు, నాగపూడి కుప్పుస్వామయ్య.**

**గ్రాంథిక భాషావాదులు :**

- జయంతి రామయ్య పంతులు, వేదం వేంకటరాయశాస్త్రి, చళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి, వావికొలను సుబ్బారావు, కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి.
- ఆంధ్ర సాహిత్య పరిషత్తుకు మూలస్తంభం – **జయంతి రామయ్య.**
- గ్రాంథిక భాషావాదులు గ్రాంథిక భాష పటిష్టత కోసం స్థాపించిన సంస్థ – **ఆంధ్ర సాహిత్య పరిషత్తు (JL 2009)**
- ఆంధ్ర భాషా సంస్కరణ విమర్శనం గ్రంథ రచయిత – **పురాణపండ మల్లయ్య శాస్త్రి.**
- వ్యవహార భాషావాదులకు వ్యతిరేకంగా జయంతి రామయ్య రాసిన గ్రంథం. – **ఎ డిఫెన్స్ ఆఫ్ లిటరరీ తెలుగు.**
- జయంతి రామయ్య ఉక్తి గెలిచె అన్నది. – **వద్దాది సుబ్బారాయ కవి.**

# వ్యావహారిక భాష

☞ వ్యవహార భాష అనగానే గుర్తుకు వచ్చేది – **గిడుగు రామమూర్తి.**
☞ వ్యవహార భాషోద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన భాషావేత్త – **గిడుగు రామమూర్తి.**
☞ విశాఖ కేంద్ర స్థానంగా పర్యవేక్షణాధికారిగా నియమింపబడినవాడు. – **జె.ఎ.ఏట్స్.**
☞ ఉపాధ్యాయ వార్షిక సమావేశాలు ఏర్పరిచింది. – **జె.ఎ.ఏట్స్.**
☞ జె.ఎ.ఏట్స్ భాషా విషయంలో ఎవర్ని కలుసుకున్నారు. – **పి.టి. శ్రీనివాస అయ్యంగారిని**
☞ జె.ఎ.ఏట్స్ దొరగార్కి గ్రాంథిక వ్యావహారిక భాషలపై ఉన్న అనుమానాలు తీర్చినవారు. – **గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి.**

**నిర్వచనం :**

☞ వాగ్వ్యవహారంలో ఉండి కావ్యాల్లో లేఖన రూపంలో లేని భాషా రూపాల్ని వ్యావహారికం అంటారు.
☞ జీవద్భాషకు నియమకారుడు రచయితే కానీ, లాక్షిణికుడు, వ్యాకరణ కర్త కాదు. – **గిడుగు రామమూర్తి.**
☞ **వ్యవహార భాషావాదులు :**
గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, పైడి ఘటం చినపంతులు బుర్రా పార్వతీశం, చాగంటి సాంబశివరావు, బుఝ్ఝా శేషగిరిరావు చిలుకూరి నారాయణరావు, పొరనంది జగన్నాథస్వామి.

**వ్యవహార భాషోద్యమ రచనలు - రచయితలు :**

☞ P.T. శ్రీనివాస అయ్యంగారు – **బీజగణితం, లాంగ్వేజ్ లైఫ్ అండ్ డెత్**
☞ గురజాడ అప్పారావు – **డీసెంట్ పత్రం, ఆధునికాంధ్ర రచన, కళింగదేశ చరిత్ర**
☞ సెట్టి లక్ష్మీనరసింహం – **గ్రీకు పురాణ కథలు, వసంతసేన**
☞ బుఝ్ఝా శేషగిరిరావు – **విమర్శాదర్శం.**
☞ వజ్ఝలచిన సీతారామశాస్త్రి – **ఆంధ్ర భాష – వ్యాసం**
☞ వేదం వేంకటాచలం – **విధి లేక వైద్యుడు**
☞ తాతా సుబ్బరాయ శాస్త్రి – **ఆంధ్ర భాషా సంస్కరణ**
☞ గిడుగు రామమూర్తి – **నిజమైన సంప్రదాయం**

**విశేషాలు :**

☞ గ్రాంథిక భాష గ్రంథాలలో కనబడేదే గానీ వినబడేది గాదు అన్నది – **గిడుగు రామమూర్తి పంతులు.**
☞ శాస్త్రీయ పద్ధతుల్లో భాషా విశ్లేషణ చెయ్యడానికి బహుకాలంగా శ్రమించిన పండితుడు గిడుగు వారు తప్ప మరొకడు లేదు. – **గురజాడ**
☞ 1965లో అధికార భాషా సంఘం ఎలా ఉండాలనే విషయంపై ప్రభుత్వం వేసిన కమిటీ అధ్యక్షుడు. – **పింగళి లక్ష్మీకాంతం.**
☞ తెలుగు అకాడమీ ఏ సం॥లో స్థాపించబడింది. – **1968 ఆగష్టు 6**
☞ తెలుగు భాషను అధికార భాషగా గుర్తించాలని శాసన సభలో అనేక సార్లు ప్రస్తావించినది. – **వావిలాల గోపాల కృష్ణయ్య.**
☞ తెలుగు భాష ప్రమాణీకరణపై సూత్రాలు ప్రతిపాదించిన భాషావేత్త. – **భద్రిరాజు కృష్ణమూర్తి.**
☞ వ్యవహార భాషోద్యమ పితామహుడు – **గిడుగు రామమూర్తి.**
☞ స్వభాష స్వగృహం వంటిది అన్నది. – **గిడుగు రామమూర్తి.**
☞ 1912లో గిడుగు వారు ప్రభుత్వానికి అందజేసిన పత్రం – **మెమోరాండమ్ ఆన్ మోడర్న్ తెలుగు ప్రోజ్.**
☞ విజ్ఞాన సముపార్జనకు వ్యావహారిక భాషే ఉత్తమం అన్నది. – **గిడుగు రామమూర్తి.**
☞ జీవద్భాషకు నియమకారుడు రచయితే కానీ లాక్షణికుడూ, వ్యాకరణ కర్త కాదు. – **గిడుగు వేంకటరామమూర్తి.**
☞ వ్యావహారిక భాష తల్లివలె నాకు ప్రేమపాత్రం, ప్రాచీనాంధ్రభాష మూలపుటమ్మ వలె నాకు పూజ్యం అన్నది. – **గిడుగు రామమూర్తి.**

# మాండలిక భాష

☞ మండలం అంటే – **దేశ భాగం.**
☞ జిల్లా, రాశి, సమూహం, గుంపు అనే అర్థాలు కలది. – **మండలం.**
☞ మండలం ఏ భాషా పదం – **సంస్కృతం.**

☞ మాండలికాన్ని మాండలిక భాష అన్నది - **వేదం వేంకటరాయశాస్త్రి.**
☞ మాండలికాన్ని ఎలా వ్యవహరిస్తారు. - **ఉపభాష లేదా ప్రాదేశిక భాష.**
☞ జార్జ్ గ్రియర్సన్ ఏ గ్రంథంలో తెలుగు మాండలికాలను గురించి చెప్పారు. - **లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా.**

**నిర్వచనాలు :**

☞ ప్రతీవ్యక్తి మాట్లాడేది మాండలికమే కాని భాషకాదు. మాండలికాల సమాహార రూపమే భాష అన్నది. - **మాక్స్ ముల్లర్.**
☞ భాషలోని ప్రాంతీయ భేదాల్ని మాండలికాలంటారు. - **హీమనీ.**
☞ ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ వాటి ఉచ్చారణలోనూ ప్రత్యయాలలోనూ పదాల అర్థాలలోనూ భేదాలు వుండి ఆ భాషలో రకాలు ఉంటాయి. ఒకే భాషకు ఉన్న ఇలాంటి రకాల్ని మాండలికాలంటారు. - **ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం.**

**మాండలికాలు - ప్రధాన లక్షణాలు :**

☞ ప్రామాణిక భాష ప్రధాన భాషలలో అంతర్భాగంగా ఉండడం.
☞ భాషా వ్యవహర్తల మధ్య పరస్పర అవగాహన కోల్పోకపోవడం.
☞ నిర్ణీత ప్రదేశంలో మాత్రమే వ్యవహారంలో ఉండడం.
☞ ముద్రిత ప్రామాణిక సాహిత్యం లేకపోవడం.
☞ న్యూన ప్రమాణికంగా ఉండడం.
☞ కొన్ని పదాల్లో క్రియా రూపాల్లో ప్రాంతీయ వైవిధ్యం ఎక్కువగా ఉండడం.
☞ ప్రపంచ భాషల్లో మాండలిక పరిశోధన ఎక్కువగా జరిగిన దేశం - **ఇంగ్లాండ్.**
☞ పాశ్చాత్యదేశాల్లో 1881లో జర్మనీ భాషకు చెందిన భాషా భేదాల్ని గూర్చి పరిశోధన చేసినవారు. - **జార్జ్ వెంకర్.**
☞ ఎవరి పరిశోధన మాండలికాల మీద శాస్త్రీయరీతిలో  జరుగలేదు - **జార్జ్ వెంకర్.**
☞ మూల ద్రావిడ భాషలో ఏర్పడిన మాండలికాలు - **3. 1. ఉత్తర ద్రావిడ భాష, 2. మధ్య ద్రావిడ భాష, 3. దక్షిణ ద్రావిడ భాష.**
☞ ఒకే మూల ద్రావిడ భాష కాల క్రమేణా మాండలికాలుగా విడివడిన కారణంగా ఏర్పడిన ద్రావిడ భాషలు - **23.**
☞ మూల ద్రావిడ భాషలో వర్ణాలు - **26**
☞ మూల ద్రావిడంలో అచ్చులు - **10**
☞ మూల ద్రావిడంలో హల్లులు - **16**

★ ఉత్తర ద్రావిడ భాషలు - బ్రాహూయి, కుడుఖ్, మాల్తో.
★ మధ్య ద్రావిడ భాషలు - 12. 1. తెలుగు, 2. గోండి, 3. కొండ, 4. పెంగొ, 5. మండ, 6. కూయి, 7. కువి, 8. కోలామి, 9. నాయికీ, 10. పర్జీ, 11. గదబ, 12. ఒల్లారి.
★ దక్షిణ ద్రావిడ భాషలు - 8.
1. తమిళం, 2. కన్నడం, 3. మలయాళం, 4. కొడగు, 5. తుళు, 6. కోత, 7. తొద, 8. బడగ.
★ తెలుగు భాషపై పరిశోధన చేసి తెలుగు దేశాన్ని 4 మండలాలుగా విభజించినవాడు - భద్రిరాజు కృష్ణమూర్తి.
★ భద్రిరాజు కృష్ణమూర్తి విభజించిన నాలుగు మండలాలు ఏవి ? 1. పూర్వమండలం, 2. మధ్యమండలం, 3. దక్షిణ మండలం, 4. ఉత్తరమండలం.
★ పూర్వమండలానికి గల మరొక పేరేమి - **కళింగ ప్రాంతం.**
★ మధ్యమండలానికిగల మరొక పేరు - **కోస్తా ప్రాంతం.**
★ దక్షిణ మండలానికి గల మరొక పేరు - **రాయలసీమ ప్రాంతం.**
★ ఉత్తర మండలానికి గల మరొక పేరు - **తెలంగాణ ప్రాంతం.**
★ పూర్వమండలంలో గల జిల్లాలు ఏవి - **శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం.**
★ మధ్యమండలంలో గల జిల్లాలు ఏవి - **తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు.**
★ దక్షిణ మండలంలో గల జిల్లాలు ఏవి - **అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు.**
★ ఉత్తర మండలంలో గల జిల్లాలు ఏవి - **అదిలాబాదు, నిజామాబాదు, హైదరాబాదు, ఖమ్మం, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్.**

# పదాలు - అర్థాలు

యిసయం = విషయం
జాబు = ఉత్తరం, లేఖ
అంగీకరించు = ఒప్పుకొను
అంచనా = లెక్క కట్టడం
ఆకొని = ఆకలివేసి
ఆక్రందన = బాధ, ఆక్రోశంతో చేసే ధ్వని
ఆగ్రహం = కోపం
ఇంచుక = కొంచెం
ఈనాం(ఇనాం) = కానుకగా ఇచ్చిన భూమి మొదలయినవి
ఉగ్రంగా = కోపంగా
ఉత్కంఠ = కుతూహలం
ఉత్తరం = జాబు, లేఖ
ఊచు = ఊపు
ఊటాడు = చలించు, కదలు
ఊపిరి పీల్చుకొను = ఆందోళన, భయం తగ్గడం వల్ల మనస్సు తేలికపడటం
ఎంచు = లెక్కపెట్టు
ఎండగట్టు = దూషించడం, తిట్టడం
ఎడంద = హృదయం, గుండె, (ఎడదకు మారురూపం)
ఏకాకి = ఒంటరి
ఏగు = వెళ్ళు, పోవు
ఏగుదెంచు = వచ్చు
ఒడలు = ఒళ్లు, శరీరం
ఒడయుడు = ప్రభువు, భర్త (మగడు)
ఒనరించు = చేయు
ఓర్వక = ఓర్చుకోకుండా, సహించకుండా
కడ = చివర
కను = చూడడం
కనువిందు = కంటికింపైనది, చూసి నందువల్ల ఆనందం కలిగించేది
గంధం = చందనం
గణాంకాలు = లెక్కలు
గబుక్కున = వెంటనే, ఉన్నట్టుండి
ఘనులు = గొప్పవాళ్లు
ఘోష = బిగ్గరగా చేసే ధ్వని, అరుపు
చను = వెళ్ళు, పోవు
చవి = రుచి, ఉప్పు
ఛేదించు = సాధించు, కనుగొను
జగడం = పోట్లాట
జగం = లోకం, ప్రపంచం
తండోపతండాలు = గుంపులు గుంపులుగా ఉన్న జనం
తంతి = టెలిగ్రాం
తడయక = ఆలస్యం చేయకుండా
దండయాత్ర = దాడి చెయ్యడానికి సైన్యంతో పోవడం
దండించు = శిక్షించు
దక్కు = దొరకు, లభించు
నకిలీ = అసలు కానిది
నగచరం = కొండల్లో తిరిగేది, కోతి
నగరి = నగరం
పంపిణీ = పంచిపెట్టు
పచ్చిక = పచ్చని లేత గడ్డి
పచ్చులు = పక్షులు
బకాయి = తీర్చవలసి ఉన్న అప్పు(చెల్లింపు జరగవలసి ఉన్నది)
బధిర = చెవిటి
బాధాకరం = బాధను కలిగించేది
భక్షించు = తినడం (నమిలి)
భద్రం = జాగ్రత్త
భరతావని = భారతదేశ భూమి
మండిపడు = ఎక్కువగా కోపపడు
మందలించు = బుద్ధి చెప్పు
యిసయం = (పామర భాషలో వాడుక) విషయం
యుక్తి = ఉపాయం, నేర్పు, తెలివైన ఆలోచన
రక్తి = మనసుకు బాగా నచ్చడం
రక్షించు = కాపాడు
రహి = అందం
లంఘించు = దాటడం, పై నుంచి దూకడం
వంచన = మోసం, దగా
వడి = వేగం
వనచరులు = కోతులు, అడవిలో లేదా తోటలో తిరిగేవి
శయనం = పడక
శరణు = కాపాడమని కోరడం
శల్యం = ఎముక
సంకులసమరం = భయంకర యుద్ధం
సంకేతం = గుర్తు
హసత్ = నవ్వుతున్న
హితం = మేలు, మంచి
హిరణ్యకం = పొతంలోని కథలో ఉన్న జింక పేరు, బంగారం కోసం ఆశ
అంఘ్రి = కాలు
అంచిత = ఒప్పిదమైన
అంతరిక్షం = ఆకాశం
ఆంతర్యం = మనసులోని విషయం
ఆకాంక్ష = కోరిక
ఆకాశవాణి = రేడియో ప్రసారాల సంస్థ
ఇక్షురసం = చెరుకురసం
ఇగురొత్తు = చిగురించు
ఈడు = వయస్సు
ఉదారాగ్ని = కడుపులోని మంట, ఆకలిమంట
ఉల్లము = మనసు
ఎడ = చోటు, స్థానం
ఎన = సమానం
ఎరవు = అప్పు
ఒండుచోట = ఒకచోట
ఒడిగట్టు = పూనుకొను

| | | |
|---|---|---|
| ఒడుపుగా | = | నేర్పుగా, సున్నితంగా, జాగ్రత్తగా |
| కంకి | = | వెన్ను |
| కంబము | = | స్తంభం |
| కజ్జము | = | భక్ష్యం, తినుబండారం |
| గంగడోలు | = | ఆవుమెడకింద వేలాడుతుండే చర్మం |
| గగనం | = | ఆకాశం |
| గర్భం | = | పొట్ట, కడుపు |
| ఘటించు | = | కలగజేయు |
| ఘట్టం | = | సంఘటన, సన్నివేశం |
| ఘన | = | గొప్పదైన |
| చండిమ | = | వాడిమి |
| చక్రవర్తి | = | రాజులకు రాజు |
| చతురత్వం | = | చాతుర్యం, నేర్పు |
| జనపదం | = | పల్లెటూరు |
| జనిత | = | పుట్టిన |
| జాగిలం | = | వేటకుక్క |
| టూకీగా | = | సంగ్రహంగా, సంక్షిప్తంగా |
| తటాలున | = | ఒక్కసారిగా, వెంటనే |
| తతంగం | = | ప్రక్రియ |
| తద్ద (యు) | = | అత్యంతం, ఎక్కువగా |
| దంపతులు | = | భార్యాభర్తలు, ఆలుమగలు |
| దరహాసం | = | చిరునవ్వు |
| దారువు | = | కర్ర |
| నక్కి ఉండు | = | దాక్కొని ఉండు |
| నయనాంచలం | = | కంటికొన |
| నల్గడలు | = | నాలుగు దిక్కులు |
| పక్కాగా | = | కచ్చితంగా |
| పజ్జ | = | దగ్గర, వెనక |
| బంధుర | = | దట్టమయిన, తగిన |
| బడబానలం | = | సముద్రంలోని అగ్ని |
| బహుళ | = | అనేక రకాల |
| మంజరి | = | గుత్తి, సమూహం |
| మకాం | = | నివాసం, బస |
| మగిడివచ్చు | = | తిరిగివచ్చు |
| యశము | = | కీర్తి |
| రవము | = | అరుపు, ధ్వని |
| రసాభాస | = | రసభంగం |
| రాజనాలు | = | ఒక రకమైన మేలిరకపు ధాన్యం |
| లతిక | = | తీగ |
| లవణం | = | ఉప్పు |
| లసత్ | = | ప్రకాశించే |
| వనం | = | అడవి |
| వరహా | = | ఒకప్పటి వాడుకలోని నాణెం |
| వరలుట | = | వర్ధిల్లుట |
| శపథం | = | ప్రమాణం, ఒట్టు |
| శార్దూలం | = | పులి |
| శాశ్వతుడు | = | ఎప్పుడూ ఉండేవాడు |
| షరతు | = | నియమం, నిబంధన |
| సంక్షేమం | = | మేలు, మంచికోసం చేసే సహాయం |
| సంకేతం | = | గుర్తు, చిహ్నం |
| సంగ్రామం | = | యుద్ధం |
| హరిత్తు | = | సింహం |
| హర్షం | = | ఆనందం |
| హాని | = | కీడు, చెడు |
| నిర్ఝరులు | = | సెలయేరులు |
| విరులు | = | పూలు |
| స్వాదు | = | రుచికరమైన |
| భూజము | = | చెట్టు |
| స్వస్తులు | = | శుభవచనాలు |
| కదళీ | = | అరటి |
| వైలక్ష్యం | = | విలక్షణత్వం |
| చైతన్యము | = | కదలిక |
| నిమ్నవర్గాలు | = | అణగారిన వర్గాలు |
| ధోవతులు | = | పంచెలు |
| ఖాద్యాలు | = | తినదగిన పదార్థాలు |
| ధార్మిక నిష్ఠ | = | ధర్మ సంబంధమైన |
| ఇనుడు | = | సూర్యుడు |
| భూరి | = | అధికము |
| అభీష్టము | = | కోరిక |
| విన్వీథి | = | ఆకాశమార్గం |
| తూల | = | దూది |
| అనిమిషనాథుడు | = | ఇంద్రుడు |
| సామర్థ్యం | = | యోగ్యత |
| ఏకత | = | ఒక్కటిగా ఉండు |
| వివేచన | = | ఆలోచన |
| తత్కారణం | = | ఆ కారణం |
| ఇల | = | భూమి |
| భంగం | = | ఆటంకము |
| హలం | = | నాగలి |
| ధర్మజలం | = | చెమటనీళ్ళు |
| కార్ఖానా | = | పరిశ్రమ |
| స్వస్తి | = | శుభము |
| వ్యధ | = | బాధ |
| ప్రణవం | = | ఓంకారము |
| నిరుపమ | = | సాటిలేని |
| పురుహూతుడు | = | ఇంద్రుడు |
| కంఠీరవము | = | సింహము |
| బొంకు | = | అబద్ధం |
| వారిజగర్భుడు | = | బ్రహ్మ |
| ధరణీచక్రము | = | భూమండలం |
| సిగ | = | తల |
| సౌభ్రాతృత్వం | = | సోదరభావం |
| రకం | = | పన్ను, విధం |
| ఆగమన | = | వచ్చినటువంటి |
| అవ్యాజం | = | కపటంలేని |
| మిరం | = | కారము |
| పదుగురు | = | అనేకులు |
| నేస్తం | = | స్నేహితుడు |
| హిమగిరి | = | హిమాలయం |
| ఏరు | = | నది |
| మబ్బు | = | మేఘము |
| జంకు | = | భయం |
| ఓఢ్రం | = | ఒడిస్సా భాష |
| ఆర్ష సంప్రదాయం | = | ఋషుల సంప్రదాయం |
| వాఙ్మయం | = | సాహిత్యం |
| దర్పణం | = | అద్దం |
| అవగతం | = | తెలియుట |
| ప్రవృత్తి | = | స్వభావం |
| ఉపలము | = | రాయి |
| కార్ముకం | = | బాణం |
| జంఘ | = | పిక్క |
| పరిఘ | = | కందకం |
| లంఘించు | = | దూకు |
| నభోవీధి | = | ఆకాశవీధి |
| చంద్రిక | = | వెన్నెల |
| క్ష్మా | = | భూమి |
| నిఖిలం | = | సమస్తం |
| జోతలు | = | నివాళులు |
| క్షితి | = | భూమి |
| స్వామిత్వము | = | అధిపత్యము |
| గహ్వరము | = | అడవి |
| హగుంసశ్శుచిష | = | పవిత్రమైన వేద మంత్రము |
| భగ్నోత్సాహులు | = | ఉత్సాహం కోల్పోయినవారు |

తత్త్వసంపత్తి = భావసంపద
మకరంద బిందువు = తేనె బిందువు
వక్తృవావం = మాటల సంభాషణా
కిసలయం = చిగురు
గేదగి = మొగలిపువ్వు, కేతకీ పుష్పం
ఘనసారం = పచ్చకర్పూరం
నునుతావి = లేతవాసన
పోహళించు = కూర్చు
రక్తకిసలయం = ఎర్రనిచిగురు
శాస్త్రజ్ఞులు = శాస్త్రమును తెలిసినవాడు
నివృత్తి = తొలగించుట
జిజ్ఞాస = తెలుసుకోవాలనే కోరిక
పథం = మార్గం, దారి, త్రోవ
తృష్ణ = కోరిక
అకుంఠితము = నిరాటంకమైన
శీతభానులు = సూర్యచంద్రులు
దురితదూర = పాపాలను పోగొట్టేవాడా!
అరతియున్ = తెలిసికొను
అరాతి = శత్రువులను
అకూపారంబు = సముద్రం
కొక్కెర = కొంగ
ప్రబోధము = మేలుకొలుపు, జ్ఞానమును కలుగజేయు
కరుణ = జాలి
భ్రాతృత్వము = సోదరభావము
శీఘ్రము = వెంటనే
విదుషీమణి = పండితురాలు
ప్రతిబంధకము = ఆటంకము, అడ్డగించేది
తురగం = గుర్రము
చరించి = తిరిగి
బెగ్గిలి = భయపడి
స్రుక్కుచున్ = భయపడుతూ
నృపసుతుండు = రాకుమారుడు
శార్దూలము = పెద్దపులి
అంబుజం = పద్మం
అగ్బార్లు = పత్రికలు
అష్రఫి = అరబ్బుల నాణెం
అగ్వ = చౌక
ఇంగిలీకపు పూత = ఎర్రని ఖనిజపు పూత
రీతిపొంటి = పద్ధతి ప్రకారం

అంబువు = నీరు
అధమం = కనీసం
పుడమి = భూమి
అద్వైతం = రెండుకానిది (ఒకటే అయినది)
స్తవము = పొగడ్త
శుక్తి = ముత్యపు చిప్ప
అవలోకించు = చూడటం
తార్కికులు = ఆధారం చూపుతూ వాదించేవారు
తత్త్వము = స్వభావము
హైన్యస్థితి = దుస్థితి
క్లిష్టము = కఠినము, కష్టము
సామర్థ్యం = శక్తి
ఈప్స = కోరిక, కాంక్ష, ఆశ
ఇగిలింత = వెక్కిరింత
కాపు = పంట
అకృత్యాలు = చెడ్డపనులు
మృత్యుభీతి = చావు భయం
దాతృత్వం = దాన గుణం
తర్కము = వాదన
విస్మరింపరానిది = మరచిపోలేనిది
ఆత్మీయత = ప్రేమ
దాస్యం = బానిసత్వం
విశిష్టవ్యక్తిత్వం = గొప్పగుణం
అజ్ఞాని = జ్ఞానం లేనివాడు
ప్రొద్దుగుంకు = సూర్యాస్తమయం
అరుగు = వచ్చిన
కీలుచీల = మూలాధారము
జీవగఱ్ఱ = ఆధారము
పరులు = ఇతరులు
రమాకలితులు = లక్ష్మిని కలిగినవారు, సంపన్నులు
అనుజ్ఞ = అనుమతి
అధమ పక్షం = కనీసం
క్షుధార్తుడు = ఆకలితో బాధపడేవాడు
పెయ్యదూడ = ఆవుదూడ
వత్సం = దూడ
సమృద్ధి = పుష్కలత్వం
గ్రక్కున = వెంటనే
గరువపు = గొప్ప
భూరుహము = చెట్టు
కైరవషండము = కలువల సమూహం
స్మితకాంతి = నవ్వుకాంతి
అంకురింపనీయక = మొలకెత్తనీయక

కుసుమస్తబకం = పూలగుత్తి
జవసత్త్వము = వేగమును, బలమును
మూర్ధము = తల
గోజక = పీడించి అడుగన్
కాణాచి = చిరకాలవాసస్థానము
ఝురి = నది
ఔద్ధత్యము = గర్వము
చమూధవులు = సైన్యాధిపతులు
ప్సయిలోడు = సంకోచించు
స్నిగ్ధ = సుకుమారమైన
సైరింపు = క్షమించు
అనలం = అగ్ని
ప్రొద్దస్తమానము = ఎల్లప్పుడు
అణా = రూపాయిలో పదహారోవంతు
చమత్కారం = నేర్పు
దుకాణం = అంగడి
దీనగతి = దయనీయమైన పరిస్థితి
అమితం = మిక్కిలి
తుచ్ఛము = నీచము
మందుడు = అల్పుడు, నిర్భాగ్యుడు
వక్త్రం = నోరు
వ్యోమము = ఆకాశం
దమము = ఇంద్రియనిగ్రహం
ఖలులు = దుర్జనులు
స్మృతులు = జ్ఞాపకాలు
గహనం = లోతైన
పరిలక్షితం = తెలియబరచడం
దుర్భేద్యము = పగులగొట్టుటకు వీలుగాని
నిష్కాపట్యం = కపటములేని
సౌజన్యం = మంచితనం
హోరు = తీవ్రమైన ధ్వనికి అనుకరణం (గాలి వీచడం, వాన కురవడం)
ఘోష = ఉరుము, పెద్ద శబ్దం
పుప్పొడి = పుష్పముల పరాగం
మెర్క్యూరీ = పాదరసం
ఏకాకి = ఒంటరి
పఠనీయ = చదువదగిన
హిమగిరి = హిమాలయ పర్వతం
వ్యాధిగ్రస్తుడు = రోగంతో బాధపడేవాడు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అరువు | = అప్పు | అర్థం | = ప్రయోజనం | అభిఘరించు | = చల్లు |
| దౌర్భాగ్యుడు | = దురదృష్టవంతుడు | సంక్షిప్తం | = క్లుప్తం | ఈప్సితం | = కోరిక |
| ఋణం | = అప్పు | సంత్రాసం | = మిక్కిలి దుఃఖం | ద్వాఃకవాటము | = ద్వారబంధము |
| పూజారి | = అర్చకుడు | రుగ్మత | = రోగము | క్షుత్పిపాసులు | = ఆకలి, దప్పిక బాధతో కూడినవారు |
| గాలిదిసుత | = ప్రియమైన కూతురు | రవళి | = ధ్వని | | |
| ఘూర్ణిల్లు | = మ్రోగు | చిరంతనుడు | = శాశ్వతుడు | ప్రక్షాళితం | = కడుగబడిన |
| ముకురం | = అద్దము | కలమధాన్యం | = వరిపంట | సూడిగములు | = గాజులు |
| స్తుతులు | = స్తోత్రాలు | మహాప్రస్థానం | = దీర్ఘప్రయాణం | బృందం | = సమూహం |
| నిఖిలం | = సమస్తము | నిమీలనము | = కన్నులుమూయుట | గ్రీవం | = మెడ |
| మౌళి | = శిరస్సు | తలపోయి | = ఆలోచించు | యుక్తి | = ఉపాయం |
| కీలకం | = ముఖ్యము | మకుటం | = కిరీటం | ప్రకంపన | = తీవ్రమైన వణుకు |
| ఉనికి | = మనుగడ | గోరంతదీపం | = చిన్నదైన దీపం | సౌఖ్యము | = సుఖము |
| చైతన్యం | = కదలిక | కాలపురుషుడు | = యముడు | స్వచ్ఛం | = నిర్మలం |
| పరిధి | = హద్దు | తటాలున | = ఒక్కసారిగా | | |

## అభ్యాసము

**1. 'షరాబు' అను అన్యదేశ్యపదమునకు అర్థం.**
1) బంగారం 2) వ్యాపారి 3) గీటురాయి 4) వ్యవసాయం

**2. 'నుతి' అను తత్సమపదమునకర్థం**
1) నుయ్యి 2) బావి 3) పొగడ్త 4) త్రాడు

**3. క్రిందివాటిలో దేవతలను అర్థమున్న పదం**
1) మీళితులు 2) నిషాధులు 3) అనిమిషులు 4) దైత్యులు

**4. ఆస్తరణమనగా**
1) పెద్దయుద్ధ 2) ఈదుట 3) పరుగు 4) పరుపు

**5. క్రింది వారిలో పురుహూతుడెవరు.**
1) బ్రహ్మ 2) ఉపేంద్రుడు 3) ఇంద్రుడు 4) శివుడు

**6. స్రవంతులనగా**
1) బోదులు 2) లలనలు 3) నదులు 4) జడలు

**7. కార్ముకమను పదమునకు అర్థమేమి**
1) శ్రమ 2) ఉత్పాద్యము
3) విల్లంబులు 4) ధనస్సు

**8. క్రింది పదాలలో నలుగుపెట్టుటయను అర్థమున్న పదమేమి**
1) ఉద్భవం 2) ఉద్వర్తనం
3) అభ్యంజనం 4) పూర్ణస్నానం

**9. అగ్బారులను అన్యదేశ్యమునకు అర్థము**
1) రాజసభ 2) అధికారి 3) పత్రిక 4) చంద్రుడు

**10. 'మెత్త' అను తెలంగాణా మాండలిక పదానికి అర్థం**
1) సౌకుమార్యం 2) దిండు 3) గడ 4) రగడ

**11. వహ్ని పదానికర్థము** ***(AP DIET – 2015)***
1) ఆకాశం 2) వాయువు 3) భూమి 4) అగ్ని

**12. 'ధూర్జటి' అను పదానికి అర్థం.** ***(AP DIET – 2015)***
1) విఘ్నేశ్వరుడు 2) విష్ణువు 3) బ్రహ్మ 4) శివుడు

**13. 'పులుగు' అను అచ్చతెలుగు పదమునకు అర్థము**
1) గడ్డపార 2) పక్షి 3) అలుగు 4) కోపపడు

**14. మెత్తనిపాత వస్త్రమను అర్థం గల పదం**
1) తివాచీ 2) జలతారు
3) మెదుగుడులు 4) మెల్పు

**15. 'హెరంగు' అనగానేమి.**
1) మనసు 2) నాగలి 3) విలాసం 4) దండ

**16. జలజం, జలదం, జలధి అను పదములకర్థములు వరుసగా**
1) పద్మం, సముద్రం, మేఘం
2) ఆకాశం, చెట్టు, నేల
3) సముద్రం, మేఘం, చేప
4) పద్మం, మేఘం, సముద్రం

**17. కేతకి అనగా ....... పువ్వు.**
1) చామంతి 2) గులాబి 3) మొగలి 4) సంపంగె

**18. తెలుసుకోవాలనే కోరిక**
1) తితీక్ష 2) ముముక్ష
3) ఆకాంక్ష 4) జిజ్ఞాస

**19. క్రిందివారిలో ఛాత్రులెవరు.**
1) విద్యార్థులు 2) పండితులు
3) గురువులు 4) రైతులు

**20. 'తాల్మి' అను అచ్చిక పదమునకు అర్థమేమి.**
1) తీరిక 2) క్షమ
3) ప్రవాహం 4) నేర్పు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 3 | 4) 4 | 5) 3 |
| 6) 3 | 7) 4 | 8) 2 | 9) 3 | 10) 2 |
| 11) 4 | 12) 4 | 13) 2 | 14) 3 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 4 | 19) 1 | 20) 2 |

# నానార్థాలు

**నానార్థాలు :** ఒక్కోసారి ఒకే పదానికి అనేక అర్థాలు స్ఫురిస్తాయి. ఒకే పదానికి గల వేరువేరు అర్థాలను **నానార్థాలు** అంటారు.

| | | |
|---|---|---|
| శ్రీ | = | లక్ష్మి, ఐశ్వర్యం, విషం |
| తరువు | = | చెట్టు, నిర్బంధం, తొందర |
| తటం | = | ఒడ్డు, చోటు, వరిమడి |
| వర్ణాలు | = | అక్షరాలు, రంగులు, రూపాలు |
| ముఖము | = | మోము, నోరు, ముందుచోటు |
| జీవితము | = | బ్రతుకు, ప్రాణము, జీతము |
| శైలము | = | కొండ, సాంబ్రాణి, ఆనకట్ట |
| ఖేచరుడు | = | సూర్యుడు, రాక్షసుడు, వేల్పు |
| అశని | = | వజ్రాయుధము, పిడుగు, మెఱుపు |
| తాత | = | తండ్రి తండ్రి, తల్లి తండ్రి, బ్రహ్మ |
| గుణం | = | స్వభావం, అల్లెత్రాడు, ప్రయోజనం |
| సౌరభం | = | సువాసన, కుంకుమ పువ్వు, ఎద్దు |
| తార | = | ముత్యము, నక్షత్రము, వాలిభార్య |
| వాణి | = | సరస్వతి, మాట, నేత |
| పాకము | = | వంట, అగ్ని, వ్రణము |
| చిత్రం | = | బొమ్మ, ఆశ్చర్యం, తిలకం |
| వర్షం | = | వాన, సంవత్సరం, దేశం |
| తపస్వి | = | ముని, నారదుడు, చంద్రుడు |
| భానువు | = | సూర్యుడు, శివుడు, కిరణము |
| గజము | = | ఏనుగు, 8 సంఖ్య, 36 అంగుళాలు |
| వారిజము | = | తామర, ఉప్పు, శంఖము |
| పొలం | = | వరిమడి, అడవి, విధం |
| బడి | = | పాఠశాల, విధం, అనుసరణం |
| దండం | = | నమస్కారం, కఱ్ఱ, సమూహం |
| పేరు | = | నామము, దండ, కీర్తి |
| మనసు | = | హృదయము, తలపు, కోరిక |
| డొంక | = | పొద, బాట, కోన |
| భీష్ముడు | = | దేవవ్రతుడు, భయంకరుడు |
| ద్రవ్యము | = | వస్తువు, ధనము, ఇత్తడి |
| కుచేలము | = | సముద్రము, చినిగిన వస్త్రము |
| హరి | = | కోతి, ఇంద్రుడు, విష్ణువు |
| వడి | = | వేగము, శౌర్యము, కాలము |
| కేసరి | = | సింహము, గుఱ్ఱము, ఆంజనేయుని తండ్రి |
| భూతం | = | ప్రాణి, పిశాచం, ప్రపంచం |
| ప్రజ | = | జనం, సంతతి, పుట్టుట |
| ఘనం | = | మేఘం, శరీరం, గొప్పది |
| తనువు | = | శరీరము, తోలు, సన్నము |
| నాడులు | = | నరములు, ఈనెలు, కాడలు |
| ప్రజ | = | జనము, సంతానము, పుట్టుట |
| సిరి | = | లక్ష్మి, సంపద, శోభ |
| తెఱగు | = | విధము, వైపు, సంధి |
| దిక్కు | = | దెస, పద్ధతి, రక్షకుడు |
| జనకుడు | = | తండ్రి, జనకమహారాజు, ఒకానొక ఋషి |
| కాలము | = | నలుపు, సమయం, చావు |
| వారము | = | 7 దినముల కాలము, సంఘము, ఆదివారం మొదలైన దినము |
| గానము | = | పాట, ధ్వని, స్తుతి |
| ఝరి | = | సెలయేఱు, తేళ్ళపుట్ట |
| లబ్బి | = | ధనము, గని, ప్రోగు |
| భగవంతుడు | = | దేవుడు, విష్ణువు, శివుడు |
| శాఖ | = | చెట్టుకొమ్మ, చేయి, వేదభాగము |
| అంశము | = | భాగము, విషయము, పంచుకొనదగిన పదార్థము |
| తురగము | = | గుఱ్ఱం, హృదయం, ఏడు అను సంఖ్య |
| పార్వతి | = | గౌరి, ద్రౌపది, అన్నము |
| భానువు | = | సూర్యుడు, శివుడు, కిరణము |
| బాలుడు | = | చిన్నవాడు, మూర్ఖుడు |
| విద్య | = | చదువు, తెలివి, దుర్గాదేవి |
| క్షేత్రం | = | భూమి, శరీరం, భార్య |
| వ్యాఘ్రం | = | పులి, కానుగచెట్టు, శ్రేష్ఠం |
| అంకం | = | అంకె, ఒడి, తొడ |
| శయ్య | = | పడక, శైలి, రీతి |
| కల్యాణము | = | శుభము, పండుగ, పెండ్లి |
| గంగ | = | గంగానది, నీరు, పెద్దది |
| రవ్వ | = | వజ్రము, రేణువు, ముక్క |
| కళ్ళు | = | నేత్రాలు, రాళ్లు, చూపులు (కల్లురాయి, ఉప్పుగల్లు) |
| అస్తమయం | = | అస్తమించుట, నాశము, క్రుంకుట |
| ప్రపంచం | = | భూలోకం, సంసారం, సమూహం |
| కృషి | = | ప్రయత్నం, వ్యవసాయం |
| నవల | = | స్త్రీ, చిత్రకథ |
| రమ | = | లక్ష్మి, భాగ్యం, భార్య |
| విధి | = | దైవం, బ్రహ్మదేవుడు, కాలము |
| కారణం | = | హేతువు, పని, అభిప్రాయం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| తీర్థం | = | పుణ్యక్షేత్రం, అగ్ని, పవిత్రజలం | దోసము | = | పాపము, తప్పు, లోపము |
| అరుణుడు | = | సూర్యుడు, అనూరుడు (సూర్యసారథి) | కాంత | = | స్త్రీ, భార్య, ప్రేంకణము |
| వెల్లి | = | ప్రవాహం, తెలుపు, వరుస | ధర్మము | = | న్యాయము, పుణ్యము, ఆచారము |
| కుండలి | = | పాము, నెమలి, గుండ్రనిది | బుధుడు | = | పండితుడు, దేవత, బుధగ్రహము |
| నిట్టవొడుచు | = | ఉప్పొంగు, రోమాంచితమగు | వాహిని | = | నది, సేన |
| వాసము | = | వెదురు, బట్ట, ఇల్లు, కాపురం | మిత్రుడు | = | సూర్యుడు, స్నేహితుడు |
| పాత్రము | = | గిన్నె, వేషధారణ, యోగ్యత | గురుడు | = | తండ్రి, ఉపాధ్యాయుడు, బృహస్పతి |
| తడవు | = | ఆలస్యం, కాలం, అవకాశం | కరము | = | చేయి, తొండము, కిరణము |
| సూత్రము | = | నూలిపోగు, తీగె, త్రాడు | వీధి | = | త్రోవ, వాడ, నాటక భేదము |
| ఛాయ | = | నీడ, పార్వతి, పోలిక | | | |

## అభ్యాసము

**1. జలజం అనే పదానికి నానార్థాలు** ***(AP DIET – 2015)***
1) నీళ్ళు, నక్షత్రం 2) జలం, చేప
3) తామర, శంఖం 4) ఉప్పు, ఉదకం

**2. కులాయం అనే పదానికి సాలెగూడుకు భిన్నార్థం.**
1) పక్షిగూడు 2) వస్త్రం 3) శరీరం 4) పైవన్నీ

**3. శ్రీ అనే పదానికి లక్ష్మి కాక మరో అర్థం.**
1) మంచి 2) సాలెపురుగు
3) పక్షి 4) వాక్కు

**4. దిక్కు అనే పదానికి శరణానికి భిన్నార్థం.**
1) దిశ 2) శరణం 2) వైపు 4) పైవన్నీ

**5. లోకం అనే పదానికి జ్ఞానానికి భిన్నార్థం.**
1) జగత్తు 2) గుంపు 3) చూపు 4) పైవన్నీ

**6. అనలం అనే పదానికి అగ్ని కాక మరో అర్థం.**
1) ఆకు 2) నల్లజీడి 3) విల్లు 4) పైవన్నీ

**7. గురువు అనే పదానికి ఉపాధ్యాయుడు కాక మరో అర్థం**
1) దేవత 2) తండ్రి 3) తల్లి 4) ఏదీకాదు

**8. వంశము అనే పదానికి నానార్థం**
1) పిల్లనగ్రోవి 2) వెదురు 3) కులము 4) పైవన్నీ

**9. ధర అనే పదానికి విలువకు భిన్నార్థం.**
1) ఆకాశం 2) పాదము 3) శరీరం 4) మెదడు

**10. పాలు అనే పదానికి నానార్థం తెల్పండి.**
1) భాగం 2) వంతు 3) క్షీరం 4) పైవన్నీ

**11. చుక్క అనే పదానికి నానార్థం**
1) నక్షత్రం 2) నీటి బిందువు
3) శుక్రుడు 4) పైవన్నీ

**12. ఎడాటము అనే పదానికి నానార్థం**
1) ఎడబాటు 2) విషయము 3) దూరం 4) పైవన్నీ

**13. రక్తం అనే పదానికి 'అసృక్కు' కాక మరో అర్థం.**
1) కుంకుమ 2) ఎరుపు 3) ఆకాశం 4) రంగు

**14. దినం అనే పదానికి 'రోజు' కాక మరో అర్థం.**
1) పగలు 2) రాత్రి 3) సంవత్సరం 4) నెలలు

**15. పత్రం అనే పదానికి 'యానమని' అర్థము దీనికి గల భిన్నార్థమేమి?**
1) తామర 2) పుష్పం 3) ఆకు 4) చెట్టు

**16. ప్లవంగము అనే పదానికి 'తెప్ప' అను అర్థము కాని అర్థము.**
1) కోతి 2) నెమలి 3) కాకి 4) కోయిల

**17. ఉత్సంగము అనే పదానికి 'కలయిక' అని అర్థం తద్భిన్నార్థం.**
1) తేరు 2) కులం 3) రథం 4) కౌగిలింత

**18. పర్వము అనే పదానికి 'కణుపు' అనికాక మరో అర్థము.**
1) రామాయణం 2) భాగవతం
3) భగవద్గీత 4) మహాభారతం

**19. కన్నీరు, ఆవిరి, ఇనుము అనే నానార్థాలనిచ్చుమాట** ***(TS DIET – 2015)***
1) బాష్పము 2) స్కందము 3) భాజనము 4) భాష్పము

**20. బంగారం, హొన్ను, కాంచనం, సువర్ణం, హేమం, కనకం అనే నానార్థాలు గల మాట** ***(TS DIET – 2015)***
1) సింగారం 2) హాటకం
3) హోత్రం 4) హాత్రం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 1 | 3) 2 | 4) 4 | 5) 4 |
| 6) 2 | 7) 2 | 8) 4 | 9) 4 | 10) 4 |
| 11) 4 | 12) 2 | 13) 2 | 14) 4 | 15) 4 |
| 16) 1 | 17) 4 | 18) 2 | 19) 1 | 20) 2 |

# పర్యాయ పదాలు

కేలు – చేయి, హస్తము, కరము
అంధమతులు – అజ్ఞానులు, అవివేకులు, బుద్ధిలేనివారు
అధముడు – తక్కువవాడు, నీచుడు, తుచ్ఛుడు
అభిరామ – అందమైన, మనోహరమైన, ఇష్టమైన
అడవి – వనం, అరణ్యం, కాననం
కాకి – వాయసము, బలిభుక్కు, కరటం
నగరి – నగరం, పురం, పట్టణం
గుడి – కోవెల, దేవాలయము, దేవళము
సేవ – ఉపచారం, పరిచర్య
సహకారం – సహాయం, సాయం
కల్ల – అబద్ధము, అసత్యము, అనృతము
నరుడు – మనిషి, మానవుడు, మర్త్యుడు
మృదువు – సున్నితము, కోమలము
పత్రము – ఆకు, దళము, పర్ణము
పుష్పము – పువ్వు, విరి, సుమము
ఉయ్యల – ఉయ్యాల, డోలిక, డోల
వనము – అడవి, కాననము, అటవి
మర్కటము – కోతి, వానరం, నగచరము
శ్రీలు – సంపదలు, భాగ్యములు
పాలు – క్షీరము, దుగ్ధము
సైన్యం – సేన, వాహిని
సంగ్రామం – యుద్ధం, రణం
కదు – ఎక్కువ, చాలా
కలిమి – సంపద, ఐశ్వర్యం
పడతి – స్త్రీ, మగువ
చేతము – చిత్తము, మనసు
ఉద్దేశం – అనుకున్న, భావన
అంగీకారం – ఒప్పందం, సమ్మతి
దేవాలయం – దేవళం, కోవెల
పూజ – అర్చన, ఆరాధన
సముద్రము – జలధి, సాగరము
భాస్కరుడు – రవి, భానుడు, సూర్యుడు
నెమరువేయు – జ్ఞప్తికి తెచ్చుకొను, మననం చేయు
స్త్రీ – పడతి, ఆడది, నారి
అంఘ్రి – కాలు, పాదము
అరయు – చూచు, వెతకు
దంపతులు – భార్యాభర్తలు/ఆలుమగలు
ఇష్టము – వాంఛ, కోరిక
లేఖ – జాబు, ఉత్తరం
సౌకర్యం – వసతి, వీలు
ఖగం – పక్షి, విహగం, విహాయసం
కదళి – అరటి, రంభ, సప్తపర్ణం

ఇక్షువు – చెరకు, తియ్యమ్రాను, రసాలం
పెండ్లి – వివాహం, పాణిగ్రహణం, కల్యాణము
నిప్పు – అనలము, అగ్ని, శుచి
గృహము – ఇల్లు, గేహము, సదనము
పాము – సర్పము, భుజగము, పన్నగము
కొడుకు – పుత్రుడు, కుమారుడు, తనయుడు
దినకరుడు – సూర్యుడు, ఆదిత్యుడు, భాస్కరుడు
పక్షి – పిట్ట, పులుగు, ఖగం
ఇల – భూమి, వసుధ, ధరణి
వివాహము – పెండ్లి, కల్యాణము, పరిణయము
తావి – సుగంధము, పరిమళము, సౌరభము
తేటి – తుమ్మెద, భ్రమరము, మధుపము
చిల్వ – పాము, సర్పము, అహి
హేమము – బంగారము, కనకము, కాంచనము
ఘర్మము – చెమట, స్వేదము, శ్రమము
కాయము – శరీరము, దేహము, మేను
అనంతం – అపారం, అవారి, అబ్బరం
నక్షత్రం – తార, చుక్క, రిక్క
కొలను – సరస్సు, తటాకం, కాసారం
ధనము – డబ్బు, ద్రవ్యము, విత్తము
చెవి – కర్ణము, శ్రవణము, వీను
మంతి – ముచ్చట, ప్రసంగం, ప్రస్తావం
నేస్తం – మిత్రుడు, స్నేహితుడు, చెలికాడు
దారి – బాట, మార్గం, త్రోవ
మృగము – జంతువు, పసరము, మెకము
సేతువు – వారిధి, వంతెన, ఆనకట్ట
హిరణ్యము – బంగారము, కనకము, కాంచనము
అక్షి – కన్ను, చక్షువు, నేత్రము
వసనము – వస్త్రము, వలువ, పటము
పారావారము – సముద్రము, సాగరము, కడలి
పవనజుడు – గాడ్పు కొడుకు, మారుతి, హనుమంతుడు
ఏవగింపు – అసహ్యం, రోత, జుగుప్స
మంత్రి – ప్రధాని, సచివుడు, ప్రెగడ
ప్రతిష్ఠ – గౌరవం, మర్యాద, గారవం
క్ష్మా – భూమి, ధరణి, ధాత్రి
సౌభాగ్యము – సమృద్ధి, వైభవము, విరివితనము
పట్టుగొమ్మ – ఆధారము, ప్రాపు, ఆశ్రయము
అంశము – వంతు, భాగము, పాలు
గ్రాసము – ఆహారము, తిండి, భుక్తి
సుతుడు – కొడుకు, కుమారుడు, పుత్రుడు
మహాదేవుడు – శివుడు, శంకరుడు, ఈశ్వరుడు

| | | | |
|---|---|---|---|
| ఆస్యము | - నోరు, వక్త్రము, ఆననము | తోయధి | - అంభోధి, పయోనిధి, సముద్రం |
| అంబరము | - వస్త్రము, బట్ట, వలువ | ఎలుక | - మూషికం, ఆఖనికం, ఖనకం |
| ముత్తెము | - ముత్యము, మౌక్తికము, తార | ధనము | - అర్థం, ద్రవ్యం, విత్తం, ధనం |
| తుమ్మెద | - తేటి, భ్రమరము, బంభరము | అన్నము | - వంటకం, కూడు, బువ్వ |
| చిరుగాలి | - మందమారుతము, పిల్లగాలి, పిల్లగాడ్పు | పయోనిధి | - అబ్ధి, సాగరము, సముద్రము |
| ఆశ | - కోరిక, వాంఛ, ఇచ్ఛ | మానసము | - మనస్సు, చిత్తము, మనసు |
| పురము | - పట్టణము, నగరము, పురి | ఇల్లాలు | - భార్య, అర్ధాంగి, పత్ని |
| ఉపాధ్యాయుడు | - గురువు, ఒజ్జ, అధ్యాపకుడు | జగత్తు | - లోకం, జగం, భువనం |
| అంబుజం | - పద్మం, తామర, జలజం, కంజము | నమ్మకము | - విశ్వాసం, ప్రత్యయం |
| ధూర్జటి | - పశుపతి, భవుడు, శివుడు | గ్రంథము | - పుస్తకం, కావ్యం, పొత్తం |
| భుజంగం | - వాతాశనం, సర్పం, పాము | అరణ్యం | - విపినం, అడవి |
| తుమ్మెద | - భ్రమరం, మధుపం, తేటి | రైతు | - కర్షకుడు, కృషీవలుడు |
| చెవి | - కర్ణం, శ్రవం, శ్రవణం | పువ్వు | - కుసుమం, పుష్పం |
| రైతు | - కర్షకుడు, వ్యవసాయదారుడు, కృషీవలుడు | పెండ్లి | - పరిణయము, కల్యాణం, వివాహం |
| ఆకాశం | - గగనం, విహాయసం, నింగి | అన్నం | - భోజనం, ఆహారం, కూడు |
| పక్షి | - విహంగము, ఖగము, పులుగు | భోజనం | - భుక్తి, కూడు, తిండి |
| ప్రజ్ఞ | - ప్రతిభ, తెలివి, బుద్ధి | సుత | - కూతురు, పుత్రిక, కుమారి, తనయ |
| ఇల్లాలు | - భార్య, గృహిణి, సతి | కఠారము | - ఖడ్గం, కత్తి, అసి, కృపాణం |
| అన్నము | - కూడు, ఆహారము, తిండి | శంకరుడు | - శివుడు, శూలి, ఈశ్వరుడు |
| సంగ్రామము | - యుద్ధము, పోరు, సమరము | మాట | - పలుకు, వచనము, ఉక్తి |
| రమ | - లక్ష్మి, శ్రీ, పద్మ | గుర్రాలు | - అశ్వములు, హయములు, తురంగములు |
| నేల | - భూమి, పృథివి, పుడమి | పొట్ట | - కడుపు, కుక్షి, ఉదరం |
| ఆస | - ఆశ, కోరిక, వాంఛ, ఇచ్ఛ | చెట్టు | - వృక్షము, తరువు, మహీరుహము |
| నేత్రాలు | - నయనాలు, కన్నులు, చక్షువులు | ముత్యము | - మౌక్తికము, ముక్తాఫలము, ఆణి |
| చీకటి | - అంధకారం, తమము, ఇరులు | కన్నీరు | - అశ్రువు, బాష్పము, అస్రము |
| దూడ | - వత్సము, క్రేపు, లేగ | అంగన | - వనిత, స్త్రీ, మహిళ |
| కుసుమము | - సుమం, పుష్పం, పువ్వు | నెయ్యి | - ఆజ్యము, ఘృతము, నేయి |
| లోచనము | - నేత్రం, నయనం, కన్ను | బ్రాహ్మణుడు | - భూసురుడు, విప్రుడు, ద్విజుడు |

## అభ్యాసము

**1. స్వర్ణము అనే పదానికి పర్యాయ పదం ఏది ?**
1) బంగారం 2) హేమము 3) పుత్తడి 4) పైవన్నీ

**2. క్షమాజం అనే పదానికి పర్యాయపదం**
1) ఆకాశం 2) నేల 3) చెట్టు 4) ఇల్లు

**3. నీహారం అనే పదానికి పర్యాయ పదం**
1) మంచు 2) గాలి 3) నీరు 4) ఆహారం

**4. చాపం అనే పదానికి పర్యాయ పదం కానిది**
1) విల్లు 2) కార్ముకం 3) ధనువు 4) రూపం

**5. తామరసం అనే పదానికి పర్యాయపదం**
1) పువ్వు 2) మల్లె 3) కమలం 4) గులాబి

**6. కూలంకష అనే పదానికి పర్యాయపదం**
1) ఝరి 2) నది 3) నిర్ఝరిణి 4) పైవన్నీ

**7. విప్రుడు అనే పదానికి పర్యాయ పదం**
1) దేవతలు 2) బ్రాహ్మణుడు 3) రాక్షసుడు 4) ఏదీకాదు

**8. ఊడిగం అనే పదానికి పర్యాయ పదం కానిది**
1) సేవ 2) ఊడిగెం 3) పరిచర్య 4) రొక్కం

**9. ప్రభువు అనే పదం దేనికి పర్యాయ పదం**
1) రాజు 2) సుతుడు 3) మంత్రి 4) తనయుడు

**10. అంబరం అనే పదానికి పర్యాయపదం**
1) భూమి 2) నక్షత్రం 3) ఆకాశం 4) పాతాళం

**11. కొమరుడు అనే పదం దేనికి పర్యాయ పదం**

1) కుమార్తె 2) కుమారుడు 3) తల్లి 4) తండ్రి

**12. కత్తి అనే పదానికి పర్యాయ పదం**

1) అనలం 2) కృపాణం 3) నేత్రం 4) అక్షి

**13. అచలము అనే పదానికి పర్యాయ పదం కానిది**

1) కొండ 2) అద్రి 3) గేయం 4) గిరి

**14. వస్త్రం అనే పదానికి పర్యాయ పదం**

1) కలువ 2) వలువ 3) తెలుపు 4) పైవన్నీ

**15. చీకటి అనే పదానికి పర్యాయ పదం**

1) తమము 2) అంధకారం 3) ఇరులు 4) పైవన్నీ

**16. భ్రమరము అనే పదానికి పర్యాయపదం**

1) ఈగ 2) తుమ్మెద 3) తేనెటీగ 4) దోమ

**17. రమ అనే పదం దేనికి పర్యాయ పదం**

1) ఉదయం 2) లక్ష్మి 3) పేరు 4) నామం

**18. పుండరీకం అను పదానికి పర్యాయపదం**

1) వ్యాఘ్రం 2) పులి 3) శార్దూలం 4) పైవన్నీ

**19. విలంబం అనే పదానికి పర్యాయపదం**

1) తొందర 2) ఆలస్యం

3) కాలధర్మం 4) సౌకమార్యం

**20. శత్రువు అనే పదానికి పర్యాయ పదం కానిది**

1) దండగ 2) వైరి

3) విరోధి 4) పగతుడు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 1 | 4) 4 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 3 |
| 11) 2 | 12) 2 | 13) 3 | 14) 2 | 15) 4 |
| 16) 2 | 17) 2 | 18) 4 | 19) 2 | 20) 1 |

# వ్యుత్పత్యర్థాలు

**వ్యుత్పత్యర్థాలు :** వ్యుత్పత్తి అంటే మూలం, ఒక పదము పుట్టుటకు మూలమైన అర్థాన్ని **వ్యుత్పత్యర్థం** అంటారు. ఒక పదం యొక్క ఏర్పాటుకు కారణమైన అంశాలను వ్యుత్పత్యర్థాలు తెలియ జేస్తాయి.

భూజం - భూమి యందు పుట్టునది (వృక్షం)

ఈశ్వరుడు - ఐశ్వర్యయుక్తుడు (ప్రభుత్వం గలవాడు) (శివుడు) ***(AP DIET – 2015)***

ఖగం - ఆకాశం నందు పోవునది (పక్షి)

రాజు - ప్రజలను రంజింపచేయువాడు (ప్రభువు)

నాగరకుడు - నగరమునందు పుట్టినవాడు (పౌరుడు)

ఋతువు - గతించునది (రెండు నెలలు)

వైనతేయుడు - వినతకొడుకు (గరుత్మంతుడు)

అనిమిషనాథుడు - దేవతలకు ప్రభువు (ఇంద్రుడు)

ఖేచరము - ఆకాశమున సంచరించునది (పక్షి)

ఇల్లాలు - ఇంటియందలి స్త్రీ (గృహిణి)

స్నేహితుడు - హితమును(మంచి) కోరువాడు (మిత్రుడు)

యమున - యమునితో కూడ పుట్టినది (యమునా నది)

భాస్కరుడు - కాంతిని కలుగజేయువాడు(సూర్యుడు)

దాశరథి - దశరథుని కుమారుడు(రాముడు)

పయోనిధి - పయస్సు (జలము) దీనియందు మిక్కిలి ధరింపబడును (సముద్రము)

చంద్రుడు - సంతోషింప చేయువాడు(చందమామ)

సంవత్సరము - ఋతువులు దీని యందు వసించును (ఏడాది)

మహీపాలకుడు - భూమిని పాలించు (రక్షించు) వాడు (రోజు)

పురుహూతుడు - యజ్ఞములందు గొప్పనైన పిలుపు కలవాడు యజ్ఞములందు మిక్కిలి పిలువబడువాడు (ఇంద్రుడు)

సురేంద్రుడు - వేల్పులకు ప్రభువు (ఇంద్రుడు)

శరధి - నీరు దీని యందు ధరింపబడును (సముద్రము)

వారిజము - నీటి యందు పుట్టినది (పద్మము)

కుచేలుడు - చినిగిన వస్త్రము కలవాడు (సుదాముడు)

వాఙ్మయం - వాక్కులతో నిండినది (సాహిత్యం)

సర్పము - చరించునది(పాము)

కరి - కరము (తొండము) కలది (ఏనుగు)

పవనాశనము - గాలి ఆహారంగా కలది (పాము)

త్రికూటము - మూడు శిఖరములు కలది (త్రికూట పర్వతము)

పురుషుడు - ప్రాణులకెల్ల అగ్రేసరుడు, అన్నిటిని స్వవశము పొందించుకొనువాడు (మగవాడు)

సత్యము - సత్పురుషుల యందు పుట్టినది(నిజము)

శాసనము - దీనిచేత శిక్షింపబడును (ఆజ్ఞ)

అగ్రణి - ముందుండి నడిపించేవాడు (నాయకుడు)

వసుధ - ధనమును ధరించునది (భూమి)

క్ష్మా - భారమును ఓర్చునది (భూమి)

సుయోధనుడు - మిక్కిలి బాగుగా పోరువాడు(దుర్యోధనుడు)

ధరిత్రి - విశ్వమును ధరించునది (భూమి)

శ్రీ - 1) విష్ణువును ఆశ్రయించునది (లక్ష్మి)
2) జనులచే ఆశ్రయింపబడునది(సంపద)

| | | |
|---|---|---|
| శంభుడు | - | సుఖము ఈయన వలన కలుగును (శివుడు) |
| పక్షి | - | పక్షములు (ఱెక్కలు) కలది (పిట్ట) |
| మనుజుడు | - | మనువు వలన పుట్టినవాడు (నరుడు) |
| శివుడు | - | బ్రహ్మానంద స్వరూపుడును నిర్వికారుడును గనుక శమించి ఉండువాడు, సాధువుల మనస్సులయందు శయనించి ఉండువాడు (ఈశ్వరుడు) |
| భవుడు | - | అంతయును తాను అగువాడు (శివుడు) |
| ఝరి | - | కాలక్రమము చేత స్వల్పమై పోవునది (సెలయేఱు) |
| గురువు | - | అజ్ఞానాంధకారమును ఛేదించువాడు (ఉపాధ్యాయుడు) |
| మానవుడు | - | మనువు సంబంధమైనవాడు(నరుడు) |
| మధ్యాహ్నము | - | అహస్సుయొక్క మధ్యభాగము (పట్టపగలు) |
| అంబుజనాభుడు | - | పద్మం నాభియందు కలవాడు (విష్ణువు) |
| అకూపారం | - | అవలిదరి యందు భూమిలేనిది (సముద్రం) |
| హస్తి | - | హస్తం (తొండం) కలది (ఏనుగు) |
| ఆత్మజుడు | - | తన వలన పుట్టినవాడు / తానే పుత్రరూపంగా జనించువాడు (కొడుకు) |
| హయం | - | శీఘ్రంగా పోవునది (గుఱ్ఱం) |
| పుండరీకం | - | మాంసాన్ని హరించునది (పెద్దపులి) |
| శరీరం | - | నశించునది (మేను) |
| పక్షి | - | పక్షములు (రెక్కలు) గలది (పిట్ట) |
| భానుడు | - | ప్రకాశించువాడు (సూర్యుడు) |
| శతాబ్దము | - | నూఱు సంవత్సరముల పరిమితిగల కాలము |
| ఆశ్రయము | - | ఆశ్రయింపబడునది (తావు) |
| ఆస్తికుడు | - | భగవంతుడు కలడని నమ్మువాడు, శ్రద్ధ కలవాడు |
| బుద్ధుడు | - | మంచి బుద్ధి కలవాడు(బుద్ధదేవుడు) |
| తథాగతుడు | - | మంచి జ్ఞానం కలవాడు (బుద్ధదేవుడు) |
| వటం | - | ఊడలచేత స్వస్థానాన్ని చుట్టుకొని ఉండునది (మఱ్ఱిచెట్టు) |
| వనజాతము | - | నీటి నుండి పుట్టునది (పద్మం) |
| రజనీకరుడు | - | రాత్రిని కులగచేసేవాడు (చంద్రుడు) |
| పన్నగము | - | పాదములచే పోవనిది (పాము) |
| బుధుడు | - | అన్నింటిని ఎఱిగినవాడు (పండితుడు) |
| పయోనిధి | - | ఉదకములను ధరించునది (సముద్రము) |
| విశ్వనాథుడు | - | ప్రపంచమునకు భర్త (శివుడు) |
| వనజనేత్ర | - | పద్మముల వంటి కన్నులు కలది (స్త్రీ) |
| లేఁదీగె బోఁడి | - | లేత తీగ వంటి శరీరం కలది (స్త్రీ) |
| పారాశర్యుడు | - | పరాశర మహర్షి యొక్క కుమారుడు (వ్యాసుడు) |

## అభ్యాసము

**1. పున్నామ నరకం నుండి రక్షించేవాడు అనే వ్యుత్పత్తి కలిగిన పదం.**
1) జ్వలనుడు 2) కుమారుడు 3) కొమరుడు 4) పుత్రుడు

**2. విష్ణువు అనే పదానికి వ్యుత్పత్తి ఏది ?**
1) అంతటా లేనివాడు
2) అంతటా వ్యాపించి ఉన్నవాడు
3) సుఖాన్నిచ్చేవాడు
4) పైవేవీకావు

**3. దేవతలకు ప్రభువు అనే వ్యుత్పత్తి కలిగిన పదం**
1) దివిజులు 2) అనిమిషపతి 3) విశ్వపతి 4) సురలోకము

**4. పాండురాజు కుమారులు అను వ్యుత్పత్తి కలపదం**
1) కౌరవులు 2) పాండవులు
3) ధ్రుతరాష్ట్రుడు 4) దానవులు

**5. మందే స్వభావం కలవాడు అనే వ్యుత్పత్తి కలిగిన పదం**
1) వ్యవాహనుడు 2) హుతాశనుడు
3) జ్వలనుడు 4) ఏదికాదు

**6. మిన్నేఱు అనే పదానికి వ్యుత్పత్తి**
1) భూమియందలి నది 2) ఆకాశము నందలి నది
3) భూమి యందలి వృక్షం 4) ఆకాశము నందలి వృక్షం

**7. తామరలకు చుట్టము అనే వ్యుత్పత్తి కలిగిన పదం**
1) పినాకపాణి 2) బ్రాహ్మణుడు
3) నలినీబాంధవుడు 4) ఇంద్రుడు

**8. దేవతలకు శత్రువులు అనే వ్యుత్పత్తి కతలిగిన పదం**
1) రాక్షసులు 2) మనుషులు 3) నిర్జరారులు 4) విష్ణువు

**9. లోకానికి ప్రభువు అనే వ్యుత్పత్తి గల పదం**
1) భూపాలుడు 2) విశ్వపతి 3) రాజు 4) ఎవరూకాదు

**10. బలాసురుని సంహరించువాడు అనే వ్యుత్పత్తి గల పదం**
1) బలభేది 2) కాశ్యపుడు
3) ఇందుధరుడు 4) భూపాలుడు

**11. మరణం లేని వారు అనే వ్యుత్పత్తి గల పదం ఏది ?**
1) అనిమిషులు 2) రాక్షసులు
3) దేవతలు 4) అమరులు

**12. మౌనము ధరించువాడు అనే వ్యుత్పత్తి గల పదం**
1) అమరులు 2) గంధర్వులు
3) ముని 4) ఋషి

**13. వాయువే ఆహారంగా కలవి అనే వ్యుత్పత్తి గల పదం**
1) పయోధి 2) అంబోధి
3) పవనాంధసులు 4) కూలంకష

**14. కరము కలది అనే వ్యుత్పత్తి గల పదం ఏది ?**
1) నల్లి 2) ఎద్దు
3) పులి 4) కరి

**15. సమస్తం ధరించినవాడు అనే వ్యుత్పత్తి పదం**
1) మానవుడు 2) సారథి
3) ధాత్రి 4) బ్రహ్మ

**16. చంద్రుని ధరించిన వాడు అనే వ్యుత్పత్తి గల పదం**
1) ఇందుధరుడు 2) మఘవుడు
3) దివిజులు 4) విశ్వామిత్రుడు

**17. కశ్యపబ్రహ్మ కుమారుడు అనే వ్యుత్పత్తి గల పదం**
1) దివిజులు 2) వైకుంఠుడు
3) కాశ్యపుడు 4) మఘవుడు

**18. గూటియందు పుట్టినది అనే వ్యుత్పత్తి గల పదం**
1) జంతువు 2) పక్షి 3) గుడ్డు 4) నీడజం

**19. సుఖమును కల్గించు వాడు అనే వ్యుత్పత్తి గల పదం**
1) ఇంద్రుడు 2) దేవతలు 3) శంభుడు 4) రాక్షసుడు

**20. ఇక్కడ నీళ్ళు కట్టి దున్నుతారు అనే వ్యుత్పత్తి గల పదం**
1) అంబోధి 2) పయోధి 3) కూలంకష 4) కేదారం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 2 | 3) 2 | 4) 2 | 5) 3 |
| 6) 2 | 7) 3 | 8) 3 | 9) 2 | 10) 1 |
| 11) 4 | 12) 3 | 13) 3 | 14) 4 | 15) 4 |
| 16) 1 | 17) 3 | 18) 4 | 19) 3 | 20) 4 |

# ప్రకృతి – వికృతి

విద్యార్థి కల్పతరువు ఆధారంగా ప్రకృతి నుండి వికారం పొందినది.

| ప్రకృతి | | వికృతి |
|---|---|---|
| కులి | - | కేలు |
| ఆకాశం | - | ఆకసం |
| అంబ | - | అమ్మ |
| స్వామి | - | సామి |
| నీరము | - | నీరు |
| ఏకము | - | ఒక్కటి |
| స్తంభము | - | కంబము |
| ప్రయాణం | - | పయనం, పైనం |
| హృదయము | - | ఎడద, ఎద, ఎడ్డ |
| ఘంట | - | గంట |
| సహాయం | - | సాయం |
| పక్షం | - | పక్క, ప్రక్క |
| కీర్తి | - | కీరితి |
| భాష | - | బాస |
| అటవి | - | అడవి |
| ఆశ్చర్యము | - | అచ్చెరువు, అక్కజము |
| పుష్పము | - | పుష్పం, పుబ్బం, పువ్వు |
| మర్కటం | - | మరకటం |
| శ్రీ | - | సిరి |
| భక్తి | - | బత్తి, బగితి |
| కృష్ణుడు | - | కన్నయ్య |
| శయ్య | - | సెజ్జ, సజ్జ |
| అధికం | - | అదనం |
| కీర్తి | - | కీరితి |
| ప్రజ్ఞ | - | పగ్గె, పగ్గియ |
| సంతోషము | - | సంతసము |
| కథ | - | కద |
| ప్రయాణం | - | పయనం |
| పరీక్షించు | - | పరికించు |
| ముహూర్తము | - | మూరుతము |
| సముద్రము | - | సంద్రము |
| ఆకాశము | - | ఆకసము |
| భాష | - | బాస |
| పద్యము | - | పద్దెము, పద్దియము |
| అప్సర(స) | - | అచ్చర |
| క్రీడ | - | గొండిలి, గొండ్లి |
| రూపము | - | రూపు |
| కథ | - | కత, కద |
| విద్య | - | విద్దె, విద్దియ |
| నాణకము | - | నాణెము, నాణ్యము |
| తరంగము | - | తరగ |
| ద్వీపము | - | దిబ్బ, దీవి, తిప్ప |
| పంక్తి | - | బంతి, పది |
| ఆహారము | - | ఓగిరము, ఓయిరము |
| నియమము | - | నేమము |
| బ్రాహ్మణుడు | - | బాపడు, బామ్మడు |
| పణితము | - | పందెము, పన్నిదము |
| దాస్యము | - | దాసము |
| హృదయము | - | ఎద, ఎడ, ఎడద |
| దుఃఖము | - | దూకలి |
| కుడ్యము | - | గోడ |
| రూపము | - | రూపు |
| కార్యము | - | కర్జము |
| భరము | - | బరువు |
| సత్త్వము | - | సత్తువ |
| విజ్ఞానము | - | విన్నాణము |
| కథ | - | కత, కద |
| సహితము | - | సయితము, సైతము |
| అద్భుతము | - | అబ్బురము, అబ్రము |
| కీర్తి | - | కీరితి |
| మతి | - | మది |
| రాక్షసులు | - | రక్కసులు |
| యత్నము | - | జేతనము, జేతన |
| లంఘనము | - | లంగ |
| శరము | - | సరుడు |
| కాననము | - | కాన |
| అంతరము | - | తరము |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| హేయము | - | ఏహ్యము | భద్రము | - | పదిలము, బద్రము | ఆశ్చర్యము | - | అక్కజము, అచ్చెరువు |
| శ్రీమతి | - | సిరిమాటి | వ్యాఘ్రము | - | వేగి | నిద్ర | - | నిద్దుర |
| భృంగారము | - | బంగారము | బాలకుడు | - | పోరె, పోఅడు | గర్భము | - | కడుపు |
| జలూక | - | జలగ | శయ్య | - | సెజ్జ, సజ్జ | వాదనము | - | వాదు |
| మత్సరించు | - | మచ్చరికించు, మచ్చరించు | సాక్షి | - | సాకిరి | లక్ష్మి | - | లచ్చి |
| | | | మర్యాద | - | మరియాద | జట | - | జడ |
| గ్రాసము | - | గాసము | బిరుదం | - | బిరుదు | కావ్యము | - | కబ్బము |
| వైరము | - | వేరమి, వేరము | ఆర్యుడు | - | అయ్య | ప్రజ్ఞ | - | పగ్గె |
| హితము | - | ఇతము, ఇతవు, హితవు | యజ్ఞము | - | జేన్నము | దవీయము (దూరము) - దవ్వు | | |
| | | | దృష్టి | - | దిస్టి | దృష్టుడు | - | దట్టుడు |
| గృధ్రము | - | గద్ద, గ్రద్ద | బ్రధ్నుడు | - | ప్రొద్దు | రుద్రాక్ష | - | రుదురాక |
| త్రిలింగము | - | తెలుగు | పుణ్యం | - | పున్నెం, పున్నియం | కస్తూరి | - | కస్తురి |
| సహితం | - | సయితం, సైతం | ఆలస్యం | - | ఆలసం | భాషలు | - | బాసలు |
| మౌక్తికము | - | ముత్యము, ముత్తెము, ముత్తియము | సంధ్య | - | సందె | పద్యము | - | పద్దెము |
| | | | ధర్మము | - | ధరమము, దమ్మము | గుహ | - | గొబ |
| | | | | | | కథ | - | కత |
| అభ్రము | - | మబ్బు | సన్న్యాసి | - | సన్నాసి | భృంగారము | - | బంగారము |
| శాల | - | సాల | పుణ్యము | - | పున్నెము | భారము | - | బరువు |
| బీజము | - | బియ్యము | యముడు | - | జముడు | స్వర్ణము | - | సొన్నము |
| శాస్త్రము | - | చట్టము | మర్యాద | - | మరియాద | విశ్వాసము | - | విసువాసము |
| కుత్సితుడు | - | కుచ్చితుడు | భిక్ష | - | బిచ్చము | తపస్వి | - | తపసి, తబిసి |
| రత్నము | - | రతనము | ముఖము | - | మొగము | | | |

## అభ్యాసము

**1.** 'ప్రాన:' ఈ పదానికి వికృతి. ***(AP DIET – 2015)***
1) పటం 2) పొనం 3) ప్రానం 4) పానం

**2. కుతారము అను పదానికి వికృతి రూపం**
1) గొడ్డలి 2) తుపాకీ 3) కత్తి 4) నాగలి

**3. విజ్ఞానము అను పదానికి వికృతి రూపం**
1) విజ్ఞాపణ 2) విజ్ఞం 3) విన్నాణము 4) విన్నాం

**4. యౌవనము అను పదానికి వికృతి రూపం**
1) యవ్వనం 2) జవ్వనం 3) యౌవనం 4) జన్నము

**5. ఓగిరము అను పదానికి ప్రకృతి రూపం**
1) ఆధారము 2) అపారం 3) ఆహారము 4) ప్రమేయం

**6. పుడమి అను పదానికి ప్రకృతి రూపం**
1) పృథివి 2) నేల 3) నింగి 4) అప్సర

**7. గార్దభము అను పదానికి వికృతి రూపం ?**
1) గుఱ్ఱం 2) సింహం 3) పులి 4) గాడిద

**8. ఆసక్తి అను పదానికి వికృతి రూపం**
1) ఆశక్తి 2) ఆసత్తి 3) ఆధారం 4) ఆశ్రయం

**9. జోగి అను పదానికి ప్రకృతి రూపం**
1) రోగి 2) భోగి 3) యోగి 4) జోగి

**10. కుద్యము అను పదానికి వికృతి రూపం**
1) చెట్టు 2) నేల 3) రోడ్డు 4) గోడ

**11. చాగము అను పదానికి ప్రకృతి రూపం**
1) ఛాగము 2) ఛోగము 3) రోగము 4) త్యాగము

**12. సేమము అను పదానికి ప్రకృతి రూపం ?**
1) కాయం 2) ఆరోగ్యం 3) క్షేమం 4) చెడు

**13. యజ్ఞము అను పదానికి వికృతి పదం ?**
1) యగ్గలు 2) యగ్గం 3) యగ్నం 4) జన్నము

**14. కుమారుడు అను పదానికి వికృతి రూపం**
1) భర్త 2) భార్య 3) కూతురు 4) కొమరుడు

**15. ఒజ్జ అను పదానికి ప్రకృతి రూపం**
1) ఉపనయనము 2) న్యాయం
3) ఉపాధి 4) ఉపాధ్యాయుడు

**16. ఆకసము అను పదానికి ప్రకృతి రూపం**
1) నక్షత్రం 2) ఆకాశము 3) అకాశము 4) చుక్కలు

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 3 | 4) 2 | 5) 3 |
| 6) 1 | 7) 4 | 8) 2 | 9) 3 | 10) 4 |
| 11) 4 | 12) 3 | 13) 4 | 14) 4 | 15) 4 |
| 16) 2 | | | | |

# 4 భాషాంశాలు

## పరుష సరళాలు, వర్గయుక్కులు

- వర్ణమాలలోని అక్షరాలు 56.
- వాటిని మూడు భాగాలుగా విభజించారు.

| | |
|---|---|
| 1) అచ్చులు | 16 |
| 2) హల్లులు | 37 |
| 3) ఉభయాక్షరములు | 3 |

**1) అచ్చులు :** ఇవి స్వతంత్రంగా పలుకబడతాయి. వీటికే 'ప్రాణాలు', 'స్వరాలు' అని పేర్లు. ఇవి 16.

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ.

**2) హల్లులు :** ఇవి అచ్చుల సహాయంతో పలుకబడతాయి. వీటికే 'వ్యంజనాలు', 'ప్రాణులు' అని పేర్లు. ఇవి 37.

క, ఖ, గ, ఘ, ఙ, చ, ౘ, ఛ, జ, ౙ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ఱ, ల, ళ, వ, శ, ష, స, హ.

**3) ఉభయాక్షరములు :** ఇవి అచ్చుల సహాయముతో గానీ, హల్లుల సహాయంతోగానీ పలుకబడతాయి. ఇవి మూడు.

సున్న (ం), అరసున్న (ఁ), విసర్గ (ః).

### అచ్చుల విభాగం

**1) హ్రస్వాచ్చులు :** తక్కువ కాలంలో ఉచ్చరించబడేవి. ఇవి 7.

అ, ఇ, ఉ, ఋ, ఌ, ఎ, ఒ.

**2) దీర్ఘాచ్చులు :** కొంత ఎక్కువ కాలంలో ఉచ్చరించబడేవి. ఇవి 9. ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ.

### హల్లుల విభాగం

ఇవి స్థూలంగా మూడు భాగాలు. 1. పరుషాలు, 2. సరళములు, 3. స్థిరములు.

**1) పరుషాలు :** కఠినంగా ఉచ్చరించబడే హల్లులు. ఇవి 6.

క, చ, ౘ, ట, త, ప.

**2) సరళాలు :** తేలికగా ఉచ్చరించబడే హల్లులు. ఇవి 6.

గ, జ, ౙ, డ, ద, బ.

**3) స్థిరాలు :** పరుష, సరళాలు గాక తక్కిన హల్లులు. ఇవి 25.

ఖ, ఘ, ఙ, ఛ, ఝ, ఞ, ఠ, ఢ, ణ, థ, ధ, న, ఫ, భ, మ, య, ర, ఱ, ల, ళ, వ, శ, ష, స, హ.

**4) స్పర్శాలు :** 'క' నుండి 'మ' వరకు గల వర్ణాలను స్పర్శాలు అంటారు. ఈ స్పర్శాక్షరాలు 5 వర్గాలుగా విభజింపబడ్డాయి.

**వర్గాక్షరాలు :**
1) 'క' వర్గము – క,ఖ,గ,ఘ,ఙ
2) 'చ' వర్గము – చ,ౘ,ఛ,జ,ౙ,ఝ,ఞ
3) 'ట' వర్గము – ట,ఠ,డ,ఢ,ణ
4) 'త' వర్గము – త,థ,ద,ధ,న
5) 'ప' వర్గము – ప,ఫ,బ,భ,మ

**గమనిక :** ౘ, ౙ లు దంత్యములు

**5) వర్గయుక్కులు :** వర్గములోని ఒత్తు అక్షరాలు. ఇవి 10.

ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ

**6) అనునాసికాలు :** ప్రతి వర్గానికి చివరగల అక్షరాలను అనునాసికాక్షరాలు అంటారు. ఇవి ముక్కు సహాయంతో పలుకబడతాయి. ఇవి అయిదు. అవి– ఙ, ఞ, ణ, న, మ.

**7) అంతస్థాలు :** స్పర్శాక్షరాలకు, ఉష్మాలకు మధ్య ఉండే అక్షరాలు. ఇవి 6. య, ర, ఱ, ల, ళ, వ

**8) ఊష్మాలు :** ఊది పలుకబడే హల్లులు. ఇవి 4. శ, ష, స, హ

## స్థానకరణ ప్రయత్నాలు

**స్థానం :** కదలికలేని ముఖ భాగాన్ని స్థానం అంటారు. **ఉదా :** అంగిలిపై దవడ, పై పెదవి మొ॥నవి.

**కరణం :** ముఖమందలి నాలుక కొన, క్రింది పెదవి మొదలైనవి కదులుతాయి. కాబట్టి వాటిని కరణాలంటారు.

**ప్రయత్నం :** అక్షరాలను ఉచ్చరించేటప్పుడు చేసే చేష్టనే ప్రయత్నం అంటారు.

ఇది రెండు విధాలు. 1. బాహ్య ప్రయత్నం, 2. ఆభ్యంతర ప్రయత్నం.

**1. బాహ్యప్రయత్నం :** ముఖముయొక్క బాహ్యాభాగంలో ఉచ్చరించటానికి చేసే ప్రయత్నం.

**2. ఆభ్యంతర ప్రయత్నం :** ముఖముయొక్క లోపలిభాగంలో ఉచ్చరించటానికి చేసే ప్రయత్నం.

## వర్ణోత్పత్తి స్థానాలు

**1) కంఠ్యాలు :** కంఠం నుంచి పుట్టిన వర్ణాలు. అ, ఆ, క, ఖ, గ, ఘ, ఙ, హ, ః (విసర్గ).

**2) తాలవ్యాలు :** తాలువుల (దవడల) నుంచి పుట్టిన వర్ణాలు. ఇ, ఈ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ.

**3) మూర్ధన్యాలు :** తల నుంచి పుట్టి అంగిలి సహాయముతో పలుకబడే వర్ణాలు. ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష.

**4) దంత్యాలు :** దంతాల నుంచి పుట్టిన వర్ణాలు. త, థ, ద, ధ, న, ల, స

**5) ఓష్ఠ్యాలు :** పెదవుల నుంచి పుట్టిన వర్ణాలు. ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ.

**6) అనునాసికాలు :** ముక్కు సహాయముతో పలుకబడే వర్ణాలు. ఙ, ఞ, ణ, న.

**7) కంఠతాలవ్యాలు :** కంఠం నుంచీ, తాలువుల నుంచీ పుట్టిన వర్ణాలు. ఎ, ఏ, ఐ.

**8) కంఠోష్ఠ్యాలు :** కంఠం నుంచీ పెదవుల నుంచీ పుట్టిన వర్ణాలు. ఒ, ఓ, ఔ

**9) దంతోష్ఠ్యం :** దంతం, పెదవుల నుంచి పుట్టిన వర్ణం "వ".

## ప్రశ్నాపత్రం

**1. దంతములు, పెదవుల నుండి ఉత్పన్నమయ్యే వర్ణం.**
1) ల 2) ప 3) వ 4) మ

**2. అచ్చులక్షణం, హల్లులక్షణం రెండూ ఉన్న వర్ణాలు**
1) అ, ఓ, క, ఖ 2) శ, ష, స, హ
3) య, వ, ర, ల 4) క, చ, ట, త, ప

**3. క్రింది వానిలో ఆభ్యంతర ప్రయత్నం.**
1) వివారము 2) సంవారము
3) శ్వాసము 4) స్పృష్టము

**4. బాలవ్యాకరణానుసారం తెలుగు భాషకు వర్ణములు**
1) 56 2) 36 3) 40 4) 30

**5. సంస్కృతంలో కేవలం దీర్ఘాక్షరములుగా మాత్రమే ప్రయోగింప బడినవి.**
1) ఆ, ఓ 2) ౠ, ౡ
3) ఏ, ఐ 4) ఏ, ఐ, ఓ, ఔ

**6. చవర్గలోని దంత్యాక్షరాలు.**
1) చ, ఛ 2) చ, జ
3) చే, జే 4) ఝ, జ

**7. క నుంచి మ వరకు గల అక్షరాలనేమందురు.**
1) పరుషాలు 2) స్పర్శలు
3) ఊష్మములు 4) అనునాసికాలు

**8. వర్గ పంచమాక్షరాలు, ం, ఁ దేని సహాయంతో పలుక బడతాయి.**
1) నాలుక 2) దంతములు
3) నాసిక 4) కంఠము

**9. ఆభ్యంతర, బాహ్య ప్రయత్నములు వరుసగా**
1) 11, 5 2) 4, 11
3) 4, 12 4) 5, 12

## జవాబులు

1. 3 2. 3 3. 4 4. 2 5. 4 6. 3 7. 2 8. 3 9. 2

# ద్రుత ప్రకృతికాలు - కళలు

**ద్రుతం:** నకారాన్ని ద్రుతం అంటారు. సందర్భాన్ని బట్టి న్, ని, ను, అనే మూడింటిని ద్రుతాలుగా గ్రహించాలి. ఈ ద్రుతం లోపించినా పదం యొక్క అర్థంలో మార్పురాదు.

**ఉదా:** వచ్చెన్. ఇందు 'న్' అనేది ద్రుతం.

**ద్రుత ప్రకృతికం:** ద్రుతం చివరగల పదాలను ద్రుత ప్రకృతికాలు అంటారు. **ఉదా:** తినెన్, వినెను, వచ్చితిని.

ఈ క్రింది వానిని ద్రుత ప్రకృతికములుగా పేర్కొనవచ్చును.

* నిన్, నున్, లన్, చేతన్, చేన్, తోడన్, తోన్, కొఱకున్, వలనన్, కంటెన్, కిన్, కున్, లోన్, లోపలన్, అందున్, నన్ అనే విభక్తులు
* వచ్చెన్, వత్తున్, వచ్చెదన్, వచ్చున్, వచ్చెడున్, ప్రసన్నులయ్యెడున్, కావుతన్, కొట్టుచున్, వచ్చుచున్, కొట్టన్, కొట్టగన్, చేయుడున్, కొట్టుడున్, చేసినన్, కొట్టినన్, తాను, నేను, వలెన్, పోలెన్, చేసితిన్, పోగలను, ఎల్లిన్, యన్, నున్, అన్, కన్, డున్, ఇనన్, చున్ మొ॥నవి.

**గమనిక :** పై ద్రుత ప్రకృతికాలు ఆధునిక భాషలో అంతగా వాడుకలో లేవు.

**కళలు:** ద్రుత ప్రకృతికాలు కాని పదాలు కళలు అంటారు. **ఉదా:** భీముడు, పుస్తకము, పలక మొ॥నవి.

ఈ కళల చివర ద్రుతము (నకారము) ఉండదు.

* డు, ము, వు, లు. యొక్క పట్టి ఇవి చేరిన పదములు కళలు.

  **ఉదా :** ధనువు, వృక్షములు, హయము.
* ఏ విభక్తి లేని పదములు కూడా కళలే.
* **కళలకు మరికొన్ని ఉదాహరణలు :**

  వచ్చుచున్నాము (వర్తమానకాలము), వచ్చితిమి, రాగలము, వచ్చుచున్నారు, కొట్టక, తిట్టక, ఎత్తిలి, బత్తిలి, ఊరక, మిన్నక, బళి, ఓహో, ప్రసన్నుడగుగాక, అక్కట, కటకట, ఏల, ఎందులకు, అట్లు, అట్టి, ఏమి, మరి, మిక్కిలి, కొంచెము, ఆహా, ఔరా, గోడ, మేడ, చేను, మేను, తిని, వెళ్ళక మొ॥నవి.

## ప్రశ్నాపత్రం

**1. క్రింది వాటిలో వర్గ తృతీయ వర్ణాలు** ***(TET - 2012)***

1) క, చ, ట, త, ప 2) గ, జ, డ, ద, బ
3) ఖ, ఛ, ఠ, థ, ఫ 4) ఫ, ఝ, ఢ, ధ, భ

**2. మనం అక్షరమాలలో వాడుతున్న 'తలకట్టు' బ్రాహ్మీలిపిలో కనిపించిన విధం** ***(TET-2012)***

1) అడ్డుగీత 2) నిలువుగీత 3) పొడుగుగీత 4) పొట్టిగీత

**3. వర్ణమాల ప్రకారం సరయిన వరుస** ***(TET-2012)***

1) చ, క, ట, త, ప 2) క, ట, త, ప, చ
3) క, త, ట, చ, ప 4) క, చ, ట, త, ప

**4. ద్రుతప్రకృతికం కాని మాట** ***(TET-2012)***

1) కంటె 2) బాలుడు 3) నేను 4) తాను

**5. ముఖయంత్రంలో ధ్వనిపుట్టే పై భాగాలను ఏమంటారు ?** ***(TET-2011)***

1) ప్రయత్నం 2) జిహ్వ
3) స్థానం 4) కరణం

**6. 'ఎ, ఏ, ఒ, ఓ' లను ఏమంటారు ?**

1) వక్రములు 2) వక్రతమములు
3) పరుషములు 4) సరళములు

**7. ఐ, ఔ ను ఏమంటారు ?**

1) వక్రములు 2) వక్రతమములు
3) పరుషములు 4) సరళములు

**8. 'క చ ట త ప' లు..................**

1) అనునాసికములు 2) సంయుక్తాక్షరములు
3) సరళములు 4) పరుషములు

**9. 'గ జ డ ద బ' లు ......**

1) అనునాసికములు 2) సంయుక్తాక్షరములు
3) సరళములు 4) పరుషములు

**10. ఙ, ఞ, ణ, న మ ...........**

1) అనునాసికములు 2) సంయుక్తాక్షరములు
3) ఉభయాక్షరములు 4) ఏవీకావు

**11. వర్గ ద్వితీయ, చతుర్థాక్షరములనేమంటారు?**

1) పరుషములు 2) వర్గయుక్కులు
3) సరళములు 4) అనునాసికములు

**12. "య ర ల వ ళ ఱ"లు ......**

1) అంతస్థములు 2) వర్గయుక్కులు
3) సరళములు 4) పరుషములు

**13. ఊష్మములకు స్పర్శములకు మధ్య నుండునవి**

1) అంతస్థములు 2) వర్గయుక్కులు
3) అనునాసికములు 4) పరుషములు

**14. 'శ ష స హ'లు ..........**

1) స్పర్శములు 2) వర్గయుక్కులు
3) అంతస్థములు 4) ఊష్మములు

### జవాబులు

1. 2 2. 1 3. 4 4. 2 5. 4 6. 1 7. 2 8. 4 9. 3 10. 1 11. 2
12. 1 13. 1 14. 4

## ద్విత్వ సంయుక్త సంశ్లేషాక్షరాలు

**1. ద్విత్వాక్షరం :** ఏ హల్లుకు అదే హల్లు ఒత్తు చేరినట్లైతే దానిని ద్విత్వాక్షరం అంటారు.

**ఉదా :** క్క, త్త, చ్చ, ట్ట, ద్ద మొ॥

☞ ఏకస్థాన జనితాలైన రెండు హల్లులు ఒక స్వరంలో కలిసి ఏర్పడే అక్షరం ద్విత్వాక్షరం.

**ఉదా :** క్క – క్ + క్ + అ = క్క

☞ ద్విత్వాక్షరంలో వర్ణాల సంఖ్య – 3.

**2. సంయుక్తాక్షరం :** ఒక హల్లుకు మరొక హల్లు వత్తు చేరినట్లైతే దానిని సంయుక్తాక్షరం అంటారు.

**ఉదా :** క్మా, క్ష, క్రు, క్ర మొ॥

☞ వేరు వేరు స్థానజనితాలైన రెండు హల్లులు ఒక స్వరంతో కలిసి ఏర్పడే అక్షరం.

**ఉదా :** క్ + మ్ + ఆ – క్మా
క్ + ష్ + అ – క్ష
క్ + ర్ + ఉ – క్రు

**నోట్ :** ద్విత్వ సంయుక్తాక్షరాలలో వర్ణాల సంఖ్య – 3, అక్షరాల సంఖ్య – 1.

**3. సంశ్లేషాక్షరం :** ఒక హల్లుకు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఒత్తులు చేరితే దానిని సంశ్లేషాక్షరం అంటారు.

**ఉదా :** స్త్రీ, స్త్రే

☞ రెండు లేదా అంతకంటే ఎక్కువ వేరు వేరు స్థానాల నుండి జనించిన హల్లులు ఒక స్వరంతో కలిసి ఏర్పడే అక్షరం – సంశ్లేషాక్షరం.

**ఉదా :** స్ + త్ + ర్ + ఈ = స్త్రీ

☞ సంశ్లేషాక్షరంలో వర్ణాల సంఖ్య అనేకం/అనంతం.

## భాషా భాగములు

ఆంధ్ర పదములను లాక్షణికులు కొన్ని భాగాలుగా విభజించారు. అట్లు విభజింపబడిన భాగములనే 'భాషా భాగాలు' అంటారు. భాష యందలి భాగములు కావున 'భాషా భాగములు' అని పేరు. ఇవి ఐదు.

1. నామవాచకం 2. సర్వనామం 3. విశేషణం 4. క్రియ 5. అవ్యయము

**1. నామవాచకం :** నామం అంటే పేరు. నామమును తెలుపునది నామవాచకం. నామవాచకం అయిదు రకములు. అవి అ) జాతి నామవాచకం, ఆ) సంజ్ఞా నామవాచకం, ఇ) గుణ నామవాచకం, ఈ) సాముదాయక నామవాచకం, ఉ) క్రియా నామ వాచకం.

**అ) జాతినామవాచకం :** సమానమైన స్వరూప స్వభావములు గల వస్తువుల సమూహమునకు జాతియని పేరు. దీనికి సామాన్య నామవాచకమని మరోపేరు.

**ఉదా :** సింహం, పులి, నక్క, మానవులు మొ॥

<u>గోవు</u> ఇది గోజాతిని చెప్పుచున్నది. అందువలన 'గో' శబ్దము జాతి నామవాచకము.

**ఆ) సంజ్ఞా నామవాచకం :** సంజ్ఞ అంటే గుర్తు. దానిని తెలియజేసేవి సంజ్ఞలు. అనగా వస్తువుల పేర్లను తెలుపునది.

**ఉదా :** భీముడు, రాముడు, తుంగభద్ర నది, రామాయణం మొ॥

**ఇ) గుణ నామవాచకం :** ఒక వస్తువు యొక్క గుణమును (స్వభావమును) చెప్పునది గుణ నామవాచకము.

**ఉదా :** మంచి, చెడు, తీపి, పులుపు, నలుపు, తెలుపు మొ॥

**ఈ) సముదాయక నామవాచకం :** సముదాయమనగా గుంపు గాని, కొన్ని వస్తువుల సమూహం గాని అవుతుంది. అలాంటి దాన్ని తెలియజేసేది 'సముదాయ నామవాచకము'.

**ఉదా :** సైన్యము, సేన, గుంపు, సంఘం, తండా, మంద, సమూహం, కుప్ప, రాశి, దండు, గెల మొ॥

**ఉ) క్రియా నామవాచకం :** ధాతువులకు వర్తమానాది కాలములో చేరు ప్రత్యయములు గాక వేఱుగా చేరు ఇతర ప్రత్యయములకు కృత్తులని పేరు. ఆ కృత్తులు అంతమందు కలవానికి (నామవాచకములకు) కృదంతములని పేరు. అవియే క్రియా నామవాచకములు. ధాతువులకు కృత్ప్రత్యయములు చేరునపుడు ఆ ధాతువులు నామవాచకములవుతాయి. ఆ ప్రత్యయము చేరునపుడు ధాతువులోని చివరి వర్ణము లోపించును.

**ఉదా :** చేయు + త – చేత, పాడు + ట – పాట (ఇవి క్రియా నామవాచకములు)

**గమనిక :** నామవాచకానికి 'విశేష్యము' అని మరో పేరుంది. సాధారణంగా శబ్దాలు విశేష్యాలు. విశేషణాలు అనే భేదాలతో ఉంటాయి. అయ్య, అన్న, అమ్మ, అక్క మొ॥ విశేష్యములు. 'విశేషణం చేత ఏ పదం అయితే తెలుపబడుతుందో అది విశేష్యం'.

**2. సర్వనామం : "సర్వాదీని సర్వనామాని** అని సూత్రం 'సర్వ' మొదలగు శబ్దములకు సర్వనామములు అని పేరు. సర్వము అనగా సమస్తము, అన్నీ అని అర్థాలు. నామవాచకములకు బదులుగా వాడే వాటిని 'సర్వనామాలు' అంటారు.

**ఉదా :** అతడు, ఇతడు, అది, ఇది, ఆమె, ఈమె, అన్ని, కొన్ని మొ॥

సర్వనామమును ఎనిమిది విధములుగా విభజించవచ్చును. అవి ...

అ) సంబంధ సర్వనామము ఆ) విశేషణ సర్వనామము ఇ) సంఖ్యా వాచక సర్వనామము ఈ) సంఖ్యేయవాచక సర్వనామము ఉ) పురుషములకు సంబంధించిన సర్వనామము ఊ) నిర్దేశాత్మక సర్వనామము ఋ) అనిర్దిష్ట సర్వనామము ౠ) ప్రశ్నార్థక సర్వనామము

**అ) సంబంధ సర్వనామం :** 'సంబంధం' ఉండే అర్థాన్ని తెలియజేసే సర్వనామం 'సంబంధ సర్వనామం'. అనగా సంబంధమును బోధించు సర్వనామాలను 'సంబంధ సర్వనామాలు' అంటారు.

**ఉదా :** 1) ఈ పని ఎవడు చేస్తాడో వాడే దోషి

ఇక్కడ 'ఎవడు – వాడు' అనే సర్వనామాలు పనిచేయటానికి 'దోషి' అవటానికి ఉండే సంబంధాన్ని తెలియజేస్తున్నాయి.

2) ఎవరైతే కష్టపడి చదువుతారో వారు విజయం సాధిస్తారు.

3) ఎవడు అవినీతికి పాల్పడతాడో వాడు జైలుకు వెలతాడు.

పై వానిలో **ఎవరు, ఎవడు** అనేవి మరియు ఇలాంటివి సంబంధ సర్వనామాలు.

**ఆ) విశేషణ సర్వనామము :** సర్వనామ రూపంలో ఉన్న విశేషణ శబ్దాలు 'విశేషణ సర్వనామాలు'.

**ఉదా :** అందరూ అందరు కాదు. 'అందరూ' అనేది విశేషణ రూప సర్వనామం.

**ఇ) సంఖ్యావాచక సర్వనామము :** సంఖ్యలను తెలియజేసే సర్వనామాలు 'సంఖ్యావాచక సర్వనామాలు'.

**ఉదా :** ఒక నియమము, ఇద్దరూ ఒక్కటే, ముగ్గురు మారతారు.

'ఒక – ఇద్దరు – ముగ్గురు' సంఖ్యావాచక సర్వనామాలు.

**ఈ) సంఖ్యేయవాచక సర్వనామము :** అనగా సంఖ్యచేత తెలుపబడు విశేష్యములు (నామవాచకములు) కలవు.

**ఉదా :** 'వారు ముగ్గురు వీరే' అనగా ఆ ముగ్గురు పురుషులా ? స్త్రీలా ? స్త్రీ – పురుషులా ? అనేది నిర్దిష్టముగా చెప్పబడనందున ఇది సంఖ్యేయవాచక సర్వనామము.

**ఉ) పురుషములకు సంబంధించిన సర్వనామము :** ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుషలు మూడు. వాటికి సంబంధించిన సర్వనామాలు కనుక ఇవి 'పురుష సర్వనామాలు'.

**ఉదా :** ప్రథమ పురుషము – వాడు, వారు

మధ్యమ పురుషము – నీవు, మీరు

ఉత్తమ పురుషము – నేను, మేము, మనము

**ఊ) నిర్దేశాత్మక సర్వనామము :** నిర్దేశించటం అంటే ఖచ్చితంగా 'ఇది' అని నిర్దేశించి చెప్పటం. అలా ఉండే సర్వనామాలు 'నిర్దేశాత్మక సర్వనామాలు'.

**ఉదా :** ఇది, ఇవి, అది, అవి, ఆమె, ఆయన మొ॥

**ఋ) అనిర్దిష్ట సర్వనామము :** 'నిర్దిష్టం' అంటే నిర్దేశించి చెప్పడం. 'అనిర్దిష్టం' అంటే నిర్దేశించి చెప్పకపోవటం. 'ఇంత లేదా ఇన్ని లేదా ఇవి' అని చెప్పకుండా వుండి ఎంతో కొంతను తెలియజేసే సర్వనామ పదాలు 'అనిర్దిష్టాత్మక సర్వనామాలు'.

**ఉదా :** అన్ని, ఇన్ని, కొన్ని, ఎన్ని, ఎంత, పలు, బహు మొ॥.

**ౠ) ప్రశ్నార్థక సర్వనామము :** ప్రశ్నించేటట్లుగా అడుగబడే సర్వనామ పదాలు 'ప్రశ్నార్థక సర్వనామ పదాలు'.

**ఉదా :** ఎవరు ? ఎందుకు ? ఏమిటి ? ఎలా ? ఎవతె ? మొ॥

**3. విశేషణం :** 'విశిష్యతే అనేన ఇతి విశేషణమ్' విశేష్యమును దానికి సంబంధించిన సమూహము నుండి వేరు చేయునదని అర్థము. 'విశేషణము నా జాత్యాది విశేషములను తెలుపునది' అని ప్రౌఢ వ్యాకరణంలో చెప్పబడింది. జాతి మొదలయిన వాటి విశేషణములను తెలియజేయునది విశేషణం. విశేషణం చేత తెలుపబడేది విశేష్యం (నామవాచకం). ఇలా ఈ రెండూ ఒక దానికొకటి పరస్పరం సహాయ సహకారాలు అందించుకుంటాయి.

**ఉదా :** 'నల్లని యావు'. ఇచ్చట 'నల్లని' అను వర్ణవాచక విశేషణము. ఆ యావును – అంతకంటే భిన్నవర్ణములు గల ఆవుల నుండి వేరుచేయడం వలన 'నల్లని' అనేది విశేషణము.

**ఉదా :** హిమబిందు తెల్లని పాప — విశేష్యం విశేషణం

రాజు, రాణి విశిష్ట దంపతులు — విశేషణం విశేష్యం

**'విశేషణము జాత్యాది భేదంబు చే షడ్విధంబు'.**

జాతి మొదలైన వాటి భేదం వల్ల విశేషణము ఆరు విధాలుగా ఉంది.

**జాత్యాది విశేషణాలు :**

అ) జాతి ప్రయుక్త విశేషణము　ఆ) క్రియా ప్రయుక్త విశేషణము　ఇ) గుణ ప్రయుక్త విశేషణము

ఈ) ద్రవ్య ప్రయుక్త విశేషణము　ఉ) సంఖ్యా ప్రయుక్త విశేషణము　ఊ) సంజ్ఞా ప్రయుక్త విశేషణము

**అ) జాతి ప్రయుక్త విశేషణము :** జాతులను గూర్చిన పదాలను తెలియజేయునవి 'జాతి ప్రయుక్త విశేషణములు'.

**ఉదా :** అతడు బ్రాహ్మణుడు. 'బ్రాహ్మణత్వము' అనేది జాతిని తెలియజేసే పదం కనుక 'బ్రాహ్మణుడు' అనునది విశేషణము.

**ఆ) క్రియాప్రయుక్త విశేషణం :** క్రియా పదంతో కూడియుండే విశేషణం క్రియా ప్రయుక్త విశేషణము.

**ఉదా :** వెళ్ళువాడు గోపాలుడు. వెళ్ళుట అనేది క్రియ. వెళ్ళువాడు క్రియా ప్రయుక్త విశేషణము. దీనినే 'ధాతుజన్య విశేషణము' అని కూడా అంటారు.

★ క్రియా పదాలనుండి పుట్టిన విశేషణాలు మరలా 5 రకాలు. అవి ...

1. వర్తమాన కాలిక ధాతుజ విశేషణాలు. **ఉదా :** చూస్తున్న, రాస్తున్న, చదువుచున్న, చేస్తున్న మొ॥
2. భూత కాలిక ధాతుజ విశేషణాలు. **ఉదా :** చదివిన, చూసిన, రాసిన, వచ్చిన మొ॥
3. భవిష్యత్ కాలిక ధాతుజ విశేషణాలు. **ఉదా :** తినగల, చేయగల, వ్రాయగల, చదువగల మొ॥
4. వ్యతిరేకార్థక ధాతుజ విశేషణాలు. **ఉదా :** చదువని, వ్రాయని, చూడని, తినని, చేయని మొ॥
5. తద్ధర్మార్థక ధాతుజ విశేషణాలు. **ఉదా :** చదువు, వ్రాసెడి, చూచు, చూచెడి, పొడుచు, కురుయు మొ॥

**ఇ) గుణ ప్రయుక్త విశేషణం :** గుణం అంటే స్వభావం. గుణంతో కూడియున్న విశేషణము గుణ ప్రయుక్త విశేషణము.

**ఉదా :** 1) అతడు నల్లనివాడు. ఇక్కడ అతడు ఎలాంటివాడో 'నల్లని' అనే పదం తెలియజేస్తుంది. కనుక ఇది గుణ ప్రయుక్త విశేషణం.

2) రాణి మనోహరమైన స్త్రీ. ఇక్కడ రాణి ఎలాంటిదో 'మనోహరం' అనే పదం తెలియజేస్తూ అది విశేషణం అయి 'గుణ ప్రయుక్త విశేషణం' అయింది.

**ఈ) ద్రవ్య ప్రయుక్త విశేషణం :** ద్రవ్యం అంటే పదార్థం, ధనం మొదలయినవి. అటువంటి పదాలు విశేషణాలుగా ఉంటే అవి ద్రవ్యప్రయుక్త విశేషణములు.

**ఉదా :** కేశవుడు ధనవంతుడు, ఇచట కేశవుడు ఎటువంటి వాడో 'ధనవంతుడు' అనే పదం తెలియజేస్తూ అది ద్రవ్య ప్రయుక్త విశేషణం అయింది.

**ఉ) సంఖ్యా ప్రయుక్త విశేషణం :** సంఖ్య ద్వారా తెలియబడే విశేషణం 'సంఖ్యా ప్రయుక్త విశేషణము'.

**ఉదా :** అతడొక్కడు బాలుడు.

'ఒక్కడు' అనేది సంఖ్యావాచక విశేషణం. కనుక ఇది సంఖ్యా ప్రయుక్త విశేషణము.

**ఊ) సంజ్ఞా ప్రయుక్త విశేషణం :** సంజ్ఞ అంటే గుర్తు లేదా పేరు. వాటిని తెలియజేసే విశేషణం 'సంజ్ఞా ప్రయుక్త విశేషణం'.

**ఉదా :** ఆమె దేవదత్తుని భార్య.

'దేవదత్తుడు' సంజ్ఞా వాచకం కనుక, ఇది 'సంజ్ఞా ప్రయుక్త విశేషణం'.

**నామజన్య విశేషణాలు :** నామవాచకముల నుండి పుట్టినవి నామజన్య విశేషణాలు.

**ఉదా :** రాముని, కృష్ణుని, సీతని, గీతని మొ॥

**విధేయ విశేషణాలు :** విధేయముగా ఉపయోగించబడు విశేషణాలను విధేయ విశేషణాలు అంటారు.

**ఉదా :** 1) రాముడు బుద్ధిమంతుడు.

2) రాజు ధనవంతుడు.

3) ఆమె గుణవంతురాలు.

**విశేషణాలు ఏర్పడు విధానము :** తెలుగులో ఒక పదం ఎటువంటి మార్పు లేకుండా కూడా విశేష్య విశేషణాలుగా ఉపయోగపడతాయి.

| విశేషణము | విశేషణము వలన ఏర్పడిన విశేష్యాలు |
|---|---|
| 1. ఎర్రకనులు | కన్నెర |
| 2. కుంటి మనిషి | కుంటోడు |
| 3. గట్టి మాట | మాటగట్టి |
| 4. నూయి | నూతి |
| 5. ఏరు | ఏటి |
| 6. కాడు | కాటి |

**గమనిక :** "నూయి – ఏరు – కాడు" మొదలగువానికి విభక్తులు చేరడం వలన విశేషణ నామవాచకాలు ఏర్పడ్డాయి.

**4. అవ్యయం : "నవ్యయాః అవ్యయాః"** అనగా వ్యయము కానివి అవ్యయములు.

**'లింగ విభక్తి వచన శూన్యాన్యవ్యయాని'.** లింగ వివక్ష గాని, విభక్తి ప్రసక్తి కాని, వచన ఆకాంక్ష గాని లేనివాటిని 'అవ్యయములు' అంటారు.

**ఉదా :** అక్కడ, ఇక్కడ, ఎక్కడ, ఆహా !, ఓహో!, భళి, అయ్యారే ! మొ॥

అవ్యయాలు మూడు రకములు. అవి – అ) ప్రతిపదోక్తాలు, ఆ) లాక్షణికాలు, ఇ) సముచ్ఛయాలు.

**అ) ప్రతిపదోక్తాలు :** సహజంగా ఏర్పడే అవ్యయాలను ప్రతిపదోక్తావ్యయాలు అంటారు.

**ఉదా :** అక్కడ, ఇక్కడ, ఎక్కడ, ఊరక, బళీ, ఎట్టకేలకు, ఎట్టకేని మొ॥

**ఆ) లాక్షణిక అవ్యయాలు :** లక్షణం అంటే శాస్త్రం – వ్యాకరణ శాస్త్ర ప్రకారం అవ్యయాలుగా మారినవి 'లాక్షణిక అవ్యయాలు'. అసమాపక క్రియలన్నీ లాక్షణికావ్యయాలే.

**ఉదా :** చేసి, వెళ్ళి, వచ్చి, కని, విని మొ॥

**ఇ) సముచ్ఛయావ్యయాలు :** యు, ను అనేవి సముచ్ఛయార్థకాలు. 'యు' అనేది ఉకారాంతము గాని పదాల మీద, 'ను' అనేది ఉకారాంత పదాల మీద వస్తుంది.

**ఉదా :** నీవును, మరియును, అవియు, ఇవియు, వారును, వీరును మొ॥.

| | |
|---|---|
| ఆశ్చర్యార్థకంలో – ఔరా ! | ఆనందార్థకంలో – ఆహా ! |
| దుఃఖార్థకంలో – అయ్యో ! | సంతాపార్థంలో – అకటా ! కటకటా ! |
| ప్రశంసార్థంలో – బళీ ! బాపురే ! వహ్వా ! | ప్రశ్నార్థకంలో – ఎలా ? |

**5. క్రియ :** క్రియ అనగా ధాతువు. పనులను, స్థితులను తెలియజేయు పదాలను 'క్రియలు' అంటారు. భాషా భాగములలో 'క్రియ' ఒకటి. క్రియకు మూలరూపమే ధాతువు. ధాతువు అనగా ప్రత్యయములు చేరుటకు యోగ్యమైన మూలరూపము.

**ఉదా :** రాముడు రావణుని చంపెను – ఈ వాక్యంలో 'చంపెను' అనునది క్రియ. ఈ క్రియలు ప్రధానంగా నాలుగు విధములు. అవి.

1. సమాపక క్రియ 2. అసమాక క్రియ 3. న్యూన క్రియ 4. నిపాత క్రియ.

## ప్రశ్నాపత్రం

**1. జాతి, గుణ, సంఖ్యా, ద్రవ్య, సంజ్ఞా, క్రియ అనువాటిచే విశేషించి చెప్పబడునది.**
1. నామవాచకం 2. క్రియ 3. వచనం 4. విశేషణము

**2. క్త్వార్థక, శత్రర్థక క్రియలు**
1. లాక్షణికావ్యయాలు 2. ప్రతిపదోక్తావ్యయాలు
3. వర్తమాన క్రియలు 4. విశేషణాలు

**3. క్రియకు మూలరూపములు.**
1. లింగములు 2. వచనములు 3. ధాతువులు 4. అవ్యయములు

**4. 'అపి' అను సంస్కృతావ్యయం అర్థంలో వచ్చినది.**
1. పండి 2. పండినా 3. పండుతూ 4. పండితే

**5. సర్వనామము కానిది.**
1. అది 2. అందరూ 3. ఎవడు 4. జాతి

**6. సముచ్ఛయావ్యయాలకుదాహరణ.**
1. అక్కడ 2. మరియు 3. ఔరా! 4. వెళ్ళి

**7. 'దేవదత్తుడు వంటను వండెను'. లోని క్రమము.**
1. కర్మ, క్రియ, కర్త 2. కర్త, కర్మ, క్రియ
3. నామవాచకం, సర్వనామం, క్రియ 4. కర్త, క్రియ, కర్మ

**8. ఈ భాషా సంపర్కంతో తెలుగులో భాషా భాగాలను వ్యాకరణ విభాగం ఏర్పడినది.**
1. సంస్కృతం 2. ప్రాకృతం 3. ఆంగ్లం 4. పార్సీ

**జవాబులు**

1. 4 2. 1 3. 3 4. 2 5. 4 6. 3 7. 2 8. 3

# లింగములు

లింగమనగా చిహ్నము (గుర్తు). పురుష, స్త్రీనపుంసక వర్గములను - బోధించు చిహ్నములే పులింగ - స్త్రీలింగ - నపుంసక లింగములు.

**లింగం :** పుంలింగం - స్త్రీ లింగం - నపుంసక లింగం అని సంస్కృతంలో మూడు ఈ లింగం తెలుగులో అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది.

**పుంలింగము :** మహద్వాచకం - పురుషులను గూర్చి తెలిపేది.

**స్త్రీలింగము :** మహతీ వాచకం - స్త్రీలను గూర్చి తెలిపేది.

**నపుంసక లింగము :** క్లీబము - పై రెండు గాక మిగిలినవి.

ఇందులో మళ్ళీ స్త్రీ సమాలు, క్లీబసమాలున్నాయి.

**పుంలింగము :** పురుషులను వారి విశేషణములను బోధించునవి.

**ఉదా :** రాముడు, హనుమంతుడు, గుణవంతుడు, ధీరుడు మొ॥వి.

**స్త్రీలింగము :** స్త్రీలను, వారి విశేషణములను తెలుపునవి - మహతీ వాచకములు, స్త్రీలింగములు.

**ఉదా :** సీత, లక్ష్మి, సుందరి సీత, గుణవంతురాలు లక్ష్మి.

**నపుంసక లింగము :** పురుషులు, స్త్రీలు కాని వానిని, వాని విశేషణములను బోధించునవి నపుంసక లింగములు.

**ఉదా :** జ్ఞానము, నామము, మనస్సు, దివ్య జ్ఞానము, మంచి మనస్సు మొ॥.

**స్త్రీ సమాలు :** స్త్రీ లింగములు కానప్పటికీ స్త్రీ లింగములవలె ప్రథమా విభక్తి ఏకవచన ప్రత్యయాలు లోపించినవి స్త్రీ సమాలు.

**ఉదా :** చెట్టు, గోడ, బల్లి మొ॥

**క్లీబసమాలు :** క్లీబములు కానప్పటికీ క్లీబముల వలె ము వర్ణకం చివర గల శబ్దాలు క్లీబసమాలు.

**ఉదా :** అల్లము, వృక్షము, శరణము మొ॥

**మహన్మహత్యర్థకము :** ఒకే పదము పరుష వాచకము మరియు స్త్రీ వాచకమైన యెడల దానిని మహన్మహత్యర్థకమందురు.

**ఉదా :** బిడ్డ, శిశువు, చుట్టము, నీవు, నేను మొ॥

బిడ్డ - శిశువు - చుట్టము ఇత్యాది పదములకు లింగ నిర్ణయము చేయవలసి వచ్చినప్పుడు ఆ పదమునకు మొదట ఆడ - మగ అను పదములను జేర్చవలయును.

**ఉదా :** ఆడబిడ్డ - మగ బిడ్డ - మగ శిశువు - ఆడ శిశువు.

# వచనములు

**"ఉచ్యతే ఇతి వచనమ్"** - చెప్పబడినది వచనము. సంఖ్యలను తెలియజేసేవి వచనాలు సంస్కృతంలో ఏకవచన - ద్వివచన - బహువచనములని మూడు విధములు. తెలుగులో అయితే ఏకవచన - బహువచనములని రెండు విధములు.

**వచనము :** ఒకటికిని, ఒకటికంటే ఎక్కువకును గల భేదమును చెప్పుట వచనము. అయితే తెలుగులో కొన్ని నిత్యైకవచనాలు అని ఉన్నాయి.

**ఏకవచనము :** ఒక వ్యక్తిని గానీ, ఒక వస్తువును గానీ తెల్పునది ఏకవచనము.

**నిత్యైక వచనాలు :** ఇవీ ఎప్పుడూ ఏకవచనాలుగానే ఉంటాయి.

1. "దేశ్యమునందక్కడాదులు నిత్యైక వచనాంతాలు".

   **ఉదా :** అక్కడ - ఇక్కడ - ఎక్కడ - అచ్చట - ఇచ్చట - ఎచ్చట - ఇరులు - కేలు మొ॥వి.

2. సస్యవాచక శబ్దములు నిత్యైక వచనములు.

   **ఉదా :** వరి, జొన్న, రాగి, కంది, ఆముదము, చింతపండు, ఉప్పు, పసుపు, చమురు మొ॥వి.

3. "లోహ వాచక శబ్దాలు నిత్యైక వచనాంతాలు.

   **ఉదా :** బంగారము, వెండి, ఇనుము, ఇత్తడి, తగరము, ఎలిగారము, కంచు మొ॥వి.

4. సమానార్థకాలైన ఈడు, ఎన, సరి, సాటి లోనగు దేశ్య విశేషణ శబ్దములు నిత్యైక వచనాలు.

**ఉదా :** ఒక్కయీడు, సంపదనెరయె, దీనికి సరిగావు మొ॥వి.

5. గుణ, రస వాచకాలయిన దేశ్య విశేషణ శబ్దాలు నిత్యైక వచనాంతాలు.

**ఉదా :** ఈ కాళ్ళు తెలుపు, ఆ కాళ్ళు నలుపు, ఈ పండ్లు తీపు, ఆ పండ్లు పులుపు.

6. కొన్ని అవ్యయంబులు బహువచనాంత తుల్యాలు. కొన్ని అవ్యయాలు బహువచనంలతో సమానం కాని బహువచనాలు కావు – అనగా ఏకవచనాలుగానే గ్రహించాలి.

**ఉదా :** అట్టు – అట్లు, ఎట్టు – ఎట్లు, ఇట్టు – ఇట్లు, నిచ్చు – నిచ్చలు మొ॥వి.

**బహువచనము :** ఒకరికంటె ఎక్కువ వ్యక్తులను, వస్తువులను తెలియజేయుటను బహువచనము అంటారు.

**నిత్య బహువచనాంతాలు :** ఎల్లప్పుడూ బహువచనాలుగానే ఉండేవి నిత్య బహువచనాలు.

1. అందర్వాదులు నిత్య బహువచనాలు.

**ఉదా :** అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, పెక్కండ్రు, పలుగాండ్రు మొ॥నవి.

2. అదురులు లోనగు శబ్దాలు నిత్య బహువచనాంతాలు.

**ఉదా :** అదురులు, అఱువుళ్ళు, ఎండువులు, మిణుగురులు.

3. తఱచుగా ధాన్యవాచక శబ్దాలు నిత్య బహువచనాలు.

**ఉదా :** వడ్లు, కందులు, పెసలు, మినుములు, జొన్నలు, రాగులు, ఆళ్ళు, చోళ్ళు మొ॥నవి తఱచుగా అనటం వలన బియ్యము, జీలకర్ర అనేవి నిత్యైకవచనాలు.

4. క్రీడా విశేష వాచక శబ్దాలు నిత్యబహువచనాలు.

**ఉదా :** అచ్చనగాయలు, ఓమనగుంటలు, కనుమూసి గంతులు, గుజ్జనగూళ్ళు, బొమ్మల పెండ్లిండ్లు, కుప్పి గంతులు. గొబ్బిళ్ళు, దాగిలి మ్రుచ్చులు, బిల్లగోళ్ళు, సరిబేసులు ఒకోసారి ఏకవచనానికి బహువచనం వాడటం కూడా 'నీ – నా' అనే వాటికి వస్తుంది.

**ఉదా :** నీ – యిల్లు – మీ యిల్లు, నాయత్త – మాయత్త, నాయిల్లు – మా యిల్లు.

## కాలములు

1) **వర్తమాన కాలం :** ప్రస్తుతం జరుగుచున్న కాలాన్ని వర్తమాన కాలం అంటారు.

**ఉదా :** చదవుచున్నావు, చదువుచున్నాడు, చదువుతున్నాము, చదువుతున్నారు, చదువుతున్నది మొ॥.

2) **భూతకాలం :** జరిగిపోయిన కాలాన్ని భూతకాలం అంటారు.

**ఉదా :** చదివావు, చదివాడు, చదివాను, చదివాము, చదివింది, చదివారు మొ॥

3) **భవిష్యత్కాలం :** జరగబోవు కాలాన్ని తెలుపు పదాలను భవిష్యత్కాలం అంటారు.

**ఉదా :** చదవగలరు, చదవగలను, చదవగలము, చదవగలడు, చదువును మొ॥.

4) **తద్ధర్మకాలం :** ఎల్లప్పుడు జరిగే వాటిని తెలిపే పదాలను తద్ధర్మకాలం అంటారు.

**ఉదా :** నదులు ప్రవహించును, గాలులు వీచును, పూవులు పూచును మొ॥.

### భావార్థకము – వ్యతిరేక భావార్థకము

1) **భావార్థకము :** ధాతువు యొక్క స్వార్థమును తెలియజేయునది భావార్థకము. భావార్థకములో ధాతువుపై 'ట' అనే వర్ణము వచ్చి చేరుతుంది.

**ఉదా :** చదువుట, రాయుట, వెళ్ళుట.

2) **వ్యతిరేక భావార్థకము :** భావార్థకానికి విరుద్ధమైనది వ్యతిరేక భావార్థకము. వ్యతిరేక భావార్థకములో ధాతువుపై 'అమి' అనేది వచ్చి చేరుతుంది.

**ఉదా :** వ్రాయమి, చదువమి మొ॥నవి.

# విభక్తులు

**'విభాగం అనే అర్థం కలది – విభక్తి'** సంస్కృతంలో సుప్పులకు, తిఙ్‌లకు విభక్తులని పేరు.

'విభజ్యంతే ఏభిః కర్తృ, కర్మ, కరణాది కారకాని – ఇతి విభక్తియః' అనగా 'కర్తృ, కర్మ, కరణాది కారకాలను విభాగం చేసే 'సుప్' మొదలయిన ప్రత్యయాలను 'విభక్తులు' అంటారు.

'పదాల మధ్య ఉండే సంబంధాలను తెలియజేసే వాటిని 'విభక్తులు' అంటారు. విభక్తులను తెలియజేసే వాటిని 'ప్రత్యయాలు' అని అంటారు. క్రియలలో ఉండే విభక్తులు క్రియా విభక్తులు. ముఖ్యంగా విభక్తులు ఏడు రకాలు. ఇందులో సంబోధనా ప్రథమా విభక్తి అదనంగా వచ్చి చేరుతుంది. దానితో విభక్తులు 8 అవుతాయి.

**కారకము :** క్రియతో అన్వయించు దానిని 'కారకము' అంటారు. కారకము అనగా విభక్తి ప్రత్యయము అని అర్థం.

**తెలుగులో విభక్తులు**

| విభక్తి | ప్రత్యయాలు |
|---|---|
| ప్రథమా విభక్తి | డు, ము, వు, లు |
| ద్వితీయా విభక్తి | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| తృతీయా విభక్తి | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| చతుర్థీ విభక్తి | కొఱకున్, కై |
| పంచమీ విభక్తి | వలనన్, కంటెన్, పట్టి |
| షష్ఠీ విభక్తి | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| సప్తమీ విభక్తి | అందున్, నన్ |
| సంబోధన ప్రథమా విభక్తి | ఓ, ఓయి, ఓరీ, ఓసి |

ప్రథమా – కయి – పట్టి – యొక్క – ఈ ప్రత్యయాలు సంబోధన ప్రథమా విభక్తి ప్రత్యయాలు తప్పించి మిగిలినవన్నీ ద్రుతాంతాలే. విభక్తులను చెప్పేటప్పుడు అలా ద్రుతాంతాలుగా చెప్పటమే భాషా మర్యాద. ప్రత్యయాలు నామవాచక సర్వనామాల తరువాతనే ప్రయోగింపబడతాయి. సంబోధనా ప్రథమా విభక్తి ప్రత్యయాలు (ఇవి ప్రత్యయాలు కావని కొందరంటారు) నామానికి ముందు ప్రయోగింపబడతాయి. అవి లేకుండాను ఉంటాయి.

**ఉదా :** ఓ రాములార !, ఓసి వనజ !, ఓ రాణీ !

**ఆమంత్రణం :** ఆమంత్రణం అంటే పిలుపు. దీన్ని మనం సంబోధన అంటారు. ఆ సంబోధనార్థంలో నామానికి ముందగు 'ఓ – ఓయి – ఓరీ – ఓసి' అనేవి వస్తాయి.

**విభక్తులు - వివరణ :**

**1. ప్రథమా విభక్తి :**

1. ప్రాతిపధికార్థమున ప్రథమ వచ్చును.
   **ఉదా :** రాముడు, వనము, గురువు, దేనువు మొ॥
2. ప్రథమా విభక్తి లేని కొన్ని నామములకు కూడా ప్రథమ వచ్చును.
   **ఉదా :** సీత, గీత, అమ్మ, నాన్న, కూతురు మొ॥
3. క్రియచే చెప్పబడునది కర్త అయినను, కర్మ అయినను దానికి ప్రథమ వచ్చును.
   **ఉదా :** 1. కృష్ణుడు కంసుని చంపెను.
   2. కంసుడు కృష్ణునిచే చంపబడెను.
4. అసమాపక క్రియలలో కొన్ని సందర్భములందు కర్మ పదములకు ప్రథమ వచ్చును.
   **ఉదా :** 1. పంటలు పండి ధరలు తగ్గెను. 2. నీవు చెప్పగా వింటిని.

5. భావర్థకాలలో కర్తకు ప్రథమ వచ్చును.

**ఉదా :** 1. నన్నయ భారతం రాయటం పూర్తి చేయలేదు. 2. భగవంతుడు కరుణించిన చాలును.

6. పరిమాణార్థము నందు ప్రథమ వచ్చును.

**ఉదా :** 1. వీసెడు బెల్లం. 2. పిడికెడు మట్టి.

**2. ద్వితీయా విభక్తి :** 1. క్రియచే చెప్పబడని కర్మవాచక పదములకు ద్వితీయా విభక్తి వచ్చును. దీనినే 'కర్మకారకము' అంటారు.

**ఉదా :** రాముడు రావణుని సంహరించెను.

**గమనిక :** ఇందులో సంహరించెను అనుక్రియ రాముడిని సూచిస్తుంది. క్రియచే చెప్పబడనిది రావణుడు కావున రావణుడుకి ద్వితీయా విభక్తి వస్తుంది.

2. జడ వాచకములకు తృతీయా, సప్తమి అర్థములందు ద్వితీయ బహుళముగా వచ్చును.

**ఉదా :** రావణుడు నేలను గూలెను.

**గమనిక :** ఇక్కడ 'నేల' అనేది జడవాకము.

**ఉదా :** 1. రాముడు వాలినొక్క గూల్చెన్. 2. మునులు నవంబుల నివసింతురు.

**3. తృతీయా విభక్తి :** 1. క్రియచే చెప్పబడని కర్తకు 'చేతన్, తోడన్' వచ్చును. దీనినే కరణ కారకము అందరు.

**ఉదా :** 1. రాముడు భాణము చేత వాలిని కూల్చెను. 2. రవి కుంచెతో బొమ్మగీసెను.

2. హేత్వర్థకము నందు బహుళముగా తృతీయా వచ్చును.

**ఉదా :** 1. హనుమ, తుడు బలము చేత సముద్రము లంగించెను. 2. ధనము చేత సౌఖ్యము కలుగును.

**4. చతుర్థీ విభక్తి :** 1. సంప్రదానముకు చతుర్థీ విభక్తి వచ్చును. దానాదిక్రియలకు ఉద్దేశ్యమగు దానిని సంప్రదానము అంటారు.

**ఉదా :** 1. జనకుడు రామునికై సీతనిచ్చెను.

2. బుద్ధుడు నిర్యాణము కొరకు యత్నించెను.

3. నీకోసమే దీన్ని తెచ్చాను.

**5. పంచమి విభక్తి :** పంచమీకి అపాధాన కారకము వచ్చును.

“అపాయ – భయ – జుగుప్స – పరాజయ – ప్రమాధ – గ్రహణ – భావన – విరామ – అంతర్ధి – వారణము దేనివలన కలుగునో దాని వలన వచ్చును.

1. నిర్ధారణ పంచమికి 'కంటెన్' వచ్చును.

**ఉదా :** 1. లోభము కంటే పెద్ద దోషము లేదు.

2. రాముని కంటే గొప్పవాడు లేదు.

3. హనుమంతుడి కంటే గొప్పవాడు లేదు

4. మానహాని కంటే మరణము మేలు

2. హేత్వర్థకమును 'పట్టి' వస్తుంది.

**ఉదా :** 1. జ్ఞానము బట్టి ముక్తుడగు.

2. నీవు వచ్చుట బట్టి ధన్యుడవైతి.

**6. షష్ఠీ విభక్తి :** షష్టికి ప్రత్యేక కారకము లేదు. 1. శేష షష్టికి 'యొక్క' వచ్చును. **ఉదా :** రాముని యొక్క బాణము

2. నిర్ధారణ షష్టీకి 'లోపల' వచ్చును. **ఉదా :** నరుల లోపల శ్రేష్ఠుడు

**7. సప్తమీ విభక్తి :** అధికరణమునకు సప్తమీ వచ్చును. అధికరణము అనగా ఆధారము. ఆధారమును బట్టి సప్తమి మూడు రకాలు.

**అ) ఔప శ్లేషికము :** సమీప సంబంధం గలది.

**ఉదా :** ఘటమందు జలమున్నది.

**ఆ) వైషయికము :** విషయ సంబందము గలది.

**ఉదా :** 1. మోక్షమందు ఇచ్ఛ గలదు. 2. హృదయం నందు ప్రేమ గలదు.

**ఇ) అభివ్యాపకము :** వ్యాప్తిని తెలియజేస్తుంది.

**ఉదా :** 1. సర్వము నందు ఈశ్వరుడు గలడు. 2. ఏటి యందు జలమున్నది. 3. వనమున మునులున్నారు.

# విరామ చిహ్నాలు

☞ చదివేటప్పుడు, వ్రాసేటప్పుడు పదాల మధ్య, వాక్యాల మధ్య ఎక్కడ ఆపాలో, ఎక్కడ ఆగాలో, ఎలా అర్థం చేసుకోవాలో తెలిపేవి విరామ చిహ్నాలు.

'విరామం' అంటే ఆపటం. చిహ్నం, గుర్తు.

విరామ చిహ్నాలు పది. అవి:

1) బిందువు లేక ఫుల్‌స్టాప్ (Full stop – .)

2) వాక్యాంశ బిందువు లేదా కామా (Comma – ,)

3) అర్థ బిందువు లేదా సెమికోలన్ (Semicolon – ;)

4) న్యూన బిందువు లేదా కోలన్ (Colon – :)

5) అనుకరణ చిహ్నం లేక ఉద్ధరణ చిహ్నం (Quotation mark– ' ')

6) ప్రశ్నార్థక చిహ్నం (Question mark – ?)

7) ఆశ్చర్యార్థకము (Exclamatory mark – !)

8) పొడవు గీత (Em Clash – )

9) కుండలీకరణం (Brackets – ( ) )

10) మూడు చుక్కలు. ( ... )

**1) బిందువు ( . ) :** వాక్యం పూర్తి అయినట్లుగా తెలియజేయడాన్ని సూచించడానికి బిందువు (.) ఉపయోగిస్తారు. అంతేగాదు నిశ్చయార్థక, ప్రార్థనార్థక వాక్యములచివర బిందువు వస్తుంది.

**ఉదా :** రాముడు రావణుని చంపాడు.

సంక్షిప్త రూపాలలో కూడా బిందువు వస్తుంది.

**ఉదా :** శ్రీ. శ్రీ. (శ్రీరంగం శ్రీనివాసరావు)

కి.మీ. (కిలో మీటర్లు)

క్రీ.పూ. (క్రీస్తు పూర్వం)

**2) వాక్యాంశ బిందువు లేదా కామా ( , ) :** చెప్పాల్సివచ్చిన అంశం ముగియనపుడు, అసమాపక క్రియలను వాడి వాక్యం పూర్తిగాని విషయాన్ని తెలియడానికి ఈ వాక్యాంశ బిందువును (కామా) ఉపయోగిస్తారు.

వాక్యాంశ బిందువు ఏకమాత్ర కాలపు విరామాన్ని సూచిస్తుంది. ఇది ఈ క్రింది స్థలాల్లో వస్తుంది.

i) వ్యక్తుల పేర్ల తరువాత చేర్చు డిగ్రీలకు, బిరుదులకు, పదవులకు ముందు వస్తుంది.

**ఉదా :** ఎస్. లక్ష్మీ ప్రసన్న దుర్గ, బి.ఎ., బి.ఇడి.,

ఎస్.వి.ఎల్. శరచ్చంద్ర, ఎం.ఎ., తెలుగు

విశ్వనాథ సత్యనారాయణ, కవిసామ్రాట్.

ii) అన్వయమందు సమీప సంబంధము కలిగిన నామవాచకములు, విశేషణములు, అసమాపక క్రియలు వరుసగా వచ్చినపుడు వాటి మధ్య ఈ వాక్యాంశ బిందువు వస్తుంది.

**ఉదా :** 1) కృష్ణదేవరాయలు గొప్పరాజు, కవి.

2) కందుకూరి గొప్ప కవి, నవలా రచయిత, సంఘ సంస్కర్త.

3) లక్ష్మీబాయి గుంటూరుకు వెళ్ళి, శారదానికేతన్‌లో చేరి, బాగా చదివింది.

iii) లేఖలను రాయునపుడు ప్రారంభంలో ఊరిపేరు తరువాత, సంబోధనల తరువాత ఈ వాక్యాంశ బిందువు వస్తుంది.

**ఉదా :** 1) గుంటూరు, కడప,

2) ప్రియమైన మిత్రునికి, పూజ్యులైన తండ్రిగారికి,

3) నీ కుమారుడు, నీ మిత్రుడు,

3) **అర్ధ బిందువు లేదా సెమికోలన్ ( ; ) :** ఒక పెద్ద వాక్యములో భాగంగా ఉండే చిన్న వాక్యాలు చివర అర్ధ బిందువు వస్తుంది. ఇది ద్విమాత్ర కాలపు విరామాన్ని సూచిస్తుంది.

**ఉదా :** జీవితేచ్ఛ లేకపోతే సృష్టిలేదు; స్థితిలేదు; లయము లేదు.

4) **న్యూన బిందువు లేదా కోలన్** ( : ) : వాక్యాల్లో వరుసగా కొన్ని పదాల పట్టిక ఇచ్చుటకు ముందు న్యూన బిందువు వస్తుంది. ఇది మూడు మాత్రల కాలపు విరామాన్ని సూచిస్తుంది.

**ఉదా :** భాషాభాగాలు ఐదు. అవి : నామవాచకం, సర్వనామం, క్రియ ..........

5) **అనుకరణ చిహ్నములు ("........") లేక కొటేషన్ మార్క్స్ :** ప్రత్యక్ష కథన వాక్యాల్లో ఈ అనుకరణ చిహ్నాలు వస్తాయి.

**ఉదా :** "నేను వస్తున్నాను" అని రవి అన్నాడు.

6) **ప్రశ్నార్థక చిహ్నం (?) లేదా క్వశ్చన్ మార్క్ :** ఏదైనా విషయాన్ని గురించి ఎదుటివారిని అడిగేటప్పుడు ఆ వాక్యం చివర ప్రశ్నార్థక చిహ్నాన్ని (?) ఉపయోగిస్తారు.

**ఉదా :** 1) రామా ! నీవు వచ్చావా ?

2) గుంటూరు ఏ రాష్ట్రంలో ఉంది?

7) **ఆశ్చర్యార్థకము (!) లేదా ఎక్స్‌క్లమేటరీ మార్క్** : ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, భయాన్ని, వింతను, మెచ్చుకోలును, తెలిపే పదాల చివర ఈ గుర్తు (!) వస్తుంది.

**ఉదా :** 1) అయ్యో ! ఎంత కష్టం.

2) భళా ! బాగున్నావురా .

3) అబ్బా ! ఎంత ఆశ్చర్యం.

8) **పొడవు గీత (–) లేదా ఎండాష్ :** వాక్యంలో వచ్చే విషయాలకు వివరణ ఇచ్చేటప్పుడు పొడవు గీతను వాడుతారు.

**ఉదా :** 1) శ్రీరాముడు – దశరథుని కుమారుడు – అయోధ్యకు రాజు.

2) దుర్యోధనుడు – ధృతరాష్ట్రుని కుమారుడు – రారాజు.

9) **కుండలీకరణం () :** భాషా పదాల వివరణ ఇచ్చుటకు, ఇతర నామాలు తెలుపుటకు, వివరణ ఇచ్చుటకు, అంకెలను అక్షరాలలో వ్రాయునప్పుడు ఈ కుండలీకరణాన్ని ఉపయోగిస్తారు.

**ఉదా :** 1) మనోవేగాన్ని కొలుచుటకు వీలులేని వేగాన్ని ఇవి అని వివరించలేము.

10) **మూడుచుక్కలు (...) :** వాక్యంలో చెప్పవలసిన మాటలు లోపించినపుడు అక్కడ ఏవో మాటలు ఉన్నాయని చెప్పటాన్ని సూచించడానికి గాను మూడు చుక్కలను ఉపయోగిస్తారు. వాక్యానంతములో బిందువుతో కలసి మొత్తం నాలుగు చుక్కలు ఉంటాయి.

**ఉదా :** 1) అతడు పాఠమును.....

## ప్రశ్నాపత్రం - 1

**1. 'కొలకులు' అన్న బహువచన పదానికి ఏకవచన రూపం.** ***(TET-2012)***
1) కొలకు 2) కొలను 3) కొలికి 4) కొలక

**2. సరైన వర్ణక్రమం** ***(TET-2012)***
1) అస్థవ్యస్థం 2) అస్తవ్యస్థం 3) అస్థవ్యస్తం 4) అస్తవ్యస్తం

**3. అనంత లక్ష్మమ్మ, బూర్గుల రామకృష్ణారావు గారి 'కళత్రము' ఈ వాక్యంలో కళత్రము అనే శబ్దం ?** ***(TET-2011)***
1) స్త్రీ బోధకం 2) త్రిలింగం
3) పుంలింగం 4) పురుష బోధకం

**4. నిత్య ఏకవచనానికి ఉదాహరణ**
1) వేళ్ళు 2) ఉప్పు 3) నీరు 4) పుస్తకం

**5. వాక్యములోని పదాలకు పరస్పర సంబంధమును కలిగించునవి.**
1) ప్రాసలు 2) యతులు
3) గణములు 4) విభక్తులు

**6. విభక్తులకు మరొక పేరు**
1) క్రియలు 2) ప్రత్యాయాలు
3) భాషాభాగాలు 4) కారకములు

**7. విభక్తులను తెలియజేయునది .**
1) ప్రాసలు 2) యతులు
3) ప్రత్యయములు 4) గణములు

**8. ప్రత్యయమునకు మరొక పేరు.**
1) ఉపధ 2) వర్ణనము
3) ఉపోత్రిమం 4) వర్ణకము

**జవాబులు**

1. 3 2. 4 3. 1 4. 2 5. 4 6. 4 7. 3 8. 4

## ప్రశ్నాపత్రం - 2

**1. క్రింది వాక్యములలో తద్ధర్మార్థక వాక్యం.**
1. గాలి వీచెను 2. గాలి వీస్తుంది.
3. గాలి వీచును 4. గాలిచే వీయబడెను

**2. క్రింది వాటిలో భావార్థక క్రియ**
1. వెళ్ళుట 2. వెళ్ళెను
3. వెళ్ళినా 4. వెళ్ళబడెను

**3. ప్రత్యక్ష పరోక్ష కథనంలో ఉపయోగింపబడు చిహ్నాలు**
1. ...... 2. " "
3. ; 4. –

**4. క్రింది వాటిలో ఉపవిభక్తి ప్రత్యయాలు రాని విభక్తులు**
1. ప్రథమా విభక్తి 2. ద్వితీయా విభక్తి
3. షష్ఠీ విభక్తి 4. సప్తమీ విభక్తి

**5. 'తెలుపు, ఉప్పు, బంగారం' అనునవి.**
1. నిత్యైక వచనాలు 2. నిత్య బహువచనాలు
3. విశేష్యాలు 4. విశేషణాలు

**6. 'ము' అను ప్రత్యయం ఏ పురుషలో ప్రయోగింపబడును.**
1. ప్రథమ పురుషైక వచనం
2. ప్రథమ పురుష బహువచనము
3. ఉత్తమ పురుషైక వచనము
4. ఉత్తమ పురుష బహువచనము

**7. 'వచనం' అనగా**
1. సంఖ్య 2. విభక్తి
3. ప్రత్యయం 4. అవ్యయం

**8. క్లీబంబులు, మిత్రాదులు**
1. మహద్వాచకాలు 2. అమహద్వాచకాలు
3. నపుంసకలింగములు 4. స్త్రీలింగములు

**9. తెలుగులో లింగ విధానము**
1. శబ్దనిష్ఠము 2. అర్థ నిష్ఠము
3. వాక్యనిష్ఠము 4. భావనిష్ఠము

**జవాబులు**

1. 3 2. 1 3. 2 4. 1 5. 1 6. 4 7. 1 8. 2 9. 2

# తెలుగు సంస్కృత సంధులు

| | | |
|---|---|---|
| ✦ **సంధి** | : | వ్యాకరణ పరిభాషలో రెండు స్వరాల (అచ్చుల) కలయికను **"సంధి"** అని పిలుస్తారు. |
| ✦ **తెలుగు సంధులు** | : | రెండు తెలుగు పదాల మధ్య జరిగే సంధులను **"తెలుగు సంధులు"** అంటారు. |
| ✦ **సంధి కార్యం** | : | రెండు అచ్చుల మధ్య జరిగే మార్పును **"సంధి కార్యం"** అని పిలుస్తారు. |
| ✦ **పూర్వస్వరం** | : | సంధి జరిగే మొదటి పదం చివరి అక్షరంలోని అచ్చును (స్వరాన్ని) **"పూర్వ పదం"** అని పిలుస్తారు. |
| ✦ **పరస్వరం** | : | సంధి జరిగే రెండవ పదం మొదటి అక్షరంలోని అచ్చును (స్వరాన్ని) **"పరస్వరం"** అని పిలుస్తారు. |
| **ఉదా** | : | రామ + అయ్య = 'రామ'లోని 'మ'లో 'అ' **'పూర్వస్వరం'**, 'అయ్య' లోని 'అ' **పరస్వరం.** |

**సంధులు**

**ఆదేశ సంధులు**

1. అత్వసంధి
2. ఇత్వసంధి
3. ఉత్వసంధి
4. ఆమ్రేడిత సంధి
5. ద్రుతప్రకృతిక సంధి
6. గసడదవాదేశ సంధి
7. లులనల సంధి
8. పడ్వాది సంధి
9. త్రికసంధి
10. పుంప్వాదేశ సంధి
11. ప్రాతాది సంధి
12. ద్విరుక్తటకార సంధి

**ఆగమ సంధులు**

13. యడాగమ సంధి
14. టుగాగమ సంధి
15. రుగాగమ సంధి
16. నుగాగమ సంధి

**1. అత్వసంధి సూత్రం :** అత్తునకు సంధి బహుళంగా వస్తుంది.

☞ ఈ క్రింది పదాలను విడదీయండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** మేనల్లుడు | = | మేన్న | + | అల్లుడు | = | ((న్ + అ + అ = అ) | = | అత్వసంధి |
| 1) ఒకప్పుడు | = | ఒక్క | + | అప్పుడు | = | (అ + అ = అ) | = | అత్వ సంధి |
| 2) వచ్చినందుకు | = | వచ్చిన | + | అందుకు | = | (అ + అ = అ) | = | అత్వ సంధి |
| 3) రాకుంటే | = | రాక్క | + | ఉంటే | = | (అ + ఉ = ఉ) | = | అత్వ సంధి |
| 4) లేకేమి | = | లేక్క | + | ఏమి | = | (అ + ఏ = ఏ) | = | అత్వ సంధి |
| 5) పోవుటెట్లు | = | పోవుట్ట | + | ఎట్లు | = | (అ + ఎ = ఎ) | = | అత్వ సంధి |
| 6) కొండంత | = | కొండ | + | అంత | = | (అ + ఎ = ఎ) | = | అత్వ సంధి |

**గమనిక :** పై సంధి పదాలలోని పూర్వ స్వరం 'అ', అది పర స్వరంలోని అచ్చుతో కలిస్తే, పూర్వస్వరం 'అ' లోపిస్తుంది. పై ఉదాహరణలతో 'అ' లోపించింది కాబట్టి అది '**అత్వసంధి**'.

☞ దీనిని **అత్వసంధి** లేక '**అకార సంధి**' అంటారు. పొట్టి 'అ' అనే అక్షరానికి, అచ్చు పరమైతే '**అత్వ సంధి**' వస్తుంది.

**2. ఇత్వసంధి సూత్రం :** ఏమ్యాదుల ఇత్తునకు సంధి వైకల్పికంగా వస్తుంది.

ఏమ్యాదులు = ఏమి మొదలగునవి

ఏమి, మఱి, కి (షష్ఠి), అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి మొదలైనవి ఏమ్యాదులు (కి షష్ఠి అంటే 'కిన్')

ఈ క్రింది పదాలను విడదీయండి.

**ఉదా :** అ) ఏమంటివి = ఏమి + అంటివి = (ఇ + అ = అ) = ఇత్వసంధి

సంధి జరుగనప్పుడు "య" కారం ఆగమంగా వస్తుంది. దానినే '**యడాగమం**' అని పిలుస్తారు.

ఆ) ఏమియంటివి = ఏమి + య్ + అంటివి = ఇ + (య్ + అ) = య

(ఇకార సంధి రాని యడాగమ రూపం)

**గమనిక :** ప్రథమ, ఉత్తమ పురుష బహువచన క్రియల ఇకారానికి, సంధి వైకల్పికంగా జరుగుతుంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వచ్చిరిపుడు | = | వచ్చిరి + ఇపుడు | = | (ఇ + ఇ = ఇ) | = | ఇత్వసంధి |
| వచ్చిరియిపుడు | = | వచ్చిరి + య్ + ఇపుడు | = | (ఇ + ఇ + యి) | | (యడాగమం వచ్చిన రూపం) |

**గమనిక :** పై ఉదాహరణలలో హ్రస్వ 'ఇ' కారానికి అచ్చు కలిసినపుడు సంధి జరిగింది. దీనిని 'ఇత్వ సంధి' అంటారు. ఇత్వ సంధి తప్పక జరగాలన్న నియమం లేదు.

✦ **వైకల్పికం :** సంధి జరుగవచ్చు లేక జరుగకపోవచ్చు. వ్యాకరణంలో ఈ పరిస్థితిని **"వైకల్పికం"** అని పిలుస్తారు.

**అభ్యాసం :**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** 1) | ఏమంటివి = | ఏమి | + | అంటివి | = | (మ్ + ఇ + అ = మ) | = | ఇత్వ సంధి |
| 2) | పైకెత్తినారు = | పైకి | + | ఎత్తినారు | = | (ఇ + ఎ = ఎ) | = | ఇత్వ సంధి |
| 3) | మనిషన్నవాడు = | మనిషి | + | అన్నవాడు | = | (ఇ + అ = అ) | = | ఇత్వ సంధి |

**3. ఉత్వసంధి సూత్రం :** ఉత్తునకు అచ్చు పరమైనపుడు సంధి నిత్యంగా వస్తుంది.

☞ ఈ కింది పదాలను విడదీయండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** రాముడతడు | = | రాముడు | + | అతడు | = | (డ్ + ఉ + అ = డ) | = | ఉత్వ సంధి |
| 1. అతడెక్కడ | = | అతడు | + | ఎక్కడ | = | (ఉ + ఎ = ఎ) | = | ఉత్వ సంధి |
| 2. మనమున్నాము | = | మనము | + | ఉన్నాము | = | (ఉ + ఉ = ఉ) | = | ఉత్వ సంధి |
| 3. మనసైన | = | మనసు | + | ఐన | = | (ఉ + ఐ = ఐ) | = | ఉత్వ సంధి |

**గమనిక :** హ్రస్వ ఉ కారానికి, అనగా ఉత్తునకు, అచ్చు కలిసినప్పుడు, పూర్వ స్వరం 'ఉ' కారం లోపించి, పర స్వరం కనిపిస్తుంది. లోపించిన పూర్వ స్వరం 'ఉ' కాబట్టి, ఇది **"ఉత్వ సంధి"** అని పిలువబడుతుంది.

✦ **నిత్యం :** నిత్యం అంటే, తప్పక సంధికార్యం జరుగుతుందని అర్థం.

**4. ఆమ్రేడిత సంధి సూత్రం :** అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరచుగా వస్తుంది.

✦ **ఆమ్రేడితం :** ఒక పదాన్ని రెండుసార్లు ఉచ్చరిస్తే, రెండోసారి ఉచ్చరింపబడిన పదాన్ని '**ఆమ్రేడితం**' అంటారు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **ఉదా :** 1) ఆహాహా | = | ఆహా | + | ఆహా | = | 'ఆహా' అనే పదం రెండుసార్లు వచ్చింది. అందులో రెండవ 'ఆహా' అనే దాన్ని ఆమ్రేడితం అని పిలవాలి. |
| 2) అరెరె | = | అరె | + | అరె | = | రెండవసారి వచ్చిన 'అరె' ఆమ్రేడితం |
| 3) ఔరౌర | = | ఔర | + | ఔర | = | రెండవసారి వచ్చిన 'ఔర' ఆమ్రేడితం |

**గమనిక :** పై ఉదాహరణలలో ఒక్కొక్క పదం రెండుసార్లు వచ్చింది. రెండవసారి వచ్చిన పదాన్ని **'ఆమ్రేడితం'** అంటారు.

**ఆమ్రేడిత సంధికి ఉదాహరణలు :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఔర | + | ఔర | = | (ఔర్ | + | అ) |
| ఆహా | + | ఆహా | = | (ఆహ్ | + | అ) |
| ఓహో | + | ఓహో | = | (ఓహ్ | + | ఓ) |

**గమనిక :** పై ఉదాహరణలలో పూర్వపదం అనగా మొదటి పదం చివర, అ, ఆ, ఓ వంటి అచ్చులున్నాయి. ఈ అచ్చులకు ఆమ్రేడితం పరమైతే, సంధి వస్తుంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఔర | + | ఔర | = | ఔరౌర | = | (అ + ఔ = ఔ) |
| ఆహా | + | ఆహా | = | ఆహాహా | = | (ఆ + ఆ = ఆ) |
| ఓహో | + | ఓహో | = | ఓహోహో | = | (ఓ + ఓ = ఓ) |
| ఏమి | + | ఏమి | = | ఏమేమి | = | (ఇ + ఏ = ఏ) |
| ఎట్లు | + | ఎట్లు | = | ఎట్లెట్లు | = | (ఉ + ఎ = ఎ) |
| ఏమిటి | + | ఏమిటి | = | ఏమిటేమిటి | = | (ఇ + ఏ = ఏ) |
| అరె | + | అరె | = | అరెరె | = | (ఎ + అ = ఎ) |

**గమనిక :** ఆమ్రేడిత సంధి ఈ క్రింది ఉదాహరణలలో వికల్పంగా జరుగుతుంది. వీటిని గమనిస్తే, సంధి జరిగిన రూపం ఒకటి, సంధి రాని రూపము మరొకటి కనబడతాయి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **ఉదా :** | ఏమి | + | ఏమి | = | ఏమేమి, ఏమియేమి | (సంధి వైకల్పికం) |
| | ఎట్లు | + | ఎట్లు | = | ఎట్లెట్లు, ఎట్లుయెట్లు | (సంధి వైకల్పికం) |
| | ఎంత | + | ఎంత | = | ఎంతెంత, ఎంతయెంత | (సంధి వైకల్పికం) |

**ఆమ్రేడిత ద్విరుక్తటకారదేశ సంధి సూత్రం :** ఆమ్రేడితం పరమైనపుడు, కడాదుల తొలి యచ్చు మీది వర్ణాలకెల్ల అదంతమైన ద్విరుక్తటకారం వస్తుంది.

కడాదులు (కడ + ఆదులు) = కడ, ఎదురు, కొన, చివర, తుద, తెన్ను, తెరువు, నడుము, పగలు, పిడుగు, బయలు, మొదలు, మొదలైనవి కడాదులు.

**కింది ఉదాహరణలను గమనించండి.**

1) పగలు + పగలు = పట్టపగలు
2) చివర + చివర = చిట్టచివర
3) కడ + కడ = కట్టకడ

**గమనిక :** 1) పగలు + పగలు = పట్టపగలు అవుతోంది. అంటే 'ప' తర్వాత ఉన్న 'గలు' అన్న అక్షరాలకు బదులుగా 'ట్ట' వచ్చింది. 'ట్ట' వచ్చి, 'పట్టపగలు' అయింది.

2) చివర + చివర అన్నప్పుడు 'చి' తర్వాత రెండక్షరాల మీద 'ట్ట' వచ్చి, 'చిట్టచివర' అయింది.

3) కడ + కడ అన్నప్పుడు 'డ' స్థానంలో 'ట్ట' వచ్చి 'కట్టకడ' అయింది. ఇప్పుడు కింది వాటిని కలిపి రాయండి.

ఎదురు + ఎదురు = ఎట్టయెదురు
కొన + కొన = కొట్టకొన
మొదట + మొదట = మొట్టమొదట
బయలు + బయలు = బట్టబయలు
తుద + తుద = తుట్టతుద

**గమనిక :** ఆమ్రేడితం పరంగా ఉంటే, కడ మొదలైన శబ్దాల మొదటి అచ్చు మీద ఉన్న అన్ని అక్షరాలకు, 'ట్ట' (ద్విరుక్తటకారం) వస్తుండడం గమనించాం.

**5. ద్రుతప్రకృతిక సంధి (సరళాదేశ సంధి) :** ద్రుత ప్రకృతికం మీది పరుషాలకు సరళాలు వస్తాయి.

☞ ఈ కింది పదాలు చదివి, పదంలోని చివరి అక్షరం కింద గీత గీయండి. 1) పూచెను 2) చూచెన్ 3) తినెను 4) చేసెన్ 5) ఉండెన్

**గమనిక :** పై పదాలను గమనిస్తే పదల చివర, ను, న్ లు కనిపిస్తాయి. అంటే పదాల చివర **నకారం** ఉంది. ఈ నకారాన్ని '**ద్రుతం**' అంటారు. ద్రుతము చివర గల పదాలను, **"ద్రుతప్రకృతికాలు"** అంటారు.

**గమనిక :** పూచెను, చూచెన్, తినెను, చేసెన్, ఉండెన్ – అనేవి ద్రుతప్రకృతికాలు. కింది ఉదాహరణములను గమనించండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** | అ) పూచెన్ | + | కలువలు | = | పూచెన్ | + | గలువలు |
| | ఆ) దెసన్ | + | చూచి | = | దెసన్ | + | జూచి |
| | ఇ) చేసెన్ | + | టక్కు | = | చేసెన్ | + | డక్కు |
| | ఈ) పాటిన్ | + | తప్పు | = | పాటిన్ | + | దప్పు |
| | ఉ) వడిన్ | + | పట్టి | = | వడిన్ | + | బట్టి |
| | ఊ) చేసెను | + | తల్లీ | = | చేసెను | + | దల్లీ |
| | ఋ) దెసను | + | చూసి | = | దెసను | + | జూసి |

**గమనిక :** ద్రుతప్రకృతికానికి 'క' పరమైతే 'గ', 'చ' పరమైతే 'జ', 'ట' పరమైతే 'డ', 'త' పరమైతే 'ద', 'ప' పరమైతే 'బ' ఆదేశంగా వస్తాయి.

1) క – 'గ' గా 2) చ – 'జ' గా 3) ట – 'డ' గా 4) త – 'ద' గా 5) ప – 'బ' గా మార్పు వచ్చింది.

ఇందులో 'క, చ, ట, త, ప' లకు **'పరుషాలు'** అని పేరు. 'గ, జ, డ, ద, బ' లకు **'సరళాలు'** అని పేరు.

దీనిని బట్టి **సరళాదేశ సంధి** సూత్రం ఇలా ఉంటుంది.

✦ **ద్రుత ప్రకృతిక సంధి సూత్రం (1) :** ద్రుత ప్రకృతికం మీది పరుషాలకు, సరళాలు వస్తాయి

**గమనిక :** ఇప్పుడు పై ఉదాహరణలలో మార్పు గమనించండి.

**ఉదా :** పూచెఁ గలువలు (ద్రుతం అరసున్నగా మారింది)

1) పూచెన్ + కలువలు (పూచెం గలువలు (ద్రుతం సున్నగా మారింది) 2) పూచెన్గలువలు (ద్రుతం మీద హల్లుతో కలిసి సంశ్లేష రూపం అయ్యింది) 3) పూచెను గలువలు. (ద్రుతం మార్పు చెందలేదు). దీనికి సూత్రం చెపితే సూత్రం ఇలా ఉంటుంది.

✦ **ద్రుత ప్రకృతిక సంధి సూత్రం (2) :** ఆదేశ సరళాలకు ముందున్న ద్రుతానికి, బిందు, సంశ్లేషలు విభాషగా వస్తాయి.

**గమనిక :** అంటే ఒక్కోసారి బిందువు వస్తుంది. ఒక్కోసారి సంశ్లేష వస్తుంది.

**6. గసడదవాదేశ సంధి సూత్రం :** ప్రథము మీది పరుషాలకు గ, స, డ, ద, వ లు బహుళంబుగా వస్తాయి.

కింది పదాలను ఎలా విడదీశారో గమనించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) గొప్పవాడు గదా | = | గొప్పవాడు | + | కదా | (డు + క) |
| 2) కొలువుసేసి | = | కొలువు | + | చేసి | (వు + చే) |
| 3) వాడు డక్కరి | = | వాడు | + | టక్కరి | (డు + ట) |
| 4) నిజము దెలిసి | = | నిజము | + | తెలిసి | (ము + తె) |
| 5) పాలువోయక | = | పాలు | + | పోయక | (లు + పో) |

**గమనిక :** పై ఉదాహరణలలో పూర్వపదం చివర, ప్రథమా విభక్తి ప్రత్యయాలు ఉన్నాయి. పరపదం మొదట క, చ, ట, త, ప లు ఉన్నాయి. ఈ విధంగా ప్రథమా విభక్తి మీద ప్రత్యమాలు, క, చ, ట, త, ప, లు పరమైతే, వాటి స్థానంలో గ, స, డ, ద, వ లు ఆదేశంగా వస్తాయి. అంటే

1) క – గ గా మారుతుంది 2) చ – స గా మారుతుంది 3) ట – డ గా మారుతుంది.

3) త – ద గా మారుతుంది 4) ప – వ గా మారుతుంది

అంటే క, చ, ట, త, ప లకు గ, స, డ, ద, వ లు ఆదేశంగా వస్తాయి.

**ద్వంద్వ సమాసంలో : గ స డ ద వా దేశ సంధి**

కింది పదాలను గమనించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కూరగాయలు | = | కూర | + | కాయ | + | లు |
| కాలుసేతులు | = | కాలు | + | చేయి | + | లు |
| టక్కుడెక్కులు | = | టక్కు | + | టెక్కు | + | లు |
| తల్లిదండ్రులు | = | తల్లి | + | తండ్రి | + | లు |
| ఊరువల్లెలు | = | ఊరు | + | పల్లె | + | లు |

**గమనిక :** పై ఉదాహరణలు ద్వంద్వ సమాస పదాలు. పై ఉదాహరణలలో కూడా క, చ, ట, త, ప లకు, గ, స, డ, ద, వలు వచ్చాయి. దీన్నే **గ స డ ద వా దేశం** అంటారు.

✦ **గసడదవాదేశ సంధి సూత్రం :** ద్వంద్వ సమాసంలో మొదటి పదం మీద ఉన్న క, చ, ట, త, ప లకు గ, స, డ, ద, వలు క్రమంగా వస్తాయి.

కింది పదాలను కలపండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) అక్క | + | చెల్లి | = | అక్కసెల్లెండ్రు |
| 2) అన్న | + | తమ్ముడు | = | అన్నదమ్ములు |

**7. లులన సంధి సూత్రం :** లు, ల, న లు పరమైనపుడు ఒక్కొక్కప్పుడు 'ము' గాగమానికి లోపమూ, దాని పూర్వ స్వరానికి దీర్ఘమూ విభాషగా వస్తాయి.

✦ ఈ కింది ఉదాహరణములను గమనించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) పుస్తకములు | – | పుస్తకాలు | 2) దేశములు | – | దేశాలు |
| 3) జీవితమున | – | జీవితాన | 4) గ్రంథములు | – | గ్రంథాలు |
| 5) రాష్ట్రముల | – | రాష్ట్రాల | 6) వృక్షమున | – | వృక్షాన |

✦ పై పదాల్లో మార్పును గమనించండి.

పుస్తకములు, గ్రంథములు, దేశములు, రాష్ట్రములు, జీవితమున, వృక్షమున – వీటినే మనం పుస్తకాలు, గ్రంథాలు, దేశాలు, రాష్ట్రాలు, జీవితాన, వృక్షాన అనికూడా అంటాం.

**గమనిక :** ఈ మార్పులో లు, ల, న అనే అక్షరాల ముందున్న 'ము' పోయింది. 'ము' కంటె ముందున్న అక్షరానికి దీర్ఘం వచ్చింది.

**8. పడ్వాది సూత్రం :** పడ్వాదులు పరమైనపుడు 'ము' వర్ణకానికి లోప పూర్ణబిందువులు విభాషగా వస్తాయి.

✦ ఈ కింది ఉదాహరణలు గమనించండి.

1) భయము + పడు = భయంపడు, భయపడు

విడదీసిన పదాలకూ, కలిపిన పదాలకూ తేడా గమనించండి. కలిపిన పదంలో 'ము' కు బదులుగా సున్న (0) వచ్చింది. మరో దానిలో 'ము' లోపించింది.

**గమనిక :** పడ్వాదులు = పడు, పట్టె, పాటు అనేవి.

**9. త్రికసంధి సూత్రం :** 1. ఆ, ఈ, ఏ అనే సర్వనామాలు త్రికం అనబడతాయి.
2. త్రికం మీది అసంయుక్త హల్లుకు ద్విత్వం బహుళంగా వస్తుంది.
3. ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు, ఆచ్ఛికమైన దీర్ఘానికి హ్రస్వం వస్తుంది.

ఈ కింది ఉదాహరణ చూండి.

అక్కొమరుండు = అ + క్కొమరుండు

ఆ + కొమరుండు = అనే దానిలో, 'ఆ', త్రికంలో ఒకటి. ఇది 'అ'గా మారింది. సంయుక్తాక్షరం కాని హల్లు 'కొ' ద్విత్వంగా 'క్కొ'గా మారింది.

అలాగే ఈ, ఏలు అనే త్రికములు కూడా, ఇ, ఎ, లుగా మారతాయి.

**ఉదా :** ఈ + కాలము = ఇక్కాలము
ఏ + వాడు = ఎవ్వాడు

✦ **త్రికసంధి సూత్రం (1) :** త్రికము మీది అసంయుక్త హల్లుకు ద్విత్వం బహుళంగా వస్తుంది.

**ఉదా :** ఈ + క్కాలము
ఏ + వ్వాడు

✦ **త్రికసంధి సూత్రం (2) :** ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు ఆచ్ఛిక దీర్ఘానికి హ్రస్వం అవుతుంది.

**ఉదా :** 1) ఇక్కాలము 2) ఎవ్వాడు

**10. పుంప్వాదేశ సంధి సూత్రం :** కర్మధారయ సమాసాల్లో "ము" వర్ణకానికి బదులు "పుంపులు" ఆదేశంగా వస్తాయి.

**గమనిక :** "ము" అనే వర్ణకానికి బదులుగా "పు" కాని, "ంపు" కాని వస్తుంది. దీన్ని వ్యాకరణ దృష్టిలో "ఆదేశం" అని పిలుస్తారు. కింది పదాలు విడదీసి చూడండి. మార్పును గమనించండి.

**ఉదా :** అచ్చపు పూలతోట = అచ్చము + పూలతోట

అ) నీలపుంగండ్లు = నీలము + కండ్లు

ఆ) ముత్తెపుసరులు = ముత్తెము + సరులు

ఇ) సరసపు మాట = సరసము + మాట

**గమనిక :** పైన పేర్కొన్న ఉదాహరణలలో రెండు మార్పులను మనం గమనించవచ్చు.

అ) మొదటి పదాల్లో 'ము' వర్ణకం లోపించింది.

ఆ) ప్రతి సంధి పదంలోనూ మొదటి పదం విశేషణాన్ని తెలుపుతుంది.

**గమనిక :** సమాసంలో మొదటి పదం విశేషణం, రెండవ పదం విశేష్యం అయితే, ఆ సమాసాలను **"విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం"** అంటారని మనకు తెలుసు. అంటే ఈ పుంప్వాదేశ సంధి, కర్మధారయ సమాసాల్లో ఏర్పడుతుందని గ్రహించాలి.

**అభ్యాసం :** కింది పదాలను విడదీసి, సంధి సూత్రాన్ని సరిచూడండి.

**అ) సింగపు కొదమ**

**జ.** సింగపు కొదమ = సింగము + కొదమ = పుంప్వాదేశ సంధి

**గమనిక :** ఇక్కడ సింగము అనే మొదటి పదము చివర ఉన్న "ము" వర్ణకం పోయి, "పు" ఆదేశంగా వచ్చింది. కాబట్టి ఇది "**పుంప్వాదేశ సంధి**".

**ఆ) ముత్యపు చిప్ప**

**జ.** ముత్యపు చిప్ప = ముత్యము + చిప్ప = పుంప్వాదేశ సంధి

**గమనిక :** ఇక్కడ ముత్యము అనే మొదటి పదం చివర ఉన్న "ము" వర్ణకం పోయి, "పు" ఆదేశంగా వచ్చింది. కాబట్టి ఇది "పుంప్వాదేశ సంధి".

**ఇ) కొంచెపు నరుడు**

**జ.** కొంచెపునరుడు = కొంచెము + నరుడు = పుంప్వాదేశ సంధి

**గమనిక :** ఇక్కడ కొంచెము అనే పూర్వపదం చివర ఉన్న "ము" వర్ణకం పోయి, "పు" ఆదేశంగా వచ్చింది. కాబట్టి ఇది పుంప్వాదేశ సంధి.

**11. ప్రాతాది సంధి సూత్రం :** సమాసాలలో ప్రాతాదుల తొలి అచ్చు మీది వర్ణాలకెల్ల లోపం బహుళంగా వస్తుంది.

**క్రింద గీత గీసిన పదాలను విడదీయండి. మార్పులు గమనించండి.**

**అ. పూరెమ్మ అందంగా ఉన్నది.**

**జ.** పూరెమ్మ = పూవు + రెమ్మ = ప్రాతాది సంధి

**ఆ. గురుశిష్యులు పూఁదోటలో విహరిస్తున్నారు.**

**జ.** పూఁదోట = పూవు + తోట = ప్రాతాది సంధి

**ఇ. కొలనులో కెందామరలు కొత్త శోభను వెదజిల్లుతున్నాయి.**

**జ.** కెందామరలు = కెంపు + తామరలు = ప్రాతాది సంధి

**ఈ. ఆ ముసలివానిలాగే అతని ప్రాయిల్లు జీర్ణమైయున్నది.**

**జ.** ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు = ప్రాతాది సంధి

ఈ పై సంధి పదాల విభజన సరిచూడండి. వచ్చిన మార్పు గమనించండి.

అ) పూవు + రెమ్మ = పూరెమ్మ = ప్రాతాది సంధి

ఆ) పూవు + తోట = పూఁదోట = ప్రాతాది సంధి

ఇ) కెంపు + తామరలు = కెందామరలు = ప్రాతాది సంధి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఈ) ప్రాత | + | ఇల్లు | = | ప్రాయిల్లు | = | ప్రాతాది సంధి |
| ఉ) మీదు | + | కద | = | మీఁగడ | = | ప్రాతాది సంధి |

**గమనిక :** 1) ఈ ఐదు సందర్భాలలోనూ మొదటి పదంలోని మొదటి అక్షరం తరువాత ఉన్న వర్ణాలన్నీ లోపిస్తాయి.

2) రెండవ పదం మొదట ఉన్న పరుషా (త, క) లు, సరళా (ద, గ) లుగా మారాయి.

పై మార్పులను బట్టి, ప్రాతాది సంధి నియమాలను ఈ విధంగా అర్థం చేసుకోవచ్చు.

**ప్రాతాది సంధి సూత్రము (1) :** సమాసాలలో ప్రాతాదుల తొలి అచ్చు మీది వర్ణాలకెల్ల లోపం బహుళంగా వస్తుంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) పూవు | + | తోట | = | పూ | + | తోట |
| 2) కెంపు | + | తామర | = | కె | + | తామర |
| 3) మీదు | + | కద | = | మీ | + | కద |

**ప్రాతాది సంధి సూత్రము (2) :** లోపించగా మిగిలిన (సంధిలోని) మొదటి అక్షరానికి పరుషాలు పరమైతే నుగాగమం ('న్' ఆగమంగా) వస్తుంది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) పూ | + | న్ | + | తోట | = | పూఁదోట |
| 2) కె | + | న్ | + | తామర | = | కెందామర |
| 3) మీ | + | న్ | + | కద | = | మీఁగడ |

**గమనిక :** నుగాగమంలోని 'న్' అనేది, పూర్ణబిందువుగా గాని, అర్ధబిందువుగా గాని, సరళాదేశ సంధి వల్ల మారుతుంది.

**ఉదా :** 1) పూఁదోట 2) కెందామర 3) మీఁగడ

**గమనిక :** ప్రాతాదులు అంటే 'ప్రాత' మొదలయిన కొన్ని మాటలు. అవి : 1) ప్రాత 2) లేత 4) క్రొత్త 4) క్రిందు 5) కెంపు 6) చెన్ను మొ॥నవి.

**12. ద్విరుక్తటకార సంధి :** కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డలకచ్చు పరంబగునప్పుడు ద్విరుక్తటకారంబగు.

| | | | | |
|---|---|---|---|---|
| <u>కుఱు</u> | + | <u>ఉ</u>సురు | – | కుట్టుసురు |
| <u>చిఱు</u> | + | <u>ఎ</u>లుక | – | చిట్టెలుక |
| <u>కడు</u> | + | <u>ఎ</u>దురు | – | కట్టెదురు |
| <u>నడు</u> | + | <u>ఇ</u>ల్లు | – | నట్టిల్లు |
| <u>నిడు</u> | + | <u>ఊ</u>ర్పు | – | నిట్టూర్పు |

**13. యడాగమ సంధి సూత్రం :** సంధి లేని చోట అచ్చుల మధ్య **"య్"** వచ్చి చేరడాన్ని **"యడాగమం"** అని పిలుస్తారు.

ఈ కింది పదాలను విడదీయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **ఉదా :** అ) మాయమ్మ | = | మా | + | అమ్మ | = | మాయమ్మ |
| ఆ) మాయిల్లు | = | మా | + | ఇల్లు | = | మాయిల్లు |
| ఇ) హరియతడు | = | హరి | + | అతడు | = | హరియతడు |

**గమనిక :** పై ఉదాహరణలలో సంధి జరగలేదు. కాని కొత్తగా 'య్' వచ్చి చేరింది. అలా చేరడం వల్ల ఈ కింది విధంగా మార్పు జరిగింది.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ) మా | + | య్ | + | అమ్మ | = | మా 'య' మ్మ |
| ఆ) మా | + | య్ | + | ఇల్లు | = | మా 'యి' ల్లు |
| ఇ) హరి | + | య్ | + | అతడు | = | హరి 'య' తడు |

**14. టుగాగమ సంధి సూత్రం :** కర్మధారయములందు ఉత్తునకు, అచ్చు పరమైతే టుగాగమం వస్తుంది.

✦ ఈ కింది పదాలను పరిశీలించండి.

| | | | | |
|---|---|---|---|---|
| నిలువు | + | అద్దం | = | నిలువుటద్దం |
| తేనె | + | ఈగ | = | తేనెటీగ |
| పల్లె | + | ఊరు | = | పల్లెటూరు |

**గమనిక :** వీటిలో సంధి జరిగిపుడు 'ట్' అదనంగా చేరింది. ఇలా 'ట్' వర్ణం అదనంగా వచ్చే సంధిని, '**టుగాగమ సంధి**' అంటారు. అలానే కింది పదాలు కూడా గమనించండి. తేనె, పల్లె అనే పదాలు చివర 'ఉ' లేకపోయినా, 'టుగాగమం వచ్చింది.

1) చిగురు + ఆకు = చిగురుటాకు/చిగురాకు

2) పొదరు + ఇల్లు = పొదరుటిల్లు/పొదరిల్లు

**గమనిక :** వీటిలో 'ట్' అనే వర్ణం సంధి జరిగినపుడు రావచ్చు. 'ట్' వస్తే "టుగాగమం" అవుతుంది. 'ట్' రాకుంటే 'ఉత్వసంధి' అవుతుంది.

**సూత్రం :** కర్మధారయమునందు పేర్వాది శబ్దాలకు అచ్చు పరమైనపుడు, టుగాగమం విభాషగా వస్తుంది.

**ఉదా :** 1) పేరు + ఉరము = పేరు టురము / పేరురము

2) చిగురు + ఆకు = చిగురుటాకు/చిగురాకు

3) పొదరు+ ఇల్లు = పొదరుటిల్లు/పొదరిల్లు

**15. రుగాగమ సంధి సూత్రం :** 1) పేదాది శబ్దములకు 'ఆలు' శబ్దం పరమైతే, కర్మధారయంలో రుగాగమం వస్తుంది.

పేదాదులు = (పేద + ఆదులు) పేద మొదలైనవి.

పేద, బీద, ముద్ద, బాలెంత, కొమ, జవ, అయిదువ, మనుమ, గొడ్డు మొదలైనవి పేదాదులు.

**ఉదా :** పేద + ఆలు = పేద + ర్ + ఆలు = పేదరాలు

పై రెండు పదాలకు మధ్య 'ర్' అనేది వచ్చి, ప్రక్కనున్న 'ఆ' అనే అచ్చుతో కలిస్తే 'రా' అయింది. అదెలా వస్తుందంటే, పేద, బీద, బాలెంత ఇలాంటి పదాలకు 'ఆలు' అనే శబ్దం పరమైతే, ఇలా 'రుగాగమం' అంటే 'ర్' వస్తుంది.

**ఆగమం :** రెండు పదాలలో ఏ అక్షరాన్నీ కొట్టివేయకుండా, కొత్తగా అక్షరం వస్తే "ఆగమం" అంటారు.

మనుమ + ఆలు = మనుమరాలు

బాలెంత + ఆలు = బాలెంతరాలు

✦ **రుగాగమ సంధి సూత్రం (2) :** కర్మధారయంలో తత్సమ పదాలకు, ఆలు శబ్దం పరమైతే, పూర్వ పదం చివరనున్న అత్వానికి ఉత్వమూ, రుగాగమమూ వస్తాయి.

**ఉదా :** ధీరురాలు = ధీర + ఆలు

గుణవంతురాలు = గుణవంత + ఆలు

విద్యావంతురాలు = విద్యావంత + ఆలు

**16. నుగాగమ సంధి సూత్రం :** ఉదంతమగు తద్ధర్మార్థక విశేషణానికి అచ్చు పరమైనపుడు నుగాగమం వస్తుంది.

**అభ్యాసం : క్రింది పదాలను విడదీయండి. మార్పును గమనించండి.**

**అ. నుగాగమ సంధి :**

అ. **చేయునతడు** = చేయు + అతడు **ఆ) వచ్చునపుడు**= వచ్చు + అపుడు

**గమనిక :** చేయు, వచ్చు వంటి క్రియలు చివర 'ఉత్తు'ను, అనగా హ్రస్వ ఉకారాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి వీటిని **'ఉదంతాలు'** అంటారు. ఇవి తద్ధర్మార్థక క్రియలు. అంటే ఏ కాలానికైనా వర్తించే క్రియలు. ఈ ఉదంత, తద్ధర్మార్థక క్రియలకు అచ్చు కలిసింది. అప్పుడు 'న్' అనే అక్షరం కొత్తగా వస్తుంది. 'న్' ఆగమంగా అనగా ఉన్న అక్షరాలను కొట్టి వేయకుండా వస్తుంది. కాబట్టి ఇది "**నుగాగమ సంధి**'.

**ఉదా :** చేయు + అతడు = చేయు + న్ + అతడు = చేయునతడు

వచ్చు + అప్పుడు = వచ్చు + న్ + అప్పుడు = వచ్చునప్పుడు

**గమనిక :** అతడు, అప్పుడు అనే పదాలలోని 'అ' అనే అచ్చు పరంకాగా, కొత్తగా 'న్' ఆగమంగా వచ్చి, నుగాగమం అయింది.

**ఉదా :** 1) వచ్చునప్పుడు 2) చేయునతడు

**ఆ. నుగాగమ సంధి :**

**గమనిక :** ఈ పై సందర్భాలలోనే కాక, మరికొన్ని చోట్ల కూడా నుగాగమం వస్తుంది. కింది పదాలు విడదీసి, పరిశీలించండి.

అ) తళుకుం గజ్జెలు ఆ) సింగపుం గొదమ

పై సంధి పదాలను విడదీస్తే

అ) తళుకుం గజ్జెలు = తళుకు + గజ్జెలు

ఆ) సింగపుం గొదమ = సింగము + కొదమ

గమనిక : 'తళుకు గజ్జెలు' అనే సంధి పదంలో 'తళుకు' అనే పదం, ఉత్తు చివర గల స్త్రీ సమశబ్దం. ఇటువంటి ఉదంత స్త్రీ సమపదాలకు, పరుషాలు గాని, సరళాలుగాని పరమైతే నుగాగమం వస్తుంది.

**ఉదా :** తళుకు + న్ + గజ్జెలు = ద్రుతానికి సరళ స్థిరాలు పరమైతే పూర్ణబిందువు వస్తుంది. తళుకుం గజ్జెలు అవుతుంది.

అలాగే పుంపులకు, పరుష సరళాలు పరమైతే, నుగాగమం వస్తుంది.

**గమనిక :** సింగపు + కొదమ అనే చోట 'సింగపు' అన్న చోట చివర 'పు' ఉంది. దానికి 'కొదమ' లో మొదటి అక్షరం 'కొ' అనేది పరుషం పరమైంది. పుంపులకు పరుషం పరమైంది. కాబట్టి 'నుగాగమం' అనగా 'న్' వస్తుంది.

**ఉదా :** సింగపు + న్ + కొదమ = సరళాదేశం రాగా సింగపుఁగొదమ అవుతుంది.

**అభ్యాసం :** కింది ఉదాహరణలు పరిశీలించి, లక్షణ సమన్వయం చేయండి.

**ఉదా :** తళుకుంగయిదువు – తళుకు + న్ + కయిదువు = సరళాదేశ సంది రాగా, తళుకుం గయిదువు అవుతుంది

**గమనిక :** తళుకు అన్నది (ఉదంత స్త్రీ సమం) ; 'కయిదువు' పదంలో మొదట 'క' అనే పరుషము ఉంది. కాబట్టి నుగాగమం వస్తుంది.

**1. చిగురుం గయిదువు :**

జ. చిగురుం గయిదువు = చిగురు + కయిదువు

**గమనిక :** 'చిగురు' అనేది ఉదంత స్త్రీ సమశబ్దం. దానికి కయిదువు అనే పదం పరమయ్యింది. కయిదువులో 'క' అనే పరుషం పరమైంది.

ఉదంత స్త్రీ సమశబ్దాలకు పరుషం పరమయింది. కాబట్టి 'నుగాగమం' వచ్చింది.

**ఉదా :** చిగురు + న్ + కయిదువు తరువాత సరళాదేశం రాగా చిగురుఁగయిదువు అవుతుంది.

**2. సరసపుఁదనము :**

జ. సరసము + తనము

**గమనిక :** 'సరసముతనము' అనేది కర్మధారయ సమాసం. అందువల్ల కర్మధారయాలలోని 'ము' వర్ణకానికి పు, ంపులు వస్తాయి.

**ఉదా :** సరసపు + తనము

ఇక్కడ పుంపులకు పరుష సరళాలు పరమైతే నుగాగమం వస్తుంది. 'సరసపు' లోని పుంపులకు 'తనము'లోని 'త' పరుషం పరమైంది. కాబట్టి నుగాగమం (న్) వచ్చింది.

**ఉదా :** సరసపు + న్ + తనము – చివరకు సరళాదేశం రాగా 'సరసపుఁదనము' అవుతుంది.

**ఇ. నుగాగమ సంధి :**

**గమనిక :** ఇంకా మరికొన్ని సందర్భాల్లోనూ నుగాగమం వస్తుంది. కింది పదాలను విడదీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ) విధాతృనానతి | = | విధాతృ | + | ఆనతి |
| ఆ) రాజునాజ్ఞ | = | రాజు | + | ఆజ్ఞ |

విధాతృ + ఆనతి = విధాత యొక్క ఆనతి

రాజు + ఆజ్ఞ = రాజు యొక్క ఆజ్ఞ

విగ్రహవాక్యాలను అనుసరించి, పై సంధి పదాలు షష్ఠీ తత్పురుష సమాసానికి చెందినవి.

పూర్వపదం చివర స్వరాలు అనగా అచ్చులు "ఋ" కారం, "ఉత్తు" ఉన్నాయి.

**గమనిక :** ఈ విధంగా షష్ఠీ తత్పురుష సమాసపదాల్లో, "ఉ" కా, "ఋ" కారములకు అచ్చుపరమైతే నుగాగమం (న్) వస్తుంది.

**ఉదా :** 1) విధాతృ + ఆనతి (విధాత యొక్క ఆనతి) = విధాతృ + న్ + ఆనతి

2) రాజు + ఆజ్ఞ (రాజు యొక్క ఆజ్ఞ) = రాజు + న్ + ఆజ్ఞ

**ఈ. నుగాగమ సంధి సూత్రం :**

**ఉదా :** విధాతృ + న్ + ఆనతి = విధాతృనానతి

రాము + న్ + ఆజ్ఞ = రామునాజ్ఞ

**షష్ఠీ తత్పురుషంలో నుగాగమ సంధి సూత్రం :** షష్ఠీ తత్పురుషమందు "ఇ" కార, "ఋ" కారాలకు అచ్చుపరమైతే నుగాగమం వస్తుంది.

## సంస్కృత సంధులు

**సంస్కృత సంధులు**

అచ్ సంధులు
1. సవర్ణదీర్ఘసంధి
2. యణాదేశ సంధి
3. గుణసంధి
4. వృద్ధిసంధి

హల్ సంధులు
5. జశ్త్వసంధి
6. అనునాసిక సంధి
7. శ్చుత్వసంధి

విసర్గ సంధులు
అ. విసర్గోత్త్వ సంధి
ఆ. విసర్గోష్మ సంధి
ఇ. విసర్గాదేశ సంధి
ఈ. విసర్గ రేఫ సంధి
ఉ. విసర్గషత్వ సంధి

**1. సవర్ణదీర్ఘ సంధి : సూత్రం :** అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైనపుడు వాని దీర్ఘాలు ఏకాదేశంగా వస్తాయి.

| | | | | |
|---|---|---|---|---|
| **గమనిక :** | 'అ' వర్ణానికి | – | 'అ', 'ఆ' లు | సవర్ణాలు |
| | 'ఇ' వర్ణానికి | – | 'ఇ', 'ఈ' లు | సవర్ణాలు |
| | 'ఉ వర్ణానికి | – | 'ఉ', 'ఊ' లు | సవర్ణాలు |
| | 'ఋ' వర్ణానికి | – | 'ఋ', 'ౠ'లు | సవర్ణాలు |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **1. ఉదా :** | 1) రామానుజుడు | = | రామ | + | అనుజుడు | = | (అ + అ = అ) | = | సవర్ణదీర్ఘసంధి |
| | 2) రామాలయం | = | రామ | + | ఆలయం | = | (అ + అ = ఆ) | = | సవర్ణదీర్ఘసంధి |
| | 3) గంగాంబ | = | గంగ | + | అంబ | = | (అ + అ = అ) | = | సవర్ణదీర్ఘసంధి |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **2. ఉదా :** | 4) కవీంద్రుడు | = | కవి | + | ఇంద్రుడు | = | (ఇ + ఇ = ఈ) | = | సవర్ణదీర్ఘసంధి |
| | 5) శ్రీ కాళహస్తీశ్వరా | = | శ్రీకాళహస్తి | + | ఈశ్వర | = | (ఇ + ఈ = ఈ) | = | సవర్ణదీర్ఘసంధి |
| **3. ఉదా :** | 6) భానూదయం | = | భాను | + | ఉదయం | = | (ఉ + ఉ = ఊ) | = | సవర్ణదీర్ఘసంధి |
| | 7) వధూపేతుడు | = | వధూ | + | ఉపేతుడు | = | (ఊ + ఉ = ఊ) | = | సవర్ణదీర్ఘసంధి |
| **4. ఉదా :** | 8) పితౄణం | = | పితృ | + | ఋణం | = | (ఋ + ఋ = ౠ) | = | సవర్ణదీర్ఘసంధి |
| | 9) మాతౄణం | = | మాతృ | + | ఋణం | = | (ఋ + ఋ = ౠ) | = | సవర్ణదీర్ఘసంధి |

**2. గుణసంధి :** అకారానికి, ఇ, ఉ, ఋలు పరమైతే, ఏ, ఓ, అర్‌లు క్రమంగా ఏకాదేశంగా వస్తాయి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **1. ఉదా :** | 1) రాజేంద్రుడు | = | రాజ | + | ఇంద్రుడు | = | (అ + ఇ = ఏ) | = | గుణసంధి |
| | 2) మహేంద్రుడు | = | మహా | + | ఇంద్రుడు | = | (అ + ఇ = ఏ) | = | గుణసంధి |
| | 3) నరేంద్రుడు | = | నర | + | ఇంద్రుడు | = | (అ + ఇ = ఏ) | = | గుణసంధి |
| | 4) రామేశ్వర | = | రామ | + | ఈశ్వర | = | (అ + ఇ = ఏ) | = | గుణసంధి |
| **2. ఉదా :** | 5) పరోపకారం | = | పర | + | ఉపకారం | = | (అ + ఉ = ఓ) | = | గుణసంధి |
| | 6) మహోన్నతి | = | మహా | + | ఉన్నతి | = | (అ + ఉ = ఓ) | = | గుణసంధి |
| | 7) దేశోన్నతి | = | దేశ | + | ఉన్నతి | = | (అ + ఉ = ఓ) | = | గుణసంధి |
| | 8) గృహోపకరణం | = | గృహ | + | ఉపకరణం | = | (అ + ఉ = ఓ) | = | గుణసంధి |
| **3. ఉదా :** | 9) రాజర్షి | = | రాజ | + | ఋషి | = | (అ + ఋ = అర్) | = | గుణసంధి |
| | 10) మహర్షి | = | మహా | + | ఋషి | = | (ఆ + ఋ = అర్) | = | గుణసంధి |

పై ఉదాహరణలు పరిశీలిస్తే

1) అ, ఆ లకు ఇ, ఈ లు కలిసి 'ఏ'గా మారడం

2) అ, ఆ లకు ఉ, ఊ లు కలిసి 'ఓ'గా మారడం

3) అ, ఆ లకు ఋ, ౠలు కలిసి 'అర్'గా మారడం – గమనించగలం.

పై మూడు సందర్భాల్లోనూ, పూర్వస్వరం అంటే, సంధి విడదీసినపుడు, మొదటి పదం చివరి అచ్చులు, అ, ఆ లుగానూ, పర స్వరం, అంటే ఇడదీసిన రెండవ పదంలో మొదటి అచ్చులు ఇ, ఉ, ఋ – లుగానూ ఉన్నాయి.

**గమనిక :** 1) అ, ఆ లకు – 'ఇ' కలిస్తే 'ఏ'గా మారుతుంది.

2) అ, ఆ లకు – 'ఉ' కలిస్తే 'ఓ'గా మారుతుంది.

3) అ, ఆ లకు – 'ఋ' కలిస్తే 'అర్'గా మారుతుంది.

ఏ, ఓ, అర్ అనే వాటిని గుణాలు అంటారు. ఇలా గుణాలు వచ్చే సంధిని "**గుణసంధి**" అంటారు.

**3. యణాదేశ సంధి సూత్రం :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణాచ్చులు పరమైతే, య, వ, ర లు ఆదేశంగా వస్తాయి.

ఈ కింది పదాలను విడదీయండి. మార్పును గమనించండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **1. ఉదా :** | అ) అత్యానందం | = | అతి | + | ఆనందం | = | (త్ + ఇ + ఆ = యా) | = | యణాదేశ సంధి |
| | 1) అత్యంతం | = | అతి | + | అంతం | = | (త్ + ఇ + అ = య) | = | యణాదేశ సంధి |
| | 2) అభ్యంతరం | = | అభి | + | అంతరం | = | (త్ + ఇ + అ = య) | = | యణాదేశ సంధి |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **2. ఉదా :** ఆ) అణ్వస్త్రం | = | అణు | + | అస్త్రం | = | (ణ్ + ఉ + అ = వ) | = | యణాదేశ సంధి |
| 2) గుర్వాజ్ఞ | = | గురు | + | ఆజ్ఞ | = | (ర్ + ఉ + ఆ = వ) | = | యణాదేశ సంధి |
| **3. ఉదా :** ఇ) పిత్రాజ్ఞ | = | పితృ | + | ఆజ్ఞ | = | (ఋ + ఆ = రా) | = | యణాదేశ సంధి |
| 3) మాత్రంశ | = | మాతృ | + | అంశ | = | (ఋ + అ = ర) | = | యణాదేశ సంధి |

**గమనిక :** ఇ, ఉ, ఋ లకు అసవర్ణాచ్చులు (వేరే అచ్చులు) పక్కన వచ్చినపుడు, క్రమంగా వాటికి య - వ - ర - లు వచ్చాయి. యవరలనర 'యణ్ణులు' అంటారు. యణ్ణులు చేరితే వచ్చే సంధిని 'యణాదేశ సంధి' అంటారు. యణాదేశ సంధిలో 'ఇ' కి బదులుగా "య్", 'ఉ'కి బదులుగా 'వ్', 'ఋ'కి బదులుగా 'ర్' వచ్చాయి.

**4. వృద్ధి సంధి సూత్రం :** అకారానికి ఏ, ఐలు పరమైతే 'ఐ' కారమూ, ఓ, ఔలు పరమైతే 'ఔ' కారమూ వస్తాయి.

ఈ కింది పదాలను విడదీయండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| **1. ఉదా :** వసుధైక | = | వసుధా | + | ఏక | = | (అ + ఏ = ఐ) | = | వృద్ధిసంధి |
| అ) రసైక | = | రస | + | ఏక | = | (అ + ఏ = ఐ) | = | వృద్ధిసంధి |
| ఆ) సురైక | = | సుర | + | ఏక | = | (అ + ఏ = ఐ) | = | వృద్ధిసంధి |
| **2. ఉదా :** సమైక్యం | = | సమ | + | ఐక్యం | = | (అ + ఐ = ఐ) | = | వృద్ధిసంధి |
| ఇ) అష్టైశ్వర్యం | = | అష్ట | + | ఐశ్వర్యం | = | (అ + ఐ = ఐ) | = | వృద్ధిసంధి |
| ఈ) దేవైశ్వర్యం | = | దేవ | + | ఐశ్వర్యం | = | (అ + ఐ = ఐ) | = | వృద్ధిసంధి |
| **3. ఉదా :** పాపౌఘము | = | పాప | + | ఓఘము | = | (అ + ఓ = ఔ) | = | వృద్ధిసంధి |
| ఉ) వనౌకసులు | = | వన | + | ఓకసులు | = | (అ + ఓ = ఔ) | = | వృద్ధిసంధి |
| ఊ) వనౌషధి | = | వన | + | ఓషధి | = | (అ + ఓ = ఔ) | = | వృద్ధిసంధి |
| **4. ఉదా :** రసౌచిత్యం | = | రస | + | ఔచిత్యం | = | (అ + ఔ = ఔ) | = | వృద్ధిసంధి |
| ఋ) దివ్యౌషధం | = | దివ్య | + | ఔషధం | = | (అ + ఔ = ఔ) | = | వృద్ధిసంధి |
| ౠ) దేశౌన్నత్యం | = | దేశ | + | ఔన్నత్యం | = | (అ + ఔ = ఔ) | = | వృద్ధిసంధి |

**గమనిక :** పైన పేర్కొన్న పదాలను విడదీసినపుడు మీరు గమనింపదగిన విషయం ఇది

1. వృద్ధి సంధి ఏర్పడేటప్పుడు ప్రతిసారీ పూర్వ స్వరంగా 'అ' వచ్చింది.
2. పర స్వరం స్థానంలో వరుసగా "ఏ, ఏ, ఐ, ఔ"లు ఉన్నాయి.
3. అకారానికి ఏ, ఐలు కలిపినపుడు 'ఐ' వచ్చింది.
4. అకారానికి ఓ, ఔలు కలిపినపుడు 'ఔ' వచ్చింది.

వృద్ధులు = ఐ, ఔలను 'వృద్ధులు' అంటారు.

**5. జశ్త్వ సంధి సూత్రం :** పరుషాలకు వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు, శ ష స లు తప్ప, మిగిలిన హల్లులు కానీ, అచ్చులు కానీ, పరమైతే వరుసగా సరళాలు అదేశమవుతాయి.

**ఉదా :** సత్ + భక్తులు + సద్ + భక్తులు = సద్భక్తులు

పై సంధి పదాలను పరిశీలించండి. మొదట విడదీసిన పదాలలోని 'త' కార స్థానములో, 'ద' కారం ఆదేశంగా వచ్చి, 'సద్భక్తులు' అనే రూపం వచ్చింది.

**గమనిక :** ఈ విధంగా మొదటి పదం చివర క, చ, ట, త, ప (పరుషాలు) లలో ఏదైనా ఒక అక్షరం ఉండి, రెండవ పదం మొదట క, ఖ, చ, ఛ, ట, ఠ, త, థ, ప, ఫ, లు మరియు శ ష స లు తప్ప మిగిలిన హల్లులూ, అచ్చులలో ఏ అక్షరం ఉన్నా, 'గ, జ, డ, ద, బ'లు వరుసగా ఆదేశం అవుతాయి.

కింది పదాలను విడదీయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) దిగంతము | = | దిక్ | + | అంతము | = | జశ్త్వసంధి | (క్–గ్ గా మారింది) |
| 2) మృద్ఘటము | = | మృత్ | + | ఘటము | = | జశ్త్వసంధి | (త్–ద్ గా మారింది) |
| 3) ఉదంచద్భక్తి | = | ఉదంచత్ | + | భక్తి | = | జశ్త్వసంధి | (త్–ద్ గా మారింది) |
| 4) వాగీశుడు | = | వాక్ | + | ఈశుడు | = | జశ్త్వసంధి | (క్–గ్ గా మారింది) |
| 5) వాగ్యుద్ధం | = | వాక్ | + | యుద్ధం | = | జశ్త్వసంధి | (క్–గ్ గా మారింది) |
| 6) వాగ్వాదం | = | వాక్ | + | వాదం | = | జశ్త్వసంధి | (క్–గ్ గా మారింది) |
| 7) తద్విధం | = | తత్ | + | విధం | = | జశ్త్వసంధి | (త్–ద్ గా మారింది) |

**6. అనునాసిక సంధి సూత్రం :** వర్గ ప్రథమాక్షరాలను (కటతలకు) 'న' గాని, 'మ' గాని పరమైనప్పుడు అనునాసికములు ఆదేశంగా వస్తాయి.

ఈ కింది పదాలను విడదీయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ) వాఙ్మయం | = | వాక్ | + | మయం | = | అనునాసిక సంధి |
| ఆ) రాణ్మహేంద్రవరం | = | రాట్ | + | మహేంద్రవరం | = | అనునాసిక సంధి |
| ఇ) జగన్నాథుడు | = | జగత్ | + | నాథుడు | = | అనునాసిక సంధి |

**గమనిక :** పై సంధులు జరిగిన తీరు గమనించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ) వాక్ | + | మయం | = వాఙ్మయం | = | 'క్' స్థానంలో 'ఙ' వచ్చింది. |
| ఆ) రాట్ | + | మణి | = రాణ్మణి | = | 'ట్' స్థానంలో 'ణ' వచ్చింది. |
| ఇ) జగత్ | + | నాథుడు | = జగన్నాథుడు | = | 'త్' స్థానంలో 'న' వచ్చింది. |

**గమనిక :**

1) పై మూడు సంధి పదాలలోనూ మొదటి పదం చివర వరుసగా క, ట, త, లు ఉన్నాయి.

2) వాటికి 'మ' గాని, 'న' గాని పరమయినాయి. అంటే తరువాత కలిశాయి.

3) 1) అప్పుడు పూర్వపదం చివర గల 'క' కారం, 'క' వర్గకు అనునాసికమైన 'ఙ'గా మారుతుంది. (క, ఖ, గ, ఘ, ఙ)

2) అప్పుడు పూర్వపదం చివర గల 'ట' కారం, 'ట' వర్గకు అనునాసికమైన 'ణ'గా మారింది. (ట, ఠ, డ, ఢ, ణ)

3) అప్పుడు పూర్వపదం గల 'త' కారం, దాని అనునాసికమైన 'న' (త, థ, ద, ధ, న) గా ఆదేశం అవుతాయి. దీనినే '**అనునాసిక సంధి**' అంటారు.

**అభ్యాసము :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) తన్మయము | = | తత్ | + | మయము | = | అనునాసిక సంధి |
| 2) రాణ్మణి | = | రాట్ | + | మణి | = | అనునాసిక సంధి |
| 3) వాఙ్మయము | = | వాక్ | + | మయము | = | అనునాసిక సంధి |
| 4) మరున్నందనుడు | = | మరుత్ | + | నందనుడు | = | అనునాసిక సంధి |

**7. శ్చుత్వ సంధి సూత్రం :** 'స' కార, 'త' వర్గాలకు, 'శ', కార 'చ' వర్గా (చ, ఛ, జ, ఝ)లు పరమైతే, 'శ' కార 'చ' వర్గాలే వస్తాయి.

**కింది ఉదాహరణలను పరిశీలించండి.**

అ) తపః + శక్తి → తపస్ + శక్తి → తపశ్శక్తి

ఆ) నిః + శంక → నిస్ + శంక → నిశ్శంక

ఇ) మనః + శాంతి → మనస్ + శాంతి → మనశ్శాంతి

**గమనిక :** పై ఉదాహరణలలో పూర్వపదాలలో ఉన్న విసర్గ సంధి కార్యంలో విసర్గను 'స'గా తీసుకుంటున్నాం. విసర్గకు 'స్' కారం వస్తుంది. అలా విసర్గ స కారం కాగా, ఆ 'స' కారానికి 'శ' వర్ణం పరం అవుతుంది. ఇలా పరం అయినపుడు ఆ 'స' కారం, 'శ' కారంగా మారుతుంది. అనగా 'శ' వర్ణ ద్విత్వం వస్తుంది.

ఆ) నిస్ + చింత → నిశ్చింత

సత్ + ఛాత్రుడు → సచ్ఛాత్రుడు

శరత్ + చంద్రికలు → శరచ్చంద్రికలు

జగత్ + జనని → జగజ్జనని

శార్జిన్ + జయః → శారిఙ్జయః

**గమనిక :** పై పదాల్లో 'స' కార, 'త' వర్గాలు పూర్వపదాంతంగా ఉన్నాయి. 'శ' కార, 'చ' వర్గాలు (త, న) పరమైనాయి. అలా పరమైనప్పుడు 'శ' కార, చ వర్గాలుగా మారుతాయి.

అనగా

1) స్ + చి = శ్చి    2) త్ + జ = జ్జ

2) త్ + శా = చ్ఛా    4) న్ + జ = ఞ్జ

5) త్ + చ = చ్చ

ఈ విధంగా 'స' కార 'త' వర్గాలకు (తథదధన) లకు, 'శ' కార, 'చ' వర్గాలు వస్తే అది **'శ్చుత్వ సంధి'** అవుతుంది.

**8. (అ) విసర్గ సంధి సూత్రం (విసర్గ ఉత్వసంధి) :** అకారాంత పదాల మీద ఉన్న విసర్గకు, వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు (క, చ, ట, త, ప, ఖ, ఛ, ఠ, థ, ఫ, శ, ష, సలు కాక, మిగతా అక్షరాలు) కలిసినపుడు, విసర్గలోపించి "అ" కారం 'ఓ' కారంగా మారుతుంది.

**ఉదాహరణలు చూడండి :**

అ) నమోనమః = నమః + నమః

ఆ) మనోహరం = మనః + హరం

ఇ) పయోనిధి = పయః + నిధి

ఈ) వచోనియమం = వచః + నియమం

**గమనిక :** ఈ నాలుగు ఉదాహరణలలో అకారాంత పదాల మీద ఉన్న విసర్గ లోపించి, 'అ' కారం, 'ఓ' కారంగా మారింది.

**(ఆ) విసర్గ సంధి సూత్రం (విసర్గోష్మసంధి):** విసర్గకు శ, ష, సలు కలిసినపుడు, విసర్గ శ ష, స, లుగా మారి శ, ష, సలు ద్విత్వాలుగా మారుతాయి.

**ఉదాహరణలు :**

| | | | | |
|---|---|---|---|---|
| అ) మనశ్శాంతి | = | మనః | + | శాంతి |
| ఆ) చతుష్షష్టి | = | చతుః | + | షష్టి |
| ఇ) నభస్సుమం | = | నభః | + | సుమం |

**గమనిక :** విసర్గము, ప్రక్కనున్న శ, ష, స లుగా మారి, ద్విత్వాలుగా అయ్యింది.

ఆయా పదాలను కలుపగా, వరుసగా మనశ్శాంతి, చతుష్షష్టి, నభస్సుమం అనే రూపాలు ఏర్పడ్డాయి.

**(ఇ) విసర్గ సంధి సూత్రం (విసర్గాదేశ సంధి) :** విసర్గకు క, ఖ, ప, ఫ, లు కలిస్తే విసర్గమారదు. (సంధి ఏర్పడదు)

**ఉదాహరణలు :**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ) ప్రాతఃకాలము | = | ప్రాతః | + | కాలము | = | విసర్గ సంధి |
| ఆ) తపఃఫలము | = | తపః | + | ఫలము | = | విసర్గ సంధి |

**గమనిక :** పై ఉదాహఅణలలో విసర్గకు క, ఫ లు పరం అయ్యాయి. కాబట్టి విసర్గ మారకుండా యథాప్రకారంగానే ఉంది.

**(ఈ) విసర్గ సంధి సూత్రం (విసర్గరేఫ సంధి):** అంతః, దుః, చతుః, ఆశీః, పునః మొదలయిన పదాల తరువాత ఉడే విసర్గ, రేఫ ('ర్')గా మారుతుంది.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** | అంతః | + | ఆత్మ | = | అంతర్ | + | ఆత్మ | = | అంతరాత్మ |
| అ) | దుః | + | అభిమానం | = | దుర్ | + | అభిమానం | = | దురభిమానం |
| ఆ) | చతుః | + | దిశలు | = | చతుర్ | + | దిశలు | = | చతుర్దిశలు |
| ఇ) | ఆశీః | + | వాదము | = | ఆశీర్ | + | వాదము | = | ఆఈర్వాదము |
| ఈ) | పునః | + | ఆగమనం | = | పునర్ | + | ఆగమనం | = | పునరాగమనం |
| ఉ) | అంతః | + | మథనం | = | అంతర్ | + | మథనం | = | అతర్మథనం |

**(ఉ) విసర్గ సంధి సూత్రం (విసర్గషత్వ సంధి):** ఇస్, ఉస్‌ల విసర్గకు క, ఖ, ప, ఫ, లు కలిస్తే, విసర్గ 'ష' కారంగా మారుతుంది.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **ఉదా :** | ధనుష్కోటి | = | ధనుస్ | + | కోటి | = | ధనుష్ | + | కోటి | = ధనుష్కోటి |
| అ) | నిష్ఫలము | = | నిస్ | + | ఫలము | = | నిష్ | + | ఫలము | = నిష్ఫలము |
| ఆ) | దుష్కరము | = | దుస్ | + | కరము | = | దుష్ | + | కరము | = దుష్కరము |

**గమనిక :** ఇస్ (ఇః), ఉస్ (ఉః)ల విసర్గలకు క, ఖ, ప, ఫ లు కలిసినపుడు, విసర్గ అనగా 'స్' కారము 'ష' కారంగా మారుతుంది.

**(ఊ) విసర్గ సంధి సూత్రం (విసర్గోష్మ సంధి) :** విసర్గకు (అనగా 'స్'కు) చ, ఛ లు పరమైతే 'శ' కారం, ట, ఠ లు పరమైతే 'ష' కారం, త, థ లు పరమైతే 'స' కారం వస్తాయి.

**ఉదా :**

| | | | | |
|---|---|---|---|---|
| అ) దుశ్చేష్టితము | = | దుః | + | చేష్టితము (విసర్గము – శ్ గా మారింది) |
| ఆ) ధనుష్టంకారం | = | ధనుః | + | టంకారము (విసర్గము ష్ గా మారింది) |
| ఇ) మనస్తాపము | = | మనః | + | తాపము (విసర్గము 'స'గా మారింది) |
| ఈ) నిస్తేజము | = | నిః | + | తేజము (విసర్గము 'స'గా మారింది) |

**గమనిక :** పై ఉదాహరణలలో విసర్గకు చ, ఛ లు పరమైతే 'శ' కారం, ట, ఠలు పరమైతే 'ష' కారం త, థలు పరమైతే 'స' కారం వస్తుంది.

పై ఉదాహరణలు గమనిస్తే విసర్గ సంధి ఆరు విధాలుగా ఏర్పడుతోందని తెలుస్తోంది.

# సమాసాలు

☞ **నిర్వచనం :** సమర్థంబులగు పదముల కలయికనే సమాసం అంటారు. అనగా రెండు వేరు వేరు అర్థాలు కలిగిన పదాలు ఏకార్థముగా మారిపోవడమే సమాసం.

సూత్రం : సమర్థంబులగు పదములు ఏకపదంబగుట సమాసం.

☞ **సమాసం - అర్థపరంగా భేదాలు :**

☞ **బహుబ్రీహి సమాసము**

☞ **తత్పురుష సమాసం :** ప్రథమా తత్పురుష, ద్వితీయా తత్పురుష, తృతీయా తత్పురుష, చతుర్థ తత్పురుష, పంచమీ తత్పురుష, షష్ఠీ తత్పురుష, సప్తమీ తత్పురుష,, నఞ్ తత్పురుష

☞ **అవ్యయీభావ సమాసము**

☞ **ద్వంద్వ సమాసము** - సమాహార, ఉభయపద, బహుపద

☞ **ద్విగు సమాసము**

☞ **కర్మధారయ సమాసము :** ఉపమాన పూర్వపద, ఉపమాన ఉత్తరపద, విశేషణ పూర్వపద, విశేషణ ఉత్తరపద, విశేషణ ఉభయపద

## కర్మధారయ సమాసం :

☞ **విశేషణ పూర్వపద కర్మధారయం :** దీనిలో విశేషణం మొదటి పదంగాను విశేష్యం (నామవాచకం) రెండోపదంగాను ఉంటుంది. విగ్రహవాక్యంలో 'మైన' వస్తుంది. **పుణ్యనది - పుణ్యమైన నది**

☞ **విశేషణ ఉత్తరపద కర్మధారయం :** దీనిలో విశేష్యం మొదటి పదంగాను విశేషణం రెండవ పదంగాను వస్తుంది. **వృద్ధకపోతము.**

☞ **విశేషణ ఉభయపద కర్మధారయం :** దీనిలో రెండు పదాలు విశేషణాలై ఉంటాయి. విగ్రహవాక్యంలో రెండు పదాల చివర 'మైనది' అని వస్తుంది. **మృదుమధురము - మృదువైనది, మధురమైనది.**

☞ **సంభావనా పూర్వపద కర్మధారయం :** దీనిలో మొదటిపదం సంజ్ఞా నామవాచకం, రెండోపదం జాతి నామవాచకంగా ఉంటుంది. విగ్రహ వాక్యంలో 'అనుపేరుగల' వస్తుంది. **గంగానది - గంగ అను పేరు గల నది.**

☞ **అవధారణ పూర్వపద కర్మధారయం (రూపక సమాసం) :** ఉపమేయంలో ఉపమాన ధర్మం ఆరోపించబడుతుంది. మొదటి పదం చివర 'అనెడి' అనేది చేరుతుంది. అజ్ఞానాంధకారం - అజ్ఞానమనెడి అంధకారం.

☞ **ఉపమాన ఉత్తర పద కర్మధారయం :** దీనిలో ఉపమేయం మొదటి పదంలోను, ఉపమానం రెండోపదంలోను ఉంటాయి.

**పాదపద్మములు - పద్మముల వంటి పాదములు.**

☞ **ఉపమాన పూర్వపద కర్మధారయం :** దీనిలో మొదటిపదం ఉపమానంగాను రెండోపదం ఉపమేయంగాను ఉంటుంది.

**తేనెమాట - తేనె వంటి మాట**

☞ **ద్విగు సమాసం :** దీనిలో మొదటి పదం సంఖ్యా వాచక విశేషణంగాను, రెండోపదం విశేష్యంగాను ఉంటుంది. విగ్రహవాక్యంలో 'సంఖ్య గల ' అనేది ఉంటుంది. **నాలుగడుగులు - నాలుగు అను సంఖ్య గల అడుగులు.**

**ద్వంద్వ సమాసం :** దీనిలో రెండు పదముల యొక్క అర్థము ప్రధానమై ఉంటుంది. రెండు గాని అంతకన్నా ఎక్కువ గాని నామవాచక పదాల మధ్య జరిగే సమాసం. **తల్లిదండ్రులు - తల్లియును, తండ్రియును.**

**అవ్యయీభావ సమాసం :** దీనిలో మొదటి పదం అవ్యయంగా ఉంటుంది. 'యథా, ప్రతి, అను' లాంటి పదాలు అవ్యయాలు.

**అనుకూలము - కూలము ననుసరించి.**

**బహువ్రీహి సమాసం :** దీనిలో రెండు పదములు వాటి అర్థములు కోల్పోయి వేరొక కొత్త అర్థాన్ని ఇస్తుంది. విగ్రహవాక్యంలో 'కలది, కలవాడు' పదాలుంటాయి. **ముక్కంటి - మూడు కన్నులు కలవాడు.**

**తత్పురుష సమాసం :**

☞ **ప్రథమా తత్పురుష :** దీనిలో మొదటి పదం ప్రథమా విభక్తిలో ఉంటుంది. సమాసం కాగానే లోపిస్తుంది.

**ఉదా :** అహ్నము యొక్క మధ్యము – మధ్యాహ్నము

☞ **ద్వితీయా తత్పురుష :** దీనిలో మొదటి పదంలో నిన్, నున్, లన్, గూర్చి, గురించి అనే ప్రత్యయాలు విగ్రహ వాక్యంలో కనిపించి సమాసం కాగానే లోపిస్తుంది.

**ఉదా :** మార్గమును దర్శించువాడు – మార్గదర్శి.

☞ **తృతీయా తత్పురుష :** దీనిలో మొదటి పదం చివర చేతన్, చేన్, తోడన్, తోన్ అనే ప్రత్యయాలుంటాయి. సమాసమైనపుడు అవి లోపిస్తాయి.

**ఉదా :** ముళ్ళతోడి తీగలు – ముళ్ళతీగలు

☞ **చతుర్థీ తత్పురుష :** దీని విగ్రహవాక్యములో కొఱకున్, కై అనే ప్రత్యయాలుంటాయి. సమాసమైనపుడు లోపిస్తాయి.

**ఉదా :** సంక్షేమం కొఱకు పథకాలు – సంక్షేమ పథకాలు

☞ **పంచమీ తత్పురుష :** దీని విగ్రహ వాక్యంలో మొదటి పదం చివర వలన, కంటె, పట్టి అనే ప్రత్యయాలు వచ్చి సమాసమైనపుడు లోపిస్తాయి.

**ఉదా :** కులము వల్ల గర్వము = కులగర్వము

☞ **షష్ఠీ తత్పురుష :** దీని విగ్రహ వాక్యంలో మొదటి పదం చివర కిన్, కున్, యొక్క, లోన్, లోపల ప్రత్యయాలు ఉంటాయి. సమాసమైనపుడు లోపిస్తాయి.

**ఉదా :** రాజు యొక్క భవనాలు – రాజు భవనాలు

☞ **సప్తమీ తత్పురుష :** దీని విగ్రహ వాక్యంలోని మొదటి పదం చివర అందున్, నన్ అనే విభక్తి ప్రత్యయాలు ఉంటాయి. సమాసమైనపుడు లోపిస్తాయి.

**ఉదా :** తెలుగు నందలి సాహిత్యం = తెలుగు సాహిత్యం.

☞ **నఞ్ తత్పురుష :** దీని విగ్రహ వాక్యంలో మొదటి పదం తర్వాత లేనిది, కానిది వచ్చి, సమాసమైనపుడు అన్ గా మారుతుంది.

**ఉదా :** ధర్మము కానిది – అధర్మము.

☞

| సమాస పదం | | విగ్రహ వాక్యం | | సమాసం పేరు |
|---|---|---|---|---|
| గురుదక్షిణ | – | గురువు కొఱకు దక్షిణ | – | చతుర్థీ తత్పురుష |
| దేశ భక్తి | – | దేశము నందు భక్తి | – | సప్తమీ తత్పురుష |
| రాజాజ్ఞ | – | రాజు యొక్క ఆజ్ఞ | – | షష్ఠీ తత్పురుష |
| నల్లరాయి | – | నల్లని దైన రాయి | – | విశేషణ పూర్వపద కర్మధారయం |
| సీతారాములు | – | సీతయును, రాముడును | – | ద్వంద్వ |
| మూడు కన్నులు | – | మూడు సంఖ్యగల కన్నులు | – | ద్విగు |
| నాలుగు దిక్కులు | – | నాలుగు సంఖ్య గల దిక్కులు | – | ద్విగు |
| ఎండవానలు | – | ఎండయును, వానయును | – | ద్వంద్వ |
| తల్లిదండ్రులు | – | తల్లియును, తండ్రియును | – | ద్వంద్వ |
| రేయింబవళ్ళు | – | రేయియును, పగలును | – | ద్వంద్వ |
| గంగాయమునలు | – | గంగయును, యమునయును | – | ద్వంద్వ |
| కష్టసుఖాలు | – | కష్టమూ సుఖమూ | – | ద్వంద్వ |

| సమాస పదం | | విగ్రహ వాక్యం | | సమాసం పేరు |
|---|---|---|---|---|
| నవరసాలు | – | నవ(9) సంఖ్య గల రసాలు | – | ద్విగు |
| రెండు జతలు | – | రెండు సంఖ్య గల జతలు | – | ద్విగు |
| దశవతారాలు | – | పది సంఖ్య గల అవతారాలు | – | ద్విగు |
| ఏడు రోజులు | – | ఏడు సంఖ్య గల రోజులు | – | ద్విగు |
| నాలుగు వేదాలు | – | నాలుగు సంఖ్య గల వేదాలు | – | ద్విగు |
| నవ గ్రహాలు | – | తొమ్మిది సంఖ్య గల గ్రహాలు | – | ద్విగు |
| ముగ్గురు దేవతలు | – | ముగ్గురైన దేవతలు | – | ద్విగు |
| మధ్యాహ్నం | – | అహ్నం మధ్య భాగం | – | ప్రథమా తత్పురుష |
| జలధరము | – | జలమును ధరించినది | – | ద్వితీయా తత్పురుష |
| బుద్ధిహీనుడు | – | బుద్ధిచేత హీనుడు | – | తృతీయా తత్పురుష |
| వంట కట్టెలు | – | వంట కొఱకు కట్టెలు | – | చతుర్థీ తత్పురుష |
| దొంగభయం | – | దొంగవల్ల భయం | – | పంచమీ తత్పురుష |
| రామబాణం | – | రాముని యొక్క బాణం | – | షష్ఠీ తత్పురుష |
| పతిభక్తి | – | పతి యందు భక్తి | – | సప్తమీ తత్పురుష |
| అసత్యం | – | సత్యం కానిది | – | నఞ్ తత్పురుష |
| విద్యార్థులు | – | విద్యను అర్థించేవాళ్ళు | – | ద్వితీయాతత్పురుష |
| గుణహీనుడు | – | గుణము చేత హీనుడు | – | తృతీయా తత్పురుష |
| సభాభవనం | – | సభ కొరకు భవనం | – | చతర్థీ తత్పురుష |
| గురుశ్రేష్ఠుడు | – | గురువులలో శ్రేష్ఠుడు | – | షష్ఠీ తత్పురుష |
| ధనహీనుడు | – | ధనము చేత హీనుడు | – | తృతీయ తత్పురుష |
| పొట్టకూడు | – | పొట్టకొఱకు కూడు | – | చతుర్థీ తత్పురుష |
| రాక్షస భయం | – | రాక్షసుని వల్ల భయం | – | పంచమీ తత్పురుష |
| అనుచితం | – | ఉచితం కానిది | – | నఞ్ తత్పురుష |
| అన్యాయం | – | న్యాయం కానిది | – | నఞ్ తత్పురుష |
| మర్రిచెట్టు | – | మర్రి అను పేరుగల చెట్టు | – | సంభావనా పూర్వపద కర్మధారయం |
| గంగానది | – | గంగ అనే పేరుగల నది | – | సంభావనా పూర్వపద కర్మధారయం |
| భారతదేశం | – | భారతం అనే పేరు గల దేశం | – | సంభావనా పూర్వపద కర్మధారయం |
| చక్రపాణి | – | చక్రం పాణి యందు (చేతిలో) కలవాడు | – | బహువ్రీహి సమాసం |
| ప్రముఖ దినం | – | ప్రముఖమైన దినం | – | విశేషణ పూర్వపద కర్మధారయం |
| అసాధారణం | – | సాధారణం కానిది | – | నఞ్ తత్పురుష |
| మానవ చరిత్ర | – | మానవుల యొక్క చరిత్ర | – | షష్ఠీ తత్పురుష |
| నాలుగు గీతలు | – | నాలుగు సంఖ్య గల గీతలు | – | ద్విగు సమాసం |
| ప్రతి దినము | – | దినము దినము | – | అవ్యయీభావ సమాసం |

| సమాస పదం | | విగ్రహ వాక్యం | | సమాసం పేరు |
|---|---|---|---|---|
| యథాశక్తి | – | శక్తి ఎంతో అంత (శక్తిననుసరించి) | – | అవ్యయీభావ సమాసం |
| అబాలగోపాలం | – | బాలుడి నుండి గోపాలుని వరకు | – | అవ్యయీభావ సమాసం |
| అనువర్షం | – | వర్షముననుసరించి | – | అవ్యయీభావ సమాసం |
| అనుకూలం | – | కూలమును అనుసరించి | – | అవ్యయీభావ సమాసం |
| యథామూలం | – | మూలం ప్రకారం (అనుసరించి) | – | అవ్యయీభావ సమాసం |
| అనింద | – | నింద కానిది | – | నఞ్ తత్పురుష |
| భూషణ వికాస | – | భూషణము చేత వికాస | – | తృతీయా తత్పురుష |
| పీతాంబరుడు | – | పీతమైన అంబరమును కలవాడు | – | బహువ్రీహి |
| దశకంఠుడు | – | దశకంఠములు కలవాడు | – | బహువ్రీహి |
| జీవధనములు | – | జీవమనెడి ధనములు | – | రూపక సమాసం |
| మత పిశాచి | – | మతమనెడి పిశాచి | – | రూపక సమాసం |
| కులాచార్యుడు | – | కులమునకు ఆచార్యుడు | – | షష్ఠీ తత్పురుష |

**సమాసం - అశబ్దపరంగా భేదాలు :**

**1. సాంస్కృతిక సమాసాలు :** సమాసంలో ఉండే రెండు పదాలు సంస్కృత పదాలైతే దానిని సంస్కృత లక్షణం చేత వచ్చే సమాసం సాంస్కృతిక సమాసం అంటారు.

**ఉదా :** రాజాజ్ఞ , లక్ష్మీవల్లభుడు, తటాకోదకం.

**సాంస్కృతిక సమాస భేదములు :**

**అ. సిద్ధ సమాసం :** కేవలం సంస్కృత శబ్దాలతో మాత్రమే సమాసం ఏర్పడును.

**ఉదా :** రాజాజ్ఞ = రాజు యొక్క ఆజ్ఞ

లక్ష్మీవల్లభుడు = లక్ష్మీ యొక్క వల్లభుడు.

**ఆ. సాధ్యసమాసం :** సంస్కృత పదాలు గాకుండా సంస్కృతంతో సమానమైన తత్సమ శబ్దాలలో సమాసం చేయడం.

**ఉదా :** రాజాజ్ఞ = రాజు యొక్క ఆజ్ఞ

లక్ష్మీవల్లభుడు = లక్ష్మి యొక్క వల్లభుడు.

☞ ఇందు **లక్ష్మీ** శబ్దం **లక్ష్మి**గా మారి తత్సమ పదంగా మారెను.

**2. ఆచ్ఛిక సమాసం :** రెండు పదాలు అచ్చ తెలుగు పదాలైతే వాటికి తెలుగు లక్షణం చేత వచ్చే సమాసం ఆచ్ఛిక సమాసం.

**ఉదా :** రేడు ఆనతి, లచ్చిమొగుడు, చెరువునీరు.

**3. మిశ్రమ సమాసం :** సమాసంలోని రెండు పదాలలో ఒకటి తెలుగు, ఒకటి సంస్కృతం.

**ఉదా :** 1. సిరివల్లభుడు (సిరి – తెలుగు, వల్లభ – సంస్కృతపదం)

2. తటాకజలం

3. రేని ఆజ్ఞ

# క్రియలు - సమాపక, అసమాపక క్రియలు

☞ క్రియ అనగా ధాతువు. పనులను, స్థితులను తెలియజేయు పదాలను '**క్రియలు**' అంటారు. భాషా భాగములలో '**క్రియ**' ఒకటి. క్రియకు మూలరూపమే ధాతువు. ధాతువు అనగా ప్రత్యయములు చేరుటకు యోగ్యమైన మూలరూపము.

**ఉదా॥** రాముడు రావణుని చంపెను – ఈ వాక్యంలో '**చంపెను**' అనునది క్రియ.

ఈ క్రియలు ప్రధానంగా నాలుగు విధములు. అవి.....

1) సమాపక క్రియ 2) అసమాపక క్రియ 3) న్యూన క్రియ 4) నిపాత క్రియ

## 1. సమాపక క్రియ - భేదాలు :

☞ వాక్యార్థమును పూర్తి చేయ సమర్థములైన క్రియలను **సమాపక క్రియలు** అంటారు.

**ఉదా॥** రాజు పాఠమును చదివెను. – ఈ వాక్యంలో ' **చదివెను**' అను క్రియ వాక్యార్థమును పూర్తి చేసినది కావున ఇది సమాపక క్రియ అవుతుంది. సమాపక క్రియ మరల నాలుగు విధములు. అవి.....

1) వర్తమానకాల క్రియ 2) భూతకాల క్రియ 3) భవిష్యత్‌కాల క్రియ 4) తద్ధర్మకాల క్రియ

## కాలబోధక సమాపక క్రియలు :

### 1. వర్తమానకాల క్రియ :

జరుగుచున్న కాలము వర్తమాన కాలము. ప్రస్తుతం జరుగుతున్న పనులను తెలుపు క్రియా రూపాలను వర్తమానార్థకములు అందురు. ఇందు సరళ గ్రాంథిక భాషలో "**చున్**" ప్రత్యయం చేరి వర్తమానార్థక క్రియలు ఏర్పడతాయి.

**ఉదా॥** 1) చదువుచున్నాడు 2) చదువుచున్నది 3) చదువుచున్నారు.

**గమనిక** : శిష్ట వ్యావహారిక భాషలో క్రియలకు "**తున్న**" ప్రత్యయం చేరి వర్తమానార్థక క్రియలు ఏర్పడతాయి.

**ఉదా॥** 1) చదువుతున్నాడు 2) చదువుతున్నది 3) చదువుతున్నారు.

☞ **వ్యతిరేక వర్తమానార్థకం :** సరళ గ్రాంథికంలో '**అట**' లేదా '**ట**' చేరుతుంది. '**ట**' ప్రత్యయం తర్వాత '**లేదు**' చేరుతుంది.

**ఉదా॥** 1) చదువుట లేదు 2) రాయుట లేదు 3) తినుట లేదు

**గమనిక** : శిష్ట వ్యవహారికంలో క్రియలకు '**అటం**' లేదా '**అడం**' చేరి తరువాత '**లేదు**' వస్తుంది.

**ఉదా॥** 1) చదువుట లేదు 2) రాయుట లేదు 3) తినుట లేదు

పైవాటినే **వ్యతిరేక భావార్థకాలు** అని కూడా పిలుస్తారు.

### 2. భూతకాల క్రియ :

దీనినే '**భూతార్థకం**' అని కూడా పిలుస్తారు. ఇందులో సరళ గ్రాంథికంలో అయితే ధాతువునకు ఏకవచన ప్రత్యయం "**ఇతి**" చేరుతుంది. బహువచన ప్రత్యయం అయితే "**ఇతిమి**" చేరుతుంది.

**ఉదా॥** చేసితిని, చదివితిమి
చూసితిని, చూసితిమి
చదివితిని, చదివితిమి

☞ శిష్ట వ్యావహారిక భాషలో అయితే **ఆను, ఆము, ఆవు, ఆరు, ఆడు** వంటి ప్రత్యయములు చేరుతాయి.

**ఉదా॥** తిన్నాను, తిన్నాము, తిన్నావు, తిన్నారు, తిన్నాడు, చదవాను, చదివాము, చదువుతున్నావు, చదువుతున్నారు, చదువుతున్నాడు

### 3. భవిష్యత్‌కాల క్రియ :

దీనినే '**భవిష్యదర్థకం**' అని కూడా పిలుస్తారు. ఇందు సరళ గ్రాంథికంలో '**గల**' ప్రత్యయం వస్తుంది. 'గల' ప్రత్యయం ముందు ధాతువునకు 'ఆ' చేరుతుంది.

**ఉదా॥** నేను చదవగలను, నేను రాయగలను,
నీవు తినగలవు, నీవు పాడగలవు

☞ శిష్ట వ్యావహారికంలో **తాను, తాము, తారు** వంటి ప్రత్యయములు చేరుతాయి.

**ఉదా॥** చదువుతాను, చదువుతాము

పాడుతాను, పాడుతాము

**4. తద్ధర్మకాల క్రియ :**

భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలకు భిన్నమై కర్త యొక్క స్వభావాలను తెలుపునది తద్ధర్మకాల క్రియ. దాతువు యొక్క స్వాభావిక అర్థమును తెలుపు క్రియారూపము తద్ధర్మము. ఇది సహజ సిద్ధంగా జరుగు పనులను తెలుపుతుంది. ఇది ప్రధానంగా 5 భేదాలను కలిగి ఉంటుంది. అవి....

**1) తద్ధర్మము** – సూర్యుడు ఉదయించును

**2) తచ్ఛీలము** – నదులు ప్రవహించును, నీరు పల్లమునకు పారును.

**3) సంభావనము –** ఇది ఊహను గురించి తెలుపుతుంది.

**ఉదా॥** వాడు ఈ పని చేసి ఉండవచ్చు. ఇప్పుడు వాడు ఇంట ఉండును.

**4) సంప్రశ్నము /సంప్రార్థనము –** మీరు ఆ పని చేయుదురా, నేను అక్కడకు వెళ్ళగలనా.

**5) సాపత్యము –** సర్వంబునందు ఈశ్వరుదుండును, సర్వత్ర గాలి వ్యాపించుచుండును.

☞ **వ్యతిరేక తద్ధర్మార్థకం :ఉదా॥** నేను చదవను, నీవు చదువవు, వాడు చదువడు.

## అర్థబోధక క్రియలు సమాపక క్రియలు :

**1. విధ్యర్థకము :** విధులను, ఆజ్ఞలను తెలియ జేయు క్రియారూపాలను '**విధ్యర్థకము**' అంటారు. ఇది మధ్యమ పురుషలో మాత్రమే ఉంటుంది.

**క్రియారూపాలు:** వెళ్ళు – వెళ్ళిండి చేయి – చేయండి చదువు–చదవండి

**ఉదా॥** 1. రమేష్ వెంటనే ఇంటికి వెళ్ళు.

2. మీరు మొదట బాగా చదవండి.

☞ **వ్యతిరేక విధ్యర్థకం :**

**ఉదా॥** మీరు తినకుడి (గ్రాంథికం)

మీరు తినకండి (సరళం)

నీవు తినకు

**2. అనుమత్యర్థకము :** అనుమతి, ఒప్పుకోవటాన్ని తెలియుజేయు క్రియారూపాలను '**అనుమత్యర్థకం**' అంటారు.

**క్రియారూపాలు :** వెళ్ళవచ్చు – వెళ్ళనిచ్చు తినవచ్చు–తిననిచ్చు

చేయవచ్చు–చేయనిచ్చు చదువవచ్చు–చదువనిచ్చు

**ఉదా॥** 1. ఇంక నువ్వు దయచేయవచ్చు.

2. సుజాత, భాగ్యలక్ష్మి ఇంకమీరు తినవచ్చు.

3. సుమలత నన్ను చదువనిచ్చింది.

4. రాజు నన్ను పని చేయనిచ్చాడు.

**3. సంభావనార్థకం :** ఊహను సూచించే క్రియారూపాలను '**సంభావనార్థకం**' అంటారు. ఇవి పనిజరిగితే జరుగవచ్చుననే ఊహను కూడా సూచిస్తాయి.

**క్రియారూపాలు :** చేయవచ్చు, వెళ్ళవచ్చు, రావచ్చు మొ॥ నవి

**ఉదా॥** 1. వాడు రేపు ఉదయం బండికి రావచ్చు.

2. సుబ్బు ఈ రోజు అమెరికా వెళ్ళవచ్చు.

3. గంగాధర్ పనిని రేపు చేయవచ్చును.

**4. నిశ్చయార్థకం :** తప్పనిసరి అనే అర్థం ఇచ్చే క్రియారూపాలను '**నిశ్చయార్థకం**' అందురు.

**క్రియారూపాలు :** చేయాలి–వినాలి–చదవాలి–వెళ్ళాలి మొద॥

**ఉదా॥** 1. విష్ణు ఫస్ట్ ర్యాంకు తెచ్చుకోవాలి.
2. మీరు బాగా కష్టపడి చదవాలి.
3. తల్లిదండ్రులు చెప్పిన పనులు చేయాలి.
4. పెద్దల మాటలను గౌరవించాలి.

**5. సామర్థ్యార్థకం :** ఒక పనిని చేసే శక్తి ఉందని తెలియజేసే క్రియారూపాలను '**సామర్థ్యార్థకం**' అంటారు.

**క్రియారూపాలు :** వెళ్ళగలడు, చదవగలవు, చేయగలవు, పాడగలము, రాగలరు, తినగలరు మొదలైనవి

**ఉదా॥** 1. వాణిశ్రీ వంట బాగా చేయగలదు.
2. శారద నువ్వు పాట బాగా పాడగలవు.
3. రమేష్ నువ్వు ఈ పని చేయగలవు.
4. భీముడు బండెడు అన్నం తినగలడు.

**6. ప్రార్థనార్థకం :** అభ్యర్థనను, ప్రార్థనను తెలుపు క్రియారూపాలను **ప్రార్థనార్థకం** అంటారు.

**ఉదా॥** 1) మీరు దయచేసి రండి.
2) అయ్యా ఇటువెళ్ళండి.

## 2. అసమాపక క్రియలు :

వాక్యార్థమును పూర్తి చేయజాలని క్రియారూపాలను '**అసమాపక క్రియలు**' అంటారు

**ఉదా॥** రాజు అన్నం తిని బడికి వెళ్ళెను. ఈ వాక్యంలో ' **రాజు అన్నం తిని**' అన్నపుడు వాక్యార్థము పూర్తి కాదు. 'బడికి వెళ్ళెను' అన్నపుడు మాత్రమే వాక్యార్థము పూర్తి అగును. కావున ఇక్కడ '**తిని**' అనునది **అసమాపక క్రియ.**

అసమాపక క్రియరూపాలను క్రింది భేదాలలో చూడవచ్చు అవి.....

**1. క్త్వార్థకం :** భూతకాలిక అసమాపక క్రియను '**క్త్వార్థకం**' అంటారు. ఇది దాతువునకు 'ఇ' అనే వర్ణకం చేర్చడం వల్ల ఏర్పడుతుంది. ఇవి సంశ్లిష్ట వాక్య నిర్మాణంలో వస్తాయి.

**క్త్వార్థక క్రియారూపాలు –** వచ్చి, ఇచ్చి, తిని, చెప్పి, చేసి, చూసి, వెళ్ళి, చదివి మొ॥

**ఉదా॥** 1. గాయత్రి పాఠమును '**చదివి**' నిద్రపోయెను.
2. రాముడు '**వచ్చి**' రావణుని చంపెను 3.మనోహర్ అన్నం తిని పరుగెత్తెను

☞ **వ్యతిరేక క్త్వార్థకం :** వ్యతిరేక క్త్వార్థకమునకు '**అక**' ప్రత్యయం చేరుతుంది.

**ఉదా॥** 1) వాడు అన్నం **<u>తినక</u>** పడుకున్నాడు.
2) రాజు **<u>చదవక</u>** ఫెయిల్ అయ్యాడు

**2. శత్రర్థకం :** వర్తమానకాల అసమాపక క్రియను సూచించే పదాలను **శత్రర్థకం** అంటారు. క్రియకు '**తూ**' అనే ప్రత్యయం చేరటం వల్ల శత్రర్థక రూపాలు ఏర్పడతాయి.

**శత్రర్థక క్రియారూపాలు :** తింటూ, చూస్తూ, వెళ్తూ, వస్తూ, చెప్తూ, చదువుతూ మొదలైనవి.

**ఉదా॥** 1. జ్యోతి అన్నం తింటూ నిద్రపోతుంది.
2. రాజు బడికి వెళ్తూ కిందపడ్డాడు.
3. మంజుల మెట్లు దిగుతూ దిక్కులు చూస్తుంది.
4. రవి కాఫీ తాగుతూ పేపరు చూసున్నాడు.

**3. తుమున్నర్థకం :** ఒక పనికి నిమిత్తమైన మరొక పనిని సూచించు క్రియా రూపం తుమున్నర్థకం. ఇవి ధాతువునకు '**అన్**' ప్రత్యయం చేరటం వలన ఏర్పడతాయి. ఈ క్రియ భూతకాలాన్ని సూచిస్తుంది. కాలము, కోరిక, సామర్థ్యము మొదలగు వానిని తెలియజేయునపుడు ఈ క్రియా రూపాలు ఏర్పడతాయి.

**ఉదా॥** 1. ఆటవెలది ఆడన్ బోయెను
2. రాము పిలువన్ బోయెను
3. పల్లవి తినన్ బోయెను
4. సీత గారెలు తినగోరెను (కోరిక)
5. భీముడు కీచకుని చంపన్ గలడు (సామర్థ్యము)

**4. చేదర్థకం :** '**జరిగినపుడు**' అనే అర్థం ఇచ్చే క్రియా రూపాలను చేదర్థకం అంటారు. ధాతువుకు **ఇనన్, తే, ఐతే** ప్రత్యయాలు చేరడం వల్ల ఈ రూపాలు ఏర్పడతాయి.

**ఛేదర్థక క్రియారూపాలు :-** వస్తే, చేస్తే, పోతే, చెప్తే, ఐతే మొ॥

**ఉదా॥** 1. వానలు కురిసినన్ పంటలు పండును.

2. వానలు కురిస్తే వరదలు వస్తాయి.

3. నువ్వు డాక్టరైతే మా అందరికి సంతోషము.

4. మీరు బాగా చదివిన ఉత్తీర్ణులు అవుదురు.

**5. ఆనంతర్యార్థకం :** అనంతరం అనే అర్థంలో ఉపయోగించు క్రియా రూపమే ఆనంతర్యార్థకం. ఇందులో ధాతువునకు '**దున్**' అనే ప్రత్యయం చేరుతుంది. ఇది భవిష్యత్తు కాలాన్ని సూచిస్తుంది.

**ఉదా॥** 1. కమలములు నీటబాయుడ్డున్ కమిలిపోవును.

2. సత్కథలు వినుడ్డున్ సంచిత కర్మ తొలంగును.

3. దైవము ప్రత్యక్షమయ్యెడ్డున్ వాంఛికము ఈడేరును.

4. చంద్రుడు పొడమెడున్ కలువలు వికసించే.

**6. అప్యర్థకము :** ఒక పని జరిగిన రెండవ పని జరగలేదు అని తెలుపు క్రమంలో వచ్చు అసమాపక క్రియారూపాలను అప్యర్థకము అందురు. ఇది చేదర్థకమునకు వ్యతిరేకరూపంగా కనబడుతుంది. ఇందులో క్రియా రూపాలకు "**ఇనన్**" ప్రత్యయం చేరుతుంది.

**ఉదా॥** 1. వానలు కురిసినా పంటలు పండలేదు.

2. ప్రభుత్వం పన్నులు తగ్గించినా ధరలు తగ్గలేదు.

3. బిజేపి ఓడినా కాంగ్రెస్ గెలవలేదు.

## 3. న్యూనక్రియలు :

కాల, పురుష, వచన భేదమును బట్టి మార్పు చెందని క్రియలు '**న్యూనక్రియలు**'.

**ఉదా॥** 1. నేను చేయవలెను 2. మీరు చేయవలెను 3. అతడు చేయవలెను 4. ఆమె చేయవలెను

**గమనిక** : వలెయును, వలెను, వద్దు, కూడదు, కూడును, తగును, తగదు, వచ్చును, రాదు, పోవును, పోదు, చేరును, చేరదు వంటివి న్యూనక్రియలు.

## 4. నిపాత క్రియలు :

తుమున్నర్థకమునందును, ప్రార్థనార్థకమునందును మార్పు చెందునట్టివి '**నిపాత క్రియలు**'. అనగా వేరువేరు రూపములను పొందు క్రియలు అని అర్థం.

**ఉదా॥** 1. రాముడు సీతను చూడను పోవుచున్నాడు.

2. రాజు రాణిని చూడుము.

పై రెండూ వాక్యాలలో మొదటిది తుమున్నర్థకం కాగా, రెండవది ప్రార్థనార్థకము. ఈ రెండిటిలో '**చూచు**' అనే ధాతువు యొక్క రూపాలు వేరువేరుగా కనిపిస్తున్నాయి. ఈ '**చూచు**' క్రియను నిపాత క్రియ అంటారు.

**గమనిక** : అగు, వచ్చు, చొచ్చు, ఇచ్చు, తెచ్చు, చచ్చు, పోవు, అను, కను, లేచు, నిలుచు వంటివి నిపాత క్రియలు.

**ఉదా॥** 1. వచ్చు – రాన్ – రమ్ము – రండు

2. అగు – కాన్ – కమ్ము – కండు

3. చొచ్చు – చోరన్ – చోరుము – చోరుడు

## ప్రశ్నాపత్రం

**1. 'సీత బడికి వస్తూ, పుస్తకాలు కొన్నది'. అన్న వాక్యములోని క్రియలు** *(TET - 2012)*

1) శత్రర్థక భవిష్యత్కాలిక క్రియలు
2) క్త్వార్థక భూతకాలిక క్రియలు
3) శత్రర్థక భూతకాలిక క్రియలు
4) చేదర్థక వర్తమానకాలిక క్రియలు

**2. కొట్టు అడుగు అన్న క్రియా ధాతువులు** *(TET - 2012)*

1) సకర్మకాలు 2) అకర్మకాలు
3) ప్రేరకార్థకాలు 4) అనంత ధాతువులు

**3. క్రింది వాక్యాలలో అకర్మక క్రియతో ఉన్న వాక్యం**

1) ధర్మం నాలుగు పాదాలా నడిచింది *(TET-2012)*
2) మరదలు బావను ఆట పట్టించింది
3) శ్రీనాథుడు నైషధం రచించాడు
4) రాయలు పచ్చలహారం బహూకరించాడు

**4. రేడియో వినిపిస్తూ పనిచేయిస్తే కార్మికులు ఎక్కువ పని చేయగలుగుతారు' ఈ వాక్యంలోని అసమాపక క్రియలు** *(TET-2012)*

1) తుమున్నర్థకం, చేదర్థకం 2) శత్రర్థకం, చేదర్థకం
3) క్త్వార్థకం, అప్యర్థకం 4) శత్రర్థకం, తుమున్నర్థకం

**5. క్రియారహితం కాని వాక్యం** *(TET-2012)*

1) గిరిజనులు అమాయకులు
2) సముద్రపు లోతు అనంతం
3) ఊబిలో దిగకూడదు
4) కుచేలుడు శ్రీకృష్ణుని స్నేహితుడు

**6. 'గ్లాసు పగిలింది' అనే వాక్యంలోని క్రియ**

1) అసమాపక క్రియ *(TET-2012)*
2) అకర్మక క్రియ
3) సకర్మక క్రియ 4) చేదర్థక క్రియ

**7. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా చాలామందికి పారతంత్ర్యం పోలేదు' అన్న వాక్యంలోని అసమాపక క్రియ**

1) శత్రర్థక క్రియ *(TET-2012)*
2) అనంతర్యార్థక క్రియ
3) అప్యర్థక క్రియ
4) క్త్వార్థక క్రియ

**8. ప్రాచీన కావ్యభాషకు నేటికీ ప్రామాణికంగా భావించే వ్యాకరణ గ్రంథం** *(TET-2011)*

1) అప్పకవీయం
2) ఆంధ్రశబ్ద చింతామణి
3) బాల వ్యాకరణం
4) ప్రౌఢ వ్యాకరణం

**9. ఆనంద్ రవికి ఆర్థిక సహాయం చేశాడు. ఈ వాక్యంలోని క్రియను భవిష్యత్‌కాలంలోకి మార్చి రాస్తే** *(TET-2011)*

1) ఆనంద్ రవికి ఆర్థికసాయం చేయలేదు.
2) ఆనంద్ రవికి ఆర్థికసాయం చెయ్యడు.
3) ఆనంద్ రవికి ఆర్థికసాయం చేస్తున్నాడు.
4) ఆనంద్ రవికి ఆర్థికసాయం చేస్తాడు.

**10. గోయి బహువచనరూపం గోతులు. ఈ రూపం ఏర్పడుటకు గోయి శబ్ద చివరి వర్ణానికి వచ్చిన ఉపవిభక్తి** *(TET-2011)*

1) టి 2) ఉ
3) తి 4) ఇ

**11. భవిష్యత్ కాలిక అసమాపక క్రియ.**

1) చేదర్థకం 2) తుమున్నర్థకం
3) శత్రర్థకం 4) భావార్థకం

**12. కార్య కారణ సంబంధాన్ని సూచించేది.**

1) శత్రర్థకం 2) తుమున్నర్థకం
3) చేదర్థకం 4) క్త్వార్థం

**13. ఒక పని తరువాత మరొక పని జరగడాన్ని సూచించేది**

1) తుమున్నర్థకం 2) ఆనంతర్యార్థకం
3) వ్యతిరేకార్థకం 4) భావార్థకం

**14. ఆనంతర్యార్థక ప్రత్యయం**

1) చున్ 2) ఇ / ఈ
3) లా / లావే 4) గా / లాలే

**15. క్రియ జరిగిన విధానాన్ని తెలియజేసేవి**

1) నామవాచక విశేషణాలు 2) స్థాన విశేషణాలు
3) క్రియా విశేషణాలు 4) భావ విశేషణాలు

**16. క్రింది వానిలో క్రియ.**

1) పడక 2) తిను
3) మంచి 4) వారు

### జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 1 | 4. 2 | 5. 3 | 6. 2 | 7. 3 | 8. 3 | 9. 4 | 10. 3 |
| 11. 1 | 12. 3 | 13. 2 | 14. 1 | 15. 3 | 16. 2 | | | | |

# వాక్యాలు - రకాలు

**(ఆశ్చర్యార్థకం, విధ్యర్థకం, ప్రశ్నార్థకం, సందేహార్థకం, నిషేధార్థకం)**

## వాక్యం - పరిచయం :

'**వచ్**' అనే దాతువు నుండి వాక్యం ఏర్పడుతుంది. వచించునది వాక్యం అని అర్థం. ప్రాచీన వ్యాకర్తలు "**సంపూర్ణ అర్థమునిచ్చు పదముల సముదాయమే వాక్యం**" అని నిర్వచించారు. "యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి అనే మూడు లక్షణాలతో కూడుకున్న సమర్థమైన పదాల సముదాయమే వాక్యం" అని ప్రౌఢవ్యాకరణ కర్త **బహుజనపల్లి సీతారామాచార్యులు** నిర్వచించారు. కర్త, కర్మ, క్రియలను "**వ్యాక్యాంగాలు**" అంటారు. ఇవి మూడు తెలుగు వ్యాకరణ సంప్రదాయం ప్రకారం వాక్యంలో వరుసగా కన్పిస్తాయి.

## వాక్య లక్షణాలు :

**1. యోగ్యత :** యోగ్యత అంటే పదాల అర్థాలకు పరస్పర సంబంధంలో తేడా లేకుండా ఉండడం.

**ఉదా :** 1. నిప్పుచేత తడుపబడుచున్నది. 2. నీటి చేత కాల్చబడుచున్నది.

పై వాక్యములో నిప్పుచేత తడుపబడడం, నీటి చేత కాల్చడం అన్నవి అసంబద్ధంగా కన్పిస్తాయి. నిప్పు, తడుపు మరియు నీరు, కాల్చు అనే రెండు పదాల మధ్య అర్థం విషయంలో బాధ ఏర్పడుతుంది. కాబట్టి పై వాక్యాలలో యోగ్యత లోపించింది. నీటిచేత తడుపబడుచున్నది, నిప్పు చేత కాల్చబడుచున్నది అని చెప్పినప్పుడు మాత్రమే యోగ్యత అన్న లక్షణం ఉన్నట్లు మనం గమనించవచ్చు.

**2. ఆకాంక్ష :** ఒక పదానికి ఉన్న ఇతర పదాలు తెలుసుకోవాలని కోరిక కలిగి ఉండడం **ఆకాంక్ష.**

**ఉదా :** గోవు వచ్చింది.

పై ఉదాహరణలో గోవు అని మాత్రమే చెబితే ఏమైంది, ఏంజరిగింది అనే కుతుహలంతో కూడిన ఆకాంక్ష కలుగుతుంది. వచ్చింది అని వెంటనే చెప్పడంతో ఆకాంక్ష నెరవేరినట్లుగా తెలుస్తుంది.

**3. ఆసత్తి :** పదాల చేరికను ఆసత్తి అంటారు.

**ఉదా :** ఇవాళ దేవదత్తుడు.............

రేపు ఊరికి వెళ్ళుచున్నాడు.

పైన చెప్పబడిన రెండు వాక్యాలకు ఆసత్తి అనే లక్షణం లోపించింది. ఇవాళ దేవదత్తుడు రేపు ఊరికి వెళ్ళడం జరగదు. కాబట్టి ఇది వాక్యం అర్థవంతంగా వినిపించదు.

## వాక్య భేదాలు :

**1. సంపూర్ణ వాక్యం :** సమాపక క్రియగల వాక్యం సంపూర్ణ వాక్యం. **ఉదా॥** రాముడు రావణుని చంపాడు

**2. అసంపూర్ణ వాక్యం :** అసమాపక క్రియ ఉంటే అది అసంపూర్ణ వాక్యం. **ఉదా॥** రాజు బడికి వెళ్ళి

**3. క్రియా సహిత వాక్యం :** వాక్యంలో క్రియా పదం ఉంటే అది **క్రియా సహిత వాక్యం** అవుతుంది. దీనికే **క్రియాఖ్యానం** అని పేరు.

**ఉదా॥** 1. మల్లెలు రెండు విడతలు పూసాయి.
2. శివుడు హాలహలాన్ని మ్రింగినాడు.
3. నామిత్రుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు.
4. సచిన్ అనేక రికార్డులు సాధించాడు.

**4. క్రియారహిత వాక్యం :** వాక్యంలో క్రియ లేనివన్ని క్రియారహిత వాక్యాలే. వీనికి "**నామాఖ్యానాలు**" అని మరొక పేరు. ఇందులో రెండు నామబంధాలు ఉంటాయి. వాక్యంలోని మొదటి నామం "**ఉద్దేశ్యం**" అయితే రెండవ పదం "**విధేయం**". వీనినే **సమీకరణ వాక్యాలు** అని కూడా పిలుస్తారు.

**ఉదా॥** 1. ఆయన డాక్టరు 2. ఆమె గయ్యాళి 3. ఆమె గుణవతి
4. అతడు చిరంజీవి 5. ఆయన వీరేశలింగం 6. మంజుల బుద్ధిమంతురాలు

**5. ప్రార్థనార్థక వాక్యం :** ఎదుటి వారి నుండి సహాయం కోరుతూ చెప్పబడునది **ప్రార్థనార్థక వాక్యం**.

**ఉదా॥** 1. దయచేసి మీ పుస్తకం ఇవ్వగలరా?

2. తిరుపతి వెళ్ళడానికి దారి చెప్పగలరా?

**6. ఆశ్చర్యార్థక వాక్యం :** ఆశ్చర్యాన్ని, వింతను, విచారాన్ని వ్యక్తపరిచేది **ఆశ్చర్యార్థక వాక్యం**.

**ఉదా॥** 1. ఆహా ఈ దృశ్యం ఎంత మనోహరం!

2. అరే నీవు అప్పుడే వచ్చేసావా?

3. అయ్యో అది ఎలా జరిగింది?

**7. సకర్మక వాక్యం :** ఇది కర్మ ఉన్న వాక్యం వరుసగా వాక్యం కర్త, కర్మ, క్రియ ఉంటే అవి సకర్మకాలు. కర్మ ఉన్నా లేక క్రియా పదం వల్ల కర్మ ఉన్నట్లు తెలిసినా అవి కూడా సకర్మక వాక్యాలే.

**ఉదా॥** 1. మంజుల అన్నం వండింది 2. రమేష్ ఉత్తరం చదివినాడు

3. సీత తిట్టింది 4. అమ్మ కొట్టింది

**8. అకర్మక వాక్యం :** కర్మలేని వాక్యాలు '**అకర్మకాలు**'. వీనిలో కేవలం కర్త, క్రియ మాత్రమే ఉంటాయి. ఈ వాక్యాలలో ఏమిటి, ఎందుకు దేనిని, ఎవరిని అన్న ప్రశ్నలకు సమాధానం ఉండదు.

**ఉదా॥** 1. చెట్టు విరిగింది 2. వర్షం కురిసింది 3.పాము చచ్చింది

4. రాజు కాలు జారి పడ్డాడు 5. వర్షంలో సరళ తడిసింది

**9. ద్వికర్మక వాక్యం :** వాక్యంలో రెండు కర్మపదాలు వున్నట్లు చెప్పితే అది **ద్వికర్మక వాక్యం** అవుతుంది.

**ఉదా॥** 1. శ్రీరాముడు భరతునకు పాదుకలు ఇచ్చెను.

2. దైవము మనిషికి మానవతను ప్రసాదించెను.

3. నాన్న నాకు సెల్‌ఫోన్ కొనిచ్చెను.

**గమనిక** : పై వాక్యాలలో గీత గీసినవి రెండు కూడా కర్మపదాలే. కావున ఇవి ద్వికర్మక వాక్యాలు.

**10. ప్రేరణార్థక వాక్యం :** పని చేసింది ఒకరు. ఆ పనికి ప్రేరేపించింది ఇంకొకరు. ఇటువంటి వాక్యాలను **ప్రేరణార్థక వాక్యాలు** అంటారు. అనగా క్రియా దాతువునకు '**ఇంచు**' ప్రత్యయం చేరడం వల్ల ప్రేరణార్థక వాక్యాలు ఏర్పడతాయి.

**ప్రేరణార్థక క్రియలు :** చేయు – చేయించు తిను – తినిపించు

చదువు– చదివించు మాను– మాన్పించు

**ఉదా॥** 1. అమ్మ నా చేత చదివించింది.

2. బేచర్జీ స్వామి గాంధీజీ చేత మూడు ప్రమాణాలు చేయించాడు.

3. ప్రియురాలు ప్రియుని చేత మందు మాన్పించింది.

**11. ఆత్మార్థక వాక్యం :** పని చేసింది, ఆ కార్య ఫలాన్ని అనగా క్రియా ఫలాన్ని అనుభవించింది ఒక్కరే. ఇక్కడ తనకోసమే తాను పని చేసినట్లు చెప్పడం ప్రధానం. క్రియా ధాతువు మీద '**కొను**' ప్రత్యయం చేరడం వలన '**ఆత్మార్థక వాక్యాలు**' ఏర్పడతాయి.

**ఆత్మార్థక క్రియలు :** ఎంచు – ఎంచుకొను చేసు – చేసుకొను చదువు – చదువుకొను

**ఉదా :** 1. మహాత్మాగాంధీని గురువుగా ఎంచుకొన్నాడు.

2. చుట్టాల పోరుపడలేక తండ్రి మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు.

3. మోహన్ బాబు తన కుటుంబం కోసం తాను చదువుకొన్నాడు.

**12. హేత్వర్థక వాక్యాలు :** హేతువును లేదా కారణమును సూచించే వాక్యాలను **హేత్వర్థక వాక్యాలు** అంటారు. ఈ వాక్యాలలో హేతువు ప్రధానంగా వుంటుంది.

**ఉదా :** 1. వానలు కురిస్తే పంటలు బాగా పండును.

2. కమల పని చేయడం వల్ల అలిసి పోయింది.

3. రాజారావు లంచాలు తినడం వల్ల ధనికుడయ్యాడు.

4. అద్దం క్రింద పడి పగిలి పోయింది.

5. తుఫాన్ వచ్చి పంటలు దెబ్బతిన్నాయి.

**13. నిశ్చయార్థక వాక్యం :** ఒక విషయాన్ని ఖచ్చితంగా తెలిపే వాక్యం **నిశ్చయార్థక వాక్యం**. ఒక భావాన్ని, అభిప్రాయాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పటానికి ఉపయోగించే వాక్యమే నిశ్చయార్థక వాక్యం. దీనికి "**భావార్థక వాక్యం, నిర్దేశాత్మక వాక్యం**" అను రెండు పేర్లు గలవు.

**ఉదా :** 1. యుద్ధాల వల్ల బాధపడేది సామాన్యులే.

2. నేను చెబుతున్నది నీకే.

3. రాధ రావడం ఎప్పుడూ ఆలస్యమే.

4. కష్టాలు కన్నీళ్ళు సామాన్యులకే.

**గమనిక** : భావార్థక వాక్యం స్పష్టతను తెలుపుతుంది.

**ఉదా :** 1. రామాయణం గొప్ప ఇతిహాసం.

2. భారతదేశం రత్న గర్భం.

**14. విధ్యర్థక వాక్యాలు :**

★ చేయాల్సిన పనిని విధిగా చెయ్యాలి అనే అర్థాన్ని సూచించే వాక్యం.

★ ఒక పనిని చేయమని అడగడం లేదా ఆదేశించడం జరిగితే ఆ వాక్యాలను విధ్యర్థక వాక్యాలు అంటారు.

★ ఈ వాక్యాలలో కర్త ఎప్పుడూ మధ్యమ పురుషలో ఉంటుంది.

**ఉదా :** నీవు పాఠం చదువు. పాఠం అందరూ చదువుకొని రండి.

అక్క చెప్పేది విను. మీరు నానుండి తెలుసుకోండి.

చేతులు కడుక్కో పనిని త్వరగా పూర్తి చేయాలి.

**15. అనుమత్యర్థక వాక్యాలు :**

★ ఏ విషయానికైనా అనుమతిని సూచిస్తూ చెప్పే వాక్యాలను అనుమత్యర్థక వాక్యాలు అంటారు.

★ అనుమతిని కోరు లేదా అనుమతిని ఇచ్చు వాక్యాలు.

★ ఒప్పుకోవడాన్ని సూచించే క్రియ ఉంటుంది.

**ఉదా :** నీవు ఇంటికి వెళ్ళవచ్చు. లోపలికి రావచ్చు.

మీరు పరీక్షలు రాయవచ్చు. కొద్దిసేపు టి.వి. చూడవచ్చు

మీరు తర్వాత కొట్టుకోవచ్చు. మీరు వెళ్ళవచ్చు.

నీవు అన్నం తినవచ్చు.

**16. సందేహార్థక వాక్యాలు :**

★ సందేహాన్ని వ్యక్తం చేస్తూ చెప్పే వాక్యాలను సందేహార్థక వాక్యాలు అంటారు.

★ వాక్యంలో 'ఓ' (ఏమో) చేర్చడం ద్వారా సందేహం వ్యక్తమవుతుంది.

**ఉదా :** వర్షం వస్తుందో ? లేదో ? ఋతుపవనాలు వస్తాయో లేదో ?

హిమజ వెళ్ళిందా ? లేదా ? అది తమిళా? మళయాళమా ?

తామెందుకు చస్తున్నారో తెలియదు. నాకు చదువొస్తుందో లేదో ?

రేపు ఫలితాలు వెలువడతాయేమో. మేడ కట్టారేమో ?

కృష్ణ ఉన్నాడా ? లేదా ?

**17. ప్రశ్నార్థక వాక్యం :**

★ ఒక వాక్యానికి ప్రశ్నను సూచించే అర్థం ఉండే వాక్యం.

★ ఈ వాక్యాలు జవాబుగా మరొక వాక్యాన్ని కోరతాయి.

★ ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు, ఎవరు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నార్థక పదాలతో ఈ వాక్యాలు తయారు చేయవచ్చు.

★ వాక్యం చివరలో 'ఆ' అనే ప్రత్యయం చేర్చినా ప్రశ్న వ్యక్తమవుతుంది.

**ఉదా :** పుస్తకాన్ని చదివావా ?

నీవు పెద్దవాడివా ?

వారు మనుషులేనా ?

భాష మారుతుందా ?

**18. నిషేధార్థక వాక్యాలు :**

★ పనిచేయవద్దని నిషేధిస్తున్నట్లుగా చెప్పే వాక్యాలను నిషేధార్థక వాక్యాలు అంటారు. వద్దు, రాదు, కూడదు, పదాలు చేరుతాయి.

**ఉదా :** చాలాసేపు టీ.వీ చూడొద్దు.
రసాభాస చేయకండి.
అల్లరి చేయవద్దు.
వాహనాలు రోడ్డుకు కుడివైపు నడపరాదు.
ఇతరులను ఎగతాళి చేయవద్దు
నీటిని వృధా చేయవద్దు.
ఎక్కువసేపు నిద్రపోవద్దు.
అట్లా అనుకోకండి.

**19. ఆశ్చర్యార్థక వాక్యాలు :**

★ ఆశ్చర్యం, సంతోషం మొదలైన భావాల్ని వెల్లడించే వాక్యాలను ఆశ్చర్యార్థక వాక్యాలు అని అంటారు.

**ఉదా :** ఆహా ! ఎంత బాగుందో.
అయ్యో ! ఎంత పని అయింది.
ఓహో ! గులాబి ఎంత అందమైన పువ్వో.

# కర్తరి - కర్మణి వాక్యాలు

☞ **కర్తరి వాక్యం :** కర్త ప్రధానంగా గల వాక్యాలను **కర్తరివాక్యాలు** అంటారు. ఇందులో కర్మ పదానికి ద్వితీయావిభక్తి కలిగి ఉంటుంది. క్రియ కర్తను అనుసరించి ఉంటుంది. ఈ వాక్యంలో కర్త మొదట వస్తుంది.

**ఉదా :** 1. పోతన భాగవతం రచించెను.
2. రాముడు రావణున్ని చంపెను.
3. నాన్న అమ్మను కొట్టెను.

☞ **కర్మణి వాక్యం :** కర్మ ప్రధానముగా ఉండే వాక్యాలను ' **'కర్మణి వాక్యాలు'** అంటారు. ఇందులో క్రియ కర్మను అనుసరించి ఉంటుంది. కర్తృ పదం తర్వాత "**చేత**" అనే తృతీయా విభక్తి వస్తుంది. ఈ వాక్యంలో కర్మ మొదటగా వస్తుంది. ఈ కర్మణి వాక్య ప్రయోగాలు **సంస్కృత వ్యాకరణ సంప్రదాయము**ను అనుసరించి తెలుగులో ఏర్పడినవి.

**ఉదా :** 1. భాగవతం పోతనచే రచింపబడింది.
2. రావణుడు రామునిచే చంపబడెను.
3. కన్యాశుల్కం నాటక రచయిత గురజాడ.

☞ **రూపాన్ని బట్టి వాక్యాన్ని మూడు రకాలుగా విభజించవచ్చును.**

1. సామాన్య వాక్యం (Simple sentence)
2. సంశ్లిష్ట వాక్యం(Complex sentence)
3. సంయుక్త వాక్యం (Compound sentence)

**1. సామాన్య వాక్యం :** ఒక సమాపక క్రియతో కూడిన వాక్యాన్ని **సామాన్య వాక్యం** అంటారు. ఇందులో అసమాపక క్రియకు ఏ మాత్రం అవకాశం ఉండదు. అనగా ఒక కర్త, కర్మ, క్రియ ఉండే వాక్యాలు సామాన్య వాక్యాలు.

**ఉదా :** 1. ఆయన డాక్టరు ( క్రియారహితం)
2. అతడు ఇంజనీరు (క్రియా రహితం)
3. ఆమె టీచరు (క్రియా రహితం)
4. రాముడు అడవికి వెళ్ళెను (క్రియా సహితం)
5. సుశీల పుస్తకంకొన్నది (క్రియాసహితం)

**2. సంశ్లిష్ట వాక్యం :** అనేక అసమాపక క్రియలు కల్గి ఉండి ఒక సమాపక క్రియ మాత్రమే ఉండే వాక్యాలను **సంశ్లిష్ట వాక్యాలు** అంటారు. ఇవి కొన్ని వాక్యాల కలయిక వల్ల ఏర్పడతాయి. రెండు వాక్యాలలో ఒకటి ప్రధాన వాక్యం, మరొకటి ఉపవాక్యం, ఉపవాక్యంలో క్రియ అసమాపక క్రియగా ఉంటుంది. ప్రధాన వాక్యంలో క్రియ సమాపక క్రియగా ఉంటుంది. సంశ్లిష్ట వాక్యంలో ప్రధాన వాక్యానికి ఒకటి కంటే ఎక్కువగా ఎన్నైనా ఉపవాక్యాలు ఉండవచ్చు.

**ఉదా:-** 1. రాము ఇంటికి వచ్చాడు. రాము అన్నం తిన్నాడు.
→ రాము ఇంటి వచ్చి, అన్నం తిన్నాడు (సంశ్లిష్ట వాక్యం)

2. సరళ సినిమా చూసింది సరళ ఇంటికి వెళ్తున్నది.
→ సరళ సినిమా చూచి, ఇంటికి వెళ్తున్నది (సంశ్లిష్ట వాక్యం)

3. పద్మ కాఫీ తాగింది. పద్మ వంట చేసింది.

→ పద్మ కాఫీ తాగి, వంట చేసింది (సంశ్లిష్ట వాక్యం)

4. రాము కాఫీ తాగుతూ, చదువుతున్నాడు (సంశ్లిష్టం)

**3. సంయుక్త వాక్యం :** రెండు అంతకంటే ఎక్కువ సమాపక క్రియలు గల వాక్యాన్ని '**సంయుక్త వాక్యం**' అంటారు. సమాన ప్రాధాన్యం గల రెండు సామాన్య వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే సంయుక్త వాక్యం అవుతుంది. ఇందులో ఒక వాక్యం మరొక వాక్యంతో కూర్చడం జరుగుతుంది. ఇందులో ఉన్నవన్నీ ప్రధాన వాక్యాలే. ఉపవాక్యాలు ఉండవు. ఈ సంయుక్త వాక్యంలో అన్ని కాలాల క్రియలు ఒదిగి పోతాయి. ఈ సంయుక్త వాక్యం మూడు విధాలుగా ఏర్పడుతుంది. అవి......

1. సంకలన సంబంధం
2. వికల్ప సంకలనం
3. వైరుధ్య సంబంధం

**1. సంకలన సంబంధం :** రెండు వాక్యాలు ఒక దాని తర్వాత మరొకటి సంబంధమును కలిగిఉన్నట్లు చెప్పడాన్ని లేదా వాటి మధ్య సంబంధాన్ని **సంకలన సంబంధం** అంటారు.

**ఉదా :** 1. రాముడు పరాక్రమంతుడు, సీత అందమైనది.

2. భీముడు బలశాలి, ఉత్తరుడు పిరికివాడు.

ఒకే కర్త గల రెండు వాక్యాలు కలిసినప్పుడు మొదటి వాక్యంలోని కర్త మాత్రమే మిగిలి ఉండి, రెండవ వాక్యంలోని కర్త లోపిస్తుంది.

**ఉదా :** 1. ప్రియాంక ఆడగలదు. ప్రియాంక పాడగలదు.

→ ప్రియాంక ఆడగలదు, పాడగలదు.

2. భీముడు వండగలడు. భీముడు తినగలడు.

→ భీముడు వండగలడు, తినగలడు.

ఈసంకలన సంబంధాన్ని సూచించటానికి "**మరియు, గాక**" అనే పదాలు వాడుకలో గలవు.

**ఉదా :** అనుష్క పాటపాడుతుంది. అనుష్క నృత్యం చేస్తుంది.

→ అనుష్క పాటపాడుతుంది మరియు నృత్యం చేస్తుంది.

→ అనుష్క పాటపాడటమే గాక నృత్యం చేస్తుంది.

**2. వికల్ప సంబంధం :** వికల్పార్థంను సూచించుటకు వాక్యాల మధ్య "**లేకపోతే, లేనిచో**" అనే పదాలు ప్రయోగింపబడతాయి.

**ఉదా :** రమేష్ ఎల్లుండి లేకపోతే ఆమరుసటి దినం లేనిచో అనంతర దినం రాగలడు. వికల్పార్థములను సూచించిన పదబంధములన్నింటికి "**ఓ, కాని**" అన్న పదాలు చేరుతాయి.

**ఉదా :** 1. రాజు రేపో, మాపో వస్తాడు.

2. గంగాధర్ రేపు కాని మాపు కాని వెళతాడు.

**3. వైరుధ్య సంబంధం :** ఈ వైరుధ్య సంబంధాన్ని సూచించే వాక్యాల మధ్య తప్పకుండా "**కానీ**" వచ్చి తీరుతుంది.

**ఉదా :** 1. సమంత అందగత్తె. సమంత పొగరుబోతు.

→ సమంత అందగత్తె కానీ పొగరుబోతు.

2. పవన్ గొప్ప నటుడు. పవన్ బద్ధకస్తుడు.

→ పవన్ గొప్ప నటుడే కానీ బద్ధకస్తుడు.

## సంయుక్త వాక్యం అభ్యాస ప్రశ్నలు :

**ఉదా :** 1. విమల, తెలివైనది, విమల అందమైనది.

→ విమల తెలివైనదీ, అందమైనదీ (సంయుక్త వాక్యం)

2. తిలక్ కవిత్వం రాస్తాడు, తిలక్ కథలు రాస్తాడు.

→ తిలక్ కవిత్వమూ, కథలూ రాస్తాడు (సంయుక్తం)

3. వసంత పాటలు రాస్తుంది. వసంత పాటలు పాడుతుంది.

→ వసంత పాటలు రాస్తుంది, పాడుతుంది ( సంయుక్తం)

4. కమల, విమల ఇద్దరూ మార్కెట్‌కు వెళ్ళారు (సంయుక్తం)

5. నేను బాగా పాడగలను కానీ శాస్త్రీయ సంగీతం రాదు. (వైరుధ్య సంబంధం)

# ప్రశ్నాపత్రం

**1. మా ఇంటికి వస్తే డబ్బులు ఇస్తాను. ఇది ఏ వాక్యం**
1. ప్రార్థనార్థకం 2. చేదర్థకం
3. తుమున్నర్థకం 4. విధ్యర్థకం

**2. సంభావ్యమాన వ్యాపారాలు ఉన్నప్పుడు ఏ అర్థం సాధ్య మౌతుంది ?**
1. చేదర్థకం 2. భావార్థకం
3. నిషేధార్థకం 4. నిశ్చయార్థకం

**3. సమానకాలంలో పని కొనసాగడాన్ని సూచించేది ఏది ?**
1. ఆనంతర్యార్థకాలు 2. శత్రర్థకాలు
3. అప్యర్థకాలు 4. సంయుక్తార్థకాలు

**4. క్త్వార్థానికి ఉండునది.**
1. ప్రత్యయం 2. అర్థం
3. ఆకాంక్ష 4. పురుషబోధ

**5. చేదర్థకాల్లోని ఉపవాక్యం.**
1. దశం 2. ఆధేయం
3. ఆధారం 4. ప్రత్యయం

**6. రూపాన్ని బట్టి వాక్య భేదాలు.**
1. మూడు 2. ఎనిమిది
3. ఆరు 4. నాలుగు

**7. వరకట్నం తీసుకోకూడదు – ఇది ఏ వాక్యం.**
1. ఆనంతర్యార్థక వాక్యం 2. సామాన్య వాక్యం
3. సంయుక్త వాక్యం 4. విధ్యర్థకం

**8. సంయుక్త వాక్యానికి గల మరొక పేరు.**
1. సంశ్లిష్ట వాక్యం 2. మహావాక్యం
3. ఆనంతర్యార్థకం 4. సామాన్య వాక్యం

**9. సైకిలు దొరికింది గాని దొంగ దొరకలేదు – ఇది ఏ వాక్యం.**
1. హేత్వర్థక వాక్యం 2. సంయుక్త వాక్యం
3. భావార్థక వాక్యం 4. సామాన్య వాక్యం.

**10. అల్లరి చేయవద్దు. ఇది ఏ వాక్యం.**
1. హేత్వర్థక వాక్యం 2. నిషేధార్థక వాక్యం
3. అప్యర్థక వాక్యం 4. తద్ధర్మార్థక వాక్యం

**జవాబులు**

1. 4 2. 1 3. 2 4. 4 5. 1 6. 1 7. 4 8. 2 9. 2 10. 2

# ప్రత్యక్ష - పరోక్ష వాక్యాలు

**ప్రత్యక్ష కథనం :** ఇతరులు చెప్పిన దానిని లేక తను చెప్పిన దానిని ఉన్నది ఉన్నట్లుగా అనుకరించి చెప్పడం ప్రత్యక్ష కథనం (అనుకృతి). ధ్వని మొదలైన వాటిని అనుకరించడం కూడా అనుకరణ వాక్యాలవుతాయి.

**ఉదా :** 1) కాకి 'కావ్ కావ్' అని అరుస్తుంది. (కాకి కావు కావు మని అరుస్తుంది)

2) కోకిల 'కుహూ కుహూ ' అని కూస్తుంది. (కోకిల కుహూ కుహూమని కూస్తుంది)

**పరోక్ష కథనం** : వేరే వాళ్ళు చెప్పిన దాన్ని మనమాటల్లో చెబితే అది పరోక్ష కథనం. పై రెండూ అనుకరణాలే. అనుకరణంలో అంతా చెప్పి చివరకు 'అని' అనేదాన్ని వాడతాం. దీనికి **'<u>అనుకారకం</u>'** అని పేరు. దీన్నే ప్రత్యక్షానుకృతి, పరోక్షానుకృతి అని అంటాం.

**ఉదా :** దీన్ని నరికి వేయమని తేలికగా అనగలుగుతున్నారు. (పరోక్షానుకృతి)

"దీన్ని నరికివేయండి" అని తేలికగా అనగలుగుతున్నారు. (ప్రత్యక్షానుకృతి)

**వివరణ :** ఈ రెండింటిని అనుకరణ లేక అనుకృతి వాక్యాలంటారు. అయితే ఈ రెండు వాక్యనిర్మాణాల్లో తేడా ఉంది. మొదటి వాక్యంలో వేరేవాళ్ళు చెప్పిన మాటలను, లేదా విషయాన్ని తన మాటల్లో చెప్పడం – పరోక్షానుకృతి అయితే, రెండో వాక్యంలో వేరే వారి అభిప్రాయాలను ఉన్నదున్నట్లుగా చెప్పడం జరిగింది. కావున ఇది ప్రత్యక్షానుకృతి. ఈ రెండింటిలో **'అని'** అనేది అనుకారకం. అంటే అనుకరిస్తున్నట్లు చెప్పే పదం అనుకారకం. కొన్ని సందర్భాల్లో **'అని'** లోపించ వచ్చుకూడా.

**ప్రత్యక్ష- పరోక్ష వాక్యములు :**

1. **ప్రత్యక్ష కథనం :** కవి శ్రీరామునితో "మాకు మోక్షము నిచ్చుటకు నీవు ఆధారము" అనెను.
**పరోక్ష కథనం :** కవి తమకు మోక్షము నిచ్చుటకు శ్రీరాముడే ఆధారమని శ్రీరామునితో అనెను.

2. గర్గుడు "నాకు సంజీవని ప్రసాదించుము" అని దుర్గాదేవిని అడిగెను.
గర్గుడు తనకు సంజీవనిని ప్రసాదించుమని దుర్గాదేవిని అడిగెను.

3. ద్రౌపది శ్రీకృష్ణునితో "నేనిలా అన్నాని అనుకోవద్దు" అని పలికెను.
ద్రౌపది శ్రీకృష్ణునితో తానిలా అన్నానని అనుకోవద్దని పలికెను.

4. ద్రౌపది కృష్ణునితో "నీవు నన్ను సుభద్ర కంటె ఎక్కువగా గౌరవిస్తావు" అన్నది.
ద్రౌపదిని కృష్ణుడు తనను సుభద్ర కంటె ఎక్కువగా గౌరవిస్తాడని అన్నది.

5. "నేను రాజుల వద్ద కానుకగా వుండలేను" అని పూవు చెప్పుకొన్నది.
పూవు తాను రాజుల వద్ద కానుకగా వుండలేనని చెప్పుకొన్నది.

6. "పట్టమేలే రాజునైతే నన్ను యిప్పుడు పట్టుకో" అని కన్యక రాజుతో అన్నది.
కన్యక రాజుతో పట్టమేలే రాజువైతే తనను యిప్పుడు పట్టుకోమన్నది.

7. అవ్వ రాకుమారునితో "మా ఊరిని పాలించే రాజుకు ఒక్కగానొక్క కూతురని" చెప్పింది.
అవ్వ రాకుమారునితో వాళ్ళ ఊరిని పాలించే రాజుకు ఒక్కగానొక్క కూతురని చెప్పింది.

8. లూయి తండ్రి ఈ పసికందే నాకు పెద్దతనంలో తోడుగా వుంటాడు" అని అనుకున్నాడు.
లూయి తండ్రి  ఈ పసికందే తనకు పెద్దతనంలో తోడుగా వుంటాడని అనుకున్నాడు.

9. ఒక పిచ్చివాడు మరొక పిచ్చివానితో "అది నాది నాకిచ్చేయి" అన్నాడు.
ఒక పిచ్చివాడు మరొక పిచ్చివానితో అది తనదని తన కిచ్చేయమని అన్నాడు.

10. "మనలాంటి సన్నకారులు బ్రతకడమే కష్టంగా వుంది" అన్నది సీతాకోక చిలుక.
సీతాకోక చిలుక తమలాంటి సన్నకారులు బ్రతకడమే కష్టంగా వుందని అన్నది.

11. విశ్వామిత్రుడు "అదరకు భూదేవి ఆత్మలో నీవు" అన్నాడు.
విశ్వామిత్రుడు భూదేవితో ఆత్మలో అదరకుమని అన్నాడు.

12. "మారోజుల్లో అన్న విక్రయం మహాపాపంగా పరిగణించేవాళ్ళు" అన్నాడు తాత.
తాత తమ రోజుల్లో అన్న విక్రయం మహాపాపంగా పరిగణించేవాళ్ళని అన్నాడు.

13. "నీవు ఎక్కదలచిన ట్రైను ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు" అన్నాడు ఆరుద్ర.
ఆరుద్ర మనం ఎక్కదలచిన ట్రైను ఎప్పుడూ ఒక జీవిత కాలం లేటని అన్నాడు.

14. అతడు నాతో "నీతో నేను తోడుగా వుంటాను" అని అన్నాడు.
అతడు నాతో తాను తోడుగా వుంటానని అన్నాడు.

15. "నాకు చాలా సంతోషంగా వుంది" అని నాన్న చెప్పాడు.
తనకు చాల సంతోషంగా వుందని నాన్న చెప్పాడు.

16. "ఎవరో మోక్షము నిచ్చువారలని మీ కెలా వృథాభ్రాంతి" అని కవి పలికెను.
కవి ఎవరో మోక్షము నిచ్చువారలని మనకేలా వృథా భ్రాంతి అని పలికెను.

17. "నేను రసజీవిని" అని చాసో అన్నాడు.
చాసో తాను రసజీవియని అన్నాడు.

18. "వీరిరువురిని బందిఖానాలో బంధించండి" అన్నది రోషనార.
రోషనార వారిరువురిని బంధిఖానాలో బంధించమన్నది.

19. "ఈ భయాలకు అనుమానాలకు నేనేమని సమాధానమివ్వగలను" అన్నది లక్ష్మీబాయి.
లక్ష్మీబాయి ఆ భయాలకు అనుమానాలను తానేమని సమాధానమివ్వగలనని అన్నది.

20. "నేను జీవితంలో ఎవరినీ దగా పరచలేదని" అన్నాడు అంబేద్కర్.
అంబేద్కర్ తాను జీవితంలో ఎవరినీ దగా పరచలేదని  అన్నాడు.

## ప్రశ్నాపత్రం

**1. రవి 'నేను భావకవిని' అన్నాడు, అన్న ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మారిస్తే** ***(TET-2012)***
1) రవి నేను భావకవినన్నాడు.
2) రవి నువ్వు భావకవివన్నాడు.
3) రవి అతను భావకవి అన్నాడు.
4) రవి తను భావకవినన్నాడు.

**2. 'నేను పండితుణ్ణి, నిర్ధనుణ్ణి' అని చెప్పుకున్నాడు ఉమాపతి. ఈ వాక్యానికి పరోక్ష కథనరూపం** ***(TET-2012)***
1) నీవు పండితుడివి, నిర్ధనుడివి అన్నాడు ఉమాపతి.
2) తాను పండితుడని, నిర్ధనుడని చెప్పుకున్నాడు ఉమాపతి.
3) నేను పండితుణ్ణి, నిర్ధనుణ్ణి అని చెప్పుకున్నాడు ఉమాపతి.
4) వాడు పండితుడే, కానీ నిర్ధనుడన్నాడు ఉమాపతి.

**3. ప్రత్యక్షానుకృతిలో ప్రధానమైంది.**
1) శబ్దం 2) అర్థం
3) రూపం 4) ధర్మం

**4. పరోక్షానుకృతిలో ప్రధానమైంది.**
1) శబ్దం 2) భావం
3) అర్థం 4) అనుకృతి

**5. ప్రత్యక్ష, పరోక్షానుకృతి రెండింటిలో సామాన్యపదం ?**
1) అని 2) కాని
3) పోని 4) రాని

**6. రామారావు "నేను రేపు వస్తాను" అని అన్నాడు. ఇది ఏ వాక్యం?**
1) ప్రత్యక్షానుకృతి 2) పరోక్షానుకృతి
3) రెండూ 4) ఏదీకాదు

**7. 'తాను పూలు అమ్మానని రవి తెలిపాడు' ఇది ఏ వాక్యం**
1) ప్రత్యక్ష 2) పరోక్ష
3) రెండూ 4) ఏదీకాదు

**8. వాళ్ళ నాన్న ఆవేశపరుడని రచయిత చెప్పాడు. దీన్ని ప్రత్యక్ష కథనంలోకి మారిస్తే**
1) "వారి నాన్న ఆవేశపరుడు" అని రచయిత అన్నాడు
2) "మా నాన్న ఆవేశపరుడు" అని రచయిత అన్నాడు
3) "తమ నాన్న ఆవేశపరుడు" అని రచయిత అన్నాడు
4) "నా నాన్న ఆవేశపరుడు" అని రచయిత అన్నాడు

### జవాబులు

1. 4 2. 2 3. 1 4. 3 5. 1 6. 1 7. 2 8. 2

## ఛందస్సు

☞ వేదాంగాలు – **6**
☞ శిక్షావ్యాకరణం ఛందః నిరుక్తం జ్యోతిషం తథా ।
కల్పశ్చేతి షడంగాని వేదస్యాహుర్మనీషిణః ॥
☞ వేదపురుషుని పాదాలుగా వర్ణించబడిన వేదాంగం – **ఛందస్సు**
☞ సంస్కృతంలో తొలి ఛందోగ్రంథం – **పింగళ ఛందస్సు**
☞ సంస్కృత ఛందస్సులోని భేదాలు – **2. 1. లౌకిక ఛందస్సు, 2. వైదిక ఛందస్సు**
☞ గణములను ఆశ్రయించి ఉన్న ఛందస్సు – **గణఛందస్సు**
☞ అక్షరములను ఆధారం చేసుకొని ఏర్పడ్డ ఛందస్సు – **అక్షర ఛందస్సు**
☞ మాత్రలనాధారం చేసుకొని ఏర్పడ్డ ఛందస్సు – **మాత్రాఛందస్సు**
☞ సంస్కృత ఛందస్సును ఆశ్రయించి తెలుగులోనికి వచ్చిన ఛందస్సునేమందురు – **మార్గఛందస్సు**
☞ తెలుగులో ప్రత్యేకంగా గల ఛందస్సు – **దేశిఛందస్సు**
☞ సెకనులో ఐదవవంతు భాగాన్ని ఏమంటారు – **మాత్ర**
☞ "హ్రస్వంలఘుః" అను పాణినీయానుసారం హ్రస్వాక్షరాలన్నీ లఘువులు.
☞ సాధారణంగా లఘువులు – **ఏకమాత్రాకాలికాలు**
☞ 'దీర్ఘంగురుః, సంయోగేచ' అను గురుసంజ్ఞను చెప్పిన సూత్రాలెవరివి – **పాణిని మహర్షి**

☞ లౌకిక ఛందోరచనకు ఆద్యుడు – **వాల్మీకి**

☞ తొలి లౌకిక ఛందస్సు – **అనుష్టుప్పు**

☞ గురువు, లఘువుల లక్షణాలను వివరించిన గ్రంథం – **సులక్షణ సారము (రచించినది అడిదమ సూరకవి)**

☞ తెలుగు ఛందోరీతులేవి – **3. అవి 1. వృత్తాలు, 2 జాతులు, 3. ఉపజాతులు**

☞ ఉత్పలమాల, మత్తకోకిల, తరళము మొ॥పద్యాలే రీతికి చెందినవి – **వృత్తాలు.**

☞ మార్గ ఛందస్సుకు సంబంధించిన రీతులు – **వృత్తాలు, జాతులు**

☞ మాత్రా గణములుండు రీతి – **జాతులు**

☞ జాతి పద్యాలకుదాహరణ – **కందం, ద్విపద, తిరువోజ, రగడలు, అక్కరలు మొ॥**

☞ దేశిఛందస్సుకు సంబంధించిన రీతి – **ఉపజాతి**

☞ ఉపజాతి ఛందస్సుకుదాహరణ – **ఆటవెలది, తేటగీతి, సీసం మొ॥**

☞ తెలుగులో ప్రామాణికమైన ఛందోగ్రంథంగా పేర్కొనదగినది – **అప్పకవీయం.**

☞ 'యతి' పర్యాయపదాలు – **వడి, విరతి, విశ్రాంతి, విరామం, విశ్రమం, విశ్రామం, విరమం.**

☞ ప్రాస అనగా – **పద్య పాదంలోని రెండవ అక్షరం.**

☞ ఛందోదర్పణం ప్రకారం ప్రాసలు – 12

☞ అనంతుడు చెప్పిన యతి భేదాలు – 24

★ లఘువు గుర్తు – I

★ గురువు గుర్తు – U

☞ 1. హ్రస్వములు లఘువులు :

**ఉదా :** I I I II I III I II

అరక, రమ, ప్రవళిక, చిరుత

I I I I I I II

ఝుషము, భయము, విధి

2. దీర్ఘములు – గురువులు

**ఉదా :** UU I I I UUUI UIU

రామాయణము, రాజారావు వీధిలో

UUUI U II UU I I I UIUI

కూలీనాలి, వేదము, సామాజికము, ధీరులేరి

3. సున్నాకు పూర్వమందుండే అక్షరం గురువు

**ఉదా :** UI U I I U U U II

రంభ, చుంబిత, లుంగీ, సంజన

4. ద్విత్వాక్షరానికి పూర్వమందున్న అక్షరం గురువు

**ఉదా :** UI UI UI UI UI UI I I

అమ్మ, నిమ్మ, అత్త, అక్క, నత్తి, వచ్చెదను

5. సంయుక్తాక్షరానికి పూర్వమందున్న అక్షరం గురువు

**ఉదా :** UII UI UI I UII UI UIUU

వత్సల, రమ్య, పద్యము, శుక్లము, భర్త, వర్తమానం

6. ఐ, ఔలు గురువులు. ఐ, ఔలతో కూడిన అక్షరాలు గురువులు

**ఉదా :** UI UII I IU I U UUU

ఐదుపైసలు, పరమౌషధం, చైతన్యం

UIU UUI U IUI UUUUI UIU UI UUIU

నైషధం, ఔనౌను, పైడిమీను, సౌజన్యారావు, పౌరుషం, కైత, ఐరావతం

7. పొల్లునకు ముందుండే అక్షరాలు గురువులు.

**ఉదా :** UU IU IU UU UU IU IU UU

వచ్చెన్, ప్రణయ్, వినయ్, నాయక్, రుత్విజ్, కనెన్, తినెన్, రంజిత్

☞ తెలుగు ఛందో లక్షణాలు తొలిసారిగా రచించబడిన గ్రంథం – **ఆంధ్ర శబ్ద చింతామణి**

☞ మల్లియ రేచన రచించిన కవి జనాశ్రయానికి మరొక పేరు – **భీమన ఛందం**

8. తేల్చి పలుకబడే రేఫతో కూడిన అక్షరాలు లఘువులు.

**ఉదా :** I I I  I I I  I I I

అద్రుచు, విద్రుచు, కద్రువ

9. పద మధ్యలో గల రేఫనకు పూర్వమందుండే అక్షరాలు గురువులు

**ఉదా :** U I I  U I I  U I U U

చక్రము, వక్రత, సక్రమంగా

☞ **గణాలు రకాలు :**

ఏక అక్షర గణాలు – రెండు – I - లఘువు

U - గురువు

☞ **రెండు అక్షరాల గణాలు – 4**

I I - ల ల – లలం

UU - గగ – గగం

I U - ల గ – వ

U I - గ ల – హ

☞ **మూడు అక్షర గణములు –** వీటిని ఉత్సర్గ గణాలు అంటారు. ఇవి – 8.

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి గురువు | – | U I I | – | భగణము |
| మధ్య గురువు | – | I U I | – | జగణము |
| చివరి గురువు | – | I I U | – | సగణము |
| మొదటి లఘువు | – | I U U | – | యగణము |
| మధ్య లఘువు | – | U I U | – | రగణము |
| చివరి లఘువు | – | U U I | – | తగణము |
| మొత్తం గురువులు | – | U U U | – | మగణము |
| మొత్తం లఘువులు | – | I I I | – | నగణము |

**వృత్తాలు - విభజన :**

1. **ఉత్పల మాల :**

(కలువ పువ్వు) 4 పాదాలుంటాయి.

ప్రతిపాదంలో భ, ర, న, భ, భ, ర, వ అనే 7 గణాలు వరుసగా వస్తాయి.

ప్రతిపాదం నందు అక్షరాల సంఖ్య – 20

యతిమైత్రి 1 – 10. ప్రాస నియమం కలదు.

| **ఉదా :** | భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|---|
| | U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| | లెక్కకు | రానికో | రికల | రీతుల | లోబడి | మానవుం | డిటుల్ |

2. **చంపకమాల (సంపంగి పువ్వు)**

4 పాదాలు ఉంటాయి.

ప్రతిపాదం నందు న, జ, భ, జ, జ, జ, ర అనే 7 గణాలు వరుసగా వస్తాయి.

అక్షరాల సంఖ్య – 21

యతి – 1 – 11 అక్షరాలకు యతిమైత్రి.

ప్రాస నియమం కలదు.

| ఉదా : | న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|---|
| | III | IUI | UII | IUI | IUI | IUI | UIU |
| | అనిన | ననుగ్ర | హించితి | మహావి | హగోత్త | మయంచు | సంతసం |

**3. శార్దూలం (పెద్దపులి) :**

4 పాదాలుంటాయి.

ప్రతిపాదం నందు మ, స, జ, స, త, త, గ అనే 7 గణాలు వరుసగా వస్తాయి.

యతిమైత్రి 1 - 13

ప్రాస నియమం కలదు.

శార్దూలాలు వీర రౌద్ర రసాల పోషణకు తోడ్పడుతాయి.

| ఉదా : | మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|---|
| | UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |
| | నాశీర్వా | దమునొ | జ్జచేబ | దసితా | నందంగ | నేనంచి | తం |

**4. మత్తేభం (మదపుటేనుగు) :**

4 పాదాలుంటాయి.

ప్రతిపాదం నందు స, భ, ర, న, మ, య, వ అనే 7 గణాలు వరుసగా వస్తాయి.

ప్రతిపాదం నందు 20 అక్షరాలు.

యతిమైత్రి 1-14

| ఉదా : | స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|---|
| | IIU | UII | UIU | III | UUU | IUU | IU |
| | చెవికిం | గుండల | మొప్పుగా | దుశ్రుత | మేచేద | మ్మికిన్గం | కణం |

**జాతులు :**

**1. ద్విపద :**

★ ద్విపదలను తెలుగుకు పరిచయం చేసినది - **పాల్కురికి సోమన**.

★ తెలుగులో తొలి ద్విపద కావ్యం - **బసవ పురాణం** (మొదటి పురాణం)

★ రంగనాథ రామాయణం ద్విపద చంధస్సులో వుంది.

★ తెలుగులో మొదటి సంపూర్ణ పురాణం - **మార్కండేయ పురాణం**.

★ రెండు పాదాలతో నడుస్తుంది కావున **ద్విపద** అంటారు.

| ఉదా : | నల | సల | సల | న |
|---|---|---|---|---|
| | IIII | II UI | IIUI | III |
| | తడయక | చనుదెంచి | తనుమేని | యిసుక |

**లక్షణాలు :**

★ 2 పాదాలుంటాయి.

★ ప్రతిపాదంనందు 3 ఇంద్రగణాలు 1 సూర్యగణం వుంటుంది.

★ 1 - 3 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది. ప్రాస నియమం కలదు.

**మంజరీ ద్విపద :**

★ ప్రాస నియమంలేని ద్విపదను మంజరీ ద్విపద అంటారు.

★ వీటితో రచన చేసిన మొదటివాడు శ్రీనాథుడు (పలనాటి వీరచరిత్ర)

★ తాళ్ళపాక తిమ్మక్క వ్రాసిన సుభద్రా కళ్యాణం కూడా మంజరీ ద్విపద.

★ ఆధునిక యుగంలో సాయికృష్ణ ప్రసాద్ వ్రాసిన సాయిచరితం మంజరీ ద్విపద.

**2. కందం :** ఇది నాలుగు పాదాలు గల పద్యము.

ఇందులో 1, 3 పాదాలు ఒకలా ఉంటాయి

2, 4 పాదాలు ఒకలా ఉంటాయి

- ☞ 1, 3 పాదాల్లో మూడేసి గణాలుంటాయి
- ☞ 2, 4 పాదాల్లో ఐదేసి గణాలుంటాయి.
- ☞ 1, 2 పాదాలను పూర్వభాగం అంటారు. ఇందులో 8 గణాలుంటాయి.
- ☞ 3, 4 పాదాలను ఉత్తరభాగం అంటారు. ఇందులో 8 గణాలుంటాయి.
- ☞ కందంలో – భ,జ,స,నల,గగ అనే గణాలను మాత్రమే వాడాలి. బేసి గణమందు (1, 3, 5, 7 'జగణం' ఉండరాదు.)
- ☞ 6 గణం 'నల' కానీ, 'జ' గణం కానీ అయి ఉండాలి.
- ☞ 2, 4 పాదాలలో ఆఖరి అక్షరం గురువై ఉండాలి అంటే సగణం గానీ గగ గానీ ఉండాలి.
- ☞ 2, 4 పాదాలలో 1 – 4 గణాలు ప్రథమాక్షరానికి యతి. ప్రాస నియమం కలదు.
- ☞ ప్రాస పూర్వాక్షరం గురువైతే మిగిలిన పాదాల్లో ప్రాస పూర్వాక్షరం గురువై ఉండాలి. లఘువైతే లఘువై ఉండాలి.

**ఉదా :**

| స | స | స |
|---|---|---|
| IIU | II U | IIU |
| గిరికా | ర్ముక ని | ర్గతమై |

| నల | నల | నల | భ | గగ |
|---|---|---|---|---|
| I III | I I I I | I III | U I I | U U |
| హరిశర | మపుడసు | రపురవ | రాభిము | ఖంబై |

| నల | నల | గగ |
|---|---|---|
| I I II | III I | U U |
| సురగరు | డదుర వ | లోక |

| స | నల | జ | భ | గగ |
|---|---|---|---|---|
| IIU | II I I | I U I | U I I | U U |
| త్వరతో | జనెనొక | మహోర | వంబుద | యింపన్ |

**ఉపజాతులు :**

**1. ఆటవెలది :** ఇనగణత్రయంబు ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది.

- ☞ ఇది నాలుగు పాదాలుగల పద్యము
- ☞ ఇందులో ఒకటి, మూడు పాదాలు ఒకలా ఉంటాయి.
- ☞ రెండు నాలుగు పాదాలు ఒకలా ఉంటాయి.
- ☞ ఒకటి మూడు పాదాలలో 3 సూర్యగణాలు 2 ఇంద్ర గణాలుంటాయి.
- ☞ 2, 4 పాదాలలో 5 సూర్యగణాలుంటాయి.

యతి – 1 – 4 గణాల ప్రథమాక్షరానికి యతి కుదరనిచో ప్రాసయతి వేయవచ్చు. ప్రాసనియమం లేదు.

**ఉదా :**

| హ | హ | హ | సల | త |
|---|---|---|---|---|
| UI | UI | UI | I I UI | U U I |
| తల్లి | దండ్రి | మీద | దయలేని | పుత్రుండు |

| హ | హ | హ | హ | హ |
|---|---|---|---|---|
| UI | UI | UI | UI | UI |
| పుట్ట | నేమి | వాడు | గిట్ట | నేమి |

| హ | హ | న | ర | ర |
|---|---|---|---|---|
| UI | UI | I II | UIU | UIU |
| పుట్ట | లోన | చెదలు | పుట్టవా | గిట్టవా |

| హ | హ | హ | న | హ |
|---|---|---|---|---|
| UI | UI | UI | I II | UI |
| విశ్వ | దాభి | రామ | వినుర | వేమ |

**2. తేటగీతి :** "సూర్యుడొక్కడుండ సూరరాజులిద్దరుయినకరద్వయంబు తేటగీతి".

☞ ఇది నాలుగు పాదాలు గల పద్యము

☞ ఇందు ప్రతీ పాదంలోనూ ఒక సూర్య గణము. రెండు ఇంద్ర గణాలు. రెండు సూర్య గణాలుంటాయి.

☞ యతి – 1 – 4 గణాల ప్రథమాక్షరానికి ప్రాస నియమం లేదు. యతి కుదరనిచో ప్రాసయతి వేయవచ్చు.

**ఉదా :**

| న | నల | భ | హ | హ |
|---|---|---|---|---|
| III | IIII | U II | UI | UI |
| నిఖిల | ధరణికి | శాంతిని | నేర్పి | నట్టి |

| న | సల | త | న | న |
|---|---|---|---|---|
| I II | II U I | U UI | I II | I I I |
| భరత | భువనమ్ము | నీ తల్లి | ప్రథిత | యశము |

**3. సీసం :** ఇందులో 8 చిన్న పాదాలుంటాయి. ఆఖరున తేటగీతి గానీ ఆటవెలది గానీ ఉంటుంది.

☞ సీసంలో 1, 3, 5, 7 పాదాలలో 4 ఇంద్ర గణాలుంటాయి.

☞ 2, 4, 6, 8 పాదాలలో 2 ఇంద్రగణాలు 2 సూర్యగణాలు ఉంటాయి.

ప్రాస నియమం లేదు.

యతి 1 – 3 గణాల ప్రథమాక్షరానికి యతి, కుదరనిచో ప్రాసయతి వేయవచ్చు.

**ఉదా :**

| సల | ర | సల | నగ | భ | నగ | హ | హ |
|---|---|---|---|---|---|---|---|
| IIUI | UI U | I I U I | I I I U | UII | I I I U | UI | UI |
| శిరమెత్త | రాదు మ | చ్చర కించి | విషపు దౌ | ర్జన్యకు | లమత హిం | సాపి | శాచి |

**1వ పాదంలో :** సల ర – సల – నగ – ఇంద్రగణాలు – 4

**2వ పాదంలో :** భ, నగ – రెండు ఇంద్ర గణాలు

హ, హ – రెండు సూర్యగణాలు

**ముత్యాలసరం** – గురజాడ అప్పారావు గారు సృష్టించారు.

☞ ఇందులో నాలుగు పాదాలుంటాయి.

☞ మొదటి మూడు పాదాలలో 14 మాత్రలుంటాయి.

☞ నాల్గవ పాదంలో 7 నుండి 14 గణాలు వరకు ఉండవచ్చు.

**ఉదా :** 2 1 112 21 211 = 14

UI IIU UI UII

పట్ట పగలే నట్టి వీధిని

UI UU UI UI I

పట్ట బోరే జార చోరుల = 14

2 1 2 2 2 1 2 1 1

ఈ విధంగా 3 + 4 + 3 + 4 గణాలు 3 పాదాల్లో ఉంటాయి.

మాత్ర అనగా రెప్పపాటు కాలం.

క్షణకాలంలో నాల్గో వంతు.

## ప్రశ్నాపత్రం

**1. విరియాల కామసాని గూడూరు శాసనంలోని వృత్తాలు**
1) మూడు చంపకమాలలు, రెండు ఉత్పలమాలలు
2) మూడు ఉత్పలమాలలు, రెండు మత్తేభాలు ***(TET-2012)***
3) మూడు శార్దూలాలు, రెండు చంపకమాలలు
4) మూడు చంపకమాలలు, మూడు ఉత్పలమాలలు

**2. అక్షర సముదాయాన్ని ఏమంటారు?**
1) కావ్యం 2) యతి 3) గణం 4) ప్రాస

**3. ఏకమాత్రా కాలికం**
1) ప్రాస 2) గురువు 3) యతి 4) లఘువు

**4. క్రింది వానిలో గురువులు**
1) రం, రః 2) మై, దుః
3) కూ, కౌ 4) పైవన్నీ

**5. ఉత్సర్గ గణములు లేక ప్రధాన గణములు మొత్తం**
1) 6 2) 9 3) 8 4) 10

**6. పద్యంలోని ప్రతిపాదంలోని మొదటి అక్షరం**
1) గణం 2) యతి 3) విరది 4) ప్రాస

**7. సుమతీపద్యాలు దేనికి ఉదాహరణ**
1) మత్తేభం 2) ఆటవెలది 3) కందం 4) చంపకమాల

**8. ఆటవెలది పద్యాలకు ఉదాహరణ**
1) కుమార 2) వేమన 3) సుమతి 4) దాశరథి

**9. పూర్ణాస్వారంతో కూడిన వర్ణములు**
1) గురువులు 2) లఘువులు 3) హ్రస్వము 4) ఏదీకాదు

**10. ద్విత్వ సంయుక్తాక్షరములు**
1) గురువులు 2) లఘువులు 3) దీర్ఘములు 4) అన్నీకూడా

**11. ద్విత్వ సంయుక్తాక్షరములకు ముందున్న అక్షరములు**
1) లఘువులు 2) గురువులు
3) హ్రస్వములు 4) ఏదీకాదు

**12. ఎద్రుచు, పద్రుచు, విద్రుచులలోని 'ద్రు'కు ముందున్న అక్షరములు**
1) గురువులు 2) దీర్ఘములు 3) లఘువులు 4) ఏవీకావు

**13. 'గల' మునకు మరోపేరు**
1) 'వ' గణము 2) 'హ' గణము
3) 'స' గణము 4) లగము

**14. 'లగ' మునకు మరోపేరు**
1) 'ల' గణము 2) 'హ' గణము
3) 'వ' గణము 4) ఏదీకాదు

**15. మూడక్షర గణములకు మరోపేరు**
1) మాత్రా గణములు 2) శూన్య గణములు
3) ఉత్సర్గ గణములు 4) ఏవీకావు

**16. సూర్యగణములకే మరో పేరు**
1) దుర్గణము 2) 'ఇన' గణము
3) 'హవ' గణము 4) 'జవ' గణము

**17. సూర్యగణములు ఎన్ని ?**
1) 2 2) 3 3) 4 4) 5

**18. ఇంద్రగణములు ఎన్ని ?**
1) 3 2) 4 3) 5 4) 6

**19. చంద్రగణములు ఎన్ని ?**
1) 6 2) 8 3) 14 4) 2

**20. 'వళి' అంటే ?**
1) యతి 2) ప్రాస 3) ధర్మము 4) పద్యము

**21. ఉసర్గ గణాలతో యతిప్రాసలు కలిగినవి**
1) జాతులు 2) వృత్తాలు 3) ఉపజాతులు 4) ఏవీకావు

**22. చతుర్మాత్రాగణాలతో కూడి యతిప్రాసలు కలిగినవి**
1) జాతులు 2) ఉపజాతులు 3) వృత్తాలు 4) ఏవీకావు

**23. ఉత్పలమాలలో గల గణములు**
1) సభరనమయవ 2) నజభజజజర
3) భరనభభరవ 4) మసజసతతగ

**24. ఉత్పలమాలలో యతిస్థానం**
1) 8 2) 9 3) 10 4) 11

**25. చంపకమాలలో గల గణములు**
1) సభరనమయవ 2) నజభజజజర
3) భరనభభరవ 4) మసజసతతగ

**26. గురజాడ అప్పారావు సృష్టించిన ఛందస్సు**
1. తేటగీతి 2. ఆటవెలది
3. ముత్యాలసరాలు 4. కందం

**27. సంస్కృత ఆర్యా వృత్తం లక్షణాలతో పోలిక గల పద్యం**
1. సీసం 2. మత్తేభం 3. ద్విపద 4. కందం

**28. 'నిఖిల ధరణికి శాంతిని నేర్పినట్టి' పద్యపాదంలోని యతిస్థానం.**
1. 10వ అక్షరం
2. మూడవ గణం చివరి అక్షరం
3. నాలుగవ గణం మొదటి అక్షరం
4. 11వ అక్షరం

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 4 | 4. 4 | 5. 3 | 6. 2 | 7. 3 | 8. 2 | 9. 1 | 10. 2 |
| 11. 2 | 12. 1 | 13. 2 | 14. 3 | 15. 3 | 16. 2 | 17. 1 | 18. 4 | 19. 3 | 20. 1 |
| 21. 2 | 22. 1 | 23. 3 | 24. 3 | 25. 2 | 26. 3 | 27. 4 | 28. 3 | | |

# అలంకారాలు

**నిర్వచనాలు :**

- కావ్యశోభాకరాన్ ధర్మా నలంకారాన్ ప్రచక్షతే.
- అలంకరోతి ఇతి అలంకారః
- సౌందర్య మలంకారః
- అలంకార శబ్దానికి వ్యుత్పత్తి – అలంక్రియతే అనేన ఇత్యలంకారః

అలంకారాలు రెండు రకాలు.

1. శబ్దాలంకారాలు
2. అర్థాలంకారాలు.

**1. శబ్దలంకారాలు :**

**1. వృత్యను ప్రాస :**

**నిర్వచనం :** ఒకే హల్లు పలుమార్లు వస్తే అది వృత్యనుప్రాస.

**ఉదా :** వెడ వెడ సిడి ముడి తడ బడలో 'డ' అనేక సార్లు వచ్చింది. గనుక ఇది వృత్యనుప్రాస.

వీరు పొమ్మనువారు కారు పొగబెట్టువారు – ర అనేక సార్లు వచ్చింది. కనుక ఇది వృత్యనుప్రాస.

మట్టి తొట్టిలో జెట్టి బిట్టి బిగిసి పోయింది.

'ట్ట' అనేక సార్లు వచ్చింది. కనుక ఇది వృత్యనుప్రాస.

**2. ఛేకానుప్రాస :** అర్థ భేదంతో కూడిన హల్లుల జంట వెంట వెంటనే వస్తే ఛేకాను ప్రాసమనబడుతుంది.

**ఉదా :** అనాథ నాథ నంద నందన నీకు వంద వందనాలు

కందర్ప దర్ప దములగు

సుందర దర హాస రుచులు

వందన వందనంగా ఉంటుంది.

**3. లాటానుప్రాస :** అర్థ భేదం శబ్ద భేదం లేకుండా అవే పదాలు తాత్పర్య భేదం కలిగి తిరిగి ఎడం లేకుండా ప్రయోగించబడితే లాటానుప్రాస.

**ఉదా :** కలాక్షు నర్చించు కరములు కరములు

శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ

తిరునాథు తిలకించు కన్నులు కన్నులు.

**4. అంత్యప్రాస :** ప్రాస అంటే పద్యపాదంలో రెండో అక్షరం. ప్రాస అక్షరాలు అంత్యంలో ఉండడం అంత్యప్రాస.

ఒకటవ పాదం చివరి అక్షరాలు వేటితో ముగుస్తాయో రెండో పాదంలో అవే అక్షరాలతో ముగిస్తే అంత్యప్రాస.

**ఉదా :** జీవితం కరిగిపోయే మంచు

ఉన్నదాంట్లో నలుగురికి పంచు

స్టేషన్లో టిక్కెట్లను జారీ చెయ్యకండి

ఎక్కడి రైళ్ళు అక్కడ ఆపివెయ్యండి.

పూజ కోసం పువ్వు

నా కోసం నువ్వు

రుద్రమ దేవి చూడరా

శత్రువులను చెండాడెరా

5. **ముక్తపదగ్రస్తం :** ఒక పాదం చివర వదలిన పదాన్ని మరల రెండవ పాదం మొదటి పదంగాను రెండవ పాదం చివర వదలిన పదాన్ని మూడవ పాదం మొదటి పదంగానూ మూడవ పాదం చివర వదలిన పదాన్ని నాల్గవ పాదం మొదటి పదం గాను స్వీకరించడం ముక్తపదగ్రస్తం.

**ఉదా :** సుదతీనూతన మదనా
మదనా గతురంగ పూర్ణమణిమయ సదనా
సదనామయ గజరదనా
రదనాగేంద్ర నిభికీర్తి రస నరసింహా ౘ

6. **యమకాలంకారం :** రెండు లేక అంతకంటే ఎక్కువ అక్షరాలు ఉన్న పదాలు తిరిగి తిరిగి వస్తూ అర్థభేదం కలిగి ఉంటే అది యమకాలంకారం.

**ఉదా :** పురమునందు నంతిపురము నందు
మనసు భద్రమమ్మి మనసు భద్రమ్
లేమా ధనుజుల గెలవగ లేమా

2. **అర్థాలంకారాలు :**

1. **ఉపమాలంకారం :** ఉపమేయానికి ఉపమానంతో చక్కని పోలిక వర్ణింపబడిన యెడల ఉపమాలంకారం.

**ఉదా :** ఓ కృష్ణా! నీ కీర్తి హంస వలె ఆకాశగంగలో మునుగుచున్నది
ఉపమేయం ఉపమానం ఉపమా వాచకం సమాన ధర్మం

ఉపమేయం – పోల్చబడిన వస్తువు

ఉపమానం – పోలిక దెచ్చిన వస్తువు

ఉపమావాచకం – రెండింటిని కలిపే వాక్యం

సమాన ధర్మం – రెండింట్లో ఉండే గుణం.

★ ఆమె ముఖం చంద్రబింబం వలె ప్రకాశించు చున్నది.
★ ఈ మంటలు ప్రళయాగ్ని లాగా దిక్కులన్నీ కప్పివేస్తున్నాయి.
★ నలుగురు నాలుగు వేదమ్ముల మంత్రములొప్ప బ్రహ్మ ముఖముల వోలెన్.

2. **రూపకాలంకారం :** ఉపమానానికి ఉపమేయానికి భేదం లేనట్లు వర్ణించి చెప్పుటను లేదా ఉపమేయమునందు ఉపమాన ధర్మాన్ని ఆరోపించి చెప్పినట్లుయితే దానిని రూపకలంకారం అంటారు.

**ఉదా :** ప్రభుత్వానికి బట్టల మిల్లు యజమానుల దయావర్షం కావాలి.

★ లతాలలనలు రాజుపై కుసుమాక్షతలు జల్లిరి.
★ ఆమె నా పాలిట బాల విజ్ఞాన సర్వస్వం.
★ ఆయనకు శాంతి మంత్రం ఆమె పాట.
★ రుద్రమ్మ చండీశ్వరీ దేవి జలజలాపారించె శాత్రవుల రక్తమ్ము చెదని సెలయేరుగా
★ ఈ మహారాజు సాక్షాత్తు శివుడే.

3. **ప్రతీపాలంకారం :** ఉపమానముగా ప్రసిద్ధమైన దానిని ఉపమేయంగా కల్పించి చెప్పడం.

★ ఉపమానం కావలసింది ఉపమేయమవుతుంది.

**ఉదా :** పద్మమునీ కళ్ళతో సమానము
చంద్రుడు నీ ముఖంతో సమానము

4. **అనన్వయ అలంకారం :**

★ ఒకే వస్తువుకు ఉపమానత్వం ఉపమేయత్వం చెప్పబడుట.
సీత సీతవలె సాధ్వీమణి
★ రాముడు రాముని వలె సుగుణ సంపన్నుడు.
★ విష్ణుమూర్తి దయకు విష్ణుమూర్తి దయయేసాటి

**5. పరిణామాలంకారము :** ఉపమానము స్వతంత్రంగా కార్యసాధకం కాకపోవుటచే ఉపమేయంగా మారి ఫలసిద్ధి పొందడాన్ని పరిణామాలంకారం అంటారు.

**ఉదా :** లతాంగి వికసించిన నేత్ర పద్మాలతో రాజును చూసింది.

**6. ఉల్లేఖాలంకారం :** ఒకని యందే వివిధ ధర్మములుండుటచే పలువురు పలురీతులుగా తలచుటను ఉల్లేఖాలంకారమంటారు.

**ఉదా :** ఆరాజును స్త్రీలు మన్మథునిగాను, యాచకులు కల్పవృక్షముగాను తలచిరి.

**7. స్మృత్యలంకారం :** ఉపమానోపమేయాల్లో దాని సదృశంగా ఉండుటచే మరొకటి స్మృతిపథంలోనికి వచ్చుటను స్మృత్యలంకారమంటారు.

**ఉదా :** చంద్రబింబము చూచినప్పుడు ప్రియురాలి ముఖం స్మరణకు వచ్చుచున్నది.

**8. భ్రాంతిమదలంకారం :** ఒక వస్తువును చూచినప్పుడు సామ్యతనుబట్టి మరొక వస్తువుగా భ్రమ కలిగిన భ్రాంతి మదలంకారమవుతుంది.

**ఉదా :** తుమ్మెదలు పద్మములను కొని ఆమె ముఖముపై వ్రాలుతున్నాయి.

**9. సందేహాలంకారం :** ఒక వస్తువును చూచినప్పుడు సౌమ్యమును బట్టి అది రెండు మూడు వస్తువులలో ఏదైయుండునో అనే సందేహం కల్గినచో దానిని సందేహాలంకారమంటారు.

**ఉదా :** అతడు వసంతుడో ? కంతుడో ? జయంతుడో ?

**10. అపహ్నుత్యలంకారం :** వర్ణించే విషయాన్ని మరుగుపరచి మరొక విషయంగా వర్ణించుటను అపహ్నుత్యలంకారమంటారు. (ఇది హేతు, పర్యస్త, భ్రాంతి, ఛేక, కైతవాపహ్నుతులనే భేదాలు కలిగి ఉంది)

**ఉదా :** ఆ ప్రకాశించేది చంద్రబింబంకాదు ఆకాశ గంగలోని సువర్ణకమలం.

**11. ఉత్ప్రేక్షాలంకారం :** ఉపమేయాన్ని ఉపమానంగా ఊహింపబడుటను ఉత్ప్రేక్షాలంకారమందురు.

**ఉదా :** ఈచీకటి చక్రవాకపు విరహాగ్ని నుంచి పుట్టిన పొగ అని తలుస్తాను.

**12. అతిశయోక్త్యలంకారం :** గోరంత విషయాన్ని కొండతలుగా వర్ణించడాన్ని అతిశయోక్త్యలంకారం అంటారు. అతిశయోక్త్యలంకారంలో రూపకాతియోక్తి సాపహ్నవాతిశయోక్తి, భేదకాతిశయోక్తి, సంబంధాతిశయోక్తి, అసంబంధాతిశయోక్తి, అక్రమాతిశయోక్తి, చపలాతిశయోక్తి, అత్యంతాతిశయోక్తి అనే ఎనిమిది భేదాలున్నాయి.

**ఉదా :** ఈ నగరము యొక్క సౌధాగ్రాలు చంద్రబింబమును తాకుచున్నవి. (సంబంధాతిశయోక్తి)

**13. తుల్యయోగితాలంకారం :** ప్రకృతాప్రకృతికములకు ఒకే ధర్మమును నిరూపించుటను తుల్యయోగితాలంకారమంటారు. ఇది మూడు రకములు.

**ఉదా :** చంద్రుడుదయించుటచే పద్మాలు, జార స్త్రీ ముఖాలు ముడుచుకుపోయాయి.

**ఉదా :** ఓ రాజా ! నీవు లోకపాలుడవు, ఇంద్రుడు లోకపాలుడు.

**14. దీపకాలంకారము :** ప్రస్తుతాప్రస్తుతములకు ధర్మసామ్యమును చెప్పినచో దీపకాలంకారమవుతుంది.

**ఉదా :** తాపముచే సూర్యుడు, పరాక్రమముచే నీవు ప్రకాశిస్తున్నారు.

**15. దృష్టాంతరలంకారం :** ఉపమానోపమేయ వాక్యాలకు వేర్వేరు ధర్మాలను బింబ ప్రతిబింబ భావముచే చెప్పుటను దృష్టాంతాలంకారం అంటారు.

**ఉదా :** ఈ లోకంలో నీవే కీర్తిమంతుడవు, చంద్రుడే కాంతిమంతుడు.

**16. వ్యతిరేకాలంకారం :** ఉపమానోపమేయాలకు సమాన ధర్మంచెప్పక రెండింటిలో దేనికైనా ఒక దానికి ఆధిక్యము చెప్పినచో వ్యతిరేకాలంకారమౌతుంది.

**ఉదా :** సజ్జనుల మనస్సు కొండలవలె కఠినము, పువ్వులవలె కోమలము.

**17. సమాసోక్త్యలంకారం :** ప్రస్తుత వస్తువును వర్ణించుచుండగా అప్రస్తుత వృత్తాంతము స్ఫురించుటను సమాసోక్త్యలంకారం అంటారు.

**ఉదా :** చంద్రుడు రక్తుడై ప్రాచీముఖమును ముద్దిడుచున్నాడు.

**18. పరికరాంకురాలంకారం :** విశేష్యము సాభిప్రాయముగా చెప్పబడినట్లయితే పరికరాలంకారమవుతుంది.

**ఉదా :** చతుర్ముఖుడు మీకు చతుర్విధపురుషార్థాలనిచ్చును గాక.

**19. శ్లేషాలంకారము :** అనేకార్థములు కల శబ్దములను ఉపయోగించి చెప్పుటను శ్లేషాలంకారమందురు. ఇది ప్రకృతశ్లేష, అప్రకృతశ్లేష, ప్రకృతాప్రకృత శ్లేష అని మూడు రకాలు.

**ఉదా :** రాజు కువలయానందకరుడు.

20. **అప్రస్తుతప్రశంసాలంకారం :** ప్రస్తుతము తోచునట్లుగా అప్రస్తుతము వర్ణింపబడిన యెడల అప్రస్తుతప్రశంస అవుతుంది.

**ఉదా :** చంద్రుని దప్ప వేరొకని యాచింపని చకోరపక్షే పక్షుల్లో శ్రేష్టమైనది.

21. **వ్యాజస్తుత్యలంకారము :** నిందచేత స్తుతిగాని, స్తుతి చేత నిందగాని తోచునట్లు చెప్పిననో వ్యాజస్తుత్యలంకారమౌతుంది.

**ఉదా :** గంగా ! పాతకులకు సైతము స్వర్గమునకు పంపే నీకు వివేకమెక్కడిది.

22. **వ్యాజనిందాలంకారము :** ఒక వస్తువును నిందించుట వలన వేరే నింద తోచిన యెడల వ్యాజనిందాలంకారమౌతుంది.

**ఉదా :** ఒక తలత్రుంచిన శివుడు నింద్యుడు కానీ జీవులకు దుఃఖముననుభవించునట్లు చేసిన బ్రహ్మ నింద్యుడుకాడు.

23. **ఆక్షేపాలంకారం :** 1. చెప్పబడినదాన్ని నిషేధించటం, 2. నిషేధాన్ని బోధించి వేరే నిషాధాన్ని చెప్పటం అని ఆక్షేపాలంకారం రెండు విధాలుగా ఉంటుంది.

**ఉదా 1 :** చంద్రుడా ఒకసారి దర్శనమిమ్ము. నీకంత శ్రమ ఎందుకులే నా ప్రియురాలి ముఖమున్నది.

**ఉదా 2 :** నేను దూతికను కాను. నీ ప్రియురాలి విరహ వేదనను చూడలేక వచ్చినదానను.

24. **విరోధాభాసాలంకారం :** పైకి రెండు పరస్పర విరుద్ధార్థములుగా కనబడిననూ అర్థాంతరమున ఆవిరోధము తొలగిపోయినచో విరోధ భాసాలంకారమవుతుంది.

25. **విశేషోక్త్యలంకారం :** ప్రసిద్ధమైన కారణ సమూహమున్నప్పటికీ కార్యము కలుగలేదని చెప్పినచో విశేషోక్తి అవుతుంది.

**ఉదా :** కామినీ హృదయంలో మన్మధ దీపము వెలుగుతున్ననూ స్నేహ క్షయము కాలేదు.

26. **అసంభవాలంకారం :** అట్లు జరుగునని ఎవ్వరికైనను ఊహింప శక్యము కాని కార్యము జరిగినట్లు వర్ణించినచో అసంభవాలంకారమౌతుంది.

**ఉదా :** ఈ గొల్లపిల్లవాడు గోవర్ధనగిరిని ఎత్తునని ఎవ్వరనుకొనును ?

27. **కారణమాలాలంకారం :** ఉత్తరోత్తరములకు వరుసగా పూర్వపూర్వములు కారణములైన, లేదా పూర్వపూర్వములకు ఉత్తరరోత్తరములు కారణమయినట్లు వర్ణించినచో కారణమాలాలంకారమవును.

**ఉదా :** నీతిచే ధనమును, ధనముచే దానము, దానముచే; కీర్తి కీర్తిచే స్వర్గము కలుగును.

28. **ఏకావళ్యలంకారము :** ఉత్తరోత్తర పదములకు పూర్వపూర్వపదములు విశేషణమగునట్లుగా కానీ, పూర్వపూర్వపదములకు ఉత్తరోత్తరపదములు విశేషణమగునట్లుగానీ వర్ణించినచో ఏ కావళ్యలంకారం అనబడును.

**ఉదా :** ఆరాజు కన్నులు ఆకర్ణాంత విస్తారములు, కర్ణాలు ఆబాహు వ్యాపకాలు, బాహువులు మోకాళ్ళవరకు వ్యాపించినవి.

29. **సారాలంకారం :** పూర్వపూర్వములకంటే ఉత్తరోత్తరములు గొప్పవైనట్లు వర్ణించబడినచో సారాలంకారమవుతుంది.

**ఉదా :** నూతికంటే బావి గొప్పది. బావి కంటే క్రతువుగొప్పది. క్రతువు కంటే సుతుడు గొప్పవాడు, సుతునికంటే సత్యము గొప్పది.

30. **యథాసంఖ్యాలంకారము :** క్రమసంఖ్యగల వానిని క్రమసంఖ్యగలవాటితో అన్వయము చేయుటను యథాసంఖ్యాలంకారమందురు.

**ఉదా :** రాజా ! శత్రువులను, మిత్రులను, ఆపదలను జయించుము, ఆనందపరుచుము, తొలిగింపజేయుము.

31. **కావ్యలింగాలంకారం :** సమర్ధించవలసిన అర్థాన్ని కారణముచెప్పి సమర్ధించినచో కావ్యలింగాలంకారమగును.

**ఉదా :** ఓయి మదనా ! నేను నిన్ను జయించగలను. నా చిత్తమందు పాలాక్షుడున్నాడు.

32. **అర్థాంతరన్యాసాలంకారం :** సామాన్యమును విశేషముతో, విశేషమును సామాన్యంతో గానీ సమర్ధించిన అర్థాంతరన్యాసాలంకార మనబడును.

**ఉదా 1 :** ఆంజనేయుడు వారధిని దాటాడు. మహాత్ములకు సాధ్యంకానిదేముంది.

**ఉదా 2 :** మహాత్ములను చేరిన అల్పులు కూడా గౌరవింపబడతారు. పూలతో కూడియుండుటచే దారము తలపై అలంకరింపబడుతుంది.

33. **రత్నావళ్యలంకారం :** వరుసను తప్పిపంక ప్రకృతార్థములను గూర్చినచో రత్నావళ్యలంకారమగును.

**ఉదా :** ఓరాజా ! నీవు చతురాస్యుడవు, పురుషోత్తముడవు, సర్వజ్ఞుడవు.

34. **వక్రోక్త్యలంకారము :** శ్లేష చేతగాని కాకుస్వరముతో గాని అర్థాంతరమును కల్పించి వంకర మాటలాడినట్లు వర్ణించినచో అది వక్రోక్త్యలంకారమనబడును.

**ఉదా :** కాకులు కూయుచున్నవి. ఇప్పుడు పగలగును సమా! అని అనగా కొఱనోములునోచిన నాకు పగలుగాక స్నేహమెట్లుగును. అని సమాధానం.

35. **స్వభావోక్త్యలంకారం :** జాతిగుణ క్రియలయందు స్వాభావిక ధర్మములను మనోరంజనంగా వర్ణించుట స్వభావోక్తి అగును.

**ఉదా :** ఆ లేడి చెవులు రిక్కించి బెదరి చూస్తూ చెంగుచెంగున పరుగెత్తుతున్నది.

## ప్రశ్నాపత్రం

**1. పద్య, గద్యాంశమైన కావ్యాలను అందమైన భావనలతో అలంకరించేది**
1) గణాలు 2) అలంకారాలు
3) యతులు 4) ప్రాసలు

**2. శబ్దాలంకారాలు మొత్తం**
1) 8 2) 4 3) 6 4) 10

**3. "ఊహ" ప్రధానంగా గల అలంకారం ?**
1) ఉత్ప్రేక్ష 2) అతిశయోక్తి
3) ఉపమ 4) అనన్వయ

**4. క్రింది వానిలో ఉపమాన వాచకం.**
1) వలె 2) భంగి 3) పోలె 4) పైవన్నీ

**5. 'ఇందు వదన కుంద రదన మంద గమన మధుర వచన –' ఈ గేయంలోని అలంకారం**
1) ఛేకానుప్రాస 2) వృత్త్యనుప్రాస
3) లాహినుప్రాస 4) ముక్తపదగ్రస్తం

**6. 'లక్ష భక్ష్యములు భక్షించిన పక్షి కుక్షికి ఒక భక్ష్యము లక్ష్యమా'లో అలంకారము.**
1) లాటానుప్రాసము 2) వృత్త్యనుప్రాసము
3) యమకము 4) ముక్తపద గ్రస్తము

**7. పద్యంలో గాని వాక్యంలో గాని రెండక్షరములు/ వ్యవధానముగా లేకుండా ప్రయోగించబడినచో అది**
1) లాటానుప్రాసము 2) వృత్త్యానుప్రాసము
3) ఛేకానుప్రాసము 4) యమకము

**8. 'కందర్ప దర్పదములగు సుందర దరహాసరుచులు'లో అలంకారము**
1) ఛేకానుప్రాసము 2) లాటానుప్రాసము
3) యమకము 4) ముక్తపదగ్రస్తము

**9. అర్థ భేదము లేక తాత్పర్య భేదము కల్గునట్లు ఒక పదము రెండు సార్లు ప్రయోగించబడినచో అది**
1) యమకము 2) లాటానుప్రాసము
3) ముక్తపదగ్రస్తము 4) అంత్యానుప్రాసము

**10. కమలాక్షునర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ ఏ అలంకారము ?**
1) ఛేకానుప్రాసము 2) అంత్యానుప్రాసము
3) లాటానుప్రాసము 4) యమకము

**11. ఒక పదము గాని కొన్ని అక్షరముల సముదాయం గాని వాక్యాంతమును మాటిమాటికి వచ్చి (లేక) ఒక పదము పాదాంతమున మాటిమాటికి వచ్చిన ఏ అలంకారము?**
1) ముక్తపదగ్రస్తము 2) యమకము
3) ఛేకానుప్రాసము 4) అంత్యానుప్రాసము

**12. 'ఉన్నాడు, లెస్స మోహను రాఘవు / డున్నాడు; కవుల గూడి యురుగతిరానై/ యున్నాడు; నిన్ను గొనిపో/నున్నాడిది; నిజమునమ్ము మూర్వీతనయా !' ఏ అలంకారము ?**
1) ముక్తపద గ్రస్తము 2) అంత్యానుప్రాసము
3) యమకము 4) ఏదీకాదు

**13. సైనిక నికాయము కాయము మరచి పోరాడుచున్నది, ఏ సమాసము ?**
1) యమకము 2) ముక్తపద గ్రస్తము
3) లాటానుప్రాసము 4) ఛేకానుప్రాసము

**14. అర్థ బేధము గల అక్షరముల సమూహము మరల ప్రయోగింపబడిన ఏ సమాసం ?**
1) యమకము 2) ముక్తపద గ్రస్తము
3) లాటానుప్రాసము 4) ఛేకానుప్రాసము

**15. పాదాంతమున గాని వాక్యాంతమున గాని విడిచిన పద భాగములను అవ్యవధానముగా మరల ప్రయోగించబడిన ఏ అలంకారము ?**
1) లాటానుప్రాసము 2) ముక్తపద గ్రస్తము
3) యమకము 4) ఛేకానుప్రాసము

**16. "వేయి నదుల వెలుగు, వెలుగు గల హంస, హంస నడకల చిలక, చిలక పలుకుల పాప, పాప నవ్వుల మూట"**
1) లాటానుప్రాసము 2) యమకము
3) వృత్త్యనుప్రాసము 4) ముక్తపద గ్రస్తము

**17. ఉపమానమనగా ?**
1) పోలిక చెప్పిన వస్తువు 2) వర్ణించిన వస్తువు
3) పోలిక చెప్పని వస్తువు 4) వర్ణించని వస్తువు

**18. ఉపమేయమనగా ?**
1) పోలిక చెప్పిన వస్తువు 2) పోలిక చెప్పని వస్తువు
3) వర్ణింపబడిన వస్తువు 4) వర్ణించని వస్తువు

**19. ఉపమానమునకు ఉపమేయమునకు సాదృశ్యము చెప్పిన ... అలంకారమంటారు ?**
1) రూపకాలంకారము 2) ఉపమాలంకారము
3) ఉత్ప్రేక్షాలంకారము 4) ఏదీకాదు

**20. 'ఓ కృష్ణా ! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగ యందు మునుగు చున్నది' ఏ అలంకారము ?**
1) రూపకం 2) ఉత్ప్రేక్ష
3) అవ్యయిభావ 4) ఉపమాలంకారం

### జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 1 | 4. 4 | 5. 2 | 6. 2 | 7. 3 | 8. 1 | 9. 2 | 10. 3 |
| 11. 4 | 12. 2 | 13. 4 | 14. 1 | 15. 2 | 16. 4 | 17. 1 | 19. 3 | 19. 2 | 20. 4 |

# అర్థ విపరిణామం

## అర్థ విపరిణామం :

విపరిణామం అంటే మార్పు. భాషలో వర్ణాలూ, ధ్వనులూ, వాక్య నిర్మాణమూ, వ్యాకరణ నిర్మాణమూ ఒకటేమిటి ప్రతిదీ మారినట్లుగానే అర్థాలు కూడా మారుతుంటాయి. ఇలా ఆయా పదాలకు సంబంధించిన అర్థాల్లో కాలక్రమంలో కలిగిన మార్పుల్నే **అర్థ పరిణామం** అని అంటారు. అర్థ బోధను వివరించేది "semantics". ప్రతీ పదానికి కూడా చరిత్ర వుంది. (Every Word has its own history.)

ఒక మాటకు ఒకే అర్థం వుంటుందని అనుకోవడం పొరపాటు. ఒక మాటకు ఒకే అర్థం ఉండనవసరంలేదు. అలాగే ఒకే అర్థం ఉండటం కూడా మంచిది కాదు. కొత్తకొత్త భావాలు, ఆలోచనలు, అవసరాలు వచ్చినప్పుడు వున్న పదాలనే కొత్త సందర్భాల్లో వాడటం వల్ల వాటికి కొత్త అర్థాలు ఏర్పడటం ప్రతీ భాషలోనూ సహజంగా జరుగుతుంటుంది.

**ఉదా:** ప్రాచీన కాలంలో **ఇల్లు** అంటే **పూరిల్లు** అనే అర్థం ఉంది. ఆధునిక కాలంలో **ఇల్లు** అంటే తాటాకు ఇల్లు కావచ్చు, పెంకుటిల్లు కావచ్చు, డాబా కావచ్చు, మేడ కావచ్చు, అపార్టుమెంటు కావచ్చు. ఇలా శబ్దార్థంలో కలిగే పరిణామాన్ని **అర్థ పరిణామం** అంటారు.

## అర్థ విపరిణామం-నిర్వచనం :

**I. ఆంగ్లం**

(i) "Innovations which change the Lexical meaning rather than the Grammatical function of a form, are classed as change of meaning or Semantic Change".- **Bloomfield**

**II. తెలుగు :**

(i) పదజాలానికి సంబంధించినట్టి అర్థంలో కలిగే మార్పును **అర్థ పరిణామం** అని అంటారు. **– ఆచార్య జి.ఎన్. రెడ్డి**

(ii) భాష కాలక్రమాన మారే స్వభావం కలది కాబట్టి ఒక భాషలో కాలక్రమాన వర్ణాలు, వ్యాకరణ నిర్మాణమూ మారినట్టుగానే పదాల అర్థాలు కూడా మారుతాయి. ఒక భాషలో పదాలలో కల అర్థాలలో వచ్చిన మార్పుని **అర్థ పరిణామం** అని అంటారు.

**– ఆచార్య పి.ఎస్. సుబ్రహ్మణ్యం**

అర్థ పరిణామం అనే విషయం మీద ప్రముఖ భాషా శాస్త్రజ్ఞులు ఆచార్య జి.ఎన్.రెడ్డి గారు చేసిన కృషి పలువురి ప్రశంసల్ని పొందింది. వీరు "A Study of Telugu Semantics" అనే అంశంపై పరిశోధన చేసి మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి 1964లో పి.హెచ్.డి. డిగ్రీ పొందారు. ఇది గ్రంథ రూపంలో 1966లో వచ్చింది. తెలుగు భాషలో అర్థ పరిణామం మీద వచ్చిన మొట్టమొదటి పరిశోధన గ్రంథం ఇది. ఇంకా అర్థ పరిణామంపై ఆర్.రాజగోపాలరావు, టి.ఉషారాణి, కె.సూర్య నారాయణ, కందాళ కనకమహాలక్ష్మి మొదలైనవారు పరిశోధనలు చేశారు.

## అర్థ పరిణామం - రకాలు :

ఒక పదానికి ప్రాచీన కాలంలో ఒక అర్థం వుండగా అనంతర కాలంలో ఆ అర్థంలో మార్పు రావచ్చు. అలా వచ్చే ఈ మార్పుల్ని కొన్ని రకాలుగా భాషా శాస్త్రజ్ఞులు వర్గీకరించారు. 1897లో ఫ్రెంచి భాషావేత్త **మైఖేల్ బ్రెయిల్** అనే అతడు "La Semantique" అనే గ్రంథాన్ని ప్రచురించాడు. అర్థ విజ్ఞానానికి సంబంధించిన మొట్టమొదటి గ్రంథం ఇది. ఇతడు భాషలో జరిగే అర్థ పరిణామాల్ని కొన్ని భాగాలుగా విభజించాడు. బ్రెయిల్ చెప్పిన అర్థ పరిణామ రీతుల్ని ఆధారంగా తీసుకొని తెలుగుభాషలో జరిగిన అర్థ పరిణామాల్ని భాషావేత్తలు స్థూలంగా ఇలా వర్గీకరించారు. అవి.....

I. అర్థ వ్యాకోచం
II. అర్థ సంకోచం
III. అర్థ గౌరవం
IV. అర్థ గ్రామ్యత
V. సభ్యోక్తి
VI. మృదూక్తి
VII. లక్ష్యార్థాలు
VIII. కేవల సంకేతార్థాలు
IX. వస్తు పరిణామం
X. ఆలంకారిక ప్రయోగం
XI. లోక నిరుక్తి

## I. అర్థ వ్యాకోచం:

అర్థం వ్యాకోచం అవడమే **అర్థ వ్యాకోచం.** అంటే మొదట పరిమితార్థాన్ని బోధించేటటువంటి ఒక పదం కాలక్రమంలో విస్తృతార్థాన్ని బోధించేటట్లయితే అది **అర్థ వ్యాకోచం.**

అఅర్థ వ్యాకోచాన్ని ఆంగ్లంలో "Semantic Extension" అనీ "Extension of Meaning" అనీ,"Expansion of meaning" అనీ, Widening of meaning" అనీ "Generalisation of meaning" అనీ అంటారు.

**ఉదా:**

| | | |
|---|---|---|
| 1. చెంబు | 6. నారదుడు | 11. అష్టకష్టాలు |
| 2. నూనె | 7. మహారాజు | 12. అష్టైశ్వర్యాలు |
| 3. కమ్మ | 8. రాక్షసుడు | 13. తైలం |
| 4. ధర్మరాజు | 9. అవధాని | 14. గ్లాసు మొ॥ |
| 5. భీముడు | 10. గంగ | |

## II. అర్థ సంకోచం :

అర్థం సంకోచం చెందటమే అర్థసంకోచం. అంటే విశాలమైన అర్థాన్ని బోధించే ఒక పదం సంకుచితార్థాన్ని లేక తక్కువ అర్థాన్ని బోధిస్తే అది **అర్థ సంకోచం.**

**అర్థ సంకోచాన్ని** ఆంగ్లంలో "Semantic Narrowing" అనీ, "Restriction of meaning"అనీ, "Reduction of meaning" అనీ, "Specialisation of meaning" అనీ అంటారు.

**ఉదా:**

| | | |
|---|---|---|
| 1. చీర | 7. ఆరాధ్యుడు | 13. శ్రాద్ధం |
| 2. కోక | 8. సంభావన | 14. సాంవత్సరీకం |
| 3. మధు పర్కాలు | 9. పెద్ద | 15. నెయ్యి |
| 4. వస్తాదు | 10. వ్యవసాయం | 16. సాహెబు |
| 5. ఉద్యోగం | 11. మృగం | 17. చాడీ |
| 6. పత్రం | 12. తద్దినం | 18. సందూక మొ॥ |

## III. అర్థ గౌరవం :

ప్రాచీన కాలంలో నిందార్థంలో వాడబడిన పదాలూ, సామాన్య అర్థంలో వాడబడిన పదాలు కొన్ని నేడు గౌరవార్థాన్ని సంతరించుకున్నాయి. ఇలా మారటాన్ని **'అర్థ సౌమ్యత'** లేక **'అర్థోత్కర్ష'** అంటారు.

ఈ **'అర్థ సౌమ్యత'** ఆంగ్లంలో "Evaluation of Meaning" అనీ, "Aneliorative Extension" అనీ అంటారు.

**ఉదా:**

| | |
|---|---|
| 1. సభికులు | 2. ముహూర్తం |
| 3. మర్యాద | 4. వైతాళికుడు |
| 5. అదృష్టం | 6. అంతస్తు మొ॥ |

## IV. అర్థ గ్రామ్యత :

జన వ్యవహారంలో వున్న మౌళిక అర్థానికి నష్టం కలిగి, బాధ కలిగి, పరిహాసార్థంలో కానీ, నిందార్థంలోకానీ, నిమ్నార్థంలో కానీ పదం వాడితే దాన్ని **'అర్థ గ్రామ్యత'** అని అంటారు.

పాతకాలంలోని అర్థం కన్నా తర్వాత కాలంలో అర్థం నీచమైంది, చెడు అయిందీ అయితే దాన్ని **'అర్థాపకర్ష'** అంటారు. **'అర్థాపకర్ష'**కి ఆంగ్లంలో "Degradation of meaning" అనీ, "Pajorative extension" అనీ అంటారు.

**ఉదా :**

| | | |
|---|---|---|
| 1. కర్మ | 7. దేవదాసి | 13. ముండ |
| 2. ఛాందసుడు | 8. కళావంతులు | 14. గ్రహచారం |
| 3. వ్యంగ్యం | 9. కైంకర్యం | 15. పూజ్యం |
| 4. కంపు | 10. అసహ్యం | 16. నిందుకొన్నవి |
| 5. సన్యాసి | 11. సాని | 17. శనిగ్రహం |
| 6. స్వాహా | 12. విధవ | 18. ఘటం మొ॥ |

## V. సభ్యోక్తి :

సభలో కానీ, కొందరి సమక్షంలోకానీ, సంఘంలో కానీ ప్రత్యక్షంగా వాచ్యం చేయడానికి వీలుకాని పదాల అర్థాన్ని, పరోక్షంగా కానీ, నూతన పదబంధ కల్పనవల్ల కానీ తెలియచేసే విధానాన్ని **'సభ్యోక్తి'** అని అంటారు.

సభ్యోక్తిని ఆంగ్లంలో "Euphemism" అని అంటారు.

**ఉదా:** **1. చనిపోవు :** కాలధర్మం, కీర్తిశేషుడు, బాల్చీ తన్నాడు, శివైక్యం పొందాడు, స్వర్గస్థుడయ్యాడు, దివంగతుడగు, దీర్ఘనిద్ర, నూకలు చెల్లాయి, పరమ పదించాడు మొ॥

**2. మూత్రవిసర్జన, మల విసర్జన :** ఒంటికి, రెంటికి, లఘుశంక, గురుశంక, దొడ్డికెళ్ళు, చెఱువుకెళ్ళు, కాల్వకు పోవు, చెంబట్టికెళ్ళు, బయటకుపోవు, బహిర్భూమికి పోవు.

**3. మలం :** అశుద్ధం

**4. మల విసర్జన ప్రదేశం :** పాయిఖానా, దొడ్డి, మరుగుదొడ్డి

**5. కులాల పేర్లు :**

| | | |
|---|---|---|
| మాల, మాదిగలు | – | హరిజనలు |
| చాకలి | – | రజకుడు |
| మంగలి | – | నాయీ బ్రాహ్మణ |
| కంసాలి | – | విశ్వబ్రాహ్మణ |

**6. కడుపుతో వుంది (గర్భవతి) :** ఆవిడ ఉత్తి మనిషి కాదు, నెల తప్పింది.

## VI. మృదూక్తి :

కఠినమైన భావాల్ని, దుఃఖ స్ఫోరకమైన అభిప్రాయాల్ని మృదువైన రీతిలో చెప్పటమే **'మృదూక్తి'.**

**ఉదా :**

| | | |
|---|---|---|
| దీపం కొండెక్కింది | – | దీపం ఆరిపోయింది |
| సూత్రం పెరిగిపోయింది | – | తెగిపోయింది |
| నల్లపూసలు పెరిగిపోయాయి | – | తెగిపోయాయి |

## VII. లక్ష్యార్థ సిద్ధి :

భాషలోని అనేక పదాలు లక్ష్యార్థాల్లో రూఢికెక్కడం సహజం. ఈ లక్ష్యార్థాలకు అనేక మూలాలు వుంటాయి. ఆధారం – ఆధేయం, కార్యం – కారణం, కార్యం – కర్త, ఉపమానం – ఉపమేయం, అంగం – అంగి, ఏకదేశం – అన్యదేశ్యం మొదలైన జంటల్లో ఒకటి ఇంకొకదానికి వాచకమై కాలక్రమేణా వ్యవహరించబడుతుంటాయి. ఆంగ్లంలో దీన్ని "Transfer of meaning" అని అంటారు.

**ఉదా: 1. ముష్టి 2. దాహం 3. సూది 4. మర్యాద** ***(DSC-2012)***

1. **ఆధార** (Supporter) **ఆధేయ** (Supported) **సంబంధం : ముష్టి** – పిడికిలి / భిక్షం పిడికిలి అనే అర్థమున్న **'ముష్టి'** పదానికి ఆధారాధేయ సంబంధం వల్ల **'భిక్షం'** అనే అర్థం వచ్చింది. ఇక్కడ **'భిక్షం'** పరిణామార్థకం.
2. **కార్యకారణ సంబంధం : దాహం –** దహించుట, తపించుట / దప్పిక, పానీయం దహించుట, తపించుట అనే అర్థముండే దాహం అనే పదానికి కార్యకారణ సంబంధం వల్ల దప్పిక, పానీయం అనే అర్థాలు ఏర్పడ్డాయి. ఇక్కడ దప్పిక, పానీయం పరిణామం వల్ల సంభవించిన అర్థాలు.
3. **లక్ష్యలక్షణ సంబంధం : సూది –** బట్టలు కుట్టే సూది / డాక్టర్లు మందును పేషెంట్ల శరీరంలోకి ఎక్కించడానికి ఉపయోగించే సూది వంటి పరికరం. ఇక్కడ లక్ష్యలక్షణ సంబంధం వల్ల అర్థ పరిణామం జరిగింది.

## VIII. వస్తు పరిణామం :

ఒక పదం అది సూచించే వస్తురూపం, నిర్మాణం మొదలైన వాటిలో కాలక్రమేణా వ్యవహారంలో ఎంతో భేదాన్ని సంతరించుకుంది. దీన్నే ఆంగ్లంలో "Subreption" అని అంటారు.

**ఉదా:** 1. లక్కపిడతలు 2. ఆయుధం 3. బండి

1. **లక్కపిడతలు :** పిల్లలు ఆడుకునే బొమ్మల్ని **'పూర్వం లక్కతో చేయడం వల్ల వాటికి లక్కపిడతలు'** అనే పదం రూఢి అయింది. ఇప్పుడు కర్రతో చేసిన వాటిని కూడా ఆ పేరుతోనే వ్యవహరిస్తున్నారు.
2. **ఆయుధం : 'ఆయుధం'** అనే పదం సూచించే పరికరంలో, పాతకాలానికీ, ఇప్పటికీ ఎంతో భేదం వచ్చింది. విల్లు, గద, కత్తి, తోమరం మొదలైనవి ప్రాచీన ఆయుధాలు. తుపాకి, రివాల్వర్, ఫిరంగి మొదలైనవి నేటి ఆయుధాలు.

## IX. ఆలంకారిక ప్రయోగం :

అలంకార ప్రియత్వంతో ఆలంకారికంగా చెప్పటం వల్ల, పోలికలు చేర్చటం వల్ల కూడా అర్థపరిణామం జరుగుతుంది. ఆంగ్లంలో దీనిని "Figurative Use" అని అంటారు.

**ఉదా:** ఆమె రంభ, వాడు మన్మథుడు, వాడు నారదుడు.

ఇలాంటి వాక్యాల్లో ఉపమానానికి ఉపమేయార్థం సంక్రమించింది. వీటిని ఆలంకారిక ప్రయోగానికి ఉదాహరణగా తీసుకోవచ్చు. తీపి మాటలు, చేదు నిజం, పచ్చి అబద్ధం వంటి వాక్యాల్లో తీపి, చేదు, పచ్చి అనే పదాలకి ఆలంకారికార్థం కలిగింది. **'ఎండ నిప్పులు చెరుగుతుంది'**, వాడు **'సిసింద్రీ'**, చలాకీ మనిషి, కడుపులో చిచ్చుపెట్టిపోయాడు, కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నది, గుండె చెరువు అవుతోంది లాంటివి కూడా ఆలంకారిక ప్రయోగాలే.

## X. లోక నిరుక్తి :

కొంతమంది తనకు బాగా పరిచయమైన పదాల్ని తనకు పరిచయం లేని పదాల స్థానంలో చేర్చి వ్యవహరిస్తారు. తర్వాత అపరిచితమైన పదమే సామాన్య జనవ్యవహారంలో బహుళ ప్రాచుర్యాన్ని పొందుతుంది. అంటే కొత్తగా ఆపదం కల్పించబడుతుందన్నమాట. ప్రజలు తనకు వున్న జ్ఞానంలో ఆ పదంలోని అక్షరాల్ని కొద్దిగా అటూ ఇటూ మారుస్తారు. ఇలాంటి మార్పుని **'లోకనిరుక్తి'** అని అంటారు. దీన్నే **'జననిరుక్తి'** అని కూడా అంటారు. **'లోకనిరుక్తి'**ని ఆంగ్లంలో Folk Etymology అని అంటారు.

**ఉదా** :
1. ఓవర్ ఆయిలింగ్ 2. నారద సింహాచలం
3. మధురవాడ 4. బోరన్ మితాయి
5. మొక్కజొన్న 6. చక్రకేళి
7. ఆకాశ రామన్న 8. ఆరంజోతి
9. శ్రీమంతం 10. అనిరుద్రుడు
11. ఋషికేశవా 12. కాలుచిచ్చు

## ప్రశ్నాపత్రం - 1

**1. 'సేవ', 'పూజ' అనే అర్థం గల కైంకర్యం అనే పదానికి 'అపహరించు, దొంగిలించు' అనే అర్థాలు వ్యవహారంలోనికి రావడాన్ని ఇలా అంటారు.** *(TET-2012)*
1) అర్థ వ్యాకోచం 2) అర్థ సంకోచం
3) అర్థాపకర్ష 4) లక్ష్యార్థ సిద్ధి

**2. దివంగతులగు, శివైక్యం చెందు అన్న మాటల్లో జరిగిన అర్థ విపరిణామం** *(TET-2012)*
1) లక్ష్యార్థసిద్ధి 2) సభ్యోక్తి
3) అర్థ సంకోచం 4) లోక నిరుక్తి

**3. సూది అన్నమాటకు ఇంజక్షన్ అనే అర్థం ఏర్పడింది. ఇక్కడ జరిగిన అర్థ పరిణామం** *(TET - 2012)*
1) లక్ష్యార్థసిద్ధి 2) అర్థసంకోచం
3) అర్థవ్యాకోచం 4) అర్థాపకర్ష

**4. రాజకీయ, సాంస్కృతిక కారణాల వల్ల ఒక భాష ఇతర భాషలపై ప్రభావం చూపుతుంది అనదానికి ఉదాహరణ** *(TET-2012)*
1) తెలంగాణాలో ఆంగ్ల ప్రభావం
2) ప్రాచీన తెలుగు సాహిత్యంపై తెలుగు ప్రభావం
3) ఆధునిక, ఆంగ్ల సాహిత్యంపై తెలుగు ప్రభావం
4) సర్కారు జిల్లాల్లో ఉర్దూ ప్రభావం

**5. చీర అంటే వస్త్రమని అర్థం. ప్రస్తుతం స్త్రీలు ధరించే వస్త్ర విశేషమని అర్థం. ఇటువంటి అర్థపరిణామాన్ని అర్థసంకోచం అంటారు. క్రిందివాటిలో అర్థసంకోచం జరిగిన పదాలు**
1) చందమామ, వస్తాదు, కోక *(TET-2012)*
2) చాంధసుడు, కైంకర్యం, పత్రం
3) సీసా, నూనె, ముష్టి
4) ఆరాధ్యుడు, సీసా, పత్రం

**6. ఆలు అనే మాట ఒకప్పుడు ఈ అర్థంలో వాడేవారు.** *(TET-2011)*
1) శిశువు 2) స్త్రీ 3) రాణి 4) తల్లి

**7. న్యూన ప్రామాణికమైనది**
1) వర్ణభాష 2) మాండలిక భాష
3) కులప్రాతిపదిక భాష 4) ప్రాంతీయ భాష

**8. నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఉండే మాండలికం**
1) దక్షిణ మాండలికం 2) ఉత్తర కోస్తా మాండలికం
3) ఉత్తర మాండలికం 4) దక్షిణ కోస్తా మాండలికం

**9. మూలద్రావిడ భాషకు వీటిని మాండలికాలుగా తలంచారు**
1) అరవ భాషలు 2) సంస్కృత భాషలు
3) వర్ణ భాషలు 4) ద్రావిడ భాషలు

**10. 'ఆనపకాయ, ఉండ, ఇవి ఏ మాండలిక పదాలు?**

1) ఉత్తర మాండలికం  2) దక్షిణ మాండలికం
3) మధ్య మాండలికం  4) పూర్వ మాండలికం

**11. రాయలసీమ జిల్లాలోని తెలుగు ఏ మాండలికానికి చెందింది?**

1) ఉత్తర మాండలికం  2) దక్షిణ మాండలికం
3) మధ్య మాండలికం  4) పూర్వ మాండలికం

**12. 'పుంటికూర' (గోంగూర) ఇది ఏ మాండలిక భాషా పదం?**

1) దక్షిణ మాండలికం  2) మధ్య మాండలికం
3) ఉత్తర మాండలికం  4) పూర్వ మాండలికం

**13. 'తద్దినము' ఇది వీనికి ఉదాహరణ**

1) అర్థ సంకోచం  2) అర్థ సంబోధనం
3) అర్థ వ్యాకోచం  4) వర్ణ విభేదనం

**14. పూర్వం గౌరవార్థంలో ఉండి ప్రస్తుతం నిందార్థకంలో ఉండడం**

1) అర్థసంవృత్తి  2) అర్థ గ్రామ్యత
3) అర్థ వ్యావృతి  4) అర్థ స్పష్టత

**15. అర్థ వ్యాకోచానికి ఉదాహరణ**

1) చెంబు  2) పళ్ళెం
3) కంచం  4) పరుపు

**16. 'నవ్వుటాల' ఇది దీనికి ఉదాహరణ**

1) వర్ణవ్యాకృతి  2) వర్ణ వ్యత్యయం
3) వర్ణ కౌశలం  4) వర్ణ సమాహారం

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 3 | 5. 4 | 6. 2 | 7. 1 | 8. 1 | 9. 4 | 10. 4 |
| 11. 2 | 12. 3 | 13. 1 | 14. 2 | 15. 1 | 16. 2 | | | | |

## ప్రశ్నాపత్రం - 2

**1. ఏ వాక్యములో క్త్వార్థక, చేదర్థక, శత్రర్థక క్రియలు ఒదిగి పోతాయి ?**

1. సంయుక్త వాక్యం  2. సంశ్లిష్ట వాక్యం
3. సంబుధ్యర్థక వాక్యం  4. క్రియారహిత వాక్యం

**2. వాక్యపరిచ్ఛేదాన్ని సవివరంగా చెప్పింది ?**

1. చిన్నయసూరి  2. కాకునూరి అప్పకవి
3. అనంతామాత్యుడు
4. బహుజనపల్లి సీతారామాచార్యులు

**3. సంక్షిప్తత – నిగూఢత – కథాత్మకత – ప్రతీకాత్మకత వంటి లక్షణాలు గలది ?**

1. పొడుపు కథ  2. జాతీయం
3. సామెత  4. పదం

**4. తే, ఇతే ప్రత్యయాలు ?**

1. చేదర్థకాలు  2. ఆనంతర్యార్థకాలు
3. అప్యర్థకాలు  4. తుమున్నర్థకాలు

**5. 'చెవికొరకడం' అనే జాతీయానికి అర్థం ?**

1. చెవిని కొరకడం  2. దుర్బోధ చేయడం
3. మంచి చెప్పడం  4. ఎక్కువగా చెప్పడం

**6. స్వర విభక్తి / విప్రకర్షకు ఉదాహరణలు ?**

1. రాతిరి, లగనము  2. క్రోసు, ప్రతిన
3. అచ్చర, ఆకసము  4. ఈసు, ఊసర

**7. సంస్కృతం నుండి తత్సమాలుగా తెలుగులోకి వచ్చిన మాటల్లో ఎటువంటి మార్పూ లేకుండా వచ్చినవి ?**

1. మకారాంత శబ్దాలు
2. సకారాంత శబ్దాలు
3. ఆకారాంత శబ్దాలు
4. దీర్ఘాచ్చుతో కూడిన ఏకాక్షర పదాలు

**8. క్రియారహిత వాక్యాలలో**

1. వాక్యం వర్తమాన కాలంలో ఉంటుంది.
2. వాక్యం భూత కాలంలో ఉంటుంది.
3. వాక్యం భవిష్యత్ కాలంలో ఉంటుంది.
4. కాల బోధకత ఉండదు

**9. క్త్వార్థక ప్రత్యయాలు లేని మధ్య ద్రావిడ భాష.**

1. తెలుగు  2. కన్నడ
3. తమిళం  4. కొలామి

**10. వీటిలో అర్థవ్యాకోచం జరిగిన**

1. వస్తాదు  2. చీర
3. మహూర్తం  4. అవధాని

**11. 'కోట' అనే పదం దేనికి చెందినది**

1. తత్సమం  2. తద్భవం
3. దేశ్యం  4. అన్యదేశం

**12. 'ఇనన్' ప్రత్యయం దేనిలో చేరుతుంది ?**

1. శత్రర్థకం 2. ఆనంతర్యార్థకం
3. క్త్వార్థం 4. చేదర్థకం

**13. సమాన ప్రతిపత్తి కలిగిన వాక్యాన్ని ఏమంటారు ?**

1. సంయుక్త వాక్యం 2. సంశ్లిష్ట వాక్యం
3. సమాన వాక్యం 4. సంపూర్ణ వాక్యం

**14. విభక్తి పరమగునపుడు 'గోయి' ప్రభృతుల తుది అక్షరము ?**

1. 'ఇ' వర్ణమగును 2. 'టి' వర్ణమగును
3. 'ంటి' వర్ణమగును 4. 'తి' వర్ణమగును

**15. "గాంధీజీ సత్యశోధన పుస్తకం రచించారు" దీన్ని కర్మణీ వాక్యంలో వ్రాస్తే**

1. గాంధీజీ రచించారు సత్యశోధన పుస్తకం
2. గాంధీజీ మాత్రమే సత్యశోధన పుస్తకం రచించారు.
3. సత్యశోధన గాంధీజీ రచనం
4. సత్యశోధన పుస్తకం గాంధీజీ చేత రచించబడింది

**16. "వీరు పొమ్మనువారు కాదు, వీరు పొగబెట్టువారు" ఈ వాక్యాల సంయుక్త వాక్యం ఎలా ఉంటుంది ?**

1. వీరు పొమ్మనువారు కాదు కాగ పొగబెట్టువారు
2. వీరు పొమ్మనరు పొగబెట్టరు
3. వీరు పొమ్మంటునే పొగబెట్టువారు
4. వీరు పొమ్మనువారు కాదు పొగబెట్టువారు

**17. క్రింది వాని భూతకాలిక అసమాపక క్రియకు చెందినది ఏది?**

1. భావించు 2. భావించును
3. భావించి 4. భావించగలదు

**18. ధాతువుకు కొను ప్రత్యయం చేరడం వలన ఏర్పడే వాక్యాలు?**

1. చేదర్థకం 2. ఆత్మర్థకం
3. ప్రేరణార్థక 4. నిశ్చయార్థక

**19. 'సూర్యుడు ఉదయించును' అనునది ?**

1. తద్ధర్మము 2. తచ్ఛీలము
3. సంభావనము 4. సాపత్యము

**20. 'దీన్ని నరికి వేయమని తేలికగా అనగలుగుతున్నారు' అనునది?**

1. పరోక్షానుకృతి 2. ప్రత్యక్షానుకృతి
3. ప్రత్యక్ష పరోక్ష కథనము 4. పరోక్ష ప్రత్యక్ష కథనము

**21. 'ముష్టి, దాహం, సూది' ఏ అర్థ పరిణామానికి చెందినవి?**

1. అర్థ గౌరవం 2. అర్థ గ్రామ్యత
3. వస్తు పరిణామం 4. లక్ష్యార్థ సిద్ధి

**22. భాషా వ్యవహర్తల్లో తక్కువ స్థాయిలో ఉన్నవారి మాండలిక భాషను ఏమంటారు ?**

1. ప్రామాణిక మాండలికం
2. నూన్య ప్రామాణిక మాండలికం
3. స్థల మాండలికం
4. సామాజిక మాండలికం

**23. ఉన్యాద్ధి అన్న క్రియా రూపం ఏ జిల్లాలో కనిపిస్తుంది ?**

1. ఉభయ గోదావరి 2. గుంటూరు
3. నెల్లూరు 4. శ్రీకాకుళం

**24. 'కలుపు, కంచె, చిలప, చూరు' అనునవి ఏ మాండలిక భాషలో ఉపయోగించే పదాలు ?**

1. పూర్వ మాండలికం 2. ఉత్తర మాండలికం
3. మధ్య మాండలికం 4. దక్షిణ మాండలికం

## జవాబులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 1 | 4. 1 | 5. 2 | 6. 1 | 7. 4 | 8. 4 | 9. 4 | 10. 4 |
| 11. 3 | 12. 4 | 13. 1 | 14. 4 | 15. 4 | 16. 4 | 17. 3 | 18. 2 | 19. 1 | 20. 4 |
| 21. 2 | 22. 3 | 23. 4 | 24. 2 | | | | | | |

❑❑❑

# 1 భాష, మాతృభాష, మాతృభాష బోధన లక్షణాలు - లక్ష్యాలు

## భాష పుట్టు పూర్వోత్తరాలు :

- కోతి జాతి నుంచి క్రమ పరిణామం వల్ల మానవులు ఉద్భవించారని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.
- భాష్ అనే సంస్కృత ధాతువు నుంచి భాష అనే పదం పుట్టింది.
- 'భాష్యతేతి భాషా' అన్నారు. అంటే భాషించబడేది భాష అని అర్థం.
- భావ వ్యక్తీకరణ, భావగ్రహణల సాధనమే భాష.
- అర్థవంతమైన కంఠ ధ్వనుల సమాహారమే భాష.
- భాష, పదాల, వాక్యాల సముదాయం.
- వ్యాకరణకారుల దృష్టిలో ప్రకృతి, ప్రత్యయ, పదనిరూపణమే భాష.
- ప్రజలు మాట్లాడుకొనే తీరే భాష.
- పరిమిత సాధనాన్ని (వర్ణాలను) అపరిమితంగా వాడుక చేసేది భాష.
- భాష భౌతిక, రసాయనిక, శారీరక, సాంస్కృతిక, భాషా శాస్త్రాలకు సంబంధించిన అంశం. ఇక్కడ భౌతిక అంటే శబ్ద తరంగాలు, రసాయనిక అంటే శారీరక రసాయనాలు, శారీరక అంటే శరీరవాగేంద్రియాలు, కండరాలు. సాంస్కృతిక అంటే సమాజం ద్వారా సంస్కరింపబడినవి. భాషా శాస్త్రం అంటే మానవ సమాజ పరిణామాల క్రమంలో భాషల్లో వచ్చిన మార్పుల అధ్యయనం. ఈ అన్నింటి పరస్పర సహకారం, ప్రభావాల వల్ల జనుల వాడుకతో ఉన్నదే భాష అని అర్థం.

## భాషావేత్తల నిర్వచనాలు :

- మానవులు తమ అభిప్రాయాలను ఎదుటివారికి తెలుపుతూ పరస్పరం సహకరించుకోడానికి తోడ్పడే మౌఖిక ధ్వనుల స్వతంత్ర వ్యవస్థ భాష. **- సైమన్ పాటర్**
- పలుభాషణ అలవాట్లతో కూడిన సంక్లిష్ట వ్యవస్థ భాష **- హకెట్.**
- భాష ఒకే అంశం లేక లక్షణం గల వస్తువు గాదు. సమాజంలో మానవ సంబంధాలు ఎంత క్లిష్టమైనవో అంతే క్లిష్టమైన మానవ దృగ్విషయమే భాష అని భావించవచ్చు. **- ఎస్.కె.వర్మ, ఎన్.కృష్ణస్వామి.**
- మనసులోని భావపరంపరను ఏ పదాలు ఏ వాక్యాలు ఎదుటివారికి అందిస్తాయో ఆ పదాలు, వాక్యాలే భాష. **- రామచంద్రవర్మ**
- బుద్ధిజీవుల అనుభవాల అభివ్యక్తే భాష. **- ఇజ్లర్**
- భాష క్రమ, నియమబద్ధ సాంకేతిక వ్యవస్థ.
- భాష సంఘ విధిత భావ సంకేతం.
- సామాజికులు పరస్పర భావ వినిమయానికి వ్యవహరించే స్వచ్ఛంద వాచిక సంకేతాల వ్యవస్థే భాష.

## భాష ఎలా ఆవిర్భవించిందో తెలియజేసే వాదాలు :

- **దైవదత్త వాదం :** మానవుడికి ప్రకృతి ద్వారా అన్నింటినీ దైవమే సమకూర్చాడని జనం నమ్మకం. అలాగే భాషలను కూడా దేవుడే మానవులకు అందించాడని, అది దేవుని వరంగా జనాలకు లభించిందని నమ్మేవాళ్ళున్నారు.
  - భారతీయులు సంస్కృత భాషను దేవభాషగా పరిగణిస్తారు. అలాగే క్రైస్తవులు హిబ్రూ భాషను, మహమ్మదీయులు అరబ్బీ భాషను దేవభాషలుగా చెప్తారు.

☞ **ధాతు వాదం :**

- భాషల్లో ధాతువులుంటాయి.
- ఇలాంటి క్రియా (ధాతు) పదాలనుంచి భాష పుట్టిందని వీళ్ళ వాదన.
- భారతీయ భాషావేత్త యాస్కాచార్యుడు దీన్ని సమర్థించాడు.
- ఆధునిక భాషావేత్తలు సైతం ఈ వాదాన్ని అంగీకరిస్తున్నారు.
- పరిమిత సంఖ్యలో ఉండే ధాతువుల నుంచి విస్తృతంగా ఉండే భాష అంతా పుట్టిందని నమ్మలేం.

☞ **భౌవౌవాదం :**

- దీన్నే ధ్వన్యనుకరణవాదం అని అంటారు.
- ఆదిమ మానవుడు పశుపక్ష్యాదుల అరుపులను అనుసరించి వాటికి ఆ పేర్లు పెట్టారని వీళ్ళ వాదన.
- **ఉదాహరణ :** మేమే అనేది మేక. కావ్‌కావ్ అనేది కాకి.
- ఇటువంటి ధ్వన్యనుకరణ శబ్దాలు చాలా పరిమితంగా ఉంటాయి. కనుక ఈ వాదం వాదనకు నిలవదు.

☞ **డింగ్‌డాంగ్ వాదం :**

- ఈ వాదాన్ని మాక్స్‌ముల్లర్ అనే శాస్త్రవేత్త ప్రతిపాదించాడు.
- ధ్వనికి భావానికి అనురూప సంబంధం ఉంటుందని వీళ్ళ భావన.
- **ఉదాహరణ :** గుసగుస, కటకట, జిగ్‌జాగ్ మొదలైనవి.
- దీన్నే ప్రకంపన వాదమని కూడా అంటారు.
- కానీ ప్రకంపనలే భాషకు మూలమనడం అశాస్త్రీయమని కొందరి అభిప్రాయం.

☞ **పూపూవాదం :**

- ఈ వాదాన్ని టట్‌టట్ వాదం, సాంకేతిక వాదం అనికూడా అంటారు.
- మానవులు తమ భావాలను వెల్లడించడానికి వివిధ అవయవాలను ఒక క్రమంలో కదుపుతూ కొన్ని ధ్వనులను చేస్తారు. అటువంటి ధ్వని సంకేతాలనుంచి భాషలు పుట్టాయని ఈ సిద్ధాంతం.
- కానీ ధ్వని సంకేతాలకు అవయవాల కదలికలే కారణం అనడం సరైనది కాదు. కనుక ఈ సిద్ధాంతాన్ని కూడా నమ్మలేం.

☞ **యోహిహోవాదం :**

- బరువైన పనులు చేసేటప్పుడు ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు బరువుగా సాగుతాయి. ఆ ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను బట్టి కండరాలు బిగిసి సాదతంత్రుల ప్రకంపనలు తీవ్రమై ఒక విధమైన ధ్వని పుడుతుంది. ఆ ధ్వని నుంచి భాష పుట్టింది.
- శ్రామికులు తమ శ్రమను మరవడానికి బరువైన పనులు చేసేటపుడు ఇలాంటి శబ్దాలు చేయడం సహజమే.
- **ఉదాహరణ :** పడవ నడిపేటప్పుడు, గుడ్డలు ఉతికేటప్పుడు, బరువులు ఎత్తేటప్పుడు.
- పడవలు నడిపేవాళ్ళు చేసే యోహిహో ధ్వనినిబట్టి ఈ వాదానికి యోహిహో వాదం అన్న పేరుపెట్టారు.
- శ్రామికులు తమ శ్రమను మరవడానికి చేసే ఇటువంటి ధ్వనులు అర్థవంతమైనవి కావు. కేవలం బరువైన పనులు చేసేటప్పుడే భాష పుడుతుందనడం సమంజసం కాదు.

☞ **వివక్షాప్రేరణ వాదం :**

- ఆనందం, దుఃఖం, ఆశ్చర్యం వంటి భావోద్వేగాల వ్యక్తీకరణం కోసం చేసే ప్రయత్నం నుంచి శబ్దాలు పుట్టాయి.
- ఉద్వేగాల ప్రకటనాభిలాషే భాషకు మూలం అని ఈ వాదం చెప్తోంది.

☞ **స్వతఃస్సిద్ధ వాదం :**

- భాష స్వతఃస్సిద్ధంగానే సిద్ధిస్తుంది.
- చామ్‌స్కీ అనే హేతువాది దీన్ని ప్రతిపాదించాడు. ఆధునిక భాషాశాస్త్రవేత్తలు దీన్ని అంగీకరిస్తున్నారు.

☞ **క్రమపరిణామ వికాసవాదం :**

- జంతుజాలం నుంచి మానవుడు క్రమపరిణామం చెందాడని విజ్ఞానశాస్త్రం నిరూపించింది.
- జంతువులు తమ భావాలను ఒకే రకమైన శబ్దాల/ధ్వనులతోనే వెల్లడిస్తాయి. కానీ మనిషి మాత్రం వివేచన, వివక్ష కలిగి భావ ప్రకటనకు తగిన ధ్వనులు / శబ్దాలు చేస్తాడు.

- ✪ అల్పసంఖ్యాకమైన జంతువుల శబ్దాల నుంచి మాత్రమేకాక అసంఖ్యాకమైన శబ్దాలను మనిషి రూపొందించాడు. కనుక భాష సహజ వికాస పరిణామ క్రమంలో ఉద్భవించి, వికసిస్తుందని చెప్పవచ్చు.

☞ **సంపాదన వాదం :**

- ✪ తత్వశాస్త్రంలోని 'అనుభవవాదం' ఆధారంగా ఈ సంపాదన వాదాన్ని ప్రతిపాదించారు.
- ✪ ఈ వాదాన్ని అనుభవవాదం అనికూడా అంటారు.
- ✪ పుట్టుకతో భాష రాదు.
- ✪ భాష అనుకరణ ద్వారా లభిస్తుంది.
- ✪ మనస్తత్వ శాస్త్రంలోని ప్రవృత్తివాదం దీన్ని బలపరుస్తుంది.
- ✪ బి.ఎఫ్.స్కిన్నర్ తన ప్రయోగాల ద్వారా దీన్ని నిరూపించాడు.

## భాష స్వరూప స్వభావాలు :

☞ భాష వాగ్రూప, లిఖిత రూపాల్లో ఉంటుంది. వాగ్రూపం అంటే మాటల/సంభాషణల రూపంలో మౌఖికంగా ఉండటం. ఇదే భాషకు తొలి రూపం.

☞ మన ఎదుటలేని వాళ్లకు మన భావాలు, ఆలోచనలు తెలపడానికి లిఖితరూప భాష పనికివస్తుంది. వాగ్రూప ధ్వని సంకేతాలకు అక్షర రూపం కల్పించి, లిఖించడం ద్వారా దీన్ని సాధించవచ్చు. లిఖితరూపం స్థిరంగా ఉంటుంది.

**భాష లక్షణాలు :** భాష ఏడు లక్షణాలు కల్గి ఉంది.

1. **ద్వివిధ నిర్మాణం :**
   - ✪ పదాల, వాక్యాల ద్వివిధ నిర్మాణం వల్ల భాష నిర్మాణ వైవిధ్యం కలది అని చెప్పవచ్చు.
2. **సృజనాత్మకత :**
   - ✪ ఒక వాక్యం సామ్యంతో పలు వాక్యాలు నిర్మిస్తాం.
   - ✪ శిశువులు ఇలానే భాషను నేర్చుకుంటారు.
   - ✪ ఒక వాక్యం విని దాని నిర్మాణం గ్రహించి అలాంటి కొత్త వాక్యాలు సొంతంగా నిర్మించడం జరుగుతుంది.
   - ✪ ఇలా సొంతంగా, నూతనంగా చేసే వాక్యం నిర్మాణమే సృజనాత్మకత.
3. **శబ్దార్థాల సాంకేతిక సంబంధం :**
   - ✪ ఒక పదానికి ఒక అర్థం ఏర్పరచుకుంటాం.
   - ✪ వాస్తవానికి పదానికి, అర్థానికి సాంకేతికంగా లేదా మనం ఏర్పరచిన సంబంధం మాత్రమే ఉంటుంది. అది యాదృశ్చికం.
   - ✪ పదాల వేర్వేరు ప్రయోగాలను బట్టి వాటి అర్థాలు మారుతుంటాయి. ఇలా మారడం శబ్దార్థసంబంధం సాంకేతికత వల్లనే జరుగుతుంది.
4. **వక్తృశ్రోతృ విపరిణామం :**
   - ✪ ప్రతీ వ్యక్తీ మాట్లాడగలడు, వినగలడు. సంభాషించేటప్పుడు ఇలాంటిదాన్ని మనం గుర్తించగలం.
5. **ప్రత్యేకత :**
   - ✪ వార్తా ప్రసారంలో ప్రేరణ, ప్రతిక్రియ రెండూ ఉంటాయి. ఈ రెంటికీ సహజ సంబంధం లేకపోవడమే ప్రత్యేకత.
   - ✪ **ఉదా:** వడ్డించాం భోజనానికి రండి అన్నప్పుడు – ఆ భాష తెలిసిన వాళ్ళు వస్తారు. ఇతర భాషా వ్యవహర్తలు రారు.
6. **ప్రేరణ దూరత :**
   - ✪ జంతువులు తమకు ప్రేరణ కలిగినప్పుడే శబ్దాలు చేస్తాయి.
   - ✪ కానీ మానవుడు భూత, భవిష్యత్తుల గురించి, వర్తమానం గురించి కూడా మాట్లాడతాడు. జరిగిన, జరగని, జరగబోయే వాటిని గురించి, లేని వాటిని గురించి కూడా ఊహించి మాట్లాడగలడు.

## 7. సాంస్కృతిక ప్రసరణం :

✪ భాష ఒకరి నుంచి వేరొకరికి ప్రసరిస్తుంది. భాష ఒక తరం నుంచి తరువాతి తరాలకు ప్రసరిస్తుంది. సంస్కృతి వలెనే భాష కూడా తరతరాలకూ ప్రసరిస్తుంది. శిశువులు పెద్దలను అనుకరించి భాషలు నేర్చుకొంటారు.

పై లక్షణాలను పరిశీలిస్తే భాష సాంకేతికమని, యాదృచ్ఛికమని, సామాజికమని, అర్థవంతం అని, అనుకరణ సాధ్యమని, నిర్మాణాత్మకమని, పరిణామశీలి అని మనం గ్రహిస్తాం.

## లిపి - తెలుగు లిపి పరిణామం :

- లిపి ఫారసీ పదం 'డిపి' నుంచి పుట్టిందని కొందరి నమ్మకం.
- 'క్రీట్' తెగవాళ్ల 'అలెఫ్' పదంలోని 'లెఫ్' క్రమంగా 'లిపి' అనే పదంగా మారినట్లు కొందరి వాదన. ఇవన్నీ ఊహలే.
- ప్రాచీన కాలంలో భావ ప్రకటనకు ధ్వని (వాగ్రూప) చిహ్నాలను, ఎదుటలేని వాళ్లకు తెలపడానికి చిత్రాల సంకేతాలు వాడేవాళ్ళు అది చిత్రలిపి.
- ఈ చిత్రలిపి క్రమంగా అక్షరాల రూపాలను సంతరించుకుంది.
- ఈ చిత్రాలకు తర్వాత రంగులు (వర్ణాలు) పులిమేవారు.
- వర్ణాలు 'లేపనం' చేసే వారన్నమాట.
- ఈ 'లేపనం' అనే పదం క్రమంగా 'లిపి'గా మారిందని భారతీయ భాషావేత్తల నమ్మకం.
- వర్ణాలతో ఏర్పడిందే వర్ణం (అక్షరం) అని మనవాళ్ళ విశ్వాసం.
- ఋగ్వేదంలోనే అక్షరం ప్రసక్తి ఉంది.
- అమరావతిలో లభించిన అశోకుని శిలాశాసనం ఆధారంగా అప్పటికే లిపి ఆంధ్రదేశంలో ఉన్నట్లు, ఇది బ్రాహ్మీ లిపికి సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తుంది.
- బ్రాహ్మీ లిపినే మౌర్య లిపి, అశోక లిపి అనికూడా అంటారు.
- తెలుగు లిపి దక్షిణ బ్రాహ్మీ నుంచి ఉద్భవించిందని అంటున్నారు.
- తెలుగునాడును పాలించిన శాతవాహనులు ప్రాకృతభాషలో శాసనాలు వేయించారు. ఆ శాసనాల్లో తెలుగు పదాలు కనిపిస్తాయి. ఇవి బ్రాహ్మీ లిపిలోనే ఉన్నాయి.
- శాలంకాయనులు బ్రాహ్మీ లిపిలో మార్పులు తెచ్చారు. ఇప్పుడు మనం వాడుతున్న తలకట్టు వీళ్ళ కాలంలో అడ్డగీతగా ఉండేది.
- విష్ణుకుండినులు చేసిన మార్పులవల్ల బ్రాహ్మీ లిపి రూపం చాలా మారింది. విష్ణుకుండినుల కాలంలో అక్షరాలపై అడ్డగీతలు అధికంగా కనిపిస్తాయి. వీళ్ల కాలంలోనే ద్రావిడ భాషకు సంబంధించిన 'ఱ' అనే అక్షరం శాసనాల్లో కనిపిస్తుంది. ఈ అక్షరం తర్వాత 'డ, ర, ల, ఱ' మొదలయిన రూపాలు పొందింది.
- క్రీ.శ. 7వ శతాబ్దిలో ఆంధ్రదేశాన్ని చాళుక్యులు పాలించారు.
- చాళుక్యులు తెలుగుభాషలో శాసనాలు వేయించారు. వీళ్ళ కాలంనాటి లిపి తెలుగు – కన్నడ భాషల కలగలుపులా ఉంటుంది.
- పశ్చిమాంధ్ర ప్రాంతాన్ని పాలించిన చోళులుసైతం తెలుగులిపిలో శాసనాలు వెలువరించారు.
- ఈ రాజవంశానికి చెందిన 'ఎరికల్ ముత్తరాజు' అనే పాలకుడు వేయించిన శాసనం ఎర్రగుడిపాడులో లభించింది. ఇదే మనకు లభించిన తొలి తెలుగు శాసనం.
- నన్నయ వేంగీచాళుక్య లిపిలో భారతం రాశాడు. నన్నయ తరువాత తెలుగు, కన్నడ లిపులు వేర్వేరుగా ఏర్పడ్డాయి. తెలుగులిపి గుండ్రంగా మారింది. కాకతీయుల నాటికి తెలుగు లిపికి తనదైన రూపం ఏర్పడింది.
- శ్రీనాథుడి కాలం నాటి లిపి, నేటి తెలుగులిపికి సన్నిహితంగా ఉంది.
- రెడ్డిరాజుల కాలానికి మార్పులు పూర్తయినవి.
- విజయనగరరాజులు తెలుగు లిపిలో శాసనాలు వేయించారు. వీళ్లు తెలుగులిపికి ప్రాధాన్యం ఇచ్చారు. వీళ్ల కాలంనాటి లిపి ఇప్పటి మన లిపితో సరిపోతుంది.
- చ, జ అక్షరాల్లో దంత్యోచ్చారణకోసం ఉంచిన '_' గుర్తు బ్రౌను చేర్పించినట్లు గుర్తించారు. ప్రాచీన కాలంలో ఉన్న అరసున్న 16వ శతాబ్దానికి ముందు లేదు.
- ఆ తరువాత పండితులు తేల్చి పలకబడే అనుస్వరానికి బదులు అర్థానుస్వారం (c) చేర్చి ఉండవచ్చు.

## లిపి సంస్కరణలు - ఆవశ్యకత :

- భాష పరిణామశీలి.
- ఌ, ౡ అనే అచ్చులు ఈనాడు అంత ఉపయోగంలో లేవు. 'ఋ, ౠ'ల వినియోగం కూడా చాలా పరిమితమైంది.
- ' ః ' విసర్గ 'హ'గా పలకబడుతూ కేవలం సంస్కృత పదాల్లోనే కనిపిస్తుంది.
- అర్ధానుస్వారం (ఁ) పూర్తిగా తొలగించారు.
- ఒకప్పుడు అర్థభేదాన్ని కలిగించిన 'ఱ' ఇప్పుడు 'ర'గా మారింది.
- ఇలా చూసినప్పుడు పైన పేర్కొన్న ఋ, ౠ, ఁ, ః పూర్తిగా తొలగించినా ఇబ్బంది ఉండదు.
- అలాగే ధ, థ. వీటిని ఉచ్చరించేప్పుడు తేడాలుండటం లేదు.
- 'క్ష' అనేది సంయుక్తాక్షరం కనుక దీన్ని ప్రత్యేకంగా హల్లుల్లో చేర్చవలసిన పనిలేదు.
- అలాగే ఇతర భాషల ప్రభావం వల్ల తెలుగులో చేరిన తాలూకు (x), కాఫీలో 'F' శబ్దాలు, ఉర్దూలో ఉన్న 'ఖ', ఫ శబ్దాలు (ఖబర్, ఫసల్) తెలిపే లిపి తెలుగులో లేదు.

## తెలుగు భాషాక్షరాలు :

- తెలుగు భాషకు బాల వ్యాకరణం అనే వ్యాకరణ గ్రంథాన్ని చిన్నయసూరి రాశారు.
- చిన్నయసూరి "తెలుగునకు వర్ణములు ముప్పది యాఱు" అని చెప్పాడు.
  "అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ" – **అచ్చులు**.
  "క, గ, చ, ౘ, జ, ౙ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, వ, స, హ, ళ" – **హల్లులు**.
  "ం, ఁ" – **ఉభయాక్షరాలు**.
- సంస్కృతభాష నుంచి తెలుగులో చేరినవి. "ఋ, ౠ, ఌ, ౡ అనే అచ్చులు, "ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, ఙ, ఞ, శ, ష" అనే హల్లులు. " ః " అనే ఉభయాక్షరం.
- ఇప్పటి తెలుగు వర్ణమాలలో "ఌ, ౡ" ఁ పూర్తిగా తొలగించారు.
- ఋ, ౠ పరిమితమైన వాడుకలో ఉన్నాయి.
- ౘ, ౙలను తొలగించారు.
- విసర్గ " ః " కేవలం సంస్కృత పదాల్లోనే ఉంటుంది.
- 'క్ష (క్ష)ను ఉభయాక్షరంగా గుర్తించారు.
- 'ఱ' వాడుకలో లేదు.
- "క, చ, ట, త, ప"లను పరుషాలు (శ్వాసాలు) అని, "గ, జ, డ, ద, బ"అను సరళాలు (నాదాలు) అని అంటారు.
- ప్రాచీన తెలుగు గ్రంథాల్లో ఋ, ౠ, ఁ, ౘ, ౙ, లు ఉన్నాయి. ఇప్పటి విద్యార్థులకు వాటిని పరిచయం చేయవలసిన అవసరం ఉందని పండితులు అంటున్నారు.
- "ఙ, ఞ, ణ, న, మ" (వర్గ పంచమాక్షరాలు) అనునాసికాలు. ఊష్మాక్షరాలు "శ, ష, స, హ"లు పరుష, సరళాలుకాని (మిగిలిన) హల్లులు స్థిరాలు.
- "య, ర, ల, ళ, వ" అనేవి అంతస్థాలు. ఇలా (56) అక్షరాలతో తెలుగు భాష అలరారుతోంది.

## భాషాబోధన ఉద్దేశాలు :

- ఇప్పటి మన పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలు బోధిస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన భాష తెలుగు.
- తెలుగును ఎక్కువ పాఠశాలల్లో ప్రథమ భాషగా బోధిస్తున్నారు.
- భావ ప్రకటన, భావగ్రహణ సామర్థ్యాలను పెంపొందించటం.
- భాషపై అధికారం కలిగించడం. అంటే పదాలు, అర్థాలు, వ్యాకరణం, వాక్య నిర్మాణం మొదలైన భాషాంశాలపై పట్టు అందించడం. నాలుగు భాషా నైపుణ్యాల్లో తర్ఫీదు ఇవ్వడం.


- విషయ జ్ఞానం కలిగించడం.
- వివిధ సాహిత్య ప్రక్రియలు పరిచయం చేయడం.
- మన సంస్కృతి సంప్రదాయాలు తెలపటం.
- సృజనాత్మక శక్తులు ఉద్దీపింపజేసి, రచనలు చేయడానికి ప్రోత్సహించడం.
- భాషాభిమానం, సాహిత్యాభిలాష పెంపొందించడం.

## భాషా ప్రయోజనాలు :

- భావ వ్యక్తీకరణ, భావ గ్రహణలకు భాష తోడ్పడుతుంది.
- నిత్య వ్యవహారాల్లో అన్ని రంగాల్లో ఉపయోగపడుతుంది.
- జాతి సంస్కృతి, సంప్రదాయాలను, సాహిత్యాన్ని పరిరక్షిస్తుంది.
- వ్యక్తి వికాసం, జాతి పురోభివృద్ధికి చిహ్నంగా ఉంటుంది.
- వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, సంస్కారాన్ని అందిస్తుంది.
- బోధనకు, అభ్యసనానికి తోడ్పడుతుంది.
- విజ్ఞానానికి నెలవుగా ఉండి, జ్ఞానాన్ని అందిస్తుంది.
- సృజనాత్మకతను పెంచుతుంది. రచనా శక్తికి దోహదపడుతుంది.
- మానవుల్లో జాతీయతా భావనలు పెంపొందించి, దేశభక్తిని పెంచి భావ సమైక్యతా సాధనంగా పనిచేస్తుంది.
- సంగీత ప్రధానమైన పాట, గేయం, గీతం, పద్యం వంటి వాటిల్లో సాహిత్య రూపంలో ఉండి ఆనందం ఇస్తుంది.
- వాణిజ్యం, వ్యాపారం వంటి వివిధ వృత్తుల నిర్వహణకు పనికి వస్తుంది.
- వివిధ ప్రయోగాల, పరిశోధనల ఫలితాలను నమోదు చేయడానికి, ఆ జ్ఞానాన్ని తరువాతి తరాలకు అందించడానికి భాష ఒక సాధనంగా ఉంటుంది.

## సాంకేతిక, ఉద్దీపన ప్రయోజనాలు :

- సాంకేతిక ప్రయోజనం సాంకేతికాంశాలకు, మెదడుకు, విద్యకు సంబంధించిన గణితం మొదలైన శాస్త్రాంశాలకు సంబంధించింది. శాస్త్రాలకు సంబంధించిన భావనలు, పారిభాషిక పదాలు భాషలో ఉంటాయి. సాంకేతిక ప్రయోజనం విద్యావంతులకు అందుబాటులో ఉంటుంది.
- భావాల్ని ఉద్దీపింపచేయడానికి భాష తోడ్పడుతుంది. మాతృభాషపై అధికారం ఉన్న వ్యక్తికి భావ పరిపుష్టి, భాషాభారతి, విశాల భావాలు లభిస్తాయి. పఠనం రసానందాన్ని ఇస్తుంది. ఉద్దీపన ప్రయోజనం సాహిత్యం, కళల వల్ల సిద్ధిస్తుంది. ఇది హృదయానికి సంబంధించిన అనుభూతి, సృజనాత్మక భావాలు, రచనలు దీనికి దోహదపడతాయి.



## ధ్వని - ధ్వన్యుత్పత్తి - స్థాన, కరణ, ప్రయత్న బేధాలు :

- అర్థవంతమైన కంఠధ్వనుల సమాహారమే భాష. భాషకు మూలం కంఠధ్వని.
- **ధ్వని :** మానవుడి వాక్ అవయవాల నుంచి ఉత్పన్నమైన భాషా విజ్ఞానానికి ఉపయోగపడే ప్రతీ శబ్దాన్ని 'ధ్వని' అంటారు.
- **వర్ణం :** అర్థబేధక శక్తి కలిగిన కనిష్ఠ ధ్వని రూపాన్ని 'వర్ణం' అంటారు. **ఉదా :** బాట, పాట. ఈ పదాల్లో బ.ప. రెండూ అర్థబేధక శక్తి గల ధ్వనులు. వీటిని వర్ణాలు అనవచ్చు.
- **అక్షరం :** ఒక అచ్చు తప్పకుండా ఉండే ధ్వనిని "అక్షరం" అంటారు. **ఉదా :** బల్ల అనే మాటలో ధ్వనులు ఐదు, అక్షరాలు మాత్రం రెండే. వాగుత్పత్తికి స్థాన, కరణ ప్రయత్నాలు తోడ్పడతాయి. స్థాన, కరణ ప్రయత్నాల సమన్వయ కృషి వల్ల వాగుత్పత్తి జరుగుతుంది.
- **స్థానం :** ధ్వని పుట్టే ప్రదేశం. ఇవి కంఠం, తాలువు, మూర్థం, దంతమూలం, పై పెదవి, ఇవి స్థిరంగా ఉంటాయి.
- **కరణం :** కరణాలు కదులుతూ కంఠం నుంచి వచ్చే గాలి మార్గాన్ని మారుస్తూ స్థానాల్ని తాకుతాయి. అందువల్ల వాగుత్పత్తి జరుగుతుంది. వాగింద్రియాలలో కరణాలు కదలిక కలిగి ఉంటాయి. అవి నాలుక (జిహ్వ), కింది పెదవి (ఓష్ఠం), గళగర్తం మొదలైనవి.
- **ప్రయత్నం :** ఉచ్చారణకు స్థాన, కరణాలను సంయోగించేది ప్రయత్నం. గాలి ఊపిరితిత్తుల నుంచి కంఠబిలం ద్వారా పెదవులకు చేరేప్పుడు పొందే మార్పును ప్రయత్నం అంటారు.

### 1. అచ్చులు : (స్వరాలు)

| | | | | |
|---|---|---|---|---|
| అ | : | వివృతం, పూర్వ స్వరం | – | కంఠ్యం |
| ఆ | : | వివృతం, ఉత్తర స్వరం | – | కంఠ్యం |
| ఇ | : | సంవృతం, పూర్వ స్వరం | – | తౌలవ్యం |
| ఈ | : | సంవృతం, పూర్వ స్వరం | – | తౌలవ్యం |
| ఉ | : | సంవృతం, ఉత్తర స్వరం | – | ఓష్ఠ్యం |
| ఊ | : | సంవృతం, ఉత్తర స్వరం | – | ఓష్ఠ్యం |
| ఋ | : | సంవృతం, పూర్వ స్వరం | – | మూర్థన్యం |
| ౠ | : | సంవృతం, పూర్వ స్వరం | – | మూర్థన్యం |
| ఎ | : | ఈషత్ సంవృతం, పూర్వ స్వరం | – | కంఠతౌలవ్యం |
| ఏ | : | ఈషత్ సంవృతం, పూర్వ స్వరం | – | కంఠతౌలవ్యం |
| ఐ | : | అ, ఇ అనే రెండచ్చులు అన్యవదానంగా పలకడం వల్ల ఏర్పడిన సంయుక్తాచ్చు కంఠతాలవ్యం. | | |
| ఒ | : | ఈషత్ సంవృతం, ఉత్తర స్వరం | – | కంఠోష్ఠ్యం |
| ఓ | : | ఈషత్ సంవృతం, ఉత్తర స్వరం | – | కంఠోష్ఠ్యం |
| ఔ | : | ఇది అ, ఉ అనే రెండు స్వరాలు అన్యవదానంగా పలకడం వల్ల ఏర్పడిన సంయుక్తాచ్చు | – | కంఠోష్ఠ్యం |
| ం | : | అనునాసికం | | |
| ః | : | కంఠ్యం | | |

### 2. హల్లులు : (వ్యంజనాలు)

<u>క వర్గం :</u>

| | | | | |
|---|---|---|---|---|
| క | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | కంఠ్యం |
| ఖ | : | మహాప్రాణం, శ్వాసాత్మకం | – | కంఠ్యం |
| గ | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | కంఠ్యం |
| ఘ | : | మహాప్రాణం, నాదాత్మకం | – | కంఠ్యం |
| ఙ | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | అనునాసికం |

**<u>చ వర్గం :</u>**

| | | | | |
|---|---|---|---|---|
| **చ** | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | తాలవ్యం |
| ౘ | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | దంత్యం |
| **ఛ** | : | మహాప్రాణం, శ్వాసాత్మకం | – | తాలవ్యం |
| ౙ | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | తాలవ్యం |
| **జ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | దంత్యం |
| **ఝ** | : | మహాప్రాణం, నాదాత్మకం | – | తాలవ్యం |
| **ఞ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | అనునాసికం |

**<u>ట వర్గం :</u>**

| | | | | |
|---|---|---|---|---|
| **ట** | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | మూర్ధన్యం |
| **ఠ** | : | మహాప్రాణం, శ్వాసాత్మకం | – | మూర్ధన్యం |
| **డ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | మూర్ధన్యం |
| **ఢ** | : | మహాప్రాణం, నాదాత్మకం | – | మూర్ధన్యం |
| **ణ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | అనునాసికం |

**<u>త వర్గం :</u>**

| | | | | |
|---|---|---|---|---|
| **త** | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | దంత్యం |
| **థ** | : | మహాప్రాణం, శ్వాసాత్మకం | – | దంత్యం |
| **ద** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | దంత్యం |
| **ధ** | : | మహాప్రాణం, నాదాత్మకం | – | దంత్యం |
| **న** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | అనునాసికం |

**<u>ప వర్గం :</u>**

| | | | | |
|---|---|---|---|---|
| **ప** | : | అల్పప్రాణం, శ్వాసాత్మకం | – | ఓష్ఠ్యం |
| **ఫ** | : | మహాప్రాణం, శ్వాసాత్మకం | – | ఓష్ఠ్యం |
| **బ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | ఓష్ఠ్యం |
| **భ** | : | మహాప్రాణం, నాదాత్మకం | – | ఓష్ఠ్యం |
| **మ** | : | అల్పప్రాణం, నాదాత్మకం | – | అనునాసికం |

క, చ, ట, త, ప – లు పరుషాలు ; గ, జ, డ, ద, బ – లు సరళాలు అనికూడా అంటారు. పరుష, సరళాలు కాని మిగతా హల్లులు స్థిరాలు.

**<u>అంతస్థాలు :</u>**

| | | |
|---|---|---|
| **య** | : | తాలవ్యం (అర్ధాచ్చు, SEMI VOWEL) |
| **ర** | : | తాడితం (FLAP) |
| **ల** | : | దంత్యం, పార్శ్వికం |
| **ళ** | : | మూర్ధన్యం, పార్శ్వికం |
| **వ** | : | దంత్యోష్ఠం, (అర్ధాచ్చు – SEMI VOWEL) |

**ఊష్మాలు :**

శ : తాలవ్యం

ష : మూర్ధన్యం

స : దంత్యం

హ : కంఠ్యం

- అచ్చుల్లో వివృత, సంవృత, వర్తులిత, అవర్తులితాలున్నాయి.
- **వివృతం :** ఉచ్చరించేటప్పుడు పెదవులు దూరంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు వివృతాచ్చులు.
- **అర్ధ వివృతం :** పెదవులు కొంచెం దగ్గరగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు అర్ధ వివృతాలు.
- **సంవృతాలు :** పెదవులు అర్ధవివృత స్థితికంటే మరింత దగ్గరగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు సంవృతాచ్చులు.
- **వర్తులితం :** పెదవులు గుండ్రంగా ఉన్నప్పుడు పుట్టే అచ్చులు వర్తులితాలు.
- **అవర్తులితాలు :** పెదవులు విడివిడిగా ఉన్నప్పుడు పుట్టే అక్షరాలు. వీటిని నిరోష్ఠ్యాలు అనికూడా అంటారు.

### గ్రాంథిక భాష :

- లిఖితమై, గ్రంథస్థమైన భాషను గ్రాంథిక బాష అంటారు.
- ప్రాచీన కావ్యరచనలన్నీ గ్రాంథికంలో ఉన్నాయి.
- గ్రాంథిక భాష స్థిరంగా ఉండి మార్పులకు చోటు ఇవ్వదు.
- కాలక్రమంలో ఇది జనం వాడుకకు దూరం అవుతుంది.

### గ్రాంథికభాష లక్షణాలు :

- గ్రంథస్థమై, మార్పులకు లోనుగాకుండా ఉండటం.
- మంచి శైలి ఉండి, ప్రాచీన వ్యాకరణ లక్షణాలకు తగినట్లు ఉండటం.
- శాశ్వతత్వంతోబాటు ప్రాచీనత సంతరించుకోవడం.
- పండితులు, కవుల ఆదరణ కలిగి ఉండటం.
- సంస్కృత భాషా ప్రభావానికి లోనై, దీర్ఘ సమాసాలు కలిగి ఉండటం.
- ప్రాచీన రచయితల ధీశక్తికి, పాండిత్యానికి సాక్ష్యంగా ఉండటం.

### గ్రాంథికభాష వల్ల ప్రయోజనాలు :

- ప్రాచీన సాహిత్య నిధిని గ్రాంథిక భాష మనకు అందిస్తుంది.
- ఇప్పటి మాధ్యమాలు సైతం నిత్యం కొన్ని గ్రాంథిక పదాలను వాడుతున్నాయి. **ఉదా :** శునకం, శిశుజననం, ధరిత్రి మొదలైనవి.
- రచనాశైలి, పదగాంభీర్యం మొదలైన సాహితీ లక్షణాలు గ్రహించడానికి, అలంకారిక గ్రంథాలకు ఇదే మూలం.
- ఇప్పటి మన అవసరాలకు పనికి వచ్చే పారిభాషిక పదాలు గ్రాంథిక భాషలో లభిస్తాయి.
- ప్రాచీన వ్యాకరణ సూత్రాలు, పారిభాషిక పదాలు, సాహితీ విమర్శలు గ్రాంథిక భాష ద్వారానే లభిస్తాయి.

### వ్యావహారిక భాష (వాడుక భాష) :

- భాష పరిణామశీలి, మార్పు దానికి సహజం. సమాజం మారే కొద్దీ భాష కూడా మారుతుంది.
- గిడుగు వెంకటరామమూర్తి పంతులు ఈ వ్యావహారిక భాష కోసం ఉద్యమం చేపట్టారు. వారి అడుగుజాడల్లో గురజాడ వంటి రచయితలు నడిచారు.
- ఆధునిక రచనలు, కవితారీతులు, ప్రాశ్చాత్య సాహిత్య పోకడలు తెలుగు రచయితలపై ప్రభావం చూపాయి. తత్ఫలితంగా వ్యావహారిక భాష వ్యాప్తిలోకి వచ్చింది.
- ఇప్పుడు మనం చెప్పుకొనే వ్యావహారిక భాష శిష్ట వ్యవహారికం. అంటే విద్యావంతుల భాష. నేటి ప్రసార మాధ్యమాలలో ఉన్న భాష కూడా ఇదే.

- పాఠ్యగ్రంథాలు రాయడానికి వాడుక భాషను సంస్కరించి, అన్ని ప్రాంతాల వాళ్లకు అర్థం అయ్యేట్లు ఒక ప్రామాణిక భాషను రూపొందించారు.
- భాషలో ఏకరూపత సాధించి, సమన్వాయం అందించి తెలుగుభాషను నేర్చే ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేట్లు ఐక్యత సాధించడానికి, ప్రాంతీయ భాషా బేధాలు లేని ప్రామాణిక భాషను రూపొందించి, పాఠ్యగ్రంథాలు రాస్తున్నారు. ఈ ప్రామాణిక భాషనే శిష్ట వ్యావహారికం అంటున్నారు.

**మాండలిక భాష :**

- ఒక పరిమిత భౌగోళిక ప్రాంతాన్ని 'మండలం' అంటారు. ఆ ప్రాంతంలో జనం మాట్లాడే భాషకు కొన్ని ప్రత్యేక లక్షణాలుంటే దాన్ని మాండలిక భాష అనవచ్చు.
- పదప్రయోగంలో, ఉచ్చారణలో ప్రత్యేకత కలిగి ఒక ప్రాంతానికో, వర్గానికో సంబంధించిన భాషే మాండలిక భాష. వృత్తి, వర్గ మాండలికాలు కూడా ఉన్నాయి.
- ఒక ప్రధాన భాషలో భాగంగా ఉంటూ సొంత సారసత్వం లేకుండా ఉండేదే మాండలికం.
- ఆంగ్లంలో 'డయలెక్ట్' అనే పదం ఈ మాండలికానికి సమానార్థకం. మాండలికాన్ని ఉప భాష, ప్రాదేశిక భాష అనికూడా పిలుస్తారు.

**మాండలిక భాష లక్షణాలు :**

- పరిమిత ప్రాంతం (సీమ)లో జనుల వ్యవహారంలో ఉండటం.
- ప్రత్యేకమైన ఉచ్చారణ, పలుకుబడి, పద ప్రయోగం మొదలైనవి ఉండటం.
- ప్రాంతీయతా ముద్ర, తనదైన ప్రత్యేకత కలిగి ఉండటం.
- మూలభాషలో అంతర్భాగంగానే కొనసాగటం.
- సొంతసాహిత్యం ఉండకపోవటం.
- తక్కువ ప్రామాణికత కలిగి, వ్యాకరణాది రంగాల్లో వికసించకపోవటం.
- భాషా వ్యవహర్తల మధ్య అవగాహన కలిగిస్తూ ఉండటం మొదలగునవి మాండలిక భాషలు ఏర్పడటానికి గల కారణాలు.

**మాండలిక భాషలు ఏర్పడటానికి గల కారణాలు :**

- భౌగోళిక అవరోధాలైన అడవులు, కొండలు, నదులు అడ్డుకోవడం వల్ల జనుల రాకపోకలు, ఇతర ప్రాంతాలతో సంబంధాలు లేకపోవడం వల్ల.
- ఒక భాషను మాట్లాడే జనం వేరే భాషా ప్రాంతాలకు వలసలు పోయి, అక్కడే స్థిరపడటం. **ఉదా:** బొంబాయి, కర్ణాటకల్లోని ఆంధ్రులు.
- సరిహద్దుల్లోని ఇతర భాషల ప్రభావం వల్ల, ఆ భాషా పదాలు చేరడం వల్ల. **ఉదా:** ఒరియా, కన్నడం, తమిళం, మరాఠీ భాషల వల్ల మన రాష్ట్ర సరిహద్దుల్లో మాండలికాలు ఏర్పడ్డాయి.
- వివిధ వృత్తులు నిర్వహించే వాళ్ళు ఆ ప్రాంతానికే పరిమితమై, తమదైన భాషను వినియోగించడం వల్ల.
- సామాజిక కారణాల వల్ల – కొన్ని సామాజిక వర్గాలు తమదైన భాషా సంప్రదాయాలను కలిగి ఉంటాయి. **ఉదా :** వర్గ మాండలికాలు.
- విద్యా సంస్కారం అందిన, అందని వాళ్లలో అంతరాలవల్ల.
- భౌగోళిక, శీతోష్ణ పరిస్థితుల వల్ల పదాల ఉచ్చారణలో ప్రత్యేకత ఉంటుంది. **ఉదా :** అడవుల్లో నివసించే వాళ్లకు అడవులకు సంబంధించిన చెట్లు, పక్షులు, జంతువులు వాటి పేర్లు ఎన్నో తెలుస్తాయి. వాటిని వేటాడటం వల్ల ఆ వృత్తికి సంబంధించిన పదాలుంటాయి. సముద్రతీరం వాళ్లకు సముద్రంలో దొరికే చేపలు మొదలయిన జలచరాల పేర్లు ఎక్కువగా తెలుస్తాయి. వేడి, చలి వంటి శీతోష్ణస్థితుల వల్ల ఉచ్చారణల్లో, ధరించే వస్త్రాల్లో, నివసించే గృహాల్లో, ఆహార సంపాదనలో, అలవాట్లలో తేడాలు ఉంటాయి. తదనుగుణంగా భాషలో కూడా మార్పులుంటాయి. అందువల్ల ప్రాంతీయమైన మాండలికాలు ఏర్పడతాయి.
- రాజకీయ, సాంస్కృతిక కారణాల వల్ల ఒక భాష ఇతర భాషలపై ప్రభావం చూపుతుంది. **ఉదా:** తెలంగాణా ప్రాంతంలో ఉర్దూ ప్రభావం, సర్కారు జిల్లాల్లో ఆంగ్ల ప్రభావం, ప్రాచీన తెలుగు సాహిత్యంపై సంస్కృత ప్రభావం దీనికి సాక్ష్యాలు. సంస్కృతం గొప్పదని దాన్నను సరించినట్లే, ఆంగ్ల భాషకు లోనై దాన్ని స్వీకరించారు.
- పారిశ్రామికీకరణం, పట్టణీకరణం, మురికివాడలు ఏర్పడటం నూతన వర్గాలు ఏర్పడి ప్రత్యేక లక్షణాలు భాషలో చేరడం వల్ల.

- తెలుగును స్థూలంగా నాలుగు ప్రధాన భాషా మండలాలుగా గుర్తించారు. అవి :
  **అ : పూర్వ మండలం :** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు.
  **ఆ : మధ్య మండలం :** ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలు.
  **ఇ : దక్షిణ మండలం :** రాయలసీమ ప్రాంతంలోని నాలుగు జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు.
  **ఈ : ఉత్తర మండలం :** తెలంగాణా ప్రాంతంలోని 10 జిల్లాలు.
- తెలుగు మాండలికాల ధ్వనుల్లో, అర్థాల్లో, ఉచ్చారణలో తేడాలుంటాయి.
  **ఉదా :** పగలు – పవలు, రేగడి – రేవడి, జడివాన – దడివాన, చమురు – సమురు మొదలైనవి.
- **క్రియా పదాల్లో మార్పులు :** వచ్చాడు – వచ్చిండు – వచ్చినాడు – బచ్చిండు – వొచ్చిండు – అచ్చిండు మొదలైనవి.
- **అర్థభేదక పదాలు :** పూర్వ మండలంలో సొమ్ములు అంటే ఆవులు. ఇతర ప్రాంతాల్లో సొమ్ములు అంటే ఆభరణాలు, ధనం అని అర్థం. రాయలసీమలో మడక – ఇతర ప్రాంతాల్లో నాగలి, నాగేలి అంటారు. గోదావరి జిల్లాల్లో గేదె – ఇతర ప్రాంతాల్లో బర్రె అంటారు.

## భాషాంతరీకరణం (అనువాదం) :

- ఒక భాషలో ఉన్న ఆలోచనలను, భావాలను మరొక భాషలో ప్రకటించే (రాసే) పద్ధతిని అనువాదం అంటారు.
- అనువాదాన్నే భాషాంతరీకరణం, తర్జుమా అనికూడా అంటారు.
- ఏ భాషలోని అంశాలు తెలుగులోకి మార్చాలి (అనువదించాలి) అని అనుకుంటామో దాన్ని మూలభాష (Source Language) అంటారు.
- తెలుగులోకి అనువదిస్తున్నాం కనుక తెలుగు లక్ష్యభాష (Target Language) అవుతుంది.
- తెలుగుభాషలోని అంశాలు ఆంగ్లంలోకి మార్చాలంటే; ఇక్కడ తెలుగు మూలభాష, ఆంగ్లం లక్ష్యభాష.
- మూలభాష నుంచి లక్ష్యభాషలోకి భాషాంతరీకరణం చేసే నేర్పునే భాషాంతరీకరణ సామర్థ్యం అంటారు.
- ఒక భాషలో ఉన్న విషయ సారాన్ని మరో భాషలోకి సమానార్థకంగా మార్చే ప్రక్రియను అనువాదం అనవచ్చు.

## అనువాదాల్లో రకాలు :

- అనువాదాంశాలు లేక విషయాన్నిబట్టి సమాచారానువాదం, సాహిత్యానువాదం, వైజ్ఞానిక–సాంకేతిక అనువాదాలున్నాయి.
- **సమాచారానువాదం** : అధికార లేఖలు, సమాచారం, పరిపాలనా వ్యవహార పత్రాల అనువాదం.
- **సాహిత్యానువాదం :** సృజనాత్మక రచనలను అనువదించడం. **ఉదా :** కథ, నవల, విమర్శ మొదలగునవి.
- **కవిత్వానికి సంబంధించిన అనువాదం : ఉదా :** కావ్యం, ప్రబంధం, గేయం, పాట, పద్యం, ఇక్కడ శిల్పం ముఖ్యం.
- **వైజ్ఞానిక – సాంకేతికశాస్త్ర గ్రంథాలు, వ్యాసాల అనువాదాలు :** అనువాద విధానాన్ని బట్టి దీన్ని రెండు రకాలుగా చెప్తారు.
- **మూల విధేయానువాదం :** మూలానికి కట్టుబడి చేసే అనువాదం. ఈ అనువాదం చదివినా మూలం చదివినట్లే ఉంటుంది. మూలంలోని రచనా విధానమే అనువాదంలో ఉంటుంది. మూలం వెలువడిన కాలంనాటి పరిస్థితులే అనువాదంలో కనిపిస్తాయి. మూలభాషారచనా శైలే లక్ష్యభాషలో కూడా ఉంటుంది.
- **స్వేచ్ఛానువాదం :** లక్ష్యభాషలోని అనువాద రచన స్వతంత్ర రచనగా ఉండటం. మూలంలోని ప్రధానాంశాలను స్వీకరించి, అనువాదకుడు కొంత స్వతంత్రించి లక్ష్యభాషలోకి రాయడం. మూలంలోని భావానుసరణం మాత్రమే ఉంటుంది. స్వతంత్ర రచన అనిపించేట్లుంటుంది. అనువాదకుడు లక్ష్యభాషకు తగిన, తనదైన శైలిని ప్రదర్శిస్తాడు. అనువాదం జరిగిన కాలంనాటి రచనలాగా ఉంటుంది.

## అనువాదంలో తీసుకోవలసిన జాగ్రత్తలు :

- మూల, లక్ష్యభాషలు బాగా తెలిసుండాలి.
- అనువాదాంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలి.
- మూలభాషలోని భావాలను లక్ష్యభాషలో తేవడానికి ఆలోచించి, తగిన పదాలు, వాక్యాలు వాడాలి.
- మూలభాషాంశాలు, భావాలు పూర్తిగా అనువదించాలి.
- శైలి, రచనా విధానం మూలానికి చేరువగా ఉండాలి.
- అనువాద పఠితలకు అర్థం కావాలి.
- అనువాదం సృజనాత్మక కళాంశం.

# మాతృభాష

- తల్లి ఒడి మొదటి బడి అంటారు.
- "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి" అనడంలో మాత, మాతృభూమి స్వర్గం కంటే మిన్న అని తెలుస్తుంది.
- అప్రయత్నంగా వచ్చేదే మాతృభాష.

## మాతృభాష - నిర్వచనం - భాషా వికాసం :

- Mother Tongue అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా నేడు మాతృభాష అనే పదం వ్యవహారంలో ఉంది.
- మనకు మాతృభాష అనే పదం వాడుకలోకి రాకముందు అంటే 18వ శతాబ్దం వరకు భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో వాడుకలో ఉన్న భాషలను దేశ భాషలని వ్యవహరించేవారు.

***"జనని సంస్కృతంబు సకల భాషలకును***
***దేశభాషలందు తెలుగు లెస్స***
***జగతి తల్లి కంటె సౌభాగ్య సంపద***
***మెచ్చుటాడు బిడ్డమేలుగాదె."***

అని కవిసార్వభౌముడు శ్రీనాథమహాకవి మన దేశంలో అప్పటికున్న భాషలన్నిటిలో తెలుగుబాష శ్రేష్ఠమైనదని చెప్పాడు.

- సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలకు వారి ఇష్ట దైవమైన శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు కలలో కనిపించి, తెలుగులో ఒక గ్రంథమురాయమన్నట్లు ఆముక్త మాల్యద కావ్య పీఠికలో ఆయన క్రింది విధంగా రాయడాన్ని బట్టి మనదేశ భాషలలో తెలుగు శ్రేష్ఠమైనదని తెలుస్తుంది.

***"తెలుగదేలయన్న, దేశంబు తెలుగేను***
***తెలుగువల్లభుండ, తెలుగోకండ***
***యెల్లనృపులు గొలువనెఱుగవే బాసాడి***
***దేశభాషలందు తెలుగులెస్స."***

## మాతృభాష - నిర్వచనాలు :

- శిశువు మొట్టమొదటిసారిగా తానొక భాషను నేర్చుకొంటున్నాననే జ్ఞానం లేనప్పుడు తనలో ఉన్న అనుకరణ అనే సహజ ప్రవృత్తితో తన పరిసరాలలోని వారి భాషణాన్ని అనుకరిస్తూ జీవితంలో మొట్టమొదటిసారిగా నేర్చుకొన్న భాషే "మాతృభాష".
- శిశువు జన్మించినప్పటి నుండి, తన గృహ వాతావరణంలో లేదా సంఘ వాతావరణంలో ఏ భాషనైతే నేర్చుకొంటుందో లేదా ఏ భాషలో తన భావాలను, ఆలోచనలను స్పష్టంగా, ధారాళంగా, ఎట్టి తడబాటు లేకుండా ప్రకటించగలుగుతుందో అదే ఆ శిశువు మాతృభాష అని చెప్పవచ్చు.
- మానవుడు శైశవావస్త నుంచి, తన హావభావాలను, హాసక్రోధానురాగాదులను, ఆలోచనలు, ఆచరణలను, ఏ భాషాముఖంగా వ్యక్తం చేస్తున్నాడో ఆ భాషే అతని మాతృభాషగా చెప్పవచ్చునని గొడవర్తి సూర్యనారాయణ అన్నారు.

*"Mother Tongue is a Natural outlet for the expression of child, aesthetic sense and appreciation".*

**– మహాత్మాగాంధీ**

- శిశువు సౌందర్య దృష్టిని, ఆనందానుభూతిని వ్యక్తం చేయటానికి ఉపయోగపడేది మాతృభాష అని గాంధీజీ భావించారు.
- *"The Mother Tongue is a tool, a source of Joy, happiness and knowledge; a director of taste and feeling and a means of using the highest powers that God has given us when we came to closest to him, that is our creative power".* ***– W.M.RyBurn.***
- ఆనందానుభూతితోపాటు జ్ఞానాన్ని కూడా పెంచుకోవటానికి, సృష్టికర్తవలె సృజనాత్మకశక్తితో కొత్త సృష్టిచేయడానికి మాతృభాష మానవుడికి ఒక సాధనమవుతుందని చెప్పవచ్చు. **– రైబర్న్**
- "భాషా ప్రయోజనాలైన భావగ్రహణ, భావవ్యక్తీకరణాలకు ఏ భాషపై వ్యక్తి ఎక్కువగా ఆధారపడి ఉంటాడో, ఇతర భాషలను నేర్చుకొనేటప్పుడు కూడా మొదట ఆయా భాషలలో వెల్లడి అయిన భావాలను గ్రహించడానికి ఏ భాషలోనికి భావాలను మానసికంగా పరివర్తన చేసుకొంటాడో, ఆయా భాషల్లో భావాలను వెల్లడించదలచినప్పుడు కూడా ముందుగా ఏ భాషలో భావాలను మానసికంగా భావిస్తాడో, అలాంటి మూలాధారమైన భాషే మాతృభాష." ప్రతీ వ్యక్తీ తన జీవితంలో మొట్టమొదటిసారిగా నేర్చుకొనే భాషయే మూలాధార భాషగా ఉంటుంది.

**– రామచంద్రుని వేంకట శేషయ్య.**

- *"Training in the use of the mother tongue in which a child thinks, dreams, becomes the first - essential of schooling and the first instrument of human culture."* **– P.B.Ballard.**
- "శైశవం మొదలుకొని జీవితాన్ని తీర్చిదిద్ది, ఆత్మవిశ్వాసాన్ని కలిగించి, జాతి అభివృద్ధికి, దేశాభ్యుదయానికి, లోకోద్ధరణకు కూడా సమర్థునిగా చేసే శక్తి మాతృభాషకు ఉంది" **– పి.బి.బల్లార్డ్.**
- రైబర్న్, బల్లార్డు ప్రకారం "శిశువు తన జాగ్రదావస్థలో ఏ భాషలో ఆలోచిస్తాడో, నిద్రావస్థలో ఏ భాషలో కలగంటాడో అదే అతడి మాతృభాషగా భావించడం సమంజసం."
- "మాతృభాష అంటే జాతి సంస్కృతి".
- మాతృభాష అంటే తల్లి దగ్గర నుంచి నేర్చుకొనే భాష అని కొందరంటారు.
- "పుట్టింది మొదలుగా శిశువుకు ఆహారంగా, రూపురేఖలు, శరీర నిర్మాణం చేయడానికి తోడ్పడే తల్లిపాలలాగే తల్లి నుంచి నేర్చుకొనేదే మాతృభాష" అని మరికొందరి అభిప్రాయము.
- "చక్కగా, ధారాళంగా, స్పష్టంగా, తడబాటు లేకుండా, అర్థవంతంగా మాట్లాడగలిగే భాషనే మాతృభాష" అని చెప్పవచ్చు.
- జ్ఞానార్జనకు మాతృభాష ఉత్తమమైన మాధ్యమం (Media) అని విద్యావేత్తలందరు గుర్తించారు.
- "పరభాష ద్వారా నేర్చే విద్య" సోపానాలు లేని సౌధంవంటిదని విశ్వకవి రవీంద్రుడు పేర్కొన్నాడు.

## భాషా వికాసం :

- శిశువు పుట్టినప్పటి నుంచి పరిసరాలను కుతూహలంతో పరిశీలిస్తుంది.
- రెండు మూడు నెలలయ్యేసరికి "ఊ" కొడుతూ ఉంటుంది.
- సుమారు ఒక సంవత్సరము గడిచేసరికి క, త, ద, ప, బ, మ అక్షరాలను పలకగలుగుతుంది.

## మాతృభాష విశిష్టత - ప్రాముఖ్యం :

- మన మాతృభాష తెలుగు.
- మాతృభాష సహజంగా అలవడుతుంది.
- అప్రయత్నంగా సునాయాసంగా వచ్చేది మాతృభాష.
- ఏ భాషను శిశువు అసంకల్పితంగా మాట్లాడతాడో, ఏభాష ఇతర భాషల అభ్యసనంపై ప్రభావం చూపుతుందో ఆ భాషనే మాతృభాష అంటారు.
- మన తెలుగు విశిష్టతలను క్రింది అంశాలలో గమనించవచ్చు.

  1) వ్యక్తిత్వం, 2) లిపి, 3) వర్ణమాల, 4) ఉచ్ఛారణ, 5) స్పష్టత, 6) శ్రావ్యత, 7) మాధుర్యం, 8) సంధి, 9) సారళ్యం, 10) సౌకుమార్యం, 11) గాంభీర్యం, 12) జంటకట్టడం, 13) యతిప్రాసలు, 14) ఇతర దేశీయుల ప్రశంసలు.

  ఇన్ని అసమాన్య లక్షణాలు కలిగి ఉండడంవల్లే "దేశభాషలందు తెలుగులెస్స" అని కవిసార్వభౌముడు శ్రీనాథుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు కీర్తించారు.

## విదేశీయుల ప్రశంసలు :

- విజ్ఞానశాస్త్ర శేముషీదురంధరులలో ఒకడై రెండో ప్రపంచయుద్ధం తర్వాత భారతదేశాన్ని మాతృదేశంగా భావించి, వచ్చి తన పరిశోధనలను కొనసాగించిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు జె.బి.యస్ హాల్డేన్ (J.B.S. HALDANE) భారతీయులకు జాతీయ భాషగా నిజమైన ప్రయోజనకారిగా ఉండవలసి వస్తే, ఆ గౌరవం పొందడానికి తెలుగుభాషకు గల అర్హత మరి ఏ ఇతర భారతీయ భాషలకు లేదని అయితే, ముఖ్యంగా విజ్ఞాన సాంకేతిక పదజాలానికది పుట్టినిల్లు కాగలదని వక్కాణించారు.

## త్రిభాషా సూత్రం :

- స్వాతంత్ర్యానికి పూర్వమే మన దేశంలో ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా ప్రాంతీయ భాష బోధించడం జరిగేది.
- కార్యాలయాలలో అధికార భాషగా ఆంగ్లమే ఉండేది.
- స్వాతంత్ర్యోద్యమ ప్రభావం వల్ల జాతీయాభిమానం ఇనుమడించిన కారణంగా మాతృభాషాధ్యయనానికి ప్రాధాన్యత పెరిగింది.

- జాతీయ సమైక్యతను సాధించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఏకతాటిపై నడపడానికి ఇంగ్లీషు భాషా స్థానంలో ఒక భాష ఉండాలనే ధ్యేయంతో జాతీయ నాయకులు హిందీ భాషను ప్రోత్సహించారు.
- ఈ నేపథ్యంలో 1937లో మొదటిసారి కొన్ని రాష్ట్రాల్లో రాజ్యాధికారాన్ని పంచుకున్న జాతీయ నాయకులు పాఠశాలల్లో హిందీ భాషా బోధనను ప్రవేశపెట్టి ఆ భాషకు జాతీయ భాషా గౌరవాన్ని, ఆపాదించే ప్రయత్నం చేశారు.
- విద్యార్థి వివిధ విద్యాదశలలో సమగ్రమైన విద్య గడించడానికి కేవలం ఒక భాష చాలదు. విధిగా రెండు మూడు భాషలను నేర్పాల్సిన అవసరముంది.
- ఆ రెండు మూడు ఏవి? అనే ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ అవగాహనను, జాతీయ సమైక్యతను దృష్టిలో ఉంచుకొని ఒక భాషా విధానాన్ని రూపొందించింది.
- దీనిలో మొదటిది ప్రాంతీయ భాష (మాతృభాష), రెండవది జాతీయ భాష హిందీ. మూడవది ఆధునిక భాష ఆంగ్లం. దీన్నే త్రిభాషా సూత్రం అన్నారు.
- జాతిపిత మహాత్మాగాంధీ సూచించిన ప్రాతిపదిక విద్యావిధానంలో కూడా మాతృభాషకు ప్రథమ స్థానం, హిందీకి ద్వితీయ స్థానం ఇచ్చారు.
- భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత 1956లో కేంద్ర ప్రభుత్వ విద్యా సలహాసంఘం (CABE) త్రిభాషా సూత్రాన్ని ప్రతిపాదించింది.
- 1961లో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలుచేయాలని అంగీకరించటం జరిగింది.
- 1964-66 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొఠారి విద్యా కమీషన్ కూడా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయాలంది.
- ఏ రాష్ట్రానికి చెందినవారైనా విధిగా మూడు భాషలు నేర్చుకోవాలన్నప్పుడు, హిందీ ప్రాంత రాష్ట్రాలు మాతృభాషగా హిందీని (జాతీయ భాష కూడా హిందీ కాబట్టి) మరొకటి రెండు భాషలు మాత్రమే నేర్చుకున్నట్లు ఉంటుంది.
- అయితే హిందీని మాతృభాషగా (ప్రథమభాష) అభ్యసించేవారు విధిగా ఒక దక్షిణాదిభాషను అభ్యసించాలని నిర్దేశించడం జరిగింది.
- దక్షిణాది రాష్ట్రాలవారు మాతృభాష, జాతీయభాష, ఇంగ్లీషు, మొత్తం మూడు భాషలు నేర్చుకోవలసి వస్తుంది.
- ఈ త్రిభాషా విధానం ప్రకారం ప్రథమ భాషగా మాతృభాష, ద్వితీయ భాషగా - జాతీయ భాష హిందీ, తృతీయ భాషగా ఆంగ్లం అభ్యసించాలి.
- హిందీ మాతృభాషగా ఉన్నవారు హిందీ, ఆంగ్లం, ఒక దేశీయ (దక్షిణాది) భాషలలో నచ్చిన దానిని ఒకటి నేర్చుకోవాలి.

## బోధనా మాధ్యమంగా తెలుగు, ప్రయోజనాలు, అమలు, సమస్యలు, నివారణ :

- బోధనా మాధ్యమం, బోధనా వాహిక అనేవి "Medium & Instruction" అనే ఆంగ్ల పదానికి సమానార్థకాలు.
- భావవ్యక్తీకరణకు, భావగ్రహణకు భాషే మాధ్యమంగా పనిచేస్తుంది.
- తొలి భావనలకు రూపమిచ్చిన మాతృభాష బాహ్య ప్రపంచావగాహనకు తొలి మాధ్యమం.
- మానవుడి మూర్తిమత్వాభివృద్ధిలో మాతృ భాషదే ప్రధాన పాత్ర.
- తల్లిపాలు తాగి పెరిగిన వాడికి, దాది పాలు తాగి పెరిగిన వాడికి ఎంత తేడా ఉంటుందో మాతృభాషలో విషయం నేర్చుకొన్న వాడికి, పరభాషలో నేర్చుకొన్న వాడికి అంత తేడా ఉంటుందని కొమర్రాజు వెంకట లక్ష్మణరావు అభిప్రాయం.
- మనకు స్వాతంత్ర్యం రాక పూర్వం 1835లో లార్డ్ మెకాలే మన విద్యాలయాల్లో ఆంగ్లాన్ని బోధనా భాషగా ప్రవేశపెట్టాడు.
- ఈ పరిణామాన్ని పలువురు ఆంగ్ల మేధావులు కూడా వ్యతిరేకించారు.
- సాంకేతిక పరిజ్ఞానంలో సాటిలేని మేటి దేశంగా ముందంజవేసిన జపాన్‌లో బోధనా భాష జపనీస్.
- 1906లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో సభ్యులైన గురురాజ్ బెనర్జీ, రాస బిహారీబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్, బిపిన్ చంద్రపాల్, చిత్తరంజన్‌దాస్, మొదలైనవారు బోధనా భాషలుగా భారతీయ భాషలకు ప్రాధాన్యతనీయాలని సిఫార్సు చేశారు.
- 1910లో గోపాలకృష్ణ గోఖలే ప్రవేశపెట్టిన విద్యా విషయక బిల్లు 1916లో కాశీ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మహాత్మాగాంధీ చేసిన ఉపన్యాసం, 1918లో కలకత్తా విశ్వవిద్యాలయ కమీషన్ నివేదిక, 1929లో హార్టాగ్ కమిటీ నివేదిక, 1936లో వుడ్ ఎబ్బట్ కమిటీ నివేదిక కూడా బోధనా భాషగా మాతృభాష ప్రాధాన్యతనే నొక్కి చెప్పాయి.
- మహాత్మాగాంధీ మాతృభాష మాధ్యమంగా రూపొందాలని మాతృభాషా ప్రాధాన్యతను గురించి 9-7-1938 నాటి "హరిజన" పత్రికలో రాశారు.

☞ విద్యార్థుల జీవితంలో మాతృభాషకు అత్యంత ప్రాముఖ్యత కలదని, స్వాతంత్ర్యానంతరం ఏర్పాటుచేసిన విద్యా కమీషన్లు అన్నీ అభిప్రాయపడ్డాయి.

☞ 1948 నాటి రాధాకృష్ణన్ కమీషన్, 1952 నాటి ముదలియార్ కమీషన్ కూడా మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని నొక్కి చెప్పాయి. 1962లో భారత జాతీయ సమైక్యతా సమితి, 1964-66 కొఠారి కమీషన్ కూడా, పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని సూచించింది.

☞ మన రాష్ట్రం 1971లో డిగ్రీలో కూడా తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టింది.

☞ విశ్వ విద్యాలయ స్థాయిలో కూడా బోధనా భాషగా తెలుగును ప్రోత్సహించాలని "గ్విన్" సంఘం సిఫారసుల మేరకు మనరాష్ట్ర ప్రభుత్వం 1968లో తెలుగు అకాడమీని స్థాపించి పాఠ్యగ్రంథాలు, పఠనీయ గ్రంథాలు రాయించి ప్రచురిస్తూ తెలుగుభాష అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది.

## బోధనా మాధ్యమంగా తెలుగు అమలులో సమస్యలు - నివారణ :

☞ బోధనా మాధ్యమంగా తెలుగు అమలులో పలు సమస్యలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి క్రింద వివరించడమైనది.

☞ Photosynthesis అనే పదాన్ని "కిరణజన్య సంయోగక్రియ" అని అందంగా తెలుగులోకి అనువదించుకొన్నాం కదా ! అలా వీలు కానప్పుడు, కుదరనప్పుడు ఆ భాషలోని పారిభాషిక పదాలను యథాతథంగా వాడుకోవచ్చు. మనం ఆంగ్ల పదాలనుకునేవన్నీ ఆంగ్ల పదాలు కావు. అందులో చాలా పదాలు గ్రీకు భాషకో, లాటిన్ భాషకో చెందినవే. అలాగే తెలుగులో కూడా పారిభాషిక పదాలను అనువదించకుండా యథాతథంగా భాషాంతరీకరణ చేయకుండా లిప్యంతరీకరణ చేసుకొని, వాడుకోవచ్చు. ఉదాహరణకు Chromosomes ను, "క్రోమోజోమ్స్" అని తెలుగు లిపిలో రాసుకొని వాడుకోవచ్చు.

ఈ సందర్భంలో నోబుల్ బహుమతి గ్రహీత సర్.సి.వి.రామన్ అభిప్రాయాన్ని ఒక్కసారి గుర్తుకుతెచ్చుకొంటే మన అనుమానాలన్నీ పోతాయి. "వివిధ భాషల్లో నూతన సాంకేతిక పదాలను తయారుచేయాలనే ప్రయత్నం నిరర్థకం. ఉన్న పదాలను యథాతథంగా ఉపయోగించుకోవడం ఉత్తమం".

## మాతృభాషోపాధ్యాయుడి లక్షణాలు :

☞ మన సంస్కృతికి వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, భగవద్గీత మొదలగునవి ఆధారాలు.

<u>సామాన్య లక్షణాలు :</u>

- ✪ మృదుభాషణం
- ✪ సత్ప్రవర్తన
- ✪ వృత్తి గౌరవం
- ✪ విషయజ్ఞానం
- ✪ ఆధునిక బోధనా పద్ధతుల పరిచయం
- ✪ మనస్తత్వశాస్త్ర పరిచయం
- ✪ విద్యాలక్ష్యాల అవగాహన
- ✪ స్నేహ ప్రవృత్తి
- ✪ సామాజిక చైతన్యం
- ✪ వాగ్ధాటి
- ✪ బోధనాస్థాయి
- ✪ మూర్తిమత్వం
- ✪ సౌందర్యదృష్టి
- ✪ బోధనా సామర్థ్యం
- ✪ విద్యార్థుల ప్రవర్తనా రీతులకు సంబంధించిన పరిజ్ఞానం
- ✪ అహంభావం లేకపోవడం
- ✪ గౌరవప్రదమైన వేషధారణ
- ✪ ఆత్మ సంయమనం (Self Control)
- ✪ అభినివేశం (Enthusiasm)
- ✪ ఆర్ద్రత (Sympathy)
- ✪ వృత్తిధర్మం (Sense of Vocation)
- ✪ సునిశిత హాస్యచాతుర్యం (Sense of Humour)
- ✪ ధర్మబుద్ధి (Love of Justice)
- ✪ నిష్కాపట్యం/నిష్పాక్షికత్వం/నిష్పక్షపాతం
- ✪ మానసిక స్వాతంత్ర్యం (Independence of mind)
- ✪ సంశోధిత బుద్ధి లేక పరిశోధనాశక్తి (Experimental Attitude)
- ✪ విశ్వసనీయత లేదా నమ్మదగి ఉండటం (Dependableness or Reliability)
- ✪ సహనం
- ✪ సమయస్ఫూర్తి మొదలైనవి

## మాతృభాషోపాధ్యాయులకు గల విశిష్ఠ లక్షణాలు :

- ✪ సహృదయత
- ✪ భాషా అంతరార్థాల జ్ఞానం
- ✪ అర్థం
- ✪ ఛందోజ్ఞానం
- ✪ లయానుగుణ పఠనజ్ఞానం
- ✪ దృష్టాంతకల్పన
- ✪ ఉచ్ఛారణ దక్షత మొదలైనవి

## అధికార భాషగా తెలుగు :

- పరిపాలన నిర్వహించడానికి ప్రపంచంలో ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా ఒక అధికార భాషను కలిగి ఉంటుంది.
- ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా అత్యధిక సంఖ్యాకులు మాట్లాడే భాష అధికార భాష అవుతుంది.
- ప్రాచీన భారతదేశంలో సంస్కృతాన్ని రాజభాషగా పరిగణించి, పరిపాలనా వ్యవహారాలు జరిపేవారు.
- ఆ తరువాత పారశీక భాష, తదుపరి ముస్లింల పరిపాలనలో ఉర్దూ అధికార భాషలుగా ఉండేవి.
- మనదేశ చరిత్రలో, రాజుల పరిపాలనా కాలంలో, ప్రప్రథమంగా తెలుగుభాషకు అధికార ప్రతిపత్తి కల్పించి దాని అభివృద్ధికి దోహదం చేసినవారు తూర్పు చాళుక్యులు.
- సాహిత్య క్షేత్రంలో తెలుగుభాషకు వారు చేసిన సేవను నన్నెచోడ కవి ప్రశంసించారు.
- విజయనగర రాజుల కాలంలో తెలుగు అధికార భాషగా ఉండేనన్న అభిప్రాయం "రాయవాచకం" వల్ల తెలుస్తోంది.
- స్థానిక చరిత్రలు – స్థల వర్ణనలు మొదలైనవి తెలుగులోనే ఉన్నాయి. కల్నల్ మెకంజీ వీటిని గ్రంథస్థం చేసి మనకెంతో మహోపకారం చేశాడు.
- ఆ తరువాత ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ఇంగ్లీషు భాషను అధికార భాషగా ప్రవేశపెట్టడం జరిగింది.
- భాష, స్వాతంత్ర్యానికి, జాతీయ భావనకు ప్రాతిపదిక అని, పరిపాలన ప్రజల భాషలో జరగాలని మాతృభాష బోధనా మాధ్యమంగా ఉండాలని ఉద్యమం ప్రారంభమైంది.
- 1913లో బాపట్లలో ఆంధ్ర మహాసభ జరిగింది. అది జాతీయోద్యమానికి పునాది అయ్యింది.
- భాషా ప్రాతిపదికతో జాతీయోద్యమం స్థిర పునాదుల మీద నిలబడగలదని ముజిబుర్ రహమాన్ నాయకత్వాన ప్రారంభమైన బెంగాలు ఉద్యమం, మతం కంటే భాష ప్రధానమని గుర్తించింది.
- సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా బంగ్లాదేశ్ ఏర్పడి, "బెంగాలీ భాషను" రాజభాషగా, బోధనా భాషగా నిర్ణయించుకొంది. స్వాతంత్ర్యానంతరం మన దేశానికి ఒక అధికార భాషను (ఒక జాతీయ భాషను) నిర్ణయించాలన్నప్పుడు, కొంతమంది నాయకులు మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో పేర్కొన్న మొత్తం 18 భాషలను అధికార భాషలుగా (జాతీయ భాషలుగా) ప్రకటించాలన్నారు.
- ఇది స్విట్జర్లాండ్ (స్విట్జర్లాండ్‌లో జర్మనీ, ఇటాలియన్, ఫ్రెంచి, మూడూ అధికార భాషలే) వంటి చిన్న దేశాల్లో సాధ్యమవుతుందేమో గాని, మనదేశం లాంటి పెద్ద దేశాలకు సాధ్యపడదని భావించిన కొందరు, వివిధ భాషలు, మతాలు, కులాలు గల ప్రజలు నివసిస్తున్న మనదేశంలో జాతీయ సమైక్యతను కాపాడటానికి ఒక భాష మాత్రమే అధికార భాషగా ఉండాలనే ఉద్దేశ్యంతో, మన దేశంలో అప్పటికే ఎక్కువమంది ప్రజలు మాట్లాడే హిందీని అధికార భాషగా (జాతీయ భాష) గుర్తించారు.
- మనదేశ స్వాతంత్ర్యానికి, జాతిపిత మహాత్మాగాంధీజీ కారణం కాగా, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ ఫలితంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. 1953 నవంబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. కాని అధికార భాషగా తెలుగును ప్రభుత్వం అమలుపరచలేకపోయింది.
- మొట్టమొదట తెలుగును అధికార భాషగా అమలు జరపాలని ఆంధ్ర అసెంబ్లీలో 29-9-1955వ తేదీన వావిలాల ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. కానీ ఆయన ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదించలేదు. తాలూకా స్థాయిలో తెలుగును అధికార భాషగా అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.
- నిజాం పాలనలో ఉర్దూభాష అధికార భాషగా ఉండేది. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో మాడపాటి హనుమంతరావు నాయకత్వంలో ఆంధ్రభాషాభివృద్ధికి, ఆంధ్రప్రజల సముజ్జీవనానికి, ఆంధ్రోద్యమం నడిచి తెలుగు భాషాభివృద్ధికి, సంస్కృతీ పరిరక్షణకు మహోద్యమాలు నడిచాయి.
- విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి అయ్యదేవర కాళేశ్వరరావు ఆధ్వర్యంలో 1961లో పరిపాలనకు సంబంధించిన పారిభాషిక పదకోశం వెలువడింది.
- వావిలాల గోపాలకృష్ణయ్య తొమ్మిదిసార్లు అనధికార బిల్లు రూపంలోనూ, తీర్మానం రూపంలోనూ, తెలుగు అధికార భాషగా ఉండాలని అదే పనిగా అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ వచ్చారు. చివరకు 1964లో తెలుగును అధికార భాషగా ఆమోదించడానికి ప్రతిపాదించే బిల్లును అచ్చువేయడానికి ప్రభుత్వం అంగీకరించింది.

## అధికార భాషగా తెలుగు అమలుకు జరిగిన కృషి పరిణామ క్రమం :

- భారత రాజ్యాంగంలోని 345వ అధికరణం, తమ తమ ప్రాంతీయ భాషలకు అధికార భాషలుగా స్వీకరించడానికి రాష్ట్రాలకు అధికారమిచ్చింది. దాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ శాసన విభాగం 1966లో అధికార భాషా శాసనాన్ని తయారుచేసింది.
- సెలక్టో కమిటీ స్థాయిలో ఆనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, నాటి విద్యామంత్రి పి.వి.నరసింహారావు అనధికార బిల్లుకు బదులు అధికారిక బిల్లును ప్రతిపాదించటానికి నిశ్చయించారు. ఆ క్రమంలో అధికార భాషా బిల్లును 23-3-1966వ తేదీన శాసన సభలోనూ, 1-4-1966వ తేదీన శాసన మండలిలోనూ ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. అంటే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన సుమారు పది సంవత్సరాలకు తెలుగు అధికార భాషా చట్టం తేవడం జరిగింది.
- 1966వ సంవత్సరంలో అధికార భాషా శాసనంలో ప్రతిపాదించిన సూచనలు ఎంతవరకు అమలు జరిగాయో, వాటి ప్రగతి ఏ విధంగా ఉందో పరిశీలన చేయడానికి ప్రభుత్వం పి.వి. నరసింహారావు అధ్యక్షతన 1967లో ఒక సమీక్షా సంఘాన్ని నియమించింది. ఆ సంఘం 1970-71లో "శాసనంలోని నిబంధన మేరకు అధికార భాషగా తెలుగు అమలుకు వెంటనే భాషా కమీషన్ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.
- పరిపాలనా భాషగా తెలుగుభాషా స్వరూపం నిర్ణయించడానికి పింగళి లక్ష్మీకాంతం అధ్యక్షులుగా ఒక సంఘం ఏర్పాటయింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అధికార భాషగా వాడాలని 1968 ఉత్తర్వు వెలువడినా, భాషా చట్టంలో నిబంధనలున్నా, ప్రయోజనం కనిపించలేదని 1974 మార్చి 5వ తేదీన సాధారణ పరిపాలన శాఖలో అధికార భాషా విభాగాన్ని ఏర్పాటు చేశారు. మార్చి 19వ తేదీన వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షులుగా "అధికార భాషా సంఘం" అనే పేరుతో ఒక సంస్థను ప్రభుత్వ శాఖగా ఏర్పాటుచేశారు.
- 1974 మార్చి 24వ తేదీ నుంచి (ఆనందనామ సంవత్సరం ఉగాది) రాష్ట్రమంతటా తాలూకా స్థాయిలోనూ, శాసనేతర ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటికి అన్ని శాఖలలోనూ తప్పనిసరిగా తెలుగు వాడాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.
- నండూరి రామకృష్ణమాచార్యులు అధికార భాషా సంఘం అధ్యక్షులుగా తన పదవీకాలంలో జిల్లాల్లో విస్తృత పర్యటనలు జరిపి కార్యాలయాల్లో తెలుగు అమలు గురించి విశేష కృషి చేశారు.
- 1988వ సంవత్సరానికి అధికార భాషా సంఘం అన్ని జిల్లాల పర్యటన ముగిసింది. ఒక్కో జిల్లాలో 3, 4 రోజులపాటు చిన్న, పెద్ద కార్యాలయాలు తనిఖీ చేయడం, ఆఖరిరోజున గెజిటెడ్ ఆఫీసర్లందరినీ కలెక్టరుగారి అధ్యక్షతన సమావేశపరచడం, ఈ పర్యటనలో ముఖ్యమైంది. ఈ విధంగా ప్రతి జిల్లాలో 150 నుంచి 200 వరకు అధికారులను సంఘం ప్రత్యక్షంగా కలిసి తన సందేశాన్ని వినిపించింది. సంఘ కార్యదర్శి కలెక్టరు కార్యాలయ సిబ్బందికి ఒక శిక్షణా గోష్ఠి నిర్వహిస్తూ వచ్చారు.
- డాక్టర్ పరుచూరి గోపాలకృష్ణ పదవీకాలంలో పెద్ద పెద్ద పట్టణాలలో సభలు నిర్వహించి, మూడు నిమిషాలు "ఆంగ్ల పదాలు ఉపయోగించకుండా ఏదేని ఒక అంశంపై తెలుగులో మాట్లాడడం" అనే పోటీలు పెట్టి, తెలుగుభాషాభివృద్ధిని ప్రోత్సహించారు, ప్రస్తుతం ఈ సంఘం తెలుగు అమలుకు తనవంతు కృషి చేస్తోంది.

## అధికార భాషగా తెలుగు అమలు - తెలుగు అకాడమీ పాత్ర :

- తెలుగు అకాడమీ తెలుగురాని ఉద్యోగుల ఉపయోగార్థం 1969 నుంచి తెలుగు తరగతులు నిర్వహిస్తూనే ఉంది. ఇది నిరంతర కార్యక్రమం.
- తెలుగు అకాడమీ సుమారు 27,600 పదాలతో పరిపాలన న్యాయపదకోశం (1980) వెలువరించింది.
- కార్యాలయ ఉద్యోగులు నిత్యం జరిపే ఉత్తరప్రత్యుత్తరాలకు, నోటు ఫైళ్ళు, కరెంటు ఫైళ్ళు, ముసాయిదాలు, నివేదికలకు అత్యవసరమైన సుమారు వెయ్యి పదాలతో ఇంగ్లీషు తెలుగు, చిన్న జేబు సైజు పుస్తకం "కార్యాలయ పదావళి" ఒకటి తయారుచేయించి ప్రచురించడం జరిగింది.
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాన్యువల్‌ను, ఇరవై జిల్లా మునసబుకోర్టు తీర్పులను కూడా అకాడమీ అనువదింపజేసింది.
- 18-3-1988న ప్రారంభమైన 'విభవ' తెలుగు సంవత్సరాన్ని మనరాష్ట్ర ప్రభుత్వం అధికారభాషా సంవత్సరంగా పరిగణించింది. అప్పటి ముఖ్యమంత్రితో సమావేశమైన సమీక్షా సంఘం ప్రభుత్వ శాఖలలో తెలుగు వాడకానికి ఆరు సూత్రాలను సూచించింది.
- ఫైళ్ళలో మాట్లాడే భాషరాయాలి. ప్రజలకు అర్థం కావడమే పరిపాలనా భాష పరమ ప్రయోజనం.
- తెలుగులో అనుకొని తెలుగులోనే రాయాలి. ఇంగ్లీషులో ఉన్న పూర్వ దృష్టాంతపు కాగితాలను మార్గదర్శకంగా తీసుకొని తెలుగులో రాయాలి కాని, వాటిని అనువాదం చేస్తూ తలలు పట్టుకోరాదు.
- తెలుగు పదం వెంటనే స్ఫురించినప్పుడు ఇంగ్లీషు మాటను తెలుగు లిపిలో రాయవచ్చు.

- ఏదైనా ఇంగ్లీషు మాటకు, మన పదకోశాలలో తెలుగు మాట లభ్యం కానప్పుడు దానికి సరైన అనువాదం అనుకొని మనం ఒక తెలుగుమాట రాసినప్పుడు, ఆ ఇంగ్లీషు మాటను కుండలీకరణలో చూపించాలి.
- అధికార భాష అమలును ఎప్పటికప్పుడు సమీక్షించాలి.
- అధికారులు తెలుగు దినపత్రికలు చదవటం అలవాటు చేసుకోవాలి. ఈ అలవాటు వల్ల ఒక రకంగా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.
- విజ్ఞాన, సాంకేతిక, పరిపాలనా, దౌత్య, వాణిజ్య, వ్యవహారాలలో వాడే పదాలు ఏ భాషనుండైనా తనలో ఇముడ్చుకొనే వ్యక్తిత్వం, ప్రస్ఫుటం చేయగల ప్రతిభ అన్ని భారతీయ భాషల కన్నా తెలుగులోనే ఎక్కువగా ఉందని, భారతీయులకు జాతీయభాష నిక్కమైన ప్రయోజనకారిగా ఉండవలసి వచ్చినప్పుడు ఆ గౌరవం పొందటానికి, తెలుగుభాషకు గల అర్హత మరి ఏ ఇతర భారతీయ భాషకూ లేదని, తెలుగు జాతీయ భాష అయితే, ఆధునిక విజ్ఞానం, జాతీయ భాషలోకి అనువదించుకోవడం అత్యంత సులభతరమవుతుందని, ఒక ప్రఖ్యాత విదేశీ శాస్త్రవేత్త జె.బి.యస్. హల్దెన్ అన్నారు.

## ఆంధ్రసారస్వత పరిషత్తు :

- "దేశ భాషలందు తెలుగులెస్స" అని కవి సార్వభౌముడు శ్రీనాథుడు సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలతో పొగిడించుకొన్న మన తెలుగును, చివరకు విదేశీయుడైన సి.పి.బ్రౌన్ తెలుగును "Italian of the East" అని కీర్తించాడు.
- భారతదేశంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగు రెండవస్థానంలో ఉంది.
- ముఖ్యంగా తెలంగాణలో తెలుగు భాషా సాహిత్యాలు నిరాధరణకు గురయ్యాయి. పాఠశాల నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఉర్దూ భాషలోనే బోధన జరిగేది.
- తెలుగుజాతి సంస్కృతిని పునరుజ్జీవింపచేయటానికి లోకనంది నారాయణరావు, బూర్గుల రామకృష్ణారావు, భాస్కరభట్ల కృష్ణారావు వంటి వాళ్ళ నాయకత్వంలో తెలుగు భాషాభిమానులు, తెలుగు సాహితీవేత్తలు కలసి 1943మే 26వ తేదీన "నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్" అనే సంస్థను ఏర్పాటు చేశారు. అనంతరం ఆ సంస్థ ఆంధ్ర సారస్వత పరిషత్తుగా అవతరించింది. ఈ సంస్థకు వాళ్ళు నిర్దేశించుకొన్న ప్రధాన లక్ష్యం "ఆంధ్రభాషా సంస్కృతుల ప్రచారమే".
- "నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు"కు అధ్యక్షులు శ్రీ లోకనంది నారాయణరావు, ప్రధాన కార్యదర్శి బిదురు వెంకటశేషయ్య, కోశాధికారి మాడపాటి హనుమంతరావు. వీరితోపాటు సురవరం ప్రతాపరెడ్డి, సన్నిదానం సత్యనారాయణశాస్త్రి, ఆదిరాజు వీరభద్రరావు, బూర్గుల రామకృష్ణారావు, కాళోజీ నారాయణరావు, మర్రిచెన్నారెడ్డి మొదలైనవారు సభ్యులయ్యారు.
- ఈ క్రమంలోనే 1949 డిసెంబరు నెలలో వరంగల్ జిల్లాలో నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షులుగా, ఒక కవి సమ్మేళనం, భాషోత్సవాలు జరిగాయి.
- ఈ సంస్థకు తొలిపేరు "నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు". స్వాతంత్ర్యానంతరం ఇందులోని 'నిజాంరాష్ట్ర' అనే పదాన్ని తొలగించి 1949లో "ఆంధ్ర సారస్వత పరిషత్తు" అని స్థిరీకరించారు.
- పరిషత్తు పదకొండు సామాజిక విద్యా సంస్థలను, 64వ యోజన విద్యా కేంద్రాలను నడిపింది.
- **తెలుగు పరీక్షల నిర్వహణ :** 1944 నుంచి తెలుగు భాషా వ్యాప్తి, అక్షరాస్యతా వ్యాప్తికోసం, పాఠశాలలకు వెళ్ళి చదువుకోలేని వారి కోసం, ప్రత్యేకంగా తెలుగు కోర్సులను సంస్థ రూపొందించింది. అవి 1) ప్రాథమిక, 2) ప్రవేశిక, 3) విశారద (పూర్వభాగం, ఉత్తరభాగం). ఈ కోర్సులను ప్రభుత్వం గుర్తించింది.
- **ప్రాచ్యకళాశాల స్థాపన :**
  - ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 1965లో తెలుగుభాషా వ్యాప్తికి, బోధనకు పరిషత్తు ప్రాచ్య కళాశాలను స్థాపించింది.
- **తెలుగు పండిత శిక్షణ కళాశాల :**
  - 1964 నుంచి పండిత శిక్షణ కళాశాలను నిర్వహిస్తూ సుమారు నాలుగైదు వేలమంది విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయ శిక్షణ ఇచ్చారు.

☞ **పుస్తక ప్రచురణ :**

- ఈ సంస్థ తెలుగువారికి పనికొచ్చే సుమారు 150 గ్రంథాలకు పైగా ప్రచురించింది.
- సంస్థ ప్రచురించిన సురవరం ప్రతాపరెడ్డి రాసిన "ఆంధ్రుల సాంఘిక చరిత్ర"కు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. "ప్రపంచరాజ్య సర్వస్వం" అనే గ్రంథం మిక్కిలి ప్రశంసలు అందుకొంది.
  డా॥ దివాకర్ల వేంకటావధాని రాసిన "ఆంధ్ర వాఙ్మయ చరిత్ర" డా॥ నేలటూరి వెంకటరమణయ్య రాసిన "ఆంధ్రుల చరిత్ర", డా॥బూర్గుల రామకృష్ణారావు రాసిన "సారస్వత వ్యాసముక్తావళి," శ్రీరాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ రాసిన "శాలివాహన గాథా సప్తశతి సారము" మొదలైన ఎన్నో ప్రసిద్ధమైన ఉత్తమ గ్రంథాలను ఈ సంస్థ వెలువరించింది.

☞ **సాహిత్య - సాంస్కృతిక కార్యక్రమాలు :** పరిషత్తు తెలుగు సాహిత్యం, సంస్కృతుల కోసం కార్యక్రమాలను నిర్వహించింది. వీటిని ముమ్మరంగా చేపట్టడానికి 1973లో సారస్వత వేదిక ఏర్పాటు చేశారు.

☞ దేవులపల్లి రామానుజరావు క్రమంగా కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, 1983 నుంచి 1993 వరకు అధ్యక్షులుగా, ఇంచుమించు నలుబది ఐదు సంవత్సరాలు పరిషత్ అభ్యున్నతికి విశిష్ఠ సేవలందించి, సంస్థకు నూతనోత్తేజం కలిగించి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సంస్థ వికాసానికి బహుముఖంగా శ్రమించినందుకుగాను పరిషత్తు సభాభవనానికి దేవులపల్లి రామానుజరావు పేరుపెట్టారు.

☞ రాష్ట్రంలో స్వంత భవనాలు ఉండి, సాహిత్య సభలు నిర్వహిస్తూ, గ్రంథ ప్రచురణల్ని, పరీక్షల్ని, కళాశాలల్ని నడిపిస్తున్న ఘనత ఒక్క "ఆంధ్ర సారస్వత పరిషత్తు"దే అని ఆచార్య పేర్వారం జగన్నాథం అభిప్రాయపడ్డారు. ఆచార్య సి.నారాయణరెడ్డి వంటివారు ఈ సంస్థకు సారథ్యం వహించారు.

☞ ఆంధ్ర సారస్వత పరిషత్తు 1973 సంవత్సరంలో రజతోత్సవాలను, 1993 సంవత్సరములో స్వర్ణోత్సవాలను, 2004 మార్చి 14, 15 తేదీలలో వజ్రోత్సవాలను జరుపుకొంది.

## తెలుగు విశ్వవిద్యాలయం :

☞ విశాలాంధ్ర రాష్ట్రావతరణకు ముందే తెలుగు విజ్ఞాన సర్వస్వ రంగంలో కృషి చేయడానికి "తెలుగుభాషా సమితి" అనే పేర ఒక ప్రభుత్వేతర సంస్థ ఏర్పడింది.

☞ 1956లో ఆంధ్రప్రదేశ్ "సంగీత నాటక అకాడమీ" స్థాపన జరిగింది. ఇది 1981లో సంగీత, నృత్య, నాటక అకాడమీలు అనే పేర్లతో మూడుగా విడిపోయింది.

☞ 1957 రిజిష్టర్డ్ సొసైటీగా ఏర్పడి సాహిత్య రంగంలో కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అనే సంస్థ మరొకటి ఉండేది.

☞ ప్రవాసాంధ్ర విదేశాంధ్రుల విద్యా, సాంస్కృతిక అవసరాల కోసం 1975లో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని అనుసరించి తెలుగు అంతర్జాతీయ సంస్థ ఏర్పడింది.

☞ 1981లో లలితకళా అకాడమీ, ఎ.పి.థియేటర్ ఇనిస్టిట్యూట్ అండ్ రిఫర్టరీల సమాహారంగా తెలుగు విజ్ఞాన పీఠం ఉండేది.

☞ ఇలా అనేక సంస్థలు నాటకం, సాహిత్య రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో 17-8-1985 నాడు ఒక జి.ఓ. ద్వారా అప్పటి ప్రభుత్వం సంగీత, నృత్య, నాటక అకాడమీలను మూడింటిని తెలుగు విజ్ఞాన పీఠంలో విలీనం చేసింది. 21-6-1985 నాడు సాహిత్య అకాడమీని, 1981లో ఏర్పడిన లలితకళా అకాడమీని, 7-8-1985న అంతర్జాతీయ తెలుగు సంస్థను తెలుగు విజ్ఞాన పీఠంలో విలీనం చేశారు.

☞ 1947లో ఏర్పడిన తెలుగుభాషా సమితి కూడా, కొత్తగా ఏర్పాటుచేసిన తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం చేశారు.

☞ తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతి, లలితకళల వికాసానికి, ఉన్నతస్థాయి శిక్షణ, పరిశోధన, ప్రచురణ రంగాల్లో విశేషంగా కృషి చేయాలని ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించింది.

☞ ప్రాంతీయ స్థాయిలో ఒక భాషను, ఆ భాషలో సుసంపన్నమైన సాహిత్యాన్ని, సంస్కృతిని, కళలను, జానపద విజ్ఞానాన్ని ప్రాతిపదికగా చేసుకొని, వాటి పురోగతికి దేశంలో ఏర్పడ్డ రెండవ విశ్వవిద్యాలయమిది. (మొదటిది తమిళ విశ్వవిద్యాలయము)

## తెలుగు విశ్వవిద్యాలయం రూపురేఖలు, స్వరూపం :

☞ ఈ లక్ష్యాల సాధనకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇస్తూ కింది పీఠాలు (ప్రాంగణాలు) ఏర్పాటు చేశారు.

i) హైదరాబాదు ప్రాంగణం (కేంద్రం) – భాషాభివృద్ధి పీఠం, లలితకళా పీఠం
ii) రాజమండ్రి ప్రాంగణం – సాహిత్యం
iii) శ్రీశైలం ప్రాంగణం – చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్రం
iv) వరంగల్ ప్రాంగణం – జానపద, గిరిజన విజ్ఞానం
v) కూచిపూడి ప్రాంగణం – నృత్యం

### i) హైదరాబాదు ప్రాంగణం (కేంద్రం) :

✪ ఇక్కడ మూడు పీఠాలు, నాలుగు కేంద్రాలు, రెండు విభాగాలు ఉన్నాయి.

అ) **పీఠాలు :** హైదరాబాదు ప్రాంగణంలో 3 పీఠాలు పనిచేస్తున్నాయి.

**భాషాభివృద్ధి పీఠం :** దీనిలో మూడు విభాగాలు ఉన్నాయి. అవి : 1) నిఘంటు నిర్మాణశాఖ, 2) భాషా ప్రణాళిక, నవీకరణశాఖ, 3) భాషాశాస్త్ర శాఖ, జర్నలిజం శాఖలున్నాయి.

**లలితకళా పీఠం :** లలితకళా పీఠంలో 1) సంగీతం (గాత్రం), 2) నృత్యం, రంగస్థల కళ, 3) జానపద కళలు, 4) శిల్పం చిత్రలేఖనం, 5) భాష, 6) సంస్కృతి, 7) వాద్య సంగీతశాఖ అనే విభాగాలు ఏర్పాటు చేశారు.

**సామాజిక తదితర శాస్త్రాల పీఠం :** ఈ పీఠంలో రెండు శాఖలున్నాయి. 1) కమ్యూనికేషన్ & జర్నలిజం, 2) జ్యోతిష్యం.

ఆ) **కేంద్రాలు :** హైదరాబాదు ప్రాంగణంలో నాలుగు కేంద్రాలున్నాయి. అవి : 1) తులనాత్మక అధ్యయన కేంద్రము, 2) అంతర్జాతీయ తెలుగు కేంద్రం, 3) దూరవిద్యా కేంద్రం, 4) కొమ్మరాజు వేంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం (పూరపు తెలుగుభాషా సమితి).

ఇ) **విభాగాలు :** ఇందులో 1) ప్రచురణల విభాగం, 2) గ్రంథాలయ విభాగం ఉన్నాయి.

**ii) రాజమండ్రి ప్రాంగణం :** ఇక్కడ మూడు శాఖలు పనిచేస్తున్నాయి. అవి : 1) సాంప్రదాయ సాహిత్యశాఖ, 2) ఆధునిక సాహిత్య శాఖ, 3) దేశీ సాహిత్య శాఖ.

**iii) శ్రీశైలం ప్రాంగణం :** ఇక్కడ చరిత్ర – సంస్కృతి – పురావస్తు పీఠం ఉంది. ఇందులో 1) తెలుగువారి చరిత్ర – సంస్కృతిశాఖ, 2) శాసనలేఖన శాఖ, 3) పురావస్తు, వాస్తుశాస్త్ర – శాఖ అనే శాఖలున్నాయి.

**iv) వరంగల్ ప్రాంగణం :** ఇక్కడ "జానపద గిరిజన విజ్ఞాన పీఠం" ఉంది.

**v) కూచిపూడి ప్రాంగణం :** ఇక్కడ "శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం – కూచిపూడి నృత్య పీఠం" ఉంది.

## ప్రచురణలు :

☞ వివిధ రంగాలలో అత్యున్నత శిఖరాలందుకున్న, 33 మంది మహానుభావుల ఆదర్శజీవిత చరిత్రలను "తెలుగు వైతాళికులు" అనే శీర్షిక క్రింద 33 మోనోగ్రాఫులు ప్రచురించింది.

☞ 1995 నుంచి క్రమం తప్పకుండా ప్రతీ సంవత్సరం "తెలుగు కథలు" అనే పేరుతో కథానికల సంకలనాలు ప్రచురిస్తోంది.

☞ సౌజన్యమూర్తుల ఆర్థిక సహాయంతో "వందగ్రంథాల సౌజన్య ప్రచురణలు" శీర్షికన గ్రంథ ప్రచురణ చేపట్టింది.

## విస్తరణ సేవా విభాగం :

☞ పలువురు ప్రముఖులు అందించిన నిధి నుండి ఏటా కొంత ధర్మనిధి పురస్కారాలుగా ప్రధానం చేయడం జరుగుతోంది.

☞ సాహిత్యంలోను, ఇతర కళారంగాల్లోను దశాబ్దాలపాటు అవిరళ కృషి చేసిన ప్రముఖులను 50 వేల రూపాయల నగదు బహుమతితో, విశిష్ట పురస్కారాలను ప్రధానం చేస్తోంది.

☞ ఏటా పన్నెండు మంది సాహితీ కళామూర్తులను ప్రతిభా పురస్కారాలతో సత్కరించటం జరుగుతోంది.

☞ 1000కి పైగా చిత్రకళా ఖండాలతో తెలుగుజాతి మ్యూజియాన్ని కూడా నిర్వహిస్తోంది.

- ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు కారకుడైన నందమూరి తారక రామారావు పేరుతో ఒక ఆడిటోరియం నిర్మించింది.

**డాక్యుమెంటేషన్ :**

- తెలుగువారికి ముఖ్యంగా, రాబోయే తరాలవారికి ఎంతో ప్రయోజనకరంగా ఉండే డాక్యుమెంటేషన్ ప్రాజెక్టును తెలుగు విశ్వవిద్యాలయము ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.
- దేవులపల్లి రామానుజరావు, బి.రామరాజు, టేకుమళ్ళ కామేశ్వరరావు, బెజవాడ గోపాలరెడ్డి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, మహీదర రామమోహనరావు. జస్టిస్ ఓబుల్‌రెడ్డి, గుమ్మడి వెంకటేశ్వరరావు, కాసు బ్రహ్మానందరెడ్డి, ఎన్.జి.రంగా మొదలైన మొత్తం 40 మంది ప్రముఖులపై డాక్యుమెంటేషన్ చేయడం జరిగింది.

### ప్రవాసాంధ్రుల కోసం చేపట్టిన కార్యక్రమాలు :

- కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒరిస్సా వంటి రాష్ట్రాలలో అమెరికా, మలేషియా, మారిషస్, దక్షిణాఫ్రికా, కెనడా, బ్రిటన్, బర్మా తదితర దేశాల్లో తెలుగు సంఘాలు ఎంతో ఉత్సాహంగా తెలుగు విశ్వవిద్యాలయం చేపట్టే కార్యక్రమాల్లో పాలుపంచుకొంటున్నాయి.
- ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న పాఠశాలల్లో తెలుగు బోధిస్తున్న అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం కోసం, బొంబాయి, ఒరిస్సా రాష్ట్రంలోని బరంపురం, పశ్చిమబెంగాల్‌లోని టిట్లాగర్, కర్నాటకలోని గంగావతి తదితర ప్రాంతాలలో పునశ్చరణ తరగతులు నిర్వహించింది.
- పాఠశాలలకు పఠన సామాగ్రి, బోధనోపకరణాలు అందజేయడంతోపాటు, ఇతర రాష్ట్రాలలో, విదేశాల్లో తెలుగువారి పిల్లలు ప్రాథమిక స్థాయిలో తెలుగును సులభంగా నేర్చుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బాపు, రమణ రూపొందించిన 14 కేసెట్లు గల వీడియో పాఠాలను ఉచితంగా ఒహుకరించడం జరుగుతోంది.

## మాతృభాషా బోధన - లక్ష్యాలు - స్పష్టీకరణాలు

- మాతృభాషా బోధన ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకొని వాచకాలు (Text Books) తయారుచేస్తారు.
- బోధనాంశాలు విద్యార్థులు సాధించవలసిన లక్ష్యాలు (Objectives)ను నిర్ణయించుకోవడానికి తోడ్పడతాయి.
- ఈ లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులకు ఉపయోగపడే మానసిక చర్యలను, అవయవిక చర్యలను స్పష్టీకరణాలు (Specifications) అంటారు.
- బోధన లక్ష్యాలను సూక్ష్మాతి సూక్ష్మ ప్రవర్తనల రూపంలో వివరించేవి స్పష్టీకరణాలు.
- ఒక్కో చిన్న అంశాన్ని విద్యార్థి తెలుసుకొని సొంతం చేసుకోవడం ద్వారా అతడిలో కలిగే ప్రవర్తనా మార్పులను స్పష్టీకరణం అంటారు.
- స్పష్టీకరణం ఒక సూక్ష్మ లక్ష్యం అని అర్థం.
- స్పష్టీకరణాలు వివృత లక్ష్యాలని (Open Objective), సంవృత లక్ష్యాలని (Closed objective) విభజించవచ్చు.
- వివృత లక్ష్యం పలు వ్యాఖ్యలకు నోచుకుంటుంది.
- సంవృత లక్ష్యం ఒకే వ్యాఖ్యకు నోచుకుంటుంది.

  **ఉదా : వివృత లక్ష్యం** – విద్యార్థులు సవర్ణదీర్ఘ సంధి ఏర్పడే విధాన్ని గుర్తిస్తారు.

  **సంవృత లక్ష్యం** – విద్యార్థులు రామాలయం అనే పదంలోని సంధిని సవర్ణదీర్ఘ సంధి అని గుర్తిస్తారు.

- మన రాష్ట్ర విద్యాపరిశోధన సంస్థవారు బెంజిమిన్ బ్లూమ్ ప్రతిపాదించి బోధన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని 1972-73 ప్రాంతాల్లో బోధన లక్ష్యాలను సిద్ధం చేశారు.
- ఒకటి నుండి పదో తరగతి వరకు మన రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో మాతృభాష బోధన జరిపే ఉపాధ్యాయులు దృష్టిలో ఉంచుకోవాల్సిన లక్ష్యాల్లో – జ్ఞానం, అవగాహనం, వాగ్రూప నైపుణ్యం, లిఖితరూప నైపుణ్యం, భాషాభిరుచి, రసానుభూతి, సంస్కృతి సంప్రదాయాలు, సృజనాత్మకశక్తి, సముచిత మనోవైఖరులు, భాషాంతరీకరణ సామర్థ్యం అనే పది అంశాలున్నాయి.

### ప్రాథమిక దశలో మాతృభాషా బోధన లక్ష్యాలు - స్పష్టీకరణాలు :

**శ్రవణం :**

- వివిధ ధ్వనులను స్పష్టంగా వినడం.
- ధ్వనుల మధ్య బేధాలను గుర్తించడం.

- ✪ విన్న పదాలు, వాక్యాలను బట్టి అర్థాలు, భావాలు గ్రహించడం. ఊనిక, స్వరాలను గుర్తించడం.
- ✪ అల్ప ప్రాణాలు, మహాప్రాణాక్షరాల ఉచ్ఛారణను గ్రహించడం.

**భాషణం :**

- ✪ స్పష్టంగా మాట్లాడటం
- ✪ స్వరం స్పష్టంగా ఉండడం
- ✪ ఉచ్ఛారణ స్పష్టంగా ఉండడం
- ✪ నిర్దుష్టంగా మాట్లాడడం
- ✪ ఉచ్ఛారణ దోషాలు లేకుండా మాట్లాడటం
- ✪ భాషా దోషాలు లేకుండా మాట్లాడటం (వాక్య నిర్మాణ దోషాలు)
- ✪ సందర్భానికనుగుణంగా మాట్లాడడం
- ✪ విషయదోషాలు లేకుండా మాట్లాడటం
- ✪ సభాకంపం లేకుండా ధైర్యంగా మాట్లాడటం
- ✪ సముచిత వేగంతో ధారాళంగా మాట్లాడటం

**పఠనం :**

- ✪ స్పష్టంగా చదవడం
- ✪ అర్థవంతంగా చదవడం
- ✪ ఉచ్ఛారణ దోషరహితంగా చదవటం
- ✪ విరామ చిహ్నాలు పాటిస్తూ చదవటం
- ✪ విషయ దోషాలు దొర్లకుండా చదవడం
- ✪ విషయంలో భావానుగుణంగా చదవడం
- ✪ సముచిత వేగంతో ధారాళంగా చదవడం

**లేఖనం :**

- ✪ స్పష్టంగా రాయడం
- ✪ దస్తూరి అందంగా ఉండేలా రాయడం
- ✪ వర్ణక్రమ దోషాలు లేకుండా రాయడం
- ✪ వాక్య నిర్మాణ దోషాలు లేకుండా రాయడం
- ✪ విషయ దోషాలు లేకుండా రాయడం
- ✪ సముచిత వేగంతో ధారాళంగా రాయడం
- ✪ రచనలు పేరాలుగా విభజించి రాయడం

**జ్ఞానం :**

- ✪ ఉచ్చరించే వివిధ ధ్వనులను, ధ్వనులకు సంబంధించిన వర్ణాలను జ్ఞప్తికి తెచ్చుకొనడం/గుర్తించడం.
- ✪ పదాలను అర్థాలను, జ్ఞప్తికి తెచ్చుకోవడం/గుర్తించడం.
- ✪ పాఠ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడం/గుర్తించడం.

**అవగాహన :**

- ✪ ధ్వనులకు – ధ్వనులకు మధ్య ఉచ్ఛారణలోని పోలికలు, తేడాలు గ్రహించడం. (క–గ, చ–జ, క–ఖ, చ–ఛ....)
- ✪ వర్ణాలకు – వర్ణాలకు మధ్య ఆకారంలోని పోలికలు, తేడాలు గ్రహించడం.
- ✪ పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు చెప్పడం.
- ✪ పాఠ్యాంశ సందర్భం చెప్పడం.

**ఆనందానుభూతి :**

- ☞ లయాత్మకమైన పద్యాలు, గేయాలు, వాక్యాలు – విన్నప్పుడు ఆనందం పొందడం.
- ☞ లయాత్మకమైన పద్యాలు, గేయాలు, వాక్యాలు – చదివినపుడు ఆనందం పొందడం.
- ☞ ఉల్లాసం కలిగించే కథలు వింటున్నప్పుడు ఆనందం పొందడం.
- ☞ ఉల్లాసం కలిగించే కథలు ఇతరులకు చెప్పేటప్పుడు ఆనందం పొందడం.
- ☞ అందమైన చిత్రాలు, ఇతర బోధనోపకరణాలు చూసి ఆనందించగలగడం.
- ☞ భాషా క్రీడలలో పాల్గొని ఆనందాన్ని పొందడం.

ప్రాథమిక దశలో జ్ఞానం, అవగాహన, ఆనందానుభూతి లక్ష్యాలుగా చెప్పుకున్నా శ్రవణ భాషణ, పఠన, లేఖనాలనే భాషా నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా విద్యార్థుల భాషా పాటవాన్ని అభివృద్ధిపరచవచ్చు.

## ఉన్నత, ప్రాథమిక (మాధ్యమిక) సెకండరీ దశలలో మాతృభాషా బోధన లక్ష్యాలు :

- **జ్ఞానం :** జ్ఞానం అన్న పదం Knowledge అనే ఆంగ్ల పదానికి సమానార్థ బోధకం.
  - ✪ స్థూలంగా జ్ఞానం విషయజ్ఞానం, భాషా జ్ఞానం, సాహిత్య జ్ఞానం అని మూడు విధాలు.
- **విషయ జ్ఞానం :** విషయజ్ఞానంలో పాఠ్యాంశ విషయం, పాఠ్యాంశ పూర్వకథ, పాఠ్యాంశ పరకథ, పాఠ్యాంశ సందర్భం, పాఠ రచయిత, పాఠ నేపథ్యం మొదలైన అంశాలు ఉంటాయి.
- **భాషా జ్ఞానం :** భాషా జ్ఞానంలో పదాలు, సంధులు, సమాసాలు, వ్యుత్పత్త్యర్థాలు, నానార్థాలు, పర్యాయ పదాలు, ప్రకృతి వికృతులు, జాతీయాలు, లింగ, వచన, కాల సంబంధ వాచకాలు మొదలైన భాషా సంబంధ అంశాలు చేరతాయి.
- **సాహిత్య జ్ఞానం :** సాహిత్య జ్ఞానంలో పాకం, ఛందస్సు, రసం, అలంకారం, రీతి, శైలి, పాఠ స్వరూపం (గద్యం, పద్యం, నాటకం), ప్రక్రియ మొదలయిన అంశాలు భాగాలు. ఈ అంశాలన్నీ కలిస్తే జ్ఞానం.
- జ్ఞప్తికి తెచ్చుకోవడం, గుర్తించడం అనే రెండు క్రియల ద్వారా విద్యార్థులు జ్ఞానరాశిని తమ సొంతం చేసుకొంటారు. అయితే జ్ఞప్తికి తెచ్చుకోవడం అన్నది ఇతరుల ప్రమేయం లేకుండా కేవలం మనో క్రియ ద్వారా మాత్రమే జరిగితే, గుర్తించడం అనేది జ్ఞానేంద్రియాల సాయంతో జరుగుతుంది. ఈ రెండు విధాలైన ప్రవర్తనలు కనబరిస్తే విద్యార్థుల జ్ఞానరాశి ఇనుమడిస్తుంది.

## అవగాహన :

- అవగాహనను (understanding) అవబోధం అంటారు. జ్ఞప్తికి తెచ్చుకున్న, గుర్తించిన జ్ఞానాంశాలను అర్థం చేసుకోవడాన్ని అవగాహనం అంటారు. విద్యార్థులు అవగాహన చేసుకున్నారు అని చెప్పడాన్ని క్రింది స్పష్టీకరణాలు విశదం చేస్తాయి.

## స్పష్టీకరణలు :

- పోలికలు, బేధాలు చెప్పడం. (ఉపమానానికి, ఉపమేయానికి ఉన్న సమాన లక్షణాలు. రకరకాల అంశాల మధ్య ఉన్న బేధాలు మొదలయినవి... ఛందస్సు, అలంకారాలు, రసాలు, రీతులు, పాకాలు, గుణాలు మొదలయిన సాహిత్యాంశాలలో అంతర్గతంగా ఉన్న పోలికలు, తేడాలు)
- గంభీర భావాలను వివేచించడం ('ఎందుకు' మొదలైన ప్రశ్నలకు విద్యార్థులు సొంతంగా ఆలోచించి చెప్పడం)
- నేర్చిన విషయానికి తగిన సొంత ఉదాహరణల్ని ఇవ్వడం (మంచి మనుషులకు గాంధీజీ, శిబి చక్రవర్తి మొదలయిన వారిని ఉదహరించడం)
- నేర్చిన విషయాలను సూచిత క్రమంలో వర్గీకరించడం.
- పద ప్రయోగం చేయడం, సారాంశం/తాత్పర్యం చెప్పడం.
- సందర్భం చెప్పడం – సందర్భ సహిత వ్యాఖ్య చేయగలగడం.
- జరగబోయే కథను ముందే ఊహించడం.
- వివరించడం, విశ్లేషించడం, సంక్షేపించడం, వివేచించడం.
- అంశాల మధ్య సంబంధాలను స్థాపించడం.
- విషయాల మధ్య ఉన్న పరస్పర కార్యకారణ సంబంధాన్ని గ్రహించడం.
- "అవగాహన"ను కూడా విషయావగాహన, భాషావగాహన, సాహిత్యావగాహన అని మూడు రకాలుగా విభజించవచ్చు.
- కేవలం పదాలకు అర్థాలు చెప్పగలగడం 'భాషా జ్ఞానం' మాత్రమే. కాని ఆయా పదాల అంతరార్థం గురించి, ప్రయోగ వైచిత్రిని గురించి గ్రహించగలిగితే అది భాషావగాహన అవుతుంది.
- కేవలం కవి పేరు, గ్రంథం పేరు, సమకాలికుల సమాచారం విద్యార్థి చెప్పగలిగితే అది సాహిత్య జ్ఞానం.
- కవుల వ్యక్తిత్వాలు, గ్రంథాలు, శైలి, రసం, గుణాలకు సౌమ్యబేధాలు చెప్పగలగడం, రచనలో రచయిత ఆత్మీయతను దర్శించగలగడం మొదలయినవి "సాహిత్య అవగాహన". ఆలోచనకు అందే భావాలన్నీ "విషయ అవగాహన"కు చెందినవే.

## ఆనందానుభూతి లేదా రసానుభూతి :

- చదువుతున్నప్పుడు, చెబుతున్నప్పుడు, వింటున్నప్పుడు, పాడుతున్నప్పుడు ఉదాత్తమైన పద్యాలు, గేయాలు, వచన కవితలు వగైరా ప్రక్రియలలోని లయను ఆనందించడం.
- అర్థ బేధాలను గ్రహించడం.

☞ విషయంలోని విశేష భావాలు, రచనలోని సొగసులు, ఆనందం కలిగించే సన్నివేశాలు మనసులో భావించుకొని ఆనందించడం.

☞ పాఠ్యాంశాల్లోని రసవంతమైన ఘట్టాలను తెలుసుకోవడం.

☞ రచయిత ప్రతిభను, వస్తువు గొప్పతనాన్ని, శిల్ప ప్రాధాన్యాన్ని హృదయపూర్వకంగా ప్రశంసించడం.

☞ శైలీ బేధాలను గ్రహించడం.

☞ తన్మయత్వం పొందడం.

రసం, శైలి, రీతి, పాకం, గుణం అలంకారాలలోని పోలికలు, బేధాలు గమనించడం కూడా ఆనందానుభూతికి స్పష్టీకరణాలుగా భావించవచ్చు. కాని "పోలికలు, తేడాలు గమనించడం", "అంతరార్థాలు గ్రహించడం" అనేవి కూడా అవగాహనకు చెందిన స్పష్టీకరణాలే. పోలికలు, బేధాలు, అంతరార్థాలు గ్రహించినవాడు ఆ రచనలో తన్మయుడైతే, రచయితను శ్లాఘిస్తే 'ఆనందానుభూతి' స్థాయికి చేరినట్లు.

## నైపుణ్యాలు :

☞ ఈ నైపుణ్య లక్ష్యాన్ని పఠన నైపుణ్యం, వాగ్రూప వ్యక్తీకరణ నైపుణ్యం, లిఖితరూప వ్యక్తీకరణ నైపుణ్యం అని విభజించవచ్చు.

### పఠన నైపుణ్యం :

- ✪ స్పష్టంగా వివిధ ధ్వనుల్ని చదవడం.
- ✪ నిర్దిష్టంగా (శబ్దదోషాలు, భాషా దోషాలు లేకుండా) చదవడం.
- ✪ విషయ దోషాలు దొర్లకుండా చదవడం (ఉన్న పదాలు వదలకూడదు. లేనివి చదవకూడదు).
- ✪ సముచిత వేగంతో ధారాళంగా చదవడం.
- ✪ సమత ఉండేలా చదవడం (సాధారణంగా అక్షరానికి అక్షరానికి మధ్య సమాన వ్యవదానం, అలాగే పదానికి పదానికి మధ్య సమాన వ్యవదానం, వాక్యాల మధ్య సమాన వ్యవదానం ఇవ్వడం, అలాగే ధ్వనులన్నీ సమాన స్వర స్థాయిలో పలకడం).
- ✪ భావానుగుణమైన వాచికాబినయంతో విరామ చిహ్నాలు, ఊనిక, స్వరబేధం పాటిస్తూ చదవడం.
- ✪ ప్రక్రియానుగుణంగా చదవడం (పద్యాన్ని పద్యంగా, గేయాన్ని గేయంగా, వచనాన్ని వచనంగా)
- ✪ అర్థవంతంగా చదవడం.
- ✪ అవసరమున్నచోట్ల పదవిభాగం చేస్తూ చదవడం.
- ✪ తక్కువ సమయంలో ఎక్కువ విషయాన్ని గ్రహించడానికి మౌనంగా చదవడం.

### లిఖితరూప వ్యక్తీకరణ (నైపుణ్యం) :

ఈ లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణాలు కింది విధంగా ఉంటాయి.

- ✪ స్పష్టంగా దోషరహితంగా రాయడం.
- ✪ రచనను పేరాలుగా విభజించి రాయడం.
- ✪ వివిధ శైలులలో రాయడం.
- ✪ అందంగా రాయడం.
- ✪ విరామ చిహ్నాలను పాటిస్తూ రాయడం.
- ✪ సందర్భోచితంగా రాయడం.
- ✪ వేగంగా రాయడం.

### వాగ్రూప వ్యక్తీకరణ (నైపుణ్యం) :

- ✪ స్పష్టంగా మాట్లాడటం
- ✪ ఉచ్చారణ దోషాలు లేకుండా మాట్లాడటం.
- ✪ సముచిత వేగంతో మాట్లాడటం - ధారాళంగా మాట్లాడటం.
- ✪ సభాంకంపం లేకుండా మాట్లాడటం.
- ✪ నిర్దుష్టంగా మాట్లాడటం
- ✪ విషయ దోషాలు దొర్లకుండా మాట్లాడటం.
- ✪ భావానుగుణంగా మాట్లాడటం.
- ✪ అర్థవంతంగా మాట్లాడటం.

## సృజనాత్మక శక్తి - స్పష్టీకరణాలు :

☞ ఈ లక్ష్యం స్వతంత్ర రచనా శక్తికి సంబంధించినది.

☞ నేర్చిన పాఠానికి కొత్త శీర్షికను నిర్ణయించడం.

☞ అసంపూర్ణ రచనలు పూరించడం.

☞ కథలు, కవితలు, నాటకాలు, నాటికలు, నవలలు మొదలయినవి వివిధ ప్రక్రియల్ని సొంతంగా రచించడం.

- తెలిసిన పాఠ్యాంశాల్ని వీలైన ఇతర ప్రక్రియల్లోకి మార్చి రాయగలగడం.
- నేర్చిన కథలను బట్టి, సామెతలను బట్టి కొత్త కథలు రాయడం.
- రచనలో నుడికారపు సొంపును ప్రదర్శించడం.
- వ్యవహారంలోని సహజమైన పలుకుబడులు, సామెతలు, అలంకారాలు, దృష్టాంతాలు వంటి వాటిని గ్రహించి, భావానుగుణమైన భాషను, నడకను ప్రయోగించి స్వీయరచనా శైలి ఏర్పరచుకోవడం మొదలైనవి.

### భాషాభిరుచి - స్పష్టీకరణాలు :

- పాఠ్యాంశానికి సంబంధించిన మూలగ్రంథాన్ని చదవడం.
- బహుగ్రంథ పఠనం చేయడం.
- కవులను, రచయితలను, పండితులతో సమావేశం కావడం.
- సారస్వత సమావేశాలు నిర్వహించడం, పాల్గొనడం.
- పద్యాలను, గేయాలను, ఉత్తమ గద్య భాగాలను దారణ చేయడం.
- నిర్మాణాత్మక, విమర్శనాత్మక దృష్టి పెంపొందించుకోవడం మొదలయినవి. (ఈ లక్ష్యాన్ని కొందరు విద్యావేత్తలు "సాహిత్యాభిరుచి" అనికూడా అంటున్నారు.

### సముచిత మనోవైఖరులు - స్పష్టీకరణాలు :

- ఆర్ద్రతాగుణంతో కూడిన ఆలోచనలను పెంపొందించుకోవడం.
- నేర్చిన విషయానికి అనుగుణమైన సత్ప్రవర్తనను పెంపొందించుకోవడం.
- కవుల్ని, రచయితల్ని, కళాకారులను గౌరవించడం.
- మాతృభాషా సాహిత్యాలతోపాటు ఇతర భాషా సాహిత్యాలను కూడా ఆదరించడం.
- విమర్శను సహృదయతతో స్వీకరించడం.
- మూఢాచారాలు పాటించకుండా హేతుబద్ధంగా జీవించడం.
- సహకార దృక్పథం, సామాజిక చైతన్యంతో కూడిన మానవతా వైఖరితో నడుచుకోవడం.

### సంస్కృతి సంప్రదాయాలు - స్పష్టీకరణాలు :

- వివిధ రచనలలోని ఆచార వ్యవహారాలను తెలుసుకోవడం.
- రచనలలోని కాలభేద ప్రభావాలను అవగతం చేసుకోవడం.
- పురాణాలు, ఇతిహాసాల్లోని విశేషాలను గ్రహించడం.
- భారతీయ సంస్కృతిని, తెలుగు సంస్కృతిని వివరించడం.
- రచనలలోని నీతిని గ్రహించడం మొదలయినవి.

### భాషాంతరీకరణ సామర్థ్యం :

- ఈ సామర్థ్యాన్ని అనువాద సామర్థ్యం అని, అనువదించే శక్తి అని అంటారు.

#### స్పష్టీకరణలు :

- ఉభయ భాషల్లోని వాక్యనిర్మాణ పద్ధతులను గ్రహించడం.
- ఉభయ భాషల్లోని లోకోక్తులు, జాతీయాలు, పారిభాషిక పదాలను అవసరానుగుణంగా ఎంపిక చేయడం.
- ఉభయ భాషా రచయితల ఆత్మీయతను అనుసరించడం.
- ఆయా భాషల సంస్కృతిని దృష్టిలో ఉంచుకోవడం మొదలయినవి.

## అనువర్తిత ప్రశ్నలు :

- విద్యార్థులు రామాలయం అనే పదంలోని సంధి సవర్ణదీర్ఘ సంధి అని గుర్తిస్తారు. **(జ్ఞానం)**
- విద్యార్థులు సవర్ణదీర్ఘ సంధి అ + ఆల మధ్య జరుగుతుందని జ్ఞప్తికి తెచ్చుకొంటారు. **(జ్ఞానం)**
- విద్యార్థులు సవర్ణదీర్ఘ సంధి, అత్వసంధి మధ్యగల పోలికలను గ్రహిస్తారు. **(అవగాహనం)**
- విద్యార్థులు "కన్నుల పండుగ" అనే జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం చెప్తారు. **(అవగాహనం)**
- విద్యార్థులు వేమన పద్యంలోని విశేషార్థాన్ని గ్రహిస్తారు. **(రసానుభూతి)**
- విద్యార్థులు మరిన్ని వేమన పద్యాలు సేకరించి చదువుతారు. **(భాషాభిరుచి)**
- విద్యార్థులు వేమన కాలపు సంస్కృతిని, సంప్రదాయాలను వారి రచనలలో గుర్తిస్తారు. **(సంస్కృతి సంప్రదాయాలు)**
- విద్యార్థులు వేమన వంటి కవుల పట్ల గౌరవ భావాన్ని ప్రదర్శిస్తారు. **(సముచిత మనోవైఖరులు)**
- విద్యార్థులు వేమన పద్యాల్లోని భావాలను, లోతైన అర్థాలను గ్రహిస్తారు. **(రసానుభూతి)**
- విద్యార్థులు వేమన పద్యాల సారాంశాన్ని, తాత్పర్యాన్ని చెప్పగలుగుతారు. **(అవగాహనం)**

## తరగతివారీ కనీస అభ్యసన సామర్థ్యాలు (ప్రాథమిక దశ) :

- 1986 నాటి జాతీయ విద్యా విధానం, ఆ తర్వాత 1992లో సవరించిన విద్యాచరణ ప్రణాళికననుసరించి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు మాతృభాషాభ్యసనం ద్వారా సాధించవలసిన కనీస ప్రమాణాలను నిర్ధారించడానికి విద్యావేత్త ఆర్.హెచ్.ధావే అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది.
- ఆ సంఘం దేశ వ్యాప్తంగా విస్తృత చర్చలు జరిపి, మేధావులను, ఉపాధ్యాయులను సంప్రదించి ప్రాథమిక దశలో విద్యార్థులు తప్పనిసరిగా సాధించవల్సిన కనీస అభ్యసన స్థాయిలు సిఫార్సు చేసింది.
- వీటిలో భాషా నైపుణ్యాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖన సామర్థ్యాలతోబాటు భావావగాహనం, ప్రాయోగిక వ్యాకరణం, స్వయం అధ్యయనం, భాషోపయోగం, శబ్దజాలంపై అధికారం అనే తొమ్మిది ప్రధాన సామర్థ్యాలున్నాయి.
- ఈ తొమ్మిది ప్రధాన సామర్థ్యాలను (95) ఉపసామర్థ్యాలుగా విభజించి ఒకటి నుంచి ఐదు తరగతుల్లో సాధించవలసిన ఉపసామర్థ్యాలను సూచించింది.
- తొమ్మిది సామర్థ్యాలను ఇప్పుడు నాల్గింటికి కుదించారు.
- వానిలో అవగాహనతో వినడం (శ్రవణ మూలక అవగాహనం), భాషణం, పఠణ మూలక అవగాహనం, లేఖనం అనే ఈ నాలుగు సామర్థ్యాలలో ఇంతకు ముందు తెలుసుకొన్న తొమ్మిది ప్రధాన సామర్థ్యాలలోని ఉప సామర్థ్యాలన్నీ చేరిపోతాయి.
- అయితే నిర్దిష్టమైన ప్రవర్తనా మార్పులకు సూచికలైన ఈ కనీస అభ్యసన స్థాయిలకు
  - కార్యసాధకత్వం
  - భావాభివ్యక్తి
  - మూల్యాంకనం
  - అభ్యసన సాధిపత్యం (నిరంతర అభ్యసనం)
  - జ్ఞాన, జ్ఞానేతర రంగాల సమన్వయం అనే లక్షణాలున్నాయి.
  - ఈ కనీస అభ్యసన స్థాయిల సాధనకు వ్యూహరచన చేయడంలో ఉపాధ్యాయులు నైపుణ్యం సాధించాలి. అప్పుడే విద్యార్థుల సర్వాంగీణ వికాసం సాధ్యమవుతుంది.

# ప్రాక్టీస్ బిట్స్



## 1. భాష

**1. సంఘంలో పరస్పర భావ వినిమయ సాధనం**
1) ప్రసారమాధ్యమాలు 2) టెలివిజన్
3) రేడియో 4) భాష

**2. వ్యక్తి వికాసానికి, సమాజాభివృద్ధికి, సంస్కారానికి, నాగరికతకు చిహ్నం**
1) సమాజం 2) సంస్కృతి
3) భాష 4) శాస్త్రీయత

**3. మనిషిని మనిషిగా, మహోన్నతుడుగా తీర్చిదిద్ది మానవ లక్షణాలు అందించి వ్యక్తిత్వం తీర్చిదిద్దేది**
1) సమాజం 2) సంస్కృతి
3) భాష 4) ప్రసారమాధ్యమాలు

**4. భాష ఈ సంస్కృత ధాతువు నుండి జనించింది.**
1) భాష్ 2) భాష
3) భాష్యత్ 4) భాషేతి

**5. "మనసులోని భావ పరంపరను ఏ పదాలు, ఏ వాక్యాలు ఎదుటివారికి అందిస్తాయో, ఆ పదాలు, వాక్యాలే భాష".**
1) కృష్ణస్వామి 2) ఎస్.కె.వర్మ
3) రామచంద్రవర్మ 4) ఇజ్లర్

**6. మేమే అనేది మేక, కావ్‌కావ్ అనేది కాకి అని చెప్పే వాదం**
1) భౌభౌవాదం 2) డింగ్‌డాంగ్‌వాదం
3) ధ్వన్యనుకరణవాదం 4) 1, 3

**7. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను బట్టి కండరాలు బిగిసి నాదతంత్రుల ప్రకంపనల నుండి ఈ భాష పుట్టిందని తెలిపే వాదం**
1) యోహిహోవాదం 2) పూపూవాదం
3) డింగ్‌డాంగ్‌వాదం 4) భౌవౌవాదం

**8. క్రమ పరిణామం, వికాసం వలన నాగరికత అబ్బి మానవుడు కాలానుగుణంగా భాషాభివృద్ధి సాధించాడని తెలిపే వాదం**
1) సంపాదనవాదం 2) పూపూవాదం
3) క్రమపరిణామ వికాసవాదం
4) డింగ్‌డాంగ్‌వాదం

**9. భాషా స్వభావాలను బట్టి భాషా లక్షణాలు**
1) ద్వివిధ నిర్మాణం 2) సృజనాత్మకత
3) శబ్దార్థాల సాంకేతిక సంబంధం
4) పైవన్నీ

**10. బ్రాహ్మీ లిపిని ఇలా కూడా పిలుస్తారు.**
1) మౌర్య లిపి 2) ద్రావిడలిపి
3) అశోకలిపి 4) 1, 3

**11. మానవుడి వాగవయవాల నుంచి ఉత్పన్నమైన భాషా విజ్ఞానానికి ఉపయోగపడే ప్రతి శబ్దాన్ని ఇలా అంటారు.**
1) వర్ణం 2) ధ్వని
3) అక్షరం 4) కరణం

**12. 'చ' అనునది**
1) అల్పప్రాణం 2) శ్వాసాత్మకం
3) దంత్యం 4) పైవన్నీ

**13. సంస్కృత భాషా ప్రభావానికి లోనై శాశ్వతత్వంతోపాటు ప్రాచీనత సంతరించుకుని గ్రంథస్థమై మార్పులకు లోనుకాని భాష**
1) కావ్యభాష 2) లక్షణభాష
3) గ్రాంథికభాష 4) పైవన్నీ

**14. మాండలికానికి సమానార్థకమైన ఆంగ్ల పదం**
1) డిలైట్ 2) డిలియట్
3) డయలెక్ట్ 4) డయోలెక్

**15. రాయలసీమ నాలుగు జిల్లాలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఈ మండలం.**
1) మధ్య మండలం 2) ఉత్తర మండలం
3) దక్షిణ మండలం 4) పూర్వ మండలం

**16. సామాజిక, ఆర్థిక, వ్యాపార, పారిశ్రామిక, సాంస్కృతిక, విద్యా కారణాల వలన ఏర్పడునవి**
1) సమాజం 2) సంస్కృతి
3) జానపదభాష 4) మాండలిక భాష

**17. ఇతర భాషల్లో ఉన్న మనుషుల, స్థలాల, వస్తువుల పేర్లు యథాతథంగా అనువదించడం**
1) భాషాంతరీకరణం 2) తర్జుమా
3) అనువాదం 4) లిప్యంతరీకరణం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 3 | 4) 1 | 5) 3 |
| 6) 4 | 7) 1 | 8) 3 | 9) 4 | 10) 4 |
| 11) 2 | 12) 4 | 13) 4 | 14) 3 | 15) 3 |
| 16) 4 | 17) 4 | | | |

# 2. మాతృభాష

**1. "జనని సంస్కృతంబు సకల భాషలకును" అని పేర్కొన్న కవి**
1) శ్రీకృష్ణదేవరాయలు 2) శ్రీనాథుడు
3) వల్లభరాయుడు 4) రఘునాథ నాయకుడు

**2. శ్రీకాకుళాంధ్ర మహా విష్ణువు కోరిక మేరకు కృష్ణదేవరాయలు రచించిన గ్రంథం.**
1) సత్యవధు ప్రీనమ్ 2) జాంబవతి పరిణయం
3) ఆముక్తమాల్యద 4) ఏదీకాదు

**3. సహజ ప్రవృత్తితో తన పరిసరములలోని వారి భాషణాన్ని అనుకరిస్తూ జీవితంలో మొట్టమొదటిసారిగా నేర్చుకునే భాష**
1) ఆంగ్లభాష 2) ద్వితీయభాష
3) మాతృభాష 4) పరాయిభాష

**4. "శిశువు తన జాగ్రదావస్థలో ఏ భాషలో ఆలోచిస్తాడో, నిద్రావస్థలో ఏ భాష కలగంటాడో అదే అతడి మాతృభాషగా భావించడం సమంజసం"**
1) నికోలోకాంటి 2) సి.పి.బ్రౌన్
3) రైబర్న్, బల్లార్డ్ 4) క్యాంప్‌బెల్

**5. భాషకు సహజ లక్షణం**
1) సంధి 2) సమాసం
3) అలంకారాలు 4) జాతీయాలు

**6. భారతీయులకు జాతీయ భాషగా నిజమైన ప్రయోజనకారిగా ఉండవలసివస్తే ఆ గౌరవం పొందడానికి తెలుగుభాషకు గల అర్హత మరి ఏ ఇతర భారతీయ భాషలకు లేదని, అయితే విజ్ఞాన సాంకేతిక పదజాలానికిది పుట్టినిల్లు కాగలదని వక్కాణించినవారు**
1) సి.పి.బ్రౌన్ 2) నికోలోకాంటి
3) క్యాంప్‌బెల్ 4) జె.బి.యస్.హాల్డేన్

**7. 1835లో మనదేశ విద్యాలయాల్లో ఆంగ్లాన్ని బోధనభాషగా ప్రవేశపెట్టినది**
1) ఉడ్స్ 2) ఆర్.హెచ్.దవే
3) లార్డ్‌మెకాలే 4) ఏదీకాదు

**8. డిగ్రీలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టిన సంవత్సరం**
1) 1969 2) 1971
3) 1967 4) 1974

**9. "ఇంగ్లీషులో చదివిన అందరికి ఉద్యోగాలిస్తే నా ఉద్యమం మానుకుంటాను. అమెరికాపోయే ఆ నలుగురి కోసం అంతా ఇంగ్లీషులో చదవాలా? అని ప్రశ్నించినది**
1) గజ్జెల మల్లారెడ్డి 2) డా॥సి.నారాయణరెడ్డి
3) వావిలాల గోపాలకృష్ణయ్య 4) యశోదా రెడ్డి

**10. మాతృభాషోపాధ్యాయుడికి ఉండాల్సిన సామాన్య లక్షణాలలో కానిది**
1) సహృదయత 2) మృదుభాషణం
3) సత్ప్రవర్తన 4) వృత్తిగౌరవం

**11. సహృదయత, భాష అంతరార్థాల జ్ఞానం, అర్థం, ఛందోజ్ఞానం, లయానుగుణ పఠన జ్ఞానం, ఉచ్చారణ దక్షత మొ॥ లక్షణాలు**
1) విశిష్ట లక్షణాలు 2) అసాధారణ లక్షణాలు
3) సామాన్య లక్షణాలు 4) ఉత్తమ లక్షణాలు

**12. భాషా ప్రయుక్త రాష్ట్రాలు వీరి త్యాగ ఫలితం.**
1) మహాత్మాగాంధీ 2) బాలగంగాధరతిలక్
3) పొట్టి శ్రీరాములు 4) ప్రకాశం పంతులు

**13. మొట్టమొదట తెలుగును అధికార భాషగా అమలు జరపాలని ఆంధ్ర అసెంబ్లీలో 1955లో తీర్మానం చేసి బిల్లును ప్రవేశపెట్టిన వారు**
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) అయ్యదేవర కాళేశ్వరరావు
3) మాడపాటి హనుమంతరావు
4) రామకృష్ణరావు

**14. తెలుగును అధికార భాషగా ఆమోదించడానికి ప్రతిపాదించే బిల్లును అచ్చువేసిన సంవత్సరం**
1) 1964 2) 1966 3) 1965 4) 1963

**15. పరిపాలనా భాషగా తెలుగు భాషా స్వరూపం నిర్ణయించడానికి వీరి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటయ్యింది.**
1) కాసుబ్రహ్మానందరెడ్డి 2) బూర్గుల రామకృష్ణారావు
3) వావిలాల గోపాలకృష్ణయ్య 4) పింగళి లక్ష్మీకాంతం

**16. నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర సారస్వతగా రూపుదిద్దుకున్న సం॥**
1) 1943 2) 1949 3) 1950 4) 1951

**17. శాలివాహన సప్తశతిసారము గ్రంథ రచయిత**
1) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
2) బూర్గుల రామకృష్ణారావు
3) దివాకర్ల వేంకటవధాని
4) నేలటూరి వెంకటరమణయ్య

**18. జానపద గిరిజన విజ్ఞాన కేంద్రం ఇచట కలదు.**
1) కాశీ 2) వరంగల్
3) శ్రీశైలం 4) రాజమండ్రి

**19. విజయనగర కాలంలో తెలుగు అధికారభాషగా ఉందన్న విషయం తెలిపే గ్రంథం**
1) ఆముక్తమాల్యద 2) రాయవాచకం
3) విజయనగర వైభవం 4) మనుచరిత్ర

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 3 | 4) 3 | 5) 1 |
| 6) 1 | 7) 3 | 8) 2 | 9) 3 | 10) 1 |
| 11) 1 | 12) 3 | 13) 1 | 14) 1 | 15) 4 |
| 16) 2 | 17) 1 | 18) 2 | 19) 2 | |

## 3. మాతృభాష బోధన లక్ష్యాలు

**1. శిశువు శారీరక వికాసానికి తల్లిపాలు తోడ్పడినట్లుగా మానసిక వికాసానికి తోడ్పడేది**

1) సమాజం 2) సంస్కృతి
3) మాతృభాష 4) వ్యవహారభాష

**2. బోధనా లక్ష్యాలను మొట్టమొదటిసారిగా విశ్లేషించిన అమెరికా విద్యావేత్త**

1) క్యాంప్‌బెల్ 2) బెంజిమిన్ బ్లూమ్
3) సి.పి.బ్రౌన్ 4) ఎవరూకాదు

**3. ఒక పని పూర్తయిన తరువాత ఆశిస్తున్న ఫలితాలను ఇలా అంటారు.**

1) బోధనాభ్యసన అనుభవాలు 2) ఉద్దేశాలు
3) లక్ష్యాలు 4) ఉద్దేశాలు, లక్ష్యాలు

**4. బెంజిమిన్ బ్లూమ్ ప్రతిపాదించిన బోధనాలక్ష్యాలను మన రాష్ట్ర విద్యాపరిశోధనా సంస్థ వారు ప్రవేశపెట్టిన సంవత్సరం**

1) 1972-73 2) 1973-74
3) 1974-75 4) 1976

**5. ధ్వనుల మధ్య బేధాలను గుర్తించడం, అల్పప్రాణాలు, మహా ప్రాణాక్షరాలు ఉచ్చారణ గ్రహించడం మొ॥ స్పష్టీకరణాలు**

1) భాషణం 2) శ్రవణం 3) పఠనం 4) లేఖనం

**6. స్వరం స్పష్టంగా ఉండటం, నిర్దుష్టంగా మాట్లాడటం, సభాకంపం లేకుండా మాట్లాడటం, వాక్యనిర్మాణ దోషాలు లేకుండా మాట్లాడటం.**

1) భాషణం 2) శ్రవణం 3) పఠనం 4) లేఖనం

**7. పదాల అర్థాలు, పాఠ విషయాన్ని గుర్తించడం**

1) అవగాహన 2) ఆనందానుభూతి
3) రసానుభూతి 4) జ్ఞానం

**8. ధ్వనులకు - ధ్వనులకు మధ్య, వర్ణాలకు - వర్ణాలకు మధ్య ఆకారంలోని పోలికలు - తేడాలు గ్రహించడం, సొంత వాక్యాలు చెప్పడం, పాఠ్యాంశ సందర్భం చెప్పడం**

1) జ్ఞానం 2) పఠనం 3) అవగాహన 4) రసానుభూతి

**9. పాఠ్యాంశ విషయం, పూర్వకథ, పరకథ, సందర్భం, రచయిత, నేపథ్యం మొదలగునవి ఈ జ్ఞానాంశాలు.**

1) విషయజ్ఞానం 2) భాషా జ్ఞానం
3) సాహిత్య జ్ఞానం 4) జ్ఞానం

**10. పదాలు, సంధులు, సమాసాలు, వ్యుత్పత్త్యర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, ప్రకృతి వికృతులు, జాతీయాలు, లింగవచన కాల సంబంధ వాచకాలు ఈ జ్ఞానాంశాలు.**

1) విషయజ్ఞానం 2) భాషాజ్ఞానం
3) సాహిత్య జ్ఞానం 4) పైవన్నీ

**11. పాకం, ఛందస్సు, రసం, అలంకారం, రీతి, శైలి, పాఠ ప్రక్రియలు ఈ జ్ఞానాంశాలు.**

1) విషయజ్ఞానం 2) భాషాజ్ఞానం
3) సాహిత్య జ్ఞానం 4) పైవేవీకాదు

**12. పాఠ్యాంశాల్లోని రసవంతమైన ఘట్టాలను తెలుసుకోవడం, శైలీ బేధాలను గ్రహించడం**

1) అవగాహన 2) ఆనందానుభూతి
3) జ్ఞానం 4) ఏదీకాదు

**13. సమితి ఉండేలా చదవడం, విరామచిహ్నాలు, ఊనిక, స్వరబేధం పాటిస్తూ చదవడం**

1) పఠన నైపుణ్యం 2) భాషణ నైపుణ్యం
3) లేఖన నైపుణ్యం 4) ఏవీకాదు

**14. వేగంగా రాయడం, విరామచిహ్నాలు పాటిస్తూ రాయడం, స్పష్టంగా దోషరహితంగా రాయడం ఈ నైపుణ్యం.**

1) వ్యాగ్రూప నైపుణ్యం 2) పఠన నైపుణ్యం
3) లిఖితరూప నైపుణ్యం 4) పైవన్నీ

**15. నేర్చిన పాఠానికి కొత్త శీర్షికను నిర్ణయించడం, అసంపూర్ణ రచనలు పూరించడం, పలుకుబడులు, అలంకారాలు మొ॥ స్వీయరచనాశైలి అలవర్చుకోవడం**

1) భాషాభిరుచి 2) సృజనాత్మకశక్తి
3) సముచిత వైఖరులు 4) సంస్కృతి - సంప్రదాయాలు

**16. కవులను, రచయితలను కలవడం, మూల గ్రంథాలను చదవడం, సారస్వత సమావేశాలు నిర్వహించడం, పాల్గొనడం**

1) ఆనందానుభూతి 2) సృజనాత్మక కథ
3) భాషాభిరుచి 4) మనోవైఖరులు

**17. మాతృభాషా సాహిత్యాలతోపాటు ఇతర భాషా సాహిత్యాలను కూడా ఆదరించి, ఆర్ద్రత గుణంతో కూడిన ఆలోచనలు పెంపొందించుకోవడం**

1) భాషాభిరుచి 2) సృజనాత్మకత
3) సంస్కృతి - సంప్రదాయాలు 4) సముచిత వైఖరులు

**18. పురాణాలు, ఇతిహాసాల్లోని విశేషాలు గ్రహించి, ఆచార వ్యవహారాలు, కాలభేద ప్రభావాలను గ్రహించడం, రచనలలోని నీతిని గ్రహించడం**

1) సంస్కృతి - సంప్రదాయాలు 2) సముచిత వైఖరులు
3) భాషాభిరుచి 4) సృజనాత్మకశక్తి

**19. మాతృభాషాభ్యసనం ద్వారా సాధించవలసిన కనీస ప్రమాణాలను నిర్ధారించడానికి వీరి అధ్యక్షతన ఒక సంఘం నియమించబడింది.**

1) బెంజిమిన్ బ్లూమ్స్ 2) సఫేర్
3) హాకెట్ 4) ఆర్.హెచ్.దవే

**20. ఆర్.హెచ్.దవే పేర్కొన్న కనీస అభ్యసన స్థాయిలలో ప్రధాన - ఉపసామర్థ్యాలు**

1) 9-90 2) 9-80 3) 9-95 4) -9-9

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 1 | 5) 2 |
| 6) 1 | 7) 4 | 8) 3 | 9) 1 | 10) 2 |
| 11) 3 | 12) 2 | 13) 1 | 14) 3 | 15) 2 |
| 16) 3 | 17) 4 | 18) 1 | 19) 4 | 20) 3 |

# 2 భాషా నైపుణ్యాలు- సాధించాల్సిన సామర్థ్యాలు - తరగతి గది అన్వయం

- అఖిల ప్రాణకోటిలో మానవుడి ప్రత్యేకతకు కారణం అతని భాష. భాషవల్లనే మానవుడు మానవుడనిపించుకొంటున్నాడు.
- "LANGUAGE IS THE DRESS OF THOUGHT – భాష ఆలోచనలకు ఆకృతి" అని జాన్సన్ పేర్కొన్నాడు.
- భావవ్యక్తీకరణం, భావగ్రహణం చక్కగా జరగాలంటే ఎవరికైనా భాషలో సంపూర్ణమైన అధికారాన్ని కలగజేసేవి “భాషానైపుణ్యాలు”.

భాషానైపుణ్యాలు

- ఇవి 1. శ్రవణం, 2. భాషణం, 3. పఠనం, 4. లేఖనం
- వీటినే చతుర్విధ భాషా నైపుణ్యాలు, భాషా నైపుణ్యచతుష్కం, భాషాకౌశలాలని కూడా అంటారు.

## శ్రవణం సంసిద్ధత :

- భాషనేర్చుకోవడానికి ప్రథమసోపానం “శ్రవణం”. శ్రవణం అంటే వినటం అని అర్థం. ఏ భాషా విషయంలో అయినా మొట్టమొదటిగా జరిగే భాషా కార్యక్రమం “శ్రవణం” అని చెప్పవచ్చు. శ్రవణం స్వతఃసిద్ధంగా మానవులకు లభించిన నైపుణ్యం.
- భాషాభ్యసనంలో శ్రవణానిదే ప్రథమస్థానం, ప్రధాన స్థానం. అందువల్ల ఇది ప్రథమ నైపుణ్యం, ప్రధాన నైపుణ్యం. దీనిపైనే ఇతర నైపుణ్యాలు ఆధారపడి ఉంటాయి. ఈ శ్రవణ సంసిద్ధత శిశుప్రాయంలోనే సహజాతంగా కలుగుతుంది.

## శ్రవణం ఉద్దేశాలు :

- శిశువులలో అనుకరణ శక్తిని పెంపొందించి, ధ్వనులను, అక్షరాలను, పదాలను, వాక్యాలను జాగ్రత్తగా వినేటట్లు చేయడం.
- ఇతరులు మాట్లాడుతున్నపుడు వివిధ ద్వనులను గుర్తించేటట్లు చేయడం.
- గుర్తించిన ధ్వనులను స్పష్టంగా ఉచ్చరించటం.
- ధ్వని ఉత్పత్తి, అవుతున్న విధానాన్ని గమనింపచేయడం.
- స్వరభేదాన్ని, ఊనికను బట్టి భావాన్ని గ్రహించేటట్లు చేయడం.
- అవధానంతో ఏకాగ్రతతో విని విషయాన్ని గ్రహించేటట్లు చేయడం.
- అర్థవంతమైన, అర్థరహితమైన ధ్వనుల మధ్యగల తేడాను గుర్తించేటట్లు చేయడం.
- రణగొణధ్వనుల మధ్య కూడా అవసరమైన ధ్వనులనే విని గుర్తించేటట్లు చేయడం.
- అతిచిన్న ధ్వనుల్ని, అతిపెద్ద ధ్వనుల్ని కూడా అవధానంతో గుర్తించేటట్లు చేయడం.
- ఒక ధ్వని మరొక ధ్వనితో కలిసినప్పుడు వ్యత్యాసాలను గుర్తింపగలగడం మొదలైనవి.

## భాషణం - సంసిద్ధత :

భాషానైపుణ్యాల్లో రెండో నైపుణ్యం భాషణం. భాషణం అంటే మాట్లాడటం. ఇది భావవ్యక్తీకరణకు ఉపయోగించే ఒక సాధనం. ఒక వ్యక్తి తన అభిప్రాయాలను వాగ్రూపంలో వ్యక్తీకరించడాన్ని భాషణం అంటారు.

- భాషా బోధన వాచిక చర్యతో ప్రారంభమవుతుంది. అంటే భాషకు మూలం వాక్కు. భాషాభ్యసనంలో కాని, భోధనలోకాని ప్రథమ సోపానం వాచికచర్య. దీనికే సంభాషణ అని మరోపేరు. “వాచికచర్య అంటే” ఒక వ్యక్తి తనలోతాను మాట్లాడుకోవటం కాదు. ఎదుటివారితో మాట్లాడటం అన్నమాట.
- భాషానైపుణ్యాలలో, శ్రవణం మొదటిదైతే భాషాభ్యసనంలో, భోధనలో వాచికచర్య మొదటి సోపానంగా పరిగణించడం జరుగుతోంది.
- సంభాషణలతోనే వాచిక చర్య ప్రారంభమవుతుంది. శిశుగీతాలు, అభినయ గీతాలు విద్యార్థులను ఆకర్షిస్తాయి. ఉక్తరచన చేయించడం వల్ల శ్రోతలకు ఇంపుగా భాషించగల శక్తి విద్యార్థులలో కలుగుతుంది. సారస్వత సంఘాల్లో వక్తలుగా శిక్షణ ఇప్పించడంవల్ల ఈ ఉక్తరచనాశక్తి (భాషణశక్తి) ఇంకా ప్రవృద్ధమవుతుంది. ఇలా సంభాషణలతో ప్రారంభమైన వాచిక చర్య శిశుగీతాలు, అభినయ గీతాలతో పెరిగి, కథాకథనరూపంలో ఇంకా వృద్ధిపొంది, నాటకీకరణంతో ప్రవృద్ధమై, ఉక్తరచనారూపంలో మరింత పెంపొంది వక్తృత్వ శిక్షణతో పరిణితి చెందుతుంది.

## వాచిక చర్యకు తగిన అంశాలు :

- తెలిసిన విషయం ద్వారా తెలియని విషయాన్ని (Known to unknown) పరిచయం చేయాలి.
- వాచిక చర్య శిక్షణ ఇచ్చేటప్పుడు కింది నాలుగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నూతన శబ్ద పరిచయం, విషయ పరిచయం ఉచ్ఛారణ దక్షత, భావప్రకటనా కౌశలం.
- వాచిక చర్యను క్రీడా పద్ధతిలో చేపట్టి విద్యార్థుల భాషాజ్ఞానం, విషయజ్ఞానం, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చు. ఇందుకు బాలగేయాలు (శిశుగేయాలు) అభినయగేయాలు, కథా కథనం నాటకీకరణం అనేవి మూడవ తరగతి వరకు ఎక్కువగా ఉపకరిస్తాయి. ఉక్తరచన (Oral composition) వక్తృత్వ శిక్షణ (Elocution Training) మాత్రం 4, 5 తరగతులలో ప్రవేశపెట్టవచ్చు. మిగిలినవన్నీ ఒకటి నుంచి నాలుగవ తరగతి వరకు సాధనాలుగా ఉపయోగించవచ్చు.

## సంభాషణలు :

- సంభాషణలమూలంగా విద్యార్థుల వాగ్దోషాలను ఉపాధ్యాయుడు తెలుసుకోవచ్చు. ఉచ్ఛారణలో దోషం ఉందని విద్యార్థులను కోపించడంగాని, దండించడం కానీ చేయకూడదు. సంభాషణ వస్తువు విద్యార్థులకు పరిచయమైనదై ఆశక్తి ఉన్నదిగా ఉండాలి. విద్యార్థులు వారికి తెలిసిన విషయాన్ని ఇతరులకు చెప్పడానికి సాధారణ ఉత్సాహం చూపుతారు.

## భాషణవల్ల ప్రయోజనాలు :

- విద్యార్థులలో ఉచ్ఛారణ దక్షత, భాషణ నైపుణ్యం పెంపొందించవచ్చు.
- నూతనపదాలు, విషయం పరిచయం అవుతాయి.
- పాఠశాల భయం తొలగించవచ్చు.
- స్వేచ్ఛగా చదువు నేర్చుకోవటానికి, విద్యార్థులను సంసిద్ధం చేయవచ్చు.
- విద్యార్థుల మనో వైఖరులను, ఆసక్తులను తెలుసుకోవచ్చు.
- ఉపాధ్యాయుడి మీద గౌరవం, ప్రేమ పెంపొందుతుంది.
- ఎదుటివారు చేప్పేది ఓర్పుగా వినే అలవాటు పెంపొందించుకోవచ్చు.
- విద్యార్థులు వారి తప్పులను వారే తెలుసుకొంటారు.
- బాగా మాట్లాడే తోటి బాలురను చూసి, తాము కూడా అలాగే మాట్లాడాలనే ఉత్సుకతను పెంపొందించుకొంటారు.
- నలుగురితో కలసి మెలసి ఉండే స్వభావం పెంపొందుతుంది.
- సభాకంపం తొలగి, స్పష్టంగా, ధైర్యంగా మాట్లాడే నైపుణ్యం పెంపొందుతుంది.
- జ్ఞాపకశక్తి వృద్ధిచెందుతుంది.
- విద్యార్థుల మధ్య పరస్పర అవగాహనా సామర్థ్యం పెంపొందుతుంది.
- మంచి స్నేహ వైఖరి అలవడుతుంది.

## బాలగేయాలు (శిశుగేయాలు) :

- శబ్దలాలిత్యం, లయగేయాలకు ఉండవలసిన లక్షణం. శిశుగేయాలలో అర్థం ప్రధానం కాదు. (వైకల్పికంగా ఉండవచ్చు లేదా లేకపోవచ్చు) ఎదుటి వ్యక్తులను సంతోషింపచేసే గుణం, పఠనసమతాగుణం, లయలో ఉండాలి. అందుకే లయను రాజుగా, చంధస్సును – బానిసగా భావిస్తూ లయకోసమే చంధస్సుని, చంధస్సుకోసం లయకాదని పలువురు భావిస్తారు.
- పాతకాలపుతల్లులు అన్నం తినిపించటానికి

    ***"చందమామరావే, జాబిల్లిరావే***
    ***కొండెక్కిరావే, గోగిపూలు తేవే***
    ***బండెక్కిరావే బంతిపూలు తేవే "*** అని అన్నమయ్య పాటను వినిపిస్తారు. బాలబాలికలు ఆడుకొనేటపుడు తాము స్వయంగా పాడుకునేవి ఆడపిల్లలు, ఆడుతూపాడుకొనే

    ***"చెమ్మచెక్క – చారడేసి మొగ్గ***
    ***అట్లుపోయంగా – ఆరగించంగ"*** మొదలైన బాల గేయాలను ఉపాధ్యాయుడు సేకరించి, స్పష్టంగా నిర్దుష్టంగా, లయబద్ధంగా మాధుర్యంగా, అందరికీ వినిపించేలా అభినయంతో పాడాలి.

## అభినయ గేయాలు :

- ఇవి కూడా బాలగేయాలేకానీ, అభినయ ప్రధానమైన గేయాలు. కాబట్టి వీటిని అభినయ గేయాలు అంటారు. ప్రాథమిక పాఠశాలల్లో ఇవి నేర్పితే, విద్యార్థుల భాషా కౌశలం, వాక్చాతుర్యం పెంపొందుతుంది. ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాల్లో పిల్లలు అనేక బాలగేయాలు, అభినయ గేయాలు పాడుతూ ఉంటారు.

**ఉదా :** *"చిన్నది ఇదిగో చిటికెనవ్రేల్*
*ఉన్నది ప్రక్కన ఉంగ్రపువేల్*
*నడిమిది ఈ వ్రేల్ నాణెముగా*
*సూటిగ ఉన్నది చూపుడువ్రేల్"*

## కథా కథనం :

- కథా కథనం ఏకపాత్రాభినయం వంటిది. కథలోని పాత్రల సంభాషణలన్నింటినీ ఒక్క కథకుడే జరిపి అభినయ పూర్వకంగా చెప్పాలి. పిల్లలకు గల ఈ సహజానురక్తిని ఆధారంగా చేసుకొని ఉపాధ్యాయుడు మంచి మంచి కథలను చెప్పి, వారితో తిరిగి చెప్పిస్తూ భాషణ నైపుణ్యం పెంపొందించడానికి కృషి చేయాలి.

## కథా కథనం - ప్రయోజనాలు :

- కథా కథనం వల్ల ఈ క్రింది ప్రయోజనాలు చేకూరుతాయి.
- విమర్శనాదృష్టి, సత్ప్రవర్తన అలవడతాయి.
- భావాలను క్రమంలో వ్యక్తీకరించేశక్తి అలవడుతుంది.
- కథలు ప్రాథమిక దశలో ప్రణాళికాంతర్భాగాలుగా, మాధ్యమికదశలో నీతి భోదకాలుగా, ఉన్నతదశలో బోధనావిధానంలో, ఒక వ్యూహంగా ఉపయోగపడతాయి.
- కథా శ్రవణం, పఠనం విద్యార్థులలో సృజనాత్మక శక్తులకు దోహదం చేస్తాయి.
- విద్యార్థులు విన్న కథలను తిరిగి చెప్పించడం వల్ల భాషణశక్తి పెంపొందుతుంది. రాయించడం వల్ల లేఖన నైపుణ్యం పెంపొందుతుంది.
- కథలో కొన్ని వస్తువులు, పశుపక్ష్యాదుల ఆకారాలను మట్టితోగాని, ప్లాస్టరాఫ్ పారిస్ వంటి ఏదయినా పదార్థంతోగాని తయారుచేయించవచ్చు.
- కథలు తిరిగి చెప్పించడం వల్ల సభాకంపం తొలగుతుంది. సొంతంగా కథలు అల్లి చెప్పే సామర్థ్యం లభిస్తుంది.

## నాటకీకరణం :

- కథలు చెప్పేటపుడు అనుసంధాన వాక్యాలు తొలగించి, చదివితే కథ ఒక సంభాషణలాగా కనబడుతుంది.
- ఈ సంభాషణ ఒక్కరే చేయక, ఒక్కొక్క పాత్ర ఒక్కొక్క విద్యార్థి ధరించినట్లైతే అది నాటకీకరణం అవుతుంది. కాబట్టి కథలను నాటకాలుగా మార్చి, విద్యార్థులతో ప్రదర్శింపచేయడం.
- వాచికచర్య అభివృద్ధికి మరొక చక్కని సాధనం. విద్యార్థులు తమ పాఠ్యాంశాలనే నాటకీకరణకు తీసుకోవచ్చు. ఆహార్యంతో, రంగస్థలంతో పని లేదు. తరగతి గదే స్థలం.

## నాటకీకరణం చేయించే విధానం :

- ఏ పాఠాన్ని నాటకీకరణ చేయిస్తామో, దాన్ని ముందుగా తరగతిలో ఉపాధ్యాయుడు బోధించాలి. విద్యార్థులు బాగా అర్థం చేసుకున్న తరువాతనే నాటకీకరణం చేయించాలి.
- వాచకంలోనే సంభాషణ రూపంలో ఉన్నట్లయితే దాన్ని యథాతథంగా గ్రహించవచ్చు.
- విషయం కథనరూపంలో ఉంటూ సంభాషణల రూపంలోకి మార్చి నాటకీకరణానికి సిద్ధం చేయాలి. ఆ సంభాషణలు ఉపాధ్యాయుడే రాయాలి.
- పాత్రాభినయానికి, సంభాషణలు చక్కగా చెప్పటానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

### నాటకీకరణం – ప్రయోజనాలు :

- సభాకంపం తొలగిపోతుంది.
- సమయానుకూలంగా మాట్లాడటానికి కావలసిన వాచిక నైపుణ్యం కలుగుతుంది.
- ఉపాధ్యాయుడు వారికి ఒక ఆత్మీయుడుగా కనిపిస్తాడు.
- పాఠశాల అంటే అనురాగం ఏర్పడుతుంది.
- సంఘీభావం పెంపొందుతుంది.
- ఒకరు మాట్లాడిన తర్వాత మరొకరు మాట్లాడాలనే స్పృహ కలుగుతుంది. (ఒకరు మాట్లాడుతుంటే మధ్యలో మాట్లాడరాదనే భావన ఏర్పడుతుంది)

### ఉక్తరచన - వక్తృత్వ శిక్షణ :

- ఉక్తి అంటే మాట.
- రచన అంటే మాటలకూర్పు.
- చక్కనిమాటలను, పదాలను, వాక్యాలను తగిన విధంగా లిఖితరూపంలో వెల్లడిస్తే అది లిఖితరచన. దాన్నే ఉక్తం (మౌఖికం)గా వెల్లడిస్తే అది ఉక్తరచన అవుతుంది. దీన్ని వక్తృత్వమని కూడా అంటారు.
- ఏదైనా ఒక అంశంపై కనీసం, రెండు మూడు నిమిషాలైనా ఎలాంటి తడబాటు లేకుండా, సొంతవాక్యాలలో,ధారాళంగా మాట్లాడడాన్ని వక్తృత్వం లేదా ఉక్తరచన అంటారు.
- విద్యార్థి ఎటువంటి జంకు, గొంకు లేకుండా సమయస్ఫూర్తితో, భావానుక్రమంగా, స్పష్టంగా దోషరహితంగా, సదుచ్చారణతో, వినసొంపుగా అవ్యవధానంగా సభాకంపం లేకుండా, మనోరంజకంగా శృతిసుభగత్వంతో, వాచికాభినయంతో సందర్భానుసారంగా తగిన ఆంగికాభినయంతో, ఆకర్షణీయంగా, అనర్గళంగా మాట్లాడగలిగేవారే మంచి వక్తలు. ఇలాంటి వక్తలుగా విద్యార్థులను మలచడానికి ఇచ్చే శిక్షణే వక్తృత్వ శిక్షణ.
- సాధారణంగా పాఠశాలల్లో సారస్వత సంఘాల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులు ఉక్త రచనను పెంపొందిస్తుంటారు.

### ఉక్తరచన – ప్రయోజనాలు :

- బాలగేయాలు, కథాకథనం, నాటకీకరణం వలన కలిగే ప్రయోజనాలు అన్నీ ఉక్తరచనల వల్ల కూడా కలుగుతాయి.
- విషయవ్యక్తీకరణ క్రమపద్ధతిలో సాగుతుంది.
- చక్కటి వక్తలుగా రాణిస్తారు.
- వాదనాపటిమ పెరుగుతుంది.
- ఆనందం, ఉత్సాహం, స్వయంకృషి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.
- ధారాళత, స్పష్టత, నిర్దుష్టత గల చక్కని భాషణశక్తి అలవడుతుంది.
- సభామర్యాదలను పాటించడం తెలుస్తుంది.
- విషయసేకరణ కోసం వివిధ గ్రంథాల పఠనం అలవడుతుంది.

### భాషణ లోపాలు - నివారణ చర్యలు :

- వాచిక చర్యల్లో నిర్దుష్టమైన ఉచ్చారణ, భాషకు సహజమైన విరామం, వాచికాభినయం, ఊనిక, ధార మొదలైనవి సాధించాలి.
- నిర్దుష్టమైన పఠనం, లేఖనం అలవడాలంటే నిర్దుష్టమైన వాచికచర్య అలవాటుకావాలి.
- వాగ్దోషాలను స్థూలంగా మూడు విధాలుగా విభజించవచ్చు.
- <u>**భావ దోషాలు :**</u> విషయం తప్పుచెప్పినట్లయితే అది భావ దోషమవుతుంది.

  **ఉదా :** *తిక్కనకుగల బిరుదు ఆదికవి*

  *నన్నయ బిరుదు కవిబ్రహ్మ*

  *శ్రీనాథుని బిరుదు సహజ పాండిత్యుడు మొదలైన భావదోషాలు*

**<u>భాషా దోషాలు :</u>**

☞ భాషకు సంబంధించిన దోషాలను భాషాదోషాలంటారు.

☞ కర్త, కర్మ, క్రియ, లింగం, వచనం, కాలం, నామవాచకం, విశేషణం, విభక్తి, సమాసం మొదలయిన భాషా విషయాలను సరిగ్గా గుర్తించక మాట్లాడితే భాషాదోషాలు ఏర్పడతాయి.

☞ సరిగా సంధి చేయక పోవటం, వైరి సమాసాలు కూడా భాషా దోషాలే.

**ఉదా :** నేను రేపు ఢిల్లీ వెళ్ళితిని
నా పుస్తకం నిన్న నీకు ఇస్తాను
రాము, గోపి కలిసి బడికి వెళ్ళెను

**ఉదా :** పిల్లలు అల్లరి చేసినాడు.
కర్తకు, క్రియకు వచన వైరుధ్యం
అనవసరంగా పునరుక్తులు వాడటం.

**ఉదా :** స్త్రీ మహిళాజాతిని తక్షణమే ఉద్ధరించాలి (స్త్రీ లేదా మహిళ ఏదో ఒకపదంచాలు) ఇలాంటివే, అగ్గి, నిప్పు, గేటుగుమ్మం మొదలైనవి. ఇలా పలురకాల భాషా దోషాలుంటాయి.

☞ **ఉచ్చారణ దోషాలు :** భావ, భాషా దోషాలకంటే కూడా ఎంతో జాగ్రత్తగా సవరించవలసిన దోషాలివి. వీటిని ప్రాథమిక దశలోనే సరిచేయకపోతే క్రమంగా లిఖితదోషాలకు దారితీస్తాయి. వీటిని క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

☞ **వేగోచ్చారణ :** శ్రోతలు స్పష్టంగా అనువదించలేనంత వేగంగా మాట్లాడటం ఒక రకమైన ఉచ్చారణ దోషం.

☞ **కారణాలు :** 1. భయం 2. తాము మాట్లాడేది సరైందో, కాదో అనే సందేహం 3. అనుకరణ దోషం కూడా కావచ్చు.

☞ **సమవేగరాహిత్యం :** కొందరు మాట్లాడేటప్పుడు మొదట నెమ్మదిగా మొదలుపెట్టి, పోను పోను వేగం ఎక్కువ చేసి, చివరలో అస్పష్టంగా అర్థరహితంగా మాట్లాడతారు. (వాక్యం చివరలు మింగివేయడం)

☞ **సమస్వరరాహిత్యం :** కొందరు మాట్లాడేటప్పుడు మొదట బాగా వినబడేటట్లు ప్రారంభించినా, చివరకు పోయే కొద్దీ స్వరాన్ని తగ్గించి శ్రోతకు వినపడకుండా మాట్లాడతారు.

☞ **ధ్వనులను తారుమారు చేయడం :** సాధారణంగా చాలామంది విద్యార్థులు చేసే ఉచ్చారణ దోషాలివి, వీటినే ధ్వని దోషాలంటారు.

1. అచ్చులకు బదులు హల్లులు పలకడం లేదా హల్లులకు బదులు అచ్చులు పలకడం.

   **ఉదా :** అన్నం - వన్నం, ఇల్లు - యిల్లు, వినాయక - ఇనాయక, వీరయ్య - ఈరయ్య

2. ఘోషాలకు - అఘోషాలు, అఘోషాలకు - ఘోషాలు పలకడం లేదా మహాప్రాణాలకు - అల్పప్రాణాలు, అల్పప్రాణాలకు - మహాప్రాణాలు పలకడం ఒత్తులున్న చోట తీసివేసి పలకడం, ఒత్తులు లేని చోట ఒత్తి పలకడం.

   **ఉదా :** భగవంతుడు - బగవంతుడు, ఉచ్చారణ - ఉచ్ఛారణ
   ఉపాధ్యాయుడు - ఉపాద్యాయుడు, విద్య - విధ్య
   భారతం - బారతం నిర్దేశం - నిర్ధేశం

3. అనునాసిక ఉచ్చారణ దోషాలు

   **ఉదా :** అన్న - అణ్ణ
   జ్ఞానం - ణ్యానం/గ్నానం/గ్యాణం
   పరిణతి - పరినతి

4. చ,శ,ష,స,లలో ఒకదానికొకటి పలకడం తారుమారుచేసి ఉచ్చరించడం.

   **ఉదా :** అశోకుడు - అసోకుడు దేశం - దేషం
   శివుడు - సివుడు దేశం - దేసం
   షికారు - సికారు శేషం - శేసం

5. అంతస్థాలలోని య, వ అనే వర్ణాలు పదాదినవచ్చినపుడు వాటిని పలకకపోవడం

   **ఉదా :** యంత్రం - అంత్రం వేప - ఏప

6. పదాదిని అచ్చు పలకవలసిన చోట య, వ, అనే అంతస్థాలను చేర్చి పలకడం

   **ఉదా :** ఎక్కడ - యెక్కడ ఏమరపాటు - యేమరపాటు లేదా వేమరపాటు

7. సంయుక్తాక్షరాలను - ద్విత్వాక్షరాలుగా, ద్విత్వాక్షరాలను - సంయుక్తాక్షరాలుగా పలకడం.

**ఉదా :** హరిశ్చంద్రుడు - హరిచ్చంద్రుడు ఆశ్చర్యం - అచ్చరం

పచ్చిపులుసు - పక్షిపులుసు పాశ్చాత్యులు - పాచ్చాత్యులు.

8. 'ళ'ను సరిగా ఉచ్ఛరించలేకపోవడం

**ఉదా :** సరళ - సరల పళని - పలని

పెళ్ళి - పెల్లి కళ్ళు - కల్లు /కండ్లు

9. థ - ధలకు భేదం లేకుండా పలకడం.

**ఉదా :** కథ - కధ

10. ర,ల,ళ, లను తారుమారు చేయడం (ఇది చిన్న పిల్లల్లో ఎక్కువ).

**ఉదా :** రామారావు - లామాలావు

కాలం - కాళం

ఫలం - పళ్ళెం

11. **దంత్యతాలవ్యాలను తారుమారు చేయడం :**

**ఉదా :** చ౯లి - చలి జేమ - జామ

12. తుదలుతుంచివేయడం అంటే అజంతాలైన అక్షరాలను హలంతాలుగా పలకడం.

**ఉదా :** నీపేరేమి - నీపేరేం వచ్చినాడు - వచ్చినాడ

రాము - రామ్

13. అక్షరాలను కుదించడం

**ఉదా :** సహజంగా - సాజంగా మహరాజు - మారాజు

14. హల్లులతో కూడా ఉన్న అచ్చులను మార్చడం

**ఉదా :** రాత్రి - రేత్రి, రెండు - రొండు

15. కొన్ని పదాలను తప్పుగా ఉచ్ఛరించడం

ఉచ్ఛరించే విధానం - రాసేవిధానం **ఉదా :** బ్రామ్హణుడు - బ్రాహ్మణుడు

16. ఒక హల్లుకు బదులు - వేరొక హల్లును పలకడం

**ఉదా :** కొబ్బరికాయ - గొబ్బరికాయ కనుక - గనుక

కాన - గాన (పరుషానికి సరళం) రబ్బరు - లబ్బరు

17. వర్ణమార్పిడి దోషాలు (వర్ణవ్యత్యయం)

**ఉదా :** పగిలిన - పలిగిన మిగిలిన - మిలిగిన

**ఉచ్చారణ దోషాలు ఏర్పడటానికి కారణాలు :**

- వాగేంద్రియాలలోని అపరిపక్వత.
- పరిసర ప్రభావం.
- ధ్వనుల స్థానకరణ ప్రయత్నాలు సరిగా తెలియకపోవడం.
- తల్లిదండ్రుల అశ్రద్ధ.

**పఠనం - సంసిద్ధత :**

- నిత్యజీవితంలో భాషణమే ఎక్కువ ఉపయోగపడినప్పటికీ జ్ఞానసంపాదనకు పఠనమే ఎక్కువ తోడ్పడుతుంది.
- భాషాలక్షణాలను పఠనం ద్వారానే విద్యార్థి ఎక్కువగా గ్రహిస్తారు. "కావ్యం చదవనినోరు,కారం తినని నాలుక ఒకటే" అని తెలుగునాట ఒక సామెత.
- ఒక రచయిత చెప్పిందేమిటో తెలుసుకోవడం, దాని అర్థాన్ని గురించి ఆలోచించడం, అది ఏ భావనను వ్యక్తీకరిస్తుందో నిర్ణయించడం పఠనం అని చెప్పవచ్చు.

- విద్యార్థులకు శ్రవణ భాషణ నైపుణ్యాలు పాఠశాల ప్రవేశానికి పూర్వమే ఉంటాయి. కేవలం ఆ నైపుణ్యాలను మెరుగుపరచి పఠన, లేఖన సామర్థ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత.
- భాషణంతో సంబంధం గలది పఠనమే కాని లేఖనం కాదు.
- భాషణ, పఠనాలకు వాగింద్రియాలు పనిచేస్తాయి. లేఖనం అలాకాదు. చేతి వేళ్ళకు మాత్రమే పని. కాబట్టి భాషణంలో సంబంధపరచి పఠనాన్ని సులభంగా నేర్పవచ్చు. ఆధునిక విద్యావిధానంలో బోధనలో లేఖనానికంటే పఠనానికే మొదటి స్థానం ఉంది.

## పఠనం బోధనా పద్ధతులు :

- అక్షరపద్ధతి
- పదవాక్యపద్ధతి
- కథాపద్ధతి

- **అక్షరపద్ధతి :** ఇది రెండు రకాలు **(ఎ) ప్రాచీనాక్షరపద్ధతి (బి) నవీనాక్షరపద్ధతి**
- **(ఎ) ప్రాచీనాక్షరపద్ధతి :** దేశంలో సాంప్రదాయకంగా వస్తున్న ప్రాచీన పద్ధతి. అక్షరపద్ధతి. దీనినే వర్ణసమామ్నాయపద్ధతి అనికూడా అంటారు. ప్రాచీన పద్ధతిలో అక్షరాభ్యాసంతో భాషా శిక్షణ ప్రారంభమయింది. అక్షరాలను దిద్దుతూ నోటితో పలకడం ద్వారా వర్ణమాలలోని అక్షరాలన్నింటినీ వరుస క్రమంలో నేర్పేవారు. ఇలా అక్షరాలతో ప్రారంభించి క్రమంగా పదాలను, వాక్యాలను చదవటం తార్కికమైన పద్ధతి.
- **(బి) నవీనాక్షరపద్ధతి :** పఠనబోధనలో నవీనాక్షర పద్ధతి క్రింది విధంగా ఉంటుంది.
- వర్ణమాలలో తరచుగా అక్షరాలను తీసివేసి మిగిలిన వాటిని మొదట నేర్పడం
- గుణింతాలలో కూడా సంయుక్తాక్షరాలను తీసివేసి మిగిలిన వాటిని మొదట నేర్పడం.
- అక్షరాలను వర్ణమాలలో ఉండే క్రమంలోగాక ఆకార సామ్యాన్ని బట్టి కొన్ని వర్గాలుగా చేసి నేర్పించడం (వీటిని గుర్తుంచుకోవడం కొంచెం తేలిక)
- ఏ వర్గంలో చేరని అక్షరాలను చివరలో ప్రత్యేకంగా నేర్పడం.

  రూపసామ్యం ఉన్న అక్షరాలు (వర్గాలు) : అ, ఆ, ట, త, ల, అ, ఉ, ఊ, ద, ధలను నేర్పించడం.

## ఆధునిక బోధనా పద్ధతులు :

ఇవి 3 విధాలు :

- (1) పద పద్ధతి (2) వాక్య పద్ధతి (3) కథాకథన పద్ధతి
- **పద పద్ధతి :** పదాలను ప్రాతిపదికగా తీసుకొని విద్యార్థులు చూసి చదివేటట్లు చేయడాన్ని "పదపద్ధతి" అంటారు.
- తెలిసినవాటి నుంచి తెలియని వాటికి (known to unknown) అనే విద్యా సూత్రం ద్వారా తెలిసినవి బొమ్మలు (ఆకారాలు) తెలియనివి అక్షరాలు, తెలిసిన బొమ్మల ద్వారా పదాలస్వరూపాన్ని సులభంగా గ్రహించి చెప్పగలరు. పదాల్ని చదివి పదాలలోని అక్షరాల్ని విద్యార్థులు గుర్తిస్తారు. దీనికి ఉపకరణాలుగా మెరుపు అట్టలుగా ఒక పదానికి – ఒకసెట్ (నాలుగు 4) మెరుపు అట్టలు కావాలి.
- **గుర్తింపు అట్టలు :** విద్యార్థులకు బాగా తెలిసిన మనిషి/ జంతువు/ వస్తువు పేరు పెద్ద అక్షరాలలో, అట్టకు ఒకవైపున రాయాలి. ఆ పేరుకు పైనగాని, కిందగాని దానికి సంబంధించిన బొమ్మను వేయాలి. ఈ అట్టను "గుర్తింపు అట్ట" అంటారు.
- **స్వయం సవరణ అట్ట :** ఒక అట్టను తీసుకొని, పైన గుర్తింపు అట్టలో రాసిన పదాన్ని ఒకవైపు దాని బొమ్మను రెండవవైపు వేయాలి. ఈ అట్టను స్వయం సవరణ అట్ట అంటారు.
- **మూడవ అట్ట :** ఒక వైపు బొమ్మ, రెండో వైపు ఖాళీగా ఉంచాలి.
- **నాల్గవ అట్ట :** ఒక వైపు పేరు, రెండోవైపు ఖాళీగా ఉంచాలి. ఈ మూడు, నాలుగు అట్టలు వెనుక వైపున ఖాళీగానే ఉంటాయి. ఈ రెండు అట్టలను (3,4) జతకూర్పు అట్టలు (Matching Flash cards) అంటారు.
- **వాక్య పద్ధతి :** వాక్యాలను ప్రాతిపదికగా తీసుకొని విద్యార్థులు చూసి చదివేటట్లు చేయడాన్ని వాక్య పద్ధతి అంటారు. ఈ వాక్యాలు కూడా విద్యార్థులకు బాగా తెలిసినవిగా ఉండాలి. సులభంగా అర్థవంతంగా ఉండి, పిల్లల అనుభవాలకు దగ్గరలో ఉండాలి.

  ఈ పద్ధతిలో ముందుగా 4 లేక 5 వాక్యాలలో పఠనం మొదలు పెట్టడం మంచిది. పద పద్ధతిలో ఉపయోగించిన మెరుపు అట్టల విధానాన్ని ఇందులో కూడా ఉపయోగించవచ్చు.

## వాక్యపద్ధతి ప్రయోజనాలు :

- వాక్యం సంపూర్ణమైన భావాన్నిస్తుంది. కనుక ఆధునిక విద్యావేత్తల ప్రకారం విద్యార్థులకు పఠనం నేర్పడానికి ప్రశస్తమైంది. పదపద్ధతి కంటే ఇది మేలయినది.
- ఆధునిక విద్యా విధానాన్ననుసరించి పఠన భోధన జరిపే అన్ని దేశాల్లో ఈ వాక్య పద్ధతి ఆచరణలో ఉంది.
- పదపద్ధతిలోని ప్రయోజనాలన్నీ దీనిలో ఉండటమేకాక, దీనిలో భావం మరింత బాగా అర్థం కావటంతో పఠనం మరికొంత సమర్థంగా సాగుతుంది.

## కథా పద్ధతి :

- ఇందులో కథా చిత్రాలను ప్రాతిపదికగా తీసుకోవాలి. కథలంటే బాలబాలికలకు సహజంగా అనురక్తి ఉండడం వల్ల వాక్యాలకంటే ఎక్కువ అర్థవంతం కావడం వల్ల ఇది మరింత ఉపయోగకరమని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల అభిప్రాయం.
  1. **ఉదా :** సింహం - నాలగెద్దులకథ
  2. **ఉదా :** రెండు పిల్లులు - కోతి - రొట్టెముక్క

## పఠనం - బేధాలు (పఠనం రకాలు) :

- చదివేరీతిని బట్టి పఠనం రెండు రకాలు
  - ప్రకాశ పఠనం (బాహ్యపఠనం)
  - మౌనపఠనం
- ఇక విషయాన్ని గ్రహించడాన్ని బట్టి పఠనం రెండు రకాలు. (అధ్యయన బేధాలు) (Differences in study)
  - క్షుణ్ణపఠనం
  - విస్తారపఠనం
- **ప్రకాశపఠనం :** లిఖితరూపంలో ఉన్న అంశాల్ని వాగింద్రియాల సహాయంతో తగిన వేగంతో, తడబాటులేకుండా, శబ్దయోగంగా, హెచ్చుస్వరంతో శ్రోతలకు వినపడేటట్లుగా, విశదమయ్యేటట్లుగా, స్పష్టంగా, భావస్ఫోరకంగా పఠించడాన్ని ప్రకాశపఠనం అంటారు. దీనికే వాచాపఠనమని, బాహ్యపఠనమని, బాహిరపఠనమని బిగ్గరగా చదవడమని, పైకి చదవడం అనే పేర్లున్నాయి.

  తొలుత ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠాన్ని విరామచిహ్నాలను పాటిస్తూ, స్వరబేధంతో, ఉచ్చారణ వైవిధ్యంతో, భావం వెల్లడి అయ్యే విధంగా వినేవాళ్ళకు (విద్యార్థులకు) అర్థమయ్యేరీతిలో పఠన లక్షణాలన్ని ఉండేలా ఆదర్శంగా ప్రకాశపఠనం చేస్తాడు.

  ప్రకాశ పఠనం అభ్యాసం చేయించడంలో రెండు రకాలున్నాయి. అవి సామూహిక పఠనం, వైయుక్తిక పఠనం.

## సామూహిక పఠనం లేదా సాముదాయిక పఠనం :

- దీనిలో విద్యార్థుల పఠన దోషాలు సరిచేయలేం. విద్యార్థులందరు ఒకేసారి చదవటంతో ఎవరు ఒప్పుగా చదువుతున్నారో, ఎవరు తప్పుగా చదువుతున్నారో తెలుసుకోవడం కష్టం కనుక దీనిని నిరుత్సాహపరచాలి.
- <u>**వైయుక్తిక పఠనం**</u> **:** వీలైనంతవరకు విద్యార్థులతో వైయుక్తిక పఠనం చేయించడమే మంచిది. ఒకరు చదువుతున్నప్పుడు మిగిలిన విద్యార్థులందరూ జాగ్రత్తగా పరిశీలించి దోషాలు స్వయంగా తెలుసుకొని తప్పులు సరిదిద్దుకోవడం దీని వల్ల సాధ్యపడుతుది. ఉపాధ్యాయుడికి విద్యార్థుల పఠనదోషాలు గమనించడానికి వాటినే సరిదిద్దడానికి వైయుక్తిక పఠనమే శరణ్యం.
  - పఠనం నేర్చుకొనే ప్రారంభదశలో విద్యార్థులదృష్టి, ఒక్క అక్షరానికే పరిమితమై ఉంటుంది. క్రమంగా అది పదాలకు, ఆపైన వాక్యాలకు విస్తరిస్తుంది. ఒక్క చూపులో విద్యార్థి ఎంతవరకు చూడగలుగుతాడో అది అతని "చూపుమేర" అవుతుంది. దీనినే నమనమితి (Eye span) అనికూడా అంటారు.
  - అట్లాగే ఒక్క గుక్కలో ఒకసారి అర్థవంతంగా ఉచ్చరించగల (పలకగలిగే) పదసముదాయాన్ని "పలుకుమేర" అంటారు. దీనినే 'వాఙ్మతి' అంటారు. చూపుమేరను పలుకుమేరను సమన్వయించుకొన్న విద్యార్థి ధారాళంగా చదవగలుగుతాడు.
  - ఒకే సమయంలో చూస్తున్న శబ్దస్థానానికి, పలుకుతున్న శబ్ద స్థానానికి మధ్య ఉన్న అంతరాన్ని "చూపుమేర - పలుకుమేర" అంతరం అంటారు. దీనిని "వాఙ్నయనమితి" (Eye voice pair) అనికూడా అంటారు.
  - పలుకుతున్న శబ్ద స్థానం కంటే చూస్తున్న శబ్ద స్థానం ముందున్నప్పుడు, అది 'పురోగమన వాఙ్మయ నమితి' అంటారు.

- ✪ పలుకుతున్న శబ్దస్థానం కంటే చూస్తున్న శబ్దస్థానం వెనుకబడితే అది "తిరోగమన వాఙ్మయ నమితి" అంటారు.
- ✪ విద్యార్థులలో 'పురోగమన వాఙ్మయ నమితి' ఏర్పడేలా ఉపాధ్యాయుడు శిక్షణ ఇస్తే పఠనం బాగా అభివృద్ధి చెందుతుంది.

☞ **మౌనపఠనం :** పఠన ప్రయోజనాలు సాధించాలంటే ముఖ్యంగా పఠనంలో నాలుగు గుణాలు ఉండాలి.

- ✪ విషయ వివరణం
- ✪ భాషోచితమైన ధార (లేదా) గమనం
- ✪ భావానుగుణమైన పఠనం
- ✪ శైలి (లేదా) ధోరణి

☞ మౌనపఠనానికి,ప్రకాశపఠనం పునాది. ఇది బాహ్యపఠనానికి భిన్నమైంది.

## మౌనపఠనం - నిర్వచనం :

☞ వాగింద్రియాలను కదిలించకుండా, చూపులను పఠనాంశం మీద నడిపిస్తూ విషయగ్రహణ చేస్తూ మనస్సులో చదవడాన్ని మౌనపఠనం అంటారు.

☞ వాగింద్రియాలకు శ్రమ కలిగించక కేవలం కంటితో మనస్సులో మౌనంగా చదువుకోవడాన్ని 'మౌనపఠనం' అంటారు.

- ✪ లిపిని మౌనంగా చదివే పఠనమే మౌనపఠనం.
- ✪ దీనినే గంభీర పఠనమని, నిశ్శబ్ద పఠనమని అంటారు.

## మౌనపఠనం ప్రయోజనాలు :

- ✪ వాగింద్రియాలకు శ్రమ ఉండదు.
- ✪ విస్తార పఠనానికి ఇది నాంది.
- ✪ పఠనవేగాన్ని పెంచుతుంది.
- ✪ మానసిక విశ్రాంతిని కలిగిస్తుంది. శ్రాంతిని తొలగిస్తుంది.
- ✪ గ్రంథాలయంలో పఠించడానికి ఉపకరిస్తుంది. కాబట్టి ఇది సాంఘిక ప్రయోజనం కలది.
- ✪ విషయగ్రహణను, అర్థగ్రహణను పెంపొందిస్తుంది.

☞ **క్షుణ్ణపఠనం :** ప్రతి అంశాన్ని వివరంగా చదవడాన్నే క్షుణ్ణపఠనం అంటారు.

☞ పఠనాంశాన్ని లోతుగా తరచి దాని ద్వారా తెలుసుకోవడానికి వీలైన విషయాలన్నిటి క్షుణ్ణంగా తెలుసుకోవడమే క్షుణ్ణపఠనం.

☞ ఒక అంశంలోని భాషా విశేషాలు, భావ విశేషాలు అన్నీ సమగ్రంగా తెలుసుకుంటూ చదవటమే క్షుణ్ణపఠనం అనవచ్చు.

☞ క్షుణ్ణపఠనం అంటే క్షుణ్ణంగా చదవడమని అర్థం. క్షుణ్ణంగా చదవడమంటే ఏదీ వదిలిపెట్టకుండా మొదటి నుంచి చివరిదాకా అమూలాగ్రం, ఆసాంతం చదవడమని అర్థం.

☞ పఠనాంశంనుంచి పఠిత గ్రహించదలచిన విషయాలన్నింటిని గ్రహించడం క్షుణ్ణపఠనం. శబ్దం మీద, అర్థంమీద దృష్టి ఉంచి అమూలాగ్రం పఠించడమే క్షుణ్ణపఠనం.

☞ నాష్ (Nase) చెప్పినట్లు "కాసట బీసటగా వివిధ విషయాలు చదవడం కంటే, విషయమొక్కటే అయినా, క్షుణ్ణంగా చదవటం మేలు" అన్నది దృష్టిలో ఉంచుకొని చదివిస్తే విద్యార్థి భావిజీవితంలో సాహిత్యాన్ని చదివి ఆనందించగలడు.

☞ ఈ సందర్భంలో బేకన్ అనే విద్యావేత్త తన వ్యాసంలో చెప్పిన విధంగా "కొన్ని పుస్తకాలు రుచి చూసేవిగానూ మరికొన్ని మింగివేసే విధంగానూ, ఇంకా కొన్ని నమిలి జీర్ణం చేసుకొనే విధంగానూ ఉంటాయి. లిపి రూపంలోని భావాలను నమిలి జీర్ణం చేసుకోగలిగిన పఠనమే క్షుణ్ణపఠనం."

☞ విద్యార్థులకు క్షుణ్ణపఠన అభ్యసనం పెంపొందించడానికి ప్రతి తరగతికి ఒక వాచకం ఉంటుంది. తరగతి గదుల్లో బోధించే పాఠాల్లోని విషయ సంబంధమైన, భాషా సంబంధమైన, సాహిత్య సంబంధమైన అంశాలను పూర్తిగా అవగతం చేసుకోవడం క్షుణ్ణపఠనం ఉద్దేశం. ఒక్కో అంశాన్ని విశ్లేషించి, వ్యాకరించి, వివరంగా నేర్చుకోవడమే దీనిలోని ప్రత్యేకత.

☞ "జడ ప్రాయంగా ఉన్న అమిత జ్ఞానం కన్నా చైతన్య రూపంలో ఉన్న పరిమిత జ్ఞానమిన్న" అన్న సూక్తి క్షుణ్ణపఠనానికి వర్తిస్తుంది. ఈ పఠనం ప్రకాశంగా కాని, మౌనంగా కాని లేదా రెండు విధాలుగా కానీ జరుగుతుంది.

- **విస్తార పఠనం :** బాహ్యపఠనం ద్వారా కాని, మౌనపఠనం ద్వారా కాని స్థూలాభిప్రాయాలను గ్రహించగల పఠనాన్ని 'విస్తార పఠనం' అంటారు.
- శబ్దార్థాలను స్థూలంగా గ్రహిస్తూ పఠించే విధానమే "విస్తార పఠనం". క్షుణ్ణ పఠనంలో భాషకు, విషయానికి ప్రాధాన్యతనిస్తే, విస్తార పఠనంలో భావానికీ, విషయానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.
- పాఠ్యవిషయజ్ఞానంతోపాటు, భాషా విషయసాహిత్యాంశాల ఆధారంగా విస్తారమైన జ్ఞానాన్ని పొందడానికి ఉపకరించే పఠనమే విస్తార పఠనం.
- జ్ఞానం అనంతమైనది. అది ఒక సాగరం వంటిది. విద్యార్థి విశేషజ్ఞానాన్ని సముపార్జించాలంటే కేవలం వాచకం ఒక్కటే పఠిస్తే సరిపోదు. కనుక విద్యాభ్యాస కాలంలో విద్యార్థి విశేషంగా వాచకేతర పుస్తకాలను కూడా చదివి జ్ఞానాన్ని సంపాదించాలి. తక్కువ కాలంలో ఎక్కువ పఠనాన్ని సాగిస్తూ, విస్తృతాంశాల్ని గ్రహిస్తూ విశేషజ్ఞానం పొందడానికి తోడ్పడేదే విస్తార పఠనం. దీనినే "విస్తృత పఠనం" అని విస్తారాధ్యయనం" అనికూడా అంటారు.
- క్షుణ్ణ పఠనం చేయాలంటే జీవితకాలంలో చాలా తక్కువ పుస్తకాలు మాత్రమే చదవగలుగుతాం. భాషకు ప్రాముఖ్యమివ్వకుండా, విషయానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి సాధ్యమైనంత ఎక్కువ జ్ఞానాన్ని పొందటానికి వీలైనన్ని ఎక్కువ పుస్తకాలు చదవగలగడం "విస్తార పఠనం" లక్షణం.
- విషయజ్ఞానాన్ని పెంచుకోవడానికి, అనంత సాహిత్య పరిచయానికి విస్తార పఠనం అవసరం. దీనికి వేగవంతంగా సాగే మౌన పఠనం బాగా ఉపయోగపడుతుంది.
- ఎక్కువ మంది విద్యార్థులలో ప్రాథమికోన్నత దశల నుంచి పఠనోత్సాహం ప్రారంభమవుతుంది. అందువల్ల ఆరవ తరగతి నుంచి ఉపవాచకాల బోధనలో విస్తార పఠనం ప్రారంభమవుతుంది. ఈ దశలో విద్యార్థుల్ని మంచి పుస్తకాలు చదివే పఠనం వైపు మళ్ళించకపోతే, వారి కంటికి కనిపించే, బజార్లలో దొరికే విలువలులేని పుస్తకాలను అద్దెకు తెచ్చుకొని, చదువుతూ కాలాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుంటారని "రస్సెల్" అనే విద్యావేత్త తన ఆవేదనను వెలిబుచ్చారు.

**విస్తార పఠన నైపుణ్యాభివృద్ధికి మార్గాలు :**

- గ్రంథాలయాలు
- ఉపవాచకము
- వివిధపత్రికలు
- పాఠశాల పత్రిక
- సారస్వత సంఘాలు
- పుస్తక ప్రదర్శనలు

## లేఖనం - సంసిద్ధత :

లేఖనం చతుర్విధభాషా నైపుణ్యాలలో నాల్గోది, చివరిది కఠినతమమైంది. అతి ముఖ్యమైంది. వాచిక చర్యకు అక్షర రూపమే లేఖనం. ధ్వని రూపంలోని భాషాంశం లిపి రూపాన్ని సంతరించుకోవడమే లేఖనం. అంటే ధ్వనిని లిఖించడమే లేఖనం. వ్యక్తమైన వెంటనే లిపి రూపం దాల్చిన భావ ప్రకటన సాధనమే లేఖనం. భాషకు సహజరూపం భాషణమైతే దాని ప్రతిబింబం లేఖనం. వాగ్రూపమైన భాషకు ఒక స్థిరమైన రూపాన్ని కల్పించడాన్ని లేఖనం అంటారు. లేఖనం అంటే లిపి రూపాలను గుర్తుపెట్టుకొని రాయడం. ఆ లేఖనంలో ధ్వనులకు ఏర్పరచుకున్న ఆకృతులు ప్రధానాలు.

- లేఖనం భాషా నైపుణ్యాలలో చివరిదైనా అతి ముఖ్యమైంది. లేఖనం అంటే రాయడం అని అర్థం. "శ్రవణ గోచరాలయిన భాషా ధ్వనులను, అక్షిగోచరాలుగా లిపి రూపంలో రాయడమే లేఖనం".
- "లింపతి" అనే పదం నుంచి లేఖనమనే పదం ఏర్పడింది.'లింపతి" అంటే వర్ణాలను పూయడం అని అర్థం. ఇక్కడ వర్ణం అంటే రంగు. కాని భాషా పరంగా భాషా వర్ణాలని చెప్పుకొంటాం.
- వాగ్రూపమైన భాషకు ఒక స్థిర రూపం కల్పించడాన్ని లేఖనం అంటారు.
- సాంప్రదాయ పద్ధతిలో మొదట అక్షరాలను దిద్దించటం, ప్రతిరోజు కొత్తవి చెప్పేముందు తెలిసినవన్ని రాయమనడం. ఇలా అక్షరాలు, గుణింతాలు అన్నీ వచ్చాక రెండక్షరాలు, మూడక్షరాలు గల పదాలు రాయడం, చదవడం నేర్పి క్రమంగా వాచకం ప్రవేశపెట్టేవారు. ఈ పద్ధతి పిల్లలలో విద్యపట్ల వైముఖ్యం కలిగిస్తుందని, పిల్లల మానసిక తత్వానికి విరుద్ధమని, భాషణ పఠనాలు నేర్పిన తరువాతే లేఖనాన్ని నేర్పడం మంచిదని పలువురి అభిప్రాయం.

## లేఖన నైపుణ్యం పెంపొందించే విధానం (ఆధునిక పద్ధతి) :

- అర్థరహితమైన అభ్యాసంపట్ల విద్యార్థి అభిరుచి చూపదు. అక్షరాలు దిద్దడమనేది అతని దృష్టిలో అర్థంలేని వ్యర్థమైనపని. అక్షరాల కూర్పు వల్లే పదాలు ఏర్పడుతాయనే జ్ఞానం ఆ వయసులో ఉండదు.
- అందువల్ల లేఖనాన్ని ప్రారంభించడానికి ముందుగా విద్యార్థి చేత కండారలు గట్టిపడటం కోసం వారికి ఆసక్తి కలిగించే కొన్ని అభ్యాసాలు చేయించాలి.

## మంచిరాతకు ఉండవలసిన లక్షణాలు :

- **రీతి :** రాసే విధానం అక్షర స్వరూపం స్పష్టంగా ఉండాలి. ఒక్కొక్క భాషకు ఒక్కొక్క రీతి ఉంటుంది. దానిని పాటించాలి. మనభాష గుండ్రంగా రాయాలి.
- **సమత :** రాతలో సమతను పాటించాలి. సమత అంటే అక్షరాల ఆకారం. పరిమాణం ఒక అక్షరం పెద్దదిగా, మరొకటి చిన్నదిగా ఉండకూడదు.
- **స్పష్టత :** స్పష్టత లోపించినట్లయితే, తక్కిన గుణాలకు విలువ ఉండదు.
- **భంగిమ :** మనం కూర్చుండే రీతి, లేఖన సాధనాన్ని పట్టుకునే విధానం కూడా ఉత్తమ దస్తూరికి సహకరిస్తాయి.
- **వర్ణక్రమ దోషరాహిత్యం :** స్పష్టంగా, అందంగా వేగంగా రాసినా, వర్ణక్రమ దోషరహితమైతే ఆ రాత ఉత్తమమనిపించుకోదు.
- **సౌష్టవం (లేదా) అందం :** అంటే లేఖనం చూడముచ్చటగా ఉండటం. అందుకే "ఆంధ్ర భాష మధురమాంధ్రాక్షరంబులు, మధువులొలుకు గుండ్రముత్తియములు"
- **విరామ చిహ్నాలు పాటిస్తూ రాయడం :** విరామ చిహ్నాలు పాటించి రాసినట్లయితే, చదివేవారికి చాలా అనుకూలంగా ఉంటుంది.
- **మంచి దస్తూరిని నేర్పే మార్గాలు :**
  - చూచిరాత/ దృష్టలేఖనం
  - ఉక్త లేఖనం

## దృష్టలేఖనం (చూచిరాత) :

- మంచి దస్తూరి అలవడేటట్లు చేయడానికి ఇవ్వవలసిన మొదటి అభ్యాసం చూచిరాత. ఇది రెండు విధాలుగా ఉంటుంది.

## కాపీ రైటింగ్ లేదా ఒరవడి లేదా మేలుబంతి (పంక్తి) రచన :

- ఉపాధ్యాయుడు మొదటి పంక్తిలో వాక్యాన్ని అందంగా రాసివ్వగా విద్యార్థి ఆ రాతను ఆదర్శంగా చేసుకొని దాన్ని చూస్తూ కింది పంక్తులలో అలాగే రాయడాన్ని కాపీ లేదా ఒరవడి లేదా మేలుపంక్తి రచన లేదా మేలు బంతి రచన అంటారు.
- పలకమీదగాని, పుస్తకం మీదగాని పై పంక్తిలో రాసిన రాతను ఆదర్శంగా తీసుకొని మిగిలిన పంక్తులలో విద్యార్థి ఆ అక్షరాలనే చూసి రాయడం ఒక విధమైన చూచిరాత ఒరవడి.
- ఈ కాపీ రైటింగ్‌లో పై పంక్తిని చూస్తూ విద్యార్థి తానురాసే మొదటి పంక్తి మాత్రమే రాస్తాడు. రెండో పంక్తి తాను రాసిన మొదటి పంక్తిని చూసిరాసే ప్రమాదం ఉంది. కాబట్టి పుటకింద పంక్తితో ప్రారంభించి, పైకి రాసుకుంటూ పోతే, పైవాక్యాన్నే చూసిరాస్తాడు. కాబట్టి తను రాసింది చూడడానికి తన చేయి అడ్డం ఉంటుంది. కాబట్టి మేలుపంక్తిలోని రాయడానికి వీలవుతుంది.
- **ఉక్తలేఖనం :** ఉక్తమంటే చెప్పిన, లేఖన మంటే రాత అని అర్థం. ఉక్తలేఖనమంటే ఉపాధ్యాయుడు చెప్పేమాటలను కాని, వాక్యాలను కాని, విద్యార్థులు పుస్తకాలేవీ చూడకుండా ధ్వనులను వింటూ, అక్షరాకృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటూ రాయడం. దీన్నే "డిక్టేషన్" అంటారు. ఉక్తలేఖనానికి ఎంపిక చేసుకున్న అంశాన్ని అవసరార్థంగా మూడు పర్యాయాలు చెప్పాలి. మొదటిసారి విద్యార్థులు వింటారు, రెండోసారి వింటూ పుస్తకాల్లో రాస్తారు.

# ప్రాక్టీస్ బిట్స్



1. భాష ఆలోచనలకు ఆకృతి అని అన్నది ( )
   1) హాకెట్ 2) జాన్సన్
   3) బ్లూమ్స్ 4) హెచ్.జే.వేల్స్
2. శ్రవణం- భాషణం - పఠనం - లేఖనం అనునది ( )
   1) చతుర్విధ భాషా నైపుణ్యాలు
   2) భాషానైపుణ్య చతుష్కం
   3) భాషాకౌశలాలు 4) పైవన్నీ
3. పదయుగళాలు కరం-ఖరం, కల-కళ, బావి-భావి వంటి పదాలను అభ్యసం చేయించడం వల్ల ఈ నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు. ( )
   1) భాషణం 2) పఠనం
   3) లేఖనం 4) శ్రవణం
4. 'వచ్' అను సంస్కృత ధాతువు నుండి జనించినది ( )
   1) వచనం 2) వాక్కు 3) వాచికం 4) పైవన్నీ
5. సంభాషణలు ఒకరే చెప్పక, ఒక్కొక్క పాత్ర ఒక్కొక్క విద్యార్థి ధరించినట్లయితే ( )
   1) సంభాషించడం 2) నాటకీకరణం
   3) ప్రదర్శన 4) ఏదీకాదు
6. సంధిచేయలేకపోవడం, వైరిసమాసాలు ఈ దోషాలు. ( )
   1) భావదోషాలు 2) భాషోత్పత్తి దోషాలు
   3) భాషాదోషాలు 4) వ్యాకరణ దోషాలు
7. జ్ఞానం-గ్యానంగా, పరిణతి - పరినతిగా, అన్న - అణ్ణగా రాయడంలో కలిగిన దోషం ( )
   1) హల్లుదోషం 2) మహాప్రాణదోషం
   3) అల్పప్రాణదోషం 4) అనునాసికదోషం
8. భాషానైపుణ్యాల్లో మూడవది భావగ్రహణ నైపుణ్యాల్లో రెండోది
   1) లేఖనం 2) పఠనం ( )
   3) శ్రవణం 4) భాషణం
9. మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుల దృష్టిలో అంగీకారం కాని పద్ధతి
   1) ప్రాచీనాక్షరపద్ధతి 2) నవీనాక్షరపద్ధతి ( )
   3) అక్షరపద్ధతి 4) వాక్యపద్ధతి
10. తెలిసిన వాటి నుండి తెలియని వాటికి అనే సూత్రం మీద నైపుణ్యాలను అభివృద్ధి చేసే పద్ధతి ( )
    1) వాక్యపద్ధతి 2) పదపద్ధతి
    3) కథాపద్ధతి 4) వివరణపద్ధతి
11. ప్రాచీన, నవీనాక్షర పద్ధతులలోని లోపాలను అధిగమించే పద్ధతి
    1) కథాపద్ధతి 2) అక్షరపద్ధతి ( )
    3) వాక్యపద్ధతి 4) పదపద్ధతి
12. నిర్వహణ విధానమంతా పదపద్ధతి, వాక్యపద్ధతిలాగే ఉండే పద్ధతి ( )
    1) కథాపద్ధతి 2) ఆధునికపద్ధతి
    3) అక్షరపద్ధతి 4) ప్రాచీనపద్ధతి
13. లిఖిత రూపంలో ఉన్న అంశాన్ని వాగింద్రియాల సహాయంతో శబ్దయోగంగా భావస్ఫోరకంగా పఠించడం ( )
    1) ప్రకాశపఠనం 2) బాహ్యపఠనం
    3) వాచాపఠనం 4) పైవన్నీ
14. ఒకే సమయంలో చూస్తున్న శబ్దస్థానానికి, పలుకుతున్న శబ్దస్థానానికి మధ్య ఉన్న అంతరాన్ని ఇలా అంటారు. ( )
    1) చూపుమేర 2) చూపుమేర - పలుకుమేర
    3) వాఙ్మయనమితి 4) 2,3
15. వాగింద్రియాలను కదిలించకుండా చూపులను పఠనాంశం మీద నడిపిస్తూ విషయగ్రహణ చేస్తూ మనసులో చదవడం
    1) మౌనపఠనం 2) గంభీరపఠనం ( )
    3) నిశ్శబ్దపఠనం 4) పైవన్నీ
16. బాహ్యపఠనం ద్వారా కాని, మౌనపఠనం ద్వారా కాని స్థూలాభిప్రాయాలను గ్రహించగల పఠనం ( )
    1) విస్తారపఠనం 2) క్షుణ్ణపఠనం
    3) ప్రకాశపఠనం 4) పైవన్నీ
17. శ్రవణగోచరాలైన భాషాధ్వనులను అక్షిగోచరాలుగా లిపి రూపంలో రాయడం ( )
    1) భాషణం 2) పఠనం
    3) లేఖనం 4) శ్రవణం
18. మంచి దస్తూరిని పెంచే మార్గాలు ( )
    1) దృష్టలేఖనం 2) వాక్యరచన
    3) ఉక్తలేఖనం 4) 1, 3
19. ప్రతి నైపుణ్యానికి పంచప్రాణాలుగా భావించే లక్షణాలు
    1) స్పష్టత - నిర్దుష్టత 2) సమత ( )
    3) అందం - వేగం 4) పైవన్నీ

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 4 | 5) 2 |
| 6) 3 | 7) 4 | 8) 2 | 9) 2 | 10) 2 |
| 11) 4 | 12) 1 | 13) 4 | 14) 4 | 15) 4 |
| 16) 1 | 17) 3 | 18) 4 | 19) 4 | |

# 3 బోధన పద్ధతులు

## పూర్వప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి బోధన పద్ధతులు

### కిండర్‌గార్డెన్ పద్ధతి :

- పాఠశాల ఒక తోట. దానిలోని బాలబాలికలు మొక్కలు. ఆ మొక్కలకు నీరందించి పోషించే తోటమాలే ఉపాధ్యాయుడు అని జర్మన్ తత్వవేత్త ఫ్రోబెల్ వక్కాణించాడు.
- ఫ్రోబెల్ తన పాఠశాలకు కిండర్‌గార్డెన్ (పిల్లలతోట) అనే పేరు పెట్టాడు. దీనినే 'బాలోద్యానము' అనికూడా అంటారు.
- ఫ్రోబెల్ పిల్లల్లో ఆధ్యాత్మిక ధృక్పథాన్ని పెంపొందించి వారు మొక్కల నుంచి వచ్చే పుష్పాల సౌరభాన్ని ఆస్వాదించేట్లు చేయాలని అభిలషించాడు.
- పిల్లలందరి ఎడల హెచ్చుప్రేమ కలిగిన ఫ్రోబెల్ వారిలో అంతర్లీనంగా ఉన్న పలు శక్తియుక్తులను వెలికి తీయాలని భావించాడు.
- పిల్లలు స్వభావరీత్యా మృదు స్వభావులైనందువల్ల వారిలో శీలనిర్మాణం సులభంగా చేయవచ్చునని ఫ్రోబెల్ విశ్వసించాడు.
- పిల్లలు ఆటలంటే ఎక్కువ మక్కువ చూపుతారు. వాటి ద్వారానే పిల్లల నిజస్వభావం వెలికి తెలుస్తుంది. ఈ దృష్టితో ఫ్రోబెల్ ఆటలు, పాటలతో కూడిన పలు ఉపకరణాల సాయంతోనే విద్యాబోధన చేసి ఆశించిన ప్రయోజనం పొందిన విద్యావేత్త తత్తవేత్త ఫ్రోబెల్.
- 1826లో ప్రతిపాదించిన ఈ బోధన విధానానికి '6 కృత్యాలను స్వయంగా నిర్వహించడం' అనే సూత్రం ఆధారం.
- ఈ భావనలనే "The Education and Plan" అనే పుస్తకంలో ఫ్రోబెల్ పొందుపరిచాడు.
- ఈ విధానంలో సమైక్యత, అభివృద్ధులకు ప్రాధాన్యత లభించింది.
- స్వతంత్రమైన ఆలోచనాశక్తులతోపాటు సృజనాత్మక శక్తులను, హావభావ ప్రకటనలను పెంపొందించటానికి ఆటపాటలను మాధ్యమాలుగా ఎంపిక చేసుకున్న ఫ్రోబెల్ విద్యార్థుల సర్వాంగీణ వికాసం ఈ పద్ధతి ద్వారానే సాధ్యమవుతుందని గ్రహించాడు.
- విద్యార్థుల నేత్రేంద్రియం, స్పర్శేంద్రియం, కండరాల చలనం, కాళ్ళు చేతుల కదలికలు మొదలయినవి విద్యార్థి ఇంద్రియ శిక్షణకు తోడవుతాయని ఫ్రోబెల్ విశ్వసించాడు. ఈ విధానంలో భాష నేర్పడం మౌఖికంగానే జరుగుతుంది.

### మాంటిస్సోరి పద్ధతి :

- ఇటలీ దేశంలోని రోమ్ పట్టణం ఒక ప్రసిద్ధి చెందిన నగరం. ఈ నగరంలోని విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఒక మానసిక వికలాంగుల (Feeble Minded Children) కేంద్రం పనిచేసేది.
- ఈ కేంద్రానికి ఇన్‌చార్జిగా పరిచేసినవారు మేరియా మాంటిసోరి.
- ఆమె వృత్తిరీత్యా వైద్యురాలు.
- మాంటిస్సోరి ప్రతిపాదించిన పద్ధతి ఒక బోధన పద్ధతి మాత్రమే కాదని విద్యారంగంలో ఒక విప్లవాత్మక ఆలోచనా విధానమని ప్రఖ్యాత విద్యావేత్త గిజుబాయ్ అభిప్రాయపడ్డాడు. శాస్త్రీయ ప్రపంచానికి సంబంధించిన నూతన సత్యాలను ప్రతిపాదించటంతోపాటు ఈనాటి సామాజిక, ఆర్థిక సమస్యలకు ఈ విధానం పరిష్కారాలను సూచిస్తుందని కూడా గిజుబాయ్ అభిప్రాయం. ఈ పద్ధతి గురించి చెప్తూ గిజుబాయ్ ఉపాధ్యాయుల ప్రతిష్టను పెంచగలిగేది, నూతన ఆదర్శాలను ప్రతిపాదించేది, మనిషిలోని శక్తి సామర్థ్యాలను, నైతిక విజయాలను అంచనా వేయగలిగేదని మెచ్చుకున్నాడు. ఆయన దృష్టిలో ఇది ఒక జీవన దర్శనం.
- జ్ఞానేంద్రియ శిక్షణకు ప్రాధాన్యత లభించిన ఈ విధానంలో శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేయడం జరిగింది.
- 3–7 సంవత్సరాల వయోపరిమితిలోని బాలబాలికలకు అనువయిన ఈ పద్ధతి ఆనాటికే ప్రచారంలో ఉన్న కిండర్‌గార్టెన్ విధానానికి సాదృశ్యమైనదైనా, కొన్ని ప్రత్యేకతలను కలిగి ఉంది.

- ఈ విధానంలోని పాఠశాల ఒక బాల గృహం.
- ఈ గృహ పరిసరాలు శిశువు సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయి.
- ఈ విధానంలో కూడా అభివృద్ధి, స్వేచ్ఛ, స్వయం అభ్యసనం, కండరాల శిక్షణ, జ్ఞానేంద్రియ శిక్షణలకు ప్రాముఖ్యత లభించింది.
- ఈ పద్ధతి అనుసరించే పాఠశాలలకు అనుబంధంగా ఒక బడితోట, ఆటస్థలం ఉంటాయి.
- ఇక పాఠశాలలో చేతి పనులగది, వ్యాయామగది, విశ్రాంతిగది, భోజనశాల ఉంటాయి.
- బోధన కోసం ప్రత్యేకంగా సిద్ధంచేసిన ఉపకరణాలు పాఠశాల విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. వీటిని ఉపదేశాత్మక పరికరాలు (Didactic apparatus) అంటారు.
- బాలల అభివృద్ధే ఈ పద్ధతిలో పాఠ్య ప్రణాళిక. వ్యక్తి వికాసం, సమిష్టి వికాసం, వ్యక్తి స్వాతంత్ర్యం, సమిష్టి స్వాతంత్ర్యం మొదలయినవి ఈ పాఠ్యప్రణాళిక సాధించే గమ్యాలు. ఈ విధానం విద్యార్థులలో సహకారభావన, సహజీవనం అనే కొంగొత్త విలువలు పెంచుతుంది.
- ఈ విధానంలో విద్య జీవితాంత ప్రక్రియ. వ్యక్తి మనసులో జన్మించి జిజ్ఞాసువుగా రూపొందుతుంది. విద్యార్థుల్లో స్వయంసిద్ధమైన అభ్యసనానురక్తిని పెంపొందించగల ఈ పద్ధతి విద్యార్థులను సంపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుంది.

### మాంటిస్సోరి పద్ధతిలో స్థూలంగా ఉండే అంశాలు :

- ఇది ఒక జీవన వికాస పద్ధతి. 3-7 సంవత్సరాల వయోపరిమితిలోని బాలబాలికలందరూ ఆత్మ పరిశీలన ద్వారా అభ్యసించే పద్ధతి.
- వికాస క్రియ ఒక చైతన్య క్రియ. ఇది నిరంతరం కొనసాగుతుంది.
- వికాసం చెందుతున్నప్పుడు ఎదురయ్యే ఆటంకాలను విద్యార్థులే స్వయంగా తొలగించుకోవాలి. సమస్యలను పరిష్కరించుకోవాలి. పరిస్థితులకు అనుకూలంగా మార్చుకోగలగాలి.
- విద్యార్థి లక్ష్య సాధనకు స్వేచ్ఛ మూలాధారమవుతుంది.
- వ్యక్తి స్వాతంత్ర్యంతోపాటు సమిష్టి భావనను పెంపొందిస్తుంది.
- ఈ పద్ధతిలోని ఉపకరణాలు ఇంద్రియ వికాసం, శబ్దజ్ఞానం, బౌద్ధిక వ్యాయామం, ప్రకృతి పరిచయం మొదలయిన వాటిని విద్యార్థులకు సమకూరుస్తాయి.

  ఈ విధంగా స్వయం అభ్యసనాన్ని స్వేచ్ఛా వాతావరణంలో కొనసాగించుటకు కల్పించిన వాతావరణమే మాంటిస్సోరి పద్ధతి అని చెప్పవచ్చు.

### కృత్యాధార పద్ధతి :

- ఈ పద్ధతినే కార్యకలాపాల పద్ధతి, కృత్యపద్ధతి, పని ద్వారా అభ్యసనం అనికూడా వ్యవహరిస్తారు.
- విద్యార్థుల శారీరక, మానసిక శక్తులను మేల్కొల్పి వారిని స్వయం అధ్యయన శీలురుగా మార్చడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది.
- మనదేశంలో ఈ పద్ధతిని మొదట ఈశ్వరీభాయి పటేల్ కమిటి ప్రస్తావించింది.
- గాంధీజి ప్రతిపాదించిన బేసిక్ విద్యా విధానం ఏదయినా ఒక చేతిపని ఆధారంగానే విద్యాబోధన జరగాలని చెప్పింది.
- గుణాత్మకమైన విద్యాభివృద్ధికి తోడ్పడే ప్రపంచ సంస్థ (Overseas Development - Agency - ODA) మనరాష్ట్రంలో ఈ కృత్యాధార బోధన అమలు జరపడానికి ఆర్థిక సహాయం చేసింది. 1986 నాటి జాతీయ విద్యావిధానం కూడా ప్రాథమిక స్థాయిలో ఈ విధానాన్ని అనుసరించి జరిపే బోధన సత్ఫలితాలనిచ్చి విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి తోడ్పడుతుందని నొక్కి చెప్పింది.

### కృత్యాలు – రకాలు :

- ఈ కృత్యాలు పలురకాలు. వీటిలో శోధన కృత్యాలు, నిర్మాణ కృత్యాలు ప్రదర్శన కృత్యాలు ఉంటాయి.
- **శోధన కృత్యాలు :** వీటినే అన్వేషణ (Exploratory) కృత్యాలు అంటారు. ఇవి ప్రాథమిక దశలోని విద్యార్థుల్లో నిశిత పరిశీలనా శక్తిని పెంచుతాయి. పిల్లల శక్తి సామర్థ్యాలు, అభిరుచులకు అనుగుణంగా వారిలో ఆడించడం, పాడించడం, వస్తువులను సేకరించమనడం, సంభాషణలు చెప్పించడం, ప్రయోగాలు చేయించడం ద్వారా విద్యార్థుల్లో అన్వేషణా సామర్థ్యాలు ఇనుమడిస్తాయి.
- **నిర్మాణ కృత్యాలు :** ఈ కృత్యాలలో భాగంగా చేతిపనులు చేయడం, పలువెలలేని, వెలగల, వెల తక్కువగల వస్తు సామాగ్రితో బోధనోపకరణాలను, అభ్యసనోపకరణాలను, నమూనాలను, మాదిరులను, ఆకృతులను సిద్ధంచేయడం జరుగుతుంది. క్షేత్ర పర్యటనల ద్వారా కూడా విద్యార్థులు తాము చూసిన, అనుభవించిన అంశాలను, విషయాలను వ్యక్తీకరిస్తారు.

- **ప్రదర్శన కృత్యాలు :** వీటినే ప్రదర్శన కృత్యాలు అనికూడా అంటారు. విద్యార్థులు అన్వేషించి కనుగొన్న అంశాలను సిద్ధంచేసిన మాదిరులు, ఆకృతులు, నమూనాలు, ఉపకరణాలను ప్రదర్శించడం, వాటి ఉపయోగాలను వివరించడం చేస్తారు.
- **కృత్య నిర్వహణ విధానాలు :** కృత్య నిర్వహణ మూడు రకాలుగా ఉంటుంది. అవి వైయక్తిక, జట్టు, సమూహ కృత్యాలు.

## బహుళ తరగతి విద్యాబోధన :

- 'అందరికీ విద్య' అందించాలని మన రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్ పేర్కొంది.
- బహుళ తరగతులకు (ఒకటి కన్నా మించిన తరగతులకు) ఒక ఉపాధ్యాయుడు బోధించాల్సిన అవసరమేర్పడనప్పుడు అనుసరించదగిన బోధన పద్ధతినే బహుళ తరగతి బోధన విధానం అంటారు.
- ఒక గంట కాలంలో 20 నిమిషాలు ఒక్కో తరగతికి ప్రత్యక్ష బోధనను, మిగతా 40 నిమిషాలు మానిటర్ సహాయము లేదా స్వయం అభ్యసనానికి కేటాయించవచ్చు. ఈ పద్ధతిలో జరిగే బోధనలో

| | | |
|---|---|---|
| భాషాబోధనకు | – | 90 నిమిషాలు. |
| గణిత బోధనకు | – | 60 నిమిషాలు |
| పరిసరాల విజ్ఞానం I & II | – | 60 నిమిషాలు |
| సమూహ, జట్టు కృత్యాలకు | – | 60 నిమిషాలు |
| సహపాఠ్య కార్యక్రమాలకు | – | 30 నిమిషాలు |
| ఆరోగ్య, వ్యాయామ విద్యకు | – | 30 నిమిషాలు |
| తాత్కాలిక విరామానికి | – | 20 నిమిషాలు |
| ప్రార్థనా సమావేశానికి | – | 10 నిమిషాలు కేటాయించుకోవచ్చు. |

- **ప్రత్యక్ష బోధన :** బహుళ తరగతి బోధన ఒక ఉపాధ్యాయుడే పలు తరగతులకు బోధించాల్సి ఉండటం వల్ల ఆయా విషయాలకు లభించే కాలాన్ని (Period) విభజించుకొని ఉపాధ్యాయుడే స్వయంగా నిర్ణీత వ్యవధిలో అంటే సుమారు 20 నిమిషాలలో బోధన నిర్వహించడాన్ని ప్రత్యక్ష బోధన పద్ధతి అంటారు.
- **జట్టు కృత్యాల నిర్వహణ ద్వారా బోధన :** బహుళ తరగతి బోధనలో ఎక్కువ తరగతుల నిర్వహణ అవసరమవుతున్నందువల్ల ఒక సమయావధిలో జట్టు కృత్యాల నిర్వహణకు కేటాయిస్తారు. ఉపాధ్యాయుడు మొదటనే జట్టుకు కృత్యాన్ని కేటాయించి వారితో చేయిస్తాడు. జట్టు నాయకుడు ఈ కృత్య నిర్వహణకు సారధి అవుతాడు.
- **మానిటర్ సహాయంతో బోధన :** బహుళ తరగతి బోధనలో ప్రత్యక్ష బోధనకు అనువుకాని సమయావధిలో మానిటర్ సహాయంతో బోధన నిర్వహించవచ్చు. అదే తరగతిలోని ప్రతిభావంతుడైన విద్యార్థికానీ, పై తరగతి విద్యార్థికాని మానిటర్‌గా వ్యవహరించవచ్చు. ఇతడు ఉపాధ్యాయుడిలాగే విద్యార్థుల అభ్యసనాన్ని సమన్వయపరుస్తాడు.
- **సమవయస్కుల బోధన :** తరగతిలోని ఒక విద్యార్థి మరో విద్యార్థికికాని, అందరు విద్యార్థులకు కాని బోధించే సన్నివేశాన్నే సమవయస్కుల బోధన అంటారు.
- **స్వయం అభ్యసన పద్ధతి :** విద్యార్థులే ప్రత్యక్ష బోధన, సమవయస్కుల బోధన, మానిటర్ సహాయంతో బోధన, జట్టు కృత్యాల నిర్వహణ సమయంలోకాక ఇతర సమయాల్లో పాఠ్యాంశాలను స్వయంగా అభ్యసించే విధానమిది.
- **నియోజన పద్ధతి :** ఈ పద్ధతిని డాల్టన్ పద్ధతి అంటారు. మొట్టమొదటిసారిగా అమెరికాలోని డాల్టన్ నగరంలో ఈ పద్ధతిని అనుసరించినందువల్ల దీనికి ఆ పేరు వచ్చింది. ఈ పద్ధతిని మొదట అనుసరించిన విద్యావేత్త హెలెన్ పార్క్ హరస్ట్. ఈమె మేరియా మాంటిస్సోరి ప్రభావానికి లోనైంది. విద్యార్థుల వైయుక్తిక బేధాల కారణంగా వారు చదువులో వెనుకబడటంకానీ, ముందుండటంగానీ జరుగుతుందని పార్క్ హరస్ట్ విశ్వసించింది.
- ఈ విధానంలో అన్ని పాఠ్యాంశాలపై నియోజనాలు సిద్ధం చేస్తారు. ఈ నియోజనాలు మూడు విధాలుగా ఉంటాయి. ప్రతీ ఒక్క పాఠ్యాంశానికీ సులభమైన నియోజనం, సామాన్య (Average) నియోజనం మరియు కఠినమైన నియోజనం సిద్ధం చేస్తారు. ఇలా సిద్ధం చేసిన నియోజనాలను సాధించడం లేదా పూర్తి చేయటానికి అవసరమైన పరామర్శ గ్రంథాలేవో, మూలగ్రంథాలేవో నియోజనం క్రింద సూచిస్తారు.

ఈ పద్ధతి కింది మౌళిక సూత్రాలపై ఆధారపడి ఉంటుంది.

- ✪ విద్యా ప్రక్రియలో శిశువు ప్రాధాన్యత గల వ్యక్తి.
- ✪ విద్యార్థి స్వయంగా అభ్యసించడానికి దోహదపడటం.
- ✪ విద్యార్థికి అభ్యసనంలో స్వేచ్ఛనివ్వడం.
- ✪ ఉపాధ్యాయుడు మార్గదర్శకుడు, సలహాదారుడుగా మాత్రమే వ్యవహరించడం.

ఈ సూత్రాల ఆధారంగా రూపొందిన ఈ పద్ధతిలో

- ✪ ఒప్పందం
- ✪ నియోజనం
- ✪ పాఠ్యవిభాగం
- ✪ ప్రయోగశాల
- ✪ సమావేశం
- ✪ గ్రూపులు అనే క్రమాన్ని అనసరిస్తారు.

☞ ఈ పద్ధతి ప్రాథమిక పాఠశాల దశలో కొంత ప్రయోజనకారి మాత్రమే అయినప్పటికీ, ఉన్నత, ప్రాథమిక, సెకండరీ తరగతులతో అధిక ప్రయోజనాలను కలిగిస్తుంది.

☞ **చర్చా పద్ధతి :** చర్చా పద్ధతిని ఆంగ్లంలో "Discussion Method" అంటారు. ఈ పద్ధతి ఉన్నత తరగతుల వారికి బహుళ ప్రయోజనకారి. అయితే ఉన్నత ప్రాథమిక తరగతుల్లో కూడా ఈ పద్ధతిని కొంతమేరకు ఉపయోగించి లబ్ధి పొందవచ్చు.

☞ ఈ పద్ధతిలో విద్యార్థులను జట్లుగా విభజించిగాని, తరగతి మొత్తంపై కాని అనుసరించవచ్చు. పాఠ్యాంశాలకు సంబంధించిన ఒక్కో అంశాన్ని ఒక్కో జట్టుకు ఇచ్చి ఆ అంశానికి సంబంధించిన వివరాలను, భావనలను ఆ జట్లలోని సభ్యులు తమ అభిప్రాయాలను తాము గ్రహించిన అంశాలను వెల్లడిస్తారు.

☞ ఈ పద్ధతిలో అందరు విద్యార్థులు సక్రియాత్మక భాగస్వాములవుతారు. ఇది ఓ విధంగా సహకార అభ్యాసనం (Cooperative learning) వంటిది. విద్యార్థులు తమకు తెలియని విషయాలను ఇతర విద్యార్థులనుంచి కాని ఉపాధ్యాయుని నుంచి కాని తెలుసుకోవటానికి ఉపయోగించే ఈ పద్ధతిని ఉపవాచకం, వ్యాసరచన బోధనలో ఉపయోగించుకొని అధిక ప్రయోజనం పొందవచ్చు.

## పర్యవేక్షణాత్మక అధ్యయనం - లోప నివారణ బోధన :

☞ ఈ విధానాన్ని పర్యవేక్షిత అధ్యయనం (Supervisory Study) అనికూడా అంటారు. ఇది ఓ విధంగా అధ్యయన భేదం. ఒక చదువు పద్ధతి. విద్యార్థుల స్వీయ అధ్యయనం ఈ భావనలో ప్రధానమైంది. అయితే విద్యార్థులు చదువుకుంటున్నప్పుడు ఉపాధ్యాయులు లేదా ప్రత్యేక ట్యూటర్ల పర్యవేక్షణ ఉంటుంది. కాబట్టి దీన్ని పర్యవేక్షిత అధ్యయనం అంటారు.

☞ **లోపనివారణ బోధన :** విద్యార్థులు తమ అభ్యసనంలో తప్పులు చేయడం సహజంగానే జరుగుతుంది. ఈ దోషాలు వారు వివిధ కారణాల వల్ల చేస్తారు. ఇవి ధ్వని ఉచ్చారణ సరిగా వినకపోవడం వల్లనో, అస్పష్టంగా వినడం వల్లనో కావచ్చు. ఈ దోషాలు మౌఖిక భాషలో కనబడవచ్చు. లిఖిత భాషలో కనపడకపోవచ్చు.

☞ ఈ దోషాలను గుర్తించి, ఆ దోషాల నివారణకు చేసే బోధననే లోప నివారణ బోధన, దోష నివారణ బోధన లేదా రెమెడియల్ టీచింగ్ అంటారు.

☞ ఈ బోధనను పలు విధాలుగా నిర్వహించవచ్చు. అవి :

- ✪ ప్రతి రోజూ ప్రధానంగా ప్రాథమిక తరగతుల్లో ఒక సమయాన్ని నిర్ధేశించుకొని గాని
- ✪ బోధనలో భాగంగాగాని
- ✪ నికషలు నిర్వహించిన తరువాతకాని నిర్వహించవచ్చు.

## ప్రక్రియలు - బోధన పద్ధతులు :

☞ **పద్య బోధన :** ఛందోబద్ధమైన రచన పద్యం. భావావేశంతో కవి సముచితమైన పదాలతో నియమబద్ధంగా చేసిన రచన కవిత్వం. పద్యాలు రాసే వారిని కవులుగానూ వచనం రాసేవారిని రచయితలుగానూ పరిగణిస్తున్నారు. పద్యం ధ్వని ప్రధానమైంది. భావ గర్భితమైంది. లయతో కూడి ఉండేది. మనస్సుకు ఆనందాన్ని చేకూర్చేదని చెప్పవచ్చు. "కవయతీతి కవి : తస్యేకర్మ కావ్యం" అంటే వర్ణించువాడు కవి, అతని కర్మకావ్యం అని విద్యాధరుడన్నాడు. "రసప్రధానమైన వాక్యాన్ని ఆత్మగా కలది కావ్యం' అని విశ్వనాథుడు పేర్కొన్నాడు. 'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం' అంటే రమణీయార్థ ప్రతిపాదకమైన శబ్దమే కావ్యమని జగన్నాథుడు అన్నాడు. "Poetry is the Spontaneous overflow of powerful feelings" అని ఆంగ్లకవి వర్డ్స్‌వర్త్ పేర్కొన్నాడు. "Best Words in their Best order is poetry" అని కాల్‌రిడ్జ్ అభిప్రాయపడ్డాడు.

## పద్యబోధన - ఉద్దేశాలు :

☞ పద్యం ఒక ప్రత్యేకమైన సాహితీ ప్రక్రియ. పద్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఆనందానుభూతిని కలుగజేయవచ్చు.

### ఉద్దేశాలు :

- విద్యార్థుల్లో రసానందాన్ని కలిగింపజేయడం, విద్యార్థులు పద్యాలను చదివి, తన్మయత్వం పొంది సుందరంగా దర్శించి, ఆనందించేట్లు చేయడం.
- విద్యార్థుల హృదయాలలో ఉత్తమ భావాలను రేకెత్తించగలగటం.
- భారతీయ సంస్కృతీ సంప్రదాయాల అవగాహనకు తోడ్పడటం.
- సాహిత్యాభిరుచిని పెంపొందింపచేయడం.
- సాహిత్య పఠనాభిలాషను పెంపొందింపచేయడం.
- వివిధ సాహితీ శాఖలను పరిచయం చేయడం.
- సాహిత్య రచనలు చేయడాన్ని ప్రోత్సహించడం.

## పద్యబోధన పద్ధతులు :

☞ పద్యాన్ని బోధించే ఉపాధ్యాయుడి ముఖ్యలక్షణం రసాస్వాధనశక్తి.

☞ **పూర్ణ పద్ధతి :** పద్యాన్ని మొత్తంగా తీసుకొని బోధించడాన్నే పూర్ణ పద్ధతి అంటారు. "Proceed from whole to parts" అనే సూత్రానికి సంబంధించింది పూర్ణ పద్ధతి.

☞ పూర్ణ పద్ధతిలో బోధించవలసి వచ్చినపుడు ఉపాధ్యాయుడు ప్రతీ పదానికి అర్థం కాకుండా భావానికి, సౌందర్యానికి ప్రాధాన్యం ఇచ్చి పద్యబోధన చేస్తూ ఆ పద్యంలోని కఠినమైన పదాలకు అర్థాలు చెప్పాలి. కఠినమైన పదాలకు అర్థాలు పరోక్షంగా చెప్పాలి. నూతన పదాలకు అర్థాలను వాక్య ప్రయోగపద్ధతిలో చెప్పాలి. ఇది ఉత్తమమైన పద్ధతి అని చెప్పవచ్చు.

☞ **ఖండ పద్ధతి :** ఇది పూర్ణ పద్ధతికి భిన్నమైంది. దీన్నే ఖండాన్వయ పద్ధతి అనికూడా అంటారు. పద్యాన్ని మొత్తంగా తీసుకొని చెప్పకుండా, పద్యంలోని పదాలను విడదీసి, ప్రతీ పదానికీ అర్థం చెప్తూ వివరణ ఇస్తూ పద స్వరూప స్వభావాల్ని విడమరచి చెప్పే పద్ధతి ఖండ పద్ధతి. ఈనాటి కాలానికి ఇది అనుసరణీయమైన పద్ధతి కాదు.

☞ **పఠన పద్ధతి :** పద్యాన్ని కేవలం చదవటం ద్వారానే పద్యభావాన్ని తెలుసుకొనేట్లు చేయడమే పఠన పద్ధతి "కవిత్వం చదవాలి కాని బోధించకూడదు" అన్న పెద్దలమాటననుసరించి, పద్యాన్ని అర్థవంతంగా, భావయుక్తంగా, రాగయుక్తంగా చదివి, విద్యార్థుల భావావగాహనకు తోడ్పడేట్టు చేయాలి. భాషాజ్ఞానం ఉన్న వారికి ఈ పద్ధతి ఉచితంగా ఉంటుంది అని చెప్పవచ్చు.

☞ **ప్రతిపదార్థ పద్ధతి :** ఈ పద్ధతిలో బోధించడానికి ఉపాధ్యాయులకు ప్రతీ పద్యాన్ని చదివి దానికి పద విభాగం చెప్పి, అన్వయక్రమాన్ని చెప్పి, ప్రతీ పదం యొక్క అర్థం వివరించి చెప్పాలి. అన్వయ క్రమంలో తాత్పర్యం వచ్చే రీతిలో అర్థాలను వివరించాలి. చివరన తాత్పర్యాన్ని తెలపాలి. ఈ పద్ధతిలో విద్యార్థుల పాత్ర శూన్యం. అందుకే ఈ పద్ధతి బోధన అంత ఉచితమైంది కాదు.

☞ **తాత్పర్య పద్ధతి :** ఉపాధ్యాయుడు పద్యాలను చదివి వినిపించడం. అనంతరం తాత్పర్యాన్ని తెలిపి, తిరిగి విద్యార్థులతో చెప్పించడమే తాత్పర్య పద్ధతి.

☞ **సారాంశ పద్ధతి :** పద్యాన్ని పూర్తిగా చదివి, పద్యంలోని ప్రధానమైన భావాన్ని చెప్పడమే సారాంశ పద్ధతి.

☞ **ప్రశంసా పద్ధతి :** పద్యాన్ని ప్రశంసించడమే ప్రశంసన పద్ధతి.

☞ **పద్యబోధన క్రమం :** హెర్బర్ట్ స్పెన్సర్ సోపాన క్రమం అనుసరిస్తూ పూర్ణపద్ధతిలో విద్యార్థి కేంద్రీకృతంగా పద్యబోధన చేయాలి.

☞ **సోపాన క్రమ వివరణ :** పాఠ్యాంశ బోధన ప్రధానంగా నాలుగు సోపానాల ఆధారంగా జరుగుతుంది.

☞ **ప్రవేశం :** ఉపాధ్యాయుడు తరగతి గదిలోనికి ప్రవేశించగానే విద్యార్థులనుద్దేశించి మాట్లాడాలి. ఆ రోజు బోధించాలనుకొనే పాఠ్యాంశ పూర్వజ్ఞానానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు అడగాలి. పూర్వ జ్ఞాన ప్రశ్నల ఆధారంగా చెప్పబోయే పాఠ్యాంశం వైపు ఉన్ముఖులను చేయడానికి కొన్ని ప్రశ్నలు అడగవచ్చు. ఈ ఉన్ముఖీకరణ ప్రశ్నల ఆధారంగానే పాఠ్యాంశ శీర్షికను విద్యార్థులనుంచి సంగ్రహించాలి. విద్యార్థుల ద్వారా శీర్షిక సంగ్రహించిన అనంతరం శీర్షికా ప్రకటనచేసి, శీర్షికను నల్లబల్లపై రాయాలి. శీర్షికను విద్యార్థుల ద్వారా సంగ్రహించలేకపోయినప్పుడు ఉపాధ్యాయుడే శీర్షికను ప్రకటించాలి.

☞ **ప్రదర్శన :** ఇది ప్రధానమైన సోపానం. ఇందులోని ప్రధానమైన ఉప సోపానాలు – కవి పరిచయం, పూర్వకథా పరిచయం, ఆదర్శ పఠనం (స్థూలార్థ సంగ్రహణం, సంధులు, సమాసాలు, అర్థ సంగ్రహణ, పునఃపఠనం ఉపాధ్యాయుడి ద్వారా), విద్యార్థుల ప్రకాశ పఠనం, చర్చ, తాత్పర్యం, కవితా సౌందర్యం, విశేషాంశాలు.

☞ **పునర్విమర్శ :** ఈ సోపానంలో విద్యార్థుల పాఠ్యాంశావగాహనను తెలుసుకోవడానికి స్థాలీపులాకన్యాయంగా వివిధ లక్ష్యాలకు సంబంధించిన ప్రశ్నలు అడగాలి. విద్యార్థుల సమాధానాలు పూర్తి వాక్యాలలో సంగ్రహించాలి. డామినో ఆట, స్నాప్ ఆట, పదచక్రం ఆట మొదలయిన వాటి ద్వారా కూడా పునర్విమర్శ చేయవచ్చు.

☞ **గైహికం :** చివరి సోపానం గైహికం. ఇది విద్యార్థుల అభ్యసన పునర్బలనానికి ఉపయోగపడుతుంది. విద్యార్థుల విరామకాల సద్వినియోగం జరుగుతుంది. దీనితో విద్యార్థుల లేఖనా నైపుణ్యం పెంపొందుతుంది. వివిధ లక్ష్యాలకు చెందిన ప్రశ్నలు అడగాలి. వ్యాసరూప, లఘుసమాధాన, లక్ష్యాత్మక ప్రశ్నలు ఇవ్వాలి. ఈ ప్రశ్నలకు విద్యార్థులు ఇంటివద్ద సమాధానాలు రాసుకొని రాగా ఉపాధ్యాయులు సరిదిద్దాలి.

## పద్యబోధన ప్రయోజనాలు :

☞ విద్యార్థులు రసానుభూతిని, ఆనందానుభూతిని పొందగలరు.
☞ విద్యార్థుల్లో భావుకత పెరుగుతుంది.
☞ పద్యాలను ధారణచేయటం వల్ల, వారి ధారణశక్తి పెరుగుతుంది. నిత్యజీవితంలో అట్టి పద్యాలను వీలైన సందర్భాలలో వాడుకుంటారు.
☞ విద్యార్థుల పదసంపద పెరుగుతుంది.
☞ పద్య విమర్శనాశక్తి కలుగుతుంది.
☞ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకుంటారు.
☞ సృజనాత్మకశక్తి పెంపొందుతుంది.
☞ స్వంతంగా రచనలు చేయడానికి ఉత్సాహం చూపుతారు.

## గద్య బోధన :

☞ 'గద్యం కవీనాంనికషంవదన్తి' అనే ప్రసిద్ధోక్తి ఉంది. అంటే కవి ప్రతిభకు గద్యమే గీటురాయి అని అర్థం. గద్యం రాసి మెప్పించటం కష్టమైన పని. ఛందోరహితమైంది గద్యం. గద్యరచన చేయటం సులభం. కానీ శ్రోతలకు, పఠితలకు సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చే విధంగా గద్యరచన చేయటం కష్టతరమైంది. గద్యాన్నే వచనమని కూడా అంటారు. ఛందోనియమ సూత్రాలను అనుసరించక రాసేది గద్యం అని చెప్పవచ్చు.

☞ కృష్ణమాచార్యులు రచించిన "సింహగిరి వచనములు" తెలుగులో మొదటి గద్య రచనగా పేర్కొన్నారు. కృష్ణదేవరాయల కాలం నాటి విశేషాలను తెలిపే రాయవాచకం, వ్యావహారిక భాషలో రాయబడిన వచన గ్రంథం.

## గద్యబోధనోద్దేశాలు :

☞ విద్యార్థుల భాషా జ్ఞానాన్ని పెంపొందించడం.
☞ విషయ పరిజ్ఞానానికి తోడ్పడడం.
☞ భాషలోని నుడికారాన్ని తెలుసుకునేట్లు చేయడం.
☞ పఠనాశక్తిని కలిగించడం.
☞ భావ ప్రకటన సామర్థ్యం పెంపొందించడం.
☞ భావ గ్రహణ సామర్థ్యం పెంపొందించడం.
☞ సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకునేట్లు చేయడం.
☞ కల్పనాశక్తి, ఆలోచనాశక్తి, కళాభిరుచిని కలిగించడం.
☞ శబ్దరాశిని వృద్ధిపరచడం.
☞ సాహిత్యాభిరుచిని కలిగించడం.

## గద్య భేదాలు :

- వీలైనంత ఎక్కువగా విజ్ఞానాన్ని అందజేయడం వచన ప్రక్రియ పరమ ప్రయోజనం.
- **వివిధ గద్య భేదాలు :** 1) నవల, 2) కథ, 3) కథానిక, 4) జీవిత చరిత్ర, 5) ఆత్మకథ, 6) లేఖ, 7) వ్యాసం, 8) ఉపన్యాసం, 9) చరిత్ర, 10) యాత్రాచరిత్ర, 11) రేడియో ప్రసంగం, 12) నాటకం, 13) ఏకాంకిక, 14) ఏకపాత్రాత్మకం మొదలైనవి.

## గద్యబోధనకు ఉపకరించే బోధనా పద్ధతులు :

- **కృత్యాధార పద్ధతి :** కృత్యాల ఆధారంగా బోధన చేయటం కృత్యాధార పద్ధతి. ఈ పద్ధతిననుసరించి కృత్యాలను వైయక్తికంగానూ, చిన్నజట్లలోనూ, సమూహంలోనూ నిర్వహించాలి. వివిధ రకాల భాషా క్రీడలను ఉపయోగించుకుంటూ, కృత్యాల ఆధారంగా బోధించవచ్చు. ఈ పద్ధతి ప్రాథమిక దశ విద్యార్థులకు ఎక్కువగా ఉపకారిగా ఉంటుంది. విద్యార్థుల్లో స్వయం అభ్యసనాశక్తి అలవడటానికి, పరస్పర సహకారం పెంపొందించుకోవడానికి ఈ పద్ధతి తోడ్పడుతుంది.
- **కథా కథన పద్ధతి :** కథలంటే పిల్లలకు చాలా ఇష్టం. కథాకథన పద్ధతిలో బోధిస్తున్నప్పుడు తరగతి గది వాతావరణం చాలా ఉత్సాహజనకంగా ఉంటుంది. కథలోని విభిన్న పాత్రలలో ఉపాధ్యాయుడు పరకాయ ప్రవేశం చేసి పాత్రోచితంగా మాట్లాడుతూ కథనం చేయాలి.
- **సంభాషణ పద్ధతి :** వాచకాల్లో ఇవ్వబడ్డ సంభాషణ పాఠాన్ని బోధించేటప్పుడు విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించాలి. పాఠంలో ఎన్నిపాత్రలున్నాయో అందరు విద్యార్థులను ఎన్నుకొని, ఒక్కో పాత్ర ఒక్కో విద్యార్థికి ఇచ్చి ఆయా పాత్రల సంభాషణలు చదివించాలి. ఈ పద్ధతి ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయి విద్యార్థులకు ఉపయోగదాయకంగా ఉంటుంది.
- **ప్రవచన పద్ధతి :** ఇది ప్రాచీన పద్ధతి.
  - ✪ ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం చదువుతూ వివరించే పద్ధతి. ఈ పద్ధతిలో బోధన విద్యార్థులకు ఉపయోగకారి కాదు.
- **ఉపన్యాస పద్ధతి :** ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు తనకు తానే నేరుగా పాఠ్యాంశ విషయాన్ని వివరిస్తాడు. ఈ పద్ధతిలో విద్యార్థులు శ్రోతలుగా ఉంటారే తప్ప, బోధన లోపాలు పంచుకోరు. ఈ పద్ధతి పాఠశాల స్థాయిలో అంతగా ఉపయోగకారి కాదు.
- **చర్చాపద్ధతి :** పాఠ్యాంశంపై ఉపాధ్యాయుడు విద్యార్థులు కలసి సమగ్రంగా చర్చించటం ద్వారా జ్ఞానాన్ని పొందటమే చర్చా పద్ధతి. ఈ పద్ధతి ప్రాథమికోన్నత, ఉన్నతస్థాయి విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగకారి.
- **వివరణ పద్ధతి :** పాఠ్యాంశ విషయాన్ని వివరించి చెప్పడమే వివరణ పద్ధతి.
- **ప్రశంసా పద్ధతి :** పాఠ్యాంశంలో ఇచ్చిన వర్ణనలు, విమర్శ, రచయిత రచనా శిల్పం మొదలైన వాటిని ఉపాధ్యాయుడు తన బోధనా సమయంలో ప్రశంసిస్తూ బోధించాలి. ఈ పద్ధతి ఉన్నతస్థాయి విద్యార్థులకు అధికంగా ఉపయోగపడుతుంది.
- **ప్రవేశం :** ఈ సోపానంలో 1) పూర్వజ్ఞాన పరిశీలన, 2) ఉన్ముఖీకరణ, 3) శీర్షికా ప్రకటన అనే మూడు ఉపసోపానాలున్నాయి.
- **ప్రదర్శన :** ఈ సోపానంలోని ఉపసోపానాలు : రచయిత పరిచయం, ఆదర్శ పఠనం (ఉపాధ్యాయుడి ద్వారా), సంధులు, సమాసాలు, అర్థసంగ్రహణం, మౌన పఠనం. (విద్యార్థుల ద్వారా), చర్చ, సారాంశ రచన, విశేషాంశాలు, శబ్ద ప్రయోగం (వాక్య ప్రయోగం), ప్రకాశ పఠనం (విద్యార్థుల ద్వారా).
- **పునర్విమర్శ :** ఇది మూడవ సోపానం. ఇందులో దాదాపు 5 లేదా 6 ప్రశ్నలు అడగాలి. పట్టికలు, పటాల సహాయంతో కూడా పునర్విమర్శ చేయవచ్చు. డామినో ఆట, పద చక్రం ఆట, స్నాప్ ఆట మొదలైన ఆటల సాయంతో కూడా పునర్విమర్శ చేయవచ్చు.
- **గృహికం :** చివరి సోపానం గృహికం. దీనిలో విద్యార్థుల విరామ కాల సద్వినియోగానికి, లేఖన సామర్థ్యాన్ని తెలుసుకొనేందుకు, పాఠ్యాంశావగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నలు ఇవ్వాలి. గృహికంలోని ప్రశ్నలు వ్యాసరూప, లఘు సమాధాన, లక్ష్యాత్మక ప్రశ్నల రూపంలో ఉండాలి. ఈ సోపానంలో ఐదు లేదా ఆరు ప్రశ్నలుండాలి. విద్యార్థుల సృజనాత్మక శక్తిని తెలుసుకొనే ప్రశ్నలుండాలి.

## గద్యబోధన ప్రయోజనాలు :

- విద్యార్థుల్లో భాషా జ్ఞానం వృద్ధి పొందుతుంది. భాషాధికారం పెంపొందుతుంది.
- పద సంపద పెరుగుతుంది. విషయజ్ఞానాభివృద్ధి అవుతుంది.
- విద్యార్థుల్లో సంభాషణశక్తి పెరుగుతుంది.
- మంచి రచనలు చదవడంవల్ల ఆనందానుభూతి కలుగుతుంది.

- విద్యార్థుల్లో భాషాభిరుచి పెంపొందుతుంది.
- భవిష్యత్తులో మంచి రచయితలు కాగలరు.
- విద్యార్థుల మౌనపఠన శక్తి వృద్ధి పొందుతుంది.
- ప్రకాశ పఠన సామర్థ్యం పెరుగుతుంది.

## వాక్య బోధన :

- సంస్కృత భాషలో వ్యాకరణ శబ్దానికి 'వ్యాక్రియంతే శబ్దాః అనేన ఇతి వ్యాకరణం' అని అన్నారు. వ్యాకరణ శబ్దాలను ప్రకృతి, ప్రత్యయం అనే రెండంశాలుగా విభజిస్తుంది. భాషలో వర్ణ నిర్మాణం, పద నిర్మాణం, వాక్య నిర్మాణం మొదలైన వాటివంటి నియమాలను తెలిపేది వ్యాకరణం. ఒకకాలంలో ఉన్న భాషను వర్ణించేది వ్యాకరణమని చెప్పవచ్చు. గ్రీకు భాషలో 'వ్యాకరణం' అనే అర్థం ఇచ్చే పదం 'Grammar'. దీని అర్థం 'లిఖితాక్షరం'. ఇది 'graphein' అనే క్రియనుంచి ఏర్పడింది. 'Graphein' అంటే గీయడం, రాయడం అని అర్థం. 'Graphein' బహురూపమైన 'grammata' అంటే 'అక్షరాలు'. ఇది లాటిన్‌లో 'grammaticus'గా మారింది. ఈ లాటిన్ పదం నుంచి 'grammar' అనే ఆంగ్ల పదం ఏర్పడింది. శబ్దాలను శాసించేది వ్యాకరణమని పాణిని తన 'అష్టాధ్యాయి'లో పేర్కొన్నాడు. వ్యాకరణం భాష యొక్క నిర్దిష్ట రూపాన్ని నిలుపుతుంది. భాషలో ఒక పద ప్రయోగం సాధువో, అసాధువో సహేతుకంగా తెలుపుతుంది వ్యాకరణం. వ్యాకరణాన్ని 'ప్రయోగశరణమ్ వ్యాకరణమ్' అని అంటారు.
- భాషపై అధికారం, నిర్దుష్టమైన భాషా స్వరూప అవగాహన కొరకు వ్యాకరణ పరిజ్ఞానం తప్పనిసరి.
- తెలుగు వ్యాకరణశాస్త్ర గ్రంథాలలో ముఖ్యంగా చెప్పదగినవి ఆంధ్రశబ్ద చింతామణి, ఆంధ్రభాషా భూషణం, బాలవ్యాకరణం, ప్రౌఢ వ్యాకరణం మొదలయినవి.

## వ్యాకరణ బోధనోద్దేశాలు :

- విద్యార్థుల భాషాజ్ఞానాన్ని వృద్ధి చేయడం.
- పదస్వరూప, స్వభావాలను తెలుసుకోవడం.
- వాక్యంలోని పదాల మధ్య సంబంధాలను తెలుసుకోవడం.
- ప్రాచీన, ఆధునిక భాషా విశేషాల మధ్య గల భేదాన్ని తెలుసుకోవడం.
- సులభంగా భాషా పరిజ్ఞానాన్ని పొందటం.
- శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటం.
- తార్కికశక్తిని పెంచడం.
- భాషలోని సాదురూపాలేవో, అసాదురూపాలేవో తెలుసుకొనగలగడం.
- పారిభాషిక పదాలను, వాటి అర్థాలను తెలియజేయడం.
- సోదర ద్రావిడ భాషలలోని సామ్యబేధాల్ని తెలుసుకోవడం.

## వ్యాకరణ బేధాలు :

- వ్యాకరణాన్ని ప్రధానంగా మూడు రకాలుగా విభజించవచ్చు.
- **వర్ణనాత్మక వ్యాకరణం :** ఒక నిర్దిష్ట కాలానికి సంబంధించిన భాష స్వరూప స్వభావాలను వర్ణించి, వివరించి తెలియజేసేది వర్ణాత్మక వ్యాకరణం. వ్యాకరణకారుడు తన కాలంనాటి ప్రామాణికాలైన ప్రయోగాలను ఆధారంగా చేసుకొని సాధారణీకరణం చేస్తూ, రాసేదే వర్ణనాత్మక వ్యాకరణంగా చెప్పవచ్చు. బాల వ్యాకరణం వర్ణనాత్మక వ్యాకరణానికి ఉదాహరణంగా చెప్పవచ్చు.
- **చారిత్రక వ్యాకరణం :** భాష ఏర్పడినప్పటి నుంచి కాలక్రమంలో భాషలో ఏర్పడిన వివిధ మార్పులు, పరిణామాలను గుర్తించి, వివరించేదే చారిత్రక వ్యాకరణం. కాలానుసారం భాషలో ఏర్పడిన ధ్వని మార్పులు, అర్థ విపరిణామాలు, శబ్దజాలంలో మార్పు, వివిధ మాండలిక బేధాలు, ఆయా భాషలలో జరిగిన ఆదాన ప్రధానాలు మొదలైన వాటిని గురించి వివరిస్తుంది చారిత్రక వ్యాకరణం.
- "శ్రీరాముడు అరణ్యవాస సమయంలో నారచీరెలు ధరించెను" అన్న వాక్యంలో 'నారచీరలు" అన్న ప్రయోగాన్ని పరిశీలించినప్పుడు 'చీరలు' అంటే స్త్రీ పురుష బేధం లేకుండా ధరించే వస్త్ర విశేషమని అర్థం. కాని ఈనాటి కాలంలో 'చీరలు' స్త్రీలకు మాత్రమే పరిమితమైన వస్త్ర విశేషంగా మారిపోయింది. ఇలా జరగడాన్ని అర్థ సంకోచం అంటారు.

☞ సంస్కృతం నుంచి వచ్చిన "కరణమ్" అనే పదం గ్రామాధికారి అనే అర్థంలో 'జీవితంబు' అనేది జీతం అనే అర్థంలో అర్థ విపరిణామాన్ని పొందాయి.

☞ **తులనాత్మక వ్యాకరణం :** వివిధ భాషల మధ్యగల సంబంధాలను అధ్యయనం చేసేదే తులన్మాతక వ్యాకరణం. సోదర భాషలైన తెలుగు, తమిళం, మలయాళం, కన్నడంల మూలభాష ద్రావిడ భాష అని తులనాత్మక వ్యాకరణం వల్ల నిరూపితమైంది. ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, మళయాళం, కన్నడంల మధ్యగల సంబంధాన్ని తెలిపే ఉదాహరణలివి.

| తెలుగు | తమిళం | మళయాళం | కన్నడం |
|---|---|---|---|
| తల | తలై | తల | తలె |
| కాలు | కాల్ | కాలు | కాలు |
| ఒక్క, ఒకరు | ఒరు | ఒరు | ఓర్ |
| వాడు | అవన్ | అవన్ | అవను |

☞ వర్ణనాత్మక వ్యాకరణాంశాలను ప్రాథమికోన్నత, ఉన్నతదశ విద్యార్థులకు, చారిత్రక వ్యాకరణాంశాలను ఉన్నతదశ విద్యార్థులకు పరిచయం చేయవచ్చు. తులనాత్మక వ్యాకరణాన్ని, చారిత్రాత్మక వ్యాకరణాన్ని కళాశాల దశలో పరిచయం చేయవచ్చు.

### వ్యాకరణ బోధన పద్ధతులు :

☞ **సూత్ర పద్ధతి :** దీనినే నిగమోపపత్తి పద్ధతి; శాస్త్ర పద్ధతి, సాంప్రదాయ పద్ధతి, ప్రాచీన పద్ధతి, నిష్పత్తి పద్ధతి అనికూడా వ్యవహరిస్తారు. ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు మొదట వ్యాకరణ సూత్రాన్ని చెప్పి, అందులో పరిభాషిక పదాలను వివరిస్తాడు. ఆ తరువాత ఉదాహరణలు చెప్పి, సూత్రంతో సమన్వయం చేస్తాడు. వ్యాకరణశాస్త్ర గ్రంథాలు ఈ పద్ధతిలోనే ఉంటాయి. కాని ఇది మనో వైజ్ఞానిక శాస్త్రానికి విరుద్ధమైనది.

☞ **అనుమానోపపత్తి పద్ధతి :** ఈ పద్ధతిని "వైయాకరణ పద్ధతి," "ఆధునిక పద్ధతి", "ఉదాహరణ పద్ధతి", "నవీన పద్ధతి" అని వివిధ పేర్లతో పిలుస్తారు. ఇది శిశువు మనస్తత్వానికి అనుకూలమైంది. ఇది మనోవైజ్ఞానిక శాస్త్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఆచరిస్తున్న పద్ధతి. ఈ పద్ధతిలో సులభస్థాయి నుంచి కాఠిన్య స్థాయికి పోవడం జరుగుతుంది. అనుమానం అంటే ఊహించడం అని అర్థం చెప్పవచ్చు. అలాగే ఉపపత్తి అంటే ఆధారం లేక ఉదాహరణ.

☞ **అనుసంధాన పద్ధతి :** వ్యాకరణ గ్రంథాల ఆధారంగా విద్యార్థులు ఆర్జించిన సాంప్రదాయ జ్ఞానాన్ని వాచకాలలోని ప్రయోగాలతో అనుసంధానం చేయడం ద్వారా వ్యాకరణ నియమాలను నేర్చుకొనే పద్ధతినే అనుసంధాన పద్ధతి అంటారు. ఈ పద్ధతి ఉన్నత దశ విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది.

☞ **ప్రాయోగిక పద్ధతి :** దీనికే ప్రయోగ పద్ధతి అనే పేరు కూడా ఉంది. దీన్ని ఆంగ్లంలో ఫంక్షనల్ పద్ధతి అని అంటారు. ఈ పద్ధతిలో వ్యాకరణాంశాలను విడిగా బోధించకూడదు. పద్యగద్య పాఠాలను బోధించేటప్పుడు ప్రాసంగికంగా అందులో ఉన్న వ్యాకరణాంశాలను బోధించడమే ఈ పద్ధతి ప్రత్యేకత.

☞ **ప్రవేశం :** ఈ ప్రవేశ సోపానంలో మూడు ఉపసోపానాలుంటాయి. అవి పూర్వజ్ఞాన పరిశీలనం, ఉన్ముఖీకరణం, శీర్షికా ప్రకటనం.

☞ **శీర్షికా ప్రకటన :** ఈ రోజు 'ఉకార సంధి' అనే పాఠ్యాంశం గురించి తెలుసుకుందాం అని చెప్పి నల్లబల్లపై పాఠ్యాంశం శీర్షిక వ్రాయాలి.

☞ **ప్రదర్శనం :** ఈ సోపానంలో నాలుగు ఉపసోపానాలుంటాయి. అవి అంశసేకరణ, అంశ వివరణ, సూత్రీకరణ (సామాన్యీకరణం) అభ్యాసం.

☞ **పునర్విమర్శ :** బోధనాంశావగాహనను తెలుసుకోవడానికి ఐదు లేదా ఆరు ప్రశ్నల ఆధారంగా ప్రశ్నించాలి. పునర్విమర్శ ప్రశ్నలు లక్ష్యాధారంగా ఉండాలి.

☞ **గైహికం :** ఇంటి పనిలో వివిధ లక్ష్యాలకు సంబంధించిన ప్రశ్నలు అడగవచ్చు. బోధించిన బోధనాంశానికి చెందిన ప్రశ్నలు అడగాలి.

☞ **లేఖారచన బోధన :** భాషా నైపుణ్యాలలో శ్రవణ, భాషణ, పఠన, లేఖనాలలో లేఖనం అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకొంది. భాషణం రచనకు పునాది అయితే లేఖనం ఆ పునాదిపై నిర్మించిన అద్భుత భవనం. మనిషి మనసులో ఉత్పన్నమైన వివిధ

భావావేశాలను లిఖితరూపంలో ఉంచడమే లిఖిత రచన అని చెప్పవచ్చు. లిఖిత రచనల్లో వ్యాసరచన ఉన్నతస్థాయి రచనగా పేరొందింది. వ్యాసరచనకు ప్రథమ ప్రక్రియగా లేఖారచన ఉపకరిస్తుంది. మన ఎదుట లేనివారితో వ్యవహారానికి చేసే రచనగా లేఖా రచనను చెప్పవచ్చు.

### లేఖారచన – ఉద్దేశాలు :

- విద్యార్థుల భాషాభివ్యక్తిని పెంపొందించడానికి,
- ప్రత్యక్షంగా లేని వ్యక్తులకు సమాచారాన్ని తెలియజేయడానికి,
- సులభమైన భాషలో స్పష్టంగా, నిర్దుష్టంగా భావప్రకటన చేయటానికి,
- క్రమబద్ధమైన ఆలోచనలు విద్యార్థులలో పెంపొందించడానికి,
- సమాజంలోని వివిధ వ్యక్తులను ఎలా సంబోధించాలో తెలియజేయడానికి,
- వివిధ సందర్భాలలో, వివిధ వ్యక్తులు, సంస్థలు, కార్యాలయాలకు రాయగల నేర్పు పెంపొందించడానికి.

### లేఖలు – రకాలు :

- **వ్యక్తిగత లేఖలు :** విద్యార్థులు వ్యక్తిగత విషయాలకు సంబంధించి రాసే లేఖలు వ్యక్తిగత లేఖలు, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు రాసే లేఖలు వ్యక్తిగతమైనవిగా భావించవచ్చు.
- **సాంఘిక లేఖలు :** విద్యార్థులు చుట్టూ ఉన్న సమాజంలోని వ్యక్తులకు, సంస్థలకు, కార్యాలయాలకు రాసే లేఖలే సాంఘిక లేఖలు.
- ఏదైనా కారణాలవల్ల పాఠశాలకు రాలేని సందర్భంలో తరగతి ఉపాధ్యాయునికి లేదా ప్రధానోపాధ్యాయునికి విద్యార్థులు రాసే సెలవు లేఖలు, పాఠశాల సారస్వత సంఘం పక్షాన ఇతర ప్రాంతాల వ్యక్తులను ఆహ్వానించడానికి, వివిధ సమావేశాలకు సంబంధించిన వివరాలు తెలియజేయడానికి రాసే లేఖలు, ఉద్యోగం కొరకు వివిధ సంస్థలకు, కార్యాలయాలకు రాసే లేఖలు మొదలైనవన్నీ సాంఘిక లేఖలుగా లేక వ్యవహార లేఖలుగా పేర్కొనవచ్చు.
- **వ్యాపార లేఖలు :** విద్యార్థులకు సంబంధించిన పుస్తకాల కొరకు, ఇతర వస్తువుల కొరకు వ్యాపారవేత్తలకు రాసేవే వ్యాపార లేఖలు.

### లేఖారచన – నియమాలు :

- లేఖను ఎవరు రాస్తున్నారో వారి చిరునామా లేఖ పైభాగంలో కుడి ప్రక్కన రాయాలి. దాని క్రింద ఆనాటి తేదీ రాయాలి.
- లేఖను ఎవరికి రాస్తున్నామో వారిని సంబోధిస్తూ ఎడమ వైపు రాయాలి. దాని కింద అభివాదం రాయాలి.
- లేఖ చివరన కుడివైపు అనుబంధాన్ని, ఆత్మీయతను లేదా గౌరవాన్ని సూచించే పదం రాశి దాని కింద సంతకం చేయాలి.
- లేఖకు ఎడమవైపు ఎవరికి లేఖ రాశామో వారి చిరునామా రాయాలి.
- లేఖలో సులభమైన భాషను ఉపయోగించాలి. లేఖ మరీ పెద్దదిగా ఉండవద్దు.
- **అనుకరణ పద్ధతి :** ఉపాధ్యాయుడే మాదిరి లేఖను నల్లబల్లపై రాసి, దానిని అనుకరిస్తూ విద్యార్థులు లేఖలు రాయడం నేర్పడమే అనుకరణ పద్ధతి. ప్రాథమిక దశ విద్యార్థులకు ఈ పద్ధతి అనువుగా ఉంటుంది.
- **ప్రశ్నోత్తర పద్ధతి :** ఉపాధ్యాయుడు లేఖారచన పద్ధతిపై, రచనా నియమాలపై విద్యార్థులను ప్రశ్నిస్తూ ఆ సమాధానాలను రాబడుతూ లేఖా రచన నేర్పడాన్నే ప్రశ్నోత్తర పద్ధతి అంటారు. ప్రాథమికోన్నత దశ విద్యార్థులకు ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది.
- **చర్చా పద్ధతి :** విద్యార్థులు లేఖను ఎవరికి రాయాలనుకొన్నారు. లేఖలోని విషయం ఏమిటి. అనే అంశాలకు సంబంధించి, విద్యార్థులతో చర్చించిన అనంతరం ముఖ్యాంశాలను నల్లబల్లపై రాయాలి. ఈ పద్ధతి ప్రాథమికోన్నత దశ విద్యార్థులకు ఉపయోగకారిగా ఉంటుంది.

### తరగతి గదిలో అనుసరించే లేఖా రచన బోధన క్రమం :

- హెర్‌బర్ట్ సోపానాల ఆధారంగా లేఖారచన బోధన పద్ధతి గురించి తెలుసుకుందాం.
- **ప్రవేశం :** ఈ సోపానంలోని ఉపసోపానాలు *:* పూర్వజ్ఞాన పరిశీలన, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన.
- **ప్రదర్శన :** దీనిలోని ఉప సోపానాలు *:* లేఖా రచన నియమాల వివరణ, లేఖా విషయాల వివరణ, లేఖా రచన చేయడం, లేఖలోని దోషాల సవరణ.
- **పునర్విమర్శ :** అనంతరం పునర్విమర్శలో లేఖారచన నియమాలపై, లేఖా విషయాల వివరణపై ఐదు వరకు ప్రశ్నలు అడగాలి.

- **గైహికం :** చివరి సోపానమైన గైహికంలో తరగతి గదిలో రాసిన లేఖలాంటిదే మరో లేఖను ఇంటి వద్ద రాసుకురమ్మని కోరాలి. లేఖా రచన విషయాలపై రెండు లేదా మూడు ప్రశ్నలు ఇచ్చి రాసుకురమ్మని కోరాలి.
- **వ్యాసరచన బోధన :** ప్రాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగు వచన వాఙ్మయంలో వెలసిన సాహిత్య ప్రక్రియ వ్యాసం. ఆంగ్లంలో ESSAY అనే పదానికి సమానార్థకంగా వ్యాసం అని వాడుతున్నాం. ESSAY అనే మాటకు అర్థం. 'ప్రయత్నం', 'కృషి'. ESSAY అంటే 'వ్యాసం' అనే పదానికి 'విస్తరించు' అనే అర్థం ఉంది. ఫ్రెంచి రచయిత 'మాంటేన్' తన వచన రచనకు పెట్టిన పేరు ఇంగ్లీషు రచయిత ఫ్రాన్సిస్ బేకన్ క్రీ.శ. 1626లో స్వీకరించి, ఆంగ్ల సాహిత్యంలో ఈ వ్యాసప్రక్రియను ప్రవేశపెట్టాడు. శబ్ద రత్నాకరంలో వ్యాసం అంటే ఏదయినా విషయాన్ని విరివిగా రాయడం అనే అర్థం ఉంది.
- వ్యాసాన్ని మొదట ప్రమేయం, సంగ్రహం, ఉపన్యాసం అనే పేర్లతో పిలిచేవారు. సామినేని ముద్దు నరసింహం తెలుగు వ్యాసానికి మార్గదర్శకునిగా చెప్పవచ్చు. సామినేని వ్యాసరచనను ప్రమేయంగా పిలిచారు. సామినేని రాసిన వ్యాస సంపుటి హితసూచిని. 1842-47 ప్రాంతంలో 'హితవాది' అనే పత్రికలో ఈ ప్రమేయాలు ప్రచురితమయ్యాయి. పరవస్తు వేంకటరంగాచార్యులు తన వ్యాసాలను 'సంగ్రహములు' అనే పేర ప్రచురించారు. కిళాంబి రామానుజాచార్యులు 'బేకన్ ఎస్సేస్ (Bacon's Essays)ను బేకను వ్యాసముగా తెనుగు చేశారు. క్రీ.శ. 1910లో గురజాడ అప్పారావు 'వ్యాసం' అనే పదం ప్రయోగించారు. తెలుగు భాషలో ప్రధానంగా 'సాక్షి' వ్యాసాలకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ వ్యాసాలు నాటి కాలంలోని సారస్వత లోకాన్ని చైతన్యవంతం చేశాయి.

  కవికి గీటురాయి గద్యం అయితే, గద్యానికి గీటురాయి వ్యాసం అని ఆచార్య రామచంద్ర శుక్లా వ్యాసం గొప్పతనాన్ని పేర్కొన్నారు.

**వ్యాసం లక్షణాలు :**

- వ్యాసం ఎక్కువ విడివిడిగా ఉండకూడదు.
- క్లుప్తంగా ఉండాలి.
- వ్యాసం విషయ సంబంధంగా ఉండాలి.
- వ్యాసాన్ని శీర్షికల క్రింద విభజించి పేరాలుగా రాయాలి.
- వ్యాసంలో వర్ణనలు అధికంగా ఉండరాదు.
- పెద్ద పెద్ద సమాసాలతో వ్యాసం విషయం ఉండకూడదు.
- వ్యాసరచనారీతి బాగుండాలి.
- వ్యాసంలోని భాష సులభంగా ఉండాలి. పాఠకుడికి చక్కగా అర్థం కావాలి.
- ఉపోద్ఘాతం, వ్యాస విషయ వివరణ, ముగింపు అనే అంశాల ఆధారంగా వ్యాసం ఉండాలి.

**వ్యాసం రకాలు :**

- కథనాత్మక వ్యాసాలు
- ఊహాత్మక వ్యాసాలు
- చారిత్రక వ్యాసాలు
- వర్ణనాత్మక వ్యాసాలు
- సంవాదాత్మక వ్యాసాలు
- సాహిత్య వ్యాసాలు

**వ్యాసరచన బోధనోద్దేశాలు :**

- విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడం.
- కల్పనాశక్తిని, ఆలోచనా శక్తిని క్రమబద్ధం చేయడం.
- రచనలను పరిచ్ఛేదాలుగా విభజించి రాయడం.
- విద్యార్థుల్లో విషయ జ్ఞానాన్ని పెంపొందించుట.
- విషయాన్ని భావానుక్రమంగా రాయగలగడం.
- విద్యార్థులు తమదైన శైలిలో రచనలు చేయగలగడం.
- విద్యార్థుల్లో నిశిత పరిశీలనాశక్తిని పెంపొందించడం.
- విద్యార్థుల రచనా పాఠవాన్ని పెంపొందించడం.
- విద్యార్థులకు వివిధ రచనా రీతులను పరిచయం చేయడం మొదలైనవి.

## వ్యాసం - బోధన పద్ధతులు :

☞ **అనుకరణ పద్ధతి :** ఉపాధ్యాయుడు తానే ఏదయినా ఒక అంశం ఆధారంగా వ్యాసాన్ని విభజించి విద్యార్థులతో రాయించాలి. అట్లా ఉపాధ్యాయుడు రాయించిన వ్యాసాంశం ఆధారంగా మరొక వ్యాసాన్ని రాయమని కోరడం అనుకరణ పద్ధతి. **ఉదా :** చలనచిత్రాలపై వ్యాసం రాయించి, టెలివిజన్‌పై వ్యాసం రాయమని కోరవచ్చు.

☞ **అభివర్ణన పద్ధతి :** తమ పాఠశాలనుగాని, పాఠశాలతోటను గాని వర్ణిస్తూ వ్యాసం రాయమని విద్యార్థులను కోరవచ్చు.
**ఉదా :** ఊరి చెరువులో జాలరులు చేపలు పట్టడం, పశువులు నీళ్ళు తాగడం. చెఱువులో పడవ ప్రయాణం – ఉండే చిత్రాన్ని చూపి వ్యాసాన్ని రాయమని కోరవచ్చు.

☞ **ప్రకల్పనా పద్ధతి :** పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ప్రకల్పన ఆధారంగా విషయాన్ని వర్గీకరించి, వివరించి విద్యార్థులను రాయమని కోరవచ్చు.

☞ **చర్చా పద్ధతి :** విద్యార్థులు రాయవలసిన వ్యాసాంశాన్ని మొదట చర్చించి, ప్రశ్నోత్తర రూపంలో విషయాన్ని కూలంకషంగా తెలియజేసి, ముఖ్యాంశాలను గుర్తింపజేసి, విద్యార్థులను వ్యాసరచన చేయమని కోరవచ్చు.

☞ **సన్నివేశ పద్ధతి :** ఉపాధ్యాయుడు కొన్ని సన్నివేశాలను విద్యార్థులకు కల్పించి, అట్టి సన్నివేశాల ఆధారంగా వ్యాసరచన చేయించాలి.
**ఉదా:** వివిధ పండుగలు, పాఠశాలలో నిర్వహించే జాతీయ పండుగలు, విద్యార్థి చూసిన విహారయాత్ర మొదలైన అంశాల ఆధారంగా వ్యాసాన్ని రాయమని విద్యార్థులను కోరవచ్చు.

☞ **ప్రశంశా పద్ధతి :** ఉపాధ్యాయుడు బోధించిన పాఠ్య విషయ రచయిత, కవి, పాఠ్యాంశంలోని విషయాన్ని సైతం ప్రశంశిస్తూ వ్యాసం రాయమని కోరవచ్చు.

☞ **ప్రయత్న పద్ధతి :** విద్యార్థులు స్వతంత్రంగా తమకు తోచిన అంశాన్ని ఎంపిక చేసుకొని, అట్టి అంశంపై వ్యాసం రాయడానికి ప్రయత్నిస్తారు.

☞ **ఆలోచనాత్మక పద్ధతి :** ఈ పద్ధతి ఉన్నత స్థాయికి ఉపకరిస్తుంది. ఏదైనా అంశాన్ని విమర్శనాత్మకంగా రాయగలగడం ఈ పద్ధతి ప్రత్యేకత.

## తరగతి గదిలో అనుసరించే వ్యాస బోధన క్రమం :

☞ **ప్రవేశం :** ఈ సోపానంలో మూడు ఉపసోపానాలు ఉన్నాయి. అవి పూర్వజ్ఞాన పరిశీలన, ఉన్ముఖీకరణం, శీర్షికా ప్రకటన.

☞ **ప్రదర్శనం :** దీనిలోని ఉపసోపానాలు : విషయ వర్గీకరణం, విషయ సంగ్రహణం, (చర్చ) విద్యార్థి లేఖనం, విద్యార్థి పఠనం, దోష సవరణ. (ఉపాధ్యాయుడి ద్వారా).

☞ **పునర్విమర్శ :** దీనిలో నాలుగు లేదా ఐదు ప్రశ్నలు అడగవచ్చు. ప్రశ్నలు విషయ వర్గీకరణాంశాలపై అడగవచ్చు.

☞ **గైహికం :** అంటే ఇంటి పనిలో నాలుగు లేదా ఐదు ప్రశ్నలు అడగవచ్చు.

☞ **ఉపవాచక బోధన :** వాచకాలు క్షుణ్ణ పఠనానికి ఉపకరిస్తాయి. వాచకాల ద్వారా గద్య పద్యాంశాలు విద్యార్థులకు తెలుస్తాయి. ఇవి విద్యార్థులకు భాషా జ్ఞానం, సాహిత్యాభిరుచి, ఆనందానుభూతిని కలుగజేస్తాయి. కాని విషయపరమైన జ్ఞానం పెంపొందటానికి వాచకాలు మాత్రమే సరిపోవు. వాచకాల ద్వారా నేర్చుకొనే విషయాలకు మరి కొంత విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడానికి ఉపవాచకాలు తోడ్పడతాయి. ఉపవాచకాలు విస్తార పఠనానికి ఉద్దేశితమైనవి. వాచకాలు ఆమూలాగ్రం అధ్యయనానికి ఉపయోగపడితే, ఉపవాచకాలు విషయ పరిజ్ఞానాన్ని పొందడానికి మాత్రం ఉపయోగపడతాయి. ఉపవాచకాలు స్వీయ అధ్యయనానికి నిర్దేశితమయ్యాయి. ఉపవాచకం విద్యార్థుల్లో స్వయం కృషిని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి ఉపకరిస్తుంది. ప్రాథమిక స్థాయి వరకు పఠనశక్తి, విషయావగాహన శక్తి ఏర్పడ్డాక ఆరవ తరగతి నుండి ఉపవాచకాలను ప్రవేశపెట్టాలి. ఉపవాచకాలనే సహాయ పుస్తకాలు అనికూడా అంటారు. అంతేకాక వీటిని గౌణవాచకం (Secondary Reader) పూరణ వాచకం (Extensive Reader / Non-detailed text) విస్తారపఠన వాచకం అనే పేర్లతో కూడా పిలుస్తారు.

## ఉపవాచకం – బోధనోద్దేశాలు :

☞ విద్యార్థులలో విస్తార పఠనాన్ని పెంపొందించడం.

☞ మౌన పఠన నైపుణ్యాన్ని పెంచడం.

☞ విషయ జ్ఞానాన్ని పెంపొందించడం.

- విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం.
- మూలగ్రంథాలు, పరామర్శ గ్రంథాలను సంప్రదించే అలవాటును పెంపొందించడం.
- భాషాభిరుచిని పెంపొందించడం.
- పఠనాలయ, గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడం.
- విద్యార్థుల స్వీయ అభ్యసనను ప్రోత్సహించడం.
- విద్యార్థులు నీతిని గ్రహించేలా చేయడం.

### ఉపవాచకం – లక్షణాలు :

- విద్యార్థుల స్వయం పఠనానికి అనువైన రచనారీతి ఉండాలి.
- వ్యావహారిక భాషలో ఉండాలి.
- ఉద్దేశించిన తరగతికన్నా కింది తరగతిలోని భాషా స్థాయికి అనుకూలంగా ఉండాలి.
- ఇతి వృత్తం తరగతి స్థాయిని అనుసరించి ఉండాలి.

### వాచకం, ఉపవాచకం బేధాలు :

- వాచకం క్షుణ్ణ పఠనానికి ఉద్దేశితమైంది. కాని ఉపవాచకం విస్తార పఠనానికి ఉద్దేశించింది.
- వాచకంలో వివిధ సాహిత్య ప్రక్రియలకు చోటు ఉంటుంది. అయితే ఉపవాచకంలో స్థాయిననుసరించి, కథలు, జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు మొదలయినవి ఉంటాయి.
- వాచకం ఉపాధ్యాయుడి బోధనం వల్ల అర్థమవుతుంది. కాగా ఉపవాచకం విద్యార్థి స్వయంకృషితో అధ్యయనం చేయవచ్చు.
- వాచకం భాషా జ్ఞానానికి ప్రాధాన్యతనిస్తే, ఉపవాచకం మాత్రం విషయజ్ఞానానికి ప్రాధాన్యతనిస్తుంది.
- వాచకంలో వ్యాకరణ విషయాల ప్రస్తావన ఎక్కువ. అదే ఉపవాచకంలో వ్యాకరణాంశాల ప్రస్తావన తక్కువ.
- వాచకాలలో అపరిచిత పదజాలం కొంత వరకు ఉంటుంది. కాని ఉపవాచకంలో అపరిచిత పదజాలం తక్కువగా ఉంటుంది.

### ఉపవాచకం – బోధన పద్ధతులు :

- **కథా కథన పద్ధతి :** ఉపవాచక అంశాలను కథన రూపంలో బోధించాలి.
- **చర్చా పద్ధతి :** ఈ పద్ధతిలో పాఠ్యాంశాన్ని బోధించే ముందు రోజు చదువుకొని రమ్మని విద్యార్థులను కోరాలి.
- **పఠన పద్ధతి :**
- ఉపన్యాస పద్ధతి.
- నియోజన పద్ధతి.
- పరిశోధన పద్ధతి.
- **ప్రవేశం :** ఉపవాచకంలోని బోధనాంశానికి సంబంధించిన పూర్వజ్ఞాన పరిశీలన ప్రశ్నల ఆధారంగా పాఠ్యాంశం వైపు ఉన్ముఖులను చేస్తూ రెండు లేదా మూడు ప్రశ్నల ద్వారా పాఠ్యాంశ శీర్షికను రాబట్టి నల్లబల్లపై రాయాలి.
- **ప్రదర్శన :** ప్రదర్శన సోపానంలో బోధనాంశంలోని ముప్పాతిక భాగం కథా కథనం చేయాలి. మిగిలిన పావు భాగానికి సంబంధించిన విషయంపై రెండు లేదా మూడు ప్రశ్నలు అడిగి, ఈ ప్రశ్నలకు తగిన సమాధానాల కొరకు మిగిలిన పాఠ్యాంశం చదవండని కోరాలి. ఉత్సుకతతో పాఠ్యాంశాన్ని చదవడానికి ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలు తోడ్పడతాయి. విద్యార్థులతో మిగిలిన భాగం పాఠ్యాంశం మౌనంగా చదవమని కోరాలి. విద్యార్థులు పాఠ్యాంశాన్ని చదివిన తరువాత కథితాంశం, పఠితాంశాలపై కూలంకషంగా చర్చ చేయాలి. చర్చలో పాఠ్యాంశాన్ని నిత్యజీవితంతో సమన్వయిస్తూ ప్రశ్నించాలి. చర్చలోని ముఖ్యాంశాలను నల్లబల్లపై రాయాలి.
- **పునర్విమర్శ :** అనంతరం పాఠ్యాంశావగాహనను తెలుసుకొనేందుకు లక్ష్యసాధనను పరిశీలించేందుకు ఐదు లేదా ఆరు ప్రశ్నలు వేయాలి.
- **గైహికం :** చివరగా గైహికం అంటే ఇంటి పని ఇవ్వాలి. గైహికంలో నాలుగు లేదా ఐదు ప్రశ్నలు ఉండాలి.

### ద్వితీయ భాషగా తెలుగు బోధనలో సమస్యలు - నివారణ :

- మన రాష్ట్రంలో అత్యధికులు మాట్లాడే భాష తెలుగు, ఈ తెలుగును మన రాష్ట్రంలో ఐదు రకాలుగా చూడవచ్చు.
- మాతృభాష (ప్రథమభాష)గా తెలుగు.
- ద్వితీయ భాష (తెలుగు మాతృభాషకాని వారికి)గా తెలుగు.
- బోధనామాధ్యమంగా తెలుగు.
- అధికార భాషగా తెలుగు.
- ప్రాంతీయ భాషగా తెలుగు.
- ద్వితీయ భాష అంటే రెండవ భాష. ఒక భాషను నేర్చుకుంటూ రెండవ భాషను కూడా నేర్చుకోవడమే ద్వితీయ భాష. తెలుగు మాతృభాషకాని విద్యార్థులు తమ మాతృభాషతోపాటు నేర్చుకొనే తెలుగు భాషను ద్వితీయ భాషగా చెప్పవచ్చు. మన రాష్ట్రంలో హిందీ, ఉర్దూ, తమిళం, మరాఠి, కన్నడ, ఒరియా, గుజరాత్ మాతృ భాషలుగా గల విద్యార్థులకు తెలుగు ద్వితీయ భాషగా బోధిస్తున్నారు. త్రిభాష సూత్రాన్ని అనుసరించి హర్యానా లాంటి రాష్ట్రాలలో సైతం ద్వితీయ భాషగా తెలుగును బోధిస్తున్నారు.

### ద్వితీయ భాషగా తెలుగు బోధనోద్దేశాలు :

- ద్వితీయ భాషగా తెలుగును నేర్చుకొనే విద్యార్థులకు తెలుగును మంచి ఉచ్చారణతో వినిపిస్తూ, చక్కగా చదివేట్లు, ధారాళంగా, సదుచ్చారణతో మాట్లాడేటట్లు నేర్పడం.
- దోషరహితంగా రాయగలిగేటట్లు నేర్పడం.
- నిత్యజీవితం కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకొనేటట్లు చేయడం.
- తెలుగుభాషా సంస్కృతులను తెలుసుకోవడం.
- పాలన వ్యవహారాలను అర్థం చేసుకొని, పాల్గొనేట్లు చేయటం.
- తెలుగు పత్రికల్ని చదివి, అర్థం చేసుకొనేటట్లు చేయటం.
- తన మాతృభాషలోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తన భాషలోకి భాషాంతరీకరణ చేయగల సామర్థ్యాన్ని కలిగించడం.

### ద్వితీయ భాష - బోధన పద్ధతులు :

- **ప్రత్యక్ష పద్ధతి :** ఉపాధ్యాయుడు తెలుగు పాఠ్యపుస్తకాలలో ఉన్న పాఠాలను వ్యావహారిక భాషలో బోధించాలి. వివిధ దృశ్య, శ్రవ్య బోధనోపకరణాల సహాయంతో పాఠాలను బోధించాలి.
- **భాషాంతరీకరణ పద్ధతి :** ఈ పద్ధతిలో పాఠాన్ని చదివి, విద్యార్థికి చక్కగా తెలిపిన, అతని మాతృభాషలో విషయాన్ని అర్థం చేయించడం ముఖ్య ఉద్దేశ్యం.
- **సన్నివేశ పద్ధతి :** సన్నివేశాలను కల్పించి, వాటి ఆధారంగా విద్యార్థుల భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయటమే ఈ పద్ధతి ప్రత్యేకత.
- **సంభాషణ పద్ధతి :** బోధించే పాఠ్యాంశాలను సంభాషణ పద్ధతిలో విద్యార్థులతో మాట్లాడిస్తూ బోధించడమే ఈ పద్ధతి లక్షణం. దీన్నే ఒక రకంగా నాటకీకరణ పద్ధతి అనికూడా అనవచ్చు.
- **వాక్య చిత్రాల పద్ధతి :** మాదిరి వాక్యాల ఆధారంగా విద్యార్థుల్లో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడమే ఈ పద్ధతి విధానం. ఇది ఉత్తమ పద్ధతి.




1. పాఠశాల ఒక తోటగా, బాలబాలికలు మొక్కలుగా, ఆ మొక్కలకు నీరుపోసే తోటమాలే ఉపాధ్యాయుడు అని నిర్వచించినది
   1) మరియా మాంటిస్సోరి 2) ఫ్రోబెల్ ( )
   3) ఆర్.హెచ్.దవే 4) బేకన్
2. "The Education and Plan" గ్రంథ రచయిత ( )
   1) కిల్‌ప్యాట్రిక్ 2) మాంటిస్సోరి
   3) హెలెన్‌పార్క్ 4) ఫ్రోబెల్
3. మాంటిస్సోరి విద్యా విధానం విద్యారంగంలో ఒక విప్లవాత్మక ఆలోచనా విధానమని వ్యాఖ్యానించిన విద్యావేత్త ( )
   1) ఫ్రోబెల్ 2) మాంటిస్సోరి
   3) గిజూబాయ్ 4) ఠాగూర్
4. అభివృద్ధి, స్వేచ్ఛ, స్వయం అభ్యసనం, కండరాల శిక్షణ, జ్ఞానేంద్రియ శిక్షణలకు ప్రాముఖ్యం గల బోధనాపద్ధతి
   1) మాంటిస్సోరి పద్ధతి 2) కిండర్‌గార్డెన్ ( )
   3) ప్రాజెక్టు పద్ధతి 4) కిల్‌ప్యాట్రిక్ పద్ధతి
5. మాంటిస్సోరి విద్యావిధానంలో బాలబాలికల వయోపరిమితి
   1) 4-8 2) 3-8 ( )
   3) 3-7 4) 4-7
6. విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయుడి, సహకారం, ప్రోత్సాహాలు అవసరమైనపుడు మాత్రమే స్వీకరించే పద్ధతి ( )
   1) బృందబోధన 2) కార్యకలాపాల పద్ధతి
   3) మాంటిస్సోరి పద్ధతి 4) బాలోద్యాన పద్ధతి
7. ప్రతిభ ఆధారంగా నియోజనాలను సాధించి ముందుకు వెళ్ళడం ఈ పద్ధతిలో ప్రధానాంశం ( )
   1) నియోజనాల పద్ధతి 2) డాల్టన్ పద్ధతి
   3) కృత్య పద్ధతి 4) 1, 2
8. "Proceed from whole to parts" అనే సూత్రంగా పద్య బోధనకు అనువైన ఉత్తమమైన పద్ధతి ( )
   1) ఖండపద్ధతి 2) తాత్పర్యపద్ధతి
   3) సారాంశపద్ధతి 4) పూర్ణ పద్ధతి
9. పద్యంలోని పదాలను విడదీసి, ప్రతి పదానికి అర్థం, చెప్తూ వివరణ ఇచ్చే పద్ధతి, పద స్వరూప స్వభావాల్ని తెలియజేసే పద్ధతి ( )
   1) పూర్ణ పద్ధతి 2) ఖండ పద్ధతి
   3) తాత్పర్య పద్ధతి 4) వివరణ పద్ధతి
10. పూర్ణ పద్ధతికి భిన్నమైనదిగా, మనస్తత్వ శాస్త్రానికి విరుద్ధమైన పద్ధతిగా, ఈనాటి కాలాన్ని అనుసరణీయం కాని పద్ధతి.
    1) వివరణ పద్ధతి 2) పూర్ణ పద్ధతి ( )
    3) ఖండ పద్ధతి 4) తాత్పర్య పద్ధతి
11. పూర్వజ్ఞాన పరిశీలన, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన ఈ సోపానంలోనివి. ( )
    1) ప్రవేశం 2) ప్రదర్శన 3) పునర్విమర్శ 4) గైహికం
12. తెలుగులో మొదటి గద్య రచన "సింహగిరి వచనములు" రచించినది ( )
    1) కృష్ణమాచార్యులు 2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
    3) శ్రీశ్రీ 4) విద్యానాథుడు
13. ఇది ప్రాచీన పద్ధతి. ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం చదువుతూ వివరించే పద్ధతి ( )
    1) ఉపన్యాస పద్ధతి 2) ప్రవచన పద్ధతి
    3) చర్చా పద్ధతి 4) వివరణ పద్ధతి
14. ప్రవేశంలోని మొదటి ఉప సోపానం ( )
    1) పూర్వజ్ఞాన పరిశీలన 2) ఉన్ముఖీకరణ
    3) శీర్షికా ప్రకటన 4) కవి పరిచయం
15. పునర్విమర్శలో ప్రశ్నల సంఖ్య ( )
    1) 1-6 2) 5-6 3) 4-8 4) 4-5
16. మొదట వ్యాకరణ సూత్రాన్ని చెప్పి, అందులోని పారిభాషిక పదాలను వివరించి, ఆ తరువాత ఉదాహరణలతో బోధించే వ్యాకరణ పద్ధతి ( )
    1) నిగమోపపత్తి పద్ధతి 2) నిగమా పద్ధతి
    3) అనుమానోపపత్తి పద్ధతి 4) ఊహా పద్ధతి
17. అంశసేకరణ, అంశ వివరణ, సూత్రీకరణ, అభ్యాసం ఉప సోపానాలు ఇందులోనివి. ( )
    1) ప్రదర్శనం 2) ప్రవేశం
    3) పునర్బలనం 4) గైహికం
18. ఉపవాచకాన్ని ఇలా కూడా పిలుస్తారు. ( )
    1) గౌణవాచకం 2) పూరణవాచకం
    3) విస్తారపఠన వాచకం 4) పైవన్నీ
19. ఉద్దేశించిన తరగతి కన్నా కింది తరగతిలోని భాషా స్థాయికి అనుకూలంగా ఉండటం, వ్యావహారభాషా మొ॥ లక్షణాలు గలది ( )
    1) వాచకం 2) ఉపవాచకం
    3) ద్వితీయ భాషావాచకం 4) ద్వితీయభాషా ఉపవాచకం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 3 | 4) 1 | 5) 3 |
| 6) 2 | 7) 4 | 8) 4 | 9) 2 | 10) 3 |
| 11) 1 | 12) 1 | 13) 2 | 14) 1 | 15) 2 |
| 16) 1 | 17) 1 | 18) 4 | 19) 2 | |

# 4 ప్రణాళికా రచన, వనరుల వినియోగం

☞ పిల్లలకు ఎంత బ్రహ్మాండమైన శక్తి, ఉత్సాహం ఉంటాయో ఊహించుకోవడం కష్టం. ఈ శక్తి అంతా రకరకాల పనికిమాలిన పనుల్లో, పెద్ద వాళ్ళను ప్రతిఘటించడంలో, వృధా కాలక్షేపాల్లో, అవకతవక వినోదాల్లో వ్యయమవుతూ ఉంటుంది. ఈ శక్తి ప్రవాహాన్ని అవసరమైన కాలువల్లోకి మళ్ళించడమే ఉపాధ్యాయుడి అసలైన ప్రతిభ. **– వలారి అజయూల్**

### ప్రణాళికలు - ప్రయోజనాలు :

☞ సకాలంలో పాఠ్యాంశాల యోగ్యతనుబట్టి బోధనాంశాలను బోధించే అవకాశం ఏర్పడుతుంది.
☞ లక్ష్యాత్మక విద్యను అందించడం సులువవుతుంది.
☞ బోధన సులువుగా మారుతుంది.
☞ బోధనాభ్యసన ఉపకరణాలు నిర్ణీత సమయంలో సిద్ధం చేసుకోవచ్చు.
☞ బోధనాభ్యసన ప్రక్రియలో వీలునిబట్టి మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు.
☞ అభ్యసన ఫలితాలను నిరంతరం మూల్యాంకనం చేసుకోవచ్చు.

### ప్రణాళికలు - రకాలు :

✪ సంస్థాగత ప్రణాళిక ✪ విద్యా ప్రణాళిక ✪ విషయ ప్రణాళిక
✪ వార్షిక ప్రణాళిక ✪ యూనిట్ ప్రణాళిక (అంశ ప్రణాళిక) ✪ పాఠ్య పథకం

### సంస్థాగత ప్రణాళిక :

☞ బోధన ప్రణాళికను, అందుకవసరమైన పరికరాలను అభివృద్ధి చేసుకోవడానికి శిశుమనస్తత్వశాస్త్ర సూత్రాలు, క్రీడా పద్ధతులు సరిపోతాయని చాలామంది విద్యావేత్తలు అంటారు. ఈ వాదనను 'సైకో లోగిజం' అంటారు.

### సంస్థాగత ప్రణాళిక ముఖ్య లక్షణాలు :

☞ పాఠశాలకూ, సమాజానికీ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పరచటం.
☞ పాఠశాలలకు అవసరమైన ఆర్థిక, మానవశక్తి వనరులను సేకరించి సద్వినియోగం చేయటం.
☞ పాఠశాల నిర్వహణలో ప్రజాస్వామ్య విలువలను పాటించడం.
☞ విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ.

### ఈ ప్రణాళిక తయారుచేసేటపుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన ప్రాధాన్యతా అంశాలు :

☞ పాఠశాల ధ్యేయం, గమ్యం.
☞ పాఠశాల అవసరాలు.
☞ పాఠశాలకు సమాజం నుంచి లభించే వనరులు, ప్రభుత్వం ద్వారా వచ్చే వనరులు.
☞ సంస్థాగత ప్రణాళికలో అదనపు, సహపాఠ్య కార్యక్రమాలు, సమాజం కోసం నిర్వహించవలసిన కార్యక్రమాల్లో క్రింద సూచించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.
☞ తెలుగు భాషాదినోత్సవము (ఆగష్టు 29, గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం : గిడుగు రామ్మూర్తి వ్యవహారిక తెలుగు భాషోద్యమానికి శ్రీకారం చుట్టినవాడు)
☞ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం. (ఫిబ్రవరి 21)

☞ అంతర్జాతీయ సంగీత దినోత్సవం (అక్టోబరు 1)

☞ అంతర్జాతీయ అక్షరాస్యతాదినోత్సవం (సెప్టెంబరు 8)

☞ విద్యార్థులకు కవితలు, ఉపన్యాసాలు, వ్యాసరచన కార్యక్రమాలు, అంత్యాక్షరి పోటీలు.

☞ పాఠశాల గోడ పత్రిక / వార్షిక పత్రిక. (విద్యార్థుల నిర్వహణలో)

☞ తెలుగు భాషాభిమానం పెంపొందించటానికి నిపుణులతో ఉపన్యాసాలు, చర్చలు, గోష్ఠులు నిర్వహించడం.

**సంస్థాగత ప్రణాళికలో భాగంగా భాషా సహపాఠ్య కార్యక్రమాల్లో నిర్వహించుకోవాల్సిన దినోత్సవాలు :**

| | |
|---|---|
| 8 మార్చి | (అంతర్జాతీయ మహిళా దినోత్సవం). |
| 15 మార్చి | (ప్రపంచ వినియోగదారుల దినోత్సవము – తెలుగుభాషని ప్రభుత్వ, న్యాయ కార్యకలాపాల్లో విధిగా వినియోగించాలని కోరడానికి జరుపుకోవాలి.) |
| 27 మార్చి | (అంతర్జాతీయ నాటక దినోత్సవం) |
| 16 ఏప్రిల్ | (తెలుగు నాటకరంగ దినోత్సవం. ప్రముఖ సాంఘిక సంస్కర్త కందుకూరి వీరేశలింగం జన్మదినోత్సవం) |
| 5 సెప్టెంబరు | (జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినోత్సవం) |
| 8 సెప్టెంబరు | (అంతర్జాతీయ అక్షరాస్యతాదినోత్సవం). |
| 5 అక్టోబరు | (ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం) |
| 14 నవంబరు | (బాలల దినోత్సవం. భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ) జన్మదినోత్సవం. |

☞ **ప్రాజెక్టు పనులు :** డి.ఎడ్.విద్యార్థులు సమర్పించవలసిన గ్రంథస్థ సమాచారాలలో (రికార్డులలో) ప్రాజెక్టు పని ఒకటి. దీనికి 40 మార్కులుంటాయి. వీటిని సబ్జెక్టులకు (విషయాలకు) తెలుగు, ఆంగ్లం, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం – వీటిలో ఒక్కొక్క దానికి 8 మార్కుల చొప్పున కేటాయించి ప్రతీ సబ్జెక్టులో ప్రాజెక్టు పని అప్పజెప్పాలి. అలాగే ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థులకు ఇటువంటి పనులు అప్పచెప్పాలి. తెలుగు భాషకు సంబంధించిన సామెతలు, జాతీయాలు సేకరించడం లేక నీతి పద్యాలు సేకరించడం వాటి సారాంశాలను రాయటం, పలు ప్రాంతాల్లో వాడే పదాలకు సమానార్థకాలు సేకరించటం మొదలైన పనులు అప్పచెప్పాలి. వీటిని సహపాఠ్య కార్యక్రమాలుగా నమోదుచేయాలి.

### విద్యా ప్రణాళిక :

☞ విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని (Total Personality) అభివృద్ధిచేసేదే విద్యా ప్రణాళిక. విద్యావ్యవస్థ సాధించాల్సిన గమ్యాలను, ఉద్దేశాలను ఇది నిర్దేశిస్తుంది. విద్యా వ్యవస్థ మౌలిక చిత్రాన్ని కనులముందుంచుతుంది. 1986 నాటి జాతీయ విద్యావిధానం వర్తమాన విద్యా ప్రణాళికకు ప్రాతిపదిక. ఆ విధానంలోని మూలభావనలు ఇవి.

- మనదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర
- రాజ్యాంగం – బాధ్యతలు
- జాతీయ సమైక్యత
- మన వారసత్వం – సంస్కృతి
- సమసమాజం – లౌకిక చట్టాలు – స్త్రీ సాధికారత
- ప్రజాస్వామ్య విలువలు
- శాస్త్రీయ దృక్పథం – ప్రచారం
- చిన్నకుటుంబం భావం విస్తరణ
- సామాజిక రుగ్మతల నిర్మూలన (బాల్య వివాహాలు, వరకట్నాలు, బాలకార్మిక వ్యవస్థ మూఢనమ్మకాలు మొదలయినవి)
- వాతావరణం – పర్యావరణ పరిరక్షణ.
- విద్యా సాంకేతికత.

☞ ఆధునిక సమాజ అవసరాలకు, సామాజిక నిబద్ధతను ప్రస్తావించి, ఆశావహ దృక్పథం వైపు, సమస్య పరిష్కారం దిశగా విద్యాప్రణాళిక దారి చూపుతుంది. ఈ భావన ఆధారంగానే విద్యా ప్రణాళిక తయారవుతుంది. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ జాతీయ విద్యా ప్రణాళిక చట్టం (National Curriculam Frame Work) పరిధికి లోబడి అనుసరించవలసిన విద్యా ప్రణాళికను తయారుచేయవలసి ఉంటుంది.

**విషయ ప్రణాళిక :**

☞ ఈనాటి పిల్లలకు అవసరమైన జ్ఞానాన్ని అందించడానికి, దాన్ని సైద్ధాంతీకరించడానికి భూమిక ఏర్పరచడమే విషయ ప్రణాళిక చేసే ముఖ్యమైన పని. ఆధునిక సమాజంలో పిల్లలు జీవించటానికి అవసరమైన విషయ జ్ఞానాన్ని అందజేసేదే విషయ ప్రణాళిక. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి కేంద్ర పాఠశాలల్లో, రాష్ట్ర పాఠశాలల్లో విషయ ప్రణాళిక రూపొందించేటప్పుడు ప్రత్యేకంగా పాఠ్య ప్రణాళికా నిర్మాణ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయి.

☞ ఏయే విషయాలు పాఠశాల స్థాయిలో అవసరమో ఆ విషయాలను పాఠశాలలో బోధించే విధంగా విషయ ప్రణాళిక తయారవుతుంది.

☞ ***విషయ ప్రణాళిక తయారీలో దృష్టిలో ఉంచుకొనవలసిన అంశాలు.***

- ✪ విద్యా ప్రణాళిక మూలభావనలు
- ✪ విద్యా గమ్యాలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు.
- ✪ సామాజిక అవసరాలు, దృక్పథాలు.
- ✪ మనదేశంలో గల విద్యాతాత్విక ఆలోచనలు.
- ✪ అందుబాటులో ఉన్న వనరులు.

**వార్షిక ప్రణాళిక :**

☞ "ఎలా అయితే శరీర రక్షణ ద్వారా శరీరం దృఢపడుతుందో, శిక్షణ ద్వారా బుద్ధిపదునెక్కుతుందో, ఆత్మవికాసం కూడా దానికి తగ్గ అభ్యాసాన్నివ్వడం ద్వారానే సాధ్యపడుతుంది". **– మహాత్మాగాంధీ**

☞ విషయ ప్రణాళికననుసరించి విద్యా సంవత్సరములో పాఠశాల ఉపాధ్యాయులు తమ తమ విషయాలలో (సబ్జెక్టులలో) ప్రతి తరగతికి పాఠ్యాంశ బోధన అమలుచేసే పథకమే వార్షిక ప్రణాళిక.

**వార్షిక ప్రణాళిక రూపొందించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

☞ పాఠ్యపుస్తకాన్ని, తెలుగు ఉపవాచకాన్ని, సహపాఠ్య కార్యక్రమాలు, అదనపు పాఠ్యకార్యక్రమాలు, వ్యాకరణబోధన ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వీటిని ప్రతీనెలా ఎంతవరకు బోధించాలో విభజన చేసుకోవాలి.

☞ పాఠశాల ఒక విద్యా సంవత్సరములో కనీసం 220 రోజులు పనిచేసే క్రమంలో పాఠశాల సెలవు దినాలతోపాటు అనివార్యంగా తనుపెట్టే సెలవులను, స్థానిక సెలవులను ఉపాధ్యాయుడు పరిగణనలోకి తీసుకోవాలి.

☞ విద్యార్థులకు కష్టంగా అనిపించే పాఠ్యాంశాలకు ఎక్కువ సమయం కేటాయించాలి.

**యూనిట్ ప్రణాళిక లేదా పాఠ్యాంశ ప్రణాళిక :**

☞ తెలుగులో ప్రతిపాఠం స్వతంత్రమైన అంశం (యూనిట్)గా ఉంటుంది. అయితే ఇది ఒకే పీరియడ్‌లో బోధించే విధంగా ఉండదు. అందుకు సమయం సరిపోదు. ఆ అంశాన్ని పలు పాఠ్యభాగాలుగా విభజించుకోవలసి వస్తుంది.

అయితే ప్రాథమిక పాఠశాల విద్యాబోధనలో యూనిట్లు చిన్నగా ఉంటాయి. కాబట్టి రెండు, మూడు పాఠాలు కలిపి ఒక యూనిట్‌గా భావించి పాఠ్యాంశ ప్రణాళిక రాసుకోవచ్చు.

☞ యూనిట్ పథకం రాసుకునేటప్పుడు బాలబాలికలకు అందవలసిన సామర్థ్యాలు, భాషానైపుణ్యాలు గమనంలో ఉండాలి.

☞ పాఠ్యాంశాలకు తగిన కృత్యాలు / ప్రాజెక్టు పనులు / క్షేత్ర పర్యటనలు ఏవేవి ఉండాలో నమోదు చేసుకోవాలి.

**పాఠ్య పథకం లేదా పాఠ్య ప్రణాళిక (సామర్థ్యాధారిత, లక్ష్యాత్మక) :**

☞ "మన గొప్పగొప్ప పాఠశాలలకుండే గొప్ప లోపం ఏమిటంటే అవి పరిసర సమాజాన్ని జ్ఞానార్జన వనరుగా ఉపయోగించటానికి ససేమిరా సిద్ధపడవు. ఇలా చేస్తే తమ చుట్టూ కంచె వేసుకున్న తమసొంత ప్రపంచాన్ని నిర్మించుకునే ప్రయత్నానికి భంగం వాటిల్లుతుందని భయం". **– ప్రొఫెసర్.కృష్ణకుమార్ (N.C.E.R.T. Director)**

☞ ఉపాధ్యాయుడు పాఠం బోధించటానికి ముందే యూనిట్ పథకాన్ని, పాఠ్య పథకాన్ని కనీసం ఒకరోజు ముందుగా తయారుచేసుకొని తగిన బోధనాభ్యాసన ఉపకరణాలు సమకూర్చుకోవాలి. పాఠ్యపథకాన్నే పాఠ్యపథకం అనికూడా వ్యవహరిస్తారు.

☞ ఒక పీరియడ్‌లో ఒక రోజు బోధించే పాఠ్యాంశ భాగానికి ఉపాధ్యాయుడు తయారుచేసుకునే ప్రణాళికను పాఠ్యపథకం లేక పాఠ్య ప్రణాళిక అంటాం. చాత్రోపాధ్యాయులు సమగ్రంగానూ, తరువాత అనుభవం గడించిన కొద్దీ ఉపాధ్యాయులు సంక్షిప్తంగానూ పాఠ్య ప్రణాళిక తయారుచేసుకోవడం తప్పనిసరి.

**ప్రణాళికలు - ప్రయోజనాలు :**


☞ ఈ విధమైన ప్రణాళికలు తరగతి బోధనను క్రమబద్ధం చేస్తాయి.

☞ భాష మానవుడి వినిమయ సాధనమే కాకుండా మానవ వికాసానికి, ఆలోచనలకు ఒక ఆకృతి ఇస్తుంది. కాబట్టి ఉపాధ్యాయుడు విద్యార్థులకు భాష నేర్పించటానికి పకడ్బందీగా సిద్ధం చేసుకున్న ప్రణాళికను అమలుచేయాలి.

☞ ప్రణాళిక ద్వారానే విద్యార్థి తనను తాను తెలుసుకొని తనలోని లోటుపాట్లను సరిచేసుకునే అవకాశం ఉపాధ్యాయుడు ఇస్తాడు.

☞ సంస్థాగత ప్రణాళిక ద్వారా గ్రామస్థుడుగా, కార్యకర్తగా, వార్షిక ప్రణాళిక, విషయ ప్రణాళికల ద్వారా సమాజాన్ని మార్చే ఉత్ప్రేరకుడుగా, పాఠ్యప్రణాళిక ద్వారా విద్యార్థులకే కాకుండా అందరికీ మిత్రుడుగా, సలహాదారుగా ఉపాధ్యాయుడు మారతాడు.

## ప్రాక్టీస్ బిట్స్



**1. లక్ష్యాత్మక విద్యను అందించడానికి సులభమైనవి ( )**
1) బోధనా పద్ధతులు 2) బోధనోపకరణాలు
3) దృశ్యశ్రవణోపకరణాలు 4) ప్రణాళికలు

**2. ప్రణాళికలు సాధారణంగా ఎన్ని రకాలు? ( )**
1) ఆరు 2) ఐదు
3) నాలుగు 4) మూడు

**3. బోధనా ప్రణాళికను, అందుకవసరమైన పరికరాలను అభివృద్ధి చేసుకోవడానికి శిశుమనస్తత్వశాస్త్ర సూత్రాలు, క్రీడా పద్ధతులు సరిపోతాయని తెలిపే వాదము ( )**
1) సైకోయిజం 2) సైకోలోగిజం
3) పెడగాగి 4) పీడియిజం

**4. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసేది ( )**
1) సంస్థాగత ప్రణాళిక 2) విద్యా ప్రణాళిక
3) పాఠ్య ప్రణాళిక 4) పైవన్నీ

**5. విద్యా వ్యవస్థ మౌలిక చిత్రాన్ని కనుల ముందుంచి, విద్యా వ్యవస్థ సాధించాల్సిన గమ్యాలను, ఉద్దేశాలను నిర్దేశించునది**
1) విద్యా ప్రణాళిక 2) పాఠ్య ప్రణాళిక ( )
3) సంస్థాగత ప్రణాళిక 4) ప్రణాళిక

**6. తరగతి గదిలో సంప్రదాయకంగా బోధించే విషయాలేగాకుండా పాఠశాలలో విద్యార్థి పొందే అనుభవాల మొత్తం**
1) వార్షిక ప్రణాళిక 2) పాఠ్య ప్రణాళిక ( )
3) విద్యా ప్రణాళిక 4) అంశ ప్రణాళిక

**7. ఆధునిక సమాజంలో పిల్లలు జీవించడానికి అవసరమైన విషయజ్ఞానాన్ని అందజేయునది ( )**
1) పాఠ్య ప్రణాళిక 2) విషయ ప్రణాళిక
3) వార్షిక ప్రణాళిక 4) యూనిట్ ప్రణాళిక

**8. విషయ ప్రణాళికను అనుసరించి విద్యా సంవత్సరంలో పాఠశాల ఉపాధ్యాయులు తమ తమ విషయాలలో ప్రతి తరగతికి పాఠ్యాంశ బోధన అమలుచేసే పథకం ( )**
1) విషయ ప్రణాళిక 2) పాఠ్య ప్రణాళిక
3) సంస్థాగత ప్రణాళిక 4) వార్షిక ప్రణాళిక

**9. పాఠశాల ఒక విద్యా సంవత్సరంలో కనీసం పని దినాలు**
1) 220 2) 200 3) 210 4) 240 ( )

**10. ఒక పీరియడ్‌లో ఒక రోజు బోధించే పాఠ్యాంశ భాగానికి ఉపాధ్యాయుడు తయారుచేసుకునే ప్రణాళిక ( )**
1) పాఠ్య పథకం 2) అంశ ప్రణాళిక
3) విషయ ప్రణాళిక 4) సంస్థాగత ప్రణాళిక

**11. అయిదవ తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించవలసిన నైపుణ్యాలు ( )**
1) వినడం, మాట్లాడటం 2) చదవడం
3) రాయడం 4) పైవన్నీ

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 2 | 4) 2 | 5) 1 |
| 6) 3 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 1 |
| 11) 4 | | | | |

# వనరుల వినియోగం - సహ పాఠ్య కార్యక్రమాలు

## పరిచయం :

- బోధన వనరుల్లో బోధనకు సహాయపడే వస్తు సామాగ్రి చేరుతుంది. వీటిలో వాచకాలు, ఉపవాచకాలు, మూలగ్రంథాలు, పరామర్శ గ్రంథాలు, నిఘంటువులు, విజ్ఞాన సర్వస్వాలు, భాషా ప్రయోగశాలలు, బోధనోపకరణాలు ఉంటాయి.

## వాచకాలు - ఉద్దేశాలు - ప్రయోజనాలు :

- **భాషా నైపుణ్యాలు :** వాచకాల వల్ల విద్యార్థులలో శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే ప్రాథమిక భాషా నైపుణ్యాలు పెంపొందుతాయి.
- **వాచకాలు - లక్షణాలు :** ఈ వాచకాలు ప్రథమ భాషా వాచకాలు, ద్వితీయ భాషా వాచకాలు, ఉపవాచకాలు అని మూడు విధాలు.

## పాఠశాల గ్రంథాలయాలు :

- పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థుల విస్తార పఠనానికి, వినోద పఠనానికి అనుకూలమైన పుస్తకాలుండాలి, విద్యార్థులకు ఉపయోగపడేవి ఆసక్తి కలిగించేవి, స్థాయికి తగినవై సరళ శైలిలో ఉండాలి. ఆకర్షణీయమైన బొమ్మలతో బాలగేయాలు, నీతి పద్యాలు, నీతి కథలున్న బాల సాహిత్య పుస్తకాలుండాలి.

  విద్యార్థులకు ఉపయోగపడే మాబడి, పాఠశాల, చెకుముకి వంటి బాల సాహిత్య పత్రికల్ని గ్రంథాలయానికి క్రమం తప్పకుండా తెప్పించాలి.
- **పాఠశాల గ్రంథాలయ నిర్వహణ :** గ్రంథాలయ పఠనానికి కొన్ని పీరియడ్‌లను ప్రత్యేకంగా కేటాయించి విద్యార్థులకు పఠనావకాశం కలిగించాలి. తాము చదివిన పుస్తకాల గురించి సంక్షిప్త సమీక్షల్ని ఒక పుస్తకంలో రాయమనాలి.
- **పుస్తక నిధి :** పుస్తకనిధి అంటే పుస్తకాలను సేకరించి, భద్రపరచి, అవసరమైన వారికి అందించే స్థలం. ఓ విధంగా ఇది చిట్టి గ్రంథాలయము.

## పుస్తకనిధి నిర్వహణలో మెలకువలు :

- కవుల నుండి రచయితల నుండి ఉచిత ప్రతులు పొందాలి.
- ప్రచురణ సంస్థల నుంచి వచ్చే నమూనా ప్రతులను భద్రపరుచుకోవాలి.
- వచ్చిన ప్రతీ పుస్తకాన్ని దాని వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలి.
- పుస్తకాలను తీసుకువెళుతున్న తిరిగి ఇచ్చిన విద్యార్థుల పేర్లు, సంతకాలు నమోదు చేయాలి.
- పుస్తకాలను పాడుచేయకుండా జాగ్రత్తగా చదివి తిరిగి మంచి స్థితిలో తెచ్చిఇచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించాలి.

  ఈ పుస్తక నిధికి సంవత్సరాంత పరీక్షలు పూర్తి చేసుకొని ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి కూడా పుస్తకాలను సేకరించుకోవచ్చు.

## స్థానిక వనరులు :

- స్థానిక వనరులంటే పాఠశాల పరిసర సమాజంలో అందుబాటులోని వనరులు – వీటినే సామాజిక వనరులు అనికూడా అంటారు.
- ఈ వనరుల్లో భౌతిక వనరులు, ఆర్థిక వనరులు, మానవ వనరులు ఉంటాయి.

## భాషా ప్రయోగశాల :

- ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన సాంకేతిక విజ్ఞానం భాషాబోధన, అభ్యాసాలకు భాషా ప్రయోగశాలను అందించింది. భాషాభ్యసనంలో అతి ముఖ్యమైన శ్రవణ, భాషణ నైపుణ్యాలను పెంపొందించగల ఈ ప్రయోగశాల ద్వితీయ భాషల, తృతీయ భాషల అభ్యసనంలో బహుళ ప్రయోజనకారి. విద్యార్థుల ఉచ్ఛారణ నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది.

  ఈ ప్రయోగశాలలో మూడు గదులు లేదా అరలు ఉంటాయి. వీటిలో ఒకటి శ్రవణ అర. దీనిలో సుమారు 20 మంది 30 మంది విద్యార్థులు కూర్చొని వినడానికి వారందరికీ టెలిఫోను, ఇయర్ ఫోను, మీటలు, ఆడియోటేపులు ఉంటాయి. ఓ విధంగా ఇవి టేప్ రికార్డుల వంటివి. విద్యార్థులు ఒక్కో అరలో (Cabin) కూర్చొని సలహాదారు అరతో నేరుగా సంబంధాలు స్థాపించుకోవచ్చు. సలహాదారు అరలో కూడా రికార్డింగ్‌లతో పాటు అన్ని శ్రవణ అరలలోని విద్యార్థులతో మాట్లాడడానికి (ఉమ్మడిగా – వైయక్తికంగా) సౌకర్యాలుంటాయి. మరో అర నియంత్రణ అర. ఈ అరలో అదనపు టేపులు, రికార్డులు మొదలయిన సామాగ్రి అందుబాటులో ఉంటాయి.

## భాషా ప్రయోగశాల వల్ల ప్రయోజనాలు :

- విద్యార్థుల్లో స్వీయ అభ్యసన శక్తి పెంపొందించవచ్చు.
- విద్యార్థులను అభ్యసనానికి సన్నద్ధులను చేయవచ్చు.
- విద్యార్థుల ఉచ్చారణ దక్షత పెంచవచ్చు – ఉచ్చారణ దోషాలను సవరించవచ్చు.
- విద్యార్థులు స్వయంగా తమ దోషాలను సవరించుకోవచ్చు.
- విద్యార్థులు తమదైన వేగంతో అభ్యసించవచ్చు.
- విద్యార్థులు ఏవిధమైన బిడియం, భయం లేకుండా భాష అభ్యసించవచ్చు.
- స్వాభావిక భాషా వ్యవహర్తలను వినవచ్చు.
- పలు పర్యాయాలు అభ్యాసం చేయవచ్చు.
- ఇతర విద్యార్థులకు ఏ విధమైన ఆటంకం లేకుండా అభ్యసించవచ్చు.

ఈ భాషా ప్రయోగశాల ఏర్పాటుకు ఎక్కువ మొత్తంలో ఆర్థిక వనరులు అవసరం. అందువల్ల ఉపాధ్యాయులు కనీసం ఓ టేపు రికార్డరునైనా తరగతిలో ఉపయోగించి విద్యార్థుల ఉచ్చారణ దక్షతను పెంపొందించాల్సి ఉంది.

## సహపాఠ్య కార్యక్రమాలు :

- విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని విద్యా ప్రణాళిక కాంక్షిస్తుంది. పాఠ్యప్రణాళిక, పాఠ్య పుస్తకాలు విద్యార్థి భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక నైతిక వికాసం కోసం రూపొందించబడతాయి. బోధనాభ్యసన కార్యక్రమాలకు, పాఠ్యప్రణాళికకు అనుబంధంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలే సహపాఠ్య కార్యక్రమాలు.

ఈ సహపాఠ్య కార్యక్రమాలనే ఇంతకు పూర్వం అనుబంధ పాఠ్యకార్యకలాపాలని, అదనపు పాఠ్యకార్యక్రమాలని వ్యవహరించేవారు.

**ఉదా :**
- కవితా గోష్ఠులు
- పద్య పఠన కార్యక్రమాలు
- కావ్యచర్చలు
- మహాకవుల జయంతి సభలు
- గ్రంథ సమీక్షలు
- మాతృదినోత్సవం
- మాతృభాషాదినోత్సవాలు
- జాతీయ ఉత్సవాలు
- పుస్తకాల కొలువులు
- వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు
- నాటకాలు, నాటికల ప్రదర్శనలు
- అక్షరాస్యతా దినోత్సవం
- ఆరోగ్య దినోత్సవం
- పర్యావరణ పరిరక్షణ దినోత్సవం
- ప్రముఖ వ్యక్తుల ప్రసంగాలు ఏర్పాటు చేయుట
- గళ్ళ నుడికట్టు
- భాషా క్రీడలు – పద క్రీడలు, వాక్య క్రీడలు, అంత్యాక్షరి క్రీడలు
- గేయపఠనం, పద్యపఠన పోటీలు
- కవులు, పండితుల గృహసందర్శనలు, వారితో ముఖాముఖీ
- చారిత్రక సాంస్కృతిక ప్రాధాన్యతగల స్థల ప్రదర్శనలు
- ఇతర భాషా వ్యవహర్తలతో గడపడం
- వక్తృత్వం, ఉపన్యాసం చెప్పడం
- వ్యాసరచన, లేఖారచన – ఇతర రచనలు మున్నగు పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు.

## ఉద్దేశాలు, ప్రయోజనాలు :

- భాషాభిమానం పెంపొందించవచ్చు.
- భాషా నైపుణ్యాలు పెంపొందుతాయి.
- ఉద్వేగాలను నియంత్రించవచ్చు.
- ఆచరణాత్మక కృషి పెంచవచ్చు.
- సాంఘికీకరణం జరుగుతుంది.
- సృజనాత్మక శక్తులు వికసిస్తాయి.
- సాహిత్యాభిమానం పెరుగుతుంది.
- పరిపూర్ణ మానవులుగా రూపొందుతారు.
- పాఠ్యగ్రంథాలలో లేని అదనపు సమాచారం తెలుస్తుంది.
- ఆధునిక జ్ఞానం కరతలామలకం అవుతుంది.
- సంస్కృతి, సంప్రదాయాలు తెలుస్తాయి.
- జాతీయతా భావం పెంపొందుతుంది.
- విశ్వమానవ సోదరభావం అలవడుతుంది.
- సభాకంపం తొలగిపోతుంది.

# ప్రాక్టీస్ బిట్స్

**1. వాచకాల్లోని ప్రతిపాఠంలోని విషయ స్వరూప స్వభావాలతో పాటు భాషా స్వరూప స్వభావాలను, సాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకునే అంశం** ( )

1) క్షుణ్ణ పఠనం 2) మౌన పఠనం
3) విస్తార పఠనం 4) బహిర్పఠనం

**2. 1వ తరగతిలో 1500 పదాలు, 2వ తరగతిలో 2000 పదాలు, 3వ తరగతిలో 3000 పదాలు నేర్చుకోగా నాలుగు, ఐదు తరగతులలో వరుసగా** ( )

1) 4000-6000 2) 4000-7000
3) 4000-5000 4) 4000-4500

**3. ద్వితీయభాషా వాచకంలో ఈ క్రింది అంశాలుండాలి.** ( )

1) సాంస్కృతిక అంశాలు 2) సామాజికాంశాలు
3) గ్రాంథిక భాష 4) 1, 2

**4. భాషా ప్రయోగశాలను మొదటగా ఇక్కడ ప్రారంభించారు.**

1) భారతదేశంలో ( )
2) అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో
3) కెన్యా 4) డాల్టన్

**5. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన సాంకేతిక విజ్ఞానం భాషా బోధన, అభ్యాసాలకు ముఖ్యమైనది** ( )

1) భాషా ప్రయోగశాల 2) భాషా నైపుణ్యాలు
3) బోధనోపకరణాలు 4) బోధనా పద్ధతులు

**6. భాషా ప్రయోగశాలలో సుమారుగా ఎంతమంది కార్యకలాపాలలో పాల్గొనవచ్చు ?** ( )

1) 20-40 2) 20-30
3) 20-25 4) 10-20

**7. స్వీయగతి, పునఃశోధన, గ్రంథాలయ వినియోగంతో కూడిన స్వయం అధ్యయనానికి వీలు కల్పించునది** ( )

1) బోధనా పద్ధతులు 2) భాషోపకరణాలు
3) భాషా ప్రయోగశాల 4) పైవన్నీ

**8. బోధనాభ్యసన కార్యక్రమాలకు, పాఠ్యప్రణాళికకు అనుబంధంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు** ( )

1) సహపాఠ్య కార్యక్రమాలు
2) బోధనా వ్యూహాలు
3) బోధనా కార్యక్రమాలు
4) క్రీడలు

**9. భాషా నైపుణ్యాభివృద్ధికి దోహదపడునవి** ( )

1) బోధనా ప్రక్రియలు
2) బోధనాపద్ధతులు
3) వాచకాలు
4) బోధనోపకరణాలు

**10. వాచకాలు ప్రధానంగా ఎన్ని రకాలు ?** ( )

1) ప్రథమభాషా వాచకాలు
2) ద్వితీయభాషా వాచకాలు
3) ఉపవాచకాలు
4) పైవన్నీ

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 3 | 3) 4 | 4) 3 | 5) 1 |
| 6) 2 | 7) 3 | 8) 1 | 9) 3 | 10) 4 |

❑❑❑

# 5 బోధనాభ్యసన ఉపకరణాలు

## బోధనాభ్యసన ఉపకరణాలు - నిర్వచనం, ఆవశ్యకత, ప్రయోజనాలు :

### బోధనాభ్యసన ఉపకరణాల నిర్వచనం :

- "ఉపాధ్యాయులు పాఠ్యభాగ విశదీకరణలో లక్ష్యాలను ఏర్పరచుకొంటారు. ఆ లక్ష్యసాధనకు సాధనాలే బోధనోపకరణాలు.

**– కొంపెల్ల ఆంజనేయశాస్త్రి**

- "ఉపకరణం విషయ చిత్రీకరణకు, విషయానికి సరైన వ్యాఖ్యానానికి, తొందరగా, తేలిగ్గా విషయాన్ని అర్థం చేసుకోవడానికి, శాశ్వతమైన అవగాహనకు ఉపయోగపడుతుందని" తెల్చి చెప్పాడు. **– హుమాయూన్ కబీర్**

### బోధనోపకరణాలు - ఆవశ్యకత :

- అభ్యసనంలో విద్యార్థులలో మొలకెత్తే అనేక సందేహాలు బోధనాభ్యసన ఉపకరణాల ద్వారా నివారించవచ్చు.
- విద్యార్థులకు నేర్చుకోవడం పట్ల ఆశక్తి పెరుగుతుంది.
- అభ్యసనం ఆకర్షణీయంగా మారుతుంది.
- ప్రతీరోజు విద్యార్థులు బడికి రావడానికి బోధనాభ్యసన ఉపకరణాలు దోహదం చేస్తాయి.
- విషయం సులభ గ్రాహ్యం కావడం వల్ల విద్యార్థికి నేర్చుకోవడంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. విద్యార్థులలో సృజనాత్మకత, క్రియాశీలత పెంపొందుతాయి.
- బోధనోపకరణాలను నాలుగు రకాలుగా విభజన చేయవచ్చు.

  1) శ్రవ్య బోధనాభ్యసన ఉపకరణాలు  2) దృశ్యబోధనాభ్యసన ఉపకరణాలు
  3) దృశ్య, శ్రవణ బోధనాభ్యాసన ఉపకరణాలు  4) ప్రత్యేక విద్యార్థులకు అవసరమైన బోధనాభ్యసన ఉపకరణాలు

### 1. శ్రవ్య - బోధనోపకరణాలు :

- ఇవి విద్యార్థులలో శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి.

*శ్రవ్య ఉపకరణాల్లో ప్రధానమైనవి.*

- రేడియో
- టేప్‌రికార్డరు
- సిడి/డివిడి ప్లేయర్
- సెల్‌ఫోన్లు
- సంగీత వాయిద్యాలు

### 2. దృశ్య - బోధనోపకరణాలు :

- బోధనాభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయులు తరగతి గదిలో అధికంగా వినియోగిస్తున్న ఉపకరణాలు దృశ్య ఉపకరణాలే. వీటిని
  - వ్యక్తిగత బోధనోపకరణాలు,
  - సామూహిక బోధనోపకరణాలు.

  అని విభజన చేయవచ్చు. వ్యక్తిగతంగా తరగతిలో ఉపయోగించబడేవి ముద్రిత ఉపకరణాలే. అవి :
  - పాఠ్యపుస్తకాలు
  - వార్తా పత్రికలు
  - కర పత్రాలు
  - పరిశీలన గ్రంథాలు,
  - సంపుటాలు
  - గోడ పత్రిక మొదలైనవి.
- ఒక వస్తువును లేదా ఉత్పత్తిని, దాని ముఖ్య లక్షణాలను వివరిస్తూ ప్రయోజనాలు నొక్కిచూపిస్తూ బహిరంగంగా చూపించినట్లైతే అదే ప్రదర్శన. **– వెబ్‌స్టర్**
- ఈ దృశ్య ఉపకరణాలను
  - ద్విపార్శ్వ ఉపకరణాలు
  - త్రిపార్శ్వ ఉపకరణాలు
  - సాంకేతిక ఉపకరణాలు అని విభజన చేయవచ్చు.

☞ **ద్విపార్శ్వ ఉపకరణాలు :** ద్విపార్శ్వ ఉపకరణాలు పొడవు, వెడల్పులు మాత్రమే కలిగి ఉంటాయి. చిత్రాలన్నీ ద్విపార్శ్వ ఉపకరణాలే. వీటిని ద్విపరిమాణ ఉపకరణాలని కూడా అంటారు. అవి :

- ✪ వర్ణ చిత్రాలు
- ✪ రేఖా చిత్రాలు
- ✪ కథా చిత్రాలు
- ✪ మెరుపు అట్టలు
- ✪ స్థూలాకృతి చిత్రాలు
- ✪ ధారా పటాలు
- ✪ ఛాయా చిత్రాలు
- ✪ వ్యంగ్య చిత్రాలు

☞ ప్రాథమిక స్థాయిలో మెరుపు అట్టల ఉపయోగం ఎక్కువ. అట్టను ఒకటి, రెండుసార్లు ప్రదర్శించి ఉపసంహరించుకోవడం వల్ల వీటికి మెరుపు అట్టలు అని పేరు వచ్చింది.

☞ **త్రిపార్శ్వ ఉపకరణాలు :** త్రిపార్శ్వ ఉపకరణాలను త్రిపరిమాణ ఉపకరణాలు అని కూడా అంటారు. అంటే మనం వాటి పొడవు, వెడల్పు, ఎత్తులను మూడు వైపులా చూడగలం.

**ఉదాహరణ :**
- ✪ నమూనాలు
- ✪ వస్తువులు
- ✪ మాతృకలు
- ✪ మాదిరి / కృత్రిమ యంత్రాలు
- ✪ కీలుబొమ్మలు, తోలు బొమ్మలు
- ✪ విద్యా పరికరాల పెట్టెలు
- ✪ ఉబికి పైకి నిలబడే బొమ్మలు గల పుస్తకాలు ముఖ్యమైనవి.

☞ **సాంకేతిక దృశ్య ఉపకరణాలు :** సాంకేతికతను ఉపయోగించే ఉపకరణాలన్నీ సాంకేతిక దృశ్య ఉపకరణాలే.

**ఉదా :**
- ✪ బల్లలు లేదా బోర్డులు
- ✪ ప్రొజెక్టర్లు ముఖ్యమైనవి.

☞ విదేశాల్లో పాఠశాలల్లో ఎలక్ట్రానిక్ బోర్డులు వాడుతున్నారు. వీటినే ప్రతిస్పందించే బోర్డులు (Interactive White Boards) అంటారు. ఈ బోర్డు కంప్యూటర్‌కి అనుసంధితమై ఉంటుంది. దీని కోసం ప్రత్యేకమైన లేజర్ పెన్ను వాడతారు.

☞ ప్రాథమిక పాఠశాలల్లో, పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలలో (Early Child Care Education Centres - ECCEC) విస్తార నల్లబల్లల ఆవశ్యకత గురించి జిల్లా ప్రాథమిక విద్యా సంస్థ నొక్కి చెప్పింది.

### 3. దృశ్య శ్రవణ ఉపకరణాలు :

☞ దృశ్యాన్ని, దానితోపాటు దానికి సంబంధించిన ధ్వనులను, మాటలను వినిపించగల ఉపకరణాలు దృశ్య శ్రవ్య ఉపకరణాలు.

☞ దృశ్య శ్రవ్య ఉపకరణాలలో ప్రధానమైనవి.

- ✪ చలన చిత్రాలు
- ✪ దూరదర్శిని (టెలివిజన్)
- ✪ కంప్యూటర్లు
- ✪ ఎల్.సి.డి. ప్రొజెక్టర్లు
- ✪ ల్యాప్‌టాప్‌లు

### భాషా క్రీడలు :

☞ "విద్యకు, వినాశనానికీ మధ్య జరిగే పరుగుపందెమే చరిత్ర". – **H.G. వెల్స్**

☞ విద్యార్థి 'అభ్యసనం ఒక క్రీడ'గా భావించినపుడే విద్యా రంగం పురోభివృద్ధి సాధిస్తుంది.


☞ సమగ్రాభివృద్ధికి అవసరమైన బోధనలో క్రీడ ఒక అవిభాజ్య భాగం.

☞ ఒక వ్యక్తి ఇష్ట పూర్తిగా తన సకల శక్తులనుబట్టి ఉల్లాసంగా, ఆహ్లాదంగా తను నిర్దేశించుకొన్న కార్యాన్ని సాధించడమే క్రీడ. ఆహ్లాదకరమైన వాతావరణంలో భాషను బోధించడానికి ఆటలుగా మార్చుకొన్న భాషాబోధనే భాషా క్రీడలు.

**కొన్ని భాషా క్రీడలు :**
- ✪ పద క్రీడలు
- ✪ వాక్య క్రీడలు
- ✪ కథాపూరణ క్రీడలు
- ✪ కథల అల్లిక క్రీడలు
- ✪ అంత్యాక్షరి క్రీడలు
- ✪ డామినో ఆట
- ✪ బింగో ఆట
- ✪ ఇతర సృజనాత్మక ఆటలు

### డామినో ఆట :

☞ డామినో ఒక రకమైన పాచికలాట. ఈ ఆటలో 28 పాచికలుంటాయి. ఒక్కొక్క పాచిక మీద చుక్కల గుర్తులు ఉంటాయి. ఒక్కొక్క పాచికను డామినో అంటారు. ఈ ఆటలో పాచికలకు బదులుగా చిన్నచిన్న కార్డులు ఉంటాయి. ఈ కార్డులో రెండు భాగాలుంటాయి. ఈ కార్డును డామినో కార్డు అంటారు.



☞ మొదటి కార్డులో మొదటి భాగం ఖాళీగాను, చివరి కార్డులో రెండవ భాగం ఖాళీగానూ ఉంచాలి. ఇప్పుడు వ్యతిరేక పదాలను విద్యార్థులను గుర్తించమని కృత్యం అడిగితే ఆ ఆట ఇలా ఉంటుంది.

**బింగో ఆట :**

☞ నిజానికి బింగో ఆట ఒక రకమైన చీట్లాట.

☞ ముఖ్యంగా ఒకటో తరగతి పిల్లలకు ఈ ఆట మరింత ఉపయుక్తంగా ఉంటుంది. తరగతి గదిలోని పిల్లలను జట్లుగా విభజిస్తారు. ప్రతీజట్టులో పిల్లల సంఖ్య సమానంగా ఉండాలి. ఎంతమంది పిల్లలుంటే అన్ని చిన్న చిన్న కార్డులు పిల్లల దగ్గర ఉండాలి. జట్టు నాయకుడి దగ్గర మాత్రం ఈ చిన్నకార్డు అవసరం లేదు. కాని ఒక మాస్టరు కార్డు ఉండాలి. పిల్లల దగ్గర ఉన్న అక్షరాలు అన్ని అక్షరాలు ఒక క్రమపద్ధతిలో కాకుండా ఈ మాస్టరు కార్డులో ఉండాలి. పిల్లల దగ్గర ఉన్న చిన్న కార్డులలో విడివిడిగా అక్షరాలు ఒక్కొక్క అక్షరమే ఉన్నాయి. జట్టు నాయకుడు దూరంగా ఒకచోట తన మాస్టరు కార్డు పెట్టుకొని కూర్చుని ఉన్నాడు. ఉపాధ్యాయుడు మాస్టరు కార్డులోని అక్షరాలు వరుసగా కాకుండా తనకు తోచినట్లు ఒక్కొక్క అక్షరాన్ని కొంత విరామంతో చదువుతాడు. చదివిన అక్షరాన్ని వివిధ జట్లలోని పిల్లల తమ చేతుల్లోని కార్డులతో సరిచూసుకుంటారు. ఆ అక్షరం కార్డు గల పిల్లవాడు తమ నాయకుని దగ్గరకు పరిగెత్తుతూ వెళ్ళి మాస్టరు కార్డులోని అక్షరం మీద తన అక్షరం కార్డు పెట్టి వెనక్కు పరిగెత్తుకొని వస్తాడు. ఇలా ఏ జట్టు అక్షరాలను సరిగ్గా ముందు పేరు వస్తుందో ఆ జట్టు బింగో అని అరుస్తుంది. వారిని గెలిచినట్లు ప్రకటిస్తారు.

☞ "చింతచెట్టు చిలకలతోటి / ఏమని పలికింది ? **– అన్నది గురజాడ గీతం**

☞ డామినో కార్డులు, బింగో ఆట కోసం తయారుచేసే కార్డులు, తయారుచేసుకున్న ఇతర బోధనోపకరణాలు అన్నీ కృత్యాధార పద్ధతి ననుసరించి చేసే బోధనలో ఎంతగానో ఉపయోగపడతాయి.

## ప్రాక్టీస్ బిట్స్

**1. "ఉపాధ్యాయులు పాఠ్యభాగ విశదీకరణలో లక్ష్యాలు ఏర్పరచుకొంటాడు. ఆ లక్ష్యసాధనకు సాధనాలే బోధనోపకరణాలు" అని అన్నవారు** ( )

1) కొంపెల్లి ఆంజనేయశాస్త్రి 2) హుమాయున్ కబీర్
3) ఫ్రాన్సిస్ బేకన్ 4) రామచంద్రశుక్లా

**2. భాషా పరిజ్ఞానం, పదజాలాభివృద్ధి, వ్యాకరణ అవగాహనకు దోహదకారి.** ( )

1) వార్తాపత్రికలు 2) కరపత్రాలు
3) పాఠ్యపుస్తకాలు 4) పరిశీలనా గ్రంథాలు

**3. ప్రతి విద్యార్థి విమర్శనాత్మకంగా ఆలోచించి చర్చించడానికి, సృజనాత్మక శక్తి పెంపొందడానికి విద్యార్థులే స్వయంగా వారం లేదా నెలకు వెలువరించే పత్రిక** ( )

1) వార పత్రిక 2) గోడ పత్రిక
3) మాస పత్రిక 4) పైవన్నీ

**4. పొడవు, వెడల్పులు మాత్రమే కలిగియుండే ఉపకరణాలు**

1) ద్విపార్శ్వ ఉపకరణాలు ( )
2) ద్విపరిమాణ ఉపకరణాలు
3) త్రిపార్శ్వ ఉపకరణాలు
4) 1, 2

**5. బోధనోపకరణాలు తయారుచేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సంస్థ** ( )

1) NCERT 2) CCRT 3) SCERT 4) SIET

**6. వ్యవసాయానికి, బ్యాంకు లావాదేవీలకు, అంతర్జాల అనుసంధానాలు చేస్తున్నది** ( )

1) కంప్యూటర్ 2) సెల్
3) వెబ్‌సైట్ 4) మెయిల్

**7. "విద్యకు వినాశనానికి మధ్య జరిగే పరుగుపందెమే చరిత్ర" అని అన్నది.** ( )

1) లారెన్స్ 2) హెచ్.జి.వెల్స్
3) ఆర్.హెచ్ దవే 4) బ్లూమ్స్

**8. బోధనాభ్యసన ఉపకరణాల తయారీకి రాజీవ్ విద్యా మిషన్ ఉపాధ్యాయులకు చెల్లించే వాటిలో సరియైనది** ( )

1) ప్రాథమికం-500 2) ప్రాథమికోన్నతం-750
3) ఉన్నత విద్య-5000 4) 1, 2

**జవాబులు**

1) 1 2) 3 3) 2 4) 4 5) 2
6) 2 7) 2 8) 4

# 6 నిరంతర సమగ్ర మూల్యాంకనం

## (నిర్మాణాత్మక మూల్యాంకనం - సంగ్రహణాత్మక మూల్యాంకనం)

☞ బోధనాభ్యసన కార్యక్రమాలను సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమాలను, ప్రణాళికలను రూపొందించుకోవడానికి మూల్యాంకనం తోడ్పడుతుంది. రాత పరీక్షల్లోని పలులోపాలను సవరించి, పరిపుష్టినిచ్చి, విద్యార్థి మూర్తిమత్వాన్ని సరిగా అంచనావేయడానికి శాస్త్రీయంగా ఫలితాలు విశ్లేషించడానికి మూల్యాంకనం తోడ్పడుతుంది.

మన రాష్ట్ర ప్రభుత్వం 1971వ సంవత్సరంలో పాఠశాలల్లో పరీక్షల ఫలితాలను బట్టి నిర్ణయించే తరగతి నిలుపుదలను (Non Detention) రద్దు చేసింది. అందువల్ల మూల్యాంకనం అవసరమైంది. భావ, భావోద్వేగాది అమూర్తాంశాలను, మూల్యాంకనం చేసి విద్యార్థి ప్రవర్తనలో వచ్చిన పరివర్తనను తెలపడం భాషా మూల్యాంకనం ప్రత్యేకతగా మనం చెప్పవచ్చు.

☞ కొందరు విద్యావేత్తలు భాషా నైపుణ్యాల భారత్వాన్ని ఇలా చెప్పారు.

| తరగతి | శ్రవణం | భాషణం | పఠనం | లేఖనం | పదజాలం | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1వ తరగతి | 25% | 35% | 20% | 10% | 10% | 100% |
| 2వ తరగతి | 20% | 25% | 25% | 15% | 15% | 100% |
| 3వ తరగతి | 20% | 30% | 20% | 20% | 10% | 100% |
| 4వ తరగతి | 15% | 25% | 20% | 25% | 15% | 100% |
| 5వ తరగతి | 10% | 20% | 20% | 30% | 20% | 100% |

అలాగే మౌఖిక, రాత పరీక్షల భారత్వం కింది విధంగా ఉండవచ్చు.

| తరగతి | మౌఖిక పరీక్షలు | రాతపరీక్షలు | మొత్తం |
|---|---|---|---|
| 1వ తరగతి | 80% | 20% | 100% |
| 2వ తరగతి | 70% | 30% | 100% |
| 3వ తరగతి | 50% | 50% | 100% |
| 4వ తరగతి | 40% | 60% | 100% |
| 5వ తరగతి | 30% | 70% | 100% |

### నిరంతర సమగ్ర మూల్యాంకనం :

☞ మౌఖిక, ప్రాయోగిక పరీక్షలతో పాటు విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే నైతిక విలువలను, అభిరుచి, వైఖరులను, సృజనాత్మకతను, భాషణ నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడేది **– నిరంతర సమగ్ర మూల్యాంకనం.**

☞ 'దేశ భవిష్యత్ తరగతి గది నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకొంటుంది' **– కొఠారీ కమీషన్.**

☞ మూల్యాంకనమనేది విద్యా లక్ష్యాల సాధనంగా ఉండాలే తప్ప మార్కులు, ర్యాంకులు కాదని తెలిపింది **– విద్యా ప్రణాళిక చట్టం – 2005.**

☞ పిల్లల శారీరక, మానసిక, సాంఘిక ఉద్వేగ వికాసాలకు తోడ్పడేలా పాఠశాలల్లో అభ్యసన అనుభవాలు కల్పించాలని, తరగతికి నిర్ధారించిన సామర్థ్యాలను సాధించడం అవసరమని ఇందుకు ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని పేర్కొన్నది **– విద్యాహక్కు చట్టం 2009.**

### విద్యాహక్కు చట్టం - నిరంతర సమగ్ర మూల్యాంకనం :

- ☞ ఈ చట్టం ప్రకారం పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చెయ్యాలి.
- ☞ సమగ్రంగా అంటే పిల్లల శారీరక, సాంఘిక, మానసిక, సాంఘిక, సాంస్కృతిక, ఉద్వేగ అంశాలన్నింటిని మదింపు చేయాలి.
- ☞ మదింపు చేయడం అంటే పిల్లల సామర్థ్యాల సాధనతోపాటు, బోధనాభ్యసన ప్రక్రియను, ఉపాధ్యాయుని పనితీరును పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. మూల్యాంకనం ఉపాధ్యాయుని పనితీరుతో ముడిపడిన అంశంగా గుర్తించాలి.
- ☞ ఉపాధ్యాయుడు నిర్ధారిత సమయంలో పాఠ్యాంశాలన్నింటిని పూర్తి చేయాలని విద్యాహక్కు చట్టం ప్రతిపాదించింది.

### నిరంతర సమగ్ర మూల్యాంకనం - అర్థం :

- ☞ 'నిరంతం' (continuous) అంటే బోధనాభ్యసన ప్రక్రియలో ఏదో ఒక సంఘటనకో, సందర్భానికో పరిమితం కాకుండా అభ్యసనాలన్నింటిని ఎల్లప్పుడూ పరిశీలించడం. నిరంతరం పాఠశాల లోపలా, వెలుపలా పిల్లల శారీరక మానసిక వికాసాలను తరుచుగా ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తున్నామని వారికి తెలియకుండానే పరిశీలించాలి. అభ్యసన లోపాలను గుర్తించి సవరణాత్మక చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధ్యాయుడు, విద్యార్థి ఇద్దరూ స్వీయ మూల్యాంకనం చేసుకోగలగాలి.
- ☞ 'సమగ్రం' (comprehensive) అంటే పిల్లల సర్వతోముఖాభివృద్ధి. పిల్లల శారీరక, మానసిక, నైతిక, జ్ఞానాత్మక రంగాలలో అభివృద్ధి అని అర్థం. దీనికోసం విషయ ప్రణాళికలో భాష, గణితం, సైన్సు, సాంఘిక వంటి విషయాలతో పాటు కళలు, పని, విలువలు, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది.
- ☞ వివిధ మాపనాలు, సాధనాలను ఉపయోగించి పిల్లలు సాధించిన ప్రగతిని పరిశీలించి ఒక నిర్ధారణకు రావడం 'మూల్యాంకనం' (Evaluation).

### మూల్యాంకన సాధనాలు - మెలకువలు :

- ☞ నిరంత సమగ్ర మూల్యాంకనం ద్వారా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుడు పరిశీలిస్తూ ఉండాలి.
- ☞ విద్యా హక్కు చట్టం అధ్యాయం 5, సెక్షన్ 29, సబ్‌సెక్షన్ 2 ప్రకారం పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయాలని నిర్దేశించింది.
- ☞ దీని ప్రకారం తరగతిగదిలో, బయట జరిగే బోధనాభ్యస ప్రక్రియలన్నింటిని పరిగణనలోకి తీసుకొని పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయాలి.
- ☞ వీటితో పాటు నిర్ణీత కాలవ్యవధుల్లో నిర్వహించే వారాంత, పక్ష, మాస, సంవత్సరాంత రూపాలలో కూడా మూల్యాంకనం అవసరం.
- ☞ పిల్లల్లో జ్ఞానం, అవగాహన, వినియోగం, విశ్లేషణ, నూతన సందర్భాలలో సర్దుబాటు చేసుకోవడం లాంటి అంశాలతో పాటు అభిరుచులు, వైఖరులు, ఉద్వేగాలు, ప్రత్యేక ఆసక్తులు, శారీరక ఎదుగుదల, ఆరోగ్యకరమైన విషయాలను కూడా నిశితంగా మూల్యాంకనం చేయాలి.
- ☞ నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రకారం విద్యార్థుల్లో రెండు రకాలుగా మూల్యాంకనం చేస్తారు.

  అవి – i. నిర్మాణాత్మక మూల్యాంకనం, ii. సంగ్రహణాత్మక మూల్యాంకనం

## నిర్మాణాత్మక మూల్యాంకనం

- ☞ ఇది పిల్లలకు తెలియకుండా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించే క్రమంలోనే పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించే పద్ధతి.
- ☞ అభ్యసన జరిగేటపుడు ఉపాధ్యాయుడు విద్యార్థులు చేసే తప్పులను గ్రహించి తదనుగుణంగా, బోధనను మార్చుకొని విద్యార్థికి సహాయ సహకారాలను అందించి మెరుగుపర్చాలి.
- ☞ పరిశీలించిన ప్రగతిని గ్రేడుల రూపంలో నమోదు చేయాలి.

**నిర్మాణాత్మక మూల్యాంకన సాధనాలు :**

☞ ఇందులో ప్రధానంగా నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

ఎ. పిల్లల భాగస్వామ్యం – ప్రతిస్పందనలు

బి. రాత అంశాలు (నోటు పుస్తకం, ఇంటిపని మొ॥వి)

సి. ప్రాజెక్టు పనులు

డి. లఘు పరీక్ష (Slip test)

### ఎ. పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు :

☞ ఉపాధ్యాయుడు వివిధ బోధనాభ్యసన ప్రక్రియలలో పిల్లలు పాల్గొనే విధానాన్ని ప్రతిస్పందించే రీతిని పరిశీలించడం ద్వారా పిల్లల ప్రగతిని మూల్యాంకనం చేయడానికి వీలు కలుగుతుంది.

☞ అభ్యసన ప్రక్రియలో పిల్లల భాగస్వామ్యాన్ని, ప్రతిస్పందనలకు ఈ క్రింది అభ్యసన సన్నివేశాల ద్వారా పరిశీలించవచ్చు. అవి –

i. పరిశీలన ii. మౌఖిక పరీక్ష (ఓరల్‌టెస్ట్) iii. టీచర్ డైరీ

**i) పరిశీలన :**

☞ ఉపాధ్యాయుడు తరగతిగదిలో, తరగతిగది బయట పిల్లలను పరిశీలించాలి. అంతేకాకుండా విద్యార్థులు వివిధ పాఠ్యాంశాల చర్చల్లో పాల్గొనేటప్పుడు, కృత్యాలు, జట్టుపనులు చేస్తున్నప్పుడు, నమూనాలు, మాదిరిలు, గ్రాఫ్‌లు, పటాలు సేకరించేటప్పుడు, సృజనాత్మక కృత్యాలలో, మైండ్ మ్యాపింగ్‌పై జరిగే చర్చలో పాల్గొనేటపుడు ఇంకా మొ॥గు విషయాలపై విద్యార్థులను పరిశీలించి, దాని ఆధారంగా వివిధ సామర్థ్యాలలో విద్యార్థి ఎలా ఉన్నాడో అంచనా వేయాలి. వారికి సలహాలు ఇచ్చి ఇంకా మెరుగుపరుచుకునేట్లు, తప్పులు సరిదిద్దుకునేట్లు చేయవచ్చు.

**ii) మౌఖిక పరీక్ష :**

☞ రాత పూర్వకంగా కాకుండా 'అడిగే' రూపంలో ప్రశ్నించే విధానాన్ని **మౌఖిక పరీక్ష** అంటారు.

☞ తరగతి గదిలో ప్రతిరోజు పాఠం చెబుతున్న సందర్భంలో విద్యార్థికి ఎంతవరకు అర్థమవుతుందో ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకోవడానికి ఈ మౌఖిక పరీక్ష ఉపయోగపడుతుంది.

**iii) టీచర్స్ డైరీ :**

☞ టీచర్స్ డైరీ అనేది పిల్లల సామర్థ్యాలను మదింపు చేసి నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయుడికి రోజువారీ ఉపయోగపడే సాధనం.

☞ బోధన జరుగుతున్నప్పుడు, బోధనాంతరం విద్యార్థుల ప్రతిస్పందనలను, విశేష ప్రతిభను లేదా అవగాహన లోపాలను నమోదు చేయుటకు, ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడానికి ఉపాధ్యాయుడికి ఉపయోగపడుతుంది.

### బి. రాత అంశాలు :

☞ పిల్లలు సాధించిన సామర్థ్యాలను అర్థం చేసుకోవడానికి సాధనాలు ఈ రాత అంశాలు. వివిధ అంశాలను నోటు పుస్తకంలో రాస్తూ ఉంటారు. వీటన్నింటినీ నిర్మాణాత్మక మూల్యాంకనానికి పరిగణనలోకి తీసుకొని పరిశీలించినపుడు పిల్లలు చేసే తప్పులు, ఒప్పులను గూర్చి ఉపాధ్యాయుడు తెలుసుకొని, వాటిని సరిదిద్దే అవకాశం ఉంటుంది.

☞ రాత అంశాలకు సంబంధించి ఈ క్రింది అభ్యసన సన్నివేశాల్ని గమనించవచ్చు అవి –

**i) నోటు పుస్తకాలు :**

☞ విద్యార్థులు నోటు పుస్తకాలలో రాసిన జవాబులను, మిగిలిన పాఠ్యాంశాలను పరిశీలించి విద్యార్థి తన ప్రగతిని తెలుసుకోవాలి. ఏ విషయంలో వెనుకబడి ఉన్నాడో తెలుసుకొని విద్యార్థికి అనువైన బోధనని అందించుటకు వీలవుతుంది.

**ii) సంఘటన రచన (Anectodal Record) :**

☞ విద్యార్థి తనకెదురైన ఒక సంఘటనను లేదా సన్నివేశాన్ని గురించి రాయడానికి ఉద్దేశించిన రికార్డును **'సంఘటన రచన'** అంటారు.

☞ Anectode అంటే ఒక ప్రత్యేక సంఘటనను గురించి సంక్షిప్తంగా రాయడం. దీనిని బట్టి ఒక అంశం పట్ల పిల్లలు ధనాత్మకంగా లేదా ఋణాత్మకంగా ప్రతిస్పందించే తీరును పరిశీలించవచ్చు.

**iii) పోర్ట్‌ఫోలియో (Port folio) :**

☞ విద్యార్థులు చేసిన కృత్యాలను సేకరించి వాటిని ప్రదర్శనలను, పని తీరు వివరాలను సంకలనం చేసి భద్రపరచడమే పోర్ట్‌ఫోలియో (దస్తం).

☞ వీటిని 'వ్యక్తిగత దస్త్రం' అని కూడా అందురు.

☞ పిల్లల ప్రత్యేక సంఘటనలు, వారు రాసిన గేయాలు, కథలు, గీసిన చిత్రాలు, ఉత్తరాలు మొ॥వి భద్రపరచవచ్చు.

**iv) పాఠ్యపుస్తకాల్లోని ప్రశ్నలు, అభ్యాసాలు :**

☞ ప్రస్తుత పాఠ్యపుస్తకాలు నిర్మాణాత్మక అభ్యసన సన్నివేశాలలో పాల్గొంటూ సామర్థ్యాలను సాధించడానికి అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి పాఠం మధ్యలో పాఠం చివర ఉండే ప్రశ్నలకు సమాధానాలు, కృత్యాలలోని పట్టికలు నింపడం, సమాచార సేకరణ పట్టికలు నింపడం, అవసరమైన నివేదిక రాయడం మొదలైనవన్నీ పాఠ్య పుస్తకాలలో రాయాల్సి ఉంది.

☞ ఉపాధ్యాయుడు ఈ అంశాలన్నింటినీ కూడా పరిగణనలోకి తీసుకొని వారి ప్రగతిని అంచనా వేయాలి.

**v) పిల్లల డైరీ :**

☞ పిల్లలు ప్రతి నిత్యము చేస్తున్ననటువంటి అంశములన్ని పొందుపరచడానికి ఉపయోగించేది **'పిల్లల డైరీ'.**

### సి. ప్రాజెక్టు పనులు :

☞ ఇచ్చిన ఒక అంశం మీద విద్యార్థులు కూలంకషంగా చర్చించి, ఆ సమస్యను వివిధ కోణాల్లో విశ్లేషించి, పరిశీలించి ఒక నివేదికను సమర్పించడాన్ని **'ప్రాజెక్టు'** అంటారు.

☞ ప్రాజెక్టు పనులు, సమాచార సేకరణ మొ॥గు వాటిని ఒక రిపోర్టు రూపంలో రాయడాన్ని డాక్యుమెంటేషన్ లేదా నివేదిక రూపకల్పన అంటారు.

### డి. లఘుపరీక్ష (Slip test) :

☞ ఉపాధ్యాయుడు తాను చెప్పిన పాఠ్యాంశాలలో ఎంపిక చేసుకొన్న విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి అప్పటికప్పుడు నిర్వహించే ఒక రాత పరీక్ష – **స్లిప్ టెస్ట్.**

☞ దీనిపై ఎలాంటి ముందస్తు సమాచారం విద్యార్థులకు ఇవ్వనవసరంలేదు.

☞ పిల్లలు ఆలోచించి సొంతంగా సమాధానాలు రాసేందుకు వీలుగా ప్రశ్నలు తయారుచేసి ఇవ్వాలి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం

☞ కొంతకాలంలో (పీరియడ్) నిర్దేశించిన పాఠ్యాంశాలలో పిల్లలు ఏ మేరకు విద్యా ప్రమాణాలను సాధించారో తెలుసుకోవడానికి ఉద్దేశించినది.

☞ సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని నిర్వహించే సమయం, తేదిని పిల్లలకు ముందు తెలియజేయాలి.

☞ రాత పరీక్షను 2 1/2 గంటలు పాటు నిర్వహించాలి. ఇందు మౌఖిక, రాత పరీక్షలుంటాయి.

**ఎ) మౌఖిక పరీక్షలు :**

☞ దీనికి 10 మార్కులు కేటాయిస్తారు.

☞ ఇందులో వినడం – మాట్లాడటం అను విద్యా ప్రమాణానికి 5 మార్కులు, ప్రశంసకు 5 మార్కులు కేటాయిస్తారు.

☞ రాత పరీక్షకు ముందుగానీ, తర్వాతగానీ నిర్వహించాలి.

**మౌఖిక పరీక్ష ప్రయోజనాలు :**

☞ ఉచ్చారణ విధానాన్ని పరిశీలించవచ్చు.

☞ భాషణ నైపుణ్యం, పఠన నైపుణ్యం, వాచికాభినయం, ఆంగికాభినయం మొ॥గు అంశాలు పరిశీలించవచ్చు.

☞ తక్కువ సమయంలో ఎక్కువ లక్ష్యాలను గురించి పరిశీలించవచ్చు.

**బి) రాత పరీక్షలు :**

☞ దీన్నే లిఖిత పరీక్ష అందురు. దీనికి 90 మార్కులు కేటాయించాలి.

1. చదవడం – రాయడం – 20 మార్కులు
2. స్వీయ రచన – 30 మార్కులు
3. సృజనాత్మకత – 20 మార్కులు
4. పదజాలం – భాష – 20 మార్కులు.

☞ **సంగ్రహణాత్మక మూల్యాంకనం, ప్రశ్నాపత్రం రూపొందించుటకు సూచనలు :**

1. భాషా సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నాపత్రం రూపొందించుకోవాలి.
2. ఉపాధ్యాయుడే ప్రశ్నాపత్రం రూపొందించుకోవాలి. మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనంకు సెప్టెంబరు వరకు పూర్తయిన పాఠాల ఆధారంగా, రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలో మొదటి టర్మ్ వరకు పూర్తయిన పాఠాలలో 30% ప్రశ్నలు, మిగిలినవి నవంబరు వరకు పూర్తయిన పాఠాలలో ప్రశ్నలుండాలి.
3. మూడవ సంగ్రహణాత్మక మూల్యాంకనంలో విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి సాధించవలసిన సామర్థ్యాలు దృష్టిలో పెట్టుకొని ప్రశ్నాపత్రం రూపొందించాలి.
4. ప్రశ్నలు ఆలోచించి రాసే విధంగా, దైనందిన జీవితంలో అన్వయించి జవాబులు రాసే విధంగా ఉండాలి.
5. సంగ్రహణాత్మక మూల్యాంకనం 50 మార్కులకు ఉంటుంది.
6. సామర్థ్యాల వారీగా భారత్వ పట్టిక ప్రకారం రాత పరీక్షకు ప్రశ్నాపత్రం రూపొందించుకోవాలి.
7. అన్ని రకాల ప్రశ్నలు అనగా వ్యాసరూప, లఘుసమాధాన, లక్ష్యాత్మక ప్రశ్నలుండాలి.
8. ఒక సామర్థ్యానికి చెందిన ప్రశ్నలన్నీ ఒకేచోట ప్రశ్నాపత్రంలో ఇవ్వరాదు.
9. ప్రాజెక్టు పనులు ప్రశ్నాపత్రంలో ఇవ్వరాదు.

☞ **సహపాఠ్యాంశాల మూల్యాంకనం :**

☞ విద్యాహక్కు చట్టం సెక్షన్ (2a). సబ్‌సెక్షన్ 2 ప్రకారం పాఠ్య ప్రణాళికను, మూల్యాంకనా విధానాన్ని నిర్ధారించేటప్పుడు పిల్లల సర్వతోముఖాభివృద్ధి పరిశీలించాలని సూచించింది.

☞ ఇందుకోసం కళలు, సాంస్కృతిక విద్య, ఆరోగ్య, వ్యాయామ విద్య, కంప్యూటర్ విద్య, విలువ విద్య, జీవన నైపుణ్యాలు వంటివి రాత పరీక్ష లేకుండా పరిశీలించి మార్కులు, గ్రేడింగ్ ఇవ్వాలి.

**వార్షిక ఫలితం నమోదు & నివేదిక :**

☞ ఒక విద్యా సంవత్సరంలో నాలుగు సార్లు నిర్మాణాత్మక మూల్యాంకనం, మూడు సార్లు సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని నిర్వహించి పిల్లల ప్రగతిపై రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

☞ చివరలో నిర్వహించిన 4వ నిర్మాణాత్మక మూల్యాంకన ప్రగతి మరియు ఏప్రిల్‌లో నిర్వహించిన 3వ సంగ్రహణాత్మక ప్రగతి ఆధారంగా వార్షిక ఫలితాన్ని నిర్ధారించి నమోదు చేయాలి.

**పరిపుష్టి మరియు నివేదిక (Feed back and Reporting) :**

☞ మన రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు జరుగుచున్నందున ఛాత్రోపాధ్యాయులు విద్యార్జన నికష (Scholastic Achievement test) బదులుగా C.C.E. (Continuous Comprehensive Evaluation) నిర్వహించి ఫలితాలను గ్రేడులుగా విభజించాలి.

☞ గ్రేడుల ఆధారంగా వెనుకబడిన విద్యార్థుల కోసం కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యామ్నాయ బోధన (Remedial Teaching) నిర్వహించి అభ్యసన స్థాయిని పెంచి సామర్థ్యాలను అభివృద్ధి చేయవచ్చు.

**క్యుములేటివ్ రికార్డు :**

- ☞ ఒక విద్యార్థి పాఠశాలలో చేరినది మొదలు ఎలిమెంటరీ విద్య పూర్తి చేసేంత వరకు తరగతి వారీగా పాఠ్య, సహపాఠ్య అంశాలన్నింటిలో విద్యార్థి ప్రగతిని పరిశీలించి నమోదు చేసే రికార్డు క్యుములేటివ్ రికార్డు.
- ☞ క్యుములేటివ్ రికార్డు రెండు విధాలుగా ఉంటుంది.
  1. 1 నుండి 5వ తరగతి వరకు ఒక బుక్‌లెట్ (Booklet)
  2. 6 నుండి 9వ తరగతి వరకు ఒక బుక్‌లెట్ (Booklet)
- ☞ ఈ రికార్డును ప్రతి సంగ్రహణాత్మక మూల్యాంకనంకు సంబంధించిన ప్రగతిని నమోదుచేసి తల్లిదండ్రులకు పంపించాలి. పాఠశాల చివరగా (5వ తరగతి / 10వ తరగతి) విద్యార్థి వదలి వెళ్ళేటప్పుడు పిల్లలకు యిచ్చివేయాలి.

## సామర్థ్యా ధారిత మూల్యాంకనం :

- ☞ విద్యార్థుల బోధనకు ప్రాతిపదికలు సామర్థ్యాలు. ఆ సామర్థ్యాల సాధన విషయాలు కనుక్కోవడానికి మూల్యాంకనం జరపాలి.
- ☞ ఈ మూల్యాంకనానికి ప్రాతిపదికలు బోధన అభ్యసన సామర్థ్యాలు. దీని ఆధారంగా జరిగేదే సామర్థ్యాధారిత మూల్యాంకనం.
- ☞ భాషలో 9 ప్రధాన సామర్థ్యాలు, 5 ఉపసామర్థ్యాలను గుర్తించారు.
- ☞ కనీస అభ్యసన స్థాయిలను, భాషా సామర్థ్యాలను సమగ్రంగా అవగాహన చేసుకొని, ఉపాధ్యాయులు తగిన వ్యూహాలతో బోధన సాగించి ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించాలి.
- ☞ ఆశించిన సామర్థ్యాలు ఏ మేరకు విద్యార్థులకు లభించాయో తెలుసుకోవడానికి 'సామర్థ్యాధారిత' మూల్యాంకనం చేయాలి.

## సామర్థ్యాధారిత మూల్యాంకనం నిర్వహణ :

**ఎ) పూర్వ పరీక్ష (Pre Test) :**

- ☞ బోధనకు ముందు నిర్వహించే నికష ఇది. దీని ద్వారా
  1. ప్రారంభ (ప్రాథమిక) సమాచారం సేకరించవచ్చు.
  2. విద్యార్థులు చేసే దోషాలు తెలుసుకొని సవరణ చర్యలు చేపట్టవచ్చు.
  3. సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి మూలాలను కనుక్కొని సరిగా పర్యవేక్షించవచ్చు.
- ☞ ఒక యూనిట్ / పాఠం బోధించిన తరువాత బోధనలో భాగంగా కూడా నిరంతరం సమగ్ర మూల్యాంకనం చేయాలి.

**బి) ఉత్తర నికష (Post Test) :**

- ☞ బోధనానంతరం విద్యార్థులు ఆర్జించిన సామర్థ్యాలను గుర్తించడానికి ఇది తోడ్పడుతుంది.
- ☞ నికషల ఫలితాలను సరిచూచి, విశ్లేషించి, వెనకబాటుతనానికి కారణాలు, నివారణ మార్గాలు అన్వేషించి, సవరణ బోధన సాగించాలి.
- ☞ Feed back (పరిపుష్టి) ద్వారా లోపనివారణ బోధన కొనసాగడానికి మూల్యాంకనం తోడ్పడుతుంది.
- ☞ రాజీవ్ విద్యా కమీషన్ వారు అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాషా సామర్థ్యాలు, పరీక్షల గురించి వివరించారు. వీరి ప్రకారం తెలుగు సామర్థ్యాలు –

| 1, 2 తరగతులలో సాధించవల్సిన సామర్థ్యాలు | 3, 4, 5 తరగతులలో సాధించవల్సిన సామర్థ్యాలు |
|---|---|
| 1. వినడం – మాట్లాడటం | 1. వినడం – ఆలోచించి మాట్లాడటం. |
| 2. ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని చెప్పడం. | 2. చదివి, అర్థం చేసుకుని, దాన్ని వ్యక్తపర్చడం. |
| 3. ఉక్త లేఖనం, పదాలు, వాక్యాలు రాయడం | 3. రాయడం, స్వీయ రచనలు చేయడం. |
| 4. సృజనాత్మక వ్యక్తీకరణ | 4. సృజనాత్మక వ్యక్తీకరణ (మౌఖిక, లిఖిత) |

- ☞ ప్రాథమిక పాఠశాలల్లో పైన పేర్కొన్న భాషా సామర్థ్యాలు సాధించి వాటిని పరీక్షలు, ఇతర కార్యక్రమాల ద్వారా మూల్యాంకనం కొనసాగిస్తే సామర్థ్యాధారిత మూల్యాంకనం ఫలవంతం అవుతుంది.

## మూల్యాంకన సాధనాలు (ఉపకరణాలు) :

- ☞ మూల్యాంకనం సమగ్రంగా, నిరంతరంగా కొనసాగే ప్రక్రియ.
- ☞ మూల్యాంకనం సమగ్రంగా ఉండాలంటే కేవలం రాత పరీక్షలే కాక ఇతర ప్రక్రియలు కూడా చేపట్టాలి. అవి –

  1. రాత పరీక్షలు, 2. మౌఖిక పరీక్షలు, 3. నిష్పాదన పరీక్షలు (Performacne tests), 4. సహజ సామర్థ్య పరీక్షలు, 5. విద్యార్జనా (ఉపలబ్ధి) నికషలు, 6. లోప నిర్ధారణ నికషలు

- ☞ వీటికి అనుబంధంగా పరిశీలనలు, పరిపృచ్ఛ, శోధనసూచి, అంచనామాపని మొ॥వి ఉంటాయి.

## మూల్యాంకనం ప్రయోజనాలు :

1. విద్యార్థుల అభ్యసన ఫలితాలు తెలుసుకోవడం.
2. విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వాభివృద్ధికి అంచనా వేయడం.
3. బోధన, అభ్యసనంలోని లోపాలు గుర్తించి సవరించడం.
4. విద్యార్థులను తరగతులుగా, వర్గాలుగా విభజించడం.
5. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యాశాఖకు తగిన సమాచారం అందించి నిర్దేశన చేయడం.
6. అభిరుచులు, ఆసక్తులు, శక్తులు గుర్తించి వాళ్ళకు తగిన వృత్తి విద్యలను రూపొందించడం.
7. ప్రణాళికలు రచించి, విద్యాభివృద్ధి సాధించడం.

- ☞ బోధనాభ్యసన క్రియలు, పాఠ్యాంశాల రూపకల్పనలో, పరీక్షల విధానాల్లో పరిశోధనలు నిర్వహించడం.
- ☞ సహపాఠ్య కార్యక్రమాలు, క్షేత్రపర్యటనలు ఏర్పాటు చేసి విద్యా ప్రణాళికను (బోధనాంశాలను) పరిపూరించడం మొ॥వి.

## ప్రశ్నాపత్రాల తయారీ :

- ☞ మూల్యాంకనంలో ఉపాధ్యాయుడు ఎక్కువగా వినియోగించే సాధనం – **ప్రశ్నాపత్రం.**
- ☞ మౌఖిక, రాత పరీక్షల్లో ప్రశ్నాపత్ర వినియోగం ఉంటుంది.
- ☞ **ప్రశ్నలను రూపొందించేటప్పుడు దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు :**

  1. బోధన లక్ష్యాలు / సామర్థ్యాల సాధన గురించి ప్రశ్నలుండాలి.
  2. అన్ని బోధనాంశాలకు, పాఠ్యాంశాలకు తగు ప్రాధాన్యం ఇవ్వాలి.
  3. ప్రశ్న సూటిగా ఒకే రకమైన సమాధానం రాబట్టేట్లుండాలి.
  4. ప్రశ్నలో శబ్దాడంబరత, కఠిన పదాల వినియోగం తగదు. ఆయా పదాలు, వాక్య నిర్మాణం సరళంగా, అర్థవంతంగా ఉండాలి.
  5. సర్వనామంతో ప్రశ్నలు ప్రారంభించకూడదు.
  6. వాచకాల్లో, అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలు అదే క్రమంలో ఇవ్వకూడదు. ఆ ప్రశ్నలను కొద్దిగా మార్చి ఇస్తే మంచిది.
  7. కఠిన, సరళ, సామాన్య స్థాయి ప్రశ్నలు సిద్ధం చేయాలి.
  8. విద్యార్థుల సొంత వివేచనానికి, భావ ప్రకటనకు అవకాశం ఇచ్చే ప్రశ్నలుండాలి.
  9. ప్రశ్నల నిడివి తక్కువగా ఉండి, అర్థవంతంగా ఉండాలి.
  10. ప్రశ్నాపత్రంలో సూచనలు స్పష్టంగా, సూటిగా ఉండాలి.

## మంచి ప్రశ్నాపత్రం లక్షణాలు :

**1. విశ్వసనీయత :** జవాబులకు ఎన్ని పర్యాయాలు విలువలు కట్టినా కాలం, వ్యక్తులు మారినా విలువలు మారకూడదు.

**2. ప్రామాణికత :** ఆశించిన లక్ష్యాలు, సామర్థ్యాలను పరీక్షించగలవిగా ఉండాలి.

**3. వస్తు నిష్టత :** పక్షపాత ధోరణికి తావుండరాదు. వ్యక్తుల, వస్తువుల ప్రభావం ఉండకుండా సార్వజనీనమై ఉండాలి.

**4. వ్యాపకత :** అన్ని బోధనాంశాలకు సముచిత ప్రాధాన్యం ఉండాలి.

**5. ఔపయోగిత :** తరగతిగదిలో పరీక్షలు నిర్వహించడానికి వీలుగా ఉండాలి. ఏ ఉపాధ్యాయుడైనా పరీక్షలు నిర్వహించగలిగి ఉండాలి.

**కొనసాగింపు :** పరీక్షల ఫలితాలు పరిపుష్టినిచ్చి, బోధనాభ్యసన ప్రక్రియ సరిగా జరగడానికి తోడ్పడాలి.

☞ పరీక్షా పత్రం జ్ఞానం, అవగాహన, మానసిక చలనాత్మక రంగాలన్నింటికీ తగు ప్రాధాన్యం కల్పించాలి. ఆయా రంగాల్లో చెప్పిన స్పష్టీకరణాలకు తగిన సాధనం ప్రశ్నాపత్రంలో ఉండేట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలి.

## ప్రశ్నల నిధులు :

☞ చక్కని ప్రశ్నాపత్రం రూపొందించడానికి ముందే పాఠ్యాంశాలపై పలు రకాలైన ప్రశ్నలు తయారుచేసి ఉంచాలి. ఆ ప్రశ్నల సముదాయం నుంచి తగిన ప్రశ్నలు ఎంచుకొని, ఎంపిక చేసి ప్రశ్నాపత్రం రూపొందించవచ్చు.

1. ప్రతి పాఠానికి / బోధనాంశానికి ప్రశ్నల నిధులు తయారు చేయాలి. ఇందులో వ్యాస, లఘు సమాధాన, లక్ష్యాత్మక ప్రశ్నలుండాలి.
2. ఆ ప్రశ్నలు జ్ఞాన, అవగాహన, మానసిక చలనాత్మక రంగాలకు చెందినవిగాను, సామర్థ్యాధారితాలుగాను ఉండాలి.
3. ప్రశ్నలనిధిని దృష్టిలో ఉంచుకొని బోధన కొనసాగించాలి.
4. ప్రశ్నల నిధి విద్యార్థులకు అందుబాటులో ఉండాలి.
5. ప్రశ్నలనిధి జాబితా నుంచే ప్రశ్నలు ఎంపిక చేసి, ప్రశ్నాపత్రాలు తయారు చేయాలి.
6. ప్రశ్నానిధిలోని ప్రశ్నలు విద్యార్థులకు ప్రేరణ, మార్గదర్శకత్వం, సవాలు విసిరేట్లు, సమస్యలకు పరిష్కారాలు అన్వేషించేట్లు, ప్రోత్సహించే విధంగా ఉండాలి.
7. అనుభవం, నైపుణ్యం తక్కువగా ఉన్న ఉపాధ్యాయులకు కూడా ప్రశ్నల నిధి దారి చూపాలి, తోడ్పడాలి.

**విద్యార్జనానికష లేదా విద్య ఉపలబ్ది నికష నిర్వహణ :**

☞ దీన్నే విద్యాసాధన నికష (Scholastic Acheivement Test) అంటారు.

☞ నికష పరీక్షించే పాఠ్యాంశాలు పరిమితంగా ఉంటాయి. ప్రధానంగా భాషలో నికష ఒకే పాఠానికి పరిమితం అవుతుంది.

☞ తెలుగు వాచకంలో ఒక పాఠం, ఒక యూనిట్, బోధన చివర విద్యార్థుల ప్రవర్తనల్లో వచ్చిన మార్పులను గురించి తెలుసుకోవడానికి ఈ నికష పనికి వస్తుంది.

## నికష లక్షణాలు :

1. బోధన సామర్థ్యాలు / లక్ష్యాలు ప్రాతిపదికగా ఉపాధ్యాయులే సిద్ధం చేసేవి, వారే నిర్వహించేవి.
2. సమగ్ర, నిరంతర మూల్యాంకనంలో ఇది భాగం.
3. ప్రశ్నాపత్రం శాస్త్రీయంగా, వివిధ పట్టికలు ఆధారంగా నిర్మించడం జరుగుతుంది.
4. గణన సూచి (Scoring key), గణన కల్పన కలిగి గణన సరిగా ఉంటుంది.
5. సమాధానాల విశ్లేషణ జరుగుతుంది.
6. విద్యార్థుల వాస్తవ విద్యార్జనను సరిగా అంచనా వేయగలిగి ఉంటుంది.
7. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తెలుసుకోవడానికి వీలు కలిగిస్తుంది.

## విద్యార్జనా నికషల ప్రయోజనాలు :

1. విద్యార్థుల ఆర్జనను గ్రహించి లోపాలు సవరించి, తిరిగి బోధించి ఆశించిన సామర్థ్యాలను రాబట్టవచ్చు.
2. విద్యార్జనకు విద్యార్థులను సంసిద్ధం చేసి ప్రోత్సహించవచ్చు.

3. ఫలితాలు శాస్త్రీయంగా నమ్మదగినవిగా ఉంటాయి.

4. పునర్బలనం, పురిపుష్టి లభిస్తాయి.

5. ఉపాధ్యాయులు బోధన, అభ్యసనాల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవచ్చు.

### నికషల వర్గీకరణ :

- **సూత్రాధారిత నికష :** నికష వల్ల లభించిన సామూహిక ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల ప్రగతిని, ఇతర విద్యార్థుల ప్రగతితో పోల్చి చూస్తారు.
- **ప్రమాణాధారిత నికష :** విద్యార్థి తాను సాధించిన ప్రమాణాలు ఆధారంగా అతని ఫలితాలు పోల్చి చూస్తారు. ఇది వైయుక్తికమైంది.
- సంకలన నికష (Summative test), రూపణ నికష (Formative test) కూడా ఉంటాయి.

**నికషల్లో సోపానాలు :**

1. బోధన లక్ష్యాలు గుర్తించి – బోధించి – పరీక్షించడానికి సిద్ధపడటం.
2. ప్రశ్నల నిధి నుంచి పరీక్షించదలచిన యూనిట్‌కు సంబంధించిన ప్రశ్నల ఎంపిక – వివిధ పట్టికల ప్రకారం సేకరించి ప్రారూపిక (Blue Print / proforma) మేరకు ప్రశ్నాపత్రం సిద్ధపరచడం.
3. ప్రశ్నలను సరిచూచి – సవరించి – సరిగా ఉండేటట్లు చూడటం.
4. గణన సూచీ (Marking key) తయారు చేయడం.
5. నికష సరిగా నిర్వహించడం.
6. గణన సూచి ప్రకారం జవాబు పత్రాలకు విలువ కట్టడం.
7. విద్యార్థి వారీ, ప్రశ్నల వారీ విశ్లేషణ చేయడం.
8. ఫలితాలను బట్టి, సాంఖ్యక శాస్త్ర పద్ధతులను వినియోగించి, విశ్లేషించి తుది నిర్ణయం చేయడం.
9. అవసరమైన పునశ్చరణ, లోపనివారణ కృషి చేయడం వంటివి ముఖ్యమైనవి.

- **విద్యార్జనానికషలో ఉండవలసిన ప్రశ్నల రూపాలు :**

### 1. వ్యాసరూప ప్రశ్నలు :

- తరగతి స్థాయిని బట్టి వ్యాసరూప ప్రశ్న 5–10 వాక్యాల వరకు సమాధానాన్ని ఆశించవచ్చు.
- విద్యార్థుల భాషా వినియోగ సామర్థ్యం, భావప్రకటనా శక్తులు తెలుస్తాయి.
- విద్యార్థికి కొంత వెసులుబాటు, స్వేచ్ఛ ఉంటుంది.

**ప్రయోజనాలు :**

- విద్యార్థులకు అభిప్రాయ వ్యక్తీకరణలో స్వేచ్ఛ
- అవగాహనం, భాషా సామర్థ్యాలు ప్రకటించగలగడం.
- సృజనాత్మక రచనా శక్తులు తెలుసుకోవచ్చు. వివేచన, విచక్షణా శక్తులను అంచనా వేసుకోవచ్చు.
- సమస్యా పరిష్కారాలు, విశ్లేషణలు, చర్చలకు తావుంటుంది.
- వీటిని తయారు చేయడం తేలిక.

**ఇబ్బందులు / సమస్యలు :**

- మార్కులు వేయడంలో విశ్వసనీయత ఉండదు.
- దిద్దడానికి ఎక్కువ సమయం పడుతుంది.
- విద్యార్థుల జవాబులు పాక్షికంగా సరైనవిగా ఉండవచ్చు. అసందర్భమైన అంశాలు రాసే వీలుంది. ఒత్తిడి ఎక్కువ.

### 2. లఘు సమాధానాల ప్రశ్నలు :

☞ వ్యాసం కంటే చిన్నవిగా ఉండి 2 లేదా 3 వాక్యాల (పేరా) జవాబులు ఆశించేవి.

**ప్రయోజనాలు :**

☞ ఎక్కువ ప్రశ్నలు అడగవచ్చు.

☞ స్వేచ్ఛా, భావ ప్రకటనలకు వీలుంటుంది.

☞ సంక్లిప్తంగా సమాధానాలు రాసే అలవాటు కలుగుతుంది.

☞ అసంబద్ధ సంబంధం లేని అంశాలు రాయరు.

☞ 'ఛాయిస్' ఉండదు. ప్రశ్నలు వదిలే అవకాశం ఉండదు.

☞ ఎక్కువ అంశాలను, తక్కువ కాలంలో పరీక్షించగలం.

### 3. వస్తు నిష్ఠ ప్రశ్నలు/లక్ష్యాత్మక ప్రశ్నలు :

☞ ఒకే మాటలో జవాబు రాయడం. ఇచ్చిన సమాధానాల్లో సరైన దాన్ని గుర్తించడం.

☞ ఖాళీలను పూరించడం, తప్పొప్పులను తెల్పడం.

**ప్రయోజనాలు :**

☞ ఎక్కువ ప్రశ్నల ద్వారా ఎక్కువ పాఠ్యాంశాలు పరీక్షించవచ్చు.

☞ తక్కువ సమయంలో దిద్దవచ్చు.

☞ గణనలు (మార్కులు) గుర్తించడంలో తేడాలుండవు.

☞ విద్యార్థికి ఒత్తిడి లేకుండా త్వరగా జవాబు గుర్తిస్తాడు.

☞ కంఠస్థం చేయడం, యాంత్రికంగా రాయడం ఉండదు.

☞ బోధన లక్ష్యాలను, స్పష్టీకరణలను, సామర్థ్యాలను కచ్చితంగా మదింపు చేయవచ్చు.

☞ విశ్వసనీయమైన, ప్రామాణికమైన, ఔపయోగ లక్షణాలు వీనిలో ఉన్నాయి.

**పరిమితులు :**

1. భాష, భావ సామర్థ్యాల ప్రకటనకు వీలులేదు.
2. ఊహించి, కాపీ కొట్టి రాయవచ్చు.
3. ప్రశ్నలు రూపొందించడం కష్టం.
4. ఇచ్చిన సమాధానాల్లోనే సరయినది గుర్తించాలి. జవాబు తనకు తానుగా స్వేచ్ఛగా రాసే వీలు లేదు.

☞ పోటీ పరీక్షల్లో ఉద్యోగార్థుల ఎంపికకు ఈ పోటీనే వాడుతున్నారు. కాబట్టి ప్రాథమిక స్థాయి నుండి ఇటువంటి ప్రశ్నలను ఎదుర్కొనే సామర్థ్యం, ధైర్యం విద్యార్థులలో అలవాటు చేయాలి.

### వస్తునిష్ఠ ప్రశ్నల్లో రకాలు :

ఎ) బహుళైచ్ఛిక ప్రశ్నలు, బి) ఖాళీలు పూరించడం, సి) జతపరిచే ప్రశ్నలు, డి) వర్గీకరించే ప్రశ్నలు, ఇ) దోష సవరణ ప్రశ్నలు ఎఫ్) పద ప్రయోగం, జి) విరామ చిహ్నాల గుర్తింపు, హెచ్) సహ సంబంధ ప్రశ్నలు, ఐ) తప్పు – ఒప్పు గుర్తించే ప్రశ్నలు, జె) విలోమరూప ప్రశ్నలు

**ఎ) బహుళైచ్ఛిక ప్రశ్నలు :**

☞ ఒక ప్రశ్న పూర్తి వాక్య రూపంలో లేదా అసంపూర్ణ వాక్య రూపంలో ఉంటుంది.

☞ దీని కింద నాలుగు ప్రత్యామ్నాయ సమాధానాలుంటాయి. ఆ నాల్గింటిలో ఒకటే సరయిన సమాధానం. దీన్ని విద్యార్థి గుర్తించాలి.

**ప్రయోజనాలు :**

- లక్ష్యాత్మకంగా ఉండి సరిగా, త్వరగా దిద్ది మార్కులు గుర్తించవచ్చు.
- ఊహించి సమాధానాలు ఎంపిక చేయడం ఉండదు.
- విశ్వసనీయత ఉంటుంది.
- విద్యార్థుల విచక్షణ, వివేచన, ఎంపిక సామర్థ్యాలు పరీక్షించవచ్చు.

**పరిమితులు :**

- ప్రశ్నలు రూపొందించడం, ప్రత్యామ్నాయ సమాధానాలు వెతకడం చాలా కష్టం.
- వీటిని రూపొందించడానికి ఎక్కువ సమయం పడుతుంది.
- నైపుణ్యాలు, వినియోగం, భావ ప్రకటనలకు తావు ఉండదు.
- ఊహించి జవాబులు ఎంపిక చేసే అవకాశం కొంత మేరకు ఉంది.
- కాఫీ చేయడానికి వీలుంటుంది.
- గుడ్డిగా గుర్తించే వీలుంది. యాంత్రిక పునఃస్మరణకు తావు ఉంది.

**బి) ఖాళీలను పూరించడం :**

- ఒక వ్యాసం ఇస్తూ దానిలో ప్రధానాంశం తెలిపే పదం ఖాళీ ఇస్తాయి. విద్యార్థి ఆ ఖాళీని (రిక్తస్థానాన్ని) సరయిన పదంతో పూరించాలి.
- కొన్ని సందర్భాలలో 2/3 పదాలు కుండలిలో ఇచ్చి, వాటి నుంచి సరైన పదం ఎంపిక చేసి ఖాళీని పూరించమనవచ్చు.

**ఖాళీలను పూరించుట, ప్రశ్నలు రూపొందించడంలో జాగ్రత్తలు :**

- వాక్యాన్ని ఖాళీతో ప్రారంభించరాదు.
- ఒక వాక్యంలో ఒకే ఖాళీ ఉండాలి.
- వాక్యంలో ప్రధాన పదాన్ని / పద బంధాన్ని తొలగించాలి.
- వాక్యం సంశ్లిష్టంగా / క్లిష్టంగా ఉండరాదు.
- ఈ ప్రశ్నలు పునఃస్మరణకు తగినట్లుగా ఉండాలి.
- ప్రశ్నలు క్లుప్తంగా, సూటిగా, సరళంగా ఉండాలి.
- పాఠ్యాంశాల్లోని వాక్యాలనే యధాతథంగా ఇవ్వరాదు.
- ప్రధాన భావనలు, సత్యాలు, విషయాలను ప్రశ్నించవచ్చు.

**సి) జతపరిచే ప్రశ్నలు :**

- ఇక్కడ A, B అనే రెండు వరుసలుంటాయి. A లో సజాతీయ (పదం / పదబంధం) అంశాలు ఇస్తారు. వాటికి సంబంధించిన పదం/ పదబంధం B లో ఇస్తారు. A లోని అంశాలను B తో జతపరచాలి.
- వీటిని తయారు చేయడం, మార్పులు చేయడం సులువు.
- ఆలోచించి వీటిని రూపొందిస్తే గుడ్డిగా జతపరచడం జరగదు.
- ఇవి విద్యార్థులకు ప్రేరణనిస్తాయి.

**డి) వర్గీకరణ ప్రశ్నలు :**

- సంబంధం లేని అంశాన్ని వేరుచేయడం, అవగాహనను పరీక్షించడానికి ఇవి తగినవి.
- పోలికలు – తేడాలు గుర్తించడం అనే అంశానికిది సరయింది.

**ఇ) దోష సవరణ ప్రశ్నలు :**

☞ ప్రశ్నల్లో ఇవ్వబడిన అంశాల్లో, విషయాల్లో, భాషల్లో, వాక్య నిర్మాణంలో, పదప్రయోగంలో ఏదో 'ఒక' దోషం ఉంటుంది. విద్యార్థి దాన్ని గుర్తించి సవరించి రాయాలి.

**ఉదా :** బాష, కార్వం – పదాలలో దోషాలు

ఆవు గడ్డి తాగును – పదప్రయోగంలో దోషం

సీతారామలక్ష్మణులు వెళ్ళింది – వాక్య నిర్మాణ దోషం.

**ఎఫ్) పదం / సమాసం / సామెత – వాక్య ప్రయోగం :**

☞ మంచి అర్థవంతమైన పదం, జాతీయం, సామెత, పదబంధం ఇచ్చి దాన్ని విద్యార్థి సొంత వాక్యంలో ప్రయోగించేట్లు చెయ్యాలి.

**ఉదా :** కాలికి బుద్ధి చెప్పు, గుసగుస, మింగమెతుకు లేదు మీసాలకు సంపెగ నూనె, విశ్వాసం మొ॥నవి.

☞ పాఠ్యాంశాల్లో వచ్చిన వాటినే ఇవ్వాలి. విద్యార్థులు మాత్రం తమదైన సొంత వాక్యాల్లో ప్రయోగించాలి.

**ఉదా :** అడవి పదానికి సమానార్థక పదం తెలిపి ఆ పదంతో వాక్యం రాయండి,

కుసుమం – దీనికి పర్యాయ పదం రాయండి

అభివృద్ధి – దీనికి వ్యతిరేకార్థ బోధక పదంతో వాక్యం రాయండి.

**జి) విరామ చిహ్నాల గుర్తింపు :**

☞ ఆంగ్లం నుంచి మనకు సంక్రమించిన విరామ చిహ్నాలు ;, ?, ! మొ॥వి. వాటిని 3వ తరగతి నుంచే నేర్పుతున్నారు.

☞ కొత్త వాక్యాలు, కొత్త అంశాలు ఇచ్చి విరామ చిహ్నాలను గుర్తించమనాలి.

☞ విద్యార్థుల అవగాహన తెలుసుకోవడానికి ఇటువంటి ప్రశ్నలు చేర్చాలి.

**హెచ్) సహ సంబంధ ప్రశ్నలు :**

☞ ఇచ్చిన పదానికి వాక్యానికి సంబంధం గుర్తించి, అటువంటి సంబంధాలున్న అంశాలు పదాలు రాయాలి.

**ఉదా :** బర్రె – దున్నపోతు :: ఆవు .....

విద్యార్థి – బడి :: కార్యాలయం .....

పిండి – దోసె :: బియ్యం ........

దశరథుడు – రాముడు :: పాండురాజు ......

**ఐ) తప్పు – ఒప్పు గుర్తించే ప్రశ్నలు :**

☞ ప్రశ్న రూపంలో ఉన్న వాక్యం సత్యమా; అసత్యమా? అనే విషయాన్ని విద్యార్థి ఆ వాక్యానికి ఎదురుగా రాయాలి.

**జె) విలోమ రూప ప్రశ్నలు :**

☞ ఈ ప్రశ్నలకు ఇవ్వబడిన నాలుగు సమాధానాల్లో 3 సరయినవి, 1 సరైనది కాదు. దాన్ని విద్యార్థి గుర్తించాలి.

**ఉదా :** నీళ్ళు అని అర్థం రాని పదం ఏది ?

ఎ) ఉదకం బి) తోయం సి) నీరా డి) వారి

## నికషలు - భారత్వ పట్టికలు :

**1. లక్ష్య భారత్వ పట్టిక (Weightage to Objections) :**

| క్రమసంఖ్య | బోధన లక్ష్యాలు | కేటాయించిన మార్కులు | మార్కుల శాతం (%) |
|---|---|---|---|
| 1. | జ్ఞానం | 8 | 32% |
| 2. | అవగాహన | 10 | 40% |
| 3. | నైపుణ్యాలు | 7 | 28% |
| | మొత్తం | 25 | 100% |

**2. ప్రశ్నల రూపం భారత్వ పట్టిక (Weightage to types questions) :**

| క్రమసంఖ్య | ప్రశ్నల రూపాలు | కేటాయించిన మార్కులు | మార్కుల శాతం (%) |
|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు (E) | 5 × 8 = 40 | 50% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు (S) | 2 × 2 = 4 | 5% |
| 3. | అతి లఘూత్తర సమాధాన ప్రశ్నలు (S) | 16 × 1 = 16 | 20% |
| 4. | లక్ష్యాత్మక / వస్తు నిష్ఠ ప్రశ్నలు (O) | 20 × 1 = 20 | 25% |
| | మొత్తం | 80 | 100% |

**3. ప్రశ్నల భారత్వ పట్టిక (Weightage to Leveles of Questions) :**

| క్రమసంఖ్య | ప్రశ్నల రూపాలు | కేటాయించిన మార్కులు | మార్కుల శాతం (%) |
|---|---|---|---|
| 1. | సులభం (Easy) | 24 | 30 |
| 2. | సామాన్యం (Average) | 36 | 45 |
| 3. | కఠినం (Difficult) | 20 | 25 |
| | మొత్తం | 80 | 100% |

**4. ప్రారూపిక (Blue print) లేదా నిర్దిష్ట ప్రశ్నాపత్ర ప్రణాళిక :**

| క్ర.స. | అంశం | అవగాహన ప్రతిస్పందన | | | వ్యక్తీకరణ సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | బోధనాంశాలు | వ్యాస | లఘు | అతి లఘు | వ్యాస | లఘు | లక్ష్యాత్మక | వ్యాస | లఘు | లక్ష్యాత్మక | వ్యాస | లఘు | లక్ష్యాత్మక |
| 1. | పద్యం | 1(8) | – | 8(1) | 1(8) | 1(2) | – | – | – | – | 2(8) | 1(2) | 8(1) |
| 2. | గద్యం | – | – | 8(1) | 2(8) | 1(2) | – | – | – | – | 2(8) | 1(2) | 8(1) |
| 3. | ఉపవాచకం | – | – | – | 1(8) | – | – | – | – | – | 1(8) | – | – |
| 4. | భాషాంశాలు | – | – | – | – | – | – | – | – | 20(1) | – | – | 20(1) |
| | మొత్తం | | | **24** | | | **36** | | | **20** | | | **80** |

- ప్రారూపిక ప్రణాళిక యందు లక్ష్యభారత్వ పట్టిక, బోధనాంశాల భారత్వపట్టిక, ప్రశ్నల రూపం భారత్వ పట్టిక, ప్రశ్నల స్థాయి భారత్వ పట్టికలు అన్నీ మిళితమై ఉంటాయి.

**విద్యార్జనా నికష ఫలితాల విశ్లేషణ మదింపు :**

- విద్యార్జన నికషకు ప్రశ్నాపత్రాలు చక్కగా రూపొందించి, నికష నిర్వహించి విద్యార్థుల జవాబు పత్రాలకు విలువ కట్టి ఆ విలువలను మార్కుల రూపంలో గుర్తించిన తరువాత చేసిన కృషికి ఫలితం దక్కాలంటే విద్యార్థుల మార్కులకు విశ్లేషించి, ఫలితాలను మదింపు చేసి అవసరమైనప్పుడు పునశ్చరణ చేపట్టాలి.
- ఇలా విశ్లేషిస్తే విద్యార్థుల విద్యార్జనా స్థాయి, సామర్థ్యాల సాధన, విద్యార్థుల ప్రగతి, మొత్తం తరగతి అభివృద్ధి, బోధన కృషి ఫలితాలు తెలుస్తాయి.
- వాటి ఆధారంగా కొత్త ప్రణాళిక వ్యూహాలు, పరిశోధనలు సాగించి పరీక్షా విధానాల్లో మార్పులు తెచ్చి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిని సాధించవచ్చు.
- ఈ విశ్లేషణ వల్ల పరిపుష్టి పొంది, పునర్బలన కార్యక్రమాలు చేపట్టవచ్చు.

## గ్రేడింగ్ విధానం :

- 1986 జాతీయ విద్యా విధానంలో ఉన్న ప్రాధాన్యతాంశాల్లో గ్రేడింగ్ విధానం ఒకటి.
- విద్యార్థి ఉపలబ్ధి స్థాయిని తెలిపే గుర్తే – **గ్రేడు.**
- మార్కులు వల్ల అనారోగ్యకరమైన పోటీ నెలకొనడం, అవినీతికి ఆస్కారం కల్పించటం జరుగుతుందని దీన్ని నివారించడానికి గ్రేడులు ఇవ్వడమే మంచిదని భావించారు.
- విద్యార్థి ఉపలబ్ధిని గ్రేడులుగా గుర్తించడంలో అక్షరాలను లేదా అంకెలను వాడుతున్నారు. విద్యార్థుల స్థాయిని A, B, C, D, E అనే గ్రేడులుగా గుర్తించడం ఒక పద్ధతి. దీన్నే అంకెల్లో 5, 4, 3, 2, 1 గా గుర్తించవచ్చు.

A = 95% – 100% మధ్య మార్కులు సాధించినవాళ్ళు
B = 85% – 94% మధ్య మార్కులు సాధించినవాళ్ళు
C = 75% – 84% మధ్య మార్కులు సాధించినవాళ్ళు
D = 65% – 74% మధ్య మార్కులు సాధించినవాళ్ళు
E = 65% కంటే తక్కువ మార్కులు వచ్చి వాళ్ళు.

☞ **మరో విధంగా సూచించే గ్రేడింగు :**

**సర్వప్రథములు** – 75% ఆపైన మార్కులు సాధించినవాళ్ళు (Distinction)
**ప్రథములు** – 60 – 75% మధ్య మార్కులు (First Division)
**ద్వితీయులు** – 45% – 60% మధ్య మార్కులు (Second Division)
**తృతీయులు** – 33% – 45% మధ్య మార్కులు (Third Division)
**అనుత్తీర్ణులు** – 33% కంటే తక్కువ మార్కులు సాధించినవాళ్ళు (Unsatisfactory)

☞ **CBSE వారి గ్రేడింగు విధానం :**

| మార్కుల రేంజ్ | గ్రేడింగు అక్షర చిహ్నం | గ్రేడింగు అంకె చిహ్నం |
|---|---|---|
| 90-100 | $A_1$ | 9 |
| 80-89 | $A_2$ | 8 |
| 70-79 | $B_1$ | 7 |
| 60-69 | $B_2$ | 6 |
| 50-59 | $C_1$ | 5 |
| 40-49 | $C_2$ | 4 |
| 30-39 | $D_1$ | 3 |
| 20-29 | $D_2$ | 2 |
| 0-19 | E | 1 |

☞ రాజీవ్ విద్యా మిషన్ పక్షాన ప్రాథమిక పాఠశాలలకు కూడా ఇటువంటి గ్రేడులు సూచిస్తూ అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించారు. వారు A, B, C అనే మూడు గ్రేడులుగా నిర్ణయించారు.

☞ **మూడు పరీక్షాంశాల్లో సామర్థ్యాలు పరీక్షించినప్పుడు :**

మూడు అంశాల్లో A ఉంటే – A గ్రూపు
మూడు అంశాల్లో ఒక అంశం C ఉంటే – B గ్రూపు
మూడు అంశాల్లో రెండు అంశాలు C ఉంటే – C గ్రూపు

## గ్రేడింగ్ ప్రయోజనాలు :

☞ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను బలహీనతలు గుర్తించడం.
☞ విద్యార్థుల వైయుక్తిక, సాంఘికాభివృద్ధిని గమనించడం.
☞ మెరుగైన అభివృద్ధి ప్రేరణనివ్వడం.
☞ తరగతిలో విద్యార్థి స్థాయిని నిర్ణయించడం.
☞ విద్యార్థి శక్తులు, ఆసక్తులు, అభిరుచులకు తగిన కోర్సులు, శిక్షణలు రూపొందించడం.
☞ తల్లిదండ్రులకు, ఉద్యోగం కల్పించే వాళ్ళకు మార్గదర్శనం చేయడం.
☞ విద్యార్థి వర్గాన్ని (స్థానాన్ని) గుర్తించడం.
☞ విద్యార్థులలో ఉన్న అనైతిక పోటీని, ఒత్తిడిని తొలగించవచ్చు.

## గ్రేడింగు విధానంలో పరిమితులు :

1. గ్రేడులు వ్యక్తులకు సంబంధించిన సమూహాలను సూచిస్తాయి. వ్యక్తిగత స్థాయిని చూపవు.
2. గ్రేడుల మధ్య ఉన్న వ్యాప్తి వల్ల విద్యార్థి నిజమైన లబ్ధి ప్రజ్ఞాస్థాయి తెలియదు.
3. పోలికల వల్ల గ్రేడింగునే పూర్తి స్థాయిలో పాటించడం వల్ల విద్యార్థుల నిజమైన శక్తులు, బలహీనతలు తెలియవు.
4. గ్రేడులు ఇంకా ప్రయోగదశలోనే ఉన్నాయి.

☞ ప్రాథమిక స్థాయి నుండి గ్రేడులు క్రమంగా అలవాటు చేయడం, తగిన మార్పులు తేవడం వల్ల వీటిని మరింత రూపొందించడానికి వీలుంటుంది.
☞ ప్రాథమిక స్థాయిలో 3 పాయింట్ల స్కేలును, సెకండరీ స్థాయిలో 5 పాయింట్ల స్కేలును, కొన్నిసార్లు 7 పాయింట్లు స్కేలును కూడా అనుసరిస్తారు.